కందపద్య తనుమధ్యావృత్త గర్భ ప్రియకాంతావృత్తము.

తపమునుజాలంజలిపిగి-తస్వీతనువయ్యెన్ । విపులనుబిల్వాటవినిట-వెన్నెంటనునడ్మన్।
విపులముగానీకిపుడవు-విన్వృత్తముపేరే।నపరిమితశ్రీకృపఁగను-మన్వాఁబ్రియకాంతా॥

గర్భకందము.

తపమునుజాలంజలిపిలి । విపులనుబిల్వాటవినిటవిపులముగానీ।
కిపుడవునపరిమితశ్రీ । కృపఁగనుశ్రీకృపఁగనునపరిమితశ్రీశ్రీ॥ ౨౧౩॥

గర్భతనుమధ్యావృత్తము.

తన్వీతనువయ్యెన్ । వెన్వెంటనునడ్మున్ । విన్వృత్తము పేరే । మన్వాఁబ్రియకాంతా॥

తనుమధ్యావృత్తము.

శ్రీవాక్తనుమధ్యల్ । నీవల్లనుగల్గన్ । శ్రీవాద్యవుగావే । దేవీతనుమధ్యా॥ ౨౧౫॥

కం॥ తనుమధ్యయనుటకర్థము । లనువవుఁబదునైదువందలాఱఁటునిటవా।
కొనఁదడవాశంకరయతి । గనయిపలుకువాఁడబుధులుగనికడుఁబొగడన్॥ ౨౧౬॥

కం॥ మున్నాటఱువదియర్థము । లన్నినూపురమణియిదెరత్నాయనుఁడ।
న్నన్నితిఁగనిసాంఖ్యాప్తిం । బన్నగఁదెలిపెడుఁద్వదీయభక్తియెసంగన్॥ ౨౧౭॥

కం॥ అంకములుపదియెయవుటశి । వంకరియిటనర్థములనుబదిఁటిఁదెలిపెదన్।
శంకరియైదుపదిగనీ । కింకరులెంచికొనవినవెకృతిఁదనుమధ్యా॥ ౨౧౮॥

తనుమధ్యా శబ్ద నిర్వచన కంద దశకము.

౧॥ తనుమధ్యయనఁగసహజము । గనుస్త్రీయగునక్షరంబుకైవడినీవా।
దినిగలిగినస్త్రీవగుటం । జనునీకీపేరుపిదపసతులకునెల్లన్॥ ౨౧౯॥

౨॥ తనువననెడలామధ్యము । ననుండుజీవుండతండనందనుమధ్యం।
డనఁబడుఁదద్రూపవవుటఁ । దనుమధ్యయనంగనీవుదనరెదుగౌరీ॥ ౨౨౦॥

౩॥ తనువుననుండెడుదేవుని । ఘనశక్తిత్రయమునీవెకావునబిల్వా।
తనుమధ్యయనెడినామము । లనువవుజ్ఞానక్రియేచ్ఛలవుదువుగాదే॥ ౨౨౧॥

౪॥ తనుమధ్యాస్థానీస్థితి । దనరుటనీకయ్యెనభిధతనుమధ్యయనన్।
గనియెదరుమహాయోగులు । గనియెదరానందముగడుఁగడలుకొనంగన్॥ ౨౨౨॥

౫॥ తనువవునద్రిత్వబోధక । మనువందఁగనర్థయుక్తినగుఁగదస్థూలం।
బునుసూక్ష్మంబునుగారణ । మనఁదనువులుమూడుబిల్వమవుతనుమధ్యా॥ ౨౨౩॥

౬॥ తనువనఁదత్త్వత్రయమగుఁ । గనుఁగొనఁజిదచిన్మహేశకలనమదిగదా।
యనువొందెదునీమధ్యం । బునఁదనుమధ్యాఖ్యదానఁబొసఁగెడునీకున్॥ ౨౨౪॥

౭॥ తనువనఁబ్రత్యాహారం । బునవాఱునుసున్నయునగుఁబొందుగమధ్యా।
యననటులాక్కూటియైదోఁ । దనుమధ్యయనంగసంఖ్యతద్రూపవుగా॥ ౨౨౫॥

౮॥ తనుమధ్యయనఁగనగుఁగద । ఘనముగగాయత్రివర్ణకలనమునఁబరా।
ఖ్యనుబ్రత్యాహారంబునఁ । గనఁదచ్ఛందస్థవృత్తకలితాభిఖ్యన్॥ ౨౨౬॥

౯॥ ప్రణవముశక్తియుఁగూడుట । మునుకొనినీపేరనెప్పముఖ్యార్థంబా।
దినివర్ణక్రమమునుమ । ధ్యనుమాయయటంచుఁదెలియనవుఁదనుమధ్యా॥ ౨౨౭॥

౧౦॥ తనువనమూడగుమధ్యం । బననొకఁడగునంకగతినహాపమమూడౌఁ।
గనుకఁబ్రణవంబవుందా । నిందెలువుఁద్వదాఖ్యయాదినినెతనుమధ్యా॥ ౨౨౮॥

కం॥ దశనప్రాసములివియా । దశనప్రాసములుదత్త్వదర్శిన్నృహరికీ।
దశకమునసొంపమాయని । దశాంగుళమునేయనిష్టదముతనుమధ్యా॥ ౨౨౯॥

తనుమధ్యా తత్త్వ కంద దశకము.

౧॥ కనసర్వముసంఖ్యాత్మక । మనఁజనునీపేరెసంఖ్యయఖిలంబునగుౝ।
గనుకనుసర్వేశ్వరివీ । వెనయుటసర్వేశ్వరుండనేఁదనుమధ్యా॥ ౨౩౦॥

౨॥ తనువనుచోనున్ననుమా । ననుబరప్రాసాదముస్ఫురణముగున్మధ్యా।
యనఁగంబంచదశాక్షరి । యనుసామాన్యమెత్వదాఖ్యయనుదనుమధ్యా॥ ౨౩౧॥

౩॥ తనువనఁబ్రాసాదముగద । కనుఁగొనమధ్యాపదమునఁగనుపట్టెడునెం।
డునునేఁబదియక్షరములు । గనుకనుగురుమూర్తివీవెకదతనుమధ్యా॥ ౨౩౨॥

౪॥ తనువనబాలసరస్వతి । గనుమధ్యయనంగలక్ష్మి గానగుయోగం।
బునఁదనుమధ్యయనన్నీ । వౌనరెదుబిల్వాంబయనఁగనోతనుమధ్యా॥ ౨౩౩॥

౫॥ తనువనవాచ్యముమధ్యం । బనవాచకముపునువానికవుసంబంధం।
బనువవుఁదనుమధ్యయనం । గనునీవఖిలంబునగుడుగదతనుమధ్యా॥ ౨౩౪॥

౬॥ ఎఱుఁగనొకటినగువిప్రుఁడు । మఱిరెంటినియోగిమాటమనుజుఁడునల్వౕ।
గఱివేల్పన్గఆకంఠుని । నెఱిఁగెడునాల్గిటనునిన్నెహితతనుమధ్యా॥ ౨౩౫॥

౭॥ శ్రుతివాక్యమువినరేకో । రితగంజత్వారివాక్పరిమితాయనఁగౕ।
మతినిన్నునెఱిఁగిననెవి । బ్రతవిబుధతగలుగుగుహఁబరఁగుతనుమధ్యా॥ ౨౩౬॥

౮॥ మదిఁదెలియరౌరతపసా । నుదంతుమాయాయనిశ్రుతినుడువుచునుద్విజుల్।
పదములయాద్యక్షరములు । గదియన్మధ్యాప్తినీవెకదతనుమధ్యా॥ ౨౩౭॥

౯॥ తపమొనరింపునుతింపుమ । నుపరుఁడవగుముమఱిసమననుఁడవునుధ్యానిం।
పుపుమర్థంబులాదవునని । కృపనీనామంబెతెలుపుఁగృతితనుమధ్యా॥ ౨౩౮॥

౧౦॥ తనుమధ్యాతనుమధ్యం । బునఁదనరెడునినుఁగొలువకమొగినితరులనే।
రినొకొల్చెడువారలుచే । తనున్నవెన్నఁగనకనెయితడవెడువారల్॥ ౨౩౯॥

కం॥ ఇదియవుఁదనుమధ్యాత । త్త్వదశకమిద్దానిఁజదువఁదాత్త్వికులైనిౕ।
వదలకకొలుతురునరులల । రెదరిష్టార్థములుపొరిఁబొరిన్సిద్ధింపౕ॥ ౨౪౦॥

సీ॥తనుమధ్యయనిపిల్వఁదనచెల్వఁజెల్వగానసుపుకాఁడేఁడేనిగనుముదమును।
దనుమధ్యయనిచెల్వుఁడనువాండఁబిల్వంగఆాఁగయేనత్యనురాగముఁగనుఁ।
దనుమధ్యయనెడివృత్తముఁగనఛందముగాయత్రియనిపిల్లకాయయెఱుఁగుఁ।
దనుమధ్యయనొకదైవతమనియెన్నగోలయేనగుఁగవికోటిమేటి।
కుజనుఁడేనియుఁవనుమధ్యకొల్వనిన్నుఁ । గన్నమందతడిందంగఁగవియొగురుఁడో।
బుధుఁడోమంగళపదుఁడోయీభువనమునను।రాబోగ్రహరాజొసురరాజొకాఁజెలంగు॥

సీ॥ నీవల్లనేకదానెగడుబలారాతిత్రిభువనేశ్వరుఁడయిత్రిదివపతిగ।
నీవల్లనేకదాతావెలయునుబమ్మశ్రీశుఁడైసత్యలోకేశ్వరుఁడుగ।
నీవల్లనేకదాయావెన్నుఁడలరారునాలకాపరిశ్రీశుఁడయినృహరిగ।
నీవల్లనేకదానేనుగపాలినిశ్రీశుఁడనైతినిచొచ్చశివుఁడుగ।

వేయు నేటికి నీవల్ల విశ్వమెల్లఁ । గలుగు వెలయును బొలియును గాన నీవె।
విశ్వనాయికవే నను విశ్వేశ్వరుండ । బిల్వమే విశ్వమగుఁ గాదె బిల్వమాత॥ ౨౪౨॥

బిల్వపత్రికా కంద ద్వాదశకము.

౧॥ బిల్వము విశ్వంబగుటనె । బిల్వమొకటినిడుట నాకు విశ్వమిడుటయా।
బిల్వదళములిడితెన్నో । బిల్వద్రుమమగుచు నిన్నుఁ బేర్కొనఁదరమే॥ ౨౪౩॥

౨॥ బిల్వము నీ తనువవుటం । బిల్వాంబ యనంబరఁగెదు బిల్వదళములన్।
నల్వగ ననుఁ బూజించుట । బిల్వదళాంబ యను పేర వెలసెద విందున్॥ ౨౪౪॥

౩॥ గౌరియుఁ దను మధ్యయు నను । పేరులు త్ర్యర్థకములగుచు బిల్వదళములో।
నారు చిరములగుటను బి । ల్వారాజి బిల్వపత్రికాఖ్యయు నీకున్॥ ౨౪౫॥

౪॥ కనవే విల్వేశ్వరినీ । వినుతాంగము లగుట నేను బ్రియమున నెపుడున్।
ఘన బిల్వదళంబులనే । మునుకొని వహియింతుఁ గుసుమములు నాకేలా॥ ౨౪౬॥

౫॥ కాంచవె బిల్వము మహిమను । గాంచుఁగ పర్ద్రోపరిష్ఠ ఘన గౌరవమో।
కించుక యనకుము త్వన్మ । ద్రాంచిత గిస బిల్వమైన యది గను గంగన్॥ ౨౪౭॥

౬॥ తనువెచ్చాపైఁ దలయె । చ్చనవచ్చుం గంగయెచ్చ యాపైనుంటన్।
ఘన బిల్వదళమె హెచ్చది । కనుంగొనం బిల్వపత్రికా నీవె కదా॥ ౨౪౮॥

౭॥ నేనే స్థాణువమౌరెదు । మ్రానను నీవాకవౌదుమా బిల్వదళా।
పూనెద పర్ణాభిఖ్యను । స్థాణువవీవైతె బిల్వదళ సత్పూజన్॥ ౨౪౯॥

౮॥ శ్రీమతి శ్రీసూక్తస్థం । బౌమంత్రమునన్నె బిల్వమని తెలుపుఁగదా।
శ్రీమతె శ్రీఫల శ్రీశయుఁ । గామహితము కౌర్మ్మము గడకదుఁ బొగడ నినున్॥ ౨౫౦॥

౯॥ కృపఁ గనుమ బిల్వ కేబి । ల్వపత్రికాయని పురాణవర్గము నుడువున్।
విపులను బిల్వక మేనే । వపువను బ్రాహ్మము బిల్వపత్రిక వీవే॥ ౨౫౧॥

౧౦॥ నీవౌదు వాచకము వి । ల్వావస్తువ నేను గానఁ బరఁగెద స్థాణు।
త్వావాప్తి బిల్వశాఖిగ । నే విధమున నైన నేమి యిట శ్రీవీవే॥ ౨౫౨॥

౧౧॥ జ్ఞానప్రదమును లక్ష్మీ । దానేద్యంబగుట బిల్వతరువపు శ్రీనా।
శ్రీనీవై యిటనన్నున్ । శ్రీనాథునిఁ జేసితివె శ్రీతనుమధ్యా॥ ౨౫౩॥

౧౨॥ ఉమ బిల్వపత్రికామై । నమయని యోమని యుపర్ణ నవమణిమయమై।
యమరిన యీమణిహారము । షమఁ దాల్చిన జనుఁడు గాంచు సర్వశుభములన్॥ ౨౫౪॥

కం॥ ఈకంద ద్వాదశకము । జోకఁ బఠించినను విన్నఁ బొప్పదు శుభముల్।
లోకులకు బిల్వపత్రిక । నీకారుణ్యమున నేను నీవాఁడను గా॥ ౨౫౫॥

కం॥ ఈక్షేత్రంబున కెపుడును । రక్షకురాలగుటఁ జేసి ప్రాజ్ఞులు మొదటన్।
వీక్షింత్రు గాక కాళిం । ద్రీక్షణ నయ్యేకవల్లి నెంతయు భక్తిన్॥ ౨౫౬॥

కం॥ తనుమధ్యా నీ పేరుం । దనయందిమిడించుకొని రతన పుబరణినాఁ।
దనరెదు నీ తుష్టిగణే । శునిఁ గొలువ న్విఘ్నములఱు శుభములు వెలయున్॥ ౨౫౭॥

కం॥ నారాయణరక్షితమై । గౌరవమొందునదిగానఁగడుబత్తిమెయిన్।
గౌరీయీతీర్థంబున । నారముభజియించుసత్యనారాయణునిన్॥ ౨౫౮॥

కం॥ గౌరీముప్వన్నెలచే । గారవమందితివిగానఁగ్రాలెడునీకా।
సారమునసదానీరం । బారీతిన్స్మనుఁగువారికటువలెశ్రీలున్॥ ౨౫౯॥

కం॥ గౌరీతీర్థమునీయది । సారతరముగంగకంటెసత్యమెయాఁబైఁ।
జేటగంగాధరుఁడను । సారెకుఁదలఁదాల్తునీదుసరసురసముమా॥ ౨౬౦॥

కం॥ గౌరీతీర్థమవవుటం । గౌరీతీర్థమననిద్ధిఖ్యాతివహించున్।
గౌరీమిమాయయనియిం । దారఁగస్నానంబుసేయనగుశ్రీలెల్లన్॥ ౨౬౧॥

కం॥ నీవిచటనుశ్రీబిల్వం । బైవెలయుటఁద్రిణిత్రిణియనిమనకెపుడేన్।
శ్రీవిల్వదళార్చనమును । గావించినవారుశ్రీలఁగందురుగౌరీ॥ ౨౬౨॥

కం॥ మీనమునమిత్రుఁడుండం । గానుత్తరఫల్గునినుడుకాంతుండుండం।
గానేఁడుమనముగూడితి । మీనెఱియెపరాపరమనియెంతురుసాంఖ్యుల్। ౨౬౩॥

కం॥ నీవుపరవునేఁబరుఁడను । జూవెమనలసంగతియిటఁజొప్పడెనిద్దే।
కావునఁబరాపరంబిది । యీవాసరమువుతశివమభీష్టమవనికిన్॥ ౨౬౪॥

కం॥ ద్వైతాద్వైతవిశిష్టా । ద్వైతంబులనేదియింపుదయితానీకున్।
ద్వైతాద్వైతవిశిష్టా । ద్వైతంబులనేదియింపుదయిలానీకున్॥ ౨౬౫॥

ప్రియకాంతావృత్తము.

శివుఁడనునీవాశివవును-శీలాయహమన్నందవుదుశివోఽహమ్మనుటయె-తానాశివయోగం।
బవుమనకిట్లొప్పునుగడు-హర్షంబుఁదలంతేన్దవుదువుకోరన్వరముల-ధన్యాప్రియకాంతా॥

లలితపదవృత్తము.

అనిశివుఁడాడఁగ-నంబికపల్కెన్ । నినుఁగననవ్వడు-నేఁగనినానా।
సనునినుఁగాంచుట-శాంతినిఁగంటిన్ । ననునిఁకఁబాయకు-నాకిదెచాలున్ ॥ ౨౬౬॥

లలితవృత్తము॥ అనశివుఁ । డనెనిటు । లనువుగఁ । జనవున॥ ౨౬౭॥

కం॥ తిలతండులయోగంబా । యొలయునుమజ్జిష్ఠరనీరయోగంబాస।
ల్లలితహరిద్రాచ్ఛసుధా । కలనంబాయేదియెనయఁగామినికింపా॥ ౨౬౮॥

పంక్తివృత్తము॥ హైమవతీకాం । తామణివల్కెం । గామికినింపేఁ । గామినికింపా॥ ౨౭౦॥

తే-గీ॥ అనఁగవనదేవతయొకింగియరుగుదెంచి । కాంచెశివయోగమునువింతగానునూత్న।
బిల్వదళమనఁజెల్వొందుబిల్వనాథ । మిథునమునుబ్రణవంబుగమించుచుండ॥ ౨౭౧॥

ఉ॥ కాంచిప్రదక్షిణించితగగాఢసుభక్తినమస్కరించిపూ।
జించెనుబిల్వపత్రములశ్రీతనుమధ్యనుబిల్వనాథునిన్ ।
బ్రాంచితుఁడైనయాశివువరంబులఁగోరఁదలంచునంతలోఁ।
గొంచకకోరునానదియుఁగోరికలీరికలెత్తనత్తఱిన్॥ ౨౭౨॥

చ॥ వరదమహేశనావలనివత్సలతంబ్రియపత్నినిందుశ్రీ।
తరువునెనర్చితీవువసుధంబ్రభవించితిలింగమూర్తిగన్।
బరఁగుముబిల్వనాథుఁడనఁబార్వతిశ్రీతనుమధ్యబిల్వనాఁ।
బరఁగుతమిరలెస్సునిటవానియెసంగఁగనాకునుండుఁడీ॥ ౨౭౩।

కం॥ ఇదినాపొందినవరమే । కదయిప్పుడువేఱొకండుకాంక్షించెదనిం।
పొదవఁగమీరిటఁజేరుటఁ । బొదలుటనేఁడేఁటఁబెండ్లిపొనరఁగమీకున్॥ ౨౭౪॥

అమృతవాహినీ॥ మీపెండ్లిఁజూతురెవ్వార । లీపట్టునను వారికిన్।
వేపెండ్లికావలెన్ దేవ । శ్రీపతీవరమియవే॥ ౨౭౫॥

,, చేరకుండిననెట్లనిన్ । బూరుషుల్ స్త్రీలునెచ్చెరన్।
జేరుకోవలయున్మీదా । చేరికంగాంచమీవలెన్॥ ౨౭౬॥

కం॥ శ్రీపతివైతీయెడనీ । ప్రాపొందినవారలిలసభార్యులెకారే।
యీపట్టునందభార్యులు । చూపట్టరుగాకనేఁటిసుతమిపూజన్॥ ౨౭౭॥

చ॥ అనశివుఁడట్లెయాననియెనప్పుడెబ్రహ్మగబ్రహ్మయయ్యెనె।
య్యనువుననాత్రివిక్రముఁడునయ్యెనుదానుద్రివిక్రముండుగాఁ।
బనివడివాసవుండుగనువాసవుఁడేమిటజాగుదేవత।
ల్మునులునుగూడివేడుకగఁబూనిరిచేయఁగఁబెండ్లిగొండ్లిగన్॥ ౨౭౮॥

తే-గీ॥ అప్పుడప్పట్టునంజనుల్ హర్షమునను । గట్టిరొకపట్టణంబునుగడుఁగడఁకను।
విశ్వకర్మయెయాచార్యవిశ్రుతుఁడట । నయ్యెగౌరీపురియనంగనదిఘనంబు॥ ౨౭౯॥

సీ॥ సత్యలోకముమానిచతురాననుండిందునలువలంకులఁగనియలరుచుండు।
వైకుంఠభువనంబువదలివిష్ణుండిటసర్వగుండయికాంచిసంతసించుఁ।
కైలాసమునుబాసికనిదీనిఁబంచాస్యుఁడిచటలింగమయయ్యెనెలమిబలిమి।
నమరావతినిసహస్రాక్షుండువిడిచియీకడఁగనుఁగన్నులకఱవుదీఱ।
గౌరితీర్థమయ్యెగౌరియేశ్రీమహీ । రుహమునయ్యెనిందురుచిజనింప।
మఱియుగౌరిపురిగవఱలెడునోయని । పాటఁబాడుచాడెనాటవెలఁది॥ ౨౮౦॥

గౌరీతనుమధ్యోద్వాహము.

కం॥ ఆరాజధానిలోనన్ । రారాజద్వైజయంతరమ్యగృహమునన్।
గౌరీశంకరకల్యా । ణారంభంబయ్యెనప్పుడందుఁబురంధ్రుల్॥ ౨౮౧॥

ద్విపద॥ అనువుగాగౌరిక-ల్యాణవైభవమె । యనిపాడిరిసుహాసు-లడరంగద్విపద॥ ౨౮౨॥

౧. కల్యాణగీతము.

గౌరికల్యాణవైభవమే । గౌరికల్యాణవైభవమె ॥ పల్లవి ॥

౧. హిమవంతుకూఁతురై - యింపుసొంపొందె । హిమకరమౌళిని - హితమొందఁబొందె॥
౨. వలచేనిపగవాని - వానికిఁజెలిగ । నలరించెఁబెండ్లిపైఁ - యయ్యెనెచ్చెలిగ॥
౩. కాళికాత్వమువీడఁ - గాగౌరియయ్యె । మాళిగానిరిపల్కు - మగువలకయ్యె॥

౪. శ్రీరుచికుచయాట - చేననమించె । మారేడుశ్రమానుగా - మహినిజన్మించె॥
౫. తనక్రిందలింగమై - తనరారుమగనిఁ । దనయాకుఁపూజలఁ - దనియించెనొగిని॥
౬. బిల్వదళాంబనాఁ - బేరొందెఁదాను । బిల్వనాథునిఁజేసె - విభుబాగుగాను॥
౭. తానుశ్రీతరువయి - తనపతిన్ శ్రీశుఁ । గానొనరించెను - గడఁగిభూతేశు॥
౮. మెఱపుఁదీఁగయనంగ - మెఱయుచైగౌరి । కఱకంతుసాంధ్యేందుఁ - గంజేసెమూరి॥
౯. తన్నుమధ్యయగుటను - దనుమధ్యయనఁగ । వినుతమైప్రోచును - వినతులమనఁగ॥
౧౦. మ్రొక్కెదమందఱ - మక్కఱనిందుఁ । జిక్కఁగాశివులకు - సత్ఫలమందు॥
౧౧. ఈగౌరికల్యాణ - మీపాటహెచ్చు । శ్రీగౌరియనువాణి - శివుఁడునుఁమెచ్చు॥
౧౨. కవిరత్నకృతమిది - గావుననెల్ల । కవులుగందురుపొందు - కరముల్లసిల్ల॥ ౨౮౩॥

కం॥ శ్రీరామాబిల్వాంబా । శ్రీరామాయనుచుమఱియుశ్రీబిల్వేశా।
శ్రీరామారామమునను । జేరితిరనినలుగుపాట స్త్రీ ల్పాడిరటన్॥ ౨౮౪॥

౨. నలుగుపాట.

శ్రీరామాబిల్వాంబా । శ్రీరామాబిల్వేశా । శ్రీరామారామమునఁ । జేరితిరి రేశ్రీ ॥ పల్లవి ॥
౧. ఓసిసరస్వతిమాతా । యోసరసీరుహభూతా । మీసొమ్ము విద్యలను । వానిగమాకీరే॥
౨. ఓసిరికాంచనశోభా।యోసరసీరుహనాభా । మీసిరులన్ బోరినెమ్మిన్।భానిలమాకీరే॥
౩. ఓబిల్వాంబికగౌరీ।యోబిల్వేశ్వరసూరీ । మీబల్యోగముఁగూర్మిన్।మాబడిఁగానీరే॥
౪. శ్రీగుర్వినీకునతుల్।శ్రీగురుఁడానీకునతుల్ । యోగక్షేమములనుమేల్।బాగుగమాకీరే॥
౫. శ్రీవమ్మాతనుమధ్యా।శ్రీవరుఁడాబిల్వపతీ । యీవరగీతమణికిమీ।సేవసదాయీరే॥

తే-గీ॥ఆయెసానందమానందమాయెననుచుఁ । బాడిరపరిమితానందపారవశ్య।
మొందిసురనరమునివరసుందరులట । మొగినెగడినసుమాళింపుమొలకలనఁగ॥ ౨౮౬॥

౩. ఆనందగీతము.

ఆనందమానందమాయెను । మన । సీనమ్మపెండ్లికూఁతురాయెను । మన । సీనయ్య పెండ్లికొడుకాయెను ॥ సీనమ్మబిల్వాంబ । సీనయ్యబిల్వేశుఁడు ॥ ఆనంద ॥

౧. సీనమ్మశ్రీనివాసయాఁగదా । మన । సీనయ్యశ్రీనివాసుఁడాఁగదా।
శ్రీనాఁగమారేడు । శ్రీనివాసులుశివులు ॥ ఆనంద ॥
౨. బిల్వాంబతనుమధ్యయయ్యెను । మన । బిల్వేశుఁడేశుఁడెయయ్యెను।
బిల్వాంబశ్రీయయ్యె । బిల్వేట్టుశ్రీట్టయ్యె ॥ ఆనంద ॥
౩. తనుమధ్యగౌరియెయాను గా । మన । తనుమధ్యపతిశివుఁడానుగా।
తనుమధ్యమధ్యము । తనుమధ్యమేశుఁడు ॥ ఆనంద ॥
౪. గౌరమ్మజీవుఁడెయానన । మన । గౌరిశుఁడేదేవుఁడానన।
ఈరత్నమునఁదోఁచి । రౌరౌరమైక్యముగ ॥ ఆనంద ॥
౫. రసికాళికిదిమంచిగీతము । మన । రసికాళికిదిమంచిచూతము।
రసమన్ననెంతౌను । రసికతచూతము ॥ ఆనంద ॥ ౨౮౭॥

కం॥ పాడిరిశోభన మేయని । చేడెలుమనువీణియలనఁ జెల్వొందఁ శ్రుతుల్।
పోఁడిగశోభనగీతము । పాడియిదని మెచ్చరసికవరులస మెచ్చన్॥ ౨౮౮॥

౪. శోభనగీతము.

శ్రీతనుమధ్యాంబకును । శ్రీతనుమధ్యేశునకు।
ఈతఁడే నేతఁడే । నాతనుశోభనమే ॥ శోభనమే ॥ పల్లవి ॥

౧ శివుఁడవుగారవియనఁగన్ । శివయవుఁగాప్రభయనఁగన్।
ప్రవణులుచక్రాకృతిగన్ । దవఁగడుఁబోగడంగన్ ॥ శోభ ॥

౨. చంద్రునివలెశంకరుఁడౌఁ । జంద్రికవలెశంకరియౌ।
చంద్రమువలెశాంకరమౌఁ । జంద్రకాంతంబౌ ॥ శోభ ॥

౩. బిల్వేశుఁడుశిఖియెయవున్ । బిల్వాంబికశిఖయెయవున్।
బిల్వాటవికుండమవున్ । బిల్వముశ్రీఫలంబౌ ॥ శోభ ॥

౪. బిల్వాంబికగౌరియగున్ । బిల్వేశుఁడుశంభుఁడగున్।
బిల్వారణ్యమునిధియౌ । బిల్వమురత్నంబౌ ॥ శోభ ॥

౫. ప్రాసాదాక్షరతతినా । నీసద్గీతమువెలయున్।
భూసురమణికృతియగుటన్ । వాసింగనుఁగాతన్ ॥ శోభ ॥ ౨౮౯॥

కం॥ శోభనమేశోభనమే । శ్రీబిల్వేశులకఁటంచుఁ జెలువలాగిమహా।
శోభనగీతముఁబాడిరి । శోభనుగనిరసికులుపొరిఁజొక్కన్నిక్కన్॥ ౨౯౦॥

౫. మహాశోభనగీతము.

శోభనమే శోభనమే । శ్రీబిల్వేశులకు శోభనమే ॥ పల్లవి ॥

౧. ఈపెండ్లికూఁతునకు-నీపెండ్లికొడుకునకుఁ।జూఁవుఁజూవులనంగ-శోభనమే॥శోభనమే॥
౨. ఈయాలుమగలకు - నెన్నెన్నొవితముల । సోయగములనేర్పు - శోభనమే ॥
౩. ఈదంపతులను - మోదంబుసంధిల్ల । నూదిదారముఁజేయు - శోభనమే ॥
౪. ఈభార్యాభర్తల - వైభవమెసఁగంగ । శోభిల్లఁగాఁజేయు - శోభనమే॥
౫. ఈరత్నకృతికిని - ఈరత్నకృతిపతికి । నూరుతౌననమహా - శోభనమే ॥ ౨౯౧॥

ద్విపద॥ లాలియందుంచియా - లలనలుశివుల । లాలిపాటనుమించి - లలిఁబాడిరిట్లు॥ ౨౯౨॥

౬. లాలిపాట. తొట్లపాట.

లాలిశ్రీతనుమధ్య-లాలిమాయమ్మ । లాలిశ్రీబిల్వేశ-లాలిమాయయ్య ॥ లాలి ॥ పల్లవి॥

౧. బంగారుగొలుసుల-నంగైనదిద్ది । రంగారురత్నాల-రాజిల్లనిద్ది।
బొంగారుపూఁబాన్పు-పొలుపొందునిద్ది । సింగారములప్రోవ-నంగ్రాలునిద్ది॥లాలి॥

౨. మరచుట్టుగలదౌట-మానకతానె । వెరవారఁగాముందు-వెన్కలుంగానె।
పరువడినూగెడు-స్వాంతంబుగానె । స్ఫురియించునీలాలి-శోభనంబౌనె॥లాలి॥

౩. తనుమధ్యపనుపుము-ద్దనఁదోఁచుమున్న।వినువాఁకదాల్పెయాఁ-గననున్నమన్నఁ।
గనుకనేగౌరమ్మ-కాశ్మీరమన్న । యనువుగానెఱుపయ్యె-నవునెట్లొయన్న॥లాలి॥

౪. బిల్వాంబ తనుమధ్య-బిల్వాంబ నంగ । బిల్వేశ్వరుఁడుకీర-విభుఁడానన నంగఁ।
జెల్వొందుచున్నారు-శివులిందనంగ । శ్రీల్వొందెదరిదెంత-చెన్నొఁగనంగ॥లాలి॥
౫. అవుగౌరితమ్మితూఁ-డౌనాఁగనుండు । భవుఁడు రాయంచనాఁ-బరఁగుంగనుండు।
శివగంగభంగిని-శ్రీఁగాంచుచుండు । శివుఁడు పాల్కడలినా-సిరిమించుచుండు॥లాలి॥
౬. శివగౌరియమృతమై-చెన్నొందుచుండు । శివుఁడుపూర్ణేందుఁడై-శ్రమించుచుండు।
కవిరత్నమునన్నిట్టు-కన్పట్టనుండుఁ । గవిరత్నగీతమూఁ-గాదేవినుండు॥లాలి॥ ౯౩॥

తేఁటి॥ పూలబంతులాడెదరుస్త్రీపూరుషులని - పోలునుగా।
శివులఁజూచుచునిటుపాడిరువిదలలరఁ - దవునుగదా।
తేఁటులిట్లుండుననితెల్పతెఱఁగుదోఁప - దివ్యముగా।
రసికులల్లైరనఁగగీతరసముఁగ్రోలఁ - గ్రాలుగఁదా॥ ౯౪॥

౭. పూలబంతులాటపాట.

పూలబంతు - లాడెదరీ స్త్రీ - పూరుషులిటఁబోరిఁ - బోలుపలరన్ ॥ పల్లవి ॥
౧. శ్రీలెసఁగన్ - ధృతిపొసఁగన్ । జాలమేలు - లీలఁజేయఁగఁ ॥ బూలబంతు ॥
౨. చూడఁదగున్ - జూపులగున్ । చేడెలార - యాడుతేంట్లనఁ ॥ బూల ॥
౩. కంకణముల్ - పొంకముగాఁ । గింకిణులులియఁగఁ - బింకము వెలయఁగఁ ॥ బూల ॥
౪. ననలిలరా - లనుగిసరా । లనుగలవియుఁజే - లలుజీరాడఁగఁ ॥ బూల ॥
౫. అంచలాగిన్ - మించిమొగిన్ । పంచనెగిరి - వ్రాలులీలఁ ॥ బూల ॥
౬. చెలువలరం - జెలువలరం । జిలఁజేయుచులలిఁ - సౌలిమినిఁదెలుపుచుఁ ॥ బూల ॥
౭. బిల్వసతీ - బిల్వపతీ । చెల్వుగఁగూడెద - నల్వుగనిటులనఁ ॥ బూల ॥
౮. శివుఁడవుఁగా - కవిమణిగా । శివయవునినమణి - చెలువునఁదగుఁగద ॥ పూల ॥
౯. పదిటనుగా - పదిలముగాఁ । గదిరెడుఁబాడఁగఁ - గవిమణికృతియిది ॥ పూల ॥

కం॥ ఆయెడసుధాకరాస్యలు । మాయనికూరిమినిఁగూరిమంగళమవుశ్రీ।
శాయనిమంగళగీతము । నోయనఁబాడిరిరసికులకుత్సవమెసఁగన్॥ ౯౬॥

౮. మంగళగీతము.

మంగళమవుశ్రీశా । నీకువిజయమంగళమవుశ్రీశా ॥ పల్లవి ॥
మంగళమూశ్రీకిసర్వ । మంగళకునునీకునుశుభ ॥ మంగళమవుశ్రీశా ॥
౧. అంగజమదభంగహృతమ - తంగజగజపుంగవదయ।
పుంగవహయభృంగసరుచి - సంగతగళతుంగవిజయ ॥ మంగళమవు ॥
౨. ధృతకురంగధృతకురంగ - యుతవరాంగనుగుణచంగ।
క్షితిశతాంగశ్రుతితురంగ - హితభుజంగమాంగదజయ ॥ మంగళమవు ॥
౩. శృంగారితవామాంగశి - వాంగమహితగంగాధర।
భృంగీడితలింగాకృతి - భంగురభవభంగకశుభ ॥ మంగళమవుశ్రీశా ॥

౪. అంగీకృతబిల్వపురా - భ్యంగణగతబిల్వేశ్వర।
సంగీతప్రియతాండవ - రంగసాధుసంగనిత్య ॥ మంగళమువుశ్రీశా ॥

౫. మంగళభవమంగళగృహ - మంగళధవమంగళనుత।
మంగళకరమంగళమణి - మంగళకృతిమంగళహిత ॥ మంగళము ॥ ౨౯౭॥

తోటకవృత్తము.

అనిపాటలుపాడఁగ - నాలలనల్ । మునులుంగడుఁజొక్కఁగ - మ్రొక్కిసురల్।
జనులెల్లనుబెల్లుగ - సంతసముఙ్ । గనిమెచ్చఁగనిచ్చగఁ - గాంచనిరుల్॥ ౨౯౮॥

మహాస్రగ్ధరావృత్తము.

పరఁగెన్బిల్వేశహస్తా - ర్పృ్యహుతవహముఖ - ప్రాంహుతిప్రీతసర్వా।
మరసంఘంబన్నపానాం - బరకనకమణీ - మాల్యగంధాప్తధాత్రీ।
సురవారంబీడ్యనాట్య - స్ఫురదురుగణికా - సూత్రముద్వేలతూర్య।
స్ఫురితంబానందకందం - బుగఁబరిణయమిం - పుంబొరిన్పొంపునింపఙ్॥ ౨౯౯॥

కం॥ పాడిరితుంబురునారదు । లాడిరిరంభోర్వసులుమహానందమునఙ్।
గోడిగమూడెఙ్భృంగియుఁ । గూడిరిసురలిచ్చమెచ్చికూడిరిశివులుఙ్॥ ౩౦౦॥

తే-గీ॥ అందుమణిమందిరమునందునలరుపరమ । హంసతూలికాతల్పమునందుశివులు।
జీవదేవైక్యభావంబునెలఁగఁగూడి । రొలసిబిల్వయుబిల్వేశుఁడోంకృతిగను॥ ౩౦౧॥

కం॥ ఈశోభనకథనెఱుఁగఁగ । నాశోభనమెల్లవారికనెనమ్మిధున।
మ్మాశలుసఫలములవుజీ । వేశైక్యముసంఘటిల్లునిదిశివమయమా॥ ౩౦౨॥

సీ॥ బంగారముందిన్నపాదరసముభంగి వెలిసీసమునుదిన్న వెండివలెను।
మంచుగడ్డనుముంచుమంచినీరనఁగనుగప్రముగలసినగంధమనఁగఁ।
జక్కెరన్మెక్కినచక్కనిపాలనఁబటికబెల్లముఁగొన్నపానకమనఁ।
గాళిందిలోఁగొన్నగంగత్రెఱంగునవాపగంగ్రోలినయబ్ధిపగిది।
సంద్రముంద్రావినయగస్త్యచందమునను । హస్తిసమితినిమ్రింగినహరియనంగ।
గౌరిబిల్వాంబఁదనుమధ్యఁగలపికొనుచు । బిల్వనాథుండుపూర్ణేందుచెల్వుఁగాంచె॥

సీ॥ ఒకయందెపసవెట్టనొకయందెబుసకొట్ట జీరయుఁబులితోలుజీరువార।
గలగలల్బుసబుసల్గాజులుమురుగులై కనుపట్టసందిటికడెములట్ట।
నైకయేనుఁగుతోలురాకొట్టఁజనుమిట్టఁగమ్మయుఁబాపపోగిమ్మిడఁగడుఁ।
గొప్పనుజడముడియొప్పఁజీఁకటిమ్రాఁకుచిగురువెట్టినయట్లుచెలువుమివులఁ।
బూసరియుమినువాఁకయుసూసకమును। గ్రొన్నెలయుఁబేరుఁబున్కపేరున్నెగడఁగఁ।
దల్లియునుదండ్రియునొకండెతాననగు । నర్ధనారీశుబిల్వేశునభినుతింతు॥ ౩౦౪॥

కం॥ ఆరూపంబునశ్రీశ్వరుఁ । డాలింగంబుననెయయ్యెనంతర్ధానం।
బీరలురలలకభేదం । బారయుఁడీగౌరిలింగముగుటిటఁదెలియుఙ్॥ ౩౦౫॥

కం॥ జీవత్వముస్త్రీత్వముగా । దేవత్వముపురుషతగనుదేటపడియెడిఙ్।
గావునజీవుఁడుశివయని । దేవుండుశివుండటంచుఁదెలియంగఁదగుఙ్॥ ౩౦౬॥

కం॥ తాముసుఁడు కాళియగుగా । రీమహిళయొ రాజసుందుఁ శ్రీబిల్వాంబా।
నామముగలతనుమధ్యయె । యామహిసాత్వికుఁడు జీవుఁడగుణతశివుఁడా॥ ౩౦౭॥

తే-గీ॥ గుణముగుంబాశముగుటచే గుణులుపశువు । లెల్ల జీవులునిర్గుణుఁడీశుఁడొకఁడె।
పశుపతియు దేవుఁడనఁగను బ్రథితుఁడయ్యె । నిట్టులుండెడు తత్త్వము నెఱుఁగవలదె॥

తే-గీ॥ పాశయుక్తుండు జీవుండు పాశముక్తుఁ । డైనశివుఁడని యామ్నాయమ నెడుఁగాదె।
సాంఖ్యయుక్తినిఁజూడుఁడీసరిపడియెడిఁ । ద్ర్యర్థకంబగుగుణము పాశార్థమిచట॥

కం॥ మందరపదార్ణసంఖ్యా । సందోహంబున ననుమాయజాడయగపడుణ్।
సందేహమేలబిల్వము । నందారకమాను గాననమృతమిటనగుణ్॥ ౩౧౦॥

కం॥ కాననెయిమయీమారెడు । కాననె కాశీత్వమెడలిగౌరిగనామెణ్।
దానే బిల్వంబై మఱి । శ్రీనాథునియందు నైక్యసిద్ధిం గాంచెణ్॥ ౩౧౧॥

ఇంద్రవజ్ర॥ ఆదిత్యవర్ణేయను-నర్హమంత్రం । బీదివ్యదేశంబున-నిద్ధభక్తిణ్।
శ్రీదేవి నేవాంగము-నేయలేముల్ । వేదీఱుఁగల్ముల్గడు-వేడ్కఁగల్గుణ్॥ ౩౧౨॥

ఉపేంద్రవజ్ర॥ అపేక్షయే స్మోక్షము-నందునందుం । గృపాళువుంబిల్వవ-నేశుఁగొల్వణ్।
దపోఽధిక శ్రీదళ-ధర్మపూజణ్ । జపంబున స్మోక్షము-సంఘటిల్లుణ్॥ ౩౧౩॥

ఉ॥ పుట్టినయిల్ హిమాచలముఁబోకడవెట్టిసురౌప్యమైనయా।
మెట్టినయిల్ ధరాధరము మేకొనకవ్వలఁగవ్వపున్మలణ్।
దొట్టియుఁగాశివైయిచటఁదోఁచితిగౌరివిగాఁగబిల్వమై।
మట్టుగ శ్రీశుఁగొంటితనుమధ్యరొ జీవగతుల్ స్ఫురింపఁగణ్॥ ౩౧౪॥

సీ॥ అఖిలలోకాంబనీయంఘ్రిపద్మంబులఁ జెందిన దేయపుశిరముశిరము।
ఈశ్వరిని నుఁగాంచు నెక్కుడుభాగ్యంబుఁగాంచిన వేయగుఁగనులుగనులు।
ఉమనీకు బిల్వపత్రములఁబూజలొనర్చు శ్రీగలదెదియదిచేయిచేయి।
ఏకవల్లియు తానీకుఁ బ్రదక్షిణకలన నెప్పెడునవి కాళ్లుకాళ్లు।
ఓశివా సర్వమంగళయోసిగౌరి । నుడువు నేనీదు పేళ్లది నోరునోరు।
మహితముగనెన్ను నేనిన్ను మనముమనము । తరుణి తనుమధ్య త్వద్భక్తినరుఁడు నరుఁడు॥

మ॥ అహహా గేహినిబిల్వభూరుహముగా నావిర్భవింపంగఁజే।
సిహతాత్కారమునందదీయదళముల్ శ్రీమించఁగాఁగాంచియ।
త్తుహినాద్రిప్రభవంగ్రహించితివితోద్దోబిల్వమాహాత్మ్యముణ్।
మహికిందెల్పనుగాదె బ్రమ్మెక్కెడము శ్రీమద్బిల్వనాథేశ్వరా॥ ౩౧౬॥

సీ॥ బిల్వనాథానిన్నుఁ బ్రియముమైవినకున్నఁ జెవులుగావవి కొండగవులుగాని।
బిల్వేశ్వరానిన్ను వీక్షింపకున్నను గనులుగావవి బొగ్గుగనులుగాని।
బిల్వపతీనిన్నుఁ బేర్కొనకున్నను వాయిగాదది పెద్దగోయిగాని।
బిల్వనాయకనిన్నుఁ బ్రీతి నెన్నకయున్న నెడదగాదది చెడ్డ బెడదగాని।
శ్రీకరుండనీకుఁ జేమోడ్పకున్నను । గేలుగాదు మొద్దువాలుగాని।
శ్రీమహేశనీకుఁ జేయకున్నను సేవ । మేనుగాదు దుష్క్రమానుగాని॥ ౩౧౭॥

అమృతవాహిని॥ నుతింతుం దనుమధ్యాంబ । న్నుతింతుం బిల్వనాథునిన్।
మతిం గౌరీపురీచిత్ర । హితచారిత్ర మెంచెదన్ ॥ ౩౧౮॥

సీ॥ ఆమహాకాళియెంధై యేకవల్లి నాఁదొలఁచునలత్మ్మలబలువిడివడి।
సుమమహావాణిధ్యానమరి గౌరీతీర్థమనజ్ఞానలత్మ్మలననుపుపఱుచు।
మామహాలక్ష్మిలక్ష్మిమహీరుహమయితనుమధ్యనాశివాప్తినిడుముక్తి।
నొంకృతిబిల్వమైయొప్పెడునని చెప్పనిటననశివుఁడుబిల్వేశుఁడగుచు।
వెలుఁగుఁగువలయభాంధవవిలసితుఁడయి । యేదితత్త్వత్రయైక్యసుబోధమొసఁగు।
నేదిశైలూషశాండిల్యమోదమిడెడు । దానిగౌరీపురీనుతింతుశ్రీనిధిగను॥ ౩౧౯॥
౫

కం॥ వాగర్థయోగమనఁగా । బాగుశివయోగముగలవరకృతిమణియా।
శ్రీగౌరీపురిచరితము । దాఁగూర్చెన్ శోభనములఁదనభక్తులకున్॥ ౩౨౦॥

ఫలసదనవృత్తము.

అనియిటుశివచరిత-మనువుగను నూతుం।డనెఫలసదనమిది-యవునెనయుఁడంచున్
వినిమునులుముదమున-వివిధముగ గౌరిన్।మును పుతదధిపుఁబురిఁ-బొగడిరతిభక్తిన్॥

తే-గీ॥ అమరుబిల్వేశ్వరీయకావ్యమణినిద్ధి । యాను గౌరీపురీబింబమనద్వితీయ।
మైన గౌరీశసమపద్యమానితంబు । గాన గౌరీశబింబమూఁగాంచుశ్రీశ॥ ౩౨౨॥

అభినవతామరసవృత్తము.

అభినవతామర-సాభసునేత్రా । శుభకరభక్తసు-శోభనగాత్రా।
ఋభుమునివందిత-శ్రీసుకళత్రా । ప్రభువరరక్షక-పక్షిపపత్రా॥ ౩౨౩॥

ఉత్పలమాలావృత్తము.

ఉగ్రముఖాత్మనామనవకోదితమోదితపద్మసంభవా।
యుగ్రముఖాయనుగ్రముఖయుద్ధతదైత్యహరాహరాంచితా।
యుగ్రముఖాహృదాయితవిధూయదరాంగకృతారవిందజా।
యుగ్రముఖాదిమంత్రప్రణవోత్తమసౌధవిహారమాధవా॥ ౩౨౪॥

మంగళమహాశ్రీవృత్తము.

మంగళగిరీశజయ - మంగళకరేశశివ - మంగళశివాగ్రజశివాంగా।
యంగజగురూమణిమ - యాంగదపరాంగదన - రాంగకలితాహరివరాంగా।
సంగతసుదర్శనన్న - శంసజనకర్శనప్ర - శంసనవిమర్శకృదపాంగా।
యంగజితరాజతధ - రాధరధరాధరక - రాదరహరావహరసంగా॥ ౩౨౫॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్యతిష్యోపజ్ఞాఽఽక్షర సాంఖ్యాచార్య
పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొఁకొండ వేంకటరత్నశర్మ
వినిర్మితంబై,
కవిమణినామంబునంబరఁగు శ్రీబిల్వేశ్వరీయంబను
పద్యకావ్యరత్నంబునం ద్వితీయము, గౌరీపురీబింబము, గౌరీశబింబము.

శ్రీ బిల్వేశ్వరాయ నమః.

బిల్వేశ్వరీయము.

తృతీయబింబము.

విష్ణుపురీబింబము, శ్రీశేశబింబము.

కం॥ మంగళలక్ష్మీసంగత । సంగతసుగుణాగుణార్ణసంపద్వర్ణో।
త్సంగాసంగాయితసుఖ । భాంగాయంగాయితనరహరిహార్యక్షా॥ ౧॥
3

మ॥ మహిమాధిక్యముఁ గాంచె విష్ణుఁడెవనిన్ మ్మాలూరపత్రార్చన।
న్బహు సంతుష్టునిఁ జేసి చక్రియగుచున్ సర్వామరశ్రేష్ఠుఁడై।
మహికిన్ శ్రీకినుఁడై శివైక్యమున సన్మాన్యుండునై మంగళా।
వహుఁడై యాశివువిష్ణుపుర్యధిపు బిల్వక్షేత్రగుం గొల్చెదన్॥ ౨॥

కం॥ నావారు విష్ణుపురియం । చా బిల్వవనమున కాహ్వయముగల్గుటకున్।
భావింపఁదగిన హేతువు । నీవీవడిఁ జెప్పుమనిన నిట్లతఁడనియెన్॥ ౩॥

శా॥ ప్రాసాదాఖ్యము నుత్రిఖండతననం బైల్వచ్ఛదద్యోతకం।
బై సొంపొందుఁ ద్రయీవిరాజితము ద్రేతాలంకృతం బౌటనా।
వాసింగాంచుఁ ద్రితాత్తరామచరితన్ భాస్వత్త్రిపాద్ధర్మమా।
శ్రీసంపన్నము నన్యగంబు నమించె న్విష్ణుపుర్యాఖ్యయున్॥ ౪॥

సీ॥ ఎవఁడన సూయయ న్సువిమలారణియందు జాతవేదుండన జననమొందె।
నాత్రిమూర్తులకును ధాత్రీసురుండెక్కవని తెల్పననయ్యెనత్రిపుత్రుఁ।
డయ్యెమాహేశ్వరుండయ్యుమహేశ్వరుం డొనరించె శంభుస్తుతిని మహిమను।
బ్రాసాదసంకలితాసాదితార్యాకృతిం జేసె శ్రీచక్రముం జెలువుగ।
నింద్రుమదమున ణంచె నుగృష్ణజిష్ణుఁ । జేసె స్యాలకసౌహార్దభాసితుఁడనఁ।
బాండువంశంబు నెగడించె భద్రమూర్తి । యతఁడు మునిమాత్రుఁడే జగద్వ్యాప్తకీర్తి॥

కం॥ ఉగ్రుఁడు సదసదనుగ్రహ । నిగ్రహసముపాత్తనియమనిరుపమమునిరా।
డ్విగ్రహుఁడు నిర్జితేంద్రియ । విగ్రహుఁడు సమగ్రరౌద్రవిగ్రహుఁడు గనన్॥ ౬॥

కం॥ గర్వితనరసురసురరిపు । దర్వీకరగరుడుఁ డధికతమ ఘోరతపో।
దుర్వారుఁడు దుర్వాసుఁడు । దూర్వాసుఁడు దమితభువనదూర్వాసుఁడటన్॥ ౭॥

చ॥ ఒనరఁగఁ జేయుచుండి తప మొక్కదినంబున వేడ్కనే గెగ్ర।
క్కనవనమాలిప్రోలికిని గొండితఁ డేయగుఁ బుండరీకమం।

చనిఘనభీతిమైనొదిగియక్కఱమ్రొక్కఁగనందనందనుం।
గనఁబడెనొంటిపాటుఁడనికంజదళాక్షుఁడు గాంచినిల్వఁగన్॥ ౮॥

మహాస్రగ్ధర॥ కనియెందుర్వాసుఁడందుం గనకవసనునిం గౌస్తుభశ్రీసమేతున్।
వనజాక్షున్వైజయంతీ పరికలితురవి స్పర్ధికోటీరభూష్ణున్।
వనజాస్త్రప్రాయచక్రు న్వనజరిపులసత్పాంచజన్యంజగద్రం।
జనునిన్సాంధ్యారుణాభున్ శకునపతిహయున్ జారురోచిష్ణువిష్ణున్॥ ౯॥

మహాస్రగ్ధర॥ కనియిచ్చెన్ శ్రీదళస్రగ్వర మొకటిని శ్రీకాంతబిల్వాటవిన్ శ్రీ।
తనుమధ్యాబిల్వనాథు ల్దయనిడినదిదౌఁ దాల్పుమీవంచుఁ బేర్మిన్।
వనజాక్షుండప్పుడానిం బ్రభుతనుగొని యా పక్షిరాజోత్తమాంగం।
బుననుంచెంజంద్రునంకం బువలెనదిదగెం బుద్ధిగర్వానుగంబా॥ ౧౦॥

చ॥ మఱియలబిల్వమాలికతమంబడెజాఱితుమానుగంబుగం।
జుఱచుఱఁజూచియత్రిజుఁడుశోకమురోషముసందడింపఁగం।
గఱకుతనంబునంబలికెఁగానవెగర్వముచేతనోహరీ।
మెఱఁగెదుగాకయంచుఁగడునేఁపునదీపితకోపుఁడైవడిన్॥ ౧౧॥

కం॥ ఆసకునేవారగుదురో। దాసులులోకులకునెల్లదాసులువారల్।
దాసియగునాసయెరికి। దాసులుగాలోకులెల్లఁదగవారలకున్॥ ౧౨॥

సీ॥ సంపదయాధనసక్తులకింపునసక్తులకద్దియెసంగుఁగంపుఁ।
గలిమియయాతనుగాంచనశైలముగాంచఁగనద్దియుఁగాదెతృణము।
శ్రీవంద్యమవుతమర్థికిశ్రీవిషమవురక్తిఁగనమిదృథమతికింగనుఁగొన।
నగునుసంపత్తిగేయంబునర్థరతునకౌనుహేయంబుత్యక్తాశునకును।
తెలియకయకల్మివీకఁజీఁకులగువార। లెల్లవారలఁగనియెదరేకరీతిఁ।
గాంత్రుధృతరాష్ట్రువిఖ్యాతిఁగనరొకొనడిఁ। దనరఁదనహానిలోకనిందయనెడినుడి॥

శా॥ సంపద్గర్వవిశిష్టదుష్టనిదురాశాపాశబద్ధుల్నరుల్।
సొంపొందంగనుగొల్చుచుందురుపిశాచుల్పేనిబేతాళునా।
నొంపంద్రుంపవలంతులైనవిబుధుల్నావ్వొందఁగానోర్తురే।
చెంపంగొట్టినయట్టుతిట్టెదరుగాశ్రీగర్వముంబాయఁగన్॥ ౧౪॥

ఉ॥ కన్నులఁజూపుగల్గిననుగాంచఁగనీదెదురైనవీనులన్।
బన్నగవిన్కిగల్గినఁదవన్విననీదిఁకనోరుపల్కఁగా।
నున్ననుబల్కనీదుమఱియున్ననుజేతులుమ్రొక్కనీదుసం।
పన్నిగర్వమత్తైవులుఁబాపెడిలేవడియెన్విరక్తుఁడేన్॥ ౧౫॥

కం॥ కలిమినిఁగలిగెడుగరువము। బలుదయ్యముదానిఁదోలవలఁతివిరాగుం।
డలుకనిడుశాపమవుమను। వలగామెడలెడునుమేలయవుఁగాదెకనన్॥ ౧౬॥

కం॥ శ్రీమంతుఁడననుకొనకుము। శ్రీమద్బిల్వస్రజంబుక్షితిపాలగుటన్।
దామోదరనీశ్రీనినుఁ। దామోదంబఱఁగవదలుతమనిశపించెన్॥ ౧౭॥

కం॥ అంతను పేంద్రుం డెంతయు । వంతనుగని గరుడిడిగ్గి బహుభంగులశా।
పాంతముఁ బ్రార్థించెను శ్రీ । కాంతమునికి నెరఁగి కరుణగలుగనిటుల నెన్॥ ౧౮॥

కం॥ అపరాధియగుట నాపతి । శపియించితివీవుదవును శాపాయుధనే।
నపరాధమేమి నేసితిఁ । గృపలేకెడఁబాపెదు పతిహితమెమునీశా॥ ౧౯॥

కం॥ తప్పొకఁడొనర్పవేఱూరు । నొప్పించుటగోడెగుమ్మనోవుననావున్।
దెప్పననడచుటగాదే । త్రిప్పమునీశాపమునని శ్రీవేఁడఁగదున్॥ ౨౦॥

ఉ॥ కాదుమదుక్తివ్యర్థముగఁ గాఁగల దేదదిగాకమానదీ।
పాదకృతార్థవిప్రజమునందెద వెందటబిల్వనాథునిన్।
మోదమెసంగఁగంగొలువుమా రెదునీపతిఁ గాంచియంచునా।
శ్రీదయితుంగనుంగొని హరీగతినీకిదెయంచు వేసనెన్॥ ౨౧॥

మ॥ మునిశాపంబునఁ జేసి శ్రీకి హరికి న్మోహంబు సంధిల్లెనం।
తననంతుండునగెంకతం బెఱుఁగమిం దానిందిరాదేవియుం।
దనసీవివ్వడినవ్వినాఁడవనినందోఁచుంగనందెల్వియం।
చనె నేఁదెల్వని లేనిదాననుకొనానాసందియంబేమనెన్॥ ౨౨॥

చ॥ అనిమఱివెన్నుఁడిట్లనియె నారయ నేరవు కారణంబుఁదె।
ల్వనిఁగలదానవేతెలివిలేమి నెపూనెదుదుర్విదగ్ధతన్।
వనితపతీంగితంబెఱుఁగఁ బ్రౌఢిమ లేనిదియేని నాయికా।
మణియగునెక్కుపుత్రికగమానితయామఱివీణచిల్కనాన్॥ ౨౩॥

మత్తకోకిల॥ నావుడుంగడుఁగిన్కయెచ్చఁగ - నాథునింగని లక్ష్మినీ।
జీవితంబునముల్కిపోల్కిని - నెట్టులెట్టులపల్కెదా।
రావిభుండననింతి నెంతయు - రంజిలంగను జేయువాఁ।
డావెలందుకగందికుందఁగ - నాడువాఁడుప్రియుండొకో॥ ౨౪॥

కం॥ పానుపుననున్నమగఁడగుఁ । బానుపెడలెనేని యముఁడు భార్యకుఁ బురుషుం।
డౌననెడి నానుడిని నో । శ్రీనాథా వింటిఁ గంటిఁ జిత్తంబలరెన్॥ ౨౫॥

చ॥ అనవుడు నిన్ను నాయెద నెయక్కఱనెక్కఁగఁ జేసి నెక్కొనం।
గనుముదమందుచుందు నెడఁగాంచను నీయది తెల్వితక్కువం।
జనవునఁదెల్పనిల్పుకొనఁజాలక ప్రేలెదు స్త్రీస్వభావమున్।
ఘనముగఁజూపితౌను శునకంబునకౌనె ఘృతాశనంబనన్॥ ౨౬॥

చ॥ అనువుగ నాలినుంచుకొని యాదటరంజిలఁ జేయఁజాలఁడే।
న్మనుబురుషుండు పెండ్లికిని మొగ్గకయుండు తెలగ్గచేసికొ।
న్నెవిడనాడు తెగ్గదియనాకు ఘటిల్లెనభాగ్యమేమనం।
జనునిను నాడనీకననుజాయఁగనిచ్చినతండ్రిదూఱదన్॥ ౨౭॥

మ॥ అనుడు న్వ్యాసుఁడు వల్కెఁ గేశవుఁడు నీకౌఁగాముఁ గండిందిరా।
తనయుల్ వాక్పతిదర్పకుల్ గదకపర్దస్ఫీతనీకూఁతురిం।
కనుద్వాత్సోదరులన్ హృది న్నెలకొనంగాఁ జేసికొన్నాఁడని।
న్నన నాఅమ్ము నుదింపనబ్ధిశయనుం డైతింగొ అంతేమిటన్॥ ౨౮॥

కం॥ శ్రీనీకు నన్ని గుణములు । జానవు రెండేగుణములు సమకొనవయ్యెన్।
మానుగ నెఱుఁగమి మొదటిది । పూనియొరులు చెప్ప వినమి వో రెండవదా॥ ౨౯॥

సీ॥ అవివేకుల నెకాక సువివేకులను నీదుకడకంటి చూడ్కి నిక్కముగఁ గనదు।
అజ్ఞానుల నెకాక సుజ్ఞానులను నీదుకడకంటి చూడ్కి నిక్కముగఁ గనదు।
లోభుల నే కాక లోభదాతల నీదుకడకంటి చూడ్కి నిక్కముగఁ గనదు।
దుర్వృత్తుల నె కాక దురితదూరుల నీదుకడకంటి చూడ్కి నిక్కముగఁ గనదు।
నీ వెవరిఁ బొందెదవొ వారు నిక్కముగను । దెలివి లేకయె మత్తులై తెగడఁబడుచుఁ।
దెగుదురనని న్ను వేఱుగఁ దెలివి లేని । దానవని వ్యర్థముగ నేల పూని పలుక॥ ౩౦॥

కం॥ మామానిని మతిచలమనఁ । గామారుఁడు మారుతుఁడు ను గద గురు సాక్షుల్।
మామానిని మతి నీయది । యామతిచంచలము పంచమాంచితవు గదా॥ ౩౧॥

కం॥ సిద్ధము చాంచల్యంబు ప్ర । సిద్ధము కామం బె కొడుకు సిరి నీకగుఁగా।
బద్ధుఁడు లుబ్ధుఁడు చిలుకగ । బుద్ధిన్ని న్నెన్ను నే ముముక్షువు లక్ష్మీ॥ ౩౨॥

తే-గీ॥ శ్రీగళుఁడు నీలకంఠతఁ జెందె ఘనత । శ్రీవరుఁడుగ నెఁ గృష్ణత శ్రీధరత్వ।
మందు రేమందు నార్యోక్తి వ్యర్థమగునె । యరయ శ్రీయన విషము శ్రీవాదు గాదె॥ ౩౩॥

కం॥ నిన్నన నేటికి స్త్రీజా । తి న్నె కొనియుండు నఘతతియె పుట్ట న్నె।
కొన్న విస దారి తీరున । నన్ను చెలువయే చిలువయయ దెవి సమరయన్॥ ౩౪॥

కం॥ మగువయవు నగ్గిమంటన । మగఁడగుఁగా వెన్నముద్ద మాడ్కి నగుట నే।
మగువ గరఁగించు మగనిని । మగఁడగు సగమా శివుల నుమన మెఱుఁగ మొకో॥ ౩౫॥

కం॥ తలఁచిన దాపంబొదవును । దిలకించినఁ బిచ్చిపట్టు తెఱఁగు ఘటిల్లున్।
జెలువని యంటిన స్మృతియఱుఁ । గలసినఁ గరఁగించు మిత్తిగద సతి ప్రియయే॥ ౩౬॥

తే-గీ॥ మిత్తిగదుఁ గ్రూరచిత్తంబు హత్తఁదనకు । నయ్యె స్త్రీరూప గాఁ జల్ల నమ్మఁ బోయి।
ముంత దాపఁగ నేటికి నింతియె యగు । మృత్యువని యెంతు రార్యులు సత్యముగను॥ ౩౭॥

తే-గీ॥ కాన నె ముముక్షువులు యోగకలనఁ బూను । వారలు ప్రతీపదర్శిని న్వామవామ।
లోచనం బ్రమదను గామినీచరిత్ర । నరకపురమార్గమంచని పారిఁ ద్యజింత్రు॥ ౩౮॥

కం॥ చెలువయె సప్తవ్యసనం । బులలోన న్మొదటిదగుటఁ బురుషోత్తములా।
చెలువల పొందొందరు మఱి । తిలకింపరు విన్నఁ గన్నఁ దెగడుదురు గడున్॥ ౩౯॥

కం॥ సంతానార్థమెకూడెద । రింతుల సంతాన మొదవ నెడ లెదరు ఘనుల్।
సంతసమునఁ గొని కొలుచున । నంతరమున వరిక సవును ద్యజియించు క్రియన్॥ ౪౦॥

తే-గీ॥ కలుగ ననుకూలదాంపత్యములరుఁ గొంత । మేలు తత్కాలసుఖదమై పోలు కతనఁ
గలుగఁ బ్రతికూలదాంపత్యములరుఁ జాల । మేలు సన్న్యాసమున కదిమూలమగుట॥ ౪౧॥

మ॥ అన నాశ్రీధరుఁ గాంచి శ్రీయనియెఁ దా నత్యంతరోషాంధతం
గన నేనీ దినృసింహరూపమును వేడ్కం బ్రహ్మచార్యాకృతిన్
జననీమారణఘోరచర్యమతిభూజాత్యాగగార్హస్థ్యముం
గనెదన్ సన్న్యసనోరుచారుచరితం గావింపుమిష్టార్థమున్॥ ౪౨॥

భుజంగప్రయాతవృత్తము.

అనంగానతం డెంతో-హర్షంబుఁ బొందెన్ । గనంగంటి సన్న్యాస-కాంతౌఘలంబున్
దనంతన్ లభించెం బ-దార్థంబు మేలౌ । వనం బద్ది బైల్వంబు-వాటంబటంచున్॥ ౪౩॥

కం॥ అనితలఁచి సిరిని వీడ్కొని । చనుదెంచె నధోక్షజుండు శాండిల్యవనం
బున కటఁ దపమును జలుపన్ । వనితకు లోఁబడు నె మోక్షపరుఁడు విడిపడున్॥ ౪౪॥

పంచచామరవృత్తము.

కనుంగొనెం భుజంగశాయి - కమ్రపల్లవోల్లస
న్మనోజ్ఞసత్కపర్దమున్స - మద్యుతిద్యునిమ్నగా
ఘనంబు సత్ఫలోద్యదిందు - కాంతమున్ శివాంగమా
ననంగ డుం జెలంగు బిల్వ - శాటవిన్ దమోరవిన్॥ ౪౫॥

శా॥ గౌరీదేవి శివైక్యమొందఁ గని యక్కంజాక్షుఁ డక్కైవడిన్
గోరెన్ దానును గాఁగ యోగకలనన్ గూరెం గరంబక్కటన్
గౌరీతీర్థమునందుఁ గ్రుంకి తపముం గావించె ఘోరంబుగా
మారేడుల్ దనునీడఁ బండులను సమ్మానింప నార్యాప్తినాన్॥ ౪౬॥

శా॥ ఆ గౌరీపురి బిల్వనాథనిలయం బందెందఱో దండడి
న్రాఁగా నేవ యొనర్పఁ దీర్థమున స్నానంబుం బొనర్పం బోరిన్
దాఁగూర్చుండి తపం బొనర్చు టకటం దైవారమిం జేసి పోఁ
గాఁగోరెన్ హరి వేఱు చోటికిఁ దపఃకార్యంబు నానే పురిన్॥ ౪౭॥

చ॥ కనె వనజాక్షుఁ డందుఁ గ్రతుకార్యసుదీక్షితు శైవదీక్షితున్
వినుతచరిత్రు సూత్రకరు విశ్రుతు నాశ్రితరక్షశిక్షకున్
జననుతు యోగిచంద్రు గుణసాంద్రు మహామహనీయ గేయునిన్
ఘనమునిముఖ్యు సత్తమునిఖ్యాతుని శ్రీతునిఁ బ్రీతు గౌతమున్॥ ౪౮॥

ఉ॥ గౌతముఁ డచ్యుతుం గరము గారవ మారఁగఁ గాంచి స్వాగతం
బీతజనీకు నాకు సురమేశ దశాకృతి వైష దక్షరిన్
ఖ్యాతముఁ జేసి నాఁడవిఁక నారయఁ జేయుము తారకంబు వి
ఖ్యాతము గాన మస్కృతినిఁ గాంచుమ మత్కృత మోజగద్గురూ॥ ౪౯॥

కం॥ అష్టాక్షరమంత్రేడ్యుఁడ । వష్టాంగను యోగనిష్ఠకధినాథుఁడవో।
యష్టాపదాంశుకానా । సాష్టాంగనమస్కృతిన్మహాదయఁగనుమా॥ ౫౦॥
క్షితివృత్తము॥ అ । ను । చు । ను ॥ ౫౧॥

శా॥ ఆతిథ్యమ్మొనరించియమ్మునిమహాహర్షంబునంబల్కెనో।
శ్రీతావెన్నుఁడమున్నుమోహినిగనైయీశుందగంబొందిసం।
ప్రీతిందత్తనువర్ధమొందితివిగౌరీరూపయుక్తిన్మహా।
ఖ్యాతింగాంచెదుగాకశంకరశరీరార్ధంబునీరూపునన్॥ ౫౨॥
జనవృత్తము॥ అని । యని । పను । పను ॥ ౫౩॥

మ॥ శివవామాంగముదానయాటకటనాశ్రీనాథుఁడీశానది।
గ్భువిఁగంజాచలపాదమందునిలువంబోయెన్ శివాఖ్యంబునన్।
శివనారాయణుఁడన్ప్రథంగనియెనాచెంతంగరుత్మత్ప్రథా।
నవిధానంబుననొక్కతీర్థమొనరెన్నారాయణాభిఖ్యమై॥ ౫౪॥

మ॥ తపమందుంబొనరించెవెండియునుదాత్తశ్రద్ధనత్యంతభ।
క్తిపరుండైహరినెమ్మనమ్మునమహాదేవైక్యవేదోక్తిశై।
వపథంబుల్పరిగాఁగయోగనిధియైవాలారెరోమాంచయు।
గ్వ్యపదేశంబునబిల్వతంగనుచాగింప్రార్థించుబిల్వేశ్వరున్॥ ౫౫॥

చ॥ అగపడెవేఁడిదొల్దొలుతనచ్యుతునాదలభుగ్గుభుగ్గనం।
బొగలెగనెన్ శిఖల్నెగసెఁబ్రోదిగభగ్గనిభగ్గనంగస్వ।
ర్గగతులుదల్లడిల్లఁగనికౌశికుఁడయ్యెనుగౌశికుండురం।
భఁగనిసురాంగనామణినుపర్వెలఁగావవెవేవనీవనా॥ ౫౬॥

ఉ॥ దేవరదేవరుంగెలిచితెచ్చెదమెచ్చెదుగాకయాకడన్।
శ్రీవరుఁడైననేమఁటన్నృసింహుఁడునైననునాకులోఁకువా।
భావమునందుఁగుందకుముభద్రమునీకగుఁగాకనాకొయా।
భావజుఁడేసహాయుఁడుగభాసిలునన్నెడఁబాయకెన్నఁడున్॥ ౫౭।

కం॥ అనిరంభపలుకజేజే । దణిమెచ్చెనువేల్పులెల్లఁదగుఁదగునని మె।
చ్చనుమఱియచ్చరలిచ్చను । జనుఁజనునని మెచ్చరంభసంరంభమునన్॥ ౫౮॥

తే-గీ॥ ఉన్ననన్ననన్నెడఁబాయకెన్నఁడనితి । కర్తమదనుండొమఘవుండొగౌరవమ్ముఁ।
గాంచుమమ్మనీప్రాపునఁగాంతుమేము । ననుచుఁదిన్నఁగమేనకయన్ననగుచు॥ ౫౯॥

కం॥ ఐనన్నారమ్మనుచు । న్మేనకఁదోడ్కొనుచునింద్రునిన్వీడ్కొనుచున్।
నూనాస్త్రుఁడునువసంతుఁడుఁ । దోనరుదేరంగరంభదాడిఁబడివచ్చెన్॥ ౬౦॥

ఉ॥ అంతననంతకాంతలతికాంతలతాంతనితాంతవాసనా।
క్రాంతమిళిందబృందమువిరామసురామఫలాశనాగతా।
శ్రాంతశుకోత్కరంబునుకిసాలరసాలచరత్కుహూరటం।
బెంతయునొప్పెనామునియకృత్రిమచిత్రచరిత్రపాత్రమై॥ ౬౧॥

చ॥ చిలుకహుమాయినెక్కి కడుఁ జెల్వుగఁ జక్కెరవిల్లు పూవుటు।
ల్కులగమిఁబూని పూనికసుగ్రోల్మ్యసలింగలడాలుడాలుచూ।
డ్కులమిఱుమిట్లుగొల్పమునుగోయిలలిమ్ముగఁగొమ్ములూదఁగా।
నెలగొడుగై వెలుంగరతినెయ్యుఁడు వెల్వడె స్వారిమీఱఁగన్॥ ౬౨॥

శిఖరిణి॥ సయోగుల్నిత్యంబున్సకలసుఖము - ల్సాలనెనయన్।
వియోగుల్దుఃఖంబుల్వివిధములను - ర్వింగనఁగడున్।
ప్రియంబారన్మారుండడరెఁబుడమి - న్వేడ్కనుదపన్।
క్షయంబాపాదింపన్ క్షముఁడననియా - చామలలరన్॥ ౬౩॥

ఉ॥ ఆలలనల్గనుంగొనిరిహర్ష మెసంగఁ బ్రకర్ష హేమలిం।
గాలయమాననన్ఫలసమంచితమైగిరిజాంగరోచులం।
గ్రాలెడులేఁజిగుళ్లఁబగి రాజితరాజతశైలలీలఁగాం।
డాలిఁబొసంగుబ్రమాఁకులము దావహమానలబిల్వకాటవిన్॥ ౬౪॥

మ॥ అనెనామేనకతోడరంభగడునాహ్లాదంబుతోడం జెలీ।
కనవేసచ్ఛకునంబుగంగనఁబడుం గాంచన్రమామానినీ।
మణివక్షోజఫలాఢ్యమైయధరసంభావ్యచ్ఛదోపేతమై।
వినుతాచ్ఛాంబరసత్ప్రకాండయుతమైబిల్వాటవీరూపయా॥ ౬౫॥

కం॥ నావుడుమేనకయనియెన్ । శ్రీవనియనెదీవుమనకుఁజేరఁగనగునే।
శ్రీవిభునిటనీతాకాం । తావల్లభుఁడితఁడగుటనుదనికెడువెఱపే॥ ౬౬॥

కం॥ అనరంభనవ్వి వెఱపా । నని జంకకుసోదరిగదయబ్జమునకుఁగా।
వునమఱియీతఁడుకృష్ణుం । డనియెఱుఁగవెకుబ్జబొజుఁగుననవుడువేడ్కన్॥ ౬౭॥

కం॥ కనిరయ్యచ్చరలచ్చట । ఘనకీలాఫీలకీలికైవడిదీప్య।
ద్దినకరుకరణిని వెలిఁగెడు । ననఘుఁదపోనిధినియోగనారాయణునిన్॥ ౬౮॥

సీ॥ యమముపాదాశ్రయమైయొప్పనియమంబు సత్ప్రచారముఁగూరిశ్లాఘ్యతఁగనఁ।
గటిచక్రమాసనక్రమ సేవితముగఘ్రాణంబు ప్రాణాయామచుంబితముగ।
మఱియుఁబ్రత్యాహారమహితంబుగామఱిధ్యానంబుమానసమూనినిల్వ।
ధారణంబది బుద్ధిధామస్థిరింగాంచఁగాసమాధిశివైక్యఘనతమించ।
యోగమష్టాంగమాత్మమంత్రోదితాక్ష । రాష్టకమునాశ్రయింపంగనభినుతుఁడయి।
యోగమూర్తియోగీశుఁడు నాఁగనుదగు।యోగనారాయణుని నెంతునుల్లమునను॥

కం॥ అనిరంభపలుకమేనక । యనెనమ్మకచెల్లయీమహామునినారా।
యణునిన్ యోగైశ్వర్యా । పనునిసరిత్పతిగనెంతుస్వాంతమునందున్॥ ౭౦॥

సీ॥ అణిమమవ్యాప్తిచేనభినుతంబగుచుండుమహిమవక్షశ్శ్రీసుమహితమగును।
గరిమబాహుసమాశ్రయరుచిస్ఫురించునులఘిమగతిస్ఫూర్తిలలిఁజెలఁగెడుఁ।
బ్రాప్తిముఖేందుశోభావాప్తిఁజెలువొందుఁబ్రాకామ్యముదృగబ్జభాసురమగు।
నీశత్వమునుతంబు గేశవాభిఖ్యవశిత్వమువిష్ణుసంసేవనమున।

నహహాయీతఁడష్టార్ణమంత్రాంచితుఁడుగ । నగుటనూయష్టభూతులనలరుచున్న।
వాఁడునవమవిభూతినాభాసిలునవ । రూపునవమునీనరసింహుశ్రుతుభజింతు॥ ౭౧॥

తోటక॥ అనిమ్రొక్కుచునక్కమ - లాక్షునిమ్రో । లనునిల్చుచునచ్చర - లాతనినె।
మ్మనమల్లలనాడఁగ - మన్మథమా । ర్గణతుల్యలునైరమ - రంగఁగడున్॥ ౭౨॥

ఉ॥ చూపులుపూవుఁదూఁపులుగఁజూచిరియేచిరిమించునించులై।
తీపులుగాఁగనేపుననుదిన్నఁగఁబల్కిరిచిల్కలోయనన్।
బ్రాపుగఁబాడిరాడిరటపాటముగావలచేఁడుదోడుగా।
నాపఁగరానిమేల్వలపునందఁగనందినపొల్పుఁదెల్పుచున్॥ ౭౩॥

కం॥ ఎన్నియొనరించిననువా । రన్నగధరుఁడించుకైననందకచలనం।
బున్నఁగనియచలమీతం । డన్నందగునన్నఁగరంభయనెమేనకయున్॥ ౭౪॥

కం॥ కన్నులెతెఱవమిశిశువన । నున్నాఁడుకనంగనంగజోన్నతుఁడైయి।
ట్లున్నాఁడువినమివృద్ధుగ । నున్నాఁడీవెన్నునెట్టులొప్పంజెప్పన్॥ ౭౫॥

చ॥ అనవుడురంభయిట్లనియెనక్కరొయిక్కితవుండవుంజుమీ।
కనుఁగొనఁగానపుంసకుఁడుగాననెహెగ్గడికాఁడుశ్రీసతిన్।
దనయెదనుంచుకొంచునెఱిఁదద్దయుఁబెద్దఱికంబుఁగాంచుఁగా।
కెననిననామెకేలనుతులీవఱకుంబ్రభవింపరైరనన్॥ ౭౬॥

తే-గీ॥ ఉమయెవిష్ణుండటంచాకయుపనిషత్తు । పలికెడునదేలవెన్నుండెపణఁతియగుచు।
నమృతముంబంచియిడఁడెయాయమరులకును। బురుషుఁడాశివుఁగూడిముక్బుత్రుఁగనఁడె॥

ఆ-వె॥ ఇట్టిమాటలెన్నియేనియుఁబలికినఁ । గార్యమేమిచెవుడుగలుగువాని।
కడనుగానమొప్పఁగావించినట్టులౌ । యోగనిష్ఠుఁడగువిరాగుఁడితఁడు॥ ౭౮॥

కం॥ పుడమిపొడిపొడిగనైనను । గడలియెయింకిననుమిన్నుఖండములైనన్।
జడతగ్రహచలనముడిగిన । నెడలునెయోగిదిసమాధియితఁడుహరిగదా॥ ౭౯॥

తోదక॥ అనుచునుమేనక - యాడఁగరంభా । వనితయునట్లొకొ - వశ్యునిఁజేయం।
జనుననిచింతిలి - శాంతునిదాంతు । న్మనిపతిశ్రీపతి - మ్రొక్కుచుభక్తిన్॥ ౮౦॥

ఉ॥ ఈమునిఁజూచితేమటునినేచినయుగ్రుఁడువోలెఁగ్రాలునా।
న్సోమునినేనెఱుంగనెమనోభవుఁడీతనిగెల్వఁజాలమిం।
గామదమేదినందనుఁడుగానగునీతనికమ్మచెల్లనీ।
వేమనియెంతుపైకొనెదవేయనిమేనకవల్కెరంభయున్॥ ౮౧॥

ఉ॥ అంకిలిమానియామరునియయ్యనునెయ్యనఁజేరికూరిమిం।
గొంకకగబ్బిగుబ్బలెదఁగ్రుమ్మఁగఁగ్రమ్ముచుఁగౌఁగిలించిని।
న్నింకిటవీడుదాననెహరీయనుచుంబలుకప్పఁదెప్పనం।
బొంకముగాఁగనొక్కికడుఁబొల్పగుముద్దులిడంగఁదద్దయున్॥ ౮౨॥

కం॥ శృంగారరసవరసమా । లింగితమగుశాంతరసములీలన్ లతికా।
లింగితమవుతరువరముతె । అంగనరంభా స్తిహరివజ లెసెనరంగన్॥ ౮౩॥

కం॥ గిరిశుంగొలుచుటచేతనె । గిరిధరుఁడేతానగుటనెగిరిధర్మంబున్।
బరువడిఁబూనెనెయననా । హరియచలుండైయెసంగెనభిరుచిలేమిన్॥ ౮౪॥

కం॥ కామువిజయుఁగొల్చుటచే । నామహితుండైనయోగనారాయణుఁడుం।
గామువిజయుఁడగుటయెకా । కీమహిఁగ్రోధవిజయుఁడననెసఁగెన్శాంతిన్॥ ౮౫॥

ఆ-వె॥ కామజేతశివుఁడుగానెన్నఁబడియెడిఁ । గ్రోధజేతవిష్ణుఁజాధరిత్రి।
నహహయుభయజేతయవుశివవిష్ణైక్య । విగ్రహమునిరంభ బెలుకఅనన॥ ౮౬॥

కం॥ వినిపరమహర్షముననా । యనవిష్ణుశివైక్యవిగ్రహాలాపముచే।
తనురంభనుమెచ్చెనురా । వణునగజాశ్లేషమునసుభవుఁడెంచుక్రియన్ ౮౭॥

చ॥ కనులఁగివాసరాదినువికస్వరభాస్వదుదంశుపుంజసం।
జనితవికాసభానురనుసారసపత్రవిచిత్రరోచుల।
గ్గనఁగనుమందహాసముగనద్రజనీముఖకుందబృందశో।
భనవెవిధుండురంభనురభామినిమెచ్చితినీకునిచ్చెదన్॥ ౮౮॥

కం॥ అననురభామినిమెచ్చితి । ననినీకునునిచ్చెదననెనదియొకనురభా।
మినిగాఁబోలునటంచును । జనవునమేనకయనంగఁజనరంభయనెన్॥ ౮౯॥

కం॥ తలఁదూర్చిఅోటిలోరోఁ । కలిపోటుకువెఱవనేమికార్యముమఱికాఁ।
గలదేమోకాకుండునె । చెలియీగంగాజనకునిచెద్దియెటోయనన్॥ ౯౦॥

కం॥ నారాయణుండునిజవా । మోరువుమూన్నాలుగైదునెుదవెడుగోళ్లన్।
జీరికొనెమూడిటనరం । భోరువాకతెయందకలిగెనుర్వశియనఁగన్॥ ౯౧॥

మ॥ మునుదానూనినయాఁడురూపునఁగడుస్మోహింపఁగాఁజేసియా।
దనుజవ్రాతముఁగామవైరిఁజెలువొందందేజిబృందారకా।
శినినామీఁదటనప్సరస్తతినినెూలిస్మోహవారాశిముం।
పనెదీనిన్సృజియించెస్రష్టృపితనాభాసిల్లనాభామయున్॥ ౯౨॥

ఆ-వె॥ అడుగునందుఁబొడమినదినదియమృతాంశు । మాశిమాశినెక్కెమఱియిదిలోఁడఁ।
బుట్టినట్టిదహహభువనమోహినియప్స । రోంగనోత్తమాంగరంగగాదె॥ ౯౩॥

లయగ్రాహి.

మించుగమిమించుమయి-మించఁగఁజలించుకను - లించువిలుబంటుపరఁ-గించుపువుటమ్ముల్।
గాంచఁగనుబొమ్మలల - పంచశరధర్మముల - వంచిమఱిద్రుంచినలి - గించుచుయశంబుం।
బంచియిడఁదద్రసము - నంచితముగాఁబలుకు - లించుకయెకాకసుధ - నించునెలగామొ।
మంచలనుగెల్వనడ - కాంచనపుఁగుంభముల - సంచుఁదెలుపస్గుచము - లెంచనదిమించున్॥

ఆ-వె॥ దానిచన్నులన్నఁదానున్నగుడుసుబొ । దానిపిఱుఁదులగునుదాపిఱుఁదులె।
మహిళమధ్యమనఁగమహిళమధ్యంబయా । నటనమగుటనటనమాటవెలఁది॥ ౯౫॥

సీ॥ మోముసుగనుఁగొన్న సోముఁడౌదలనున్న సోమునిఁ జిమ్ముఁడే వ్యోమమందు।
కన్నులుగనుబొమల్గన్న నమ్ములువిల్లమున్న న్నపూను నేయన్నెలచెలి।
యధరశోణిమమునుమధురవాణి నెఱుంగ విధిమానమూనఁడే వధువుఁగను నె।
గబ్బిగుబ్బలనడనిబ్బరంబునుగనగుబ్బలిపగతుఁడుప్రబ్బ నెకరిఁ।
బాటవినవేల్పులా కాలకూటమునకుఁ । దోడఁబుట్టువునమృతంబు నాడ రెపారి।
నటనమభినయమరసినన టమటమున । నచ్చరలమెచ్చెదరెవార లెచ్చనిచ్చ॥ ౯౬॥

సుగంధివృత్తము.

పొందెపొందె నేనిదీని-పొందుమాను నెవ్వఁడీ । సుందరింగ్రహించియన్య-సుందరిందలంచు నేఁ।
డిందిరేశపుత్రియిద్ది-యెద్దిదీనికుద్దికా । ళిందియైనదీనిఁగూడ-లీనగాదెచూడఁగన్॥ ౯౭॥

పంచచామరవృత్తము॥ సరేమకేమిదీనిఁగాంచ - శక్రుఁడేని శేషుఁడేన్।
బరీక్ష జా_స్తిఁదృ_ష్టిలేక - వందు సుందరాంగులీ।
వరాంగి మోముదామరన్ భ్రమ - వంబుగాను భృంగులై।
పరంగుచుంగరంగుచున్న - వారిఁ కేలయచ్చరల్॥ ౯౮॥

కం॥ అనివారెంచుచునుండం । జనవున నూర్వశివలగొనిచక్రికిమ్రొక్కెన్।
మొనసినయచ్చరలకుఁబస । దనముగఁదనుహారమునఁగఁదద్ద్యుతి నెరయన్ ౯౯॥

కం॥ రంభముఖమువాడెఁగదా । రంభముఖమువాడినట్లురసమఱఁగగదా।
రంభముఖమువలెభిషగా । రంభముఖమురసకలననుగ్రాలన్ మ్రోలన్॥ ౧౦౦॥

కం॥ ముఖమునిశాంతనిశాకర । ముఖముసుఖమునిరుపసర్గముగరంభకుస।
మ్ముఖముననయ్యూర్వశిస । న్ముఖముసుగన నెటుగనిన సుముఖముగదయగున్॥ ౧౦౧॥

కం॥ మేనకరంభసుగనుఁగొని । మేనకయింకేలనాకు మేనకలుగు నేన్।
దీనికి నెనగావలెఁగా । దేనినిదీనికిఁజెలువుఁడ నేననియనియెన్॥ ౧౦౨॥

తోటకవృత్తము.

కొనుఁడిచ్చెదదీనిని-గొమ్మనుమీ । కెనయా నెయటంచుర-మేశ్వరుఁడి।
చ్చెనుగ్రచ్చఱనూర్వశిఁ-జేకొనివా । రునమస్కృతి జేసిరి-ప్రోఁదిఁగనన్॥ ౧౦౩॥

తే-గీ॥ చెలియమునమిట్టి పారితోషికము నెందు । నేనిఁగొంటిమెయిప్రభుండిచ్చెమనకు।
నేసుఁగులకంకుశంబననిది నెలంగు । నచ్చరల కెల్లనని మేన హెచ్చరింప॥ ౧౦౪॥

మ॥ పలికెన్రంభవిధుంగనుంగొనిజగద్వంద్యాసపత్నీహతిం।
గలుగం జేసితెమాకునీకలికిమాకంటెంగడున్మేలునీ।
వలనంగల్గుటనప్సరస్తతికినీవాల్గంటియే మేటియా।
వెలయన్రంభకుదీనియూరుసమతన్వెన్నుండయీ వేయనన్॥ ౧౦౫॥

తే-గీ॥ పలికె మేనకశ్రీశయుర్వశికిమాకు । నెడదెగని నెమ్మియిమ్ము గానిమ్ము వరము।
నాఁగనాఁగాకయనియెనుభోగిశయనుఁ । డడుగఘనులనుబ్రార్థనమ్మువునెవమ్ము॥

మ॥ గజరాజావనుఁడంతసంతసమె సంగంబల్కెనిక్కల్కియం।
గజరాజావనరాజ్యలక్ష్మియని ప్రఖ్యాతింగనుంగాకన్।
ద్విజరాజాన్వయకారణంబగునుబృథ్వీభృద్ధమోద్భూతిచే।
ద్విజరాజాన్వయవంద్యయాతమఱియుర్విన్దావసిష్ఠాంబయై॥ ౧౦౭॥

కం॥ అనిపలికియుపేంద్రుఁడురం । భనటవిసర్జించెనింద్రుపంపిదెయనరం।
భనుమేనకనయ్యూర్వశి । యనుజ్ఞఁగొనితోడుకొనుచునరిగెనుదివికిన్॥ ౧౦౮॥

సీ॥ ముందుతిలోత్తమమూతిఁద్రిప్పెనుమంజుఘోషయేమేమొకోగొణుగుకొనియె।
హరిణిబిత్తరమందియటునిటుచూచెఘృతాచినీరుగనయ్యెఁదాఁకఁగాఁక।
సంతాపమునుజెందెనంతేనిహేమయాచంద్రరేఖనిశాంతసంస్థితిఁగనె।
ధాన్యమాలినియెండదాఁకినట్లయ్యెనుబుంజికస్థలదావకుంజమయ్యె।
నుర్వశినిఁగాంచిమఱిరంభనోలిమేన । కనుగనుంగొననప్సరఃకాంతలెల్ల।
మేనకారంభలనుమేలుమేలనుచును । బొగడిరటుపిమ్మటంబొరింబొరిఁదెగడిరి॥

ఆ-వె॥ తన్నుఁగట్టఁద్రాళ్లదాఁదెచ్చుకొన్నట్టు । లయ్యెనంచురంభయాత్మనెంచెఁ।
గొఱవితోడనెత్తిగోఁకుకొన్నట్లయ్యె । నంచుమేనకమదినెంచుకొనియె॥ ౧౧౦॥

కం॥ కనుఁగొనిరుర్వశిఁద్రిదశులు । గననని మిషతయనుసార్థకంబుగనంతం।
గనిరనిమిషతందన్మో । హనీరధినిమునిఁగితేలుచనయమనుగులై॥ ౧౧౧॥

ఉ॥ అచ్చరమచ్చెకంటులఁటయక్కటయక్కఱవేల్పుయోగముం।
గ్రచ్చఱనిచ్చగంజెఱుపఁగంగడునక్కఱనుక్కివంబుతో।
నచ్చటికేగితెచ్చుకొనిరంటగడంటఁగనన్నుమిన్నునా।
మచ్చరమెచ్చిసత్క్రియలమానుపఁబూనినహానిగాదెటన్॥ ౧౧౨॥

ఉ॥ అక్కడలక్ష్మియాత్మపతినజ్ఞతచేతనుదూలనాడియా।
పక్కిహరుమాయికోఁడుదనుఁబానిచనన్మగఁడెందుఁబోయెనో।
యెక్కడనుండునోయెఱుఁగనెట్లగునంచుమరంతచింతచేఁ।
జిక్కిక్షమన్క్షమందిరిగిచేరెనుబిల్వవనమ్మునిమ్ముగన్॥ ౧౧౩॥

కం॥ కనెనటగౌతమునిమహా । మునిస్మృతికర్తనుమహాతమోహర్తనుమో।
హనిరాసున్ శ్రుతిభాసున్ । వినుతచరిత్రుంబవిత్రువిదితున్ముదితున్॥ ౧౧౪॥

తే-గీ॥ అమ్మహర్షియునాలక్ష్మిస్వాగతంబు । నింబుగంగొనియాడిసత్కృతులఁజేసి।
తల్లితల్లిరొమాయెడదయగలిగెనె । వచ్చితీవమ్మయిందుండుమచ్చికలర॥ ౧౧౫॥

తే-గీ॥ తొల్లిభృగుయజ్ఞముననీవుదోఁచితివట । నిపుడునాజన్నమునఁనిందుఁగృపనగపడి।
తమ్మహాయమ్మమరునమ్మతమ్మికంటి । కొమ్మయిందుండవమ్మమేల్సమ్మదమున॥

కం॥ శ్రీవనమిదివఱకిదియగు । శ్రీవిల్వముగాననిపుడుచితముగనయ్యెన్।
శ్రీవీవిటకరుదెంచుట । శ్రీవనమిందుండవమ్మసిరులువెలయఁగన్॥ ౧౧౭॥

సీ॥ నీకటాక్షంబుననీరజాసనుఁడైనబ్రహ్మవాక్పతియయి పొగడఁబడెదు।
నీయపాంగంబుననీరజనాభుండుహరిశ్రీపతియనంగనభినుతుఁడగు।
నీకొనకనుచూడ్కినీలకంఠుఁడుసర్వమంగళాధిపుఁడనమహితుఁడగును।
నీక్రేవచూపుననిర్జరేంద్రుఁడుకౌశికుఁడుత్రిదివేశుఁడై కొనుశ్రుతినుతి।
నీవుమంగళదేవతవీవెననిన । నందఱుసమంగళులెయౌదురన్నియనుస।
మంగళములేయగుంగల్మిమగువవరద । యురుదయంగనుమమ్మయింపందుమమ్మ॥
సీ॥ కుజనుండుసుజనుండుసుజనుండుకుజనుండునకులుఁడుసుకులుఁడుసుకులుఁడకులుఁ।
డజ్ఞుండుప్రాజ్ఞుండుప్రాజ్ఞుఁడజ్ఞుఁడగుణిగుణిసుగుణుండుకుగుణుఁడగుమఱి।
దుష్టుండుశిష్టుండుశిష్టుండుదుష్టుండుగొనఁటిరూపరిరూపరినగుఁగొనఁటి।
వదరుఁబోతగువాగ్మివాగ్మియౌవదరుఁబోతవుమొద్దుమానిమొద్దౌనుమాని।
తల్లినీవుశ్రీవిదయఁగన్నశ్రీమంతుఁ । డొందుసుఖముఁగీర్తినెల్లవేని।
శ్రీవిహీనుఁడగుచుఁజెందెదుదుఃఖంబు । నిందఁబొందికందికుందుడిందు॥ ౧౧౯॥
కం॥ ధనముచరాచరమఖిలము । ధనరూపవునీవుగానఁదజ్ఞులునజ్ఞుల్।
మునుకొనిసమాశ్రయింతురు । నినుమేమెంతుముముముఁగరుణింపుముమాశ్రీ॥ ౧౨౦॥
సీ॥ ధాన్యలక్ష్మిమాకుధాన్యసంపదలిమ్ముధనలక్ష్మిమాకిడుధనములుగడు।
ధైర్యలక్ష్మియీవెధైర్యమునెలకొల్పుమశ్వలక్ష్మియీవెయశ్వములను।
గజలక్ష్మిమాకిమ్ముగజరాజిరాజులరాజ్యలక్ష్మిమాకురాజ్యమొసఁగు।
జయలక్ష్మిమాకీవెజయవిజయంబులఁగీర్తిలక్ష్మిమాకుఁగీర్తినీవె।
యష్టలక్ష్మిస్వరూపయౌయష్టభోగ । యోగసిద్ధిప్రదాయినియోనిలోక।
మాతయాద్యప్రకృతిమారమాసమస్త । శస్తనిస్తులదయఁజూడుజానుగమము॥ ౧౨౧॥
సీ॥ పంచవింశతితత్త్వపరిశీలనమునకునీవేరెగురువగునిరుపమరమ।
పంచకృత్యంబులుపరఁగునీవల్లనంచెలఁగించుమానీదుమహితతమాఖ్య।
కలశసింధువునందుఁగలిగితిశ్రీయనభూతిదయనసాంఖ్యభూతివిగద।
మంగళమోంకృతిమంగళదేవతాప్రణవమునిన్నదాప్రస్తుతించు।
లక్ష్మివరలక్ష్మివాగ్వాచ్యలక్ష్మిసిద్ధ । లక్ష్మిశ్రీలక్ష్మియౌమోక్షలక్ష్మివిజయ।
లక్ష్మినీవష్టమూర్తివైలలితవగుట । నెలమిసాష్టాంగవందనమేనెనర్తు॥ ౧౨౨॥

ప్రభాతవృత్తము.

అనివినుతించిన - హర్షమొందిమానీం । ద్రునికనెనిందిర - తుష్టియిష్టమానీ।
కనుమఱినీస్తుతిఁ - గూరిమింబఠింపం । గనువినఁగన్గడుఁ - గల్గుమేలటంచున్॥

తోటకవృత్తము.

అనిమెచ్చటనుండునె - యచ్యుతుఁడం । చనియెంచఁగనిందిర - యక్కడనె।
క్కనగంబునఁజిల్కల - క్రొల్పలుకు । ల్వినవచ్చెనులచ్చికి - వింతలుగాన్॥ ౧౨౪॥
కం॥ శృంగారరసవరసమా । లింగితమగుశాంతరసములీలన్లతికా।
లింగితమపుతరువరముతె । అంగునరంభాస్థిహరివఱలెనునరంగన్॥ ౧౨౫॥

కం॥ గిరిశుంగొలుచుటచేతను । గిరిధరుఁడేతానగుటనుగిరిధర్మంబున్।
బరువడిఁబూనెనుయననా । హరియచలుండై యొసంగెనభిరుచిలేమిన్॥ ౧౨౬॥

కం॥ కనుకనుమగువకెగెలుపని । కనుకనుమగనికెగెలుపనికాఁగన్నంభా।
పణముశుకికిశుకమునకున్ । వినిసిరివగఁబుబ్బఁగనియెబెండువడెఁగడున్॥ ౧౨౭॥

కం॥ శుకియనెసిరిగెలుచుననుచు । శుకమనెహరిగెలుచుననుచుఁజూడుమనుచునా।
శుకములువలుకఁగరమనా । యకుఁజూతుంగాకనుకొనియతఁడెందనఁగన్॥ ౧౨౮॥

లలితపదవృత్తము.

కనుఁగొనుమమ్మరో - కాంచనచేలున్ । బనివడియిందెత - పంబునుజిల్వన్।
జనవునసిగ్గన - జానుగఁగూడున్ । ఘనమనితోడ్కొని - గౌతముఁడేగన్॥

కం॥ అవిరళకిసలయసుమఫల । వివిధలతాభూరుహాళివిలసితమిది।
ల్వవనముగావునవనమా । లివసించునిటందగునవెలిలమెయిన్ శ్రీ॥ ౧౩౦॥

సీ॥ పులులమైనాకుచుఁబొదుఁగుచేపఁగఁబాలఁగ్రోలించుబలిసినయాలగములు।
లేఁగలమైనాకువేఁగులగుములనేనుంగుతీఁటనుబాపుసింగములను।
సింగమ్ములంగొమ్ములంగీఱుగౌరులఁగప్పలగొడుగులౌసప్పములను।
జిలువలతలలెక్కిచెలువొందుకప్పలఁజెలిమినొప్పెడుపిల్లిచిట్టెలుకలఁ।
గాంచుచెంతయునబ్రంబుఁగడుముదంబు। నహహమున్నాఘుఁడద్భుతావహతపస్వి।
తుండుగోపాలుఁడుహరివిష్ణుండెయగున । టంచునెంచెహరిప్రియయనియెనట్లు॥

కం॥ ఎన్నఁడునేనెఱుఁగనియది । యన్నిపరిమళములగ్రమింగియరుదెంచుచుఁదా।
నన్నెంతయువలపించును। బ్రన్ననివలపాకఁడెదియొకొవలయునుదెలియన్॥ ౧౩౨॥

కం॥ అనఁగాగౌతముఁడిట్లని । యెనుయోగీశ్వరుఁడువిష్ణుఁడిటఁబటుయోగం।
బునుబూననతనిమేనన్ । దనరెనుసౌరభ్యమదిదెతల్లియెఱుఁగుమా॥ ౧౩౩॥

కం॥ అనఁగఁగుడినుండియెడమకుఁ । జనుచుంగరుడుండుసూచిచయ్యనవచ్చెన్।
వనజకరకెఱఁగెమఱియనె । జననీనీరాకరాకచక్రిందునికా॥ ౧౩౪॥

కం॥ అనసిరియనెవినతతనయ । వినతతనయక్షేమకారివిగదనినుఁగనన్।
జనులెల్లరకపునుశుభము । లనమాకొనరవెయిఁకనిటనవుతన్మాకున్॥ ౧౩౫॥

కం॥ అనిమార్గదర్శిగనుమును । వినతానందనుఁడరుగఁగవెనుకనరుగుదే।
రనుగౌతముండునడుమన్ । దనరెనుసిరిదయితయయినదయితుఁడనంగన్॥ ౧౩౬॥

ఉ॥ కాంచెనుదుగ్ధవార్ధిసుతగట్టురుదందికొలంకొకండటన్।
సంచితనీరపూరితముసారససారససారసాన్వితం।
బంచితతీరభూరుహసమంచితమంజునికుంజపుంజమున్।
బ్రాంచితమందమారుతముదంచితచంచలచంచరీకమున్॥ ౧౩౭॥

కవిరాజవిరాజితవృత్తము.

కనియనెసింధుజకంథిమథించుట - గాస్ఫురియించునుగాంచఁగదీ।
నినిగొలనిద్దియెసంద్రముగట్టున - నెక్కొనుచెట్లునుంబొదలున్।

మొనసిన వేలుపురక్కసులిమ్మగ - ద్రోనెడుతమ్మెదబారహారా।
జునుమణిమందమరుత్తుగిరీంద్రము - చూపెయదే మొవిశేషమిటన్॥ ౧౩౮॥

కం॥ ఈసరసుఁగనుఁగొనఁగనా। కాసరసుసరోరుహాక్షునాలోకనముం।
జేసినయట్లానందము। వాసిగనగుఁగతమదే మొవలయున్ దెలియన్॥ ౧౩౯॥

కమలవిలసితవృత్తము.

కమలవిలసితము-గదయిది గానన్। గమలనయనుఁడనఁ-గనఁబడు నోనాన్।
గమలజననివిను-కమలజమాతా। కమలదృగితమని-గరుడుఁడువల్కన్॥ ౧౪౦॥

ఉ॥ మున్ను త్రివిక్రమాంఘ్రిభవపొందునుగాను తిముజ్జగంబులం।
బన్నుగమిన్నువాఁకతని బాహులఁగల్గుటఁదీర్థమిద్ధిభూ।
భృన్నుతమాఁదదీయముఖబింబితమాటద్విజేడ్యమూరుసం।
గోన్నతమాటవైశ్యహితమోలిఁబదాప్తిసదంఘ్రిజాప్తమా॥ ౧౪౧॥

కం॥ నారాయణనిర్మితమగు। నారాయణతీర్థమిద్ది నారాయణున।
క్లౌరుచిరముగావుననే। నారాయణినీకునట్టులగపడుఁదగుఁగా॥ ౧౪౨॥

ఉ॥ అంటివిగాదెయీసరసునందువిశేషమెదోయటంచదే।
వింటివితల్లి వేఱొకటివిన్నెదవిన్ము విశేషమిందునేఁ।
గంటినిదమ్మికంటిఁగనఁగానగునీసరసిన్మునింగియే।
యంటమిదీనిఁగానఁబడఁడచ్యుతుఁడంధులకబ్జుఁజాననన్॥ ౧౪౩॥

చ॥ అనియదియేమి తెల్పుమనియబ్జయుఁగోరఁగవైనతేయుఁడి।
ట్లనెజగదంబయంబుజదళాక్షుఁడుయోగనుదీక్షితుండుమున్।
దనకుబువందుసర్వశినిఁదాసృజియించియొసంగిరంభనుం।
బనిచియొరుల్దనుంగనఁగవల్దనెఁగానఁగనైతినాతనిన్॥ ౧౪౪॥

ఉ॥ అంతటువంతనెంతయుమహాతపమొప్పనెనర్పనాయెడం।
గొంతదయారసంబొలయఁగుంజరరంజకుఁడంజకుండునీ।
పొంతమదీయతీర్థమునమున్గినసన్గనసానునీకనెన్।
సంతసమొందనుక్కుతజిశౌరియెతానశరీరవాక్కునన్॥ ౧౪౫॥

కం॥ నాఁటంగోలెనునేనీ। చోటనిలిచియిందునాడిచూచెదనతనిన్।
బాటింపుమునానడవడి। వాటమునఁగశ్రీయునటుప్రవర్తింతుననెన్॥ ౧౪౬॥

తే-గీ॥ అరయనారాయణాష్టాక్షరాత్మకమగు। నల్లనారాయణనుతీర్థమందుఁగ్రుంకెఁ।
బ్రణవమాత్రాక్రమాఖ్యఁద్రైపరఁగుటనన। నాగరుత్మంతుఁడొప్పెబ్రహ్మాత్మకుఁడుగ॥

తే-గీ॥ కనఁగనారాయణుండెశంకరుఁడటంచు। గౌతముండటనభిషేకకలనఁగాంచె।
నలరెగంగాధరుండనన్నాత్తభూతి। భూరిరుద్రాక్షమాలికాధారియగుచు॥ ౧౪౮॥

తే-గీ॥ యద్యదాచరతిశ్రేష్ఠయనుటనెంచి। కమలమనఁబ్రణవంబౌటఁగాంచికమల।
కమలనాభసరోవగాహమునమించె।సింధురేంద్రాభిషిక్తనాఁజెలువుఁగాంచె॥ ౧౪౯॥

కం॥ పిమ్మటగౌతముఁడమ్మరొ । కొమ్మమగనియట్టులుంటగొఱలుఁగదయనెక్।
సమ్మతమదెనాకనశ్రీ । కమ్మునిశైవమతధర్మములరఁగఁదెల్పెక్॥ ౧౫౦॥

సీ॥ పాలమున్నీటిలోపలఁబుట్టినదటంచుఁదెలుపునావెలిపట్టువలువయలర।
నమృతాంశుతోఁబుట్టువగునంచెఱింగించుననముద్దుమొగముభూత్యంచితముగ।
శివతనువునసొప్పశివగౌరియనఁగుంకుమంపుబొట్టలికంబునింపునింపఁ।
బతినివక్షోజాప్తిఁబరఁగించుశ్రీయనరుద్రాక్షహారమురుచిరముగను।
ధానరుదురాకపేరుచేతనుమధుప్ర । తాళిచేనబ్రముగనందమందుచున్న।
యలరుసంపంగితీఁగనానలరెనుసిరి । హరితపగ్గిఘలమననుదయార్కరుచిగ॥ ౧౫౧॥

ఆ-వె॥ అంతవిష్ణురఘుఁడుధ్యానించెధ్యానింప । నలరియోగనాథుఁడగపడెహరి।
మ్రొక్కివిన్నవించెఁబక్కిఁ ఓఁడోశ్రీశ । యరుగుదెంచెగౌతమానుగసిరి॥ ౧౫౨॥

కం॥ ముదలమెతోడ్తేరనన । న్నదయుండోమునియెయోగినారాయణుఁడ।
ష్టాదవఁగముదమునుపర్ణుఁడు । పదిలముగాగౌతమునినిబద్మఁగొనిచనక్॥ ౧౫౩॥

ఉ॥ గౌతముఁడిందిరేశ్వరునిఁగాంచినమస్కృతులొప్పసెప్పగా।
నాతఁడుక్షేమయోగములయజ్ఞసమాప్తినినారయంగసం।
ప్రీతుఁడవీవుగావునసుజేర్మినిఁబ్రోచుటనేఁగృతార్థవి।
ఖ్యాతివహించినాఁడసుఖిగానయితింజగదీశయంచొగిక్॥ ౧౫౪॥

కం॥ వినుతించెనురజనీముఖ । పనితమహానటజటోరుపటలపరిలుఠ।
ద్ఘనతరతరంగసంగగ । గనగంగాలహరిభంగిగావాగ్ఝరియుక్॥ ౧౫౫॥

పద్మనాభవృత్తములు.

శ్రీనాథనీవేయకారంబుగానన్వి - రించిస్వరూపంబునన్వాగ్విభుండా।
దోనాథనీవేయుకారంబుగానంజ - సొల్లాసముంజేసిలక్ష్మీప్రభుండా।
దానాథనీవేమకారంబుగానక్హ - రాకారముంబొందికాశీశ్వరుండా।
దేనెంతునీవేమహోంకారమంచొట - నీవేపరబ్రహ్మమాదాదిదేవా॥ ౧౫౬॥

శ్రీకాంతనీపేరనేతారకంబొప్ప - సిద్ధంబుప్రాసాదముంగేశవాఖ్యక్।
నీకైనయప్పద్మనాభాహ్వయంబందు - నీవేశివుండాదువోవిష్ణువాజీ।
వాకారతన్దేవరూపంబునంబొల్తు - వైక్ర్యోపదేశంబునుంజేయుదీవే।
కాకెవ్వఁడాఁదీర్ఘపాదుండులోకేశ - కావింతునీకున్నతుల్గొమ్మతంద్రీ॥ ౧౫౭॥

శ్రీవల్లభాయల్లవైకుంఠమాఁగాదె - శ్రీభంగినొంకారమేయద్దియోదే।
వావిశ్వమాఁగానవైకుంఠనామంబు - వైకుంఠనామంబువాలారునీకుక్।
నీవాడువిశ్వంబువిశ్వేశుఁడున్నీవ - నిన్నెన్నఁగానయ్యనంతుండుఁజాలం।
డేవాఁడనిన్నెంచనీశక్తినింగాంచ - నేలంగదేనన్ను నోవానుదేవా॥ ౧౫౮॥

శ్రీశుండనంబ్రహ్మయావాక్పతిప్రఖ్య - శ్రీశుండనక్ శంకరుండాఁగదాబి।
ల్వేశుండుగానాటలక్ష్మీపతిత్వాప్తి - శ్రీశుండవాదీవభేదంబుగాదే।

శ్రీశుండనన్ రూఢిచెల్వొందునీయందె - యీశుండనన్ లక్ష్మియీయాటచేనీ।
ప్రాశస్త్యమొక్కింతగంగార్ఘ్యమల్లెమొ - భావించితింబ్రోవుమాపద్మనాభా॥౧౫౯॥

మాలినీవృత్తము.

అనినుతినొనరింపన్-హర్షముంగాంచియెంతే । ననెహరిమునిముఖ్యా-యద్గుమేదైననిత్తున్।
వినుతమవుతయుష్మ-ద్విశ్రుతస్తోత్రమాప్తా । వననిధియనియెన్నన్-బల్కెమానీంద్రుఁడంతన్॥

ఇంద్రవజ్ర॥ ఈయన్ను లేనందున - నిన్నినాళ్లీ । వోయన్నయేసిద్ధిని - నొందవైతీ।
వీయింతినింజేకొను - మెల్లసిద్ధుల్ । శ్రేయంబులౌనీకిటు - శ్రీనిఁగొమ్మా॥౧౬౧॥

ఉపేంద్రవజ్ర॥ జనించునీకొమ్మకుఁ - జక్కఁగాఁగే । లనొక్కశ్రీవృక్షము - లక్షబిల్వా।
ర్చనంబునుంజేయుము - శంకరాంగం । బునందునీవైక్యముఁ - బొందెదంతన్॥౧౬౨॥

కం॥ అనియమ్మాయనిపిలిచిన । వినయమ్ముభయమ్ముఁబ్రేమపెనఁగొనశ్రీనా।
థునిమ్రోలఁగేలుమోడ్చెను । వనజాక్షుఁడునవ్వెరెండవదియిదియనుచున్॥౧౬౩॥

కం॥ ఏమడిగిననేకుగునో । యీమందస్మితముకతమునెఱిఁగెదమఱియు।
ప్రేమియనుడువకయుడుగుతె । నేమంబనిసతియుఁబలికినేవయొనర్చెన్॥ ౧౬౪॥

కం॥ ఈరీతిందగలక్ష్మీ । నారాయణులనటఁగూర్చియాదంపతులన్।
గారవమునవీడ్కొనిచనె । నారాకాబ్జులనినుఁడననమ్మునియంతన్॥ ౧౬౫॥

చ॥ అణిమనుమధ్యమందునుమహామహిమంగటియందుగుబ్బలం।
దునుగరిమంబునాలఘిమదోఁపఁగమేననుబ్రాప్తినందమం।
దెనసిప్రకామ్యమీశతనిజేశ్వరునందువశిత్వమాత్మవృ।
త్తినిఁగలదైభజించెరమదృష్టుఁడుగాహరియోగభూతినాన్॥ ౧౬౬॥

కం॥ చెప్పించుకొనకయేపను । లొప్పిదముగఁజేయుమగనియుల్లమెఱిఁగియా।
యొప్పులకుప్పజగంబునఁ । జెప్పఁబడదెయోగినియనిశ్రీయామెకదా॥ ౧౬౭॥

శా॥ ఆనారాయణుఁడిందిరాన్వితుఁడుగానాయేకవల్లిఁగనన్।
స్నానంబుంబొనరించెభక్తిఁగమలాంచద్గౌరితీర్థంబునం।
దానాగానసుదృష్టినాముఁదనుమధ్యాబిల్వనాథేశులన్।
జానొన్నావల్లిపతిన్భజించెనొగిఁగంజక్ష్మాధరంబుంగనన్॥ ౧౬౮॥

ఉత్సాహము॥ అందుఁజిత్ప్రకాశతీర్థ - మందుఁజేసిస్నానముం।
బొందుమీఱఁగానువెదకఁ - బొందియత్రిజార్పితం।
బిందబిల్వమాలయంచు - నిందిరదనకీయనా।
యిందిరేశుఁడొందెనొక్క - యింద్రనీలలింగమున్॥ ౧౬౯॥

కం॥ శైలజముస్వయంవ్యక్తము । శ్రీలలితమురత్నమయముసిద్ధించెఁగదా।
యీలింగమునీదండన్ । బోలుంబూజింపుమనఁగఁబురుషోత్తముఁడున్॥ ౧౭౦॥

వనమయూరవృత్తము.

ఔవనమయూరగళ-మట్టులిదిలింగం । బౌవెలయుబిల్వదళ-హారమహియట్లో।
శ్రీవనమయూరమనఁ-జెన్నుగనిదౌనా । శ్రీవనమయూరమనఁ-జెన్నగునన్ శ్రీ।

మాలిని॥ మునిమహిమ నెభూభృ - ద్భూతి నొంత్తేత్రమాహా।
త్మ్యనిరుపమత నొయీ - దండనూత్నంబుగానే।
తనరుసుమును నీకే - దత్తమయ్యెంగదా నాఁ।
జనుననిహరిదాల్చెన్ - శాంకరానంద మొందెన్॥ ౧౭౨॥

కం॥ వనమాలియుఁదల్లింగముఁ। గొనిచనితనయాశ్రమమునకు న్భూషణమై।
యొనరఁబ్రతిష్ఠించెను మే। లనువుగఁగైలాసనాథుఁడని పేరిడియెన్॥ ౧౭౩॥

శా॥ ఆసింధూద్భవభర్త్రి నుజ్ఝఁగొని లింగారాధనం జేయఁగా।
నా సక్తిందపమూనె గ్రీష్మమునఁ బంచాగ్ను ల్వేలుంగందపో।
మా సంబందునుగంతదఘ్న జలముంభానిల్లఁగా సారమం।
దాసర్వోత్తమసత్తపోమహిమ చే నా బిల్వనాథాప్తిచేన్॥ ౧౭౪॥

శ్రీలింగాష్టకము.

సీ॥ బిల్వంబు విశ్వంబు బిల్వబీజంబొండెయుండెనద్వైతంబు నొజనంత।
ద్వైతంబనన్మొక్క ద్వైవారెఁదొల్దొత్తరెండాకులుగఁబైకినుండి చూడ।
నడరెనంతను విశిష్టాద్వైతభంగిని త్రిదళమై షడ్దళ మొదవ శైవ।
ముగఁదోఁచె వైష్ణవముగనె ప్పె ద్వాదశదళము గా మఱిపంచదశదళముగ।
శాక్తముగపడెన ష్టాదశదళముగను। యోగమిరువదినాల్గాకులొనర బ్రాహ్మ।
మఖిలమూలమునవదళావాప్తిసాంఖ్య। మొక్క బిల్వంబు శ్రీకేలనుప్పతిల్లె॥ ౧౭౫॥

ఆ-వె॥ పసిఁడిగుండ్లనంగఁబండ్లైన్నె శివలింగ। ములుగ వెలయుటని దెముఖ్యలింగ।
మనుచునల్ల బిల్వమునకు నుమునుకొని। పూజసేయుచుండె భువనజనని॥ ౧౭౬॥

ఇంద్రవజ్ర॥ ఆదిత్యవర్ణే తప - సోఽధిజాతో। నాదివ్యమీ ద్యంబిదె - నాఁగ వేదం।
బాదిత్యవర్ణంబున - నప్పడొప్పెన్। శ్రీదేవతల్మానులుఁ - జేరిమ్రొక్కన్॥

అమృతవాహిని॥ జ్ఞానప్రదంబు శ్రీదంబౌ। హీనత్వపరిహారకం।
బౌనీ బిల్వంబటంచెంచెన్। జ్ఞానుగానుబురాణముల్॥ ౧౭౮॥

ఉపేంద్రవజ్ర॥ రమాకరోద్భూతత - రాజిలున్ శ్రీ। ద్రుమంబనం బిల్వము - రుద్రలింగై।
క్య మొందుటం బొందుగ - జ్ఞానవృక్షం। బమర్త్యులున్మర్త్యులు - నాశ్రితుల్గా॥ ౧౭౯॥

అమృతవాహిని॥ శ్రీలింగమున బిల్వంబౌ। శ్రీలింగంబుగఁగొల్చుటన్।
శ్రీలీల శ్రీలనిడుటన్। శ్రీలసన్నామమూనుటన్॥ ౧౮౦॥

శా॥ శ్రీలింగంబగు శ్రీకుజంబుఁగొలువన్సిద్ధించుటబ్రంబొక్కో।
శ్రీలెల్లంగనఁ బత్రముల్ఫలములున్ శ్రీముఖ్యముల్ శ్రీదముల్।
సాలంగ్రాలెడు శ్రీఫలాఖ్యనఖిలైశ్వర్యప్రదం బిద్దియా।
శ్రీలుర్ శ్రీఫలసక్తు లెంతురగుటన్ శ్రీశ్రీయెయంచెంచెదన్॥ ౧౮౧॥

బంగారము.

ఓంకారమయ సహస్రోరు శిఖరములు చెలఁగి తెల్ప సహస్రశీర్షుఁడనుచు - సేవించెద।
నలుపొంది త్రిదళముల్బలుపొంది తెలుపంగనగు నీతఁడే సహస్రాక్షుఁడనుచు - నభినుతింతు।

మహినెల్లవ్యాపించిమలయుమూలంబులుప్రకటింపఁగాసహస్రపదుఁడనుచుఁ - బ్రస్తుతింతు।
శివమంత్రసూచకమవునంజలిదశాంగుళమనునాఁగదశాంగుళమనఁదగుచు - గమనించెద।
వారిజారిమౌళియైరవిరుచిమించి - సౌరుఁగాంచి।
యమృతకలనఫలములమరఁగాండములుగ - నభిలషింతు।
శివుఁడుశ్రీకుజమనఁజెలఁగుశ్రీబిల్వేశు - శ్రీదునెంతున్।
వలనుమీఱశ్రీలువర్ధిలభావింతు - భక్తిఁగాంతున్॥ ౧౮౨॥

కం॥ శ్రీలింగముశ్రీలింగము । శ్రీలింగముశ్రీదమగుటశ్రీలింగమగున్।
శ్రీలష్టప్రకృతులగుట । శ్రీలింగాష్టకమిదియిడుశ్రితులకుశ్రీలన్॥ ౧౮౩॥

కం॥ అదిమాత్రాత్రయనేత । ప్రధానతత్త్వోపదేశవందితభాస్వ।
త్త్రిదళంబుగఁబరఁగఁగహరి । ముదమొందెన్శ్రీఫలమిదెముక్తిదమనుచున్॥ ౧౮౪॥

కం॥ శ్రీశుండాశ్రీదలముల । శ్రీశుంగైలాసనాథుహితుఁజేసెనుశ్రీ।
రాశినినర్ఘ్యంబులన । బ్రాశిఁదనుపునట్లుశ్రీకరముశ్రీనిధిగాన్॥ ౧౮౫॥

ఆ-వె॥ స్థానషట్కముననుజనులక్షసంఖ్యయా । టనుపడక్షరశివమనువునకెన।
గాంచిలక్షసంఖ్యఁగావించెబిల్వార్చ । నంబుఁబూర్ణమౌఫలంబుగలుగ॥ ౧౮౬॥

ఉ॥ పూజితుఁడౌటబిల్వదళపుంజముచేహరిచేతనట్లుటన్।
రాజతశైలనాథుఁడొగిరాజిలెశ్రీకరలింగమైనశ్రీ।
భూజమునంగశ్రీకరభూతమువేఱొకబిల్వలింగమా।
నాఁజెలువొందెవెండియుఁగనన్శివులేకదబిల్వసాలముల్॥ ౧౮౭॥

తే-గీ॥ అట్లుకైలాసనాథునికచ్యుతుఁడిడి । నవియబిల్వదళములెల్లనందిబిల్వ।
నాథుఁడొప్పెనతండేననానరిదియె । విశ్వనాథుండుఁదాఁగదావినుతుఁడెందు॥

తే-గీ॥ ఎందునేనెవ్వరేనియునెట్టులేని।బిల్వదళములనిడఁదానెపేర్మిఁగొంట।
బిల్వనాథుండగునుధనివిబుధుఁడుజన । పతియినుండుఘనుండునువననిధియన॥

సీ॥ బెబ్బులితోల్మాలఁబేర్మిమువ్వన్నెలవల్వనానెంతయుఁజెల్వుమీఱ।
గబ్బుఁజెక్కుటలమొగంబుతోల్కుండువాసంజచీఁకటితోడఁజదురులాడ।
ముబ్బాదిరేకలఁబుఁబెరుదురాకమారెడుపేరులమయిపాల్కుడలినెనయ।
జొబ్బిల్లుపూఁదేనెసొబఁగొందుమిన్నేటితమ్మినాఁదలనెలదళుకుఁజూప।
గబ్బిగుబ్బలికూఁతురుప్రబ్బికొనఁగ । నబ్బలుమగండుబిల్వేశుఁడబ్బనుబ్బ।
గుబ్బకొమ్ములుగల్గినగిబ్బనెక్కి । గొబ్బనవ్వచ్చెహరిఁగాంచనబ్బురముగ॥ ౧౯౦॥

కం॥ సోముఁడఁటవృషభగతుఁడఁట । కామితఫలములిడుటరుదెకననతులకనం।
గామృడుఁడుమనీకూడిక । సోముఁడువృషగతుఁడుశుభదుఁడుటరుదెయనన్॥

ఉ॥ కాంచుముబిల్వనాథయిదిగామనబిల్వవనంబిటంగనం।
గాంచనబిల్వవృక్షములుగన్పడునాఁదనుమధ్యమారమా।
కాంచనగాత్రిచేఁబొడమిక్రాలెడుశ్రీమయలింగమొందుత।
త్ప్రాంచితకాంతిబిల్వవనమంతయునట్లగునన్నగౌరియున్॥ ౧౯౨॥

శా॥ ఆనారాయణతీర్థమొప్పెనిటఁగంజొాష్టౌఘులేకంజము।
ల్గానారాయణిచూడ్కులుత్పలములుంగానప్సరోదృష్టలే।
మీనంబుల్గనుబుల్గుకేఁడెకదుఁబేర్మింగామరాళంబుస।
త్పానీయంబమృతంబుగఁ గ్రతులెకాన్వంద్యుల్మనుల్నిర్జరుల్॥ ౧౯౩॥

సీ॥ తమముబంధించుటదగుననసాదలనుజటాకిరీటంబుశోభిలంగ।
సత్త్వంబువెలికుబ్బెసంద్రంబుచందంబుననవిభూతిమేననుజెలంగ।
రజముగైగాఖ్లొడుగ్రాలుకస్గెలుకులనింపునింపుననంగఁగెంపెసంగఁ।
జంద్రసూర్యులనంగశంఖచక్రంబులుపాణిపద్మంబులంబసఁబొసంగ।
నగ్నియనదక్షిణపుఁబాణియభయముద్రఁ। బరఁగఁ బ్రాలవామోరువుఁబాముకరము।
మడిచికుడికాలెడమకాలుమహికిఁజాచి। పొలుచుయోగనారాయణుఁబొగడెదమది॥

మ॥ కుడికేల్పొరుషులారమీరలిచటంగొంకొందవల్దంచుఁజా।
ప్పడఁగందెల్పుననంగనొప్పనెడమన్ వాలారుకెంగేలాయ।
త్తొడపైఁజేరఁగనింకనెందఱితివల్దో తెంతురోయంచుభీ।
నదరంజేయఁగనప్సరస్తతికినింపొవానినేనెంచెదన్॥ ౧౯౫॥

మ॥ అమరందక్షిణపాణినక్షరమయంబై బిల్వవృక్షంబుప।
ద్మముపద్మాకృతివామభాగకరపద్మంబందుఁబద్మాసనా।
స్తిమరాళాండజరాజహస్తిరథులున్వేఁడంగటాక్షంబుఁబా।
ర్శ్వములంగొల్వయియుండునీరమనుబిల్వంబద్మఁగీర్తించెదన్॥ ౧౯౬॥

చ॥ అమృతముమున్నదెచ్చితనయంబదిదాస్యముమాన్చెమానెఁదా।
నమృతసరస్సునర్చియిటనయ్యమృతోద్భవబిల్వవాటిస్వాం।
గముగనుఁబ్రోచుచూంబకుజగత్పతిదల్పరికింపునింపులో।
కమహితుఁడెవ్వఁడవ్వినతగాదిలిపిన్నకుమారునెన్నెదన్॥ ౧౯౭॥

మ॥ తనుశ్రీశుండుప్రతిష్ఠసేసెనెనసెన్డారాక్షమాశ్రీనతే।
ననునాఁగన్ హరిరత్నమైతృణమునొయ్యంగొంచుభక్తార్పితం।
బునుబిల్వంబొకఁడొందిపెక్కుసుఖముల్పొందించుచున్నింమనీ।
ఘనవర్ణంఘనుఁగొల్తుబిల్వపతినిన్ గైలాసనాథాహ్వయున్॥ ౧౯౮॥

ఉ॥ శ్రీకరజంబుగాపుననుసీయులకిష్టదమాటచేతఁదా।
శ్రీకరమన్నపేర్వడసిశ్రీదళమున్మఱిశ్రీఫలంబునై।
శ్రీకరపూజితంబునయిశ్రీరుచిఁగాంచుచుశ్రీయెమైనయీ।
శ్రీకరలింగముంగొలుతుశ్రీతరులింగమపీవెశ్రీశనాన్॥ ౧౯౯॥

ఉ॥ మండపమొండుగల్గెనవమణ్యభిశోభితశాతకుంభస।
న్మండితమండజధ్వజమనఃపరికల్పితమద్భుతాద్భుతం।
బండజరాజశాయిమదినర్పణసేసెనుదానినేర్పులో।
నండజరాజమండసునకంబకువాసమునేయనాయెడన్॥ ౨౦౦॥

తే-గీ॥ మండపస్తంభబద్ధరంభలుపలాశ । వీజనములనువీవంగవై జయంతు।
లమరనచ్చరలపతాకహస్తములుగఁ । బూవుటెత్తులుగోలాటపుంజడలుగ॥ ౨౦౧॥

కం॥ అమ్మండపమ్మునశివుం । డిమ్ముగవసియించెనప్పుడెంతోసంతో।
షమ్ము వెలయఁదూర్యములా । స్క్రమ్మడిమ్రోసెంజలదమహోదధులనఁగన్॥ ౨౦౨॥

సీ॥ సంయముల్నాదానుసంధానమునజనుల్ దౌర్యత్రికంబునఁదనివిసనఁగ।
బిందుసందర్శనానందంబుఁగనమునుల్ మనుజులువేశ్యలమరిగికనఁగ।
సకలామృతాశనుల్సకలామృతాశనుల్ విజ్ఞులజ్ఞులుదృప్తివిలసితులుగ।
సౌరిదిఁబ్రాణాయామశరణులుగాయోగులామోదయుతులుగానవిదితహితు।
లలరసాంఖ్యులుగనిలక్ష్యములఁగనుకని । వైఖరీశరణులువచోభంగిఁబొంగ।
నుత్సవముబిల్వనాథునకుత్కటముగ । నఖిలహృదయంగమంబుగనప్పుడయ్యె॥ ౨౦౩॥

కం॥ అష్టాపదధరధర్మున । కష్టాక్షరమంత్రలక్ష్యుఁడష్టైశ్వర్యుం।
డష్టాంగయోగుఁడాహరి । సాష్టాంగనమస్కృతిత్రయంబునఁజేసెన్॥ ౨౦౪॥

తే-గీ॥ వందనమొనర్చిలేచియింపొందనిందు । ధరునిఁగనఁగేలుదామరల్సరగముడుచు।
కొనెనెయననంజలిఘటిల్లఁగోర్కులూరఁ । దమ్మికంటిముదశ్రువుల్దనుకఁబలికె॥

దండకము.

సర్వంసహాత్మా మహాత్మా సుకేశీశ్వరా భాస్వరా భౌమతాతా సమస్తాత్మభూతా విభూ యోవిభూతీశ భూతేశ శంభూ స్వయంభూ లసద్భావ సద్భావ సద్వైభవా దేవ సద్యోభవా। శ్రీభవా జీవనాకార ధీరా యహంకారసాకార సోమా సశుక్రా సచక్రాయుధా దేవ యోవామదేవాకృతీ। శ్రీపతీ పశ్వినా దేవ యోవహ్నిరూపా స్వపత్నీకృతస్వాహ పుత్రీకృతాంచత్షడాస్యా షడాస్యోరుమంత్రాత్మకా బుద్ధిరూపా యఘోరా మహాఘోర త్రిస్థాన। శ్రీశానదేవా జగత్ప్రాణమూర్తీ శివావల్లభా దుర్లభా యోమనోవేగ రాజద్గురూ మద్గురూ యోప్రకృత్యాత్మతత్స్వరూపా తత్పరా సత్పరా హస్తవిన్యస్తసద్రామ యోవిద్విషద్భీమ। శ్రీభీమదేవా మహేశాన యాకాశరూపా దిశాధీశ సర్గైకభాస్వత్పితా యోత్రివర్గాపవర్గైకదాతా శ్రితప్రీత యోభోక్త క్షేత్రజ్ఞ సర్వజ్ఞ సద్భద్ర। శ్రీరుద్రదేవా మహావీరభద్రాత్మ సూర్యాత్మకా విశ్వకర్మోద్భవాధీశ తేజోమయా చిన్మయా నందనీభూతమందా యమందా మహావ్యాహృతీరథ్యబృందా దయానందితాశేషబృందారకా భక్తసందోహమందారకామేశ। శ్రీమన్మహాదేవ చంద్రస్వరూపా సురూపా కృపాపారకూపార నారీమణీరోహిణీప్రాణకాంతా సుకాంతామృతాంచన్నిశాంతా సుశాంతా సుపుత్రద్బుధా సద్బుధానందసంధాయకా మానసాకార సన్మానసాకార గాయత్ర్యుపాస్యా వరాస్యా సదామోదితప్రాగ్ర్య। శ్రీయుగ్రదీక్షాంగనాసంగతా ప్రాప్తసంతాన సంతానసంలక్షితా దీక్షితా యాత్మనిత్యా సుసత్త్యైకలక్ష్యా మహోంకారవీక్ష్యా జగద్రక్షకా దేవదేవాఖ్య। శ్రీముఖ్యనామాష్టమూర్తీ మహాష్టాపదాద్రీశవర్తీ మరుచ్చక్రవర్తీ హృతాత్మీయభక్తోత్కరార్తీ శివా శంకరా నీకు సాష్టాంగముల్గా నమస్కారము

ప్రత్న సంఖ్యాప్తిగాఁ జేయుచున్నాఁడఁ గనుకన్నఁ గాఠిన్యముం ద్రవ్యముం జీర్ణతోష్ణత్వ
ముల్ ప్రాణముఖ్యాదిసామర్థ్యము న్నాశరంధ్రావకాశంబు చక్షుస్స్వతేజంబు స్వాంతంబు
నయ్యాత్మయు నీవ యీ దింతియేకాక తన్మాత్రలుఁ జ్ఞానకర్మేంద్రియంబుల్ ద్వదీయం
బులే యీను బంచాననా దేవపంచాననా పంచకృత్యేశ పంచాత్మకా పంచమా పంచ
మాంచత్సుమంత్రాంచితా ప్రాంచితా వేఱయం చెంచి నిన్నెన్న శక్యంబె సర్వంబు నీవాడు
సర్వేశ విశ్వేశ మన్నాథ శ్రీనాథ శ్రీబిల్వనాథా యివే నీకు నా మన్నమస్కారముల్॥

అష్టదళపద్మబంధస్రగ్ధరావృత్తము.

భామాద్రుశ్రీసబిల్వా - భవశివమృడస - ద్భాసరత్నాకరమాభా।
భామారత్నాకరసద్భా - స్వరహరవరచి - ద్భావిరుద్రాక్షమాభా।
భామాక్షుద్రారువిద్భా - భవభయహరదా - ర్వాసమత్రాణమాభా।
భామానుత్రాణసర్వా - వరమిడునుఖచి - ల్వాబిసశ్రీద్రుమాభా॥ ౨౦౭॥

మ॥ అనుచుం బల్కుచుఁ జాఁగిలం బడఁగ నయ్యజ్ఞాత్మునిన్ లేవనె।
త్తెను శంభుండు వరాహరూపమునఁ బృథ్విన్విష్ణుఁ డష్టాప్పనె।
త్తిన భంగిన్మఱిఁ గౌఁగిలించుకొనె నైంద్రీదిగ్గజంబంజనం।
బును బోలెం బాడకట్టనెట్టనఁ బయఃపూరద్వయైక్యంబు గాన్॥ ౨౦౮॥

కం॥ సర్వామరోత్తమత్వము। సర్వజగత్పూజ్యతయును సర్వసుసిద్ధుల్।
సర్వస్వాతంత్ర్యంబును। సర్వేశ్వరతయు నెసంగె శర్వుఁడు హరికిన్॥ ౨౦౯॥

శా॥ నా సామేను గ్రహించె నీ చెలియ లెన్నన్ శేష మైయున్నదీ।
నా సామీవు గ్రహింపు మీ హరియన న్నారాయణుండౌ నటన్।
నా సామీయని శంకరార్ధతనుఁడై నామైక్యతన్నిత్యుఁడై।
భాసిల్లెన్ శివయోగ సన్మహిమ భాస్వత్పూపరాగంబుగన్॥ ౨౧౦॥

తే-గీ॥ అట్లు శంకరనారాయణైక్య మొప్ప। దక్షిణార్ధంబు శంకరతనువు నుత్త।
రార్ధ మరయంగ నారాయణాంగమునయి। యుండె శంకరనారాయణుండనంగ॥

సీ॥ దక్షిణోత్తరముల దలజడముడియును బొమిడికమును గరమమరుచుండ।
వలపల దాపలఁ బవలు రేతేండ్లు గన్నులరూపుఁ గనిలలి వెలుఁగుచుండ।
ఫణిఫణామణికౌస్తుభమణియురంబునం బుంస్త్రీవిభాగాప్తిఁ బొలుచుచుండ।
ముమ్మొనవాల్చేయి మొనలవాలును గుడియెడమ చేతులయందు నడరుచుండ।
దక్షవామోరువులయందుఁ దనరఁ గఁబులి। తోలునుం జాళువావల్వ గ్రాలఁ జాల।
నభయవరదహస్తంబులు శుభదములుగ। నుండె శంకరనారాయణుండతండు॥ ౨౧౨॥

మ॥ వలికొన్గౌరిమదీశుఁ డీతఁడగుఁ బుంభాగాప్తిఁ బూర్వాకృతిం।
జెలఁగుం గావున నంచు లక్ష్మియని యెన్నిద్ధంబుగా నామకం।
డెలమిన్నన్నలరించు వామకలనన్ హేమాంశుకుండీతఁడం।
చల గౌరిందిరలట్లు వాదు సలుపన్ హర్షాతిరేకంబునన్॥ ౨౧౩॥

కం॥ అనెశంకరనారాయణుఁ । డెనయంగానేలశంకనిటసాంఖ్యమునన్।
గనశంకరుఁడేనారా । యణుఁడానేనొకఁడనెద్వివిధాకృతినయితిన్॥ ౨౧౪॥

కం॥ తెలివలుదెలియుఁడుశివుఁడుగ । నెఱుఁగఁబడుదువిష్ణుఁడనఁగనెనయఁగభేదం।
బఱశివుఁడెవిష్ణుఁడనినే । నెఱుఁగఁబడుదుభేదబుద్ధినెనయకయుండన్॥ ౨౧౫॥

తే-గీ॥ అంకపథమునశివుఁడనేనక్షరపథ । మునను విష్ణుండనేయౌదుఁగనుకనంక।
పథముశైవంబునక్షరపథమువైష్ణ । వంబునగుఁగాళులవినాశవంద్యుఁడేనై॥ ౨౧౬॥

ఆ-వె॥ శివుఁడువిష్ణుఁడనఁగఁజెలఁగెడునొకనామ । భేదమంతెవస్తుభేదమేది।
శివుఁడువిష్ణుఁడనఁగఁజెలఁగెడునొకరూప । భేదమంతెవస్తుభేదమేది॥ ౨౧౭॥

కం॥ కుడినుండికనుఁగొనంగశి । వుఁడుగనెడమనుండివిష్ణువుగఁగనఁబడుఁగా।
యడరెడునస్మద్రూపమి । వుడుశివవిష్ణ్వైక్యమిట్లెపొనరునెఱుంగన్॥ ౨౧౮॥

ఆ-వె॥ అనినవారలెఱిఁగిహర్షాతిశయమంది । రందుగట్టుపట్టియంకపథము।
మేలనియెనులచ్చిమెచ్చెవర్ణపథంబు । రెండుగతులుప్రాప్యమొండనేఁబతి॥ ౨౧౯॥

ఆ-వె॥ వాసుదేవుఁడనఁగవామదేవుఁడనఁగ । నగునుశబ్దభేదమర్ణసరణిఁ।
గననభేదవర్ణకలనసంఖ్యానుమంబో । కండెవస్తుభేదముండునెట్లు॥ ౨౨౦॥

కం॥ హరిహరుఁడందురువేఱుగ । హరులనఁగాభేదమున్నెహరినిహరుఁడనే।
హరిహరరూపుఁడనొకఁడను । హరిహరభేదంబుసాంఖ్యమందొనరదుగా॥ ౨౨౧॥

తోటకవృత్తము.

అనియక్షరసాంఖ్యమ - హాయిటులా । ప్పనెచెప్పినవిన్నను - బొల్చుముదం।
బెనయంగజనాళికి - నేక్రియనీ । యనువబ్బెడునుబ్బఁగ - నంచనశ్రీల్॥ ౨౨౨॥

కం॥ శంకరనారాయణుననుఁ । బొంకముగావిన్నఁగన్నఁబురుషులకవుఁదా।
నింకన్సాంఖ్యజ్ఞానము । శంకింపఁగనేలవారెసంఖ్యావంతుల్॥ ౨౨౩॥

కం॥ ఈశంకరనారాయణ । కోశమువెలుఁగొందుఁగాకక్షోణీస్థలియం।
దాశంగొల్చినవారికి । నాసర్వాభీష్టములుమదైక్యంబునొగిన్॥ ౨౨౪॥

కం॥ శ్రీశుఁడనవిష్ణువాఁగద । శ్రీశుఁడనఁగశివుఁడునిందునెసఁగెడుఁజూడం।
గాశివవిష్ణ్వైక్యార్థం । బీశాండిల్యవనమందెయెననెదరుజనుల్॥ ౨౨౫॥

కం॥ ఈరుచిరపాదముశివా । ఖ్యారూఢంబగుటనిచటనద్భుతతపమిం।
పారఁగఁజేయుటచేశివ । నారాయణుఁడనఁగఁబేరునాకగునింకన్॥ ౨౨౬॥

కం॥ శివనారాయణబింబముఁ । దవఁగొలువఁగలక్ష్మియొదవుఁదనరునుయోగ।
ప్రవణతసిద్ధులుమోక్షము । శివనారాయణులగుదురుసిద్ధముగశ్రితుల్॥ ౨౨౭॥

కం॥ ఈమూర్తిఁగొలుచువారికిఁ । గామక్రోధజయమఖిలకల్యాణంబుల్।
గామింపకయేకలిగెడుఁ । గామించిననేలచెప్పఁగలిగెడునంచున్॥ ౨౨౮॥

కం॥ నేనిటనారాయణతన్ । బూనికఁబూజించినదిదిపుణ్యాకారం।
బానింద్రనీలలింగం । బౌనతులకుభుక్తిముక్తులడుగకయయిడన్॥ ౨౨౯॥

కం॥ కైలాసంబనఁ బ్రణవము । కైలాసము పాదముగును గంజిముతత్త్వా।
దాలక్షితమీక్షేత్రము । కైలాసేశ్వరుఁడభేదకలనమిదునిటన్॥ ౨౩౦॥

కం॥ కైలాసనాథనామం । బీలింగము గాంచునతులకిష్టదమిడినం।
బోలనెుకబిల్వదళమును । గైలాసమెుసంగుటం జగజ్జనతతికిన్॥ ౨౩౧॥

కం॥ లక్ష్మీతపస్సంభూతము । లక్ష్మీకరభవము సర్వలక్ష్మీకరమున్।
లక్ష్మీపూజితలింగము । లక్ష్మీవృక్షంబు వినతలక్ష్మీకరమా॥ ౨౩౨॥

కం॥ మారేడుపండ్లు లింగము । లారయమారేడె కదమహాలింగంబా।
మారేడు చెట్టునిటనిదు । వాసు బహుశివప్రతిష్ఠఫలమును గనరే॥ ౨౩౩॥

కం॥ మారేడుకుడికయిన్మఱి । సారసముం దాపలికయి జానెుందుట శ్రీ।
పేరొందె బిల్వపద్మయు । నారమదే గౌరియనఁ జనదె విజ్ఞులకున్॥ ౨౩౪॥

శా॥ ఈ దేవిన్దనుమధ్యగౌరి నెపరేనిచ్చోట సెవించిరే।
నాదార్యాప్తి ద్వితీయపూర్ణిమను శ్రీ నాదిత్యవర్జేయటం।
చేదున్వారివలక్ష్ములంత నెసిరుల్ పేరాళమైయబ్బువా।
రాదిత్యాభులునై వెలింగెదరు సర్వైశ్వర్యసంపన్నులై॥ ౨౩౫॥

శా॥ ఈ నారాయణతీర్థమందు నెవరేనం తేనిభక్తిందగం।
గానీమాధవమాసపర్వమున రాకన్దోఁగఁగా నెప్పుడే।
నౌనారాయణశంకరైక్యగతియున్నారాయణాష్టాక్ష ।
బౌనాదింగథయిద్ది యుం దెలియమర్త్యౌఘంబు ధన్యంబఁ గా॥ ౨౩౬॥

కం॥ అగుటన్నెల రెండవయది । యాగుటను బదునేనవదినవ పున్నమము।
న్నగుటన పూర్ణాబ్దమును । న్నగఁజదువఁగఁదోఁచు నార నారాయణుఁడున్॥ ౨౩౭॥

కం॥ పున్నమపదునేనపతిథి । యెన్నఁగఁబదునైదు తుదగనేకాదిగఁగూ।
డన్నాటయిరువదగుఁబది । సున్నగలయనేఁబదైదు చొప్పడుఁగానన్॥ ౨౩౮॥

నారాయణవృత్తము॥ ఓన్నమో నారాయణాయ । యన్నమంత్రంబౌను గానఁ।
బున్నమన్నారాయణుండ । గన్నతింపం జాలమేల॥ ౨౩౯॥

తే-గీ॥ వ్యాసుఁడారసి తెల్పినయవియ కాన । నిటవిశాఖయు నాషాఢకృత్తికముఖ।
పౌనరున వి పూర్ణిమలు వ్యాస పూర్ణిమలనఁ । బృథివిఁ బ్రథితములయ్యె శివేడితములు॥

ఆ-వె॥ మకరమాసమందుమఱి పూర్ణిమాతిథి । నిందునన్న దాన మెవరొనర్తు।
రాజనులగుదురిల రాజరాజులుగనా । రాయణులుగ ముక్తిరమను గనుచు॥ ౨౪౧॥

తే-గీ॥ ఇఁకను వైశాఖ పూర్ణిమనిచటి కెపుడు । బిల్వనాథుఁడ నేవత్తుఁ బ్రియము మీఱ।
నర్థి శంకర నారాయణైక్యమెఱుక । పఱుచు నామూర్తి తీర్థంబు భద్రదంబు॥ ౨౪౨॥

కం॥ నారాయణతీర్థంబిది । సారముగుటనమృతతీర్థసదభిఖ్యఁగనున్।
శ్రీరుచిబిల్వేశ్వరునకు । నీరస మేనిత్యపూజకెసఁగెదునింకన్॥ ౨౪౩॥

కం॥ ఇదియమృతతీర్థమగుటం । బొదలునమృతపురియన నొకప్రోలీ పొంతన్।
గదియుంబిల్వపురిన్ శ్రీ । గదురనదియువిష్ణుపురిగఖ్యాతిఁగనియెడున్॥ ౨౪౪॥

కం॥ ఈక్షేత్రముబిల్వవనికి । వక్షస్స్థానంబుపక్షిపరివృఢబలసం।
రక్షితములక్ష్మికిరవున । ధోక్షజపదలక్షితముగయాంచితమునగున్॥ ౨౪౫॥

కం॥ దక్షిణగయయనఁగనుదగు । నీక్షేత్రంబిందుఁబిండమిడఁదిలకంబున్।
సుక్షేత్రబీజఫలగతి । నక్షయపుణ్యభవనాప్తియాఁబితరులకున్॥ ౨౪౬॥

కం॥ అనిశంకరనారాయణుఁ । డెననెఁబ్రకృతిదినపతియన నెప్పటియట్లే।
కనఁబడెనుబిల్వనాథుఁడు । చనెఁదన నెలవునకుగవికిఁజనుసింగమనన్॥ ౨౪౭॥

కం॥ ధరశంకరనారాయణ । పురమదియైయమృతపురిగమొగిమిత్తూరై।
పరఁగునివుడుమిట్టూరనఁ । బొరనెంబిల్వపురివిష్ణుపురియవుదానన్॥ ౨౪౮॥

సీ॥ ఒకవంక నెలవంకయొకవంకనకలంకపద్మరాగనుమౌళిపరిఢవిల్ల।
నొకక్రేవశూలంబు నొకక్రేవఁజక్రంబుదిష్టస్వరూపాప్తిఁ దేజరిల్ల।
నొకదెసనభయంబు నొకదెసవరదంబు సదుభయహస్తముల్సంఘటిల్ల।
నొకప్రక్కఁబున్నపేరొకప్రక్కఁబూలపేర్వ్రేలడాలెంతయుఁబిక్కటిల్ల।
నొక్కవలననుదెలుపువేఱొక్కవలన । నలుపుగలుగుటనష్టమినెలవలెనొడ।
లమరగౌరియురమయుఁబార్శ్వములఁగొలువ । నున్నశంకరనారాయణున్నుతింతు॥

౪

కం॥ శివుఁగూర్చితపమొనర్చెన్ । శివనారాయణుఁడనహరిశ్రీపతియయ్యెన్।
దవరెంటవిష్ణుపురిచరి । తవినఁజదువనరుఁడటులవుఁదత్పరతమెయిన్॥ ౨౫౦॥

తోటక॥ అనిసూతుఁడుదెల్పిన-నందముగాఁ । గనుశౌనకముఖ్యులు-గాంక్షమెయిన్।
వినివిష్ణుపురీశ్వరు-విష్ణునిశ్రీన్ । వినుతించిరిసూతునిఁ-బ్రీతిమెయిన్॥ ౨౫౧॥

కం॥ ఇదివిష్ణుపురీబింబము । గుదురుటశ్రీశేశసంఖ్యగురుపద్యములిం।
దిదిశ్రీశేశాభిఖ్యం । బొదలెడుబిల్వేశ్వరీయమునగుణిశ్రీశా॥ ౨౫౨॥

మందాక్రాంతావృత్తము.

భర్మాన్నాఖ్యాన్వితదితిభవ - ప్రాణహింసారిరంసా।
కర్మారంభప్రముఖనఖరుక్ - క్షాళితాశేషదోషా।
ధర్మాకారాననఖరమహా - దంష్ట్రికాభల్లవేల్ల।
ద్ధర్మజ్వాలాయితరసనస - ద్ధర్మరక్షైకదీక్షా॥ ౨౫౩॥

డమరుకవృత్తము.

విచలద్ఘ్రాఘిష్ఠసటా-విచలితారిజలదా । ప్రచరన్నేదిష్ఠనత-ప్రతతిసర్వశుభదా।
శుచిమద్బంహిష్ఠచతు-శ్శ్రుతిశిరోభివినుతా । శుచిమద్బృందిష్ఠరమా-సుభగలోకమహితా॥

పంచచామరవృత్తము.

మహాభయంకరాకరాత్త - మాన్యశంఖచక్రస।
త్సహాయహాయనీకృతోరు - దావభానుబాడబా।
మహోదయామపెఱూదయాన - మజ్జనావనప్రియా।
మహామహామహామహాస - మస్తలోకసంస్తుతా॥ ౨౫౫॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య శిష్యోపజ్ఞా ఽక్షర సాంఖ్యాచార్య పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రికాండ శ్రీమత్తొకొండ వేంకటరత్నశర్మ వినిర్మితంబై,
కవిమణినామంబునంబరఁగు శ్రీబిల్వేశ్వరీయంబను
పద్యకావ్యరత్నంబునం దృతీయబింబము, విష్ణుపురీబింబము శ్రీశేశబింబము.

శ్రీబిల్వేశ్వరాయనమః.

బిల్వేశ్వరీయము.

చతుర్థబింబము.

బ్రహ్మపురీబింబము, కంజేశబింబము.

కం॥ మండపకృతనతహృదయా । మండనకృతకౌస్తుభారమాధవసదయా।
మాండూక్యగుహాసింహా । మండితఘటికాద్రిశిఖరమహితనృసింహా॥ ౧॥
౪
శా॥ శిక్షింపంబడియేనిచే నెఱిఁగె సృష్టిన్ స్రష్టదస్మ్యాలమున్।
వీక్షింపంగనుబూనెసాంఖ్యమునెఱిఁగిన్వేదాననుండాచులో।
కక్షేమంకరుఁడాటఁగాంచెవిబుధాగ్ర్యఖ్యాతిశైవైక్యమా।
త్ర్యక్షుంబ్రహ్మపురీశుశ్రీశుఁదనుమధ్యాధీశుసేవించెదన్॥ ౨॥
కం॥ నావుడునుబ్రహ్మపురియం । చాబిల్వవనంబునకటనాఖ్యగలిగెను।
న్నేవిధముననవారల । భావంబలరంగనిట్లుపలికెనతండున్॥
కం॥ ద్వాపరమునసందేహం । బాపరమేష్ఠికదికల్గెనావైఖరినే।
యేపుఁగనిసాంఖ్యమెడలుట । ద్వాపరమననయ్యుగంబుదనరెందానన్॥ ౪॥
చ॥ విబుధులభీష్టముల్గొగినివేఁడశ్రుతుల్నుగూడసన్మునుల్।
ప్రబలుచువాదులాడసురరాములువేడుకనాడనారదుం।
డుబుసునకొప్పఁబాడఁగోదలాక్కటనీడఁగనల్వకొల్వుమే।
రుబలవిపక్షదిక్శిఖరరోచిఁగడున్నెగడించెనచ్చటన్॥ ౫॥
చ॥ కనుఁగొనివర్ణసౌష్ఠవముఁగన్గొనిసత్పదప్రౌఢిమంగనుం।
గొనివరవాక్యవైభవముఁగోటివిధంబులనర్థభావముల్।
గనికనియాసరస్వతినిగాటముగావలఁజిక్కెనక్కటా।
వనజజుఁడేదసాంఖ్యమదివైఖరినేకనసత్యమబ్బనే॥ ౬॥
చ॥ మఱచెనుసృష్టిస్రష్టయలమంజులవాణికథీనుఁడాటనిం।
పఱఁబచరించెనాపారయునత్తపయింగనులంగడింగరం।
బుఱిననుసామెతన్సధనునెప్పఱనిర్ధనుఁజేయుఁబ్రాజ్ఞునిన్।
మొఱకునెనర్చుస్త్రీజితుఁడుపొందునెజ్ఞానముఁజిత్తశుద్ధియున్॥ ౭॥
సీ॥ విధివాగ్వధుపుత్రయీవేణినుతించుమీమాంసోత్తమాంగంబుమహిమనెంచుఁ।
బరఁగనాయుర్వేదఫాలంబునుతియించునాగమభ్రూమధ్యమభినుతించుఁ।

గడపటిప్రాఁబల్కుఁగణఁతలస్తుతియించుశ్రోత్రమన్నెక్కులసంస్తుతించు।
రమణనిరుక్తకర్ణద్వయినగ్గించున్యాయచుబుకమునర్థ్యార్థఁగాంచు।
జ్యోతిషాక్షిద్వయమునుశిక్షయనునాస । స్మృతిరదంబులఁగావ్యజిహ్వకనువ్యాకృ।
తియను పెదవులసంగీతదివ్యగళము । నయ్యలంకృతికుచములనాత్మమెచ్చు॥ ౮।
తే-గీ॥ అలపొలఁతిసత్పురాణమధ్యమితిహాస । పక్షమునుగల్పకరములవరరతివిధి।
జఘనమునుబద్యశాస్త్రిరుచతురలాస్య । శాస్త్రిపదములసారెకుసన్నుతించు॥ ౯॥
చ॥ వదనములున్ననాల్గానరివాగ్విభవంబునుగాంచవేఁడొకం।
డొదవెనహంక్రియాత్మమయియూర్ధ్వముఖంబువిధాతకాత్మజన్।
బొదలఁగభాగ్యయుక్తిసిరిఁబొల్చెడునల్పననల్పగర్వరే।
ఖదనరఁదోఁచినట్లుపలుకందొడఁగెన్స్మగమద్ధిగ్రద్ధనన్॥
కం॥ భాషాయోషాభూషా । భాషింపవెశ్రుతిసుధగసుభాషణములనా।
శ్లేషానందామృతమున । శేషమ్ముగనిమ్మవుదునశేషాధికుఁడన్॥ ౧౦॥
తే-గీ॥ అనుచుఁదనవదనంబునంబొనరఁబుట్టి । నట్టిగణికాయితోరువిద్యనెగ్రహించి।
యుల్లసిల్లుచుఁదానెసర్వోత్తముండ । ననుకొనుచునంచునుండంగనావిధిఁగని॥ ౧౧॥
సీ॥ ప్రాణమాదక్షుండుపనియిదిదగదనిగుండెతోడఁడడఁగొట్టుకొనియెఁ।
గ్రతువపానంబయికాదిదిబాగనిదేవమార్గమునఁబోఁదివిరెఁగ్రింది।
కాపులస్త్యుండుదానాత్మకుఁడైకంఠసీమజేరెనయుక్తచింతనమని।
యవ్వసిష్ఠుఁడుసమానాకృతియయినాభిఁగొనియెనీగర్వంబుగొఱఁతఁదెచ్చు।
నంచుఁబులహుండుదానయివ్యానమూర్తి । చాలుఁజాలునటంచంగచలనమొందె।
నిట్లుగానైదుగురుబ్రహ్మలేవగింపఁ । దెలియఁడయ్యెనహంకృతినలువయపుర॥ ౧౨॥
తే-గీ॥ శిరసునూఁగించెఁగాంచియంగిరసుఁడత్రిశ్రోత్రములమూసికొనియెనుజూపఁడయ్యె।
నమ్మరీచిభృగువుహృదయమ్మదిరెను । బ్రహ్మలిటుగాఁగనాబమ్మబమ్మరిల్లె॥ ౧౩॥
ఉ॥ తోఁచెడునేమొయేమొమదిఁదోఁచినదెల్లనుజెప్పనప్పదే।
యేచియొరుల్గనుంగొనియిదెంతయుఁగూడదనంగఁగూడునం।
చాచరణంబునేయఁడనియందఱవేఁబురికొల్పుఁజల్పెడున్।
ఖేచరులాడనావిధియకీర్తిఁగనెన్విధిదాఁటశక్యమే॥ ౧౪॥
తే-గీ॥ తత్త్వజిజ్ఞాసువులవుచుఁదాపసేంద్రు । లడిగిరావాగ్వధూధవునవ్యయమవు।
తత్త్వమెదియనియావేధపటిమయటమెన । టుంచుఁబంచమముఖమునననెనిటువల॥ ౧౫॥
సీ॥ అజుఁడనుగదనేనెయాత్మనొదునుబుట్టమినిసర్వవర్ణాద్యవినుతిఁగనుట।
నాత్మభూప్రఖ్యాతియాఁగదానాకునేజగదాదినాకెందుసపతులేదు।
విశ్వసృడాహ్వాయవినుతుండనాచేతఁబుట్టింపఁబడిరిశివుండుహరియు।
విధినేనెకండనేవేల్పుఁబెద్దయనంగవినుతిఁగన్వాఁడనువిధియిఁకనది।
నేనెపరమేష్ఠినిఁకనెవ్వఁడానుమేటి । నేనెలోకేశ్వరుఁడహంసనెక్కువాఁడ।
నేహిరణ్యగర్భుండనునేనెబ్రహ్మ । నేనెపరతత్త్వమునునన్నెయెదఁగొలువుఁడు॥ ౧౬॥

కం॥ అనవుడుఁ గడుఁ గనలున హరి । యనియె నజాయొడలెఱుంగ కాడెదు నీకున్ ।
జనకుఁడఁ గాన నైన్ఁ జితి । జననిది పుట్టిల్లు మాకు సరసంబో గడెదా॥ ౧౮॥

సీ॥ అగుదు నకారవాచ్యంబేన నా పుత్రకుఁడవీవు గాన నజుఁడవయితివి ।
ఆత్మ నే నే నాకు నగుట నందనుఁడవు నీ వాత్మభవనంగ నెగడితివిఁగ ।
విశ్వసృజుఁడవీవు విశ్వంభరుఁడ నేను విశ్వసంపూజ్యత వెలయు నెచట ।
విధివి నీ వాదువు విధికర్త నే నాదు గౌరవాధిక్యంబు గనఁబడు నెట ।
వేల్పుఁ బెద్దవీవు వేల్పులఁ గాపాడు । వాఁడ నేను గైటభద్విషుఁడను ।
వల్లభుండవుదలవాకిటఁ జెలఁగెడు । నింతికింద్వదంబ కాంతుఁడఁగద॥ ౧౯॥

కం॥ రక్షింతు నెల్ల జగముల । శిక్షింతు విపక్ష జనులసిద్ధముగా నే ।
మోక్షప్రదుఁడను శ్రీశుఁడఁ । బక్షీశరథుండ నే నెపరతత్త్వమనన్॥ ౨౦॥

ఆ-వె॥ తమ్మిచూలియనియెఁ దమ్మి కంటినాడు । పిన్నతల్లి కొడుకవన్న నేను ।
నీకు నంతె కాక నాకొడుకవు నీవు । కేరియాడఁదగునె మేరమీఱి॥ ౨౧॥

కం॥ నే నేపరతత్త్వంబని । యానాళీకోద్భవుండు నగుదును నేనం ।
చా నారాయణుఁడను గడుఁ । బూనిక వాదాడి వేదములనడుగుటయున్॥ ౨౨॥

తే-గీ॥ శ్రుతులు వారలకిట్లనె స్తుత్యులార । యీశమాయా విమోహితులీతఱినయి ।
తిరిటమీకు మేమేనియుఁ దెలుపవలఁతు । లమె మదు క్తులాయర్థవాదములవుఁగద॥ ౨3॥

ఉ॥ ఐతిమియీశ్వరాస్యములకర్భకధర్మ్మలమంతె కాకమే ।
మైతిమి గాతదశ్వములమైతిమి బిల్వదళాకృతిందదీ ।
యాతతభూషణంబులుగనైతిమి మేము శివైక్యమాఖ్యఁబ్ర ।
ఖ్యాతిగ నేమి చెప్పఁగలదారయుఁడీరు మదాహ్వయార్థముల్॥ ౨౪॥

కం॥ వేదములు నాల్గుగదయే । కాదిగఁ జతురంతముగఁ గ్రమాంకములిడిన ।
మ్మోదమ్మునఁ గూడఁగఁబది । యాదశకంబున శివాయయనియగుఁగాదే॥ ౨౫॥

కం॥ ఏకాదిదశాంతాంకా । నీకమెనయ నేఁబదైదు నిక్కము గానా ।
లోకింప నోంనమోయని । శ్రీకరముగఁ దోఁచు మంత్రసిద్ధి గలుగుఁగా॥ ౨౬॥

కం॥ ఋక్కేడు యజువౌయెనఁబది । యొక్కండేఁబదియు నేడయొగి సామంబిం ।
పెక్కంగూడఁగనగుఁగా । చక్కఁగను శివాయయనుచుఁ జనుఁగనమీఁదన్॥ ౨౭॥

కం॥ కనఁగనథర్వణమోంనమ । యని తెలిపెడు నేఁబదైదయగుట నొకటితో ।
నెనయఁగనలుపదితొమ్మిది । కనఁబడుఁగాయేఁబదియుణకారతనైదున్॥ ౨౮॥

తే-గీ॥ అనవుడును వేదమాత నీవనియెదేమొ । వింధమనియడుగుడును గోవిందుఁగాంచి ।
యనియె గాయత్రి నామొత్తమును గనంగఁ । దోఁప దెప డక్షరమనుపురూపమనుచు॥

తే-గీ॥ అగుదుఁ బంద్రెండు ఖండములల్ల సంఖ్య । వర్గమొనరించి యొక ప్రణవంబుఁ గూర్ప ।
వఱలు నూర్నల్వదైదు శివాయయనుచు । నోంనమోయని దశయుక్తినొనరుఁగనుఁడు॥

కం॥ నావుడువ్యాహృతులారా । యీనడిమియాశయంబు నెఱింగింపుఁడనం।
గావలికెనస్మదాఖ్యల । చే వెల్లడిగాదెయద్ది చెప్పఁగనేలా॥ ౩౧॥

తే-గీ॥ సత్యతపములోంకృతిఁదెల్పు జనము నాను। మహము మాశిని సువము వా మఱియు భువము।
భువియకార మొకండాటఁబొలుచు నోంన । మశ్శివాయయనన్ శివమంత్రవరము॥

ఆ-వె॥ సత్యమునుదపంబుసంయుక్తిమువ్వది । మూడులింగముగును గూడమంత్ర।
వర్ణసంఖ్యఁదెలుపువర్గింపఁబ్రణవమూఁ । బ్రణవమెకదలింగపరిణతమున॥ ౩౩॥

కం॥ ఆయజుఁడోయోంకారమ । యీయెడనీతత్త్వమే మెయిటెఱిఁగింపవె నా।
నాయోంకృతియిట్లనెనే । నాయైదుగసాదుమఱియునైదవదానన్॥ ౩౪॥

కం॥ పంచాస్యుఁడనసదాశివుఁ । డంచితుఁడవు నేను గానెయన కారయుమీ।
కాంచిననునీలకంఠతఁ । బ్రాంచితమేపిచ్చికయుశివస్తుత్యంబే॥ ౩౫॥

కం॥ పంచాత్మకమనుమాత్రా । పంచకమునసైతిఁజూవెపంచాక్షరిగాఁ।
గొంచకనాతోఁగూడజ । పించినసగునీకు మేలువివరింతునజా॥ ౩౬॥

తే-గీ॥ అత్తునుత్తుమకారంబునగుఁబ్రణవము । సంఖ్యనేకత్రిపంచాంకసంకలనత।
బవలభేదములవుటమూడవును నాల్గు । మొగిశివాయయనియు నోంన మోయనియగు॥

కం॥ ఓకారమునుమకారము । ప్రాకటముగనయిదయిదుగఁబదిగదగూడన్।
లోకింపుశివాయయనన్ । జోకనవలనోంనమయని చూడుముభక్తిన్॥ ౩౮॥

ఉ-వ॥ జపింపుప్రాసాదము - సంస్మరింపన్ । గపర్దివాత్సల్యముఁ - గందునీదా।
నపారమోహంబఱు - నందెదంతన్ । స్వపాండితిన్ సృష్టిని - స్రష్టనాఁగన్॥ ౩౯॥

వనమయూరవృత్తము.

ఒప్పెహరియొప్పెసిరి - యొప్పెసిరికోడల్ । గుప్పలుగనున్న సుర - కుంజరులుమున్నే।
యొప్పిరిమునీశ్వరులు - నొప్పిరఖిలార్యుల్ । చెప్పిరొగి సాంఖ్యమిది - సిద్ధమనిసిద్ధుల్॥

మత్తకోకిలవృత్తము.

ఒప్పఁడయ్యెనుబమ్మదేవర - యోర్వకీశ్వరముఖ్యతం।
జెప్పఁజెప్పఁగనొప్పచుండెడు - సిద్ధపద్ధతిసాంఖ్యమున్।
గప్పరంబునుగంఘముంగనఁ - గానెఱుంగనిరొంపవాఁ।
డొప్పనట్టులెఱుంగునే మొఱ - కొప్పనేనుధినెప్పినన్॥ ౪౧॥

ఆ-వె॥ అంతకంతకజునికహమహమికయెచ్చెఁ । గల్లుద్రావమత్తుగదురునట్టు।
లడిగినదియుఁజెప్పనలరకున్ననుశక్తి । నైతిసర్వవిదుఁడననుకొనెననె॥ ౪౨॥

కం॥ కననేరకించుకైనం । గనికొంచెమునైనసాంఖ్యగరిమనుసత్యం।
బనియెంచకమఱికాంచక । మునుకొనివిధిపరిహసించె మొగినిందించెన్॥ ౪౩॥

కం॥ ఎఱుఁగమిముగుదతనంబగు । నెఱిఁగింపఁగనెఱుఁగలేమియెచ్చదిమునుదా।
నెఱిఁగియెఱిఁగింపనొప్పమి । మొఱకుతనముదానఁగీడు మొనయకయున్నే॥ ౪౪॥

ఆ-వె॥ అతనిస్థానగౌరవాధిక్యమునుగని । మందలింపరైరియందఱుదర।
నైనమానకనియెహరియజనీకిది । చేటుఁదెచ్చునిపుడెసిద్ధమనుచు॥ ౪౫॥

స్రగ్ధర॥ శశ్వత్సాంధ్యారుణోరు - చ్ఛవిజడలడరన్ - జ్వాలలంగ్రక్కుఁజూడ్కుల్।
విశ్వద్విట్కాలకూటా - న్వితగళముమెఱా - ద్వేలనిర్ధ్వాంతమినన్।
బశ్వక్షిశ్రోత్రహృద్భి - త్స్వరుశతపతన - ధ్వానమొప్పంగఢక్కన్।
శిశ్విందూత్తంసమొప్పన్ - శివుఁడగపడెనా - చెంతనేభైరవుండై॥ ౪౬॥

శా॥ జ్వాలాభీలముగేలశూలమలరన్జాజ్వల్యమానంబునా।
కాలాగ్నింబురుడించుచుంబ్రళయమేఘవ్రాతగర్జార్భటిం।
దోలన్క్ష్వేళలుదాండవోద్ధతిజగద్ఘోరంబుగాభైరవుం।
డోలింబ్రహ్మకుమ్రోలనిల్చెనుగపాలోరుస్రజంబొప్పఁగన్॥ ౪౭॥

కం॥ కనిహరువెఱవకయజుఁడి । ట్లనెనేటికివచ్చితిచటికర్భకయోరీ।
తనయుఁడవుగదానాకున్ । బనివినుమేవిశ్వమునకుఁబ్రభుఁడననంగన్॥ ౪౮॥

కం॥ హరుఁడనెనజనీజనకుఁడ । హరియేగిరిజగనునాకుహర్షదుఁడైనన్।
భరియింపఁజాలఁద్వదహం । కరణంబునుశాస్తినేయఁగాఁదగునీకున్॥ ౪౯॥

కం॥ రక్షింపవలయుఁబ్రేముడి । శిక్షింపన్వలయుదుష్టచేష్టలడంగన్।
దక్షులుగురులెవుడేనిను । పేక్షింపఁగరాదుబాలుహితపథమిదెయా॥ ౫౦॥

కం॥ గారాబమునేయఁగడుం । గోరముగలిగెడునదంపగొనములమరుమే।
లీరీతినెఱిఁగిబాలుర । వారకదండించుటొప్పఁబ్రాజ్ఞగురులకున్॥ ౫౧॥

ఉ-వ॥ అహంకృతింగాంచితి - వాత్మనన్నుం । గ్రహింపవీశుండుగఁ - గావరంబే।
బహిర్విచారంబునఁ - బ్రబ్బవిద్య । ల్సహింపవీవాద్యము - సాంఖ్యరీతిన్॥ ౫౨॥

ఇ-వ॥ భాషంద్వదీయాత్మజఁ - బట్టితొట్టున్ । దోషంబునాకెన్నవు - స్తుత్యనన్నీ।
వీషత్ప్రభుత్వంబున - నెంతెవేధా । వేషంబెసాంఖ్యంబును - విస్తరింతున్॥ ౫౩॥

కం॥ అనివామకరాంగుష్ఠం । బునఖంబునహరుఁడువైళముగవిదళించెన్।
వనజజునైదవశిరమును । వనజంబున్హస్తిద్రుంచువడువడరంగన్॥ ౫౪॥

ఆ-వె॥ అదియహంకృతిశిరమయిదవదజునిది । రుద్రుకేలఁగ్రాలుముద్రగాఁగ।
బరఁగునర్థమిట్లుబ్రహ్మోఽహమన్పలు । కౌశివోఽహమనఁగనారయంగ॥ ౫౫॥

ఆ-వె॥ బ్రహ్మశిరమువోయెబ్రహ్మహత్యలభించె । శివునికంచుజనులునెప్పచుందు।
రౌరయారయఁగనహంకారమదియయా । జీవభావముండుశివునిచేత॥ ౫౬॥

కం॥ జీవులుపశువులుజీవు । ల్గావనజభవాదులెల్లఁగారేపశువుల్।
భావింపశివుఁడుపశుపతి । దేవుఁడతఁడెజీవతనుగిఁద్రెంపఁగఁజాలున్॥ ౫౭॥

ఆ-వె॥ అంతమాయమానెనంతమాయెనుగాన । నలువనలువయయ్యెఁబొలియఁగఁదల।
గదలకుండెముదమువదలినకరివలె । శృంగభంగమైనశిఖరిభంగి॥ ౫౮॥

ఆ-వె॥ చింతమానియుండెఁజింతమానసనఁగను । గొంతదడవునకునుగొంతదెలిసి।
రుద్రుఁబొగడెనుశతరుద్రీయమునవిధి । తోడ్పడంగహరియుదోసమణఁగ॥ ౫౯॥

తాండవ వృత్తములు.

౧. అక్షరాత్మ శాంకరూప - హర్షదోంనమశ్శివాయ।
ఉక్షరాట్ఛతాంగదేశ - క్షేత్రమోంనమశ్శివాయ।
మక్షికాయితామృతాశ - మాక్షికోంనమశ్శివాయ।
దక్షవామపార్శ్వభూత - తత్పదోంనమశ్శివాయ॥ ౬౦॥

౨. లక్షసాంఖ్యలక్షణోప - లక్షితోంనమశ్శివాయ।
వీక్షితాఖిలాఖిలాశ్రి - తేష్టదోంనమశ్శివాయ।
భక్షితోగ్రకాలకూట - భద్రదోంనమశ్శివాయ।
శైక్షభూతసన్మునీంద్ర - సంచయోంనమశ్శివాయ॥ ౬౧॥

3. మోక్షదాయివేదయాస - ముద్రతేనమశ్శివాయ।
యక్షమిత్రసర్వసంప - దాఢ్యతేనమశ్శివాయ।
రూక్షరూక్షమృత్యుమృత్యు - రూపతేనమశ్శివాయ।
భైక్షభుగ్వపుఃకపాల - భైరవోంనమశ్శివాయ॥ ౬౨॥

౪. అక్షిజాగ్నిదగ్ధకాను - మాస్త్రితేనమశ్శివాయ।
కుక్షిగుప్తకృత్స్నలోక - గోపతేనమశ్శివాయ।
త్ర్యక్షవిశ్వసృష్టిరక్ష - ణాంతతేనమశ్శివాయ।
త్ర్యక్షరోరుమంత్రలభ్య - దైవతోంనమశ్శివాయ॥ ౬౩॥

౫. లక్షితానుకంపమైవ - లాలితోంనమశ్శివాయ।
పక్షివాహనద్వయాప్త - పార్శ్వతేనమశ్శివాయ।
పక్షభూతధాతృవిష్ణు - భావితోంనమశ్శివాయ।
దక్షయజ్ఞనాశకార్య - దక్షతేనమశ్శివాయ॥ ౬౪॥

౬. శిక్షితారివారవిశ్వ - సేవితోంనమశ్శివాయ।
రక్షితాప్తరాజమాళి - రాజితోంనమశ్శివాయ।
రక్షరక్షపార్వతీశ - రమ్యతేనమశ్శివాయ॥
దీక్షితాకృతేదయాని - ధేమృడోంనమశ్శివాయ॥ ౬౫॥

కం॥ అనివిధివిధులనుధాంధులు । మునులునుభక్త్యతిశయమున మొగిఁగరతాళం।
బునఁదాండవవృత్తంబుల । వినుతించిన సంతసించివిభుఁడిట్టులనియెన్॥ ౬౬॥

మ॥ క్షమనీతాండవవృత్తషట్కమునుబ్రాసాదాంచితంబెవ్వరేన్।
సుమతిన్శంకరసన్నిధింజదివినన్ క్షోణిన్మహాభోగముల్।
గ్రమమారంగనిపిమ్మటంగనియెదర్ కైవల్యముందథ్యమా।
నమరుత్మేల్గనుఁడీరునస్సైలువుఁడేనాడుంబరబ్రహ్మమే॥ ౬౭।

కం॥ అనసనందజుమైకొనియా । మినుసిగదేవరనుబత్తిమిగులఁగొలిచిరం।
తనసలువయష్టభైరవు । లనీక్షణాష్టకమునఁగనిలలినిటుపొగడెన్॥ ౬౯॥

సీ॥ అసితాంగభైరవయభివాదనము క్రోధభైరవయిదెనీకువందనంబు।
నతియిదొనీకునున్మత్తభైరవచండభైరవయిదెనమస్కారమయ్య।
భీషణభైరవవెలయఁబ్రణామంబుదండంబురురుభైరవుండనీకు।
సంహారభైరవసవరింతుజోతజోహారునీకుఁగపాలభైరవుండ।
యష్టభైరవరూపుఁడవైననీకు । నిదియెసాష్టాంగమౌనమస్కృతిగ్రహింపు।
క్షేత్రపాలయిదేనీకుఁగేలుమోడ్పు।మ్రొక్కితిని మ్రొక్కుచున్నాఁడ మ్రొక్కఁగలను॥

తే-గీ॥ తప్పులోఁగొనుకనికరమొప్పఁజూడు । విసపుమేఁపరినెలదారివేఁడువాఁడ।
నీహితోపదేశంబుశ్రీతేష్టఫలద । యనిననాభైరవుండిట్టులజునికనియె॥ ౭౦॥

తే-గీ॥ బమ్మసత్యమ్ముసాంఖ్యమ్ముసుమ్ముసమ్ము । తెలియుబిల్వవనంబునంజలపుతపము।
బిల్వనాథునిననునందుఁబ్రీతుఁజేయు । మెఱిఁగెదంతటనెంతయునెడయుఁదమము॥

కం॥ అనిహరుఁడంతర్ధానం । బునుబొందెనుగలవలెనదిపొడకట్టెనుద।
ద్వసజజునకుఁదనతలపో । యెనుగానంగాదుకలనియెన్నికపుట్టెన్॥ ౭౧॥

కం॥ పొలియఁగసాంఖ్యజ్ఞానము । సలిలజసంభవునికెదియుసత్యముగాఁగన్।
స్ఫురియింపదయ్యెవైఖరిఁ । దెలియఁదరమెసత్యమిదనిధీమంతులకేన్॥ ౭౩॥

కం॥ అమరుఁబతిబ్రతవలెసాం । ఖ్యమువైఖరివేశ్యవలెనెయదిసాంఖ్యమెస।
త్యముఁదెలుపుసాంఖ్యమేస । త్యముగాదేయరయనబ్బనదిబిల్వవనిన్॥ ౭౪॥

కం॥ అనికేశవుండువెండియుఁ । జనవునఁదెలుపుటనుస్నేహసద్భావమునన్।
మునుదలపోపుటఁగొడిచిది । మినదీపంబననజుండుమిగులవెలింగెన్॥ ౭౫॥

చ॥ విధిసనుదెంచికాంచెఘలవిద్యుతివిద్యుదుదంచితచ్ఛదా।
చ్ఛదనఘనచ్ఛవిచ్ఛురితశశ్వదదభ్రమహాభ్రవిభ్రమా।
స్పదముదశైకసూచితనుసాంఖ్యముసాంఖ్యజసత్యనిత్యహ।
ర్షదమురుబిల్వభూరుహశరణ్యమరణ్యమగణ్యపుణ్యమున్॥ ౭౬॥

కం॥ కనియేకవల్లినేవిం । చెనుదుష్టింబిల్వపతినిశ్రీతనుమధ్యన్।
జనకునిగుహునినిదనపే । రనుబరఁగెడుకొండమీఁదరహినెలకొనియెన్॥ ౭౭॥

మ॥ తనరంగానటఁజిత్ప్రకాశమనుతీర్థంబందజస్రంబుమ।
జ్జనముంజేయుచుఁజిద్గుహన్ శివుని శ్రీశాండిల్యనాథున్భజిం।
చెనువేవేఁడులునల్వనిల్వఁబడితోఁచెంజ్యోతియొక్కండుదా।
త్తనుబిల్వేశ్వరుసాంధ్యదీపబలినంతందోఁచెఁబ్రాసాదమున్॥ ౭౮॥

ఉ॥ ఎక్కటిమూఁడునైదిరువదేడునుబిమ్మటనూటయెన్మిదిం।
కొక్కటియున్ శివాయయనియొప్పఁగఁజెప్పెడుఁగూడఁజూడనిం।
పెక్కఁగనేనునున్నమఱియేనెుగినొంసమయించుఁదెల్పెడుం।
జక్కఁగబిల్వనాథుగుడిసంతతసాంధ్యబలిప్రదీపముల్॥ ౭౯॥

కం॥ పంచోన్నతశిఖరంబులు । పంచాక్షరములుగఁ బరఁగఁ బ్రణవము దానై।
ప్రాంచితమతిఁ దత్త్వంబుం । గాంచెం గంజుఁడది యయ్యెఁ గంజాద్రి యనన్॥ ౮౦॥

తే-గీ॥ ఇట్లు దోఁప శతానందుఁ డెట్లొ యయ్యె । శతసహస్ర సువర్ణ సంచయము నపుడ।
శతసహస్రమహానందుఁ డతిశయంబె । యానుగా శతనిష్క్రాఢ నాథ్య యనఁగ॥ ౮౧॥

శా॥ అంతం దన్మను రాజ సన్మహిమ నందా ధాతకున్ సర్వమున్।
స్వాంతంబందు స్ఫురించె సృష్టి సలుపన్ సామర్థ్యము న్బెంపొరిన్।
జింతారత్నము గాదె మంత్రమది యా క్షేత్రంబు భక్తాళికా।
పొంతంబోయినఁ జాలుఁ జాలశుభముల్వొందున్ నిజాభీష్టముల్॥ ౮౨॥

శా॥ కంజోఽహమ్మని పైపయింగనుఁగొనంగా నయ్యె బ్రహ్మోఽహమం।
చుం జేయంగన వాంక సంకలితమున్ శ్రుత్యుక్తమే కాచనాఁ।
గం జెన్నా నవసంఖ్యలం గలప సాంఖ్యంబై శివోఽహమ్మనం।
గం జెల్లంగని తారకంబిదని యక్కంజుం డెఱింగెం దగన్॥ ౮౩॥

కం॥ మొదలన కారము కారముఁ । బదముపడిమ కారము నెగిఁ బ్రణవము సత్యా।
స్పదమా సత్యము దేనం । గదియు నెయా లింగముం దగం బ్రణుతింతున్॥ ౮౪॥

కం॥ అని బిల్వనాథలింగం । బును గనుఁగొని బ్రహ్మ యిట్లు పొగడెం దనకున్।
ఘనసాంఖ్యము దోఁచుటనటఁ । దనవాగీశత సఫలతదై వారంగన్॥ ౮౫॥

కం॥ అగు బిల్వము సంఖ్యగనం । దఁగలుగు త్రివ్యంజనములతోఁ గఁబదియం కెల్।
మొగి నగుట సాంఖ్యనాథుఁడ । వగుదీవో బిల్వనాథ యఖిలసనాథా॥ ౮౬॥

కం॥ అగు బిల్వాంకంబులదొ । తోఁగయే నాథయని నున్న దొడరఁగలాగూ।
డఁగ బిల్వనాథపదమిటు । లగుటవలన నాథుఁడన్యుఁడగునే యెందున్॥ ౮౭॥

కం॥ కూడిన బిల్వం బేడగు । నేడవదోంకారముగ మహేశ్వర ఫణితిన్।
జూడఁగ నాథపదము నటు । లేడేడుం గలయ భువనహిత తారకమా॥ ౮౮॥

కం॥ నిను మాని యన్యదైవత । మును భజియింపంగ ఫలము మొనయునె సర్వం।
బునకును మూలము వీవే । ప్రణవాత్మకబిల్వనాథ ప్రణుతింతు నినున్॥ ౮౯॥

కం॥ యోగమున బిల్వనాథా । యాఁగూడిన నొకటి నాల్గునంతట నైదున్।
బాగుగ శివాయ యనిత । ద్యోగక్రమ యోగమెనయ నోంనమ యననా॥ ౯౦॥

కం॥ త్రిదశము బిల్వము ప్రణవము । విధివిధు విధుధరులు గూడు విధము నుదెలుపున్।
మొదల నడుమఁ దుద నొకఁడవె । వదలునె గుణి నిన్ను విశ్వపతి బిల్వపతీ॥ ౯౧॥

ఉ॥ ముప్పదియాఱు తత్త్వములు ముఖ్యములివ్వియె యాట బిల్వముల్।
ముప్పదియాఱు మూళ్లగును ముఖ్యములైన విక్షేత్రముల్మహిన్।
జెప్పఁగ నేల క్షేత్రమిది శ్రేష్ఠమటంచును బేరె తెల్పుఁగా।
యెప్పటికేని బిల్వవనమిద్దియె యోంకృతి యాటనీడ్యహా॥ ౯౨॥

కం॥ ఏకాదశేంద్రియములో । యేకాదశరుద్రరూపయీవొందుటబి।
ల్వాకారాయవియునుబి । ల్వాకృతులౌబిల్వనాథయాలింగముగన్॥ ౯౩॥

కం॥ తనువులుమూడగుటంగనఁ । దనువౌబిల్వంబుబిల్వదళమాత్మయనాఁ।
గొనుమాత్మబిల్వమునునే । నన వేఱాయాత్మరూపహరబిల్వేశా॥ ౯౪॥

సీ॥ శ్రోత్రద్వయముబుద్ధిసొబగొందెడుశ్రోత్రబిల్వంబునీదిదాబిల్వనాథ।
కేల్దోయిశిరమునఁగీలింపగానుద్వగ్బిల్వంబునీదిదాబిల్వనాథ।
చక్షుర్ద్వయముజ్ఞానచక్షువుచాక్షుషబిల్వంబునీదిదాబిల్వనాథ।
యోష్ఠద్వయముజిహ్వయొప్పెడురసనాత్మబిల్వంబునీదిదాబిల్వనాథ।
కడఁగిచేయుప్రాణాయామకలనఘ్రాణ । బిల్వమిదినీదియాదేవబిల్వనాథ।
పంచబిల్వంబులివినీవిపంచవదన । వేఱుబిల్వార్చనంబెట్లుబిల్వనాథ॥ ౯౫॥

సీ॥ సత్త్వరజస్తమస్తత్త్వంబుసూచింపబిల్వాకృతింగంటెబిల్వనాథ।
బ్రహ్మవిష్ణుశివైక్యభావంబుఁబ్రకటింపబిల్వాకృతింగంటెబిల్వనాథ।
వాణీరమాఽగజావైభవంబెఱిఁగింపబిల్వాకృతింగంటెబిల్వనాథ।
సచ్చిదానందాత్మసంపదంబ్రచురింపబిల్వాకృతింగంటెబిల్వనాథ।
వాచ్యవాచకములనుసంబంధముద్రిత । వెలయబిల్వాకృతింగంటెబిల్వనాథ।
యంకములనక్షరములఁద్రిత్వాప్తిఁబరఁగఁ । బేర్మిబిల్వాకృతింగంటెబిల్వనాథ॥ ౯౬॥

సీ॥ భువిఁబూజ్యపూజకపూజైక్యమెఱిఁగింతుబిల్వమవైనీవుబిల్వనాథ।
చిదచిదీశ్వరభావసిద్ధైక్యమునుదెల్పబిల్వమవైతీవుబిల్వనాథ।
విశ్వవిశ్వస్థవిశ్వేశ్వరైక్యంబునుబిల్వమైతెలిపెదుబిల్వనాథ।
ప్రకృతిపురుషయోగభావైక్యముంజూపబిల్వమవైతయ్యబిల్వనాథ।
శక్తిశక్తిమదుభయాత్మయుక్తినెఱప । బిల్వశాఖిగనైతిశ్రీబిల్వనాథ।
యాలునీవునుముయ్యాకులందగించు । బిల్వభూజములైతిరిబిల్వనాథ॥ ౯౭॥

సీ॥ ఆకాశకేశతాలోకకృదభ్రంలిహాకారశిఖరసహస్రశీర్ష।
యఖిలలోకాలోకనార్థజాగ్రద్భాసితాకారపత్రసహస్రనేత్ర।
యాశాంతపరిశీలనాక్రాంతవిభ్రాజితాకారశాఖసహస్రబాహ।
యహినాయకభ్రమావహమహాద్భుతనీరదాకారమూలసహస్రపాద।
యాశ్రితాభీష్టఫలపురుషార్థదాత । శ్రీపురుషసూక్తలక్ష్యయోశ్రీద్రుమాత్మ।
శ్రీకరోద్భూతశ్రీరూపశ్రీపతీశ । వినతులివెనీకుశ్రీనాథబిల్వనాథ॥ ౯౮॥

సీ॥ శ్రీకరుండవునీవుశ్రీకరంబునఁబుట్టశ్రీకరంబయ్యెనుశ్రీకరంబు।
శ్రీనిధివీవుగూర్మినిశ్రీఁగఁజేయుటఁబార్వతిగౌరిశ్రీఫలగనయ్యె।
శంకరనారాయణాంకుఁడవీవునారాయణుశంకరుఁజేయుకతనఁ।
దనుమధ్యమాధవుఁడనిప్రథయుండశ్రీతనుమధ్యమాధవుఁడనఁదగియెడు।
నీవెవాగీశుఁడవువాక్కుదేవియగుట । జీవదేవైక్యమెఱిఁగింతుదేవివలనఁ।
గావుననుదేవుఁడునుమహాదేవుఁడీవ । వినతియిదెసాంఖ్యనాథశ్రీబిల్వనాథ॥ ౯౯॥

సీ॥ ధ్యానమెట్లొ దేవ మానసాతీతత వెలయుచుందువు నీవు బిల్వనాథ।
యభిషేకమెట్లు మహాదేవ నీకవు విబుధసరిన్మౌళి బిల్వనాథ।
బిల్వార్చనం బెట్లు బిల్వవృక్షమవీవు బిల్వనీచెల్వగా బిల్వనాథ।
నైవేద్యమెట్లగు నల్లనానీగొంతు వెఱపుఁగొల్పదెచూడ బిల్వనాథ।
నీకు నీరాజనం బేల నిరుపమాభ। విధుదినేశాగ్నిలోచన బిల్వనాథ।
మంత్రపుష్పము పుష్పాస్త్రమథన తగునె। వినుతమా నీపదము లెంతు బిల్వనాథ॥ ౧౦౦॥

కం॥ అని ప్రాసాదస్మృతి దన। కొనరంగాఁ బద్యషట్క మొప్పఁగఁ జెప్పెన్।
వనజభవుఁడు పారకులకుఁ। దనరఁ ఫలము విను జనులకుఁ దనియక మఱియున్॥ ౧౦౧॥

ఉ॥ వారిధిమంథనోత్థవిషభక్షణదక్ష మహోక్షవాహనా।
క్షీరసుధావళక్షపురశిక్షణ పాలితపక్షివాహనా।
సారకటాక్షరక్షణవిచక్షణరక్షితభక్తిభావనా।
శ్రీరుచిరాక్షయక్షయసుశిక్షకశిక్షకభక్తభావనా॥ ౧౦౨॥

ఉ॥ రాజతశైలచాలనకరాళదశాననగర్వభంజనా।
రాజితరాజరాజమునిరాజతనూజనుకేశరంజనా।
రాజదభంగభంగనికరద్యుసరిద్ద్యుతిమన్నిరంజనా।
రాజతనూల్లసద్భవనరక్షణలక్షణకంఠఖంజనా॥ ౧౦౩॥

ఉ॥ ధ్యేయదయావిధేయజగతీముఖకాయగుణాప్రమేయస।
ద్గేయశివాభిధేయబుధకీర్తితశంకరనామధేయశ్వ।
శ్శ్రేయసభాగధేయశిఖరిప్రభవార్ధనుభాగధేయయా।
మ్నాయనుబాడబేయజననప్రముఖాఖిలదుఃఖసంక్షయా॥ ౧౦౪॥

ఉ॥ కామదకామదర్పహరకంధినిషంగకళావిభూషణా।
సామగసామగానరతసద్రజతాద్రిపసాధుపోషణా।
ధీమదభీష్టధీమహితధీరశయాశుగధీరభాషణా।
సోమశరీరసోమసఖసోమసమాహ్వయసోమతోషణా॥ ౧౦౫॥

ముక్తపదగ్రస్తసింహావలోకనము.

ఉ॥ వారణవక్త్రవంద్యపదవారిజవారిజనాభనిస్తులో।
దారసుభక్తిపూజితజితత్రిపురాసురశూరశూరప।
ద్మారిసపర్యపర్యవనహర్షితసర్వసుపర్వపర్వతే।
జ్జారుచిరాచిరానుసృతసంసృతిరూపమృణాళవారణా॥ ౧౦౬॥

ఉ॥ శ్రీకమలాక్షమాధరవరిష్ఠసుతాంచితశ్రీవనాశ్రయా।
శ్రీకమలాక్షమాధవపరిష్టుతశ్రీదసుమిత్రశ్రీధరా।
శ్రీకుజశ్రీకుజాత్మభవశ్రీకుజశిక్షకశ్రీలశ్రీగలా।
శ్రీకరశ్రీకరప్రభవశ్రీతనుమత్తనుమధ్యమాధవా॥ ౧౦౭॥

కం॥ అనిప్రాసాదానుస్మృతిగ । నెనరషడుత్పలసరముల నొగిశివుఁబొగడెన్।
వనజజుఁడుసదువవినఁగను । దనివిగలుగజనులకెల్లఁదనరఁగఫలముల్॥ ౧౦౮॥

కమలవిలసిత వృత్తము.

కమలవిలసితము - కరమగుఁగానీ । కమలరుచిరుచిర - మవుసుధకంటెన్।
గమలరిపులసిత - ఘనజటనీకిం । గమలరిపువిజయ - యవుని వెజ్జోతల్॥ ౧౦౯॥

అనుష్టుబ్గర్భ పంచపాది గీతాంచిత షోడశదళ పద్మబంధ సీసపద్యము.

శ్రీపార్వతీప్రియశ్రీవృషప్రియతుష్టదక్షయాగోద్ధత్యశిక్షవేద।
వాహశరీకృతపక్ష్యజ్కహరిదైవతగిరిధర్మాటంకృతిగుణనుతమ।
హాహీరథాంచన్మహామహీసూతరత్నబ్రహ్మదేవధ్యానప్రభూత।
తతవిలసద్బాణదగ్ధహేయపురాకరశ్రీముఖాప్తనుశ్రీపురేశ।
పాశపాణిజయాబిల్వపతిసబిల్వ । యీశబిల్వేశశర్వబిల్వేశ్వరీశ।
శాశ్వతానందవిశ్వదజయధురీణ । భక్తసంరక్షణచణాయవార్యశౌర్య।
శివశివసుకృత్యకృతశివశ్రీలయేలు॥ ౧౧౦॥

గర్భానుష్టుబ్వృత్తము.

శ్లో॥ శ్రీగౌరీతనుమధ్యాంబా । శ్రీశబిల్వేశ్వరశ్శివః।
పాతువేంకటరత్నంతం । యశ్శ్రీబిల్వేశ్వరీయకృత్॥ ౧౧౧॥

కం॥ అనిషోడశదళపద్మం । బనుబంధముభక్తిశివునికర్పించెనుజ।
య్యనఁబద్మభవుఁడుభవుఁడిది । గనలింగమునుండివెడలెఁగడుఁగుతుకమునన్॥

సీ॥ పట్టపవల్సెనినెట్టనమయిచాయమించియెంతయుమిఱుమిట్లుగొలుపఁ।
గుత్తుకడాల్పాలహత్తించికటికిచీఁకటినట్టనడురేయికలిమిఁదెలుప।
జడముడివిడిజడల్సంజకెంజిగినెందుఁగొఱలించిపుల్గులగూళ్లనిలుప।
మిన్నేటినురుగనఁజెన్నగుక్రొన్నెలవెన్నెలపిట్టలవిందుఁజలుపఁ।
బుక్కపేరులువెలిగల్వపూలసరుల । యట్లుచెల్వొందముక్కన్నులలరమూడు।
జోతులుగవింతతఱిరూపుఁజూపునన్ఁగ । సత్తితోఁబ్రోలఁజూపట్టెగిత్తరౌతు॥

ఉ॥ ఎత్తఱినేనివీఁడొకఁడెయీశ్వరుఁడంచెఱిఁగింపమాశిగ్లా।
పొత్తుగబిల్వనాథుఁడనిబోధననేయఁగవాలుజాలుఁగ।
స్కొత్తముబిల్వమాలికయుమోములుదెల్పనమశ్శివాయనా।
సత్తమతన్ శివోఽహమనిసాంఖ్యగురుండుశివుండువేడ్కతోన్॥ ౧౧౪॥

కం॥ వనజజవేఁడుమువరమన । ఘనభక్తినజుండువలికెఁగంటినిసాంఖ్యం।
బునుదానఁదాత్త్వికుఁడనయి । కనుఁగొంటినిసృష్టినీదుకరుణన్మరలన్॥ ౧౧౫॥

చ॥ నినునెవరేనిగొల్చిననునెమ్మినివారికిబాహ్యాంతరం।
బనఁదగువిద్యలందనరనబ్బగఁజేయుమువారిసర్వస।

ద్విసుతులఁగానెనర్పుముమదీయమహాశ్రమమైనకంజముం।
గనుమెపుడుంచదాశ్రితులుగాఁగమహాఘనులెల్లకాలమున్॥ ౧౧౬॥

క౦॥ నీవుత్తరాయణంబున । నీవసుధాధరవరమునకేతేరవలెన్।
గావింపవలెఁబ్రదక్షిణ । మావడిజనులెల్లధన్యులైయెసఁగవలెన్॥ ౧౧౭॥

మ॥ ఎపుడేరోహిణిభానువాసరమునందీకంజశైలంబుని।
క్కపుబత్తిన్వలగొన్నఁబైసరసునంగావించినన్స్నానమున్।
విపులార్థంబులుగల్గఁగాతఁబ్రజకున్విఖ్యాతమౌఁగాకనీ।
కృపనీకంజపురంబువర్ధిలుతనాకిష్టంబునీయైక్యమే॥ ౧౧౮॥

చ॥ అననసెబిల్వనాథుఁడుతథాఽస్తనిదేవతలెల్లఁజెల్లఁద।
ధ్వనులొనరించిరేమరిదితద్ఘనశైలగుహాల్సభేరులై।
ఘనముగమ్రోనెరాలుగదకాంచఁబ్రతిశ్రుతులీనునిప్పుడున్।
మునులటఁజేయుచుండ్రుతపమున్వరనాదరసాదరంబునన్॥ ౧౧౯॥

సీ॥ కుడిప్రక్కఁబొక్కిలికూనపవల్సేయుచునుసవితగనయిసొబగెనయఁగ।
వడకదనదరఁగఁబచ్చవిల్తునితండ్రిరేయినేయుచునుదీండ్రిలవిధుఁడుగ।
ముక్కంటిదానడిచక్కినెక్కొనిసంజనేయుచునుదినాంతశిఖిగవెలుఁగ।
మణినింగినాదాత్మమహితమాధారమైబిందుమండపముగఁబొందుపడఁగ।
బ్రహ్మవిష్ణుశివాత్మకభ్రాజమానుఁ । డయ్యెబిల్వేశ్వరుండునిజాఖ్యదనరఁ।
దత్త్రిమూర్త్యైక్యమదిబిల్వదళమువోలెఁ । దారకమనశివోఽహమున్తారకమున॥

క౦॥ ఆముమ్మూర్తులయైక్యము । శ్రీమహితంబయ్యెనారత్రిదశైక్యముఖ।
శ్రీమహితదీపమనఁగా । ధీమంతులుచూడఁగనదిత్రిదశైక్యమెకా॥ ౧౨౧॥

క౦॥ విధుఁడువసువగుచునెసఁగఁగ । విధుమౌళియొరుద్రుఁడగుచువెలుఁగఁగవెలయన్।
విధియాదిత్యుఁడుగంబిత్రు । విధిఁదత్త్రైక్యంబుదెలుపవిభుఁడిట్లనియెన్॥ ౧౨౨॥

ఆ-వె॥ మాఘపౌర్ణమాసిమఱిమహాశివరాత్రి । నింకనమవసలనుహితముగనిటఁ।
బైతృకార్చనంబుఁబచరించువారుఁద । త్పితరులెల్లనన్నుఁబేర్మిఁగంద్రు॥ ౧౨౩॥

మహాస్రగ్ధరా వృత్తము.

ఇఁకనేరేనన్నునిట్లే - యెలమిఁగొలిచిరే - నిందుసచ్చిత్ప్రకాశ।
ప్రకటాఖ్యంబైనసత్తీ - ర్థమునమునుఁగభూ - ధ్రంబుఁగంజంబుఁజుట్టన్।
సుకృతంబుంబొందిచాల - న్సుతులఁగనియెదర్ - సొంపుమీఱంగఁగాంతుర్।
సకలాభీష్టంబులోలి - న్సముచితగతిస - త్సాంఖ్యయోగాప్తిముక్తిన్॥ ౧౨౪॥

మంజుభాషిణీ వృత్తము..

అనిబిల్వనాథుఁడుమ - హాముదంబుతోఁ । గనియెందిరోహితతఁ - గాంచవేల్పులె।
ల్లనుగప్రపుందివియ - లాగునందటఁ । త్తననభ్రమందుఁగడు-నబ్రముందఁగన్॥ ౧౨౫॥

కవిరాజవిరాజితము.

యమునసరస్వతియాదటఁదన్గల - యంగఁజెలంగెడుగంగయనం
గమఱిత్రిమార్గగయాలుగఁగూడఁగఁ - గ్రాలెడుపాలసముద్రమనం
గమలదళాక్షుఁడుగంజభవుండును - గాంచనిజైక్యముమించెనుబి
ల్వమువలెబిల్వవనేశుఁడుధూర్జటి - వార్ధినిషంగుఁడునాననఁగ౯॥ ౧౨౬॥

ఉత్సాహము॥ పోలఁజూడఁబ్రహ్మవిష్ణు - భూతనాథయోగముం
గ్రాలెరేచకంబుపూర - కంబుగుంభకంబొగి౯।
గూడినట్టులైననందుఁ - గుంభకంబెనిల్కడం
బోలునట్లుబిల్వపతియె - పొల్చెనిల్చెస్థాణుత౯॥ ౧౨౭॥

కం॥ అంతసరస్వతియెంతయు । వంతంబిల్వేశుఁగూర్చివదలకతపముం
బంతంబునఁజేసెరతీ । కాంతయనఁగఁదత్క్రియంబుగడువింతగదా॥ ౧౨౮॥

సీ॥ చిత్ప్రకాశంబునంజేసిస్నానంబురాయంచనాఁబొరిమించుచెంచఁగమఱి
పెట్టుఁజెట్టునఁబుట్టిబిట్టుగ్రాలెడునారచీరపాల్మెఁగడతీరునఁదగ
నిండుపున్నమనాఁటిపండువెన్నెలజాజిపూదండనామేనుబాదిఁదనర
స్ఫటికరుద్రాక్షసుస్రజములహారాత్రసరణినిఁదెలుపనిచ్చలొగినెచ్చ
రవిరథసురథ్యఖరఖురప్రహతతార । కౌఘచూర్ణంబనంభస్మమలరనుదుర
నిష్కళంకసుధాకరనిహితభీతి । మూలదాఁగెడునిరులనమూలవాల॥ ౧౨౯॥

తే-గీ॥ అన్నయనిపిల్తునాతండ్రియనిపిలుతున । మామయనిపిలుతునెబావమఱఁదిమగఁడ
యనుచుఁబిలిచెదనేకొడుకాయనుచును । బిల్చెదనొగురుఁడనిపిల్తుబిల్వనాథ॥

కం॥ అనినిశ్చయించినెమ్మది । మునుకొనిసంగీతవిద్యఁబొరిఁబొగడఁగనెం
చెనురావణవరదుండని । ఘనబిల్వేశ్వరునికరుణఁగాంచెదనంచు౯॥ ౧౩౧॥

తే-గీ॥ అంబశారదపద్మాసనాప్తిశాంత । మూర్తియగుచునుదక్షిణామూర్తికెదుర
శిష్యరాలనఁగూర్చుండిచెలువుమిగుల । వీణవాయింపఁదొడఁగెనుబేర్మినేర్మి॥ ౧౩౨॥

సీ॥ దంతమయంబయితనరారుకచ్ఛపిగానాంబుధికిఁగుంభకప్లవముగ
స్వర్ణమయంబయిజానొందుసారబుఱ్ఱసంగీతపుంబాలఁజాలఁగ్రోల
నొనరవీణాదండమునుబ్రవాళయుతంబుఁజేయుచుఁగేల్దోయిశ్రీయెసంగ
గీతరసముపొక్కుచేతఁగనీనికల్నిశినతల్పాశితనత్తమిల్ల
రాగరాగాళిచంద్రకిరణములుగను । దానములునప్సరోనృత్యదానములుగ
గీతములుదేనెలైతేటగీతులుగను । జంత్రగాత్రైక్యముగవాణిశంభుఁబొగడె॥ ౧౩౩॥

నలివృత్తము॥ దేవమహాదేవసుధా - ధీధితివహతే - స్థిరతేనతిరవతే
శ్రీవసుధాభూతపతే - శ్రీవనవసతే - శివతేనతిరవతే
శ్రీవరబిల్వేశపురా - రేభువనపతే - మృడతేనతిరవతే
భావజకాలాంతకస - ద్భక్తశుభకృతే - భవతేనతిరవతే॥ ౧౩౪॥

క్షితివృత్తము॥ అ ని యు ను॥ ౧౩౫॥

కమలాకర వృత్తము.

కమలాకరకమలాకర - కంధినిషంగా । విమలాశయవిమలాశయ - విష్ణువిహంగా।
యమరాచలసుశరాసన - యాసురశిక్షా । యమరింపుమయలరింపుము - యాశ్రితరక్షా॥

శంకర వృత్తము.

శంకరశ్రితశంకరభవ - సంకటనాశా । పంకజభవపంకజదృగు - పానితశ్రీశా।
పంకజశరకంకశమన - పాలితసోమా । యింకనయినఁగింకరినను - నేలవెసోమా॥

పరమేశ వృత్తము.

పరమేశజగదధీశ - పన్నగభూషా । గిరిజేశక్షితిధరేశ - కీర్తితవేషా।
కరుణామయకమలేశ - కంజజతోషా । శరణాగతభరణేశ - సంశ్రితపోషా॥ ౧౩౮॥

పథ్యా కందము.

సాపలుకుఁగాదెసాంబా । చూపుందాండవమునెమలి - సుతిపొందన్।
నీపేరొందెనుగ్రీవన్ । నీపదముంగనరెనతులు - నిఖిలేశా॥ ౧౩౯॥

విపులా కందము.

ఋషభముఁబలుకుటనుమహో । వృషభంబయ్యెనుబసరము - వెలయనినున్।
విషమాంబకవహియించుఁగు । విషమాంబకహరతగుఁగద - విశ్వేశా॥ ౧౪౦॥

చపలా కందము.

సరిగాఁగాఁబల్కుటకుఁద । గరయ్యేదతుండు - గననగుఁగా।
నిరిఁగనెనీదయచేనది । స్మరింపఁద్రిదివంబు - సమకొనదే॥ ౧౪౧॥

ముఖచపలా కందము.

తనుమధ్యమాప్తినీప్రియ । మునీడ్యతనుమధ్య - పొరిఁదనరెన్।
గనుఁగొనమామధ్యమగద । వినరేమధ్యములునరులు - బిల్వేశా॥ ౧౪౨॥

జఘనచపలా కందము.

ఒనరిచిపర్ణాశనమున్ । దనద్విజతకుఁదగఁబికముది - దానేర్చెన్।
ఘనపంచమస్వరంబున్ । గనుంగొనమిద్విజత - గలదెయిలన్॥ ౧౪౩॥

సహజా కందము.

ధనులుధనులెయిూధరలో । ధనులెటుఁగినవారెధనులుధనిముఖరుల్ శ్రీ।
ఘనులుహాయహాస్త్రిముఖులున్ । వినుతింతురునిన్నునేనుబేర్కొందుశివా॥ ౧౪౪॥

అర్ధసమ వృత్తము.

సరిగమపధని - స్వరములివేడుం । బరఁగఁగఁదెలుపుం - బ్రణవముఁగూడన్।
హరియనిహరయం - చూదటఁజూడన్ । హరిహరులయభే - దాశయమాఁగా॥

కం॥ స్వరసప్తకమాబిల్వము । పరికింపశ్రుతిత్రిదళముప్రణవముగానన్।
స్వరసప్తకముననేనిను । పరభక్తినుతింతుఁబ్రణవపతిబిల్వపతీ॥ ౧౪౬॥

శ్రీకరవృత్తగర్భచంద్రశేఖరవృత్తము.

శివజగదీశమమ్ముఁబ్రోవుచంద్ర-శేఖరా । శివనగదయ్యకావవేనినల్వ-శ్రీకరా।
శివమగునీకుమిత్రభూతయక్ష-శేఖరా । శివమగుమాకుబిల్వనాథయాప్త-శ్రీకరా॥

గర్భశ్రీకరవృత్తము.

జగదీశమమ్ముఁబ్రోవు - చంద్రశేఖరా । నగదయ్యకావవేని - నల్వశ్రీకరా।
అగునీకుమిత్రభూత - యక్షశేఖరా । యగుమాకుబిల్వనాథ - యాప్తశ్రీకరా॥

భుజంగప్రయాతవృత్తగర్భస్రగ్విణీవృత్తము.

వామదేవాఘన-ధ్యానకంఠద్యుతీ । కామకాలాజయో-త్కంఠకాలాహితా।
సోమనేత్రద్ధినే-ట్సోమశుక్రాకృతీ । సోమమౌళిశ్రితే-ష్టోత్సవాయానతుల్॥ ౧౪౯॥

గర్భభుజంగప్రయాతవృత్తము.

నతుల్వామదేవాఘ-నధ్యానకంఠ । ద్యుతీకామకాలాజ-యోత్కంఠకాలా।
హితాసోమనేత్రద్ధి-నేట్సోమశుక్రా । కృతీసోమమౌళిశ్రి-తేష్టోత్సవాయా॥ ౧౫౦॥

ద్విప్రాసము.

కం॥ శ్రీరామశ్రీరామ । శ్రీరామాకారనీవెశ్రీరాముఁడవా।
శ్రీరామాయనువారికి । శ్రీరామానునెయవుదువుశ్రీశ్రీరామా॥ ౧౫౧॥

త్రిప్రాసము.

కం॥ శ్రీవరదయాకరాయో । శ్రీవరదనసుంగనఁగదెశ్రీవనసదనా।
శ్రీవరదయితాశంకర । శ్రీవరదచ్ఛదకిసలయశ్రీఫలదాతా॥ ౧౫౨॥

చతుష్ప్రాసము.

కం॥ శంకరశివాశ్రితౌఘప । శంకరశివదావదాన్యశర్వారిపునా।
శంకరశివాధవానత । శంకరశివవంద్యసాంఖ్యసన్నుతనామా॥ ౧౫౩।

పంచప్రాసము.

కం॥ వరమనువౌనోమనఁగను । వరమనువౌనోంనమయనవఅలునుమఱిశ్రీ।
వరమనువౌనాశివయన । వరమనువౌనోంనమశ్శివాయయనంగ॥ ౧౫౪॥

పంచాక్షరి.

కం॥ నమయనియోంనమయనియును । నమశ్శివాయయనినామనమున మొనయనో।
మమయోంనమశ్శివాయయ । నమనువుశివమవునుశివమనుమనుము మేశా॥ ౧౫౫॥

చతురక్షరి.

కం॥ శ్రీవినుతాశ్రీవినుతా । శ్రీవినుతాశ్రీవిశ్రీనిశ్రీనీవీవే।
శ్రీవనవినుతాశ్రీతా । శ్రీవనతావననతాప్తశివశివతత్త్వా॥ ౧౫౬॥

[illegible]

కం॥ నేనమనుగానుగానుమ । మానునుగానైననుననుమానుగఁగొనుమా।
నేనోమనినినుమానను । మానినినమానసనౌనెమానానూనా॥ ౧౫౭॥

ద్వ్యక్షరి.

కం॥ నీవా నావన వానను । నీవన వేననిననునవనినినీవని నే।
నీవే నేనని నానన । నీవేనీ వేను నావనీనా నా నే॥ ౧౫౮॥

ఏకాక్షరి.

కం॥ నిను నేననననను నేనన । నినుననిననుననుననినను నేనా నేనా।
ననే నూనుననుని నా నే । నెననననననానునాన నేనూన నెనా॥ ౧౫౯॥

సీ॥ వేదరాశియనంగ వెలుఁగొందువృషభేంద్రుఁడోంకారయనిఱంకెలౌనరవేయ।
నంకభాగంబున నలంకరించుహరీశ్యహ్రీంకారిదనుఁదెల్ప నోంకృతియని।
యవతంసకుసుమంబుగవఱలునమృతాంశు లేఖయీశైక్యంబు లీలఁజూప।
నవపదయోగాప్తిశివశివుఁడుశివంబు మఱిశివోఽహమటంచుమహిమఁజాట।
శ్రీత్రివర్గదనాఁజేసెశ్రీఁద్రిదళగ । నుమను శ్రీమోక్షలక్ష్మియైయమరుటనుకొ।
శ్రీకరుండను నే నెనా శ్రీకరభవుఁ । డైనబిల్వేశ్వరుండుప్రత్యక్షమయ్యె॥ ౧౬౦॥

తోటకము॥ శివుఁడిట్లనెఁ జెల్లెల-చెందుమఖీ । ష్టవరంబనివాణియు-సత్యతఁగో।
రెవశుత్వముఁబాశముఁ-ద్రెళ్లఁగనా । భవుఁడంతటనిట్లని-పల్కెఁదగన్॥ ౧౬౧॥

తే-గీ॥ ఇమ్మహాకాశిమనతల్లి యేకవల్లి । బిల్వకేశ్వరియౌనిటబిల్వవనిని।
నేను బిల్వమనై తినినీవనీవ । నానదిగఁగావలయువినునాదుపలుకు॥ ౧౬౨॥

తే-గీ॥ హితముగనుదక్షిణాస్యయౌ నేకవల్లి । దక్షిణామూర్తి నేనీవుదక్షిణాభి।
ముఖిగనదివగుమమ్మ సమ్మోదమొదవుఁ । బెద్దలరిగినదారిగాపిన్నలకగు॥ ౧౬౩॥

ఉ॥ పాశవిమోచనార్థముగఁ బ్రార్థన నేసితి గాదెనీవున।
న్నో నిసరస్వతీకలిని నెపృగనీవయి తేనినీవగా।
నీశరముల్ స్పృశించినను నృప్రవరుల్గతసర్వపాశులై।
శ్రీశతఁగాంతురంచని శివేశ్వరుఁడయ్యెఁదిరోహితుండుగాన్॥ ౧౬౪॥

తే-గీ॥ అక్షరక్రమమున వాణియంకగతిన । గుటను శివయని తానెఱుంగుటను శ్రీగ।
నయ్యెఁద్రివిధస్వరాంకాక్షరాప్తిఁద్రిముఖి। బ్రహ్మవిష్ణుశివైక్యబిల్వపతిఁజేర॥ ౧౬౫॥

తే-గీ॥ బ్రహ్మచతురాస్యుఁడౌటనువాణిమున్ను । దాఁజతుర్ముఖియయ్యె నతండు బిల్వ।
నాథునందైక్యమొందఁద్ర్యాననగఁబొల్చె । భర్తయనువృత్తిగపతివ్రతకుఁదగును॥

కం॥ ఏకముఖివై ఖరియనం । బ్రాకటముగనుండు నెందుభారతియిందున్।
శ్రీకాననమున ద్రిముఖిగ । శ్రీకరియగుచుండు నరయ శ్రీయనగుఁగదా॥ ౧౬౭॥

తే-గీ॥ పరయుఁబశ్యంతిమధ్యమవక్త్రిములుగఁ । ద్రిముఖియైగూఢముగగుహఁదేజరిల్లు।
నల్లవాగ్దేవిదద్భుజనాప్తి బ్రాహ్మి । ణత్వమును బండితత్వంబు నతులకబ్బు॥ ౧౬౮॥

ఆ-వె॥ పలుకుబండలందుఁబ్రభవించునక్కడ । నాదరతులునతులు నాదమందు।
టురుదెయంచుయోగపరులుందురచ్చట । గుహానుగొలుచువారుగొంద్రుసిద్ధి॥ ౧౬౯॥

కం॥ కంజముశిరస్థనాదము । కంజసరస్వతియచిత్ప్రకాశముసరసా।
కంజాద్రిభారతీగిరి । గంజెల్వొందెడునుగొల్వజ్ఞానమొనరెడుఁన్॥ ౧౭౦॥

కం॥ కంజమహమ్మనియగున । క్కంజముశిరమగుటబ్రహ్మకంజుండయ్యెన్।
గంజగిరిబ్రహ్మశిరమగుఁ । గంజాద్రింబిండమిడుటగడుఁబుణ్యమగున్॥ ౧౭౧॥

కం॥ కంజమహంకృతిదానిం । గంజజుఁడాబ్రహ్మత్రొక్కికనెశివపదముం।
గంజాద్రినెక్కితారక । ముంజెందఁడెకాఁడెనరుఁడుమొగినిశివుండే॥ ౧౭౨॥

స్వాగతవృత్తము.

భోగమోక్షములఁ-బొందఁగఁగోర్కుల్ । బాగుగాఁగలుగు-వారలునేరన్।
యోగులచ్చటుస-ముత్సుకులుండన్ । రాఁగఁగంజపురి-రంజిలెఁజాలన్॥ ౧౭౩॥

కం॥ కంజాద్రిమీఁదఁగలిగిన । కంజపురియెబ్రహ్మపురిగఖ్యాతివహించెన్।
రంజించెదుర్గసహితము । గంజెల్వగబిల్వపురినిఁగాపునఁబిదపన్॥ ౧౭౪॥

ఆ-వె॥ బ్రహ్మపురియటంచుఁబ్రఖ్యాతిఁగాంచెను । బిల్వవనములోకవినుతమగుచుఁ।
గంజగిరిమొదలుగగౌరీసరోవరాం । తముగనడుమహరిపురమునమరఁగ॥ ౧౭౫॥

తే-గీ॥ వెలయజాగ్రద్దశనుబాహ్యవిద్యలెకని । పూనరానియహంకారమూనితానె।
బ్రహ్మమనుకొన్నయాత్మయేబ్రహ్మయగును।జాగ్రతిబ్రహ్మయనుసూక్తిజాడఁజూడ॥

కం॥ స్వప్నావస్థన్స్వాత్మత । నాప్నోతియనఁబరంగునాత్మయెహరియ।
స్వప్నావనైకదీక్షుఁడు । స్వప్నేవిష్ణువనుసూక్తివఱలుంగాదే॥ ౧౭౭॥

కం॥ నిద్రావస్థంబ్రాజ్ఞను । ముద్రాన్వితుఁడగుచుబిందుముఖ్యుండగునా।
రుద్రుండాత్మసుషుప్తౌ । రుద్రోయనుసూక్తివినమెశ్రుతిశిఖరమునన్॥ ౧౭౮॥

తే-గీ॥ బ్రహ్మవిష్ణుశివస్థానభాసితమయి । త్రిదళమగుబిల్వమనఁగనుదేజరిల్లె।
నైననాబిల్వపురియప్పడయ్యెబ్రహ్మ । పురియనఁగనాఁబరబ్రహ్మపురియనంగ॥

కం॥ మహితుఁడుగనయ్యెనుబితా । మహుండచటఁజేసితపముమాపతిబిల్వే।
శహితైక్యముఁగనెబ్రహ్మపు । రిహితచరిత్రముశ్రితులకుశ్రీకరమాతన్॥ ౧౮౦॥

ద్రుతవిలంబితవృత్తము.

అనుచుసూతుఁడు-హర్షముమీఱఁగా । వినికిఁజేయఁగ-విశ్రుతులమ్మునుల్।
వినుతుఁజేసిరి-ప్రీతునిసూతునిన్ । బ్రణుతిసేసిరి-బ్రహ్మపురీశ్వరున్॥ ౧౮౧॥

కం॥ కంజేశసపద్యావళి । రంజిల్లుటబ్రహ్మపురవరచరిత్రమిదాఁ।
గంజేశబింబమనఁగను । మంజులబిల్వేశ్వరీయమణికృతిశ్రీశా॥ ౧౮౨॥

వసంతతిలక వృత్తము.

ఈశామహేశపర-మేశరమేశమేశా । యీశాజముఖ్యవిబు-ధేశత్రివిక్రమేశా।
కాశీశభోగశయ-కామదసత్ఫలేశా। కాశేశకాంతితనుకా-ఘటికాచలేశా॥౧౮౩॥

తుల్యా వృత్తము. సింహావలోకనము.

పరమేశాజగదీశాహృతభవ - పాశాదితిభవనాశాఘనసం।
గరభీమాజయభూమాప్రజనిత - కామాశ్రితసురసోమానుగుణా।
త్కరధామావరధామాసలిలజ - దామామునిజనరామాసమవ।
న్నరసింహాసురసింహాశుభకర - నారాయణనరసింహావరశ్రీ॥ ౧౮౪॥

కల్యాణ వృత్తము.

లోకపావనానత - లోకజీవనా - ప్లుతాయితాండజేద్గతియా - లోకనావనా।
యోకృపాకరావర - యోగమాకరా - యమాక్షమారమాంచితసం - యుక్తమాకరా।
నాకుభూశయాభువ - నస్తుతాశయా - నమజ్జనప్రియామృతస - న్నామసంశ్రయా।
స్వాకృతిక్షణావిబు - ధౌఘరక్షణా - యహోబలాలయేశ్వరక - ల్యాణవీక్షణా॥ ౧౮౫॥

గద్యము.

ఇది శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య తిష్యపజ్ఞాఽక్షర సాంఖ్యాచార్య
పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ
వినిర్మితంబై,
కవిమణినామంబునంబరఁగు శ్రీబిల్వేశ్వరీయంబను
పద్యకావ్యరత్నంబునం జతుర్థబింబము, బ్రహ్మపురీబింబము కంజేశబింబము.

శ్రీ బిల్వేశ్వరాయ నమః.

బిల్వేశ్వరీయము.

పంచమ బింబము.

దుర్వాసఃపురీబింబము, దూర్వాసబింబము.

పూర్వభాగము. ప్రకృతిభాగము.

కం॥ కల్యాణప్రకృతిహితా । కల్యాణాంశుకశుకనుతకల్యాణేశా।
కల్యాణదేవతాంచిత । కల్యాణోంకృతినృసింహఘటికాద్రీశా॥ ౧॥
౫

ఉ॥ వానిగమోక్తికాఖ్యమునివర్యుఁడు రాక్షసుజానుమండలున్।
భాసురశక్తిఁ జంపి బుధవంద్యుఁడు గాఁగను వానికొప్పదు।
ర్వాసుని పుత్రిముక్తియను రామను గూర్చి యముక్తితంద్రియు।
ల్లాసము కైత్వమే హినదిలాఁగిన బిల్వపతి న్నుతించెదన్ ౨॥

కం॥ అనముక్తిజనకపురియని । ఘననామము గలుగ నేమి కారణమో శ్రీ।
వనమున కనియడుగుడుని । ట్లనె సూతుఁడు మునులతోడ నధికప్రీతిన్॥ ౩॥

కం॥ దానపదమొండె పుడమిన్ । దానూనెడు ధర్మవృషము దద్యుగమందున్।
శ్రీనిధి దుర్వాసఃపురి । నానుత మా బిల్వవనమున రనుతులారా॥ ౪॥

మ॥ అనసూయాత్రిమహాతపఃఫలము మధ్యాహ్నార్క తేజుండుచం।
డనగద్విడ్భిదురోక్తిభీకరుఁడఖండజ్ఞానమాన్యుండుచం।
దననీహారసుధాసుధాంశుమనుఁడుద్యత్సత్తపోమూర్తిస।
న్మునిదుర్వాసుఁడనూనతన్వభవుఁడొప్పంగా జగత్పూజ్యుఁడై॥ ౫॥

తే-గీ॥ గంధమాదనపర్వతగహ్వరమునఁ । దపముఁ గావించుచుండెనత్తాపసహరి।
యగుచు యోగనివాతదీపాకృతిగను । శలభయోగంబనను కందుసమకొనెనట॥ ౬॥

కం॥ సుందోపసుందులనుమును । ద్రుందించిన యత్తిలోత్తమా సుంబరిచం।
ద్రుందనుపంబోవఁగబలి । నందనుఁడా సాహసికుఁడనంబడువాఁడే॥ ౭॥

కం॥ కావరమున నువిధుంతుడుఁ । డావిధుముఖిఁ బట్టెనెయనన సురుఁడు గడిమిన్।
రావణుఁడు రంభఁ బట్టిన । కైవడి నయ్యచ్చరనటఁ గడువడిఁ బట్టెన్॥ ౮॥

కం॥ పిమ్మట నమ్మగువ యుఁదన । నెమ్మనమున సమ్మతించి నెమ్మి నెనయని।
మ్మిమ్మహిధరగుహాయనసనం । దమ్మిథునము గూడె క్రీడలను వొందంగన్॥ ౯॥

కం॥ వరశింజితమునుగురుమ । ర్మరమునుగణనీయబహుళమణితంబునుని।
ర్భరపరిమళమిళదళికుల । విరచితఝుంకారమునువిని నెవిచలితుఁడై॥ ౧౦॥

మ॥ కనియెన్మ్యందుమునీంద్రుఁడద్భుతముగాఁగ్లౌబింబముంగ్లానిఁజెం।
దనుగల్వల్మ్రాగుడంగరిక్కలురలందార్కొంచు రాఁదెమ్మెర।
ల్మానయంగా నెగిఁబావురాలపలుకుల్మోడిన్విడంజీఁకటుల్।
బోనరన్సంపఁగితీఁగయుంగదలమింబొల్పొనుషశ్శ్రీనటన్॥ ౧౧॥

కం॥ మునితనతపముఱ నైఁపక । ఘనకోపముప్రజ్వరిల్లఁగాశపియించెన్।
వనితఁదిలోత్తమ రాక్షస । తనుజగబలిపుత్రుగాఁడిదగఁబొడముభువిన్॥ ౧౨॥

తే-గీ॥ అత్తిలోత్తమబాణజయయ్యెనయ్యు । షయుఁదదనిరుద్ధజాయయయ్యెజానుమీఱె।
సాహసీకుఁడంతఁగృష్ణుచేఁజచ్చెవాఁడు । రాసభాసురుఁడైమునిశాసనమున॥ ౧౩॥

చ॥ పరమజితేంద్రియుండలతపస్వియుఁదన్మిథునక్రియంగనన్।
స్మరసుఖసస్పృహుండయిమనంబుననెన్నెనజాముఖీరతిన్।
వరమునిగాధిజున్శశినిభ్రాతనుమాపతివిష్ణువల్లభున్।
హరహరయెంచెఁగాంచమిథునాప్తిసరాగులుగారెయోగులున్॥ ౧౪॥

చ॥ చెఱుచునుడబ్బునుబ్బఱఁగఁజేకుఱఁజేసెడువ్యాధిబాధలన్।
దఱుచుగసత్కులంబునిలఁదార్కొననీయదుమందుమాఁకులన్।
వెఱఁగొలుపున్మదిందొలఁచువేశ్యయయో పురుషాంతరాశచే।
నఱగొఱనేయునెమ్మి వెలయాలదిమాన్యనకొనెయెమ్మెయిన్॥ ౧౫॥

శా॥ ప్రీత్యౌత్సుక్యముగల్గియంప్రియునికింభీతింగడుంబెంచునా।
ద్ధత్యంబున్నెగడించుదుర్యశమునేతార్కొల్పుగాఢంబయే।
నత్యంతోగ్రముగాఁగశిక్షలిడునిందందన్యనాలక్కటా।
సత్యంబారయఁదేనెఁబూసినసియాసవ్వంద్యుఁడేజారుఁడేన్॥ ౧౬॥

మ॥ కనకున్నంగనఁబల్కకున్నఁబలుకంగైకోకయేయున్నఁగై।
కొనఁగొఁగింటనుజేర్పకున్నఁగవియంగొంకొందినంబొందినన్।
ఘనసంరంభముతోడఁబైకొనిననైకాలంబునంభార్యయొ।
ప్పనునేరేనియుఁగన్నఁగాదుసడిసత్పుణ్యుండుజాయాఘ్నుఁడా॥ ౧౭॥

ఉ॥ ఆలనువారఁజేరఁగగృహార్హసుకృత్యములెల్లఁజెల్లెదుం।
బోలఁగనగ్నిపూజనముపొల్చుబుధాతిథిపూజసంతతి।
శ్రీలెసఁగున్సుబంధుధృతిచేకుఱుధర్మముగామమర్థమున్।
జాలఁగఁగ్రాలుగేహికనజాయత్రివర్గదకల్పవల్లియా॥ ౧౮॥

ఆ-వె॥ అంచునెంచిపెండ్లియాడనాతఁడువేఁడ । నద్భుతముగనప్పడరుగుదెంచె।
నౌర్వుఁడనుమునీంద్రుఁడాత్మజఁదోడ్కొని । యగ్నిసీతఁదెచ్చునసువానరఁగ॥ ౧౯॥

కం॥ వచ్చినయార్యునిఁ గనుఁగొని । చెచ్చెర దూర్వాసుఁ డపుడు చేసెం బ్రణతిన్।
సచ్చరితుఁ డతఁడు ధన్యత । కిచ్చనలరి పెండ్లికొడుకవీవగుమనియెన్॥ ౨౦॥

మ॥ అననాత్రేయుఁడు నప్రభావమున నయ్యార్యాఖ్యమౌనీంద్రునిం।
గని స్వామీ యెటనుండి రాక యెటకుం గాంక్షించినారే గనేఁ।
గని నాఁడన్భవదాగమంబున ననుసత్ఖ్యాతిన్మదీయాశ్రమం।
బొనరెం బావనమౌచుఁ గార్యమదియో యొప్పంగఁ జెప్పంగదే॥ ౨౧॥

చ॥ అనవుడు నాతఁ డిట్లనియె నత్రిసుపుత్రుఁడ నే సరస్వతీ।
ధునికడనుండె దండపముతోనిది జానుజనాకునిన్నెతా।
మునువరియించె నెల్లదొరు ముద్దియ దద్దయు నీకె కూర్పు వమం।
చునగడు గోఁజఁ దెచ్చితిని సుందరిఁ బొందుగఁ బొందు దీని నాన్॥ ౨౨॥

ఆ-వె॥ దానిచక్కదనము దనమదిలోఁ గొనఁ । బైఁబడంగ వేడ్క ప్రబ్బుచున్న।
దిటవుఁ బూని మిగులఁ బటిమమైనిట్లనె । నత్రిపుత్రుఁ డారయల్లని బిగి॥ ౨౩॥

శా॥ వానిన్వీసరవోవఁ జేయఁ గడిమిన్వ్యామోయఱం జేసెడున్।
దోసమ్ముల్వెలయించు విద్యలను నున్మూలించు విజ్ఞానమున్।
గాసింబెట్టియడంచు సంసృతిభృతిన్గారించుఁ దూలించెడున్।
స్త్రీసంగంబు సుఖాస్పదంబె సుధికి న్సేవ్యంబొకో యోగికిన్॥ ౨౪॥

మ॥ కనఁగా నెందు మహాత్మ నేవయవు మోక్షద్వారమౌ సంగనా।
జనసాంగత్యము చూడఁజూడ నరకాంచద్ద్వారమంచున్మహా।
మునులొప్పంగ భవాదృశుల్వలుక రేముగ్ధుండ మీముందరే।
మను వాఁడన్గనఁ జిల్కపల్కులు మదీయాలాపముల్నావుడున్॥ ౨౫॥

చ॥ అతఁడనె నార పెక్కుబుషులాడరె పెండ్లి రహస్యమేయరుం।
ధతిపతి గావసిష్ఠముని దక్షుఁడు గాఁడె సభార్యుఁడార్యస।
న్నుతుఁడగు కశ్యపుండురుగుణుండగు నా జమదగ్ని యత్రిసీ।
పితయన నూయనీయమను బెండిలి యాడఁడె యాడ కడ్డమున్॥ ౨౬॥

చ॥ అతులతపోధనా కదళి యాత్మవరించె నువచ్చెనిన్నుఁ గూ।
ర్చితగవివాహమై వెలయు చెందు మభీష్టసుఖంబులం బొరిన్।
క్షితిధరరాజపుత్రి శివ సేరఁగ రాజిలు రాజమౌళి నా।
మతిఁ గననీకు నాయనకు మాన్యయొకింతయు లేదు భేదమే॥ ౨౭॥

కం॥ నావుడు దుర్వాసుఁ డుగడు । భావంబున నుబ్బియుబ్బ బయలుపడఁ గనీ।
కీవడువు ననుడి వెనుజన । మీవచనము మీఱఁదగునె మేకొంటిననన్॥ ౨౮॥

ఆ-వె॥ అగ్ని సాక్షికముగ నప్పుడే యుద్వాహ । మొనరఁ జేసి యార్యుఁ డనియె నల్లు।
తోడ వత్స యిద్ది చేడియ కందళి । ముద్దుబిడ్డ నాకు ముద్దరాలు॥ ౨౯॥

కం॥ ఘనతరసురూపసంపద । ననిమిషవనితలజయించునవలీలనునీ।
వనితయిఁకఁబొగడవలెనే । మునికయికంకణమునకునుముకురంబేలా॥ ౩౦॥

కం॥ ఐననుకకొఱఁతగలదీ । చానకువాక్పరుషతయదిక్షమియింపఁదగున్।
జానైనపూర్ణచంద్రుని । మానకకందున్నఁగనరెమానవులెందున్॥ ౩౧॥

కం॥ తల్లియుఁదండ్రియునైయా । పల్లవపాణినిఁబెనిచితిఁబనులిడనగుటన్।
బిల్లతనమునసుశిక్షకు । నొల్లమినిదియిట్టులయ్యెనోర్వంగఁదగున్॥ ౩౨॥

కం॥ అచ్చరలతోడికూడిక । వచ్చినయదిచదువాకింతపాటలునాటల్।
వచ్చినయవివినయంబే । లాచ్చిఁకనేమనఁగవచ్చులోలాత్మయిదా॥ ౩౩॥

కం॥ చూచియునెఱుంగదెదియుస । దాచారంబెఱుఁగుఁబోరిదురాచారంబుల్।
ప్రాచీనపథకమొల్లదు । నేచితిననితోఁచినట్లెనెఱపునవగతుల్॥ ౩౪॥

తే-గీ॥ తనకునేమియుఁదెలియదుదగఁదెలిపిన । వినదుఱదుదుష్టచేష్టలఁబేర్చుసుకటి।
యన్నవక్రోక్తిలోకోక్తివ్యాజనింద । లాడునోడకదుర్భాషలాడునడల॥ ౩౫॥

కం॥ ననునుఱదుచేయుమనినది । పనిచేయదువలదనినదిపనివడిచేయున్।
దనయంతఁదానెయెందేఁ । జనియెదునివసింపదాత్మసదనమునందున్॥ ౩౬॥

తే-గీ॥ చిన్నతనమున నెట్లున్నఁజెల్లుఁగాక । పరువమున నెట్లుదగుఁగులభామినికని।
కుందెదనిఁకేమియనుకొన్నఁగోఱలుఫలము । మొనసినదికర్మమనుభవమునఁగదతెగు॥

తే-గీ॥ ఐనదోషాకరుఁడుగుటిలాత్మకుఁడుగ । శంకితుఁడులోకబాంధవలయవిభాసి।
సోమునాదలఁదాల్చుఁగాసోముఁడుబుధు । లాశ్రితులవిడువరుదోషమువిడుపని॥

ఆ-వె॥ ఎన్నిదప్పులున్ననేలంగదేసైఁచి । యాలిఁగిదశిసేదయామృతమున।
నైరణసుఫలంబుసమకొనియెడుఁగానఁ । గృషికవృత్తిఁగనుచునెనయుముదము॥

తే-గీ॥ అనుచుఁజెప్పియొప్పించియమ్మునినిజసుత । తోడనిట్లనెమాయిమ్మతొయ్యలులకు।
ధర్మమేవినిచెదవిస్మృతగఁజరింప । వమ్మయుభయకులమ్ములవలయుఁబ్రోవ॥ ౪౦॥

శ్రీనీతి కంద నవరత్నహారము.

౧. పలిసేవదేవతార్చన । సతికగుగురుకులనివాససమమునికియటన్।
హితవుగనదమవెతపమత । నితోఁడఁదగఁబలుకుపెుప్రసరిలినింజదువుటయున్॥ ౪౧॥

౨. పాకాదిలౌకికాగ్నియె । ప్రాకటముగవైదికాగ్నిపగిదినగునుభి।
త్తౌకరులకిడెడుకరుడులె । శ్రీకరములుస్వాహుతులుగఁజెలఁగెడునుగదున్॥ ౪౨॥

౩. అతిథిమహేశుండభ్యా । గతుఁడెవిష్ణుండుబ్రహ్మగానాహూతుం।
డతులితుఁడుపతియెపరదై । వతముసురలుబందుగులుగవలయుందెలియన్॥ ౪౩॥

౪. మగనికెదురాడఁగూడదు । తగనతనినిదేశమునెహితంబుగఁబూనం।
దగవగుఁద్రికరణశుద్ధిగ । మగువకునేలాపురాణమునుజపతపముల్॥ ౪౪॥

౫. తీర్థాటనములువ్రతములు । వ్యర్థంబులు సతికిఁబతిదియాజ్ఞయొదవమిన్ ।
సార్థకము సతీత్వమె యారఁ । బ్రార్థింపఁగ నేలయమృతపాణిబికిరమున్ ॥ ౪౫॥

౬. జారిణులతోడఁగూడిక । గారాదు పరపురుషులను గన రాదు రా ।
చారులను జేర్చుకొనరా । దారసి గృహకృత్యముల నెయగుఁ జేయంగన్ ॥ ౪౬॥

౭. తిట్టిన మొట్టినఁ గొట్టిన । నెట్టినఁ బడఁగొట్టినఁ దను నెట్టినఁ జనరా ।
కట్టడియగు మగని నెచే । పట్టి విడువ దార సాధ్విపరమప్రీతిన్ ॥ ౪౭॥

౮. ఐనను బతిదుర్వృత్తుం । డైనను మూఘుండు నంగహైన్యుం డైనన్ ।
దీనుం డైనను షండుం । డైనగది యమృతుఁడు నైనన గలదు సతియేన్ ॥ ౪౮॥

౯. విడిముడికై వలువలకై । తొడవులకై మగనిఁ దెగడఁ దొడఁగదు దనకున్ ।
బుడుతలు లేరని యెపుడును । గడిమీఱదు గరితయది యకదయగు జేజే ॥ ౪౯॥

ఆ-వె॥ అనుచుఁ గందనవకమనఁ గందనవకంబుఁ । గదళికొప్పఁ జెప్పెఁ గదళికివలెఁ ।
బూనియార్పుఁడార స్త్రీనీతినవరత్న । హారమిదియ కాకయన్యముగునె ॥ ౫౦॥

తరళము॥ పొనరనందఱు మెచ్చనీదగు - పుట్టినింటినినత్తయిం ।
టిని మెలంకువమై మెలంగుక - డిందియాను బతివ్రతా ।
ఘనతసీత సుకన్యస్త్రీజన - గౌరవావహనత్తనీ ।
మనములోనన నూయ నెన్నము - మాన్యమీతరళంబునా ॥ ౫౧॥

ఆ-వె॥ అనుచు బుద్ధిఁగఱపి యాత్మజ నెడఁబాయ । లేకయెట్టకేల కాకులించి ।
యల్లుచేతఁ గూఁతుహస్తంబుఁ బ్రాణంబుఁ । బోలె నొప్పగించి పోయెనతఁడు ॥ ౫౨॥

శా॥ అంతం గోరినయట్లె చేకుఱినటంచాత్రేయుఁ డెంతేనియున్ ।
సంతోషంబునఁ బల్కెనక్కదళితో స్థానీయమోయున్నికిం ।
గాంతారంబొత్వదిష్టమన్న నదివేడ్కంగాన నే నెల్లనాఁ ।
బంతంబొప్పఁగ గొప్పప్రోలొకటి సర్వస్తుత్యముం గానటన్ ॥ ౫౩॥

చ॥ కలుగఁదలంచినంగలిగెఁ గాంచనరత్నమయంబు వీడు సా ।
ఖ్యలసిత మేమివింతయటఁ గాంచనరత్నమయంబు లౌవనుల్ ।
కలితసమస్తభోగములఁ గాంచనరుల్సురలందుఁ బొందుగం ।
గలిగిరి యోగసంపదకుఁ గాంచన సాధ్యము గల్గ నేర్చునే ॥ ౫౪॥

ఉ॥ అందమమోన్నతంబులగు హర్మ్యవరోపరిచంద్రశాలలం ।
బొందగు తూఁగుటుయ్యెలలఁ బొల్పగు తల్పములందు గాలిచేఁ ।
బొందికయైన మెత్తలను బూవుల పానుపులందు నంచయూఁ ।
కందులకించు పర్పులను గాంచిరివారు సుఖంబు సారెకున్ ॥ ౫౫॥

మ॥ అలరుందోఁటలసల్లతాగృహములందందందుఁ బూఁజప్పరం ।
బులఁ గ్రీడాచలకందరంబులను సంఫుల్లోత్పలేందీవరో ।

జ్వలకాసారతటంబులంబరువడిన్వారల్ముదంబందుచుం।
జెలిమిన్మించిరియించువిట్టుఁడుగడున్సేవించుచున్మేలనన్॥ ౫౬॥

మ॥ తొలుతన్వారలుపావురాలవలెనైతోడ్తోడనేహంసశ్రీ।
లలరంగాంచికురంగభంగిఁదగియొయ్యంగోవిధంబూనిజ।
క్కులమాడిక్కున్విహరించిచాలకడవింగుంజంబులంగ్రీడలం।
జెలుపంజొంగిరివృత్తియుక్తపదముంజొనెందఁగందాల్పనాన్॥ ౫౭॥

మ॥ నదులందున్సెలయేళ్లసైకతముల్నల్వాహ్రదౌఘంబులన్।
మిథునంబద్దిరమింపఁదోఁచుఁగడునెమ్మిన్సింధుసంగంబనం।
బొదలంగానుబయళ్లగొండచఱులంగూలంకషాద్రీశయు।
త్కిదగంగట్టులపైఁదటిజ్జలదసక్తిన్శైవయోగంబయై॥ ౫౮॥

చ॥ అనయముగూడివేడుకలనాటలుఁబాటలుఁబాటిలంగనుం।
టనునళుకేదికందళియటన్మగనింగయినేయుమేలముల్।
పొనరుచుఁబ్రీతినాతఁడెడఁబొందగఁబంతముమానితానెయా।
తనిమునుగౌఁగిలించుకొనుఁదన్పియుఁదన్పదుతన్వితన్వినిన్॥ ౫౯॥

చ॥ అతివలుగొందఱారసితదైక్యమువేఱుగఁజేసివెండియున్।
వితతముగాఁగఁజేయఁగనుబ్రీతినిఁగందళిఁజేరిసుందరీ।
పతిదనయంతఁబైకొనకభామయపైకొనుటొప్పదప్పతిన్।
సతినిజవశ్యఁజేసికొనజానగుఁజానకుమానమానసన్॥ ౬౦॥

సీ॥ మగనికినణఁగెడుమగువయుమగువయేమగనినణంగించుమగువమగువ।
మగఁడనఁబడియెడిమగువయుమగువయేమగనినాడెడుప్రౌఢమగువమగువ।
మగఁడడచినఁబడుమగువయుమగువయేమగనినడచెడుమగువమగువ।
మగనివారికిజంకుమగువయుమగువయేమగనివారలఁదోలుమగువమగువ।
యనుచునొర్వనివారనయముననయము। నంతకంతకుఁగఱపంగనడరికల్లు।
ద్రాఁగమైకంబుదలకెక్కులాగునఁదగి। కదళిదుస్సంగతింగడుఁగడిమినెగడె॥ ౬౧॥

సీ॥ క్రాల్గంటిక్రేఁగంటఁగనికనిగడిఁదేటిసూటిగాఁబెనిమిటిఁజూడనేర్చె।
బొమవిండ్లుగ్రిందుగఁబొలుచుపూఁబోఁడిదాబొమముడివెట్టంగఁబోసఁగనేర్చె।
నూర్పుఁబుచ్చకకడునొర్పుతోనుండెడునువిదయుస్సనఁగఁదానొలినేర్చె।
జిఱునవ్వుతోనెప్పతెఱవదాఁబకపకయనినవ్వవింతగానడరినేర్చె।
బలికినననునొరిముత్తెములొలుకననఁగ। గొఱుగునదిగోయిలలకెల్లగురుతనేర్చె।
గదలిననురవణమ్ములుపొదలురవళి। ననుచుఁగదలనికదళిదాఁబెనఁగనేర్చె॥ ౬౨॥

సీ॥ చెలికత్తెచేతనుజెప్పించుటనుమానితానెచెప్పుటకునుబూనితొడఁగె।
జాటుచాటుననుండిచల్లఁగమాటాడుటనుమానియెదురమాటలకుఁగడఁగె।
బహువచనముమానిపరఁగంగనేకవచనమునవాక్రువ్వఁజొగవీఁగి।
ప్రమితాక్షరంబుగంభాషించుటనుమానియమితభాషణములకడరెఁగడఁకఁ।

బలుకుతిన్నదనంబునుబానిసైనని । యాఱఁగానెంటఁగనుఁగొనియడలఁదిట్ట।
మొదలుపెట్టెనెరుల్వినఁబిదపమగనిఁ । గదళియదియయ్యొగయ్యాళిగచ్చపోదగ॥

సీ॥ ఉఱిమివీక్షించెనాయుగ్రాక్షులయ్యవియుగ్రఫాలాక్షినటుండుమనును।
హుమ్మనివీఁకచేసెగిఁవలయాఁచెనాకాండజజాండమటుండుమనును।
గదిమిగర్జించెనాఘనభైరవరవంబుఁజండభైరవునటుండుండుమనును।
మొగముమళ్లించెనామోమదికల్పాంతచండదీధితినటుంపుండుమనును।
బటువటనుబండ్లుకొఱికెనాబమ్మపుఱియ । గంటుమెఱనికొఱుకుటనటుండుమనును।
గదళిచెలరేఁగినడచెనాత్మ్యెచలింప । గుండెలదరమృత్యువునునటుండుమనును॥ ౬౪॥

సీ॥ పిలిచినఁబలుకదుపలికెనాయేమనిగద్దించిపలికెదుఁగర్జమిద్ది।
యనిచెప్పనెప్పకయడ్డంకులేచెప్పఁజేయుమన్ననుదానిఁజేయననును।
జేసెఁబోచెడఁజేయఁజెప్పినపనినెల్లనిదియేమియనఁగనునిల్లెయనును।
బుద్ధిలేదననీకుబుద్ధిలేదనులేనివ్యాధిబాధలనాకులనురముసుఁగు।
నిగుడఁగఁబరుండులేవదునిత్యకృత్య । ములయథావిధిఁజరుగనీదలరనీదు।
పూనినైమిత్తికములకుహానిఁజేయఁ । గదళిగడళియెయదిముండ్లపాదయకాక॥ ౬౫॥

సీ॥ అతిథులభ్యాగతులాలయంబునకేగుదేరవారలబిట్టుదిట్టిపంపుఁ।
జుట్టలనిలువెళ్లఁగొట్టుశిష్యావళినిగఁబట్టుకొనికొట్టితెగడినెట్టుఁ।
బనివాండ్రఁదిండ్రించిపడఁగొట్టుఁదెగఁదిట్టుఁబనివడికుండలఁబగులఁగొట్టు।
బాలతృణంబుగంబతిఁగనుఁబెఱవారిఁగ్రిమికీటకములుగనుమతినెంచుఁ।
దండ్రిగౌరవంబెతలఁచులాఁతులనెల్ల । గొప్పకొద్దియెన్నకొప్పఱఁగను।
దెప్పనెప్పుడునుమదిందానెఘనననిని । నిక్కఁగదళిమదముమిక్కుటముగ॥ ౬౬॥

కం॥ అక్కైక్కువడినెక్కువగా । నక్కదళిదిదౌష్ట్యమంతకంతకునహెయా।
నిక్కముప్రతీపదర్శిని । చక్కెరబొమ్మయెయటంచుసంయామియెంచెన్॥ ౬౭॥

కం॥ లాలించినఁదలనెక్కును । లాలింపకబిగువుసూపలలనవిముఖియా।
వాలకమూనుంబ్రేలుం । బోలుంజొగిలమనంగఁబొలఁతియలఁతియే॥ ౬౮॥

కం॥ అనితనమనముననెంచుచు । ఘనమైనప్రతిక్రియయెదిగావించెదనం।
చునుగామఫలమిదేయం । చునుస్త్రీయేమృత్యువనుచుశోకించుమదిన్॥ ౬౯॥

ఆ-వె॥ మిత్తియొక్కసారిమ్రింగెడుంగూళయా । మత్తకాశినియనమాటిమాటి।
కున్నవఱకునమలునన్నుకంటెనుమిత్తి । చాలమేలటంచుసంతపించు॥ ౭౦॥

కం॥ పెక్కండ్రశాపహతిచే । గ్రుక్కించుటఁజేసితనకుఁజొప్పడెదుస్త్రీ।
చక్కటిదిప్రాచీలంబని । యక్కమలజుమెచ్చనుస్సురనుమానియగున్॥ ౭౧॥

సీ॥ అప్పడప్పదుగిన్కయుప్పతిల్లినఁగ్రుక్కఁగాలకూటమునుశంకరుఁడెయనఁగ।
నప్పుడప్పుడొదవెడునలుకనులోఁగొనునెరగలిమ్రింగినకృష్ణుఁడనఁగ।

నష్టమ్ముచొప్పడునలవిమాలినకనలానుసంభ్రమున్ఁద్రావుమానియనఁగ।
నప్పుడునప్పుడునడరెడుకాతాళమనుకడలినిఁబీల్చునౌర్వమనఁగ।
నౌర్వమదినెంచిశాంతుఁడానతనికడను । నతివననుపఁదలంచుఁబాయంగడంగుఁ।
గుమ్మునిప్పననెప్పుడుంగుములుచుండుఁ । బొగులుచుండుఁబ్రతీకారబుద్ధివాఁడు॥

కం॥ నేఁపకతద్దుర్వృత్తినిఁ । జూపోపకమానమూనెసారిదిఁదగదనెన్।
రూపించెనీతిగొణిగెను । గోపించెనుగొట్టెఁబడకఁగొనకతఁడుండెన్॥ ౭౩॥

కం॥ అచ్చెరువునందనందఱు । నచ్చండికిఁజెండుఁదతఁడహోలోఁబడియెన్।
గ్రచ్చఱదివటికిదీవియ । లొచ్చననినరుచికిఁజిచ్చులోఁదవయనఁగన్॥ ౭౪॥

కం॥ గడగడలోకములెల్లన్ । వడఁకనెతనిఁదలఁపనతఁడుపరమునిదూర్వా।
సుఁడువడఁకెఁజాలనాలికి । బెడిదపుఁబులిఁగన్నకఁగుపిల్లియపోలెన్॥ ౭౫॥

తే-గీ॥ కాలబలమెట్టిదనవచ్చుఁగాఁగలయది । గాకమానదుగదమఱికర్మఫలము।
కదళిగర్భంబుఁదాలిచెఁగ్రమముగాను । గడలిగెలవేయకైవడిఁగానిపించె॥ ౭౬॥

కం॥ ఆదంపతులకుఁబుట్టెం । గాదిలికూఁతురదిముక్తికైతకపుఁబోదన్।
బూదనరినట్టుగానా । మోదముసంధిల్లనెల్లమునిజనులకిలన్॥ ౭౭॥

తే-గీ॥ ముక్తియేముక్తయనఁదగిమోదమొదవఁ । జేసెఁదలిదండ్రులకుస్వాఖ్యఁజేసెసార్థ।
కంబుముక్తాంబయనశీఘ్రకాలముననె । యెట్టులదియనఁగదళిబిట్టేచెఁగడిమి॥ ౭౮॥

ఆ-వె॥ కూఁతునెపముచేతనాతఁడెఁబెనిమిటిఁ । బ్రల్లదంబులాడవెల్లివిరిసె।
మల్లుగల్లుద్రావెమఱియప్పైతేల్చుట్టెఁ । గొట్టెదయ్యమన్నయట్టులంత॥ ౭౯॥

కం॥ కానఁగనత్యుత్కటముగ । నైనంబుణ్యంబుపాపమదితోడనెయిం।
దానుగదఫలప్రదముగ । మ్రానసుగడుఁబండుపండుమహీరాలుఁగదా॥ ౮౦॥

ఆ-వె॥ ఒక్కనాఁడుభర్తపెలుమాగ్నిఁదెమ్మనఁ । దేనుదేననిమెనుదెచ్చుకొనఁగఁ।
దివురనింగలంబుఁదివుటమైనార్చెను । నీళ్లపోసికదళినెమ్మియలఁగ॥ ౮౧॥

తే-గీ॥ కదళిబాహ్యానలమునార్చెఁగానినీటు । మానిమారారికంతరమైనక్రోధ।
వహ్నివెలుఁగొందఁజేసెఁదీవ్రంబుగాఁగ । స్వకృతదుర్వర్తనేంధనార్పణముచేత॥

ఆ-వె॥ అగ్నిపూజనమునకవుడారసంగ్రహ । మగ్నినార్చెనేనినాలదేల।
యంచునెంచెహానియతిధర్మమూనంగ । నెక్కొడండధరతనెక్కొనమది॥ ౮౩॥

కం॥ శాపాయుధుఁడాక్రోధనుఁ । డేపొందిదృగూహ్యావిలయహితదహనుఁడనన్।
జూపట్టెలలాటేక్షణుఁ । డీపట్టునశిఖిముఖుఁడుగనేచునెయనఁగన్॥ ౮౪॥

స్రగ్ధర॥ అంతందుర్వాసుఁడెంతే - నదరిపడిమహా - గ్రాకృతింగాంచిహుమ్మం।
చింతిన్వేగన్ శపించెన్ - హితమెఱుఁగకదు - ర్వృత్తిబిట్టేచెదేయా।
వంతేనిన్ లేదెభీనీ - కగుమిపుడెయిటన్ - వ్యర్థమాబాధిప్రోపీ।
వింతన్నాపీడవీడున్ - హృతనయయనన - య్యెంగదామెట్టులన్నన్॥ ౮౫॥

ఆ-వె॥ హాహతాస్మియనెడియార్తస్వనంబుతో । ఘటఘటధ్వనులును సంఘటిల్లె।
నస్థిసంధులెడలెనంత్రముల్దెగియెను । జిటిలిపెటిలికాలశీఘ్రముగను॥ ౮౬॥

చ॥ భుగభుగయంచునుంగదళిబొందిని లేచెను గ్రొంబొగల్పరిన్।
భగభగయంచుమంటలుఘనంబుగమింటినినంటెనద్దియే।
నిగనిగయంచుఁగ్రచ్చుఱఁగనిచ్చగబూడిదకుప్పయయ్యెన।
మ్మగువగమించునయ్యజసమంచితస్వప్రకృతిన్భజించినన్॥ ౮౭॥

ఆ-వె॥ బూదిబ్రోవునుండిపోయిమిన్నందిన । కదళియాత్మమునినిగనియిటులనె।
నన్నుఁగూడినీవునలుగుడువడితివి । వీడితివిసుఖంబువెలయఁబొందు॥ ౮౮॥

కం॥ నా తప్పు లెన్నకొప్పుగ । నీతనయన్ముక్తిఁబ్రోవునెమ్మిన్నాథా।
పోతరమునఁగుమ్మిననా । వేతఱినిన్నానిదూడనేలకయుంద్రే॥ ౮౯॥

కం॥ ఒప్పరికింపకుమీసుత । నెప్పుడుననియొప్పఁజెప్పియీవిఁగనెగులుం।
జొప్పడనీకుముమదినని । యప్పడెయయ్యాత్మలీనమయ్యెనుబ్రకృతిన్॥ ౯౦॥

శా॥ ఆప్రాజ్ఞుండలభస్మరాశిఁగనిహాహాకారమొప్పంగనే।
శ్రీప్రక్రోధుఁడఁబత్నిఁజంపితినిముక్తింబుత్రిఁబోషింపనే।
నప్రాజ్ఞుండనుమామనైఁచునెవినన్ వ్యర్థుండనంచేడ్చెనా।
విప్రాగ్పశ్చిమబుద్ధియోయనుటయుర్వింబర్వదేయెల్లెడన్॥ ౯౧॥

ఉ॥ పిమ్మటనమ్మునీశ్వరుఁడుప్రేయసిఁబాసివియోగదుఃఖము।
న్నెమ్మనమందణంచుకొననేరకయూరకస్వాపరాధముం।
గ్రమ్మఱనెంచుకొంచడలుగ్రమ్మఁగహాయనువెచ్చనూర్చెడు।
న్నెమ్మనురమ్మనుస్సతిననుంగయికొమ్మనునేలుకొమ్మనున్॥ ౯౨॥

శా॥ వాక్పారుష్యముదోషమేయమృతదవ్రాతంబుగర్జింపదే।
దృక్పర్వంబొనరింపవేవలసినట్లెంతేనినన్దూఱవే।
శుక్పాత్రిబల్యమణంపవేకరుణనజ్జూడంగదేయంచునా।
వాక్ప్రత్రీశుఁడుపత్రిమాడ్కినడలెంబత్నీవియోగంబుచేన్॥ ౯౩॥

ఉ॥ అత్తఱినాతపత్రముగనంబరమందలరారునంబరం।
బెత్తఱిమ్రోలవ్రాలఁగనియెంతయునాత్మనెఱింగియార్యుఁడుం।
దత్తఱిపాటుతోవడిగఁదానరుదెంచెనుగూఁతురాయటం।
చత్తెఱఁగుంగ్రహించివెఱపందుచునత్రిసుతుండుగ్రచ్చఱన్॥ ౯౪॥

ఆ-వె॥ వచ్చియడుగులందువాలెఁదుమ్మెదదమ్మ । లందుఁబోలెదుఃఖమతిశయిల్ల।
నార్యుఁడల్లునెత్తియనియెఁజెల్లెనెనాడు । బుద్ధబిడ్డయనుచుమోహమునను ౯౫॥

ఉ॥ హాయనుఁగూఁతురాయనునహాయనునీజనకుండవచ్చినా।
నేయనురాకయుండఁజనునేయనునిన్నునునెత్తిపెంచినా

నేయనునన్ను మానఁదగు నేయను నోయన రావె నాదుబి
డ్డాయనుఁగందళీవడిగఁడాయనురమ్మనుఁబిల్వుఁడాయనున్ ॥ ౯౬॥

ఉ॥ చెప్పితిఁగాదెనీకుఁదగ స్త్రీజననీతినిరత్నమాలగా
నొప్పితిగాదెయీవుపతియుల్లముఁదల్లడమందఁజేసితే
యొప్పనెక్రోధినీదుధవుఁడొప్పనిన్నుశపించె నేయయో
యప్పుడెబూదికుప్పవయితాయవినీతులపాయమొందరే॥ ౯౭

ఆ-వె॥ పలుకుపరుసదనము ప్రాణతుల్యులనైనఁ । బరమశత్రువులఁగసరకఁజేయు
జెఱుచుసర్వసుఫలసిద్ధిననర్థాళిఁ । గూర్చుదానికన్నఁగోరమున్నె॥ ౯౮॥

కం॥ అనియంగలార్చియల్లునిఁ । గనియిట్లనెనాలినేలకావించితిబా
దినిమదికనిష్టమయినం । జనఁగఁద్యజింపంగరాదెచంపనవలెనే॥ ౯౯॥

తే-గీ॥ ఈవుశాక్తేయుఁడనటంచునింతినిచ్చి । నానుగానియఘోరమతానుయాయి
వంచునేనెంచవెలిమిడియబ్బదయ్యె । యాలివెల్మిడియేనీకుమేలవునొకొ॥ ౧౦౦॥

కం॥ క్రోధికిఁగన్నియనిచ్చుట । గోదానమునేఁతగటికికూళకుఁబులికిన్
లేదూడనప్పగించుట । గాదేనీకిచ్చికన్నెఁగంటినెగులున్॥ ౧౦౧॥

కం॥ నిన్ననన్ననేమిగలదిఁక । నన్నెనేదూఱుకొందునాఁతింజంపం
గన్నావిటఁజంపింపం । గన్నానయ్యన్నఁజాలుఘనతమునకిలన్॥ ౧౦౨॥

తే-గీ॥ నీతపశ్శక్తియబలపైనాతతముగఁ । జూపితౌరపిచ్చికపయినాఁపరాని
దైనబ్రహ్మాస్త్రమేయునట్లుకటకటాప । శక్తినీయట్టిక్రోధికిఁజనునెయొదవ॥ ౧౦౩॥

ఉ॥ తాతవిధాతలోకపతితండ్రిమహామునియైనయత్రియా
మాతయజాచ్యుతేశ్వరులమానుగబిడ్డలఁజేసికొన్నదా
భ్రాతలుయోగిచంద్రులుసురస్తుతులీవనశంకరాంశవి
ఖ్యాతుఁడవయ్యుఁగట్టడిగఁగాంతనుమ్రింగితివింతగాదొకో॥ ౧౦౪॥

చ॥ సరగనుగాదువంటయనిశాంతియొకింతయులేకప్రాయ్యపై
నిరవగుకుండనుంబగులనేసినవాఁడవువేఁడియంచువి
స్తరిఁగలవంటకంబువిరఁజల్లినవాఁడవుకావెయీవుమే
లరయకయాలిఁగోల్పడినవ్యర్థుఁడవేననునేలవేఱిఁకన్॥ ౧౦౫॥

కం॥ ఐనఁదపోగర్వంబున । మానినిఁజంపితివిగానస్వయముఅనీకున్
మానకగుమానభంగము । మానవపతివలననను చుమామశపించెన్॥ ౧౦౬॥

తే-గీ॥ అంతనల్లుండుమామతోననియెఁబ్రాణ । భంగమగుసాజమగుటనువరముమాన
భంగమగునంతకంటెనుబరమహాని । తప్పనకుమించుదండంబుదగునెచేయ॥ ౧౦౭॥

కం॥ అననార్యుండత్రిజుతో । ననెనీన్యాయమునసొక్కెయక్కటచంపం
గనుజాలితివాలింజా । లునుధర్మమునీకునేలలోకులకుఁగదా॥ ౧౦౮॥

కం॥ వినవయ్యతనయుక సెను । దనయయధికతరయగుఁగద దానముచేతన్।
వినమే పుత్త్రాచ్ఛతగుణ । మని పుత్త్రింగానఁగూఁతునరయుము ప్రీతిన్॥ ౧౦౯॥

మ॥ అనియోయత్త్రిజము క్తనీతనయయాయజ్ఞాశీరక్షింపని।
స్సనవేళాండుగదీనిఁ బ్రోవుమని మోహావాప్తిదాహిత్త్రిము।
క్తినిముద్దాడికవుంగిలించుకొనియాస్త్రీనీతిరత్నావళిం।
దనరం జెప్పియు నెప్పగించిచనియెందస్యార్పితార్థుండనన్॥ ౧౧౦॥

చ॥ పరమవిరక్తులన్మనులఁ బాయదు మోహము పామరౌఘమున్।
బరువడిముంచు టేమరిది బాంధవమిత్త్రధనాలయాంగనా।
నిరతము జ్ఞానశూన్యమునునిచ్చలుసంస్మృతినీరధింగటా।
యరిగద మోహమీతమి వెలార్చినవాఁడెమహామహుండవున్॥ ౧౧౧॥

చ॥ పదపడి క్రోధనుండుముని భార్యవియోగము నైఁప నోపకే।
పడఁగిస్వపుత్త్రిఁ బ్రోవఁగను భావమునందుఁదలంపకోర్వనిన్।
మదినుఱకాత్మఁ బాయఁగను మైకొని పూని సమాధినప్పడో।
ప్పిదముగ నొక్కజ్యోతి నెఱవెన్నెలనెన్నెలవైకనంబడన్॥ ౧౧౨॥

మ॥ కనియెన్నన్మహనీయ గేయ మహతీ కాంతాకలాలాపసం।
జనితానందుని రాగతానకృతిసత్సంతానువాణీశనం।
దనుని న్వాగమ్మృతప్రహర్షితజగత్సందోహు దాంతున్సుశాం।
తుని జ్ఞానాంబుధిచంద్రుని న్సురమునీంద్రున్నారదున్నారదున్॥ ౧౧౩॥

కం॥ కనుఁగొని తగనభివాదన । ముసుజేసి యతండడుగఁగ మొగిఁదనవృత్తం।
బును జెప్పె నంతసురముని । యనియెను జింతాబ్ధికలశజాయితనీతిన్॥ ౧౧౪॥

ఉ॥ నెంజెలియే ద్వైతంబెఱుచు నెమ్మిఁగరమ్ముగరమ్ము మాడ్కిమ।
న్కిం జెడఁ జేయుఁబూన్కిమఱి నెమ్మదివమ్ముగఁగూర్చుఁబెన్దవుల్।
గంజినిత్రిమింగనీమగఁడుఁగాఱియవెట్టెడుత్రిమింగుఁదెల్విఁదా।
ల్పంజను నేవివేకికదిబల్పగతుండుగనానుమానసా॥ ౧౧౫॥

చ॥ కడచినదానికిన్వగపఁగల్గు నెయద్దియె దేనిదద్దయుం।
జెడదయె కాకకావునను బ్రేయసిశోకపుఁగుందుఁబొందకే।
ర్పడఁగన నాత్మకెద్దిమృతివర్ష్మము రూపఱు నీటిబుగ్గయా।
నొడలికి నేలవందురఁగ నుల్లము దల్లడమందకుందుమీ॥ ౧౧౬॥

ఉ॥ త్రోమ్మిదిబొందలంగలిగి తోరము నైన దియోటికుండకా।
యమ్మిదియుందు నాయువనునట్టిది జీవనముంటవింతయా।
వమ్మయి శోకయబ్బుర మెవర్ష్మము పుట్టును గిట్టు దానివా।
రిమ్ములనుంద్రు పోదురిటు లేటికి దానికినై యలందురన్॥ ౧౧౭॥

కం॥ ఎదిమగఁడుబిడ్డలుండఁగ । సదమలమతిబిడ్డనద్దిసతిధన్యయగున్।
త్రిదశస్థానమునందుం । బొదలుందానికయివగవఁబోలునెయెందున్॥ ౧౧౯॥

తే-గీ॥ భర్తసన్నిధిఁజన్నదిభార్యయార్య । సహగమనంబు నేసినచానకన్న।
మిన్నయనియెన్నఁదగుఁజిన్నమగఁడుదన్నుఁ। జూచునోమాఁడఁడోమన్నఁజూచునుగద॥

ఉ॥ నీసతియైనయక్కదళినిక్కువుఁగల్కియెయోగమాయయా।
భాసురశక్తినందుఁడనువల్లవువల్లభయాయశోదకున్।
వానికిఁబుట్టుఁగృష్ణునికివంద్యునికయ్యెడుఁజెల్లెలంచను।
ల్లాసమునీకుఁజేసెడునిలన్ హరిమాయనుగెల్చినీవిటన్॥ ౧౨౦॥

కం॥ దీనికిసంతోషంబుం । బూనందగుఁగాకవగపుఁబొందందగునే।
మేనంజేరినతెగులుం । బోనడఁచుటపోకమేలపోవగయగునే॥ ౧౨౧॥

తే-గీ॥ తలపుగలదేనిసుఖములఁదనరఁజెంద । దుఃఖములకోర్వవలెనవెతోడరుమున్న।
కనితనమబిడ్డముద్దాడఁగడఁగుపడఁతి । సూతికాబాధఁగాంచకసుతుఁగనునెటు॥

తే-గీ॥ మరణమెనసినదుఃఖంబుపొరయకయొడలు । నంచునెంచకపొందుజన్మాంతరమున।
మానుమామరణోపాయమూనుమేలు । మనుమమనిననెసుఖములఁగననగునన॥

చ॥ అతఁడనెనావలెన్విధురుఁడక్కటయెక్కడనేనిదుఃఖియై।
బ్రదికెనెయన్ననారదుఁడువల్కెనుమున్వినవేమునీశ్వరా।
సతినిజయోగవహ్నిశిఖచందమునొందియదంగనీశ్వరుం।
డతులితమన్యువేగముననాదటఁదామనెఁగాదెయోర్మితోన్॥ ౧౨౪॥

కం॥ నావుడునక్కథవిపులము । గావినిపింపుమనివేఁడఁగానారదుఁడున్।
నీవెఱుఁగవెయైననున । న్నీవడువుననడుగుకతననిపుడునుడివెదన్॥ ౧౨౫॥

కం॥ యోగాగ్నిదగ్ధదక్షుని । యాగంబునఁగాఁగసతిస్మరాంతకుఁడేడ్చెన్।
దాఁగనెరుద్రాఖ్యదనకె । బాగుగఁబలియించెననుచుబహుశోకాప్తిన్॥ ౧౨౬॥

ఉ॥ ఆసతిచిచ్ఛరీరమునహాహరుఁడత్తఱినెత్తినెత్తిపై।
వానిగనుంచుకొంచుఁబోరివందురుచుందిరిగెన్మతిభ్రమం।
జేసిరమేశుఁడాతనికిఁజేయఁగశాంతినిశార్ఙ్గముక్తనా।
నాశుగసంప్రయోగములనాయమకాయమువాయనేయుచున్॥ ౧౨౭॥

చ॥ వెనువెంటందిరుగంబహుస్థలములన్విచ్ఛిన్నతంగాంచిల।
త్ప్రియతాంగాంశములందునందుఁబడియంతన్శక్తులయ్యెందగం।
గనుదన్నామములొందిపొందియటువేర్కన్రుద్రుఁడందందునుం।
డునుజేయుందపమున్మహర్షియనిచాటుంగాదెరుద్రున్శ్రుతుల్॥ ౧౨౮॥

తే-గీ॥ ఆమహాక్షేత్రఖండంబులయ్యెనాఁట । యెనిమిదిగసవెక్షేత్రములివినుతములటఁ।
గలుగుశక్తులెశక్తులుజ్ఞానులెఱుఁగు । వారుతత్ప్రియమేనిష్ఠుపలుకుదువిను॥ ౧౨౯॥

దేవ్యష్టోత్తరశతక్షేత్ర సీసమాలిక.

౧. వారాణసియ కాదె గౌరీముఖంబందు నుండు విశాలాక్షి మండితయయి।

౨. నైమిశంబున నుండుఁ బ్రేమంబున నులింగధారిణి లోకైక కారణమయి।

౩. యాప్రయాగపురంబునం దుండు లలిత సల్లలితయల్లసితవిలాసభాస।

౪. గంధమాదనమునఁ గాముకి పాలుపొందుఁగు సుమగుచ్ఛంబున భసలమనఁగ।

౫. మానసంబునఁ గుముదా నామజానానుహంసి నాజగదేకశంసితయయి।

౬. విశ్వంబునం దొప్పు విశ్వేశ్వరీ దేవి యోంకారమున మాయయొనరినట్లు।

౭. విశ్వకయందుండు విశ్వకామప్రపూరణిమాయ యనన్మయిఁ బ్రాణమనఁగ।

౮. ఒనరు నిచ్ఛను మదనోత్కటయే కామపురినిఁ గామాక్షి నాభూరికీర్తి।

౯. గోమంతమున నుండు గోమతియాలమందను వేల్పుటావనందనరుచుఁ బోరి।

౧౦. క్రాలు మందరమందుఁ గామచారిణి మహామేఘంబు నన్మించుమించ నంగ।

౧౧. చైత్రరథంబునం జను మదోత్కటచూతవృక్షంబునం జొక్కుపికమనంగ।

౧౨. హస్తినాపురమందు శస్త్రయానుజయంతి హస్తిమదంబాను నళియనంగ।

౧౩. కాన్యకుబ్జంబునం గౌరి యింపెసలారుఁ గడు నాటలాడెడు కన్యకయన।

౧౪. మలయంబునను రంభ చెలువొందు మలయజంబందుఁ గప్పురమనఁ బొందికగను।

౧౫. హిమవచ్ఛిఖరమున నేధితానందనందయా శరదిందుమందహాస।

౧౬. గోకర్ణమున యందగు సుభద్రకర్ణికగోకర్ణమున సుధ గొలుకరణి।

౧౭. స్థానేశ్వరమునందు జానొందెడు భవాని జ్ఞానిజనేద్యవిజ్ఞానదయయి।

౧౮. బిల్వకంబునఁ బొల్చు బిల్వపత్రిక సర్వమానిసత్కృతతను మధ్యయకద।

౧౯. శ్రీశైలమున నుండుఁ జెలఁగు చు మాధవి మల్లికార్జునసద్భ్రమరియగుచును।

౨౦. భద్రేశ్వరంబునం భద్రభద్రదయవు భక్తులకెల్లఁ గల్పలతయగుచు।

౨౧. సౌరుమీఱు వరాహశైలంబునందును జయ భక్తులకు నెల్ల జయములిడుట।

౨౨. కమలాలయమునందుఁ గమలయు మరుఁ బోరి రత్నాకరంబున రత్నమనఁగ।

౨౩. పుష్కరంబునఁ బొల్చుఁ బురుహూతి పురుహూతసంస్తుత దాససంసదయసదయ।

౨౪. తనరెడుఁ గేదారమున మార్గదాయిని సాంఖ్యమార్గదఫాలసదనబుద్ధి।

౨౫. రుద్రకోటినిఁ దగు రుద్రాణి శిరసున శిఖనాఁగ సూత్రమస్థితిఁ దెలుపుచు।

౨౬. కాళంజరాద్రినిఁ గాళి గ్రాలెడుఁ గడుఁ గాళరాత్రియనంగఁ గడిమి నెగడి।

౨౭. అలమహాలింగంబునందు వెలుంగొందుఁ గపిలది వ్యాగదివెకంబమందు।

౨౮. మకుటంబునం దొప్పు మకుటేశ్వరి కిరీటమున నగ్రరత్నంబు దనరుకరణి।

౨౯. ఒనరు సాలగ్రామమున మహాదేవి పెన్నని నుండు నట్టిబంగారమనఁగ।

౩౦. శివలింగమందుండు శివప్రియ దా జలప్రియ నాఁగ నభిషేకప్రియ సతిగద।

౩౧. మాయాపురిన గుంగుమారితల్లి కుఱంగటం గ్రీడసల్పు బిడ్డయన వేడ్క।

౩౨. సంతానమున నుండు సంతతసతతంబు సంతానమున సుమస్తబకమనఁగ।

౩౩. అగు నుత్పలాక్షమునందు సహస్రాక్షమందు జీబంతయా యంబికపర।

౩౪. అవుమహోత్పలమున నాహిరణ్యాక్షంబునందటుజీబంతయాపరాంబ।
౩౫. గయయందుమంగళగడు నెసంగెడుఁబ్రణవంబున మాత్రాత్రయంబనంగ।
౩౬. పురుషోత్తమంబునం బొలుపొందువిపులతారకమునస్వరమట్లుప్రకటమహిమ।
౩౭. అలవిపాశనున మోఘాక్షికటాక్షంబు చేతవిపాశులఁ జేయుశ్రితుల।
౩౮. పుండ్రవర్ధనమునఁ బొలుపిడుఁ బాటలపాటల నాటలభక్తులకును।
౩౯. అల్లనుపార్శ్వంబునందు నారాయణిశంకర నారాయణాంకదయగు।
౪౦. అలరుఁద్రికూటంబునందుండురుద్రసుందరిసోఽహమనునెడఁ దారకమున।
౪౧. విపులంబునందుండువిపులమహార్ణవమందూర్మియనఁగనైక్యముఁదెలుపుచు।
౪౨. మలయాచలమునన మరియుండుఁగల్యాణిసవ్యాపసవ్యాధ్వసరణిఁదెలుప।
౪౩. కోటితీర్థంబునఁగోట్యక్షివిహరించు నారాయణాష్టాక్షరాప్తిఁజూప।
౪౪. మాగధవనమందుమాధవవనమందువలపుఁగొల్పునుగంధభక్తతతికి।
౪౫. కుబ్జామ్రకంబున గోదావరిఁద్రిసంధ్య వెలయుఁద్రిసంధ్యలంద్విజవినుతగ।
౪౬. అడరుగంగాద్వారమందురతిప్రియభక్తులనెల్లనభవులఁ జేత।
౪౭. శివకుండముననుండుశ్రీశుభానందనునందసర్వాశ్రితానందదయయి।
౪౮. దేవికాతటమందుఁ దేజరిల్లెడు దేవినందినిభక్తౌఘనందినియన।
౪౯. ద్వారవతీపురిదైవారురుక్మిణిసాధ్వియత్తింటనెచనుఁగదమన।
౫౦. బృందావనమునందుఁబ్రియమందురాధబృందావనతులసినా సేవితయయి।
౫౧. మధురయందుండెడుమహనీయదేవకిగడుపారవెన్నునిఁగన్నతల్లి।
౫౨. పాతాళముననుండుఁబరమేశ్వరియుపాస్యకుండలినిగయోగిమండితయయి।
౫౩. చిత్రకూటమునందుసీతయారత్నదీపికనాఁగ రామాశ్రులకు వెలుఁగిడి।
౫౪. వింధ్యాచలమునందు వెలుఁగొందువింధ్యవాసినియగస్త్యతపశ్శిఖినిఁదెలుపుచు।
౫౫. ప్రకటంబుగనుసహ్యపర్వతంబున నేకవీరవీరార్చితవెలయుచుండు।
౫౬. ఆహరిశ్చంద్రంబునందుఁ జంద్రికపొల్పుఁ జంద్రకమునఁదావిచందమొంది।
౫౭. రామతీర్థమునందురమణప్రణవమునఁ బరయెసంగెడుభంగిఁబరఁగుచుండు।
౫౮. యమునయందనువొందు నామృగావతిదానుదాపింఛవనిసుమస్తబకమనఁగ।
౫౯. కరవీరమునుగూరుఁగదమహాలక్ష్మిదాఁబంచాక్షరింజేరుప్రణవమువలె।
౬౦. అభినుతమాపినాయకపురినుమయొప్పఁదనయునిఁబోషించుతల్లివలెను।
౬౧. వైద్యనాథమునందుఁబరఁగునారోగ్యాంబభవరోగభేషజప్రాయయగుచు।
౬౨. అమ్మహాకాళపురాప్తమహాకాళిభర్త్రినువృత్తినిఁబరఁగుఁబేర।
౬౩. ఉష్ణతీర్థమునందునెప్పారునభయభక్తులకుశీతభయంబుఁదొలఁచుమనుఁగ।
౬౪. వింధ్యాద్రినానితంబినినితంబయనంగవత్సరంబునదినప్రతతిభంగి।
౬౫. మాండవ్యవనమునమాండవియుండెడుఁబ్రణవంబునందుండుపరయనంగ।
౬౬. మాహిష్మతిఁబరంగుస్వాహామహాదేవిపుట్టినింటనెయుండుపొలఁతుకకద।
౬౭. ఛగలాండమందుఁబ్రచండదీండ్రిలుచుండుఁబశువిశసనమునఁబ్రౌఢిమెఱసి।
౬౮. అమరకంటకముననడరెడుఁజండికచండాసురధ్వంసశంసితయయి।

౬౯. సోమేశ్వరమునందు శోభిలు నలవరారోహ సోమపరిరోహిణియన।
౭౦. ఔఁబ్రభాసాహ్వయంబౌతీర్థమునఁ బుష్కరావతి పుష్కరిణీవిభాఖ్య।
౭౧. సౌరుమీఱెడు సరస్వతియందున ద్దేవమాత యదితి వియద్రీతిఁ గఁదగి।
౭౨. ఔమహాలయమున యందు మహాభాగ దనరుఁ బారావారతటమునంగ।
౭౩. వెలయుఁ బయోష్ణినిఁ బింగళావతి పాలకడలి మణిద్వీప ఘనత మెఱయ।
౭౪. కృతశౌచమున మహోద్ధత సింహిక చెలంగు నిద్ధపావేభ సింహియయనంగ।
౭౫. కార్తికేయమునందుఁ గను యశస్కరి ఖ్యాతి శాంకరియనఁగను సన్మహిమను।
౭౬. కనను త్పలావర్తకమునందు లోలయాఁ బ్రణవంబునందుండు వ్యాహృతితతి।
౭౭. సింధుసంగమమునఁ జెలఁగు సుభద్రయర్జునయశస్సంపద వననిధిగను।
౭౮. సిద్ధవనమునఁ బ్రసిద్ధలక్ష్మీ దేవి సిద్ధిప్రదయయానుశ్రితులకెల్ల।
౭౯. భరతాశ్రమమునందుఁ బరఁగు ననంగయనంగు నంగన యాననంగనంగ।
౮౦. మొగి నిజాలంధరమున విశ్వముఖియొప్పు సత్కృతి సరసోక్తిచందమొంది।
౮౧. కిష్కింధగిరియందుఁ గ్రీడించుఁ దారయు దారబలిష్ఠునిధనమిలయన।
౮౨. దేవదారువనాప్తి దీప్తయయ్యెడుఁ బుష్టి దేవేష్టదయునయి దివ్యమహిమ।
౮౩. కాశ్మీరమండలఖ్యాతయా నామేధ వేధోముఖాదిత్యవినుతయగుచు।
౮౪. ఆహిమాద్రిని భీమయభినుతయగుచుండు దండి తామరశత్రుకాండయయుమ।
౮౫. విశ్వేశ్వరమునందు వెలుఁగొందుఁ దుష్టినా విశ్వేశ్వరునియందు వెలయు తుష్టి।
౮౬. ఒనరుఁ గపాలమోచనమున శుద్ధి భైరవశుద్ధికరియఁట ప్రజకుఁ గాదె।
౮౭. కాయావరోహణఖ్యాతమాతయె సంగుఁ గాయావతారయ కాదె మాత।
౮౮. శౌనరు శంఖద్వారమున ధ్వని యదియె నాదబ్రహ్మరూపమై తలఁపుఁ గొలుపు।
౮౯. పిండారకమునందు భృతియనందగుఁ గొందఱందరు ధృతియని యఖిలవినుత।
౯౦. చంద్రభాగాపగన్ స్నుతయగుఁ గళ చంద్రునందలి కళచందమునను।
౯౧. అచ్ఛోదసరసునన గుశూలధారిణి శూలిని యదెయరి జాలశూల।
౯౨. వేణయందమృతయా వేణువందును వీణయందును స్వరవైఖరిం దెలుపుచు।
౯౩. బదరియందూర్వశి ముదమందునిడుఁ గడు గంగాధిక యనంగఁ గనుఁగొనంగ।
౯౪. ఉత్తరకురువందు నొప్పొందు నోషధి పాండవవంశప్రబాలరుచిగ।
౯౫. ఆకుశద్వీపంబునందుఁ గుశోదక కుశలవనుతయా నుగుశలవనుత।
౯౬. హేమకూటంబున నెసఁగెడు మన్మథ సవిజయదుర్ముఖసక్తకాదు।
౯౭. కుముదంబునం జగు గురుతను సత్యవాదిని సత్యవాది గాయెనయు గురుత।
౯౮. అశ్వత్థమునయందు నగు వందనీయ రాగి విపండుటాకులు దవఁ బసిఁడిగ।
౯౯. పుణ్యజనాధిపు పురమున నిధియగుఁ బుణ్యంబున నెకాదె పొసఁగును సిరి।
౧౦౦. వేదవదనమున విలసిల్లు గాయత్రి బిడ్డతల్లియకదా వేదమాత।
౧౦౧. శివసన్నిధిన్నించు శివపార్వతి తదీయముఖ్యశక్తియయాటముదమిడుఁ గడు।
౧౦౨. అమరావతీపురిన మరునింద్రాణిదానింద్రసంపదయయి యుద్ధమహిమ
౧౦౩. బ్రహ్మస్యమున సరస్వతి చెలువొందెడుఁ జెలువుఁ బొందిన జాణ చెలువయనఁగ।

౧౦౪. సూర్యనారాయణుఁ శోభిల్లఁ జేయు సుప్రభ ప్రభాకరునిఁ గఁబద్మహితుఁగ।
౧౦౫. మాతృకలం దగ్రమహితయౌ వైష్ణవి గ్రహములలో మించు గ్రహపతియన।
౧౦౬. సతులలో ననరుంధతి పొల్చు నక్కరములన నకారమనఁగ మొదలదెకద।
౧౦౭. మత్తకాశినులఁదిలోత్తమయు త్తమసౌమ్యులలోఁ గిరీటమ్మనఁ జను।
౧౦౮. కనఁ జిత్తమున బ్రహ్మకలయొప్పు నెడలను జీవుండనన్ శ్రుతిసిద్ధముగను।
ఇందుఁగలదని యనుమఱియందుఁగలద। నియనుసందియ మెందు కనిశ్చయముగ।
నలరు సర్వశరీరులయందు శక్తి। యదియ యనియెఱుఁగందగు ముదమొదవఁగ॥ ౧౩౦॥

కం॥ మాయన నమయ ననుమయన। నాయెం బ్రణవము త్రిఖండ ఖండము లే।
మాయిందిరయ మకాళియు। మాయనఁగ సరస్వతియగు మహిమమహాదుల్॥ ౧౩౧॥

కం॥ మాయమయు మగూఢంగా। నాయెన వోత్తరశతముగన వెక్షేత్రంబుల్।
మాయ ప్రకృతి హ్రీంకృతి మఱి। యాయెంబురుషుండు ప్రణవమక్షరసరణిన్॥ ౧౩౨॥

కం॥ పదిలోఁ గదయడఁగెడుఁదా। మ్మిదియని ప్రకృతి నిభజింత్రు మేలనుచన్యుల్।
పదియవదినున్న పురుషా। స్పదమాయయటంచుఁ బురుషభజియింత్రార్యుల్॥

కం॥ అహమనుటయందె సర్వము। మహితంబు గలీనమగుటమను క్షేత్రంబుల్।
మహినష్టోత్తరశతమని। గ్రహించిరి విబుధుల వెపలుకంబడియెఁగదా॥ ౧౩౪॥

కం॥ ఇది దేవ్యష్టోత్తరశత। పదరత్న స్రజముభక్తభద్రదముఁ పుఁడ।
త్పదభజనఫలముని డియెడిఁ। గుదురుగఁ జదివిననువినిన గుణవంతులకున్॥ ౧౩౫॥

కం॥ దేవ్యష్టోత్తరశతపద। దివ్యస్తుతి చేనరుంధతియు యోగంబున్।
భవ్యుఁడు పురూరవుఁడుసుర। సేవ్యంబుల లోకములను జెందెందనరన్॥ ౧౩౬॥

కం॥ పుత్రులఁగాంచె యయాతిధ। రిత్రీపతి భార్గవుండు రిక్థముఁ బొందెన్।
చిత్రంబె సురాసురులుప। విత్రులు సంపన్నులైరి పెక్కురు దీనన్॥ ౧౩౭॥

కం॥ ఐరిలఁ జిత్రచరిత్రులు। భూరి మునులు వర్ణధర్మభూషితులు నరుల్।
శ్రీరుచిరులు పెక్కండ్రిది। చేరిన దుర్గతుల పుడును జెందరు మనుజుల్॥ ౧౩౮॥

కం॥ అనియాత్మహత్యమానిచి। చనె నారదుఁడంత నతఁడు శాంతాధియునై।
కనఁదురుచి బెండువడియెన్। గన సద్యోజ్వరవిముక్తుఁకై వడినంతన్॥ ౧౩౯॥

వర్షర్తు వర్ణనము.

ఉ॥ ఎప్పుడు వాన వచ్చునని యెచ్చిన బత్తిఁ గృషీవలుల్నయం।
బొప్పఁగ వేఁడ జ్యోతిషికులోపిక నారని రేపొమాపొకో।
తప్పక వచ్చు వర్షమనఁ దద్వచనాను స్మృతిన్మెలంగు నా।
నప్పుడు దిక్కులన్మెఱపులబ్దము రాకను దెల్పెఁ బొల్పుగన్ ౧౪౦॥

కం॥ వడివాన గురియునంచని। గొడుగులనిడుకొని రొయనఁగఁ గుముదాబ్జసఖుల్।
బెడఁగుగఁ గడువఱదగుడుల। నడరిరిద్దై వజ్ఞివచనమధివితయవునే॥ ౧౪౧॥

కం॥ చీమలుగదఁ గుడ్లఁ గొనుచుఁ । బో మొదలిడె బారులుగను బుట్టలెడలిత।
మ్మోముకొనసోలములకున్ । డామరమున వలస వోవు నరులన సరగన్॥ ౧౪౨॥

చ॥ ఘనులఁట వారివాహులు జగద్భయదార్భటులంట గర్జనల్।
గనులఁ జేయుమించులఁట గాంచ విషాత్మకవర్షమంటమిం।
చునఁట యెటంగు భేకముల స్తోత్రములయ్య హరీశశోభలే।
మిని నగు దుర్దినంబులని మింటను దగ్ధిశకే గెహంసముల్॥ ౧౪౩॥

శా॥ కా మేహంసలయట్లు మేము నితరుక్ష్యాతిన్ స్వపక్షద్వయిన్।
శ్రీమత్పద్మసరోవిహారకలనన్ క్షీరాంబురాయోగ్యైకభే।
దామోదంబొకఁ డేము గైకొనము మాకన్నందగున్ మధ్యమం।
బై మాన్యంబగు నుస్వరంబని యవాగాశంగ నెంగొక్కరల్॥ ౧౪౪॥

ఉ॥ మావురి మాశిఁ దాల్చెఁ బ్రథమస్వరవిజ్ఞతలాస్యచాతురిన్।
బావురెకృష్ణుఁడట్లు ఘనవంద్యుఁడు సద్రసుఁ డిచ్చు మెచ్చఁగన్।
బ్రాపయి ప్రోవు మీఱ వనువారమవారిగదాతయాతఁడే।
త్మ్మవుఁడు మేఘుఁడానని శిఖావళముల్గడు నాడె వేడుకన్॥ ౧౪౫॥

మ॥ వుడమింగల్గు జలంబుఁ గ్రోలమెవుడుం బొల్పొందఁ బర్జన్యుఁడే।
యిడు వర్షోదకబిందువుల్గానెదమంచే తెంచె స్తోకంబుల।
వ్వడె యస్తోకములై ఘనాదృతి నెయొడ్డుం గోరుదుర్గాకపెం।
పెడలన్ హీనులప్రావు వేఁడరు గదా యీయాడ్యులక్కువల్పండితుల్॥ ౧౪౬॥

కం॥ హరులును గిరులును మఱి కా । సరములు గరులును ఘనాశ జలదాదమమున్।
బొరిఁ బొరిఁ గోరుచునుండెన్ । బరికింపవదాన్యుఁ డెకదవంద్యుం డెందున్॥ ౧౪౭॥

జలద వృత్తము.

వేసవి నెండ నుక్కఁగడు-వెక్కసమై । వేసరి జేసినందపము-విశ్వజనుల్।
వాసిగవారి నేలహరి-వచ్చెనె నా । భాసిలెనింగినింజలద-వారమహా॥ ౧౪౮॥

జలధరమాలా వృత్తము.

ఆదిం దాపింపములుగ-నంతందంతు । ల్గాడై వారున్మలలుగఁ-గాంచన్మబ్బుర్।
శ్రీదంబుత్మేలనిరహిఁ-జెందంగావుల్ । శ్రీదంబుల్ఘోరములని-చెప్పం బాంథుల్॥ ౧౪౯॥

మేఘవిలసిత వృత్తము.

చాలం దీధితి-సరఘులుదనయం । దోలింగూర్చిన-వానరుఁ బెఱిలివే।
యాలోకింపుఁడి-యనుననఁగఁజద । ల్గాలెన్మేఘవి-లసితముగనెగెన్॥ ౧౫౦॥

విద్యున్మాలా వృత్తము.

ఆద్యంబుల్బిందుల్పుష్పంబుల్ । వాద్యంబుల్గానుర్మల్ప్రేమాయన్।
హృద్యామర్త్యస్త్రీలాస్యంబై । విద్యున్మాలావృత్తంబొప్పెన్॥ ౧౫౧॥

శా॥ ప్రావృడ్దేహినిశాంధకారవసతిన్భావించి వెల్గొందఁగాఁ।
గావించెంఘనభిత్తిఁగోలమెఱుపన్కాష్ఠాగ్నినింగిచుటన్।
రావంబుప్పతిలెంగదాయుఱుమనంగ్రాలెన్మహావృష్టిధా।
రావారంబదివైద్యుతానలకరవ్రాతంబునానాతటిన్ ౧౫౨॥

మ॥ రవియన్యాంత్రికుఁడంశుయంత్రముననభ్రంబన్తుషారౌఘం।
దవిలానంబును జేసిమిన్నసెడిఱుంటంబెట్టినీయిష్టమం।
చువడింగల్గినగాలికిచ్చునతఁడిచ్చున్వానగాభూమికిం।
పవుభంగిన్వడగండ్లురాలునవిగాయాఁజూడఁదఖండముల్॥ ౧౫౩॥

చ॥ గొనకొనివానకారనెడుగొల్లఁడుమబ్బునునల్లనావునుం।
బనివడిగాడ్పుదూడగుడువన్మెఱుపన్పసుద్రాటఁగట్టి పా।
లనుజడిఁబిండెడుంబుడమియన్బలుబానను బాలెయవ్విగా।
వనినజలంబునేలపయిమందరుచీమలవేలమూఁగెడున్॥ ౧౫౪॥

స్రగ్ధర॥ విద్యుత్ఖడ్గాభ్రఖేటో - ద్వలనితరుచిమై - భీమపర్జన్యగర్జా।
ప్రోద్యత్క్ష్వేళాప్తినింద్రా - యుధవితతధనుః - ప్రోద్యతుం జాచుధారా।
విద్యోతాజిహ్మగాళు - ల్వేసఁగురియుచొగిన్ - వ్రేయుచున్బ్రాదినిష్ఠ।
క్షిద్యోతద్యోతముంద - ఘ్ననసమయమహా - యోధుండోర్చెఁబేర్చెన్॥ ౧౫౫॥

చ॥ ఇనుఁడునదీనదాంబుధులనెక్కువవేంద్రముఁజూపియేవునం।
గొనివసువించుకించుకగఁగూర్పఘనంబుగమింటగెంటుకొం।
చునుజనుచెందునెందొమినుచూలిమహాబలుఁడిచ్చునిచ్చగన్।
వనదముజీవనంబొకఁడువారకమూరుపవేఱొకండిడున్॥ ౧౫౬॥

ఆ-వె॥ వసువుఁజేర్చినట్టివానినిదనునినుఁ । గాంచరెలమిజనులుఖరకరుఁడని।
యిచ్చువానిజలదునెంతురుఘనుఁడని । యంచొతపనుఁడప్పుడగపడండు॥ ౧౫౭॥

ఉ॥ జోరనుచెల్లడన్మసురచొప్పడెఁదోడ్పడగాడ్పువ్రేల్మిడిన్।
వారకనిండెఁజెర్వులునవారిగఁబాఱెసరిత్తులున్సరో।
వారములొప్పెభూసమతబావులునూతులువార్ధియన్నసొ।
యారకవెన్కదీనెనిటులుండుటఁబాత్రతనొనుభాగ్యముల్॥ ౧౫౮॥

కం॥ పచ్చుబడిగల్గనెచ్చుగ । నెచ్చంబునుదగుతెఱఁగునవెలయనవలయున్।
లొచ్చదియైనస్మైదటికె । వచ్చుబెడదయనిచెఱువులువాకైనలుఁగులన్॥ ౧౫౯॥

ఆ-వె॥ పాత్రమెఱిఁగియిడుటభాగ్యంబుచాగిక । పాత్రమందునిడుటవ్యర్థమగును।
మాకుదకమునిడుటమాన్యుఁడుఘనుఁడబ్ధి । నగునెయినజలాశయంబులలరె॥ ౧౬౦॥

శా॥ ప్రావృట్చేటికగూర్పనేర్పురుచులొప్పంబొంగిరారాఁగనే।
ల్లేవేళంగడురాగవారిగలయన్హేరాళమైవార్ధిస్త్రీ।

యావల్లఘ్ననీలనీరయుతమైయర్థాంగనేశాకృతిన్।
దైవారెన్బొరినీలలోహితుఁడనన్దన్మూర్తిదానాఁగఁదా॥ ౧౬౧॥

ఉ॥ చెల్వుగవర్షధారనభిషేకముగాఁగనుగూడమేఘముల్।
బిల్వముఖోరుభూజములుపెంపుఁగనంద్విజసత్వముల్దగ।
న్నిల్వఁబయంబొగింజొనలనిచ్చలుమెర్మలునుర్మలొప్పఁగా।
నల్వగునింద్రపూజ్యములనంగనుగొండలులింగమూర్తులై॥ ౧౬౨॥

చ॥ జడిఁబడియాడియాడికడుఁజక్కఁగమొల్కలవన్నెచీరయిం।
పడరఁగనింద్రగోపతతియన్మయిపూఁతనుగాంచిగేదఁగుల్।
బెడఁగుగఁదాల్చిగుబ్బలులెబింకపుగుబ్బలుగాఁగవాఁకలా।
ప్పిడఁగనుదండలైతగెమహీసతివార్షికరాజ్యలక్ష్మినాన్॥ ౧౬౩॥

శరదృతు వర్ణనము.

సీ॥ ఘనుఁడునిర్వాసుఁడయికనెనునైవర్ణ్యంబుఁగొండలపాలయ్యెగండడంగి।
విద్యుల్లతాలాస్యవిద్యుతికథయయ్యెనుఱుముమద్దెలయులివులునెచటను।
గొప్పతనముగోంద్రుకప్పలెప్పుడొమానెఁదాలములిఁకవేయఁజాలమనఁగ।
నాటపాటలుమాకుఁబాటిగావనియేమొజుట్టుపిట్టలునేరెఁబుట్టలకడ।
వానయనుమాటలేదఁటవానకోయి । లలెటఁగనుపట్టుమున్నిటినెలఁతలొయొగి।
హద్దులిడుకొనుచడుగంటనుద్దవడిని । బుడమిమనినట్టుచూపట్టెఁబడనిచెట్ల॥ ౧౬౪॥

శా॥ అంతన్వింతగఁదోఁచెనజ్జొకఁడుశుభ్రాభ్రోరుకేశుండుస్వ।
చ్ఛాంతర్జీవనఫుల్లసల్లలితవక్త్రాబ్జుండుహంసాశ్రయై।
కాంతస్వాంతుఁడుశారదార్చనరతుండబ్జేక్షణోద్బోధకుం।
డెంతేసైకతలింగపూజనశరాశీతుండువృద్ధుండనన్॥ ౧౬౫॥

కం॥ అన్నాభిషేకములుమఱి । పన్నగదీపోత్సవములుప్రబలెంబుడమిన్।
జెన్నారెనుదుగ్రహములు । మిన్నునభువిదివులురెండుమృడమూర్తులెకా॥ ౧౬౬॥

ఉ॥ కొండజలింబ్రదోషమునఁగోరెదరెప్పుడునక్తభుక్తినిం।
గొందజుసోమవారములఁగొందజుమాసమునందునాశివా।
నందమటంచునట్టినెలనల్వుగఁజొప్పడెనప్పుడొప్పుగం।
జెందిరితారకాధ్వమిదిసిద్ధమటంచువరవ్రతుల్మతిన్॥ ౧౬౭॥

కం॥ శరదవసరమునవప్పుడు । శరదబ్దత్వమననీరసతయమ్మునికిన్।
బరుషార్వశాపఫలముగఁ । బొరనెనుగర్మంబుఁదొఱఁగబొమ్మకలవియే॥ ౧౬౮॥

అంబరీషోపాఖ్యానము.

చ॥ కలఁడిలనంబరీషుఁడనుక్షత్రియవంశసితాంబరీషుఁడు।
జ్జ్వలవిమతాంబరీషుఁడుకృపాఽభ్యవితారిజనాంబరీషుఁడా।
పలదురుదివ్యభాగవతభానురపద్మవనాంబరీషుఁడుం।
దలితమహాంబరీషుఁడువిదూరితకామముఖాంబరీషుఁడున్॥ ౧౬౯॥

సీ॥ తనప్రతాపముఁగనితపనుండుహరిమిత్రుఁడై లోకబాంధవుఁడై వెలుంగఁ
దనయశోరుచిఁగాంచితగఁగశంకియునమృతాంశుఁడై శివమౌళినండఁగొనఁగఁ
దనధరాధారేయతనుజూచి శేషుండు శేషుండయ్యెవిష్ణుసేవసేయఁ
దనగుణగ్రాహితఁగనుఁగొనిముకుగాళులెత్తిగాఁదెలివులుఁగెనయనల్వ
నసదృశనుశౌర్యధుర్యుండునసమకీర్తి । యనుపమైశావనీధరుఁడసదృగసుల
గుణ్యుఁడతఁడెచక్రవర్తియుఁగువలయాశ్వుఁ । డాననంతుఁడురాజహంసాధిపుఁడును॥

మ॥ పరఁగంజేర్కొనఁజక్రవర్తియనుచుంబాఱెన్సహస్రారము
ద్ధురమైచాలఁగఁగ్రాలుటంగువలయాశ్వుండంచుసర్వోర్వినిం
బౌరిఁగాపాడుటచేననంతుఁడనుచుంబోల్పొందుశశ్వద్యశ
స్స్ఫురణంజూడఁగరాజహంసుఁడనుచుంక్షోణ్యేకరాజర్షితన్॥ ౧౭౧॥

కం॥ పగతురుజముఁడనిజడియఁగ । మగువలుమరుఁడనుచుమరగమఱిజనులెల్లన్
జగతీశుఁడనుచుఁగొలువఁగ । నెగడెనునాభాగసుతుఁడునృపమణియనఁగన్॥ ౧౭౨॥

శా॥ అంతశ్శత్రులనోర్చిపేర్చిబలియుండౌతండుబాహ్యారులం
బంతంబొప్పఁగగెల్చుటబ్బురమెయాత్మన్సంస్మరింపన్నగుణ్
గుంతేష్వాసముఖాయుధంబులునుదండుల్రాజచిహ్నార్థముల్
శాంతంబేరసమంబరీషునిదెరాజ్యంబౌననంగంబ్రజల్॥ ౧౭౩।

సీ॥ అరిఁగొనునాఱవయంశంబెయెట్లోయుప్పాదపదించుకయురాజ్యోపచితిని
దండించువిధ్యుక్తధర్మానుస్మృతినెట్లోజనకుఁడనంబడుజనులకెల్ల
ననకట్టకాల్వలనలరింపఁడెట్లొముక్కాఱుపండెడుసస్యకాండములిల
రథ్యలఁబోగబండ్లరచియింపఁడదియెట్లొవాణిజ్యమెల్లెడఁబ్రబలెడుఁగడు
నగ్నిభయమాశరత్రాసమనిలహతియు । విషమదృష్టియులేకుండఁబృథ్వినేలె
నారదిక్పాలకాంశజుండగుటనతని । కొప్పెఁగాకన్యనృపతులకొప్పనెయటు॥

సీ॥ భృత్యవర్గమునకుహెచ్చుజీతములేదుపనిబాగులకుసొమ్మువమ్ముగాదు
వాగ్దండధనదండవర్ష్మదండంబులువరుసన్యాయ్యములయివఱలుసమత
నెవ్వడినెందెంతహితమొయవ్వడినందునంతవర్షంబెయానందఱలర
సర్వత్రచవుకమైసర్వవస్తువులుండుబందుగుల్గమిగూడియుందురెందుఁ
జందనాయితుండుజ్వలనుండుసతులకుఁ । జక్రరక్షితములుసకలదిశలు
నచలమద్దిరయ్యయల్లసామ్రాజ్యవి । శేషమిద్యమంబరీషునిదగు॥ ౧౭౫॥

సీ॥ వివిధవిద్యలయందువిశ్రుతులగువారుగౌరవశ్రీలముఖ్యతఁజెలంగ
శూరులుధర్మైకసారులైవిజయులైబాహుభూతులునయిభాసిలంగ
బేరంబుసారంబుపెంపొందఁబ్రజసుస్థితికిబేరులూరుజేందిరఁదగంగ
గోలలుసర్వకార్యాళులకుంజనజనతకుఁబత్ప్రియతనుబోసంగ
నెల్లవారునిజోచితవృత్తిఁబ్రాప్త । సంపదంచితులైతృప్తినింపెసంగ
నీతులఱనెల్లెడనునెల్లనీతులడర । నంబరీషునిసామ్రాజ్యమూఁగనంగ॥ ౧౭౬॥

సీ॥ కామంబు స్వస్త్రీసుఖంబున నామఱిగలిగెఁబో హరిభక్తిఁ గలుగుముక్తిఁ।
క్రోధము శాస్త్రీయబోధాచరణ నామఱియ్యెఁబో నాస్తిక్యమందుఁ దృష్ణ।
లోభంబు దపమునందౌ భవ్యపుణ్యంబునందు యశంబందునై ననుమఱి।
మోహమ్ము పుఁగరమ్ము శ్రీహరిరూపమ్మునందు మఱియుఁ దద్గుణాళిహాళి।
మదము భగవత్కటాక్షాప్తి మత్సరంబు । శ్రీమహీశేషగరుడుల శ్రేష్ఠతలను।
వెలయ నరిషట్కమిట్లు లోకుల కనంబ । రీషుఁ డేలెం బ్రజను స్వశరీరము వలె॥ ౧౭౭॥

సీ॥ వర్ణసాంకర్యంబు పరచిత్రములయంద ధర్మభంగము హరౌద్ధత్యమంద।
శూన్యవాదము స్త్రీలసౌబగు నడుములంద వావిదప్పుట పశువర్గమంద।
పలుకుటతోఁ జినవగిదిఁ జిల్కలయంద పంచమోద్ధతి పికవారమంద।
జీవనక్షయము గ్రీష్మావసరమునందయశ్రువులానందమందుటంద।
శిశుహనన మోతుజాతినె స్త్రీమరణము । వరునియనుసృతియుపమృతి సురభిళమ్మృగ।
ములనె విధవోపయమవార్తవులుఁ గులంద । స్త్రీస్వతంత్రత గణికలఁ జెల్లెన పుడు॥

సీ॥ తెలిసెఁ దెల్పించెను దివిరి ధర్మమునర్థమును గామమును మోక్షమును జనులకుఁ।
జేసెఁ జేయించెను జెన్నొంద జన్నముల్ వేనవేల్వేలు పుల్వాన నెమ్మిఁ।
బెట్టెఁ బెట్టించెను బొట్టలు నిండంగ నన్నంబు నందఱకమరఁ దనివి।
పూనెఁ బూనించెను ముఖ్యంబుగా ద్వాదశీవ్రతంబఖిలేష్టసిద్ధిదమును।
స్వాహ్వాయస్మృతిమాత్రసర్వాఘహరుఁడు । నమరవరవంద్యసచ్చతురాననుండు।
వైష్ణవాగ్రేసరుండనవానిమీఱె । నంబరీషుండపరకనకాంబరుండు॥ ౧౭౯॥

కం॥ తననీడవోలెఁ ద్రాలెడు । వనితామణితోడఁ గూడ ద్వాదశివ్రతమున్।
ఘనుఁడంబరీషుఁ డొనరిచె । వనమాలియు మేలనమధువనమునఁ దనరన్॥ ౧౮౦॥

ఆ-వె॥ ఆవ్రతాంతమందు నాతండు కాళింది । స్నానమొప్పఁ జేసి సంధ్యవార్చి।
క్రమముగా నొనర్చెఁ గాళిందివల్లభు । సారషోడశోపచారపూజ॥ ౧౮౧॥

కం॥ చేసెను షోడశదానము । లోసరిలక కాంచియందఱో హోయనఁగన్।
భూసురవర్యులకున్ హరి । దాసులకా భాగవతుఁడు ధన్యుఁడు భక్తిన్॥ ౧౮౨॥

సీ॥ ఆ భాగవతమణి యటులక్ష విప్రసంతర్పణముం జేసి దక్షిణాన్వి।
తంబుగాఁ దాంబూలదానంబుఁ గావించి యందియాశీర్వచనాక్షతములఁ।
దానిష్టపంక్తితోఁ దగఁ బారణ నొనర్ప సంసిద్ధుఁడై యుండె క్షమనిధి యన।
దారపుత్రేష్టబాంధవులెల్లఁ బెల్లుగ నాఁకొని యన్నపూర్ణాంబ దలఁపఁ।
బిడుగు పడ్డట్లు నరసింహుఁ డడరినట్లు । ప్రళయకాలోగ్రభైరవు భంగిఁ బొంగి।
దక్షయజ్ఞంబునకు వచ్చు త్ర్యక్షుకరణి । వచ్చె దూర్వాసుఁ డధిక తీవ్రక్షుధార్తి॥

కం॥ వచ్చిన యామునిఁ గనుఁగొని । చెచ్చెరఁ దా లేచి రాజు నేసెఁ బ్రణామం।
బిచ్చెఁ గనకాసనము వా । క్రుచ్చె సమయ సముచితోక్తిఁ గోరెం గుడువన్॥ ౧౮౪॥

ఉ॥ అందుననామునీంద్రుఁడుమహాపరితోషముఁజెందివత్తుఁగా।
శిందిమునింగియంచుఁజనిలీలమదావళమట్లునీటము।
నక్కందనరారెయోగరతిగాత్రముపైస్మృతిమానెఁజేనిమా।
టుందలఁపంగలండెయకటాయుచితజ్ఞులెయెందుఘాందనుల్॥ ౧౮౫॥

ఉ॥ ఆదటనంబరీషుఁడునిజాత్మఁదలంచెవచించెగోష్ఠితో।
ద్వాదశియోముహూర్తమునఁదాఁజెడురాఁడుమునీంద్రుఁడింతకున్।
గాఁదగుకర్జమెయ్యదియొ్రక్కనఁదెల్పుఁడటంచునవ్వసి।
ష్ఠాదులువల్కిరిట్లుదగనయ్యలురామినమాసనిల్చనే॥ ౧౮౬॥

చ॥ వ్రతపరిపూర్తిముఖ్యమగువచ్చినయయ్యతిథింద్యజించిను।
వ్రతభుజియించుటొప్పదిటఁబారణనీరముచేతఁజేయునా।
క్షితిపతివిప్రవాక్యమునశ్రీహరిపాదసుతీర్థమానెశ్రీ।
పతిననుఁబ్రోవుమంచుభగవంతుభజించుచునుండెనంతటన్॥ ౧౮౭॥

ఉ॥ స్నానముఖాహ్నికక్రియలఁజల్పియథావిధిదాపసేశుఁడా।
జేనిస్మరించివచ్చివడిజెక్కలచిల్వయనంగనంబడెన్।
మానవనాథచేష్టితముమానసమందునెఱింగిభగ్గనన్।
నూనెపడంగమండెడుతనూనపదుండనమండియిట్లనెన్॥ ౧౮౮॥

కం॥ కంటిరెయీరాజాధము । గెంటియతిథినన్నుఁగుడిచెక్షితిరాజ్యమదం।
బంటఁగభాగవతుఁడువీఁ । డంటధరామరతిరస్క్రియంజేసెఁగదా॥ ౧౮౯॥

కం॥ ఇలక్షాత్రోర్జితతేజో । బలంబుకంటెన్వరమగుబ్రాహ్మణతేజో।
బలమనివీఁడెఱుఁగఁడొనేఁ । డెలిపెదఁజూపెదమదీయతేజశ్శక్తిన్॥ ౧౯౦॥

మ॥ అనియంతంభ్రుకుటీయుతుండచలరక్తాక్షుండుదష్టోష్ఠుఁడున్।
స్వనదుచ్ఛ్వాసుఁడుసంచలద్వపువునైపాదాహతక్ష్మారజో।
ఘనభస్మాంచితుఁడైమహోగ్రుఁడగుచుంగాలానలాభీలుఁడై।
కనదర్చిస్ప్రతిమంబునొక్కజడవీఁకంబీఁకివైచెన్క్షితిన్॥ ౧౯౧॥

ఉ॥ తోడనెతజ్జటోత్థితుఁడుతోఁచెనొకండుమహాగ్నికల్పుఁడ।
వ్వాఁడిమగండుముమ్మొనలవాలునువాలునుగొంచుఁజేనిఁజెం।
డాడఁగడంగనయ్యునినారయుచుండుసుదర్శనంబుదో।
డ్తోడనెకోటితిగ్మరుచితుల్యముగన్వెలుఁగొందివ్రేల్మిడిన్॥ ౧౯౨॥

తే-గీ॥ ప్రబలుకార్చిచ్చుమునుగడ్డిపరకనేర్చి । మెగమునున్మ్రింగఁగడఁగెడుపగిదినపుడు।
కడిమిఁదత్కృత్యఁబురుషునిఁగాల్చికూల్చి । మునినిఁగబళింపమునుకొనెముందునిల్వ॥

కం॥ వెఱచఱచిమునియుఁగడువడిఁ । బఱచెనదియువెంటనంటెబలుమిత్తియనన్।
మొఱయిడఁగనల్వకడకుం । దఱియంబడియతఁడుప్రోవుతాతాయనియెన్॥ ౧౯౪॥

కం॥ హరిచక్రమువారింపన్ । వెరవెఱుఁగనునీవరుగుము వేగమవత్సా।
హరుఁడుప్రణతార్తిహరుఁడగు । హరికింజక్రప్రదుఁడతఁడని బ్రహ్మయనెన్॥ ౧౯౫॥

కం॥ క్రచ్చఱనత్తాపసుఁడుం । గ్రచ్చఱశివుఁడాయెఁబోయి కాపుమనంగం।
దచ్చంద్రశేఖరుఁడుహరుఁ । డచ్చక్రమువలనిదప్పి నార్చెనెకింతన్॥ ౧౯౬॥

కం॥ అంతకుఁడాళకయతఁడీ । సంతాపంబుడుపుమన్న శంకరుఁడుహరిన్।
గాంతేనిశ్లేషంబుగ । శాంతంబగుననుచుఁబనిచె సంయమియంతన్॥ ౧౯౭॥

కం॥ చనిచక్రిశరణనంగా । ననెనాతండంబరీషుననుమిటులతఁడా।
ఘనచక్రవర్తిసదయుఁడు । పనివడినినుఁబ్రోచుఁజక్రబాధనుమాన్చున్॥ ౧౯౮॥

కం॥ అనిహరివంపనిలింపులు । గనుఁగొనిమేల్మేలనంగగరువంబఱియా।
మునిదీనవదనుఁడగుచో । జనపతిరక్షింపునన్ను శరణార్థిననెన్॥ ౧౯౯॥

మ॥ అపుడామానవభర్తగేల్మొగిచియోయాత్రేయకమ్మావెస।
న్నిపులానందుఁడవంచుసౌమ్యభణితిన్విత్రాసుసోల్లాసునిన్।
గృపమైభక్తిమెయింబొనర్చెనహహాశ్రేష్ఠుల్మహాత్ముల్మహా।
రిపునైనన్శరణన్నఁబ్రోతురుగదాప్రీతిన్స్వకీయాత్మగన్॥ ౨౦౦॥

శా॥ ఆవింతంగనిశాంతమయ్యెనుసహస్రారంబుఘోరంబహా।
తావిక్రాంతినిశాత్రవప్రతతివిధ్వంసంబునుంజేసికా।
కేవెంటంగనదెందుశాంతిహరినేయేచెన్నృపాకారతన్।
భావింపంగనునంబరీషుమదితోవర్తించెఁజిట్టల్గదా॥ ౨౦౧॥

మ॥ తరువాతన్నృపపుంగవుండుదనచెంతంగాంతిఁగొంతేనియుం।
దొరయన్నేరకయున్నయత్తపసిచంద్రుందుష్టినొందించెని।
ష్టరసాన్నంబులఁబెట్టినెట్టనఁగళాసంపన్నునింజేసెభా।
స్కరవంశప్రభవుండుభాస్కరరుచింజానొందెయుక్తంబెకా॥ ౨౦౨॥

శా॥ తర్వాతంధరణీశుఁగాంచియతఁడత్యంతవ్యథంబల్కెనో।
యుర్వీనాథక్షమానిధీనినుఁగరంబోర్వదినొప్పించితిం।
దుర్దైవదగ్ధ్యమునొందినేనకటనాదోసంబునుంబాపితా।
సర్దైవశ్వర్యములొందునెందునినునీసత్కీర్తినిత్యంబగున్॥ ౨౦౩।

చ॥ అనవుడునానృపాలుఁడుమహావినయుండయికేలుమోడ్చియి।
ట్లనియెమునీశమీరలుమహాత్ములుబ్రహ్మకుఁబౌత్రులత్రికిం।
దనయులుశంకరాత్మకులుతాపసమాత్రులెమీకుఁదప్పలెం।
దునుగలవేసనుంగరుణస్తుత్యునిఁజేసితిరారయుండిఁకన్॥ ౨౦౪॥

చ॥ గురుఁడుస్వశిష్యుచేజితుఁడగుంబలువిద్దెలనద్దినింద్యమే।
గురుఁడుస్వపుత్రుచేజితుఁడగుంగుణసంపదనద్దిదోసమే।

గురుఁడనుఁడిందుచేనడఁగుఁగొంతయదొక్కకొఱంతయేజగ।
ద్గురుఁడవునీవునన్నరసిస్తుత్యసునర్చితఘంబెమేలెయా॥ ౨౦౫॥

చ॥ దినకరుఁడెంతయున్స్వరుచిఁదీండ్రిలకున్ననువానలబ్బునే।
యనలుఁడువేఁడిమిందనరకాఱిననోరెములున్లభించునే।
యనిలుఁడువీవకుండిననుబ్రాణులునున్నెభవాదృశుల్మహా।
ఘనులలరారరేన్యశముఁగందురెమాదృశులోమునీశ్వరా॥ ౨౦౬॥

కం॥ పరమేశ్వరుండుగరుణ । న్నరునిన్మన్నించుప్రోచునలువుననన్నుం।
బొరిఁక్షమియింపుమురక్షిం । పురహిన్నేభదమెదినీకుఁబురహరునికినా॥ ౨౦౭॥

మ॥ అనిభక్తిన్నుతియించిసప్రణయుఁడైయాదిత్యులన్మెచ్చఁగ।
న్ఘనుఁడాతేఁడునమస్కరించియనుపన్నాగంబునాగారిచేఁ।
గనిహానిన్విగతాసుతంగనకవేడ్కంబాసివేపాఱులా।
గుననేగెన్మునిహానిదంబగుఁగదాక్రోధంబనాచిత్యమున్॥ ౨౦౮॥

కం॥ పదపడియతఁడునిజాశ్రమ । పదముననెలకొనిస్వమానభంగంబేర్పన్।
మదిఁదేజెడలినయగ్గిగఁ । బ్రిదులుచుబెంధువడియుండెఁబీనుఁగనంగన్॥ ౨౦౯॥

శా॥ తత్సంతాపమునార్పఁజందురుఁడనందానేగుదెంచెందగన్।
సత్సంతోషదుఁడైననారదుఁడుజ్యోత్స్నాప్రాయగానాంగుఁడై।
సత్సప్తస్వరతత్సురాగప్రణవాంచన్నాదసంసూచక।
ప్రోత్సంగాప్తవిపంచికాంచితుఁడునైయోహోయనన్దేవతల్॥ ౨౧౦॥

తే-గీ॥ వచ్చిసురమునిదుర్వాసువలనఁబొంది । సత్కృతులనిట్లువాక్రుచ్చెసకలమెఱిఁగి।
వత్సవగఁబొగులకుమీవుస్వకృతసుకృత । దుష్కృతఫలంబువెడలునెతొడరకెందు॥

ఆ-వె॥ ఔర్వశాపఫలమునసుభవించితివీవు । తీఱెగోరమింకనూఱడుమది।
విడువుక్రోధమదియవేధించుఁగదనిన్ను । దానఁగాదెనీకుహానులాదవె॥ ౨౧౨॥

సీ॥ ధర్మగృహాభీలదహనంబునర్థసస్యాంతకచండకరాతపంబు।
కామాంబుదనిరాసకారిప్రభంజనమమృతామృతాంశుబింబాస్తమయము।
సర్వసుఖోత్కరసారభేయవ్యాఘ్రమఖిలప్రయోజనహాలహలము।
స్నేహలతాతతిచ్ఛేదనోగ్రలవిత్రమెల్లవారికకాలమృత్యువయవు।
నీళ్లనాఱదునీడచేనిలువదణఁగ । దెప్పుడునుగల్గునలయదుమేశనుఱదు।
మొక్కవోవదుదప్పదుముప్పుఁదెచ్చుఁ । గ్రోధమదియుగ్రశత్రువుగానఁగనగునె॥

కం॥ తపమునదుర్లభమదిగద । విపులార్థముదాపసులకువిశ్రుతనిధియౌఁ।
జపలునికిఁగ్రోధికదియనఁ । గపికబ్బినదండయోటికడవజలమవున్॥ ౨౧౪॥

కం॥ నావుడునయ్యాత్రేయుఁడు । దావాకొనియెనువగవునఁదండ్రీక్రోధం।
బేవిడుతునిపుడతపముఱ । కేవితమునవెలయునాకునెఱిఁగింపునెఱిన్॥ ౨౧౫॥

కం॥ నావిని నారదుఁ డనియెన్ । శ్రీవనమున బిల్వనాథు సేవింపుము త।
ద్దేవుదయం ద్వదభీష్టము । భావింప లభించు నీకు భద్రంబవుతన్॥ ౨౧౬॥

కం॥ నే వేధశ్శాసనమునఁ । గావించితి నందుఁ దపముఁ గాంచితి గాన।
శ్రీవిభవము శ్రీతత్త్వం । బావిర్భావంబు నొందు నటు వరసిద్ధుల్॥ ౨౧౭॥

ఉ॥ ముందు సనత్కుమారుఁ డటు బోధన నందిదిపొందియెంతయుం।
బొందుగఁ గంజశైలమునఁ బోల్పెసలారెడు చిత్ప్రకాశము।
న్వందిత తీర్థమందుఁ దగ బల్విడిఁ జేసి తపంబు వాంఛితం।
బందెను దత్సరోవర పదార్థముఁ దా శివరాత్రిఁ బూర్తిగన్॥ ౨౧౮॥

చ॥ అటు శివరాత్రి నేరయిన నక్కఱ నెక్కొని యా సరస్సునం।
బటుతర భక్తి మైమునిఁగి బైల్వదళార్చన మొప్పఁ జేయను।
త్కటకృప బిల్వనాథుఁ డిడుఁ గామితసత్ఫలముల్దపంబు నీ।
కటమట మొందకం బొదలు నాకడఁ జేయు తపస్సు లెస్సగన్॥ ౨౧౯॥

మ॥ అనుచుం బోధన సేసి నారదుఁడు వో నాతండు గ్రోధంబర।
ప్మ నెరాఁ గానది దేహధారియయి యొయ్యన్ సాంజలిం దానిఁ జూ।
చిననున్ని వెడఁ బాసి పొమ్ము పుడ నీచే నా తపంబెల్లఁ బో।
యెను వ్యర్థంబుగఁ బ్రాణమానముల కొన్ హింసింపకిం కేగు నాన్॥ ౨౨౦॥

మ॥ అదియా రీతిని బల్కెనో మునివరా యైతీవు నావల్ల నే।
విదితోగ్రాతత సత్తపోఽధికుఁడవు న్విధ్వస్తమాయుండవున్।
విధుచక్రాదిత విగ్రహుండవును బృథ్వీస్వర్గపాతాళభా।
స్వదినాథుండవు నన్ను నేల విడువం బాలింపుమా లింపుమా॥ ౨౨౧॥

ఉ॥ వ్యర్థముగాఁ గన న్విడిచె దయ్య నిజాశ్రితు వీడఁ బాడియే।
వ్యర్థుఁడ వీవు గావెనను నాదక యేదిన నింకొకప్పడే।
న్సార్థకతన్ భజింపననునక్కఱఁ గోరెదు గాక యంచు సం।
ప్రార్థన సేసి యక్కడళి యాత్మ పలెంజ నెనద్దిపద్దుగన్॥ ౨౨౨॥

సీ॥ ఐపవమొగ మేదినట్టినల్వ యనఁ ద్రివిక్రమాకృతిమాను వెన్నుఁడనఁగఁ।
జిచ్చుకన్నైనట్టి శివుఁ డనఁ గను వజ్రరహితుఁడైనట్టి యా యహరివుఁడన।
వేఁడిమి యెడలిన వేఁడి వేల్పనఁ గని జాధికారము లేని యముఁడనంగ।
నసిఁ బాసి చిక్కు రక్కసుఁ డనఁ బాశంబుఁ బాసిన యాదసాంపతియనంగ।
గతివిహీనతఁ గను సదాగతియనంగ । దీనుఁడైన కుబేరుం డెయానననంగ।
మూలఁబడిన రుద్రుం డనముదమఱఁద గెఁ । గ్రోధ మెడలుటదూర్వాసుఁ డీధరిత్రి॥

కం॥ కోఱలు వోయిన పాముసఁ । గోఱలు మఱిగోళ్లు చన్న గురుసింహమునం।
గాఱెక్కలఱిన గరుడుఁడు । నా కేకలు లేని తమ్మి నానతఁ డొప్పెన్॥ ౨౨౪॥

ఉ॥ పిమ్మటనమ్మునీంద్రుఁడువ్యపేతరుగర్కుఁడెయాంచునాత్మజ।
న్నెమ్మిగనెమ్మిఁదోడుకొనినేరిమిఁజేరెనుగంజగోత్రమం।
దిమ్ముగమున్మరమ్ముగమహీవలయమ్ముచలింపఁగందప।
మ్మమ్మహితస్థలమ్మునమహామహిమంజలిపెంజయార్థియై॥ ౨౨౫॥

వసనవృత్తము॥ ఇదిప్రకృతిభాగమూ । ముదమిడెడునింకనె।
మ్మదిఁబురుషభాగమిం । పొదవునెశ్రీశ్వరా॥ ౨౨౬॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య శిష్యోపజ్ఞాక్షర సాంఖ్యాచార్య పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ వినిర్మితంబై,

కవిమణినామంబునం బరఁగు

శ్రీబిల్వేశ్వరీయంబను పద్యకావ్యరత్నంబునం

బంచమబింబమగు దూర్వాసబింబమునం బూర్వభాగము ప్రకృతిభాగము.

శ్రీ బిల్వేశ్వరాయ నమః

బిల్వేశ్వరీయము.

పంచమ బింబము.

దూర్వాస బింబము.

ఉత్తరభాగము. పురుషభాగము.

మౌక్తికోపాఖ్యానము.

తోటకవృత్తము॥ పురుషోత్తమ శ్రీధర-భోగిశయా । నరసింహ వినంగదె-నా మనవిన్।
మరి సూతుఁడు వల్కెను-మౌనులతో । స్మరణీయము మౌక్తిక-సచ్చరితన్॥

ఉ॥ చేరి సురాసురుల్ గలశసింధువు నున్మథియింపఁగల్గెనం।
దారసుధాఘటంబు దితిజాంతకుఁ డింతిగనై సురాళికే।
యారసమారఁ బోసిచనె నంత మహాహవమయ్యె నయ్యెడన్।
శ్రీరమణీశు సత్కృపను జెందిరి వేల్పులు గెల్పుఁ బొల్పుగన్॥ ౨॥

శా॥ ఆకయ్యంబున జానుమండల సమాఖ్యాతుండు దైత్యుం డొకం।
డై కాంచెన్ హనుమంతు రీతిఁ బదమన్వర్థంబు సౌంఖ్యైక్యమా।
లోకింపంగను జానుమంతుఁ డనఁగన్ లోకప్రసిద్ధుండు వాఁ।
డాకంజాసనుఁ గూర్చి చేసెఁ దపమాహా వీఁగఁ బన్నంబొగిన్॥ ౩॥

ఆ-వె॥ తత్తపోఽగ్ని తాపతప్తులై తాళలే । కింద్రముఖ్యులైన యెల్ల సురలు।
జానుమంతు కోర్కె సఫలంబుఁ గావింపు । మంచుఁ గోరి రవ్విరించనునిని॥ ౪॥

కం॥ వరము వడసెఁ దాఁ జెడమిగ । సురాసురుల వలన వాఁ డజుని చే మహిషా।
సురుఁ జేసికొనియెఁ జెలిఁగా । హరిముఖ హరిదీశుల నెగి నడఁచెఁ గడంకన్॥ ౫॥

ఉ॥ వేలుపులందఱుం దమకుఁ బెంపఱ జన్నములందు నాహుతుల్।
మేలిమి పూజలుం గలుగమిం గడుఁ గుంది విధిం భజించిరో।
యేలిక మమ్ము నేల వెర హిన్మను దైత్యతపోఽగ్నికీలలం।
గాలక యుండ నిప్డు పడిఁ గావుము వాని ప్రతాపవహ్నిలోన్॥ ౬॥

చ॥ అనితనుఁ గోరవారిఁ గని యంబుజసంభవుఁ డిట్లు వల్కెనో।
యనిమిషులార మీ రెకద యాయసురన్ వరదానతోషితుం।
బొనరుపు మమ్ము వేఁడితిరి ముందట నిప్పుడు వానిఁ జంపఁగా।
వెనుబడి వేఁడువారకట పెట్టిన చెట్టును గొట్టఁ బాడియే॥ ౭॥

శా॥ ఐనన్నాధులబాధనైఁపఁదగదయ్యాదిత్యవిద్వేషినిం।
బూనంజంపఁగఁజక్రిదైత్యరిపునింబొందొందఁబ్రార్థింతమం।
చానాళీకభవుండుదోడుకొనియాయాదిత్యులంబోయిశ్రీ।
జానింజక్రధరుంభజించెనతఁడాశర్వున్స్మరించెన్హృదిన్॥ ౮॥

మ॥ పలికెన్నాకునజయ్యుఁడయ్యసురద్రుంపన్నేనుశక్తుండఁగా।
నళినాక్షుండగుమృత్యుమృత్యువుజగద్వ్యాపాదనైకక్షముం।
డలరక్షోఽధిపువ్రేల్మిడిన్మడువునంచాతండుపేంద్రుండున।
జ్జలజాతోద్భవముఖ్యదేవతలతోశంభుంగడున్వేఁడినన్॥ ౯॥

చ॥ హరుఁడనెనేనువానినిమహాబలునింగెలువంగనేరనీ।
సరసిజసంభవుండొసఁగెఁజక్కఁగవానికిఁబెన్వరంబుమున్।
సురలసురల్జయింపరనిచొప్పడఁబామునుఁబాలుపోసిన।
ట్లరయన్స్ఫురింపదెయ్యదియునక్కటనేనిటనేమినేయుదున్॥ ౧౦॥

మౌక్తిక సంభవము.

మ॥ అనుచెంతేనియుశూలిచింతిలఁగనాహారౌద్రమూరుద్రునం।
దనుగన్పట్టెనునెట్టనవ్వడఁకెమేన్దోఁచెన్స్వేమల్గ్రింబోవ।
ల్గనుముక్కున్నులుమూడుచిచ్చులుగజ్వాలల్గెంజడల్గాముహా।
ఘననిర్ఘోషమునట్టహాసమదిగాన్ఘర్మంబువర్షంబుగాన్॥ ౧౧॥

ఉ॥ దక్షిణబాహుదండమదిధాత్రినినెత్తినపోత్రిదంష్ట్రినా।
నీక్షణపర్వమైయెసఁగనింపెసలారఁగనందునుండిస్వే।
దక్షణమైకబిందువురుతారమనంగనురాలెనేలపై।
నాక్షణమందునుండియొకఁడద్భుతతేజమువెల్వడెన్వడిన్॥ ౧౨॥

శా॥ తత్తేజంబుగనుంగొనంగ్రమముగాదైవారెసాంధ్యారుణో।
ద్వృత్తంబైనజటాకిరీటముగభూతిప్రాయవర్మంబుగా।
మిత్తిన్మెత్తఁగఁజాలుదండముగఁబేర్మిన్యక్షసూత్రంబుగాఁ।
జిత్తానందదమౌకమండలువుగాశ్రీమన్మునీశుండుగాన్॥ ౧౩॥

శా॥ ముక్తాభేశ్వరఘర్మబిందుభవుఁడైపొల్పొందుటంజేసియున్।
ముక్తాకారుఁడుమూర్తిచిత్తములనైముక్తేహుఁడైయొప్పుటన్।
ముక్తర్షిప్రవరుండునైపొలుచుటన్మోదంబుసంధిల్లఁగా।
ముక్తర్షిప్రథితుండునయ్యెనతఁడాభూతేశపుత్రుండొగిన్॥ ౧౪॥

కం॥ ముక్తయెమౌక్తికమగుట । న్ముక్తర్షియెచెప్పనొప్పెమునిముఖ్యులలో।
మౌక్తికమునియనిదివిభువి । యుక్తముగదపేళ్లువేఱెయొకవస్తువయా॥ ౧౫॥

కం॥ మౌక్తికమురత్నమవుట । న్మౌక్తికమునిరత్నమునియనందనరెంద।
న్మౌక్తికమొంకృతిప్రాసా । దోక్తంబుగ్రమాంకములనమౌతన్మయమా॥ ౧౬॥

శా॥ శుండాలాస్యునిరెట్టినాభుజయుగిన్నొక్కిల్లియగ్న్యుద్భవుం।
డొండాపోమునఁబుట్టినాజలజుఁడైయుగ్రౌర్వతేజస్సమ।
గ్రుండైశూలితృతీయపుత్రుఁడితఁడౌరుద్రుండుపూర్ణుండనం।
గండారంగనెసంగెమౌక్తికమునిత్స్మభర్తసర్వేడ్యుఁడై॥ ౧౭॥

ఉ॥ సోముఁడువల్కె వేల్పులనుజూచినుధాంధసులారమీరువిం।
డీమునిజానుమండలునియేపణఁచున్ హరివృత్రునింబలెన్।
బ్రేముడినిండువీనికినిస్వీయమహాస్త్రములెల్లనేనుము।
న్నామహనీయపాశుపతనామకమస్త్రమునిత్తునిత్తఱిన్॥ ౧౮॥

కం॥ అనుచుంబాశుపతాస్త్రముఁ। దనయునికమ్మునికినిచ్చెఁదగఁగడపటన।
ద్దనుజునినిజానుమండలు। నినిదీనన్రూపుమాపునీవనిపనిచెన్॥ ౧౯॥

కం॥ కరమునఁబాశుపతాస్త్రము। పొరిమెఱయన్మౌక్తికమునిపొలిచెజగత్సం।
హరణమునకడరుమాఱట। హరుఁడనఁదజ్జానుమండలాంతకుఁడంతన్॥ ౨౦॥

కం॥ కనుఁగొనెఁదెఱగంటులనవు। డెనయందిగ్విజయమునననెంతయుసంతు
ష్టినిమఱిసంత్రాసంబున। మునుకొనిదిక్పాలురెల్లఁబుడికిరికరముల్॥ ౨౧॥

సీ॥ బ్రాహ్మమస్త్రంబునుబమ్మయిచ్చెనుమఱిబ్రహ్మదండంబునుబదిలముగను।
వేయంచులదివాలువెన్నుండొసంగెనునారాయణాస్త్రంబునల్వుగాను।
వజ్రివజ్రంబునుబావకుండుస్వశక్తిదండధరుండాత్మదండమునసిఁ।
బుణ్యజనుఁడుపాశమునుప్రచేతసుఁడునుధ్వజమువాయువుగదవైశ్రవణుఁడు।
మూలవేల్పుశూలమునిడెనిజాస్త్రంబు। నారపల్లమున్ననీరుచేరు।
కరణిరొక్కమొక్కకడఁగూడునట్టుల। మ్మునికినస్త్రసమితిమొగిలభించె॥ ౨౨॥

ఉ॥ ఆయువుదీర్ఘమైతగననంతసుఖంబెసఁగంగనెంతయు।
న్గేయముగాఁగజ్ఞానముమునిన్మణినామకుఁజేసిరూర్జిత।
శ్రీయుతునిన్విధాతయునుశ్రీపతియున్నిపుఁడంతఁబూనిత।
జ్జాయలువిద్యలన్నిరులసర్వసుశక్తులనిచ్చిరిచ్చగన్॥ ౨౩॥

కం॥ గ్రహనవకంబొంహరయని। మహితాత్మోచితఫలములమానుగనెసఁగెన్।
మహనీయుఁడుముక్తర్షికి। మహామహిమవెలయజానుమండలుఁడీల్గన్॥ ౨౪॥

కం॥ అణిమాద్యైశ్వర్యంబులు। గణనీయుండైనయతనిఁగాంచువహించెన్।
ఘనరత్నగర్భదిగ్వా। రణములువహియించినట్లురంజిల్లంగన్॥ ౨౫॥

కం॥ మౌక్తికుఁడగునుగ్రమన్యా। సోక్తంబుగశ్రీశదీపికోహ్యప్రాసా।
దోక్తిఁదెలుపుఁదనుమధ్యగ। శక్తులతనిఁబొందుటరుదెశక్తుఁడతఁడెయౌ॥ ౨౬॥

కం॥ సూత్నమెసర్వార్థమహా। రత్నంబులునేరెనొకటరత్నమునీశున్।
రత్నాకరుఁజేరునదీ। రత్నంబులుదారుదారెప్రవహించుచొగిన్॥ ౨౭॥

కం॥ సర్వాస్త్రశస్త్రయుక్తత । సర్వైశ్వర్యాప్తిశర్వజత్వముచేతన్।
సర్వానలైక్యతేజో । ధూర్వహుఁడాత్మాగ్నియనఁగఁదోఁచెనతండున్॥ ౨౮॥

కం॥ అతఁడరిప్రభంజనుండగు । నతిబలుఁడుమహాబలుఁడననాతఁడెతగునీ।
క్షితిసప్తసప్తమరుదై । క్యతనుండననొప్పఁగాజగత్ప్రాణుండున్॥ ౨౯॥

కం॥ శివవిష్ణుశిరఃపదములఁ । బ్రవిమలమతినైక్యముగనువడిగనెడుమహా।
ధ్వఘ్నుఁడతఁడనంతుఁడనఁగాఁ । దవఁడేగాంగేయనిభుఁడుదారుఁడుశక్తిన్॥ ౩౦॥

సీ॥ కర్ణావతంసంబుఁగావించికొననెంచిరల్ల జేజేలెల్లరల్లిబిల్లి।
నక్షమాలికగాఁగనాత్మభావించిరిమునులుదపస్సిద్ధిబుద్ధిశుద్ధి।
మొగినిశిరోరత్నముగఁజేసికొనఁగోరిరభవభక్తులుసర్వశుభసమృద్ధి।
నధరామృతంబాననభిలషించిరియచ్చరలునిచ్చలునుమచ్చికలనుహెచ్చి।
యిట్టులందఱువేఁడంగబిట్టుగమది । ననఘుఁడుసువృత్తుఁడుశుభుండునమలుఁడతఁడు।
మించెమార్తికమునిచంద్రుమించెఁగళల । సర్వనుగుణుండుగాఁడేఁడుసర్వనుతుఁడు॥

విశ్వామిత్ర యజ్ఞ రక్షణము.

శా॥ విశ్వామిత్రుఁడువేఁడెబిల్వపతినిన్విశ్వేశనీపుత్రునిన్।
విశ్వస్తుత్యునినీవెరత్నమునినీవేయజ్ఞరక్షార్థమం।
చాశ్వాసించియొసంగెనద్దశరథుండారామునర్పించిన।
ట్లశ్వీభూతశివుండుశంకరుఁడుసద్ధర్మప్రకర్షంబుగాన్॥ ౩౨॥

మ॥ పలికెన్ శంభుఁడుస్వాత్మసంభవునితోవత్సామదీయాజ్ఞనీ।
వలరంజేయుముగాధినందనుసవవ్యాపారమేపారనా।
వలయాగంబానరింపుమందువలనంబ్రాప్తించునీకున్మహా।
బలమానట్టిబలంబునన్దైతెయఁగులంబ్రత్యర్థులంగెల్వఁగన్॥ ౩౩॥

మ॥ కొనుమీయానిమిషాఖ్యఁగాశినిదినీకుంగంకటంబైకడుం।
బొనరుంబ్రహ్మశిరంబిదేమకుటమొప్పందారమౌఁగాదెవి।
ల్లనఁబంచాక్షరిపంచబాణచయమానంచిచ్చిముక్తర్షినెం।
య్యనఁగౌఁగింటనుజేర్చిపుచ్చెజయివీవౌమంచుదీవించుచున్॥ ౩౪॥

శా॥ భక్తిన్ మ్రొక్కియుమేసపీఠ్ైనిజగద్భద్రాత్ముఁడాత్మజ్ఞుఁడా।
ముక్తర్షీంద్రుఁడుగాధినందనునితోఁబుణ్యైకగణ్యంబును।
వ్యక్తంబుంగనియొందదాశ్రమముబ్రహ్మధ్యాననిత్యంబుసం।
త్యక్తాఘంబుసవత్సధేనుయుతమున్ జంద్రుండుభూమింబలెన్॥ ౩౫॥

శా॥ సాహంకారులురాక్షసుల్బలుపడిన్ యజ్ఞంబుమాయింపఁగా।
నూహంజేరిరిగానియచ్చటఁబ్రతాపోగ్రుండుముక్తర్షిద।
త్సాహాయ్యంబానరింపనుంటఁగనియంతన్నిల్వలేకేగిరా।
హాహావిఘ్నునిఁగన్నఁబాఱుదురుగాయజ్ఞుల్పటాపంచలై॥ ౩౬॥

మౌక్తికయజ్ఞము.

శా॥ జన్నంబాఁకయలేకచేసితగవిశ్వామిత్రుఁడిట్లాడెనో।
యన్నారత్నమునీంద్రనీవలననాయాగంబుపూర్ణంబుగాఁ।
జెన్నారెన్ మునుధర్మభంగమదినీచేనయ్యెనియ్యజ్ఞునన్।
వన్నెంగాంచితిధర్మరక్షమఖమున్ భావింపఁగావింపవే॥ ౩౭॥

ఉ॥ నావుడుముక్తదేవుఁడుఘనంబుగఁగౌశికుఁగాంచిపల్కెసం।
భావితనీవుబ్రహ్మవగుమాయటులైననునేనుయజ్వనై।
శ్రీవిలసిల్లువాఁడననిప్రీతిసెడంబడిచెన్మహాత్ములన్।
దావరియించెబ్రహ్మమయతాపసులన్ యజనైకగణ్యులన్॥ ౩౮॥

కం॥ గౌతముఁడధ్వర్యుండు । ద్గాతభృగుండుప్రతిహర్తగలశభవుఁడుప్ర।
ఖ్యాతిగవసిష్ఠముఖమును । లాతతధృతులాగిసదస్యులైయలరారన్॥ ౩౯॥

ఉ॥ చేయుచునుండెరత్నమునిచెన్నుగజన్నముసన్నుతంబుగాఁ।
జేయహిరణ్మయంబులుగశ్రీదుఁడుదత్క్రతుసాధనంబులన్।
గేయులువాసవాదులుమొగింగయికొంచలరంగనాహుతుల్।
మ్రోయగఁబిట్టుమంత్రములుపుట్టఁగహేతులుహేతిహేతులై॥ ౪౦॥

నారద రాయభారము.

ఉ॥ అత్తఱినారదుండుగలహాశనుఁడెంతయునీయుదంతమున్।
జిత్తమురంజిలంగనిచనెన్దెలుపంగనువేడ్కవేగనె।
క్షేత్తుగజానుమండలునికిట్లనెఁదత్కృతపూజలందిరో।
యుత్తమశౌర్యనిన్గెలువనోపకయేపటియెల్లవేలుపుల్॥ ౪౧॥

మ॥ కలికంఠుంభజియించిరంతనతఁడుంగల్పించెముక్తర్షియన్।
కలుషన్మానిసినాతఁడిప్పుడునినున్ ఖండింపఁగాఁగోరిమే।
ద్దైఱదండుంగడుఁగూర్చుకోఁగడఁగెనిష్టింగౌశికుండేదెడున్।
జెలువన్మేలగునీకునద్దియయినంజేటౌనుమేల్కాంచుమీ॥ ౪౨॥

మ॥ అనిబోధించినసురర్షిమౌక్తికమునిన్ హర్షంబునంగాంచియి।
ట్లనియెందత్కృతసత్క్రతుల్వడసియోయయ్యాత్వదీయాధ్వరం।
బనువొందంగలదైననీపగతుఁడీయాగంబుమాయింపఁగా।
ఘనసైన్యంబునుబంపుజన్యమిటనాఁగాశింభజింపంగదే॥ ౪౩॥

మ॥ అనుచుంబోధనసేసినల్వకొడుకొయ్యంబోవదేవేంద్రునిం।
గనియెన్ముక్తమునీంద్రుఁడంతహరినేఁగావింతురక్షశ్చమూ।
హననంబేలుమజన్నమన్ననుసురల్ హర్షంబునుంబొందిరిం।
కెనయంగౌశికుఁడెన్నఁడున్నతులఁదానేలుంగదాకాశినాన్॥ ౪౪॥

కం॥ విని ముక్తర్షి తథాస్తనె । మునులందఱు గాధిపుత్రు మొగిఁ బొగడిరి యం।
తను వెఱఁగంటులు దగునని । రనువగు సుచితోక్తి కెవ్వరలరరొ గిమదిన్॥ ౪౫॥

మహిషమర్దినీ విజయము.

కం॥ అటజొను మండలుండును । స్ఫుటముగ మహిషాసురుని నిజూచి యిటులనెన్।
బటువిక్రమ నీకొకపని । ఘటిల్లె నెఱవేర్పనీ వెకడుఁ దగుదువనన్॥ ౪౬॥

చ॥ మహిషమహాసురుండు బహుమానముగా నిటులాడె వేడుకన్।
సుహృదుఁడ కల్గె నెట్టిపని చొప్పడఁ జెప్పు మొనర్తు నిత్తఱిన్।
ద్రుహిణహరీశులం గెలుతు నూహరిముఖ్యదిగీశులన్మహా।
మహితమహీశులన్దెలుపు మాయన సూయన నాతఁ డీతఱిన్॥ ౪౭॥

ఉ॥ కౌశికునాశ్రమంబున మఖం బొనరించెడు నొక్కఁ డుక్కునన్।
నాశము నాకుఁ గోరి సుఘనంబుగ సైన్యము గల్గ వానిడు।
ష్టాశయడంగఁ దత్క్రతువు నంతయు నాశము సేయుమంతనీ।
వోసరిలంగ నీకతని నుక్కడఁ ద్రుంపుము తత్సహాయులన్॥ ౪౮॥

ఆ-వె॥ అనఁగ నాతఁ డోయి యనుఁగ యాతుచ్ఛహుఁ । పనికి నేల నేను బనుపు బంట్లు।
గోరఁ బోవు పనికి గొడ్డలి యేటికి । ననఁగ వినవె నాఁగ నతఁ డిటులనె॥ ౪౯॥

ఆ-వె॥ నన్ను మన్నిగొనఁగ నన్నెలదాలుపు । కేలఁ బుట్టివాఁడు కేవలుండె।
పిన్న పాము నైనఁ బెద్దకఱ్ఱలతోనె । కొట్టవలయు ననుటఁ బట్టి వినవె॥ ౫౦॥

చ॥ ప్రబలులు గౌశికాదిమునివర్యులు శాపమహాయుధుల్గనన్।
సవనసహాయులా సురలు శౌర్యసమగ్రులు వాసవాదులా।
హవసుభటుల్ స్వభావముగ నాతఁడు దేవుఁడు గాక మర్త్యుఁడే।
శివసుతుఁ డాఁగ దాయసదె చెచ్చెరఁ బొమ్ము జయింపుమింపుగన్॥ ౫౧॥

చ॥ అనుచొడఁగూడ నాడి మహిషాసురు సైన్యసమేతుఁ గాఁగఁ బం।
పెనుమఱి సర్వబాహుని నిబేర్మి ఘనోదరుఁ జండశౌర్యునిం।
పెనయను రాంతకున్ సచివులీరలు నాకయి నస్మదీయశ।
త్రునిఁ దునుమాడుఁ డంచని చెఁదోడన ప్రాణసమానులన్వొసన్॥ ౫౨॥

శా॥ సైన్యాపేక్షయ జింపముక్తమునియుత్సాహంబుతో దైత్యరా।
ట్సైన్యప్రోద్యతవాద్యఘోషము దధీట్సంభూతహాలాహల।
ధ్వన్యాధత్యము గా వినంబడియె నంతన్మానులెంతేనియున్।
దైన్యాధీనులయైరి దేవతలు కృత్యం బారయం జయ్యనన్॥ ౫౩॥

దేవాసుర యుద్ధము.

శా॥ వ్యావల్గత్తురగోర్మికానికరమత్యాఘాకితేభోత్కరో।
ద్గ్రీవగ్రాహసమూహముజ్జ్వలరథశ్రేణీతరణ్యోఘము।

గ్రావేశోద్ధతయోధ్ధృమత్స్యనివహంబై వచ్చెరక్షోబలం।
బావేళంబ్రళయాబ్ధికైవడిమహాహంకారవాతోద్ధతిన్॥ ౫౪॥

మ॥ దివిషద్వాహినివిష్ణుపద్యభిధనుద్దీప్తంబు మేశోత్తమాం।
గవిభూత్తంసనుఫేనశోభితమునై గర్వించిసన్నద్ధమై।
ఛవిమచ్ఛక్రకృశానుదండధరరక్షఃపాశహస్తానిలై।
లబిలేశానమహాంతరీపముమహిన్ లాలించెనెంతేరహిన్॥ ౫౫॥

మ॥ జవవద్ఘోటకహేషితంబులుమదస్తంబేరమేఢ్ఘీంకృతుల్।
శివకృత్స్యందననేమిఘట్టనమహాస్ఫీతధ్వనుల్సద్భటో।
ద్ధవనుక్ష్వేళలుతూర్యవర్యవిలసద్ధ్వానమ్ములాక్రమ్మడిం।
బ్రబలెందైవతసేనలోఁగలకలారావంబు దారంబుగాన్॥ ౫౬॥

ఉ॥ ప్రాలెనుప్రీలిపెక్కుములవల్వలుప్రస్సెనుఅల్దానల్వడెన్।
వాలులుగోలలుందితిజవర్గమునందమురేంద్రసేనలోఁ।
గ్రాలెనువైజయంతులనురాజిలెనాయుధముల్ జ్వలించెఁదూ।
ర్యాళులుమించెహేషలుభటావళిక్ష్వేళలునుంగ్రమంబుగన్॥ ౫౭॥

చ॥ వసమజీమ్రొగ్గెవార్వములువారణముల్రథముల్దిగంబడెన్।
బసయెసఁగందురంగములుఁబద్మ్యలుదేరులుమించెఁగాంచన।
య్యాసురులుజంకిరాసురలుపాత్తనురోచులనేచిరెంతయుం।
బాసఁగనువామదక్షిణవపుర్వరపార్శ్వములందుస్పందముల్॥ ౫౮॥

మ॥ కరిసెన్నైత్తురుపుష్పవర్షమొగిరక్షోదేవసైన్యంబులం।
బొలసెంగాలిసధూళియైపలుమఱుంబొల్పొప్పఁగానస్ఫుగా।
విరిగ్రమ్మెంగడుఁగాంతిమించెనారియుర్వీభాగమల్లాడెభూ।
ధరతావాప్తియెసంగెఁదారలురిలెన్ దారర్షిగాంచెంధృతిన్॥ ౫౯॥

చ॥ తొలుదొలుతన్సురారివితతుల్మదవారణవారముల్గడుం।
బలిమినిఁగొమ్ములన్విఱిచిపంతమెలర్పఁగఁబీఁకిప్రాఁకులన్।
జెలఁగఁగఁగసోఁకుమూఁకలాగిఁజిచ్చులువెట్టుచుఁగాల్చిరవ్వియ।
య్యెడరునఁబుల్గులుస్సైగములేపజిరూపకెనెన్నియేనియున్॥ ౬౦॥

చ॥ మునులకుటీరముల్వ్రాదివిపూర్వసురుల్దహియించిరుద్ధతిన్।
ఘనతపహించిమించునలకౌశికునాశ్రమసీమనేరఁగా।
ఘనులుసురల్కరోత్కరముగాఘనవర్షమువారినాఁగిరా।
దనుజులుగాసరాసురప్రధానులుసొచ్చిరిపేర్చిచెచ్చెరన్॥ ౬౧॥

సీ॥ పసచెపరశనలఁబట్టివేత్రెంచువోఁబురిఁగొజికెడునట్టివెరవుదోఁచు।
యూపంబులనుబట్టియొగిఁబెల్లగించుచోఁదుంగముస్తలనెత్తుభంగిదోఁచుఁ।
గుండంబులనుగలగుండుగావించుచోఁగొలఁకులఁగలఁచెడుబలిమిదోఁచు।
వేదికలనుబూనివెసఁగుల్లగించువోగట్లఁగోరాడెడునట్లుదోఁచుఁ।

గ్రిందుమీఁదులనున్నయాజ్ఞికపదార్థ । ములనుహరియించుచోఁబుట్టగలుపిడతలఁ।
గడువునిండించుకొనునట్టికడఁకదోఁచు । నిట్టులసురులుచెఱచిరయ్యిష్టిఁదుష్టి॥౬౨॥

సీ॥ పశువులవెసఁబట్టివిశసనంబునుజేసిరేమెళమితలమునేమెమెఱుఁత।
లమనివపాంగహోమములనెనర్చిరిమేమెవేల్పులమంచుమెసఁగిరొగిని।
బెక్కండ్రుమునులనునుక్కడంచిరిమించిప్రాగ్వంశమంతయుఁబాడునేసి।
రెల్లశాలలనేర్చిరేవునతిథులనభ్యాగతులబ్రమింగిరఱగసరగ।
నాక్రతువుభంగపఱచిరట్లయ్యసురలు । మొఱకుతనమునశివశివమున్నదఘము।
జన్నమననదియయ్యెనుజౌనుమండ । లాసురేశాజ్ఞయనుజెల్లెఁగాసవసవ॥ ౬౩॥

కం॥ మహిషమహాసురుప్రావున । నహితులసురలిష్టిసురలనడఁచినెగడుటల్।
కుహనాప్రభుత్వకలనను । మహిఁబ్రాకృతులణఁచిబుధులమహిమనుగనుటల్॥ ౬౪॥

కం॥ మునులవుడుశాపహతిచే । దనుజులఁబెక్కండ్రఁబూడిదనుజేసిరిపే।
ర్చినకినుకభూరిశస్త్రము । లనస్త్రములఁజంపిరసురలంగీర్వాణుల్॥ ౬౫॥

మ-స్ర॥ క్రతుభుగ్వ్రాతప్రయుక్తో - గ్రతమవిశిఖము - ల్గాఁగదంభోళులుద్య।
ద్దితిజుల్విధ్వస్తగాత్రు - ల్దైగిపడిరిధరి - త్రీధ్రముల్గాఁగరక్షః।
క్షతజంబుల్వాహినుల్గా - సరవిఁబఱచెనా - జాడఁజూడంగనూనా।
శతమన్యుండున్సహస్రా - క్షతఁగడునలరెన్ - శౌర్యముత్సాహమెచ్చన్॥ ౬౬॥

కం॥ హతశేషులురాక్షసులా । తతబలులుంగాందిశీకతంబాఱిరిమా।
రుతహతినిఁబోవుచౌరుగుల । గతిజేజేల్మ్రాఁకులనఁగఁగాంచిరిస్థిరతన్॥ ౬౭॥

సీ॥ మెఱుపుగముల్గాఁగమెఱయువాల్చాదుక్కులుమిగులఁగన్నులమిఱుమిట్లుగొలుప।
నుఱుములచాలుగానెగిఁదూర్యములుగేఁకలవిధ్యించిచెవులనుజెవుడుపఱుప।
నిట్టూర్పుగాడ్పులబిట్టేచివాలంపజడివానమేనులఁగడిమిముంపఁ।
బిడుగులపిండయివెలయమహాస్త్రకలాపమువేల్పులరూపుమాప।
నాపరానిమహాగ్రహమేపుఁజూప । మేఘవాహనుఁబడనెట్టిమించునట్టు।
మిన్నుమన్నొక్కటిగనయిమేరమీఱి । వచ్చెమహిషమహాసైన్యవారిదతతి॥ ౬౮॥

మ-స్ర॥ మహిషుండుచ్చైశ్శ్రవంబు - న్మదమఱఁబొడిచె - న్మాన్యుఁదత్సాదినింద్రుం।
డహితున్దాఁకెజ్జిగీషన్ - హరిహరిహరిన - య్యభ్రమాతంగయుక్తున్।
మహిఁగంపింపంగఁగూల్చె - న్మహిషుఁడుగవలో - న్మానశక్తిన్మహేంద్రుం।
డహహాయొక్కన్శతాంగం - బసురసురపతి - స్యందనంబెత్తినైచెన్॥ ౬౯॥

మ॥ బలియుండైనఘనోదరుండుదగరున్వహ్నాంగడింగాఁగ్రమిం।
గిలసద్విద్వ్యదుదంచితంబుమొగిలుంగేడించెనౌర్వాగ్నిను।
జ్వలమానట్టిమహార్ణవంబునుశిఖావంతుండుగర్భస్థుఁడై।
పరఁగెన్జాఠరనిత్యయజ్ఞహితుఁడౌవైశ్వానరుండయ్యెనాన్॥ ౭౦॥

శా॥ గండారంగనుజండశౌర్యుఁడునిజాఖ్యంజేసెనన్వర్థమున్।
జండాంశూద్భవుఁగిట్టిముట్టికడిమిన్బాధించెనానావిధా।

ఖండోద్దండసుభండనంబులఁదుదింగావించెఁబ్రేతేశుఁగా।
నొండాడంగను లేకవీఁకటియముండున్నాఁడో లేఁడో యనన్॥ ౭౧॥

స్రగ్ధర॥ అంతంవత్సర్వబాహుం - డదరితోడరితా - నాపృషద్వాహుఁబట్టెన్।
బంతంబొప్పంగ్రమింగెం - బలువడినహిగ - ప్పంబలెంగ్రిందుమీఁదై।
యెంతోయుక్తిన్సమీరుం - డెడలియడలివే - హీనతంబాఱెదానన్।
జింతంజెందంగఁబెళ్లై - క్షితినతనికొగిం - జెల్లెనయ్యాశుగాదుల్॥ ౭౨॥

మ॥ తనవాఁడంచునుపీడెఁబుణ్యజనుయాదస్స్వామినింబైనియా।
ర్చెనుబాశంబునఁగట్టిశ్రీదునినినిర్జించెన్వడింజేసిశ్రీఁ।
గొనెనీశానునిఁజేసెసాముగనునెక్కొల్పెన్గగన్మ్యాలఁగూ।
ల్చెనుదేవాంతకుఁడెల్లవేల్పులనుగాంచెంబేరువెంపెక్కఁగన్॥ ౭౩॥

ఉ॥ అత్తటిరక్కసుల్సురలనక్కఱనుక్కడఁగించిమించియి।
ట్లెత్తినకిన్కనాడిరవుడీరలుద్రావరెయాసుధారసం।
బిత్తటినధ్వరాహుతులనింపుగమెక్కరెక్రక్కుడంచుఁజా।
మొత్తిరిద్రుచ్చులధ్వగులఁబోలెనుబిల్లులుచిల్కలంబలెన్॥ ౭౪॥

ఉ॥ చావొనగూడదయ్యెననిసంకటమొందుచునిందనేసిరా।
దేవతలాసుధన్వరమతింగలవారలెయయ్యునయ్యెడన్।
ద్రావరెమున్నుగోరియమృతంబిపుడేటికిదానిదూఱఁగా।
దావలమైనహానియెముదంబునుదుఃఖముగాఁగఁదోఁచుఁగా॥ ౭౫॥

చ॥ ప్రబలలులాయదైత్యకృతబాధలకోర్వఁగనేరకంగదల్।
ప్రబలసుపర్వులోహరిహరాద్రుహిణాపరమాత్మయంచునా।
త్మఁబలుమఱున్స్మరించిరిసమస్తమునీవెయముశక్తివమ్మగా।
నబలతఁగాదెతుట్టతుదనందఱునాభగవంతునెంతురా॥ ౭౬॥

చ॥ జలజజుఁడల్లనవ్వహరిశత్రునితోననియెన్సురావళిం।
గెలిచితిపిష్టపేషణముగీర్తితమేయనిమానునేనునీ।
వలచినదిచ్చెదన్వరమువర్యుఁడెనిన్ననుపంగజాసనుం।
దలఁడపెనీకునేతచనునాపలుకుల్వినవేనిహానియా॥ ౭౭॥

కం॥ అననేనికినీకేయగు । ననిమహిషుఁడువలికెఁదొలఁగెనజుఁడజమడవిన్।
బెనుబులికిఁజిక్కకెడగలి । గినవడువుననెవఁడుగఱటికెంగఱవునెటిన్॥ ౭౮॥

సీ॥ పాంచజన్యధ్వనిబహుళగర్జనముగాశార్ఙ్గమింద్రధనుస్సుచందమొంద।
వివిధశరౌఘంబువితతవర్షంబుగానందకాసితటిత్ప్రభందనరఁగ।
సరవిసుదర్శనచక్రంబుశతకోటిగాఁగఁగౌమోదకీగదసపక్షు।
భూధరవరముగాభుజగారిఝంఝానిలమ్ముగానెమ్మెనుగ్రొమ్మొగిలుగ।
జయజయధ్వానులగుసురల్చాతకములు । గాఁగరక్షగపరాగంబుగడునడంగ।
ఋషులకృషికులువినుతింపనింపుమీఱ । వచ్చెనారాయణుఁడుజడివడియనంగ॥

సీ॥ పచ్చియాకులపాత్రిఁగ్రుచ్చినట్లుగఁబడె బాణవిద్ధపలాశపంక్తినలఁగఁ
గానుగొట్టిన చింతకాయలవలెఁదోఁచెఁ గదఁజదిసినవిరక్కసులయొడళు
లడిదంబునందెగినవియసురాంగముల్పనసకాయలకూరలనస్ఫురించె
నుడివాలు వేఁడిమిసోఁకినసోఁకులకాయముల్గుమ్మువంకాయలుగను
గాంచఁగనుపట్టెభూతముల్గాంచెఁదుష్టి । భావిమహిషాసురాజినుపర్వమునకు
నంకురారోపణంబననంగుమీఱె । దైత్యరిపునిదిప్రథమయుద్ధంబిటువలె॥ ౮౦॥

కం॥ నారాయణప్రయుక్తో । దారపృషత్కోగ్రతమప్రదాకుగ్రస్త।
స్ఫారాసురభేకానును । ఘోరంబయ్యెన్రణంబుగువలయమద్రువన్॥ ౮౧॥

కం॥ హరిశరవర్షమునకుఁగా । సరాసురుఁడుగొండగనయిజానెందెందై।
త్యరిపుఁడుగౌమోదకిచే । వెరవరియైయడిచెవానివెనువలపగులన్॥ ౮౨॥

కం॥ దానంగొండొకతడవల । దానవుఁడుస్సొమ్మసిల్లితగఁదెప్పిఱిలెన్।
మ్రానుపడఁబైనడంగియు । మానకమండెదుడవాగ్నిమాడ్కింగడిమిన్॥ ౮౩।

కం॥ పరిఘముననడిచెమహిషా । సురుఁడురువడిగరుడగమనుసొమ్మసిలెన్శ్రీ।
హరియతనిఁగొనుచుఁబఱచెన్ । గరుడుఁడసురలార్వసురలుగడువెఱఁబఱవన్॥

కం॥ దనుజారియెట్టకేలకుఁ । గనెనుదెలివినాహుతులిడఁగ్రమముగజ్వాలా।
ఘనమగుహోమాగ్నియనం । గనుపచ్చెంజక్రమేఁగెఁగాసరునిపయిన్॥ ౮౫॥

కం॥ దానినిసరకుగొనకవాఁ । డానారాయణునహరిపునహహాపొడిచెన్।
బూనికఁగొమ్ములఁజిమ్మెన్ । గానఁగరారైరివాహుగనిరిస్వపదమున్॥ ౮౬॥

శా॥ రుద్రుండంతటదుంతరక్కసునిపైఁగ్రోధంబునన్శూలమున్।
ముద్రించెంబలువాఁడివాఁడిదియెనీముఖ్యాయుధంబంచుగ।
ర్వోద్రేకంబునఁగేఁకవేసికనునాయుగ్రాయుధంబంచునా।
రుద్రున్మ్రదితుఁజేసెశృంగయుగళిన్రోసంబువాసింగనన్॥ ౮౭॥

కం॥ రుద్రుండుశూలపుంద్రుని । హద్రిఁద్రిశూలధరుఁడగుటమహితుండయ్యెన్।
ఛిద్రోర్ధ్వపుంద్రుపోలిక । నద్రిసదృశుఁడెసఁగెశృంగియమ్మహిషుఁడటన్॥ ౮౮॥

శా॥ జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలకునశ్వద్విట్టుపట్టైజయో।
దగ్రుండైకనకాద్రిశృంగకలనందర్పించినైచున్నదా।
త్యుగ్రుండైసురమానులంగొరిజలంద్రొక్కున్స్వపుచ్ఛంబురా।
జ్యాగ్రార్చ్యంబగురాజదండముధ్వజంబైయుండఁదీండ్రిల్లఁగన్॥ ౮౯॥

ఉ॥ అంతసురల్మనుల్భయమునందిమమున్వెసఁబ్రోవుమంచున।
త్యంతసుభక్తిమార్తికనినక్కఱమిక్కిలివేఁడిరాతఁడుం।
జింతిలిదీక్షితుండఁగదచేయఁగనేమగుఁజెప్పఁడన్నన।
ప్పొంతనెయొప్పుచున్నమునిపుంగవుఁడిట్లనెఁగౌశికుండొగిన్॥ ౯౦॥

కం॥ ఎంతటి కోనికినైనన్ । మంత్రిరిగావలయునదన మది వెలయఁగదు।
ద్ధాంతదవాగ్నికినైనన్ । గాంతారముఁగాల్పఁగాలి గావలయుఁగదా॥ ౯౧॥

కం॥ కంతుకృతాంతాంతకునికిఁ । బంతమునం ద్రిపురదహనవర కార్యమునన్।
సంతనఁబితామహుండుని । యంతగదా నేను నీకు నగుదునటులిటన్॥ ౯౨॥

ఉ॥ ఈవు సురక్షితుండవయి తేకపచంబుననింతవట్టుఁద।
ద్దేవిభజింపు ప్రోచునది దేవమునిప్రచయంబులీలమై।
నీవిబుధారులందునుము నేటికి జాగన నాతఁడాతటన్।
భావమునందలంచె నుశుభంబుగఁగాళికనల్లియా మెయున్॥ ౯౩॥

ఉ॥ దేవతలెల్లమాత్తికను దీక్షితభావముఁగాంచియాసలే।
దీవరవర్ణి వల్లననియెంతయుపంతను బొందిపోయిరా।
నీవియె సంగకున్న నవనీశునిఁబాయ రెయాశ్రితుల్ధన।
శ్రీవిలసిల్ల దేనిగృహిచేరువనుందు రెయెందుబందుగుల్॥ ౯౪॥

కం॥ ద్రుహిణహరిహరులతోనా । త్మహానివినిచిరలమహిషుదౌరాత్మ్యమువా।
రహితుఁడెగటార్పనుపమును । సహితముఁగోరిర పుడఝుఁడు సదయతననియెన్

కం॥ మీబన్నముమాతోడన్ । లేబరమున నాడుటరయలీలయకాదే।
బాబులువినుండుమద్దెల । తోఁబోరోల్మా అయిడుటగఁదోఁచెడునకటా ౯౬॥

కం॥ మేమేవానికిలోఁబడి । నామంటమీరనగనెంతనలిఁదలుపులనే।
వేమఱుభ్రమింగెడువానికి । నేమంటయప్పడములకటుయేమగువగవన్॥ ౯౭॥

కం॥ పురుషులకవధ్యుఁడగువాఁ । డురుతరబలుఁడెవఁడువానిసూర్వఁగలఁడెటన్।
పరమట్లునేనయిచ్చితి । హరుఁడువృకునకున్వరమిడినట్టిదియయ్యెన్॥ ౯౮॥

కం॥ అరయఁగనరిదిగఁగలదొక । వెరవయ్యసురుండుసచ్చువెలఁదుకచేతన్।
శరణముమనకదియిపుడన । వరవర్ణిని లేదువలఁతివానింగూల్పన్॥ ౯౯॥

కం॥ కావలయు నేనియందఱు । దేవతలాత్మీయదివ్యతేజశ్శక్తుల్।
గావించిన నొకటిగనది । దేవిగనౌ నామెచేతఁదెగువాఁడెటులేన్॥ ౧౦౦॥

కం॥ అనిపలికె సురజ్యేష్ఠుం । డనిమిషులటబ్రహ్మవిష్ణుహరముఖ్యులుశ్రీ।
జననిఁబరాశక్తినినా । త్మనాత్మతేజోమయినిటుదలఁచిరిభక్తిన్॥ ౧౦౧॥

పరదేవతా స్తుతి.

సీ॥ శ్రీమాతయగ్రపూజితవు విశ్వంబునుగన్నతల్లివినీవుగదయిదె నతి।
శ్రీమాతవిశ్వవిభూతిమైమింపుశ్రీశక్తివి విశ్వముననెటనిదియెజోత।
శ్రీమాతవిశ్వేశ్వరివిగాఘననునీపు శ్రీమతివాదువు చెందుమ్రొక్కు।
శ్రీమాతతెలిపెదుజీవదేవైక్యంబుఁజిన్ముద్రవైనమస్కృతిఁగొనుమిదె।
శ్రీకరాక్షరమాతృక శ్రీపదాంబ । శ్రీప్రణవరూపతనుమధ్య శ్రీకిమాత।
శ్రీవిమాతవు బిల్వాంబవీవ కావ । శ్రీనిమాతబ్రోహరిదెచేకొనుమము॥ ౧౦౨॥

సీ॥ ఆత్మయనంబ్రహ్మమగు జీవుఁడగుఁబ్రకృతిమతియుఁదనువవుఁదెలుపదీని।
నాత్మపర్యాయమైయమరిపంచాక్షరమైయొప్పతనుమధ్యమాభిధాన।
మోమననుమనాఁగనెగిఁబంచమాత్రబీజాక్షరమననీకెయర్థమవును।
దనువునుమనముప్రధానంబు జీవుండుబ్రహ్మంబునీవనీవంటెదన్య।
మొండెఱుంగము మేము దానుండె నేని । మాకెఱింగింపుము శ్లైనమమ్మునీవ।
ప్రోవ్వవలయునీబిడ్డలముగదయాత్మ । మాతతనుమధ్యమాదేవిప్రీతిరావె॥ ౧౦౩॥

సీ॥ పరికింపసగుణమాబ్రహ్మంబవీవసృష్టిస్థితిసంహారసిద్ధికీవ।
మూలమాప్రకృతివైపోలుటమూలప్రకృతియనఁబరఁగెదువితతమహిమ।
గుణగణగుణమనస్సికోదండపంచతన్మాత్రసాయకకామమహితపాశ।
క్రోధాంకుశోజ్జ్వలక్షోణ్యాయితాంగశతాంగపంచేంద్రియహయసుబుద్ధి।
సారథీచిద్ధ్వజాయహంకారరూప । యద్వయాత్మికతనుమధ్యయాత్మభక్త।
రక్షణక్షణమమునేలురావెవేగ । శృంగిరక్కసుఁజక్కాడుచెలఁగువిజయ॥ ౧౦౪॥

కం॥ దాసావయమనుచమ్మా । గానిల్లితి మేముదితిజకాసరునసనీ।
వానిదెలియఁదనుమధ్యా । యూసోఁకుంగూల్పుదాస్యమూర్పుముమాకుఁ॥ ౧౦౫॥

కం॥ గాయత్రీసావిత్రీ । ధ్యేయావ్యాహృతిసరస్వతీతనుమధ్యా।
గేయదయాకలితాలలి । తాయేలరావెనీదుదాసులమమ్ముఁ ౧౦౬॥

కం॥ చేతస్సితాంబుజస్థిత । ప్రాతస్సూర్యప్రకాశపాశాంకుశహా।
స్తాతనుమధ్యావరదా । భీతికరామ్రొక్కెదమువేవేరావే॥ ౧౦౭॥

మహిషాసురమర్దిన్యవతారము.

ప్రభాత॥ అనిసురలందఱు-నాత్మశక్తివేఁడం । గనుజనియించెను-కండొకండుగాఁగఁ।
వనజభవాదుల-వల్లఁదేజముల్దా । మెనసెనుకొండుగ-నెల్లబ్రహ్మహాఁగా॥ ౧౦౮॥

సీ॥ బ్రహ్మముఖప్రభవప్రభపాదద్వయంబుగా నాభిపర్యంతమగుచు।
విష్ణుహృదయజన్యవిద్యుతియష్టాదశభుజోత్కరంబుగాశుభదమగుచు।
రుద్రశిఖోద్భూతభద్రతేజంబుత్తమాంగంబుగా నాగళాంతమగుచు।
నాత్మసారముజ్యోతియాపాదమస్తకవ్యాప్తముగానఖండాత్మమగుచుఁ।
గాలకాంతిజములుగాఁగఁగేశంబులు । సాంధ్యములుగబొమలుజాతవేద।
జాతములుగఁద్ర్యక్షులాతతశ్రీదశో । భోద్భవంబుగాఁగనెనరనాస॥ ౧౦౯॥

సీ॥ కౌమారతేజోజమైమించనుత్తరోష్ఠమధరోష్ఠమరుణచ్ఛవిగనుద్విజ।
ములుగఁబ్రాజాపత్యభూరిద్యుతిరసోత్థశక్తియెరసనగాశ్రవణములుగ।
సామీరియాశక్తిసౌమ్యతేజస్స్ఫూర్తిస్తనయుగంబుగనైంద్రశక్తిమధ్య।
ముగనూరుజంఘలుమొగివారుణద్యుతిభామతేజమునితంబంబుగాఁగ।
వాసవశ్రీకరాంగుళివైభవముగ । నర్కరోచిపాదాంగుళులైయశేష।
దేవతేజంబులొక్కటఁదేజరిల్ల । నంగనగనైయెసంగెఁబూజ్యసతిగాద॥ ౧౧౦॥

కాంతి॥ ఆదిన్సుధఁ గాంచిన - యట్టులెయ । ఫ్లాదేవినిఁ గాంచిరి - హర్షముతో।
నా దేవత లెల్లను - నాప్రణుతుల్ । శ్రీదేవినిఁ గొల్చినఁ - జెందరె శ్రీన్ ॥ ౧౧౧॥

ప్రమితాక్షర॥ హరివల్కె - దేవతలు - సాదరులై । వరశక్తికిమెఱను - వస్త్రవిభూ।
లనిండుస్వాయుధజ - శస్త్రతతిన్ । వెరవారనీవిఁగద - వేపనుతా॥ ౧౧౨॥

క్షితివృత్తము॥ అ । న । వి । ని ॥ ౧౧౩॥

మానిని॥ చేలములిచ్చెను క్షీరసముద్రుఁడు - చెల్వగు సొమ్ములఁ ద్వష్ట మహా।
మాలిక నావరుణుండు ధనేశుఁడు - మద్యపుఁ గోరహిమాద్రి హరిన్ ।
శూలము శూలియుఁ జక్రముఁ జక్రియుఁ - జొప్పడ బ్రహ్మ కమండలువున్ ।
గాలుఁడు దండముఁ గైదువఁ బల్కను - గంధవహుండిషుకార్ముకముల్ ॥ ౧౧౪॥

కవిరాజవిరాజిత॥ ఒసఁగెను వజ్రము వజ్రిహుతాశనుఁ - డుగ్రశతఘ్నని శక్తిఁ బ్రచే।
తసుఁడు స్వపాశము శంఖముఁ ద్వష్టగ - దంబరశుంధ్వజమయ్యనిలుం।
డసదృశమాప్రభలొప్పఁ బ్రభాకరుఁ - డగ్ని ప్రహేతుల నన్నెలమే।
లసముప సంగన నెమ్మది స్వాశ్రితు - లందల దేవియె సంగెఁగడున్ ॥ ౧౧౫॥

కం॥ మహిషాసురమర్దినియన । మహితవు గమ్యను చుదివిజమహిజులు దేవిన్।
బహుభంగులఁ బ్రార్థించిరి । మహిళయు మైకొనియెఁ బబలె మహామద్భుతమై॥ ౧౧౬॥

కం॥ జయజయయని రాజేజేల్ । జయజయయని రఖిలమునులు సకలమనుజులున్।
జయజయయని రందువలన । జయజయయని మొరనెఁబుడమిచదలు న్దెసలున్ ॥

కం॥ వినియలరిమహోత్సాహముఁ । గనెను మహాశక్తి దైత్యకాసరుఁడునిదాఁ।
దనగెలుపుఁ దెలుపు సకినం । బనితుదఁగడ తెలియవలయు నయ్యెడు ఫలమున్ ॥౧౧౮॥

శా॥ వీతెంచెంబర దేవతాట్టహసనత్స్వైకారవంబూర్జిత।
స్ఫీతాశ్వాయితసింహగర్జనము దాసీభూతసర్వామరో।
ద్భూతస్ఫూర్జితమైమహాప్రళయసంభూతాఖిలాంభోధిజీ।
మూతవ్రాతమహాబలధ్వనిబలంబున్మించు చున్మించుచున్ ॥ ౧౧౯॥

మ॥ కనియెంగాసర రాక్షసేంద్రుఁ డెదుటం గాంచంగ లేకెట్టకే।
నినకోటిద్యుతి నాదటన్మకుటసంఘృష్టాభ్రఁ బాదాంచితా।
వనినష్టాదశ బాహుసంవలితదిగ్వ్యాప్తజ్గకత్యాతనిం।
హనిషణ్ణన్నిశితేషువర్షణను దేజోఽక్షీణఁ ద్య్రక్షీక్షణన్ ॥ ౧౨౦॥

కం॥ కనితన సేనాపతులం । బనివడి పురికొల్పెఁ బోరఁ బంతముమీఱం।
గనువారు మిడుత లెరగలిఁ । గనుకనిఁ బడునట్లు దేవిఁ గని చెనకిరొగిన్ ॥ ౧౨౧॥

సీ॥ చచ్చెఁ దొల్తొ లను జక్షురుండను వాఁడు మహిష చక్షుస్ప్రాయుఁ దహి సముండు।
తెగెనంతటను మహాధీరుండు వాహరి జిహ్వాయితుండను రాహ్వయుండు।
కూలెఁ బిమ్మట నుదగ్రుండు గరాఖుండు దుంతరక్కను కొమ్ము దోయి కెనసఁ।
గాలంబుచే నెచాష్కలుఁడు దామ్రుఁడు దున్న రాకాసి పీనుల యాకృతిగను।

మడిసెనంధకుండుమహిషునిబుద్ధినాఁ । గెడసెనుగ్రముఖుఁడుచెడఁగసోరు।
దుదిమహాహనుండుదోరెదుర్ధ్మానువన । మణిత్రినేత్రుఁడాకెమదము కెనన॥ ౧౨౨॥

సీ॥ చెల్లెబిడాలుండుపిల్లలఁగొఱికిన పాపాతిశయముకోపైఁ బొసంగ।
బిద్దెనుదుర్ధరుఁడుద్ధవడింబెఱసొమ్ముదోఁచినమహాఘమ్మెసంగ।
నీల్గెదుర్ముఖరుండునిర్జరమునివిబుధులనుదూషించినదోషమెచ్చ।
పెద్దనిద్దురవోయెగ్రద్ధఱికాలుఁడాఖీలహింస్రతఁగలుషాళిహెచ్చ।
రూపఱియెనుగ్రదర్శనుఁడాఁపరాని । దర్పమునసాధులకతిసాధ్వసము సేసి।
సమసెననిలోముఁడమరులయములనరులఁ। దాఁకినొప్పించిననికృష్టదోష్యమునను॥

మ॥ తెగటాఱెందరువాతసర్పభుజుఁడుందేవాంతకుండున్మహా।
కుగుణుండైనఘసోదరుండుగడునిక్కంజెండశౌర్యుండుగ్రసు।
క్కగదాచక్రకృపాణశూలములచేశిక్షించివాహరించి।
త్తగతిన్మానసరీతిబుద్ధిక్రియసాధ్యక్రియావైఖరిన్॥ ౧౨౪॥

మ॥ చతురంగంబులు సేనలొక్కమొగినాశక్తిన్వెసంగప్పినా।
హుతులగ్నింబలెభస్మసాత్కృతములై యుక్కెడెనక్కాసరే।
ట్చతురంగ్రుద్ధిగెనాఁగఁదోఁకయనఁజంచత్కతుదంపంబొగిన్।
క్షితివాలెంగొఱమూలితుత్తునియలై శేషించెవాఁడొక్కఁడే॥ ౧౨౫॥

దేవీ మహిషాసుర ద్వంద్వ యుద్ధము.

సీ॥ అంజనాచలనిభంబైనమేనజగవశార్జ్గశరాసనసమములైన।
కొమ్ములుహుతవహకుండతుల్యంబులౌకన్నులుమందరకందరముల।
కెనయైనముకుబొక్కలెక్కఁగామూడులనెమరిడుచండఝనమరులువెఱ।
బర్హిర్ముఖతఁగోరబలుబులుమేనిపఱుంకారభైరవమగుసోరుదనర।
బాల్యయౌవనకౌమారవార్ధకదశ । లనఁగఁబరువంబుగలిమియునాధిపత్య।
మజ్ఞతయునననలుగాళ్లనమరగొరిజ । లష్టభోగాశలుగనుమాయగనుదోఁక॥ ౧౨౬॥

కం॥ మహిషుఁడునిజరూపముతో । మహిఁవ్రచ్చుచుముందుగాళ్లమహితుంగాలున్।
వహియింపకేచిత్రోచిన । మహిషంబనదేవితోడమఱియిట్లనియెన్॥ ౧౨౭॥

చ॥ తలఁచినఁజిత్తవిభ్రమముదార్కొనఁగాంచినఁగంటివేదురా।
నెలమినిదాఁకమైగరఁగునింతియకాదెపిశాచిభీరువుం।
బలువడిసోఁకువీఁకఁగనుమాంత్రికతాంత్రికశక్తియుక్తుల।
న్వొలువడదారధీరులవనిన్స్మరియింతురెయింతిఁగాంతురే॥ ౧౨౮॥

ఉ॥ శూరుఁడుసాటిగానబలఁజూచునెచూచునెపోరనారినిన్।
బూరికినుద్దియంచుఁదనబుద్ధిఁదలంచుఁద్యజించుబోటికిన్।
పౌరుషమబ్బునెట్లురతిఁబ్రబ్బెదునేమొతొలంగుమంగనా।
యీరజనీచరేశుఁడుసహింపఁడుదొయ్యలితోడికయ్యమున్॥ ౧౨౯॥

ఉ॥ నారమవల్కె నల్క మెయి నాకు రుచించెఁ ద్వదంత్యవాక్యమే।
నేరమిపచ్చి తిందు నను మనిన్న సురాధమ ప్రచ్ఛదంద్వదీ।
యారుచిరోరుచర్మ మెమదం చిత భేరికి వేయుదుం జుమీ।
యారక కాలు తేలఅ చెదు గ్రరణంబున నిల్వు పాఅకర్॥ ౧౩౦॥

ఉ॥ పాటిన నేమి పాశమున బద్ధునిఁ జేసెద నిన్నుఁ గ్రన్న నన్।
దూటిన నార సాతలముఁ దోఁచ నెయీ డ్చెద నంకుశంబునన్।
మాటిమసంగు భంగి నిను భ్రమందఁ గఁ జేయుదు శూలపాణినై।
యాఅడి యాఅఁ బోరుమఱి యందు మదీయపదారవిందమున్॥ ౧౩౧॥

చ॥ అనన గు మేలు మేలనుచు నా మహిషుండడరెంగడున్వడిన్।
ఘనుఁడనుఁ గప్ప చొప్పనన ఖర్వము గర్వము గండు గుండనం।
గను బెను సింగముం గనలి గ్రక్కున నుక్కన శ్వేడతోడఁ జి।
ప్పన నెక చెంగఁబై కుటికి పొల్పఅముంగలి కాళ్ల గోళ్లచేన్॥ ౧౩౨॥

ఉ॥ వేచ అవన్వడిం గొలుక వేఁడిగఁ బొంగెడు క్రొత్త నెత్తుటిన్।
వాచవి గ్రాలఁ గ్రోలఁ గను వాఁడొగిఁ గొమ్ములఁ గుమ్మి చిమ్మినన్।
బీఁచమడంగి సింగమది బెల్కుటిదవ్వులవాలె నవ్వడిన్।
ఖేచరవంద్య యా సతి మొగింగురిసెం బొరి శస్త్రివర్షమున్॥ ౧౩౩॥

చ॥ నిశితవిషాణకోటులను నింగిని శైలచయంబు నేలగాఁ।
గుసృతిఖురప్రహారములఁ దోఁచిన ఝాత్కరమాకసంబుగం।
బొసఁగఁగఁ జేసి నిశ్శ్వసనఫూత్కృతిచేతఁ గలంచి సంద్రముల్।
పసర వురక్క సుండె సఁగె వాలము గాలు నికోలఁ బోలఁ గాన్॥ ౧౩౪॥

ఉ॥ కొండలపిండుఁ బిండిగను గొబ్బున నబ్బురమబ్బఁ జేసెన।
చ్చండిక వజ్రపాణియయి త్మెఁ గడు గట్టిగనుండఁ జేసెను।
ద్దండతవర్షణాస్త్రమునఁ దావరుణాస్త్రముచేతఁ గాచెన।
కాండఘులన్ స్వపాశమునఁ గట్టెను గా సరుమీ సరంబఅన్॥ ౧౩౫॥

సీ॥ కులపర్వతోత్తుంగగురుశృంగములవ లెగబ్బి గుబ్బలు మస్తకమునఁ దనర।
మిడిగ్రుడ్లు మించులై మించఁ గాఁ దొండంబు కాలదండము వోలెఁ గ్రాలఁ జాల।
ద్వైతసిద్ధాంతంబుఁ దగఁ బ్రకటించు నాఁ గొమ్ములు బలు భిదురమ్ములు గను।
బుప్కారశీకర పుంజంబు జడిగాఁ గమధధార లేఱులై మహినిఁ బఅవ।
ఘూంకృతులు గాఁగను జుములు గెరలినడచు । నడలనడలంగఁ బుడమియు నెడలు డిగిన।
మొగిలనఁగఁ బెను సడగొండ పగిదిఁ జెండ । సైరిభాసురుఁడ పుడుగజము గనడరె॥

మ॥ మును బంచాస్యుని పేఁకఁ దాఁకిన ద్విపంబో నాఁగ నాగారు సోఁ।
కను బంచాస్యరథన్గ డున్వడి మహాక్రోధంబునం దాఁకెను।
న్మైను జిమ్మెం దనదంతకుంతములబల్మిం బెండ ఖండన్మదం।
బునఁ బెన్రామ్మెఁ గనుబోలెఁ బట్టి కడిమిం బోఁద్రోచె నా చండియున్॥ ౧౩౬॥

కం॥ పరశుప్రహారములన । క్కరికరరదనములనతికెఘునశాఖలనాన్ ।
హరిపారణనేనెనుద । ద్వరమస్త్రిప్క-మునసురలఁదారకములిలన్ ॥ ౧౩౮॥

శా॥ శౌర్యావార్యముఁజొటఫీట్కృతులుశశ్వచ్చామరశ్రీఁగనన్ ।
భూర్యుద్ధూతసుకేసరప్రతతియొప్పుంగోటలుంగోళ్లాగిం।
గార్యస్థత్వముఁగాంచఁగేతుతయుఁదోఁకన్నెక్కొనంజక్కఁగా।
హార్యద్యుక్కృతిఁదాల్చెనాక్షణమరక్షోఽధ్యక్షుఁడక్షీణతన్ ॥ ౧౩౯॥

భుజంగ॥ సటారుఙ్నాటముల్నిక్క-శంబోగ్రదంష్ట్రల్ । స్ఫుటంబుల్గగర్జిల్లు-చున్విచ్చగోళ్లన్ ।
బటుక్రోధమాపంచ - వక్త్రంబు వేగన్ । దిటంబొప్పలంఘించె - దేవింగ్రసింపన్ ॥

ఉ-వ॥ అపర్ణయాత్మాఖ్యస - హార్థముంగా । నుపేంద్రవజ్రంబన - నొప్పకత్తిన్ ।
వ్యపేతశీర్షుండుగ - వానిఁజేసెన్ । క్షుపాచరాధ్యక్షుని - నైంహదేహున్ ॥ ౧౪౧॥

ఉ॥ వాఁడయిమానవుండుగభవానిదిదక్షిణబాహువాడనీ।
కోడకకొట్టెఁబెన్గదమహోబ్ధతివజ్రమిదంచుజన్నిదం।
బీడగ్రహింపుమంచుననినేనెనువామభుజంబుడీల్పడం।
బీడజనింపనామెనురఁబ్రీతినిఁగ్రోలిశ్రమంబణంబొరిన్ ॥ ౧౪౨॥

ఉ॥ ఘోరపలాశినేనెనసిఁగ్రూరతదక్షిణవామభాగవి।
స్ఫారములైనజందెములచాడ్పునఁజెండికరెండుప్రేట్లువే।
యారయనయ్యెఁగాపదిగనయ్యవియొయ్యనవ్యాసపీఠసా।
కారముఁగాంచెరెండెనయఁగంబదియాననిరౌరరోమకుల్ ॥ ౧౪౩॥

చ॥ వివిధవిశేషవేషములవేడుకఁగైకొనిపిమ్మటన్నిజ।
మ్మవుతొలిరూపునొందుఘనుఁడైననటుండనవాలులాయదా।
నవుఁడటువెన్కఁగిన్కనుఘనద్యుతిమించుచుమించుదున్నపో।
తవుచనుడంకెగర్జగమహోఘనశక్తినిఁదాఁకెపేఁకతోన్ ॥ ౧౪౪॥

పథ్యాకందము॥ పలికెనుమమహిషుతోడన్ । నిలునిలుమొక్కింతవడవు-నేనిపుడే।
బలుదమిఁద్రావెదమధువున్ । వలసినఁబులుమేయుమపల-బవరమువున్ ॥

ముఖచపలాకందము॥ అనికలుపలుమాటానెం । గనుంగవంగెంపు-గడలుకొనన్ ।
గనవీరపాణమాఁగా । ఘనశౌర్యోత్సాహతరువుఁ-గడుఁబెంపన్ ॥

విపులాకందము॥ పరమేశ్వరియటుకాదం । బరినాస్వాదించిపొలిచె-బవరమునన్ ।
దురగాధ్వరమునహుతతతిఁ । బరితృప్తుండైనమహిత-పహ్నివలెన్ ॥ ౧౪౭॥

చ॥ పలికెనువాఁడుచూడుననువజ్రశరీరుఁడమిత్త్రిమిత్త్రినై।
పొలయుదుసర్వలోకములఁబ్రోచెదనేనసృజింతుసర్వమున్ ।
నిలువఁగలేరునాయెదురనిర్జరులున్సురవైరులున్నరుల్ ।
గొలిచెదరెప్పుడున్నబలకోరెదుగెల్వఁగనీకుశక్యమే॥ ౧౪౮॥

ఉ॥ భీరువవీవుమధ్యమును వేమఱుఁద్రావితివంతె కాకక్రో।
ధోరువ్రదాకుహారవయిత్రోక్కుటరాక్షసరాజనైననా।
చేరహిఁజిక్కుత్రౌనబలచెప్పెడిదేమిఁగమల్లుగల్లునిం।
పారఁగఁగ్రోలెఁదేలడిచెనాదటుపయ్యము మొత్తెనాఁదగెన్॥ ౧౪౯॥

చ॥ అనవినిలోకమాతయసురాధమ ప్రేలెదవేలనీబలం।
బునుజలముంబ్రభుత్వమును బొల్పుఱుమానినఁగన్నుజ్ఞానముం।
గనవుస్మరింపవెన్నఁడునుగట్టడివైనను నాత్మశక్తినీ।
కనెదవు నెట్లుసద్గతియగున్ ౘ్రతిమృత్యువనాదునీకిటన్॥ ౧౫౦॥

ఉ॥ మత్తుఁడెఱుంగఁడీశమహిమంబు స్వశక్తినె సర్వమానటం।
చ ల్తైఱఁగేనిజంబయిననంతము లేకమనంగరాదెని।
త్యోత్తమవృత్తినెల్లపుడు నొక్కతెఱంగుననుండరాదె చా।
వెత్తటినైన నానగుటనీశ్వరుభక్తిభజింపనింపగున్॥ ౧౫౧॥

శా॥ నానాదైత్యుఁడుతెర్లునూనెపయిఁజిన్కన్నీరు వేభగ్గనం।
గానత్యంతముమంటమండునటులాజ్ఞానాంబతోనిట్లనెన్।
నేనేయీశుఁడనాకు నీశుఁడొకఁడున్నే నన్ను బోధించెదే।
యానంచమ్మనుగుమ్మమష్టమతికోయ్యందెల్పఁగీడాఁగదా॥ ౧౫౨॥

శా॥ బంధించెంబసిమోహపాశమునన్నైప్వనెక్కత్రొక్కన్వడిన్।
సంధించెంగడుఁగాలశూలమమయశ్వ ద్వేషిద్వేషమ్ము న్ప్రు।
క్సింధుంగ్రక్కుచుఁదన్నుకొంచునసిఁగాన్ ఛిన్నంబుశీర్షంబుసం।
బంధంబర్థముప్రాణమేపనరరూపంబూర్ధ్వకాయంబుగాన్॥ ౧౫౩॥

మహిషాసుర సంహారము.

కం॥ వాలునుబలుకయుఁగొనియ । క్కాళిని నొప్పించెవాఁడుగడుఁదచ్ఛిరముం।
గూలిచెనుడివాఱునసల । కాళికయిడెబలిగనిలకుఁగందమిదిగదా॥ ౧౫౪॥

ప్రభారి॥ మహిషమహాసుర - మస్తకంబుపైనా । మహిధరపుత్రిక - మానుగానటించెన్।
మిహిరుఁడుప్రాగ్గిరి-మీఁదశృంగయుగ్మ । ప్రహితసుమధ్యమ-రంగమందుఁబోలెన్॥

ప్రమితాక్షర॥ పరమొత్తైనత్తటినిఁ - దానుమయా । దరమత్తసత్తములు - దార్కొనిరా।
దరమొత్తిపాటిరొగిఁ - దారసురల్ । దరమెంచనేఁదరమె - తన్మహిమల్॥

కవిరాజ॥ జయజయయంచును వేలుపులాడిరి - సజ్జయరూర్యరవాన్వితులై।
జయజయయంచునునచ్చరలాడిరి - సక్కనుమాంజలిమంజులలై।
జయజయయంచుమునుల్నుతియించిరి - సారతమశ్రుతివాగ్యుతులై।
జయజయయంచుభజించిరియార్యులు - సైరిభమర్దనిసార్థకులై॥ ౧౫౫॥

సీ॥ నీయుత్తమాంగంబునీయైక్యమోంకృతినీవరాంఘ్రుల్తుజీన దేవభావ।
ములనహమ్మనుచునుభజములునీయవినీపేరుజయయని నెమ్మిఁదెలుపు।

మహిషమౌనజ్ఞానమతి దానిఁదెగఁద్రొక్కితమ్మజ్ఞానస్వరూపమ్మవవుచు।
శూలచక్రమ్ములసౌరిదినొంకృతితత్త్వమనినసియనితెల్పిరాత్మశక్తి।
మాతయో మహిషాసురమర్దినియమ । నీకునెవరెనగురుమూర్తినీవెకాక।
నీవెయీసర్వమఖిలంబునీవెబ్రహ్మ । మవుపరాశక్తినీకునమస్కృతులివె॥ ౧౫౮॥

మహిషాసురమర్దనీ కంద నవరత్నహారము.

౧. ఓమనెమాయననమయము । నామటేఁయనుహ్రీమనఁగనునలుపలరెడపి।
వామహిషాసురమర్దిని । శ్రీమారానీకునరులు నే నెదముశివా॥ ౧౫౯॥

౨. నరసురమునినికరభయం । కరునిన్మహిషాసురునినిగడతేర్చిమముం।
గఁణనుగాపాడెదికం । కరులమునీకేమునతులఁగావించుముమా॥ ౧౬౦॥

౩. మోదమ్మజ్ఞానముమానస । మాదటఁబ్రాణంబుసన్నమనుకోశములై।
దౌదేవీతనుమధ్యమ । నీధనములుమహిషమర్దనీవివరతుల్॥ ౧౬౧॥

౪. మహానీయాద్యవుమాతా । మహిషాసురశిరముపైనిమహిలసవుదపెూ।
విహితాచారులునిన్నుఁగ । మహిదివిమదిఁగొలువసంద్రమాన్యచరిత్రా॥ ౧౬౨॥

౫. హితవీవెల్లరకగుమవు । మతివగుటన్మహిషదనుజమర్దినిరమాజే।
పతఁగలిగింతువువెంతువు । హృతిఁదుదిబ్రహ్మమునెచేనెదీశ్వరిప్రకృతి॥ ౧౬౩।

౬. షడరులవశ్యులఁజేయుము । షడక్షరాఖ్యప్రపరాంబజననివిమాపక్।
విడకుమముమహిషమర్దిని । కడునిహపరసౌఖ్యములనుగాంతుమునీచేక్॥ ౧౬౪॥

౭. మరిమాతవుగాయత్రివి । సరినీకెటఁగలదుమంత్రసరణినమారుని।
పరదైవతమునవినమే । పరమేశ్వరిమహిషదమనిభావింతుమునిక్॥ ౧౬౫॥

౮. మర్దితమహిషాజ్ఞానవు । దుర్దాంతపుజ్ఞానమయివిదురాహారవుసౌ।
హార్దమనస్కవుభక్తుల । దుర్దశలన్మాన్పవమ్మదుర్గాదేవీ॥ ౧౬౬॥

౯. మానైర్వ్యథిరసచ్చరితము । జన్యాసీయదిదిమహిషజన్యాత్రిజయా।
దైన్యమునుమాన్చనతులక । నన్యజయముసుముసెసఁగునని సేముదల్లీ॥ ౧౬౭॥

కం॥ కందనవరత్నహారము । కందంబవునిద్దిమహిషకండంబవునీ।
కందమవుఁబద్యముబిద్ధ । క్కందాక్షరలత్యమంత్రపముతనుమధ్యా॥ ౧౬౮॥

మాలిని॥ అనివినుతినరుల్నే-యంగనాయంగనాకా।రనుపముశివవిష్ణుబ్రహ్మము త్మరత్త్వం।
బినవిభుమహిభుక్కో-భేదితంబంబరంబం।మనుమటేఁగెనుమించ-త్రోయబంబండుఁబోలెక్॥

కం॥ పరభక్తినినీమహిషా । సురమర్దనివిజయమునుశీలువినఁజదువక్।
బారనెదరభీష్టములనా । పరమేశ్వరిఁగొలువవేఱుపలుకవలయునే॥ ౧౭౦॥

జానుమ త్సంతాపము.

కం॥ మిగిలినమొకరిరువురునే । పగిదినెరక్కసులజములువ్యాఘ్రముబారిక్।
ముగియకతప్పినచాడ్పునఁ । బొగులుచుఁబోయిరిదొరకిదిమునువినిపింపక్॥ ౧౭౧॥

కం॥ విని జానుమండలుండున్ । దనమనమున నిక్కమనుచుఁ దలఁపం దయ్యెన్।
దనమంత్రులనలువురనే । య్యనిమహిషాసురునిముగుదయొకతెచదువుటన్॥ ౧౭౨॥

కం॥ మాయాసిద్ధుండనుదై । తేయుంబనిచెమహిషుఁడటకు స్త్రీజయ్యేఁడెయం।
చాయసురయరసియంతయు । నాయననిజమనియెనుబుమయొగిఁబిడుగయ్యెన్॥

ఆ-వె॥ జానుమంతుఁడధికసంతాపమునఁ బ్రాను । పడియెఁ బ్రానుపడినపగిదిఁ బడియె।
సచివుఁడైననాఁడుజయబుద్ధిదేర్చెను । విహితకృత్యవితతివినుతభణితి॥ ౧౭౪॥

కం॥ గతమునకుపగచుటెంతయు । వితథముగదభావికార్యవితతిఁదడవనా।
గతిమునకుగురువుశుక్రుం । డతనికెవినిపింతమంతనగునదియగుతన్॥ ౧౭౫॥

ఆ-వె॥ వెజ్జువ్యాధిమాన్చునెజ్జయాధినిమాన్చు । వెజ్జుకంటెనెజ్జపెద్దగాఁడె।
యాత్మబుద్ధికంటెనాచార్యబుద్ధిమే । లంచువినమెయరుగనగుమనకన॥ ౧౭౬॥

ఉ॥ అంతదురంతచింతనము రారిజనేసుఁడు జానుమండలుం।
డంతికమాని శాంతమున నక్కజనెక్కొనువాని మానిన।
శ్రాంతతపోమహత్త్వజితసర్వసుపర్వగురుం గురుం గృపా।
త్యంతసురక్షితాఖిలమహాసురచక్రుని శుక్రునింగనెన్॥ ౧౭౭॥

కం॥ కనుఁగొని సాష్టాంగముగాఁ । బ్రణమిం గావించిభూతవార్తల నెల్లన్।
బనిఁబూని పూసగ్రుచ్చిన । యనువుగఁదగవిన్నవించె నతిదైన్యముతోన్॥ ౧౭౮॥

కం॥ అనెఁగవికవియగపడు నే । యినునకును చ్చస్థితి నెగిహీనస్థితి నే।
కనఁబడుఁదులగవికగుఁగా । కినునకగు నెహాత్తికుని నయెంచుముకవిఁగన్॥ ౧౭౯॥

కం॥ నెప్పించితి జంతువులను । నెప్పించితి మానవులను నెంచితమరులన్।
జెప్పఁగనేటికిఁదత్ఫల । మిప్పుడు చొప్పడియెఁదప్పనేకుదువవలెన్॥ ౧౮౦॥

ఆ-వె॥ గొడ్డుసచ్చెమంత్రికుంజరులును నీల్గి । రసురులెల్లఁ బొలిసిరారయాఁడు।
దానిచేతవిధినిఁదప్పింపఁజరమానె । వగపనేలయాలమగునిజంబు॥ ౧౮౧॥

కం॥ గెలిచినని నసిరియగునిట । గెలువకఱీననదియటనగుఁగీర్తియొ సుఖమొ।
కలనఁగను నారతూరుఁడు । హరియొతగరొయగుతమంతకంతకు మేల్గా॥ ౧౮౨॥

కం॥ పుట్టకయెయుండవలయును । బుట్టిననెన్నటికినైనఁ బొలియనవలయున్।
గట్టిఁద్రప్రాణులకిదగుట । నెట్టనమేలందుటందు నెఱితనముగదా॥ ౧౮౩॥

కం॥ ప్రాణాయామంబున నేన్ । బ్రాణిభయదమైనయట్టి రణమున నేనిన్।
బ్రాణత్యాగము బాగగుఁ । బ్రాణము వదలుటితరగతి నరకమది గాదే॥ ౧౮౪॥

కం॥ మాయాత్మభవుఁడనంగా । శ్రీయుతుఁడన సర్వజగదజేయుఁడనంగా।
గేయుండవైతి పుత్ర । శ్రీయుతుఁడవునైతి వేమి చెందెదవిందున్॥ ౧౮౫॥

కం॥ నాజానుమండలుం డెవు । డాజికి నుత్సాహమొందునట్టిఁడుగానన్।
సుమనసు సునీతిసీనా । కుమారు సుకుమారు బాలుఁగొను మేలుదయన్॥ ౧౮౬॥

కం॥ అనియొప్పగించి విగుసుచు । దొక్కనివచ్చినగరునకుఁబోచ్చికొండబసురలన్।
మునిపన్నముఁ గొలుపుచుఁ జనుమఁ । బనిచెనువారేగిరండు వచ్చినవారల్॥ ౧౮౮॥

కం॥ చేలుమెయిగి విరసుదారి ను । జాలిగలుగఁబలికేము చనిలిమిమునుముల్।
వ్రాలినచున వారలుపప । బిలంబడుమిదుతలవలెఁ గెడసిరరిదిగన్॥ ౧౮౯॥

కం॥ కనగాథేయాక్రమమునుగఁ । బెనుమంగళముండ సురలు పేలాలగుచుం।
గనుపట్టెపరేమన్నను । మునుముల్ ఘటగటలనెట్టఁగి పోకపనుకన్నై॥ ౧౯౦॥

కం॥ సురలనరుదెంచి నారము । గొరగారి విన్నవింపఁదోఁచిన వెల్లం।
బరిపంపఁగ మార్త్రకముని । సరియగుఁగపిలుని కసురులు సాగరులగుటన్॥ ౧౯౧॥

ఉ॥ అనభ్రుకుటీపటీచరమహోగ్రహావిగ్రహుండై కడుంగడుం।
గనలుమజానుమండలుఁడు గంటిరెయీయిసు రాఘముగ్రిఘుం।
ఘనుఁడని సన్నుతించె పెదరుగట్టంబట్టులయిట్టులిట్టులే।
లనయము సూదువాఁడిమగఁడ సెకొంకెఁ దొకనుంగొనన్వలెన్॥ ౧౯౨॥

మ॥ అనుచుం బింగను వచ్చి చెచ్చెర నుమాయా నిర్ధుఁడై ర్ధర్యమే।
వినుబట్టన్వినుజానుమండల ప్రభూతఘ్యంబుము క్తర్థివా।
హానులుం గొల్వఁగ జంగమాబ్ధియన రేపిచ్చోఁ చిటికెన్వచ్చునీ।
పెనయంగా వలెఁగుంభసంభవుని సోమేపోర్వనానార్వసా॥ ౧౯౩॥

కం॥ నాథుఁడు మెత్త్రెలనిసం । భావించిన-చింత జానుమంగలుఁడోయీ।
యేపిదుఫునసేనలాడవె । నేవారలు నాయసలుగ నేర్పడి రెటులన్॥ ౧౯౪॥

కం॥ అనఁదుఁడు మాయానిర్ధుం । డనిమెమహారాజ దేవయవధారుమహా।
మునిసూనఁడుమహేశ్వర । మునుజేలయన్ పెఘముకుండమున నుండిపడెన్॥ ౧౯౫॥

సీ॥ నేలనునీటనునింగినిఁజపరేకయే గడునరజము లేదుకోట్లు।
మీఁదనీరులఁగోరి కేతుశంబోందు నాగంబులుంబడు నాల్గుకోట్లు।
పిల్లమొక్కట రేకదుమ సోగలఁబోవునీడి లాశ్వములు ముయ్యేదుకోట్లు।
రంబుబ ంబుఁ జేకొనకదులప్పై నేఁచుకాలరులు నాల్గేళ్లకోట్లు।
నిట్లు వసురంగసైన్యంబు రెన్నఁ గలిగె । నేనయదెయనఁగర మొప్పెనిర్థమహిమ।
మంత్రతంత్రంబులం బుట్టిమనుటఁ బట్టె । దానికెన గాదెకే నేనయేనినిజము॥ ౧౯౬॥

కం॥ కలదొక్కయక్కజంబల । బలమరసైన్యంబులోపబవరము సేయన్।
వెలయుమటిదానినీడలు । బలములగుచు దానిగెలుపవహొమెయొపరిరేఁ॥ ౧౯౭॥

మ॥ హరిగం దార్ధసులపబుండనఁగనొక్కండక్కజంబైనమి।
క్కిలియుక్కందిమహాబలుండనజగద్గేయుండునై చాపరో।
వలసల్పావియు నీటువృష్టఁడనిభృద్భర్మ్యరుకోశానుగుం।
డలనాఁ దత్పురుషుండనంగ విబుధజ్యేష్ఠుండనన్ శ్రేష్ఠుఁడై॥ ౧౯౮॥

శా॥ పుట్టెన్నెట్టన లక్షణజ్ఞుఁడనఁగా భూమ్యంతరిక్షంబులం
బిట్టై పొందఁగ మండుచుండ శిఖినా వెల్గొందు చొక్కంబుగ।
స్పష్టుం జూడన ఘోరుఁడా జగతి సర్వజ్ఞుండు సర్వాయుధుం
డష్టాష్టానరసింహుఁడారయఁగ బంచాస్యుండగున్ శూరతన్॥ ౧౯౯॥

ఉ॥ చారువినీలకుంతలుఁడు చంద్రసదృగ్వదనుండు కైరవా।
దారసులోచనుండు సకలాభరణాఢ్యుఁడు చంద్రహాసశో।
భారమణీయుఁడాకృతిను భావితభావితవామ దేవుఁడా।
శారుడనూనపాశసృణిజ్యాఁగలిగెన్సువిలోచనుండనన్॥ ౨౦౦॥

మ॥ తరువాతం జనియించె నిబ్ముఖబృహద్భానుప్రభాభాసురుం।
డురుచక్రాబ్జకరుండు నీరదనిభుం డూరీకృతుం డొక్కరుం।
డరిసంత్రాసకుఁడాశ్రితావనుఁడపాస్తాశేషదోషుండు శ్రీ।
ధరుఁడాఁ జూడను బాహుఁడీక్షమను సద్యస్సంభవుండాఁగదా॥ ౨౦౧॥

కం॥ రథగజతురగపదాతి । ప్రథితచతుర్బలములకు నుబ్రభులుగ్రముగన్।
బృథివీశులు నలువురు వా । రథోక్షజ శ్రీభుజాసములగుదురు మహిమన్॥ ౨౦౨॥

శా॥ ఆపీరేశ చతుష్టయంబు పయి సర్వాధీశుఁడై యుత్తమాం।
గావిష్కారముగా నెసంగెడు నుముక్తర్షి శుఁడీశానుఁడా।
నావిష్కారవరాశికాత్మికలనన్నానాస్త్రసంపన్నతన్।
ద్యావాపృథ్వ్యవకాశసంభరితదివ్యాత్మీయతేజస్థితిన్॥ ౨౦౩॥

కం॥ ఏకత్రిపంచసంఖ్యల । యేకతఁ బొలుచున దియద్ది యేధ్వజమాన।
వ్యేకాక్షరంబు పంచమ । మైకాసంబ ఉడుఁగా వెయాగమలక్ష్మన్॥ ౨౦౪॥

కం॥ నామార్తికునికిఁ కెవ్వరు । సామర్థ్యము దమది దెల్ప సాహాయ్యంబుం।
బ్రేమమునఁ జేయువారని । స్వామియదుగభృత్యుఁ డిట్లు పలికెఁ గుశలతన్ ౨౦౫॥

కం॥ కౌశికముఖగీర్వాణులు । కౌశికముఖసంయములును గౌశికవచనుల్।
గౌశికముఖులగు ప్రజలును । గౌశికముఖపక్షులునన గాఁ బతియంతన్॥ ౨౦౬॥

కం॥ వింతలు రానీ నుడులున్ । కుంతములుం దోడు లెయ్యహీకులరిపులుం డా।
రెంతటి పలంతులోబుషు । లంతటి బలవంతులౌ దురౌరసు ధాంధుల్॥ ౨౦౭॥

కం॥ కోఱమూలినయీ పరకలె । నెఱతోడులతనికి నన్ను నిర్జింపంగన్।
బఱపు నెరపలిఁ బిడికెదు । గఱికను జల్లార్పఁ గోరుకఱటియతఁడనన్॥ ౨౦౮॥

కం॥ గరుడుఁడు గాఁడె సహాయుఁడు । హరి కమితాసురహననమునందతఁ డహిసం।
హరుఁడు మునిభపుఁడు నిఖిలవి । కిర దేవుఁడు గదయనిపలికెను స్పక్షుఁ డినుతోన్॥

కం॥ సింగము దా మృగరాజని । పొంగును మాతంగసంఘముం గెలుచును బల్।
చెంగలువై చను బొబ్బలి । డుంగడు వలబోను నంబడుం గావెతుదిన్॥ ౨౧౦॥

కం॥ అని కోఁడూడంగ వేగిటు । లనియెను దిన్నగను దేవ రాసింహామనన్।
దన రెప్పవనిరలఁ జెద । ననిపలుమ్మ నరాకాఁజూ చియనుగుఁడిటులనెన్॥ ౨౧౧॥

తే-గీ॥ రగదెనిం పెహాపమానంబు దగదుగాక । నీకుని పుడస్నన న్నెలనిన్నుమన్ని।
గొనెదననిక_త్తిసెుఱఁ బెఱుకనుగనుఁగొని । యద్దపడి జయబుద్ధి యయ్యలుకమాన్చె॥

స్రాయంవృత్తము॥ ఆయాదిత్యుఁడు-న_స్తమింపవి_ప్రు । స్సేయన్సాంధ్యను-సిద్ధకృత్యమాస్థన్।
దాయంహాళ్లన-దంగనంజబంబు। ల్వాయంవృత్తము-జానుమిహెంఁజూడన్॥

సీ॥ జానుమద్విక్రమసద్ధామతరణి నాఁదరణియ పూర్వాబ్ధిఁదానెమునిఁగె।
ము_క్తర్ణి నాసీరము ల్యపై మానికలనఁగ నక్షత్రములగపడెదివి।
వెలసెనుసోఁమమూఁకలపొగబం ప్ల చాల్లనఁ బెను చీఁకటులడరుచుఁగడు।
మా_క్తికమునిదనమార్గ ప్రచుచ్చటఁ దెల్పునాసుధాంశుఁ రు దిధానిఁ దెలలి।
జయముఁబొందిదిబుధులుసొవ్వ ప్పచ్చష్టిఁగను । కరణిన సురలునీచరిఁగాంచునట్లు।
జంగమస్థావరప్రపంచంబుపైన । వెన్నెలయిగానెనిరులుగ్రిందన్న దంగె॥ ౨౧౪॥

కం॥ ఘననిర్ఘోషముబృంహిత । మను హేషిరమునును హూగ్రముగత్యోవ ఘం।
బునువినియినుఁడిదియేమనఁ । గనుమాయాసిద్ధుఁడిట్లుకడఁకన్నుడివెన్॥ ౨౧౫॥

ద్రుతవిలంబిత॥ విజయమందఁగ-వేవిజయంబునన్ । విడయుఁడ ననఁ-జేర్చిన సైన్యఁబై।
గజఘటాలము-శ్రాయిరుఁదుగ్రుఁడ । య్యజిరుఁపుమ్ముని-యప్పుడె వచ్చెఁగా॥

ఉ॥ వచ్చెనె చూడఁగా వలయు వానిని వానిచమూపులన్ననై।
స్వేచ్ఛయమిత్రునాకనుచు నెక్కఁడెదుర్గముపైకె నెక్కియ।
పక్కద్విరుఁడొప్పఁ జెప్ప వెనుకోవిదరచ్చరితంబులన్ననా।
చ్చరిప్తిగియేల నుతియే పటివాసఁగ నేలచాలునాన్॥ ౨౧౬॥

కం॥ ఏరికయనెమాయాసి । ద్ధాలరిమిత్రుఁడనుగా నెరగనీకనవాఁ।
డలిదమునిజమె ఉనిఁ । బోలఁగమిత్రుండెవండుభువిరవిడక్కన్॥ ౨౧౮॥

ఆ-వె॥ నేను సేవరుఁదను నీకుమిత్రుండను । నంతఘనత నాకు నబ్బెనెట్లు।
వలదు పులిది నేపములవరగాడిద । కాఁపు చేరఁజచ్చెఁగాదెమున్న॥ ౨౧౯॥

కం॥ నా కోఁడెడవనావ । న్మాతా డవమాపె చెప్పమాతద్వృత్తం।
బూఱదుమన జోటనుదలఁ । దూటదిరోఁకటికె తెఱవఁదాలఁగు నెయను మన్॥ ౨౨౦॥

మాంత్రిక సైన్య వర్ణనము.

కం॥ మాయాసిద్ధుండిటులనె । సాయనన జ్ఞానమండలాగ్రునితోడన్।
నాయెడఁగోపింపననీ । కాయబ్బ్రిత్తినవిరమున నంతయుఁజూపుదున్॥ ౨౨౧॥

ఉ॥ సూరెలవారువంబులవ సుప్రకరంబులుగాఁగ బాగుగాఁ।
చేరుయువాని వెన్కర విదివ్యరథప్రతిమప్రనాపముల్।
గారుచిరాయుధ ప్రభలుగాంచఁ ప్రభాకరవిభ్రమంబుదే।
వారిని యకాయరుచిఁ బాయఁగ నాయనఁజీకువాలిలన్॥ ౨౨౨॥

చ॥ పరిసరసంచరద్ద్విరదపాళిమదాళికులాళిఁబోలఁగాఁ।
బరఁగుపదాతివర్గములుపజ్జనురేకులువోలెఁ గ్రాలఁగే।
సరములభంగిసన్మనులుసన్నిధినుండఁగనంగరత్నులై।
కరమువెలుంగునానడుమఁగాంచుముమూర్తికుబ్రహ్మసన్నిభున్॥ ౨౨౩॥

మ॥ విపులోరస్స్థలలక్ష్మీదీర్ఘతరదోర్విక్రాంతశార్ఙ్గంబుశౌ।
ర్యపరిష్కారసుకౌస్తుభంబువనమాలాకారసత్కీర్తియ।
స్రపవంశావళిదావపావకసమస్వర్ణాంబరంబుంద్యుర।
త్నపరామర్శికిరీటమొప్పెడురమానాథుండెముక్తర్షియో॥ ౨౨౪॥

శా॥ కంఠేమింటనువెల్లయెల్లియొఱపైగంగేందుశోభంగనె।
న్మంటల్గ్రక్కెడుఁగన్నుజన్నిదముపున్నాగంబునుంబోలెడున్।
గంటన్వన్నెలవల్కలంబుపులితోల్గానొప్పెడుంజొప్పడున్।
ముంటంగ్రాలెడువాలుగేలనవఁడీముక్తర్షియాఁజూడుమా॥ ౨౨౫॥

ఉ॥ కోశకుఁడొద్దఁదద్దయునుగారవమారఁగనుండివెండియుం।
గోశవిభేదముంగఱపనొక్కుచునక్కపిలుండుదెల్పసాం।
ఖ్యాశయమస్త్రిపాతవిధినానడుమన్మనచాయఁజూచుచున్।
వేశరమేయఁజూచుఁగనవేపురవైరియతండుగాఁడొకో॥ ౨౨౬॥

కం॥ అతనికిమనకనుముందు । ధృతినిసులక్షణుఁడువాఁడెతేజరిలెడుది।
క్పతిముఖ్యుఁడనఁగఁదూర్పున । నితఁడుగదారథపతియయియెసఁగెడునగడున్॥

కం॥ ఇతఁడతిరథికశ్రేష్ఠుం । డితఁడేజ్యేష్ఠుండుమూర్తికేష్టిభుపులలోఁ।
బ్రతిపక్షకుధ్రపక్ష । క్షతికరుఁడారయసహస్రచక్షుండాజిన్॥ ౨౨౮॥

కం॥ దక్షిణమునపిశంపుము । దక్షుండధ్యక్షుఁడిభవితతికినుఁడుజగ।
చ్చక్షురూఖ్యాతసదృక్షుం । డక్షజయుఁడులక్షణజ్ఞుఁడనువాఁడధిపా॥ ౨౨౯॥

కం॥ ఇతఁడగుదక్షిణాగ్నిగ । నీతనిగెలువంగనగునెయెవరికినేనిన్।
క్షితిసుద్దరులకుహితులకుఁ । బ్రీతికరుఁడుయజ్ఞభవుఁడువిజ్ఞవినుతుఁడా॥ ౨౩౦॥

కం॥ ఏచుసుబాహుఁడువీఁడుప్ర । తీచిన్వరుణుండనంగఁదీంద్రిలుఁగనుమీ।
భూచరఖేచరగోచర । గోచరులందెవఁడుగానికొనునేసమతన్॥ ౨౩౧॥

కం॥ పాదాతపతియితఁడగున్ । యాదస్పతికంటెనధికుఁడతఁడుమొసలికిన్।
సాదియగునితఁడురథతుర । గాదిసమారోహణచణుఁడాననదారయున్॥ ౨౩౨॥

కం॥ ఓరిమాయాసిద్ధుఁడ । మారీచుఁడవపుడపుటనెమటియుసుబాహున్।
జేరిమిఁబొగడెదకట్టుము । నీరామాయణముదీచినెటిఁగంచమనన్॥ ౨౩౩॥

కం॥ ఉత్తరమేలినవారిసు । చిత్తమ్మునకిమ్మగుటయెచెన్నపుఁడక్కా।
స్థోత్తరపతిగెల్పుటశివు । లత్తనెనర్చుటయనితగనాడెనువాఁడున్॥ ౨౩౪॥

కం॥ సువిలోచనసుందరుఁడవు । నవనీశ్వరయేకపింగళాఖ్యునికన్నన్ ।
సువిపులసంపన్నుఁడురా । పవిజితనలకూబరుండుప్రబలుఁడుకలనన్ ॥ ౨౩౫॥

కం॥ అశ్వపతిచంద్రుఁడందఱు । శశ్వజ్జోత్స్నాయితాచ్ఛసత్కీర్తియహో ।
విశ్వైకమిత్రమునుమఱి । విశ్వేశ్వరహాళిలోల్యవిహితార్చనుఁడా ॥ ౨౩౬॥

సీ॥ నేలయీనెననంగనింగివర్షించెనాఁడెమ్మెరదుమ్ముఁగాఁడెచ్చెనాఁగ।
నౌర్వాగ్నిపెనుమంటలుర్విపైఁబర్వెనానీరధులిట్లయ్యెనూరసననఁ।
బుష్పవంతులుస్వాంశువులనీవృశములనుజేసిరోయనఁగనురోసమునను।
మార్తికమానియేమహితకౌశికమైత్రిఁబ్రతిసృష్టిఁజేసెనోప్రతిననఁగ।
నేఁడియాయష్టమూర్తియేయీయనువున । నాయెనానాయనాకననంతమెనయ।
కన్నదీబలమింతనియెన్నఁదరమె । దేవరకెవేద్యమునివేగుదివిరిపలికె॥ ౨౩౭॥

ప్రహరణకలితవృత్తము.

కరముమెఱయఁగాఁ-గలరుగలనిలో । నరికరిహరులై-యమితబలముచే।
నరయనెడలితో-నవిగలుగుటనీ । వరభటులెపుడుం-బ్రహరణకలితుల్॥ ౨౩౮॥

అశ్వగతివృత్తము॥ ఎంతనువైపమనూర్థము - లీహరులౌటనెకో।
పంతముమీఱఁగఁగాంచెను - బంచనుధారలరే।
వంతునివీఁపునమోచును - బైఁబ్రణవంబనఁగా।
నెంతయుఁగాంతములౌఁగను - మీమహితాశ్వగతుల్॥ ౨౩౯॥

కరిబృంహిత॥ మించునఱిదుఱిమేఘరవమును - మించువినుకరిబృంహితం।
బెంచఁగనుదరమేద్విరదములి - వేకరదనునిఁగేరునూ।
అంచులడిదముభీతిఁగలపని - యట్టిగిరులహసించువే।
యంచుఁగయిదువదారికఁణఁగని - యట్టిదితిజులఁగూల్చెడిన్॥ ౨౪౦॥

రథోద్ధత॥ ఏపుమీఱుఁగను-మీరథోద్ధతం । బౌపరింద్రిజగ-దంచితంబునం।
గోపురౌఘయుత-గోపురంబనం । జూపులోఁగొనెడు-సూర్యబింబమో॥

కుసుమవిచిత్ర॥ కువలయమందుం-గుసుమవిచిత్రం । బవువనమానా-నగపడునీనే।
నవివిధపర్ణో-న్నతిమదపాసో । ద్ధపమధులిట్సం-తతివినుతంబై॥ ౨౪౨॥

నిశావృత్తము॥ పులుఁగులునిదురించు - ముద్రించుచుంజెంచువుల్గౌశికం।
బులునిదురయులేక - పోరాడికాకంబులంగూల్చెదున్॥
గలకలరవమొప్పఁ - గావించుచుంబైఁడికంటుల్గదున్।
పలిపెడుశకునాల - దేవానిశావృత్తమిట్లుండెడున్॥ ౨౪౩॥

కం॥ నావుడునుజౌనుమండలుఁ । డీవుహితముఁజెప్పితొప్పనిప్పటికనిసం।
భావించివానిఁబొమ్మనెఁ । గావలనినఁడుటుముఁగొనుచుగ్రక్కునననికిన్॥ ౨౪౪॥

కం॥ అనమాయానిద్ధుఁడుదన । మనమునజింతించియిట్లుమసలకపలికెన్।
ఘనునికగుఁగాకదావా । గ్నినార్చఘనశక్తిగల్గునేయన్యులకున్॥ ౨౪౫॥

కం॥ దేవేరిఁగోరునినుఁగను । మావరసతి మేలెసఁగఁగ నాశీస్సులిడున్।
దేవరకువిజయమానన । నావేలుపు నూఁడు కేఁడునరిఁగఁబడకకున్॥ ౨౪౬॥

శుభాంగి నీతి.

ఉ॥ వచ్చిశుభాంగియిట్లనియెవల్లభదుర్లభమయ్యెయియ్యనిన్।
మెచ్చఁగఁగెల్పఁదెల్పవలెనేకలఁగంటిని నే నెమ_క్తికుం।
డిచ్చటికేగుదెంచిని నునే_త్రైఱబూదిగఁజేసినీసుతున్।
సచ్చరితున్ననీతినిఁబోషంగనుబట్టముఁగట్టినట్టులన్॥ ౨౪౭॥

చ॥ కనుకనుమా_క్తికుందొడరికాటియఁబొందఁగనేలపోలనీ।
తనయునికీవెరాజ్యమిడితచ్చివపుత్రునికొప్పఁజెప్పివీ।
డ్కొ_నుమన మెందునైనఁజని ఘోరతపంబొనరింత మెంతవా।
రునియతిదాఁటఁగాఁగల రెరోసముదోసముగాదెయేదమీ॥ ౨౪౮॥

కం॥ కనుకనుతనకం టెంగడు । ఘనుఁడుద్ధతినె_త్తిరాఁదగన్వినతియె మే।
ల్గినుకనెదురొడ్డఁగీడగుఁ । గనమే వెల్లువను రెల్లుగడ్డిన్నా(నిన్॥ ౨౪౯॥

తే-గీ॥ సార్వభౌమయిప్పటికొప్పసంధి నేఁత । సరగఁజేయుముమనెదము చావ మిపుడు।
బ్రదికియుండిన సుఖములఁబడయవచ్చు । ననెడియార్యో_క్తినిఁదలంపుమాదరింపు॥

కం॥ అనినవినిజానుమండలుఁ । డనెఁదనసతితోడశోభితాంగినీవా।
డినదొప్పనైననాదగు । మనమునకొప్పదుగదికినిమందననిందున్॥ ౨౫౧॥

కం॥ ఎందువలననననెఱుఁగవె । యింద్రాదుల గెలిచిలోక మేలితి నేనా।
పందలుదెచ్చినవానికిఁ । గ్రిందై మన నేల చావొగెలుపోయవుతన్॥ ౨౫౨॥

కం॥ గెలిచిమనినసిరియగునిట । గెలువకటిననదియటనగుఁగీ_ర్తియొసుఖమో।
కలనఁగనుసొరశూరుఁడు । హరియొతగరొయగుతమంతకంతకు మేల్గా॥ ౨౫౩॥

కం॥ అనిగురుఁడుపదేశించెను । గనుకఁగడఁకవిడక నేనుగయ్యము సేయం।
గనునిశ్చయించినాఁడను । మొనసినపనిమాననానెముగియింపకొగిన్॥ ౨౫౪॥

మంజుభాషిణి॥ మునునేనుదిక్పతులఁ-బూనిగెల్వఁగాఁ । జనునప్పుడెల్లనను-సంతసంబుతోఁ।
బనుతెట్టులట్టిపుడుఁ-బంపుమింపుగా।మనకుంజయంబొదవ-మంజుభాషిణీ॥

తోదక॥అననలసుందరి-యాదటఖేదం । బునుగనుటందన-పొల్పఱఁదెల్పెన్।
గనులనునీరొగిఁ-గార్చుచునూర్చెం । దనులతహాలఁగ-దానవుశ్రీనాన్॥ ౨౫౬॥

కం॥ అంతంజింతాకులుఁడై । కాంతుఁడుగాంతనొగిఁదేర్చెఁగడుఁగడఁకనిశా।
కాంతుఁడుగాంతోత్పలినిన । దెంతోసంతృ_ప్తిపఱుచు నెసకమెసఁగఁగన్॥ ౨౫౭॥

ప్రభాత॥అటుతనయాలిని-నాదరించిదై_త్యుం । డటుతరువాతస-భాలయంబుసొచ్చెన్।
గుటిలతయామినిఁ-గు_స్తరించిచంద్రుం । డటుపిదపంజర-మాద్రిన_స్తమించెన్॥౨౫౮॥

ప్రభాత॥దివియలురిక్కలు-దీ_ప్తిఁబాసెఁజీఁక । ట్లవి నెనుదిక్కుల-హాప్రకాశమొందెన్।
రవియుదయించెను-రాజిలెందినాస్యం । బువిససమంబది-వోప్రభాతమయ్యెన్॥

జానును ద్యుద్ధోద్యోగము.

మ॥ జయబుద్ధిప్రముఖుల్ప్రధానసచివుల్జానుంబఁగంగొల్వఁగా।
నయముంగోరఁగఁగార్యకర్తలగుమాయాసిద్ధముఖ్యుల్గడున్।
భయముంభక్తియుఁదోఁపఁజేయఁగనుసేవన్సింహపీఠింజగ।
జ్జయముంజేసినజానుమండలుఁడుభాస్వద్భాస్వరుండైతగన్॥ ౨౬౦॥

శా॥ దుర్గాధ్యక్షునిఁగాంచియిట్లుపలికెందుల్యుండునీవంటునే।
దోర్గర్వంబునశక్తియుక్తిసకలస్తుత్యుండవీవెప్పుడుం।
దుర్గప్రాయుఁడవైతిమాకగుటనేదుర్గానురాఖ్యుండవై।
దుర్గాధ్యక్షతఁగాంచిమించితివినీదుర్గంబుఁగాపాడవే॥ ౨౬౧॥

మ॥ అనఁగావాఁడిటులాడెసూత్రిభువనేశాబ్రహ్మవిష్ణ్వీశులుం।
జెనకంజాలిరెనన్నుమున్నరులునాచేఁజిక్కినన్స్రుక్కరే।
మునియామౌక్తికుఁడెంతవానిబలమున్మాలింతునేలీలనై।
ననుస్త్రీఁజూడఁగనోడువాఁడననెనానాథుండుసభ్యాళితోన్॥ ౨౬౨॥

శా॥ హర్యక్షంబుమదావళంబులమహాహంకారముంకారమై।
శౌర్యంబింపుగఁజంపుఁగాకమెలుకంజంపందలంపూనునే।
యార్యస్తుత్యుఁడెయాజితేంద్రియుఁడునార్యాలోకముంజేయునే।
కార్యజ్ఞుండితఁడైనఁగాసరుపలెంగానోపునేమోకదా॥ ౨౬౩॥

చ॥ అనజయబుద్ధియిట్లనియెనక్కటమిక్కిలియక్కజుండువే।
ర్కొనఁదగువాఁడువీఁడబలకుంబుయిలోఁడెడువాఁడెయేమనం।
జనునలచండముండులనుసాయముగానెనరింతమంతనీ।
ఘనుఁడుజయించుమించిమునికాండముదైవతకాండమున్వడిన్॥ ౨౬౪॥

చ॥ అనఁబతిచండముండులనయంబునఁజేరఁగఁబిల్చిమీరలీ।
ఘనునికిదుర్గపాలునికిఁగండుసహాయులటంచుఁజెప్పెను।
ప్పెనయఁగనొప్పగించెనుసుపీక్షణుగెల్వఁగఁదానెపూనెమా।
న్యునిజయబుద్ధివెన్కకడనుండనిదేశమునేసెవానిగన్॥ ౨౬౫॥

కం॥ అరులాఱుగురాజూర్మ్ములు । వరమండలముగనుదనకుఁబరఁగఁగనుండెన్।
వెరవునను ద్వాదశారము । కరణిసునీతిపితశత్రుకర్షణబుద్ధిన్॥ ౨౬౬॥

మౌక్తిక జానుమండల సైన్య యుద్ధము.

కం॥ రాజాజ్ఞందుర్గానురుఁ । డాజిన్సూచింపసైత్రెనాత్మీయంబా।
భ్రాజచ్ఛంఖముదుర్గవి । రాజితముంజేసెభయదరక్తధ్వజమున్॥ ౨౬౭॥

శా॥ ఆకాశస్పృగుదగ్రదుర్గశిఖరప్రాంచచ్ఛతఘ్న్యంబుదా।
నీకాగ్నిద్యుతివిద్యుదావళిమహానిర్ఘోషనిష్ఠ్యూతనా।

సాకారోగ్రతరోరుగోళచయఘోరాసారముం జేసెలో।
కాకాలప్రళయంబనంబటిమదుగ్రాఖ్యుండుదుర్దాంతుఁడై॥ ౨౬౮॥

ఉ॥ కావిరిగ్రమ్మినట్లుపొగగ్రమ్మఁగఁగన్నులుగానరాకపోఁ।
గావడిభమ్మభమ్మనుచుఁగాలఁబిరంగులురివ్వురివ్వనన్।
రాఁబెనుగుండ్లుఘోరభిదురంబులుగానయి తాఁకనిల్వలే।
కావడిసోహటించివెఱఁగాంచెనుబాహునుమాని సైన్యముల్॥ ౨౬౯॥

ఉ॥ రక్కసులందఱొక్కమొగిఁ గ్రాఁగినదండిపిరంగిగుండులై।
యుక్కనఁజక్కడంపఁగమహోద్ధతి వెల్వడిరోయనంగఁబ।
ల్వ్రక్కలఁజేసెనవ్విపలుప్రయ్యలుగానెగివానిలోనివా।
పెక్కులుగుండులున్సరెలుపెక్కురముక్కలఁజేసెనెక్కుఱన్॥ ౨౭౦॥

చ॥ అలజడిగాఁగగుండ్లదిమహాశనివర్షముమాని నేనకే।
యలజడియయ్యెముక్తబలమయ్యెనుముక్తబలంబుకోటితే।
రులునుఱుమయ్యెనన్నిటెగెరోఁజుచురౌతులతోడగుఱ్ఱముల్।
బెలుకుఱికూలెనేనుఁగులుపీనుఁగులై యెటులైరొయంఘ్రిగుల్॥ ౨౭౧॥

ఉ॥ అంతనితాంతచింతనుమహామునిమార్తికుఁడొందినివ్వెఱన్।
జెంతనెయున్నకౌశికమునింగనియేమిదినానతండనెన్।
వింతయిదేమయుండనెదువిశ్రుతదైత్యుఁడొకండుదీనిఁదా।
నెంతయు నేర్చె రాక్షసులకెచ్చెశతఘ్నికళావిశేషమున్॥ ౨౭౨॥

ఉ॥ చూచితెదుర్గపర్వమదిసొంపఱికాలెదుమాడ్కిఁజూడ్కికిం।
దోఁచుచునున్నదెన్నహరదోర్గ్రప్రభవుండవుగాననాఁజుమీ।
నీచులుదైత్యులారయఁగనేరరుచూతురుగాతమీతఱి।
న్నాచతురత్వమంచొకక్షణంబునసృష్టినిఁజేనెఁజేసినన్॥ ౨౭౩॥

చ॥ అకలితరథ్యముల్చతురయాంత్రికకల్పితభూఖగంబులు।
న్వికలితధూమముల్భిదురభీకరగోళసువర్ణముల్వలా।
హకతులితంబులద్భుతమహాగ్నిమయౌషధసద్విశేషముల్।
ప్రకటశతఘ్నికాశకటరాజులురాజిలెఁగోటికోటిగన్॥ ౨౭౪॥

చ॥ మునిదనుజేట్ఛతఘ్నులనుబుట్టిముఖాముఖిఁదాఁకుగుండ్లువీఁ।
కనునిరువాఁగులంగలమగల్దగఁజేయుదురింకఁగయ్యమి।
ట్లనునననరక్కరక్కనిరయంబుమెఱుంబలుప్రక్కలైయిలం।
గనుకనిరాలియందఱనుగ్రచ్ఛఱఁగూల్చెనుబిద్గుతునక్కలై॥ ౨౭౫॥

శా॥ గుండఘ్నంబుగఁదాఁకకున్నఁదొలఁగంగొంతేనియుందాఁకిన।
న్నిండారన్వడినిల్వకేగియొరులన్నిర్మూలముం జేసెగుం।
డ్లొండొంటిన్సమిమించిపోవఁగనెపోపోతోఁచెవ్యాఘాతమం।
తందంధమ్మనకొక్కమిక్కుటపునాదంబెట్టిదోపుట్టెఁగా॥ ౨౭౬॥

మ॥ బలవన్మానిశతఘ్నికాభ్రవిగళజ్జ్వాలాభరేరమ్మదో
జ్జ్వలనిర్హ్రాదవిగర్జితాయసమహాజాజ్వల్యమానోగ్రశ
స్త్రిలసద్గోళమహాశనిప్రకరవర్షంబుద్ధతింజూపెనే
పలరన్ రాక్షసపత్తనప్రళయకుంచాదిత్యలెంచంగడున్॥ ౨౬౭॥

కం॥ నూతనశతఘ్నికాని । ర్ధూతాతతగోళలహరినొక్కటఁగూలెన్ ।
రాతిరిద్రిమ్మరికోటయుఁ । జేతోహరహర్మ్యములుగుచిత్తుసిరులనన్॥ ౨౬౮॥

కం॥ కోటయెబురుజులతోబలు । మీటగుమాడుగులతోడమెయ్మెయిదమ్మై ।
పాటిగనగడ్తఁబూడెను । బోటరిరక్కసులగరులుఁబోసఁగునెపలుకన్॥ ౨౬౯॥

కం॥ ఓయనదండాపూప । న్యాయమునటఁజెప్పనొప్పునప్పుడొదవెన్వా ।
హాయనుపదమక్షరయుగ । మాయెనుమునిదనుజసేనలందుఁగ్రమముగన్॥ ౨౭౦॥

కం॥ పాలాశంబునదాఁగిరి । ఖీలినిఁగడుదనుజులెల్లవిద్దనివారల్ ।
భూతపతిపుత్రుఁడత్తఱి । ఖ్యాతిగనాగ్నేయమస్త్రముదరించుటయున్॥ ౨౭౧॥

శా॥ నిశ్శబ్దంబుగనయ్యెనయ్యదనునన్నిట్టాలసంచారరా
డ్దుశ్శీలాయితదుర్గమగ్గలికఁదోద్దోవారుణాస్త్రంబునుం
దోశ్శక్తిద్యుఁడుమాక్షికుండువఱపెందోషాచరాంకూరముల్ ।
దుశ్శార్యోజ్జ్వలముల్రసాతలమునందున్నిల్వకన్వొల్వడెన్॥ ౨౭౨॥

ఉ॥ అంతకుముందెకౌశికుఁడుస్వాత్మనెఱింగితుపాకులన్నని
ర్ధ్వాంతముగాసృజించిసుభటావళికిచ్చితదీయకృత్యమున్ ।
సాంతముగాఁగనేర్పనయనాదరమొప్పఁగనేర్పనేర్పడం
బంతముమీఱబంట్లనికిఁబ్రబ్బినయుబ్బుననిల్చికాల్చుడున్॥ ౨౭౩॥

ఉ॥ అంతటఁబోరుఘోరముగనయ్యెనుజయ్యనహానిదానవా
నంతచమూద్వయంబునమహాహవశూరులుద్వంద్వయుద్ధము
త్యంతముగానొనర్చిరపుడయ్యనిడయ్యనివారుచేరుదు
ర్దాంతముగాఁదుపాకులనుదాగ్కొనికాల్చిరిగుండ్లుగండ్లుగాన్॥ ౨౭౪॥

శా॥ తోటాగ్నేపులుపెట్టుటొత్తుటయుఁగెల్దోఁపంగరాదొక్కటన్ ।
నూటింబాణెడుగుండ్లురొయ్యనుచునచ్చోఁగ్రొంజడింజొప్పడం
జాలెంబెన్డుములంబుగాఁదొడఁగినన్సన్నీనుపోటుల్గదుం
బాటిల్లెంగరవాలుచిమ్ములునొగిన్వర్థిల్లెస్పర్థోద్ధతిన్॥ ౨౭౫॥

కం॥ నఱుకులగుండ్లంబడిపడి । తఱచుగరూపఱుటరథ్యలండంబులతో ।
నఱవఱలగుటశతాంగము । లఱిముఱినటనయ్యెమఱిశలాంగములహాహా॥ ౨౭౬॥

కం॥ పలుపఱియలుగనునఱుకం । బడియునుసేనుఁగులునేలఁబడకరిదిగము ।
న్నిలిచినయట్లేయుండెడుఁ । జెలువగుకీల్బొమ్మలనసజీవంబులనన్॥ ౨౭౭॥

కం॥ వేటాడుతునియలనియెడి । మాటకపుడులక్ష్యమనిసమకొనియెరాతుల్।
సూటిగనఱుకఁగ రెండుగ । ఘోటముపల్లంబురౌతుగొఱలుటచేతన్॥ ౨౮౮॥

కం॥ నఱుకఁబడినతలయరితలఁ । గొట్టికియొకఱచియొముగించికూలున్నెలన్।
మట్టినిలిచినమొండెమురిపు । నట్టికియొపొడిచియొకెడపియనంతరముపడున్॥

కం॥ పొడిచినసన్నినులఁదముఁ । బిడికిళ్లన్నశికములనువెసఁబట్టికడుం।
బొడిచికొనిచెంతవచ్చినఁ । బొడిచిరినట్టికిరలయరులఁబోటరులలుకన్॥ ౨౯౦॥

కం॥ మునుపడ్డపీనుఁగులపై । వెనుకనిలిచియున్నభటులువీరావేశం।
బునఁగనకత్రొక్కుచునుజని । చనిపగతురఁగూల్తురౌరసంరంభమునన్॥ ౨౯౧॥

కం॥ పలుబల్లెంబులునీటెలు । బలుబాకులుఁబిడియములునుబరశువులనులున్।
బలిమిఁదమపనులుముగియదొ । రలుదొరలంబఱియలయ్యెరణరంగమునన్॥ ౨౯౨॥

కం॥ రక్కసులక్రందడంగెం । జక్కగముక్తర్షిపదగసైన్యముసచ్చెన్।
మిక్కుటముగానుబాహువు । ప్రక్కగెలుపుఁదెలిపెనిడమువాఁగెఁబిరంగుల్॥

కం॥ అక్కరణినెల్లకడలం । డెక్కెములుఁబిరంగిమ్రోఁతడెప్పరముగనే।
పెక్కెమునినేనలందుం । బెక్కులువాద్యములుగెలుపువెలయందెలిపెన్। ౨౯౪॥

మహా త్రిక దుర్గాసుర యుద్ధము.

కం॥ కనివినిదుర్గాసురుఁడ । మ్మునివిజయద్యోతకాంకములనైఁపకయే।
చెనుజతుశ్శ్రీవముఱకే । చినజనునింగఱువనుఱుకుచిన్నెయెసంగన్॥ ౨౯౫॥

చ॥ కనుఁగొనికేతుతత్త్వమునుగ్రక్కునసెక్కవిమానమెక్కిమిం।
టనెగనిసూటిగాఁగనువెడందగభూవలయంబునున్నగాఁ।
గనియెశతఘ్నిగోళగతిఁగాంచెనవక్రనురేఖలంగనుం।
గొనెనిదిరాహుతత్త్వమనిగొబ్బనఁగ్రిందికివచ్చిచెచ్చెరన్॥ ౨౯౬॥

చ॥ సొలయకదానవేనులనుశుంభనిశుంభులఁబూర్వపశ్చిమం।
బులకునుజండముండులనుబొందుగఁబంపెనుదక్షిణోత్తరం।
బులకునుదానుబైనరిగిముక్తమునీశ్వరుఁదాఁకెవీఁకమై।
బలసహితంబుగంబొరిఁబ్రపంచముపంచతఁగాంచనెంచెనాన్॥ ౨౯౭॥

శా॥ శుంభుండంతనులక్షణుంగనిమనఃక్షోభంబునంబోరెసం।
రంభంబొప్పఁగమూర్ఖపండితునివైరంబారఁగాఱించుమా।
డింభంభమ్మనిచిందమూదుచుఁదుపాకింగాల్చెఁబల్మాఱుప్రా।
రంభింపండుఱకయ్యభిజ్ఞుఁడనికిన్రాజిల్లెనాశుంభుఁడే॥ ౨౯౮॥

మ॥ ఘనుఁడాచండుఁడుచండశౌర్యుఁడుజగత్ఖ్యాతుండుచండాంశుభా।
తనిభున్విజ్ఞునిలక్షణజ్ఞునివడిందాఁకెంబ్రయోగోద్ధతిం।
బ్రణుతాశేషగురుండతండదరహాసారాహరిగాఁబోరుమీ।
జెనుజండుండెజయించెమించెనిలుదాఱెన్లక్షణజ్ఞుండనిన్॥ ౨౯౯॥

చ॥ పిదపనిశుంభుఁడుందొడఁగెఁ బిస్టలుగాల్చుచునాసుబాహుతోఁ।
గదనము నేయనాయనయుఁ గాంచిహసించిఘటాలనంగబె।
ట్టిదముగఁగొట్టిచెంపఁగడుదెప్పరముంగలిగించిపిస్టలే।
పొదవఁగలాఁగికోఁగఁదగవోయనియార్చెనిశుంభుఁడెచ్చుగన్॥ ౩౦౦॥

ఉ॥ ముండుఁడుగండుమీఱియలమోహనునిన్సువిలోచనుంజగ।
న్మంథనుగోప్రకాండములమ్లానితుఁజేసెనుగోలఁగోడలిన్।
ముండయినత్తమొత్తుక్రియముద్దగునస్యమునల్చినట్లుగా।
దండముచేతఁదద్బలముఁదార్కొనిమూర్కొనెఁజేసిక్రొంబొడిన్॥ ౩౦౧॥

మ-స్ర॥ కడఁకన్ముక్తర్షిఁదాఁకెం - గడువడిఁగడిమిం - గర్విదుర్గాసురుండ।
ప్పడతండుంచారసిల్లెం - బొరిబవరముగాఁ - బొంచికాంచెంబుధాళుల్।
జడిగాబాణౌఘముగ్రా - స్త్రములుపిడుగులై - చాలఁగ్రాలంగఁగాలుం।
డడరెన్నాదుర్గదైత్యుం - డధికుఁడయిమునిన్ - వ్యాఘ్యునింజేసిత్రోసెన్॥ ౩౦౨॥

దుర్గా విజయము.

తే-గీ॥ అపుడుముక్తర్షిదుర్గదైత్యార్దితుఁడయి । బిలుకుమాఱెడునెట్లునవీఁడుఁజండ।
ముండశుంభనిశుంభులుముదితచేతఁ । గానితెగరంబగలదనిగాధిజుఁడనె॥ ౩౦౩॥

స్రగ్ధర॥ కావన్రావమ్మమమ్ముం - గరుణనునిమిషా - కాళికాభద్రకాళీ।
కావేనీవేనతార్తి - క్షయకరివరినిం - గాసరుంగూల్పవేము।
న్నీవేళన్వైళమిందున్ - హితమునెనరుతే - నింపుసొంపొందమాకో।
దేవీయీదుర్గముఖ్యా - దికమసురతతిం - ద్రెంపుమాయింపుమింపౌ॥ ౩౦౪॥

రథోద్ధత॥ కోరనిట్లుతఁడు - గొబ్బునన్మహా । హీరవాహయయి - యేగుదెంచెనా।
క్రూరశక్తిబహు - ఘోరహేతులన్ । బారణంగొలుపఁబ్రబ్బునుబ్బునన్॥

ఉత్సాహము॥ ముందువెన్కలారయకయె - మున్నిశుంభశుంభుల।
య్యొందుమాళితోడఁబోరి - యొఱఁగిరెరగలిదియటం।
చందుమిడుతలగుచుద్రుంది - రౌరశుంతులీడ్యులన్।
గందురెట్లుగౌరవముగఁ - గనకమానభంగమున్॥ ౩౦౬

సుగంధివృత్తము॥ వచ్చిదుర్గదైత్యుఁడెందుఁ - బాఱెనున్ననిష్ఠతా।
వచ్చుఁగాకయంచునల్కఁ - బల్కఁజండముండులున్।
వచ్చితాఁకిరాకెవారిఁ - బట్టికట్టిగొడ్లనాన్।
ప్రచ్చెనిచ్చెసింహరాజు - వాంఛితంబెలర్పఁగన్॥ ౩౦౭॥

పంచచామరవృత్తము॥ ఎఱింగియాత్మమృత్యువీమృ - గేంద్రమధ్యయంచుఁదా।
మఱింగియున్మఱుంగఁగోరె - మానహానికోర్వలే।
కుఱుందుప్రాణమాటచేత - నుత్సహించెఁబోరనే।
డ్డెఱుంగుఱాలువేయిగల్గు - తేరినెక్కియుక్కునన్॥ ౩౦౮॥

శా॥ హర్యక్షోపమశౌర్యుఁడుద్ధతుఁడుదుర్గాఖ్యుండమర్త్యారియా।
హర్యశ్వాశ్వనుఖడ్గఖేటధరశూలాభీలనీక్షించియో।
హర్యక్షేంద్రనుమధ్యనీవుగదహూయందున్నద్రుమందించితే।
హర్యక్షుండనుగెల్తువేయనిగదన్ హర్యక్షిముక్త్రేవేయఁగన్॥ ౩౦౯

కం॥ ఆసింగంబత్తాఁకున । కోసరిలంజేసెజతనముమయునతైనన్।
గాసింబడిపడెఁబుఁడమిన । హాసింహముగ్రాముసింహముయ్యెననంగన్॥ ౩౧౦॥

ప్రభాకలిత॥ హరిహయుఁడప్పడెయొప్పగించెస - హస్రవాజివిరాజితం।
బరదమునాయుధసంభృతంబుస - హస్రధామరథోపమం।
బరిభయదంబునుహరిసింహము - హోధ్వజంబుమనోహరం।
బరుదనిలోకములెల్లమెచ్చన - హోప్రభాకలితాఖ్యమున్॥ ౩౧౧॥

మత్తకోకిల॥ పొంగికైకొనిదానినయ్యుమ - పొంతనున్నశుభాంగిభూ।
తాంగినాఁగనుబేరుగన్నమ - హామహన్వరశక్తినె।
ప్పంగసారథిఁజేసికొంమను - బల్విడింబవరంబునే।
యంగడంగెనుసూర్యకోటిస - మాద్భుతప్రభయైయటన్॥ ౩౧౨॥

తరళ॥ అపుడుదుర్గమహాసురుండుమ - హామహుండిషువర్షమున్।
విపులమైయెసఁగంగఁజేసెను - విశ్వమాతృకపైవడిన్।
కుపితదానవశక్తియాయమ - కాండవృష్టినిఁజెనియ।
స్రవునిసారథినిన్హయంబుల - స్యందనంబునుగూలిచెన్॥ ౩౧౩॥

ఉ॥ చావకతప్పివాఁడెటులోశౌర్యమవార్యముగాఁగనింగినుం।
చావడివాలుఁదోలుఁగొనియాఘనశక్తినివ్రేసెవ్రేసినన్।
దేవియుఁబంచవక్త్రిపయిఁదేజరిలెన్హరిదుర్గపెద్దలన్।
గైవడిమిఱఁగాఁజఱచెఁగత్తినిఁగుత్తుకఁగోసెదుర్గయున్॥ ౩౧౪॥

భు॥ పడెందుర్గమూర్ధంబు-ప్రాగ్గోపురంబై । పడెన్వానిమొండెంబు-ప్రాకారమోనాన్।
బడంబాఱెరెండున్క్షు-పాచారులార్యుల్ । గదుంగూడిరద్దుర్గఁ-గాళింభజింపన్॥

చ॥ పదపడిశాక్తికాదిమునివర్గమునింద్రముఖామరౌఘమున్।
సదమలభక్తియుక్తినలచండినిమెండుగఁబ్రస్తుతించెనో।
సదయతలంతుమేమునినుఁజంపకమాలికపోలికన్భవ।
త్పదమునుదుర్గముఖ్యమధుపప్రకరంబుభజించుటబ్రహా॥ ౩౧౬॥

కం॥ దుర్గాసురుఁడాసంసృతి । దుర్గతియదిదానిమాన్చిస్తుత్యవయితివో।
దుర్గానినుఁగొల్చినఁగద । స్వర్గముమోక్షంబుఁబడయఁజనుజనలతికిన్॥ ౩౧౭॥

కం॥ దుర్గానమస్కరింతుము । దుర్గమసంసారవార్ధిఁదోఁగకయుండన్।
వర్గత్రయమునుమఱియప । వర్గముమాకీవెలోకవర్గస్తుత్యా॥ ౩౧౮

కం॥ తాందుర్గామనుమంత్రము । దుందుర్గేయనుమనువును దొడఁగి జపింపం
గందుమఖిలమును దుర్గా । కందుముగ దనీపదమునఁ గలశామృతమున్॥ ౩౧౯॥

తోటక॥ అనియిట్లు నుతింపఁగ-నంబయు బా । గనియాశ్వయుజంబున-నష్టమిరాన్।
దనుఁగొల్వఁడు మీకవు-దానను మే । లనిదిచ్చు మొగంబుగ-నయ్యెనటన్॥ ౩౨౦॥

ఉభయ సేనాపతి యుద్ధము.

చ॥ గొనకొని మాత్రికుండు పురికొల్పఁగ నాకడజానుమండలుం
డును దమవీరవారముఁ గడుంగడు నయ్యనుగయ్యమయ్యెడన్।
గనదినరాత్రులొక్క మొగిఁ గావర మెక్కఁగఁ బోరు తీరునం
దనరెను రెండువాహినులఁ దార్కొను రక్తము సాంధ్యరోచిగాన్॥ ౩౨౧॥

మ॥ జయమహాబుద్ధి నెయంచు నెంచుచు మహాశౌర్యంబు నన్మించుటన్।
జయబుద్ధిప్రదితుండ హమ్మతియగున్నాంబ్యష్టసంకేతనా।
మయుతుండాతఁడు లక్షణజ్ఞుఁ జెనకెన్ మాన్యుండు బ్రహ్మజ్ఞుఁడా।
ప్రయతుండోడక పోరె ఘోరముగ సారద్యమ్ముఁ డత్యుద్ధతిన్॥ ౩౨౨॥

శా॥ బంధించెం జయబుద్ధి పాశములచే బద్ధుండుగా కాజగ।
ద్బంధుండీడ్యుఁడు లక్షణజ్ఞుఁ డరినిన్ దార్కొల్పెఁ గాలాతిథిం।
గంధార్ష్ట్యంబున బాణశూలములస్రుక్కం బేసియొక్కుమ్మడిన్।
సంధుప్రాయముగాల ధర్మమడరం జిత్తోన్నతుల్నిల్చనే॥ ౩౨౩॥

తే-గీ॥ సర్పవృశ్చికరోములన్సంజ్ఞలఁగల । దానవులు మాత్రికుని సేనఁ దార్కొనిరట।
నయ్యెఁ బెల్లా చెదరుగాఁగ నయ్యది వెఱఁ । బాఱె నెరయంగఁ దేళ్లను బాములు నెగి॥

కం॥ ముక్తేశుఁడా సరీసృప । యుక్తిన్నూపఱఁగఁ జేసెను చిత్రక్రియనా।
నక్తంచరులను బాహుఁడు । త్యక్తగరుత్కుక్కుటములన నఁ దెగనఱికెన్॥ ౩౨౪॥

సీ॥ నానాలతా వేల్లితానోకహంబులు వామాసమాశ్లిష్టవరులఁ దెలుప।
వివిధబంధవిచిత్రవిభవోరుహర్మ్యముల్సంభోగశృంగారసరణి నెఱప।
సురభిళచందనసుమదామధూపముల్భక్ష్యభోజ్యాదులు భ్రాంతిఁ గొలుపఁ।
బఱపుల నెఱపగు వనితామణులు రత్నభూషణభూషితల్పొందు సలుప।
నున్నయట్లు చూపె నొలిమాయానిద్ధుఁ । డాటవెలఁది యభినయంబువోలె।
నార్షికులగు యోధులందఱా మాయకుఁ । జిక్కి సుఖుల మాడ్కిఁ జొక్కి పడిరి॥

కం॥ అక్కారుసరక్కసులొగిఁ । జక్కాడిరి యార్షికులను జాలమునందున్।
జిక్కిన మీలం బోలెం । గ్రక్కున మాత్రికుఁడు మాయ గదుమాయించెన్॥ ౩౨౫॥

ఉ॥ ఆయెడ మంచు వోలె విరియంగను మాయయుఁ గొండ మాడ్కి వాఁ
డాయెసు గాన మాత్రికుఁడ పార్వతితేజుఁడు శూలరోచినై।
యాయసురన్స్వరంధ్రునిఁ గనాదటఁ జేసెఁ బరాసుఁ గాజగ।
న్గేయుఁడు శూరుఁ డేచిన నధీరత మోనివహంబు నిల్చనే॥ ౩౨౬॥

శా॥ విద్యుజ్జిహ్వుఁడనంగదైత్యుఁడొకఁడవ్వేళన్ స్వకీయానన।
ప్రోద్యద్వహ్నిశిఖావళిన్మునిబలంబుం దావకీలావళిన్।
మాద్యత్క్షుద్రపతంగసంఘమునన్ మాడించి కేడించె ధీ।
రాద్యుండమ్మునివారుణాస్త్రమునఁ జల్లార్చెన్ శిఖిన్వానినిన్॥ ౩౨౯॥

కం॥ శాంతరసైకాదరుఁడై । సంతతయోగంబు సలుపు సంయమియతఁడ।
డ్డెంతయురౌద్రరసైక । స్వాంతుండై తోఁచెఁ గాలభైరవుఁడనఁగన్॥ ౩౩౦॥

కం॥ మొనయన్సప్తశతాక్షౌ । హిణులయితగుమూలబలమునెక్కటిచక్కా।
డెనుముక్తేశుండొకదిన । మునశస్త్రాస్త్రములరుద్రభూతుఁడు గాఁడే॥ ౩౩౧॥

ఉ॥ ఆదటజానుమండలుఁడుస్వానుగులెల్లరుఁ జెల్లుటం బొదల్।
ఛేదమునొందనొంటిగను జిక్కినమ్రాఁకనఁ బొల్చెనిల్చెనిం।
పేదియునేపువీడకమహింగుబుసంబుదొరంగినంబొరిం।
బాదజనింపవై పెపలఁబాఱెడుపామునఁదప్పియప్పుడే॥ ౩౩౨॥

చ॥ చనిపొడగాంచిశక్రునికిఁ జాఁగిలమ్రొక్కి గురూత్తమాదయం।
గనుఁగొనుమయ్యమున్నసురకాండముసచ్చినఁ బుట్టువెండియున్।
మునుకొనినీమహామహిమఁ బొందెడలందగునయ్యయియ్యెడన్।
మనఘనసైన్యమెల్లఁ దెగెమన్పవె స్వాశ్రితరక్షణక్షణా॥ ౩౩౩॥

మ॥ అనియెంతేనియు వేఁడనోడకుమటంచాచార్యుఁడత్యాదృతిన్।
బెనుపొందన్మనిచెందళంబులనుబృథ్వీదేవిభారార్తయై।
వనటంబొందఁగనమ్మొనల్గరముచేవన్మించియే తెంచెన।
ద్దనుజాధ్యక్షుఁడుజానుమండలుఁడుప్రోద్యద్దీప్తిఁబొల్చెంగడున్॥ ౩౩౪॥

శా॥ అంతన్మౌక్తికుఁడాపునర్జనితసైన్యవ్రాతముంగాంచితాఁ।
జింతాసాగరమగ్నమానసుఁడునై చేయంగనేదేనియున్।
స్వాంతంబందుస్ఫురింపమిన్మునినివిశ్వామిత్రునింజూడనా।
శాంతారాతిసృజించెయంత్రమయహూసత్సైన్యముంజయ్యనన్॥ ౩౩౫॥

కం॥ ఆరెండుదండులుంబోరిఁ । బోరాడెంభువినిదివినిభువనమునందున్।
ఘోరతసింహాఖగేంద్రో । దారోగ్రతిమింగిలగిలతతులవితమునన్॥ ౩౩౬॥

తే-గీ॥ జానుమండలుఁడొక్కండెసంహరించె । మౌనిసైన్యంబునంతయుమత్తహస్తి।
తొడరితామరగమినెల్లఁద్రుంచుకరణిఁ । దన్మహాశక్తిఁగనిజగత్త్రయమువడఁకె॥

ఆ-వె॥ మౌక్తికుండొకండెమంత్రశక్తినిఁజేసి । సోఁకుమాఁకయందుఁజొనిపెభ్రాంతి।
దానవెుండొరువులుదానవుల్దమలోనె । శత్రుబుద్ధిఁజంపిచంపఁబడిరి॥ ౩౩౮॥

మాలిని॥ కనుఁగొనివిబుధుల్మౌ - క్తర్షినింజక్రభావం।
బునుగనిరిసురారు - ల్వాందిరోఘూకభావం।
బునుద్యుమణివెలుంగం - బొల్చునేచీఁకటుల్వో।
డక్కనుగనిరటనిర్వా - క్కౌశికుల్వింతయాఁగా॥ ౩౩౯॥

మ॥ వెలయంజాలనులక్షణాదికచతుర్వీరేశులాస్యాభులై।
చెలఁగంగాధిజముఖ్యమానులువసుశ్రీమద్భుజప్రాయులై।
యలరంగానుజడాజడంబులగుసైన్యంబుల్ప్రదాభంబులై।
యలముక్తేశుఁడుజానుమండలునిడాయన్వచ్చెనీశుండనన్॥ ౩౫౦॥

మ॥ హతశేషాసురసైనికుల్గలభశోభాఢ్యుల్గనుంగొల్వఁగా।
వితతాయోధనసాధనాన్వితమునైస్ఫీతాశ్వయుక్తంబునై।
ద్రుతయానంబగుస్యందనంబుసగరుత్తోణీధరాకారమై।
జతనంబారఁగజానుమండలుఁడుమెచ్చన్వచ్చెఁబోరంబొరిన్॥ ౩౫౧॥

మౌక్తిక జానుమండల ద్వంద్వ యుద్ధము.

శా॥ ముక్తేశుండునుజానుమండలుఁడునెప్పంగాంచిరయ్యుద్ధమున్।
యుక్తాయుక్తవచోవిశిష్టులగుచుంబ్రోత్సాహులైజెట్లనన్।
శక్తంబుల్వరపుండరీకములనన్మత్తేభముల్నామహా।
శక్తిద్యంబులుసింహవర్యములనన్శక్రాహులోనానెగిన్॥ ౩౫౨॥

మ॥ కవచుల్సన్మకుటుల్శరాసనధరుల్ఖడ్గోరుఖేటాన్వితుల్।
ఛవిమచ్చక్రగదాత్రిశూలకలితుల్శక్తీడితుల్శాంఖికుల్।
వివిధాస్త్రాంచితులిద్ధతేజులురణస్ఫీతుల్సుకీర్తుల్రణో।
ద్ధవులామౌక్తికజానుమండలులుబద్ధస్పర్థులైరుద్ధతిన్॥ ౩౫౩॥

చ॥ అతిరథులస్త్రశస్త్రవిదులాహవదోహలులభ్యుపాగతుల్।
చతురులుసత్కళాఢ్యులువచస్కుశలుల్వరవీరశేఖరుల్।
ధృతియుతులున్ధృతాయుధులుదృప్తులుదీప్తులుధీవిశాలురుం।
బ్రతికృతిరామరావణులభంగినెసంగిరివారలిర్వురున్॥ ౩౫౪॥

కం॥ ఆజానుమండలుండపు। డాజటితోఁబలికెనిట్లుయమియనినీకే।
లాజుణుఁగుమునాకెనగాఁ। డాజినిద్రాగాత్రిమూర్తులందెవ్వండున్॥ ౩౫౫॥

ఉ॥ నీవననెంతమర్త్యుఁడవునిల్తువెమాయెదురన్నరాదులన్।
గావరమొందిమానవుఁడుగానకచేరుటవంటయింటిలోఁ।
దావడివచ్చికుందెలదిదాఋటగాదొకొనీదుక్రొవ్వుమా।
కోవరమోరిగొట్టియలుక్రొవ్వినగొల్లనికౌనులాభమే॥ ౩౫౬॥

కం॥ నాఋషియోరీరాక్షస। నోరికివచ్చినదియెల్లనోనాడెదునీ।
సారమిటఁదెలిపితివిమే। ల్గారవమునమొఱగుకుక్కకఱవంగలదే॥ ౩౫౭॥

కం॥ రక్కసులక్కఱమనుజుల। మెక్కుదురదిసహజముగదమేటిమగలుదా।
రుక్కననరులెందఱినిన్। రక్కసులందునుమరైరిరాక్షసకనవే॥ ౩౫౮॥

కం॥ జగదపకారులురాక్షసు। లగుటందన్నాశమఖిలహర్షదమయగున్।
సగణుఁడనైవచ్చితినిను। ముగించుటకెమొనయుమనికిముగియింతునినున్॥ ౩౫౯॥

కం॥ నరుఁడెవఁడో యెఱుఁగుదెనీ । వరసీన నెఱుఁగుదువుగాక హరుఁడని యట్లే।
వరయనికతమున నేకద । దురితాకృతి రాక్షసుఁడయితోఁచితివి చటన్॥ ౩౫౦॥

చ॥ అనవుడు జానుమండలుఁడహంకృతితోన నెనారనీఋషి।
త్వనిపుణతన్సుబోధమును వారకమా కెఱిఁగింపవచ్చితే।
కనఁగను బ్రహ్మ మెల్లఁగదకా మొకొ మేమును బ్రహ్మమౌఁబురే।
కొనుమిదెపారితోషికము గొబ్బుననంచాకశూల మేసినన్॥ ౩౫౧॥

చ॥ అదిభయదంబుగాన దరనద్ధమువచ్చుసులక్షణుండు పెం।
పొదవఁగ దాని బాణముల నొప్పఱఁ జేయఁగనప్పళించియ।
య్యదియు ననంగ కుక్కమెయి నక్కన గ్రక్కునఁ దూఱి ధారుణిన్।
ముదమఱి బోరగిల్లఁబడెముమ్మొనవాలును మున్నుగూల్పనాన్॥ ౩౫౨॥

మ॥ పడినిశ్చేష్టితుఁడా సులక్షణుని సంభావ్యుండు ముక్తర్షి యొ।
క్కఁడెయొత్తెన్దిగిభాఘుసద్బలుఁడు చిక్కంబట్టియా శూలమున్।
వెడలించెన్ స్వకమండలూదకముచే వేగంబు నర్జీవితుం।
గడిమిం జేసె సులక్షణుండతముఁడా కంజారినాఁగాఁదగెన్॥ ౩౫౩॥

ఉ॥ అంతసులక్షణుండు జగదంచితుఁడుద్ధతి జానుమండలుం।
బంతముమీఱఁగం గదను బల్విడి మొత్తెను మూర్ఛవోయిది।
ష్టాంతము నొందకయ్యసురుఁడప్పుడ తెప్పునఁదెప్పిరిల్లిదు।
ర్దాంతతమాత్తికుం దొడరెఁదద్దయు నుందనకుద్దియంచటన్॥ ౩౫౪॥

లయగ్రాహి.

పొంచుచును బైఁబడఁగ-నెంచుచును నొండొరులఁ-గాంచుచును మాటలను-మించుచును వాలం।
కించుచు నువ్రేయుచును-గొంచెమనివోవఁగను-మంచిదని వెండియును-గొంచకయ యేయం।
ద్రుంచుచును దుక్కలుగ-నించుకయు డయ్యక గ్ర-హించుచు గదల్మఱియుఁ-బెంచుచును వ్రేటు।
ల్నించుచును గాయముల-నెంచుచును సొమ్మసిలి-రంచితము స్వర్గమును-గాంచిరన వారల్॥

ఆ-వె॥ స్వర్గసుఖముఁ బొందిసరగ జన్మించెడు । నట్లు జానుమంతుఁడంతఁ జేఱి।
శూలముననుబొడిచె శూలి పుత్రుని మఱి । పీఁకలేక పోయె విడిచి దాని॥ ౩౫౬॥

కం॥ ఆవల హాహాకారము । తో విశ్వామిత్రుఁడ దరితోద్రోశూల।
మ్మేవితమున సూతీనెన్ । గావించెన్మాత్తికునిఁబు నర్జీవితుఁగాన్॥ ౩౫౭॥

మ॥ పిదపన్వేండియు జానుమండలుఁడు గర్విష్ఠుండు మత్తేభరీ।
తిదలిర్పం గనువచ్చి చెచ్చెర గదం ద్రెళ్లంగ మోదెన్మునిన్।
బదరెన్దీకొడుదీన నీపనిమునిత్వంబౌ బాఱుదీపంబనం।
గఁదగెన్మక్తసమాఖ్యుఁడీవు గదముక్తప్రాణుఁడుం గమ్మనన్॥ ౩౫౮॥

జానుమండల సంహారము.

ఉ॥ కౌశికుఁడాడెదివ్వెఁబొసఁగంగ నొనర్చు తెఱంగెసంగఁగ।
న్నాశము నేయఁ బాశుపతనామకమస్త్రముఁ వీని దానినీ।

వీసమయంబునం బఱపుమిప్పడెజాగెఁకఁగూడదంచుఁగీ।
నాశవినాశకుండనఘనక్రుధమాప్తికుఁడయ్యెనయ్యెడన్॥ ౩౫౯॥

కం॥ గురునిస్మరియించెనుజగ । ద్గురునింబాశుపతమేనెఁగ్రూరజగదరీ।
సురవైరిజానుమండల । పొలియుమనుచునతఁడుహరుఁడుపూస్త్రియమునన్॥

సీ॥ శతకోటిశతకోటిసాటిగామినిసహస్రాక్షదుర్దర్శమైయసమమగుచు।
శతధృతిశతధృతిసమభిష్టుతముగాఁగ బ్రహ్మపూర్వాహ్వయాస్త్రిశతమగుచు।
సారమనస్సహస్రారసహస్రారమైసహస్రాస్యశయాప్తమగుచు।
లక్షాక్షరమనూర్ధ్వలక్షలక్షజపోపలక్షితశివమార్గపక్షమగుచు।
నాత్మతేజోభయంబుననస్తమింపఁ । బ్రొద్దుచిచ్చాఱమెఱపద్దమునను దాఁగఁ।
బాశుపతమస్త్రిరాజంబుబయలుదేరె।నదియదానికినెనగానియన్యమగునె॥ ౩౬౧॥

మహాస్రగ్ధరా వృత్తము.

కలఁగెన్వార్ధుల్ధరాచ - క్రముదిరిగెఁగుల-గ్రావముల్ వ్రయ్యలయ్యెన్।
వలఁకుల్ మ్రోసెన్నభతారా - వ్రజముఱిలెగ్రహ - వ్రాతముందప్పెదారుల్।
వడఁకెన్ లోకంబులెల్లన్-బశుపతిశరమా-బల్లిదుంజానుమంతుం।
బొలియించెన్ శప్పలేశం-బునుదవమువలెం-బొల్పఱంబూదిగాఁగన్॥ ౩౬౨॥

కం॥ శాంతంబయ్యెఁదన్నిస్త్రిం । బంతనుపర్వులనుపర్వులైరిగురిసెఁదా।
నెంతయుసుమవృష్ట మసుర । కాంతానికరామితాశ్రుకణవర్షంబున్॥ ౩౬౩॥

జానుమత్పత్ని విలాపము.

సీ॥ జలజలరాలంగసరగనీమంతమణులుమోఁదికొంచునుదలఁబలుమఱు।
బేసరినత్తులువెసఁబిండిపిండిగామొగమునయొయ్యాయనిమొత్తుకొనుచుఁ।
గడిఁదిముత్తెపుసరుల్గచ్చుసున్నంబుగాగొనబఱఁగనుగొట్టుకొంచుఱొమ్ము।
వదులయిజాఱీనవరకాంచికాంగదకటకమంజీరోర్మికలవదలుచు।
నెఱులనీలంపుముసుఁగుగనెఱయనూర్పు । లెండగాడ్పులుగావాయిమెండనేడ్పు।
రవళికోయెలయెలుగుగారామరామ । శోభితాంగియేతెంచెనుశుగ్రతియన॥ ౩౬౪॥

ఉ॥ కాటుకదీఱెనంతననఁగాటుకకన్నులనీరుపాఱఁగా।
నీటుగుగందమంతెయననిర్మలచందనచర్చచెమ్మటన్।
స్ఫాటికవర్ణమైకరఁగిపర్వఁగఁగుంకుమబొట్టుగుట్టుగన్।
వాటమఱంద్రివేణిగనువారకయేడ్చెనుశోభితాంగియున్॥ ౩౬౫॥

కం॥ హానాథుఁడనాథుండా । హానాథానాథనన్నునసదఁగఁజేయం।
గానగునేనీదానిని । మానఁదగునెకావరావెముదనాకారా॥ ౩౬౬॥

కం॥ పిలిచినఁబలుకవదేలా । నిలువవెదురనేలనేలనీరూపుఁడనం।
దెలుపనొమఱుఁగయితివినినుఁదలఁతునసంగునిఁగరమ్ముదయయుఁదలిర్పన్॥ ౩౬౭॥

సీ॥ పగలు రేయనునీదుభావంబు నూహించివ_ర్తింపనేనీవు బాగనఁగను।
నీవారు నావారుభావంబునను మెచ్చ మెలఁగనేయెల్లరు మేలనఁగను।
గార్యంబులను దాసికై వడిమంత్రంబునందుమంత్రిగఁగా నెపొందికగను।
గురుబంధుమిత్రార్థి పరిజనోల్లాసంబు వెలయింప నేసతీతిలకమనను।
నీకనిష్టంబు చేసితి నేయెపుడయి । ననుమదీశ్వరపోయి తెనన్నుఁ బాని।
యాశ్రితావనసమధర్మ మానెయన్య। మేనునినుఁబాయనినుఁబొందనేగుదెంతు॥ ౩౬౮॥

కం॥ చెప్ప నెవలదిపోవ్వరని । యొప్పకనీయె_త్తికోలయోాయేలాయీ।
యొప్పనిపనికొగ్గి చెడితి । మొప్పితనముచేయకెగ్గుముగియ నెయెందుఙ॥ ౩౬౯॥

కం॥ తనకుం దెలియకయాపుల్ । మునుకొని చెప్పంగవినక మొఱకుతనముతో।
ఘనునిందొాడ రెడువాఁడవు।వనవహ్నిం బడెడుమిడుతవలఁబడుమీనుఙ॥ ౩౭౦॥

తే-గీ॥ నీకునే నెఱిఁగింపంగ నేర్పుగలుగు । దానననిచెప్ప రానైతినూనకుమెదఁ।
గినుక నామాటయేటికిఁదనయఁదలఁపు।మిషణత్రయమున మేటియేయగుఁగద॥ ౩౭౧॥

కం॥ మానితిత్రిలోకరాజ్యము । మానితివీశోభితాంగిమానినినన్నుఙ।
మానఁదగునే నునీతిఙ । సూనుఁడుగదవీఁడునీకు సుఖదుండెందుఙ॥ ౩౭౨॥

కం॥ వీఁడగునీప్రతిబింబము । చూడుమునాయందువీనిసొబగొందెడువీఁ।
డేడఁబిత్రువిరహదుఃఖం । బేడసహింపంగఁదరమెయెవ్వరికేనిఙ॥ ౩౭౩॥

శా॥ నీరూపంబునునీవిలాసమునునీనేర్పుల్గనంగల్గునే।
యారుద్రుండకటామనోభవునిఁదానాకారరాహిత్యఁగా।
వైరంబాఱఁగఁజేసెఁగాకటునినుఙభావించుటొప్పేయయో।
సారాసారవిచారుఁడేనతఁడునిఙశస్త్రాకృతింజంపునే॥ ౩౭౪॥

ఉ॥ పిల్లికిఁజిల్కముద్దగునెపిల్లియఁగుక్కకు వేఁపివేఁగికిఙ।
బల్లిదమైనవ్యాఘ్రముదివ్యాధునికెందును వేటకానికిఙ।
భిల్లుఁడుధర్మరాజునకుఁబిత్రధినాథుఁడు శూలికాతఁడే।
చెల్లఁగఁజేసెనస్త్రిమయిచిత్తజవైరినినున్నహించునే॥ ౩౭౫॥

ఉ॥ కాలునిగెల్చినాఁడననిగర్వముఁబూనెడుశర్వుఁడాతఁడా।
కాలునిఁదన్నుగెల్చిననికామపరాక్రమునిన్నునైఁచునే।
చాలమినాలముంజులుపఁజయ్యనసెయ్యననస్త్రిమైనినుం।
గాలవశంబుఁజేసెనెగిఁగారణమయ్యెనుమాన్తికుండిటఙ॥ ౩౭౬॥

కం॥ మాన్తికుఁడునిన్నుఁద్రుంపఁగ । శక్తుండేనిద్ధయుండుశర్వుండయ్యెఙ।
యుక్తమెశంకరుఁడఁటయతఁ।డుక్తుఁడగునశంకరుఁడుగనెనరెఁగననిటఙ॥ ౩౭౭॥

శుభాంగీ మాన్తిక సంవాదము.

మ॥ అనిమున్తేశ్వరుఁజూచియిట్లనియెనోయయ్యామదీశుండునీ।
కునునేమేసెనరించెనేయపకృతింగ్రోధంబునన్నాపతిఙ।

ఘనునింజంపితివేళనన్నువిధవంగావించితేలానినుం।
బనిలేదాడఁగనిన్నుఁగన్నతనినప్పశ్వీశునేదెప్పెదన్॥ ౩౬౮॥

ఆ-వె॥ అనపరాధుఁడైనయట్టినానాథునిఁ। జంపియీసునీతిజనకరహితుఁ।
బరసహాయవాంఛుఁబచరించితివిగాన। ఫలమునను భవింపవలయునీవు॥ ౩౬౯॥

కం॥ నీసంతతివారుస్వధ। ర్మాసక్తులుగాకక్షత్రియాభాసులునై।
వాసియఱఁజిత్రకరులుగ। భాసిల్లెదరనిశపించెభైరవిభంగిన్॥ ౩౭౦॥

ఆ-వె॥ అనుచుశాపమీయనాశోభితాంగినిఁ। గాంచిమాక్తిసుందుగడఁకనుడివె।
శాపమేలమొసఁగశంకరేచ్ఛయదెట్లొ। యట్లుజరుగుసర్వమబలవినుము॥ ౩౭౧॥

కం॥ నీమగఁడునిరపరాధుఁడె। శ్రీమంతుండనుచుఁగ్రొవ్విచేసెనఘాఘం।
బేమాడ్కిమనెడుదేవ। గ్రామద్రోహంబుగూర్పుఁగాబలుగీడుల్॥ ౩౭౨॥

కం॥ మహనీయవినుముమాతా। మహినీవిభుఁడధికశౌర్యమాన్యుఁడిటునటన్।
మహితసుఖములనుగనియెను। విహతముగదయోహవమృతివినుతింపఁదగున్॥ ౩౭౩॥

కం॥ నీవువిదగ్ధవెయయ్యున్। ధీవెడఁబాయటనుశివునిఁదెగడెదుతగవే।
పోవమ్మయున్నపుత్రునిఁ। బ్రోవంగలదేనిదలఁపుపొమ్మిరవునకున్॥ ౩౭౪॥

సునీతి పట్టాభిషేకము.

ఆ-వె॥ అనుచుమాక్తికమునియడరంగఁబలుకంగ। ననురగురుఁడచటికినరుగుదెంచి।
యమృతకరునికరణినతనితోనిట్లనె। ననుజయీసునీతి నరయుమయ్య॥ ౩౭౫॥

మ॥ అరినింగెల్చితివొప్పఁదత్తనయుఁబ్రహ్లాదుంబలెంబ్రోవుమీ।
శరణార్థిన్సుగుణున్విభీషణునిఁగాసన్మిత్రుసుగ్రీవుఁగం।
గరుణందద్భగదత్తుఁగాయమజుఁగాఁగావాసవుంగాఁగనీ।
ధరణింబట్టముఁగట్టునీముదలనేదైవారఁగావింతునాన్॥ ౩౭౬॥

కం॥ మైకొనికానిండనఁగా। నాకవియానందమందియపుడెసునీతిం।
గైకొనిచనియలరించెం। బ్రాకటముగఁబురముఁబౌరబాహుళ్యముగాన్॥ ౩౭౭॥

కం॥ చేయించెనుత్తరక్రియ। లాయదనంజానుమండలాసురపతికిన్।
మ్రోయించెసునీతికినగు। నోయనపట్టాభిషేకముత్సవమనుచున్॥ ౩౭౮॥

శతపత్ర వృత్తము.

దారులసమంబులము - దంబెసఁగఁజేసిరటఁ - దార్కొలిపిపందిళులాగిం।
జారువసనంబులను - జాందినులఁగట్టిమఱి - స్తంభములరంభలమరం।
దోరణములొప్పఁగను - దుష్టిగఁబతాకలును - దోఁపఁగయినేసిరెలమిన్।
వారకనుయంత్రముల - వారిఁదడియంబుడమి - పైనపలుముగ్గులమరెన్॥ ౩౭౯॥

సీ॥ క్రొత్తసున్నపుఁబూఁతనత్తఱిఁదనరెనుగోడలన్నియువజ్రకుడ్యములుగ।
నెఱిమట్టిపట్టెలునెఱియఁగ్రీఁమీఁగడల్వీలసిల్లెవిద్రుమాంచలములనఁగఁ।

బరఁగెవివిధరంగవల్లీ యుతంబులు వేదికల్వారరత్నపీఠములుగఁ।
బసపుగుంకుమములఁబసమించెవాకిండ్లుభర్మారుణాశ్మవిభ్రాంతిగలుగఁ।
దోరణములొప్పెఁబచ్చలతోరణముల । నంగముంగిళ్లవిరులనెసంగుచప్ప।
రములుమణిమండపములుగా రాజిలెఁగన । నచటియిండ్లెల్లఁబెండ్లియిండ్లట్లతోఁచె॥

ఉత్సాహ॥ సౌరమందిరములెయిట్లు - పరఁగనగరియందమున్।
వేరువాకొనంగవలెనె - విశ్రుతోరుచారుస।
ద్ధీరముఖ్యమణిమయమయి - దేజరిల్లెఁబెల్లుగా।
వారకారయంగనెనగ - వైజయంతమగుసుకో॥ ౩౯౧॥

మంగళమహాశ్రీవృత్తము.

బిట్టుగనుమ్రోయఁగను - బెక్కులగుతూర్యములు - పేర్కొనఁబరంగులు నెలంగన్।
బట్టియభిషేకమును - బాగుగను జేసెనట - భద్రహరిపీఠినలరించెన్।
బట్టమునుగట్టెనుశు - భంబుగను నీతికిని - భార్గవుఁడనర్గళముగాఁగన్।
నెట్టననెసంగుమని - నెమ్మినిడిదీవెనల - నేర్మిఁగడుమంగళమహాశ్రీ॥ ౩౯౨॥

కవిరాజవిరాజితవృత్తము.

వెలయఁగవేల్పులకుంద్రిదివంబిల - వేల్పులకున్భువిసోఁకులకున్।
విలసిలఁగానురసాతలమెంతయుఁ - బ్రీతిసునీతిజగత్త్రియమున్।
జెలఁగెనువారలుగారవమారఁగఁ - జేకొనిస్వేష్టపదార్థములిం।
పెలయఁగనేలుమురాజ్యమనంగొని - యెంగవిరాజవిరాజితమున్॥ ౩౯౩।

మణిభూషణవృత్తము॥ భక్తినిచ్చెనుసునీతియుఁ - బన్నుగనెన్నఁగన్।
ముక్తదేవునికిసన్మణి - భూషణరాసులన్।
రక్తిఁదత్పరిజనాళిని - రంజిలఁజేసెఁదా।
యుక్తసత్కృతులధన్యత - నొందెనుబొందుగన్॥ ౩౯౪॥

ఆ-వె॥ అప్పుడమృతవృష్టినద్భుతంబుగఁబున । ర్జీవితులుగనరులఁజేసెనింద్రుఁ।
డట్లచేసెఁగొందఱసురులమంత్రాప్తిఁ । దదనుమతినిఁజెందిదైత్యగురుఁడు॥ ౩౯౫॥

కం॥ ఈతెఱఁగునముక్తేశుఁడు । ఖ్యాతిగనుసునీతికిచ్చియఖిలమురాజ్యం।
బాతతనిజసైన్యముతోఁ । బ్రీతింగాధేయుతోడవెలువడియెవడిన్॥ ౩౯౬॥

ఆ-వె॥ చేరికౌశికమునిసిద్ధాశ్రమంబున । బలికెనతనితోడవరమునీంద్ర।
నీకతముననేనునెగడితినరిగెల్చి । కలశభవుఁడుశివుఁడుగావెనీవె॥ ౩౯౭॥

కం॥ అనవిశ్వామిత్రుండి । ట్లనియెనుజనునయ్యయిట్టులాడఁగనీచే।
ననువొందెనామఖంబే । వినుతిఁగనితిశివసుతునకువిజయమరిదియే॥ ౩౯౮॥

తే-గీ॥ అవబృథస్నానమును జేయుమయ్యయజ్ఞ । మయ్యెఁగావుననని పల్కనట్లచేసి।
మ్రొక్కెఁగౌశికునకుభక్తిముక్తదేవుఁ।డతఁడుదీవించెఁబెండ్లినీకగునటంచు॥ ౩౯౯॥

రథోద్ధత॥ జానుమద్దనుజ - సంహృతిన్వినం । గానెఱింజదువఁ - గానరుల్గడున్।
జ్ఞానవంతులయి - కంధ్రుసౌఖ్యమున్ । జ్ఞానవన్నుతము - గాదె శ్రీద మే॥ ౪౦౦॥

శివ మౌక్తిక సమాయోగము.

ఉ॥ అంతటజానుమద్దనుజహంతసులక్షణముఖ్యులందనుం।
జెంతనుజేరికొల్వఁగడుఁజెల్వుగనల్సురుపంచవర్ణమా।
మంత్రమనంగనంగయిసుమంత్రునిసాధకుగాధినందనున్।
సంతసమొప్పఁదోడుకొనిచయ్యననయ్యనుజూడవెల్వడెన్॥ ౪౦౧॥

చ॥ ఇటులనెనర్పుగాధిసుతుఁడేధితసమ్మదముల్లసిల్లస।
త్పటుతరసద్రసోక్తులనుదారునితోనలమౌక్తికర్షితోఁ।
జటులచతుర్విధాస్యదరుసైన్యవిజన్యపరాగమేగుము।
న్నిటమనరాకశంకరునికింపుగఁదెల్పఁగఁబోవుభూమినాన్॥ ౪౦౨॥

మ॥ ఉరుధూళీపటలంబుసాంధ్యరుచిగానెప్పొందసైన్యోత్థితో।
ద్ధురకోలాహలమండభూకలకలద్యోతంబుగావాహినీ।
శ్వరులుంజుక్కలమాడ్కివేడ్కఁబ్రభఁగాంచంగంబ్రదోషంబుగా।
స్ఫురియించుంద్వదభిఖ్యచంద్రరుచిగాఁజూడందగుంగాశివున్॥ ౪౦౩॥

శా॥ ఆశాధీశ్వరరాజధానులివెయాహాంగొల్వఁబ్రాసాదముం।
బ్రాసాదాగ్ర్యముతారహారగదయదేవాలారుఁదారాద్రినాఁ।
గాశశ్వద్రుచిఁగాంచుఁగాంచితివెముక్తర్షిశకైలాసమం।
దీశుండుండెడుఁదారకార్థదుఁడురత్నేశుండనన్ రత్నమా॥ ౪౦౪॥

చ॥ కనుఁగొనివెండికొండఁగడుఁగన్నులపండువుగాసులక్షణుం।
డనియెనునాయనాయిదినిజాత్మజునిర్జితజానుమండలు।
న్నినుఁగనమేనువాంగఁగనునిల్చినశంకరుఁడోయనంగఁబో।
ల్చెనుగనుమాయటంచుమఱిచెల్వుగనిట్లనెలక్షణజ్ఞుఁడున్॥ ౪౦౫॥

శా॥ పాదాంగుష్ఠవిమర్దితున్దశముఖున్భజించిధ్యేయుండునా।
కైదైవారెడురాముఁడీతఁడుజితోగ్రాత్మీయధర్మున్మనస్।
ఖేదాపాదకజానుమండలునిఁబూన్కింజంపెనెట్లెంతునం।
చేదేఁదోఁపకయున్నస్థాణువననీయాశాద్రిభానిల్లెడున్॥ ౪౦౬॥

మ॥ అనఁగానిట్లనెనానుబాహుఁడుమహాహర్షంబునంబాపురే।
తనయాపాదితకీర్తిరాశిపయినాస్థన్మించుధన్యుండుస।
జ్జనకుండీశ్వరుఁడీనితాగశిఖరస్థానస్థితింబొల్చునం।
చునసంగానువిలోచనుండిటులనెన్ శ్రోత్రామృతంబౌనన్॥ ౪౦౭॥

చ॥ విలసిలునస్థిపంజరమువిశ్రుతమీమడికానుగట్టెయాఁ।
దలశిఖరంబుబుద్ధివసుధాధరపుత్రికతారహారయన్।

జెలువగునందియాత్మ యగుసిద్ధముగా శివుఁడంచు నెంచెదం
దెలి సెదరాత్మ యోగులిటు ధీరులటంచుఁ దలంతు నెంతయున్॥ ౪౦౮॥

మ॥ భసితోద్ధూళన యోగపీఠకలనన్ భాసిల్లు యోగీశ్వరుం
డు సుమీ నిశ్చల సత్సమాధి మహితుం డున్వెండి కొండందు స
ర్వసుశక్తీడిత బుద్ధి కుద్రభవ తద్రమ్యుండు రాముండుజ్ఞా
న సమాకారుఁడు తారమాత్మ యగుఁ గన్నందార శైలంబిదా॥ ౪౦౯॥

కం॥ అనిముక్తేశుఁడు పలికెం। జనుఁజనునని యెల్ల రధిక సంతోషమునం।
జనఁజన నానా సుమనో। ఘనగంధము దోఁచె దివ్యగానమయముగన్॥ ౪౧౦॥

కం॥ అచ్చర లెదురుగ వచ్చిరి। సచ్చరితున్ముక్తికుని నిసం సేవింపన్।
దెచ్చిరి పల్లకి దేవత। లిచ్చిరి కై దండలు సుహాహారంబులాగిన్॥ ౪౧౧॥

ఆ-వె॥ ఎక్కెనందలంబు నెసఁగ ముక్తేశుండు। పొగడిర పుడు ప్రమథ పుంగవులును।
సురలు జయజయయని శోభిల్ల ఛత్రచా। మరములయ్యెఁ బయన మురుమహితము॥

చ॥ మునుచని మ్రొక్కి కౌశికుఁడు మోదముతో శివుతోడ విన్నవిం
చెను జగదీశ నీ సుతుఁడు చెందె జయంబును వచ్చు నిప్పుడే।
నినుఁ గొలువంగ నా మదిని నిర్భర హర్షము నిండి మెండుగం
బెనుపుగ వెల్లి పాఱెనన వెల్వడెఁ గన్నుల సమ్మదాశ్రువుల్॥ ౪౧౩॥

ఉ॥ వచ్చి సుభక్తి మాక్తికుఁడు పాదములం బడి చాఁగి మ్రొక్కఁగాఁ
గ్రుచ్చి కవుంగిలించె సుతు గొబ్బున నుబ్బున రోమహర్షణం
బెచ్చఁగఁ ద్ర్యక్షుఁ డుబ్బనెడలిం పుగ వజ్రపువర్మమిచ్చె న
ట్లెచ్చగ మూరొక్కనెన్ శిరము దీరితరత్న కిరీటమిచ్చె నాన్॥ ౪౧౪॥

కం॥ అంకమున నుంచుకొని కే। లంకించుచు మేను నివురు చర్భకమెటులా।
పంకభవుజాను మండలుఁ। గొంకక గెలిచితి వన జనకు నకుఁ గొడుకనన్॥ ౪౧౫॥

కం॥ లోకముల నెల్ల బాధిగ। నేకక్షణమున నెనర్ప నేడై జగలయా।
ప్రాకటపాశుపతాస్త్రము। నాకోసఁగితి దానవాఁడు నాశము నెందెన్॥ ౪౧౬॥

తోదకవృత్తము॥ అనవిని శంకరుఁ - డాత్మజుతో నీ। వెనయు మభీష్టము - లిత్తు వరంబుల్।
దనయమణీయనఁ - దద్దయు మోదం।బున నతఁడిట్లనె - బోద్ధలు మెచ్చన్॥

ప్రమితాక్షర॥ ప్రమథాధిపా వినుము - భద్రమునా। కమరించె గాధిజుఁడు - ప్రాణదుఁడై।
ప్రమదంబొనర్పుమని - వర్యుని కా। దిమదీయవృత్తము త్వ - దీయమె కా॥

తోటక॥ అనఁగా విని శంకరుఁ - డమ్ముని తో। ననె గాధిజ వేఁడుమ - యావరమి।
త్తునన న్నిజగోత్రజుఁ - దుష్టిదుఁజే। యను గోరెద మాక్తికు - నం చడిగెన్॥ ౪౧౯॥

పృథ్వీవృత్తము॥ తథాఽస్తనుచుఁ బల్కె శంకరుఁడు - చాపసుం డెంతయు
బుధస్తుతుఁడు గౌశికుం డెననె - భూరిసంతోషమున్।
సుధాకలశ మొందినట్లనుజు - సొంపుగన్ స్వామనున్।
విధుంగనినయట్లు రత్నముని - స్వీయుఁగాఁ జెందుటన్॥ ౪౨౦॥

మౌక్తిక పరిణయ ప్రశంస.

శిఖరిణీవృత్తము॥ ఒసంగెన్ శంభుండాత్మభవునికి స - ర్వోత్తమములౌ।
లసద్భూషల్విష్ణుండజునికిడులీ - లన్ శ్రుతితరుల్।
రసస్ఫూర్తుల్మించన్ రమరమణుఁడా - ర్యాకలితుతో।
వెసంబెండ్లిం జేయన్వలయునలర - స్వానికనియెన్॥ ౪౨౧।

కం॥ కలదెందువీనికిందగు । నెలఁతుకయనిశివుఁడడిగెను నెమ్మిన్విష్ణుం।
డలరిపలికెనెలతాల్పా । కలదుగదా ముక్తియనెడికన్యామణి నాన్॥ ౪౨౨।

కం॥ అదియెవనికూఁతురెందుం । బొదలుం దెలుపుమన నెఱుఁగవో సర్వజ్ఞా।
యదిదుర్వాసునినందని । గదయని వెన్నుండునుడివెఁగడుముదమొదవన్॥ ౪౨౩॥

కం॥ తద్వృత్తాంతం బెఱిఁగెను । రద్విషుఁడాజానుమంతు ప్రాజ్ఞుఁడొకం।
డుద్వాహము మౌక్తికునకుఁ । బ్రద్వేషంబునఁ బోరిఁ జెఱుపన్వడిఁగడఁగెన్॥ ౪౨౪।

తే-గీ॥ క్రోధభట్టారకుండునుగ్రోధమునియు । ననఁ బ్రసిద్ధినిఁ జెందినయత్రిపుత్రుఁ।
డపుడు క్రోధవిరహితుఁడై యజగరంబు । నట్లు కంజాద్రియందుఁ జేయంగఁదపము॥

కంజరాక్ష సౌద్ధత్యము.

ఉ॥ కంజసమాఖ్యుఁడయ్యసురకంజనగంబునఁ జేరి నాదిదోఁ।
గంజుఁడనంగశంభువఁటుకంజభవుండఁటు కంజదృక్కుఁ తేఁ।
గంజుఁడనంచుగర్వమున ఖర్వముగంగని నైంహికేయున।
ట్లుంజకయాక్రమించెనునిజాఖ్యనెసంగెడునద్రినబ్జునాన్॥ ౪౨౬॥

చ॥ ఒసఁగుము ముక్తినే నెసఁగనొప్పమయొప్పనిఁ కేనికిత్తురా।
క్షసునకునీను గోవెలకుఁ గట్టుదెనీకిడుకంబెనట్టులే।
నిసము చితంబు నిల్వకిట నేగుము పోయెదఁ బంపనోయి నీ।
దును తన దేలనాదుసతిదూఱ నెదైత్యుఁడు దాపసుండొగిన్॥ ౪౨౭॥

ఆ-వె॥ అన్యకన్యనిట్టులాఁచికోలుచితంబె । యంచున్యాయమాడెనత్రిజుండు।
రాక్షసుండఁగాన రాక్షసోద్వాహంబుఁ। జేసికొందుననియెఁ జెలఁగియసుర॥ ౪౨౮॥

కం॥ మునియొండుపలుకనేరక । తనుజవిడిచిబిల్వనాథుఁ దగ సేవించెన్।
ఘనుఁడై నవిరక్తునికిన్ । దనరవిడువఁదగని దేది దైవముదక్కన్॥ ౪౨౯॥

కం॥ గౌరీసరోవరంబున । గౌరీమహిమం జలంబు గనఁబడదయ్యెన్।
గౌరీశారాధనకై । నీరముఁ దేనరుగునతఁడు నిత్యము గిరికిన్॥ ౪౩౦॥

ఆ-వె॥ అరిగి చిత్ప్రకాశమందునాహ్నికములఁ । దీర్చికొని జలంబుఁ దెచ్చికొనుచు।
నుండెఁగొన్నినాళ్లు మండితుండమ్ముని । చూచిచూడకుండె నసురరిపుండు॥ ౪౩౧॥

ఉ॥ క్రోధనుఁడీతఁడంచు నెవరుం దొలుతం గని చేరరై రొగిన్।
సాధువుగాఁగనుంటఁగని చయ్యనఁ గొందఱు పల్కరించిరా।

బోధఘనుండుమానియయిపొల్చుటగేలిసెనర్చిరార్చిరో।
యీధృతిశాలివేయనుచునేచుచునెట్టిరికొట్టిరాతనిన్॥ ౪౩౨॥

కం॥ ఓర్చుకొనియుండెనాతఁడు । పేర్చితనున్నొంచువారిఁబ్రియమునఁగనెదున్।
జేర్చికొనెఁబరమశాంతినిఁ । గూర్చికొనెంబిల్వనాథుఁగొనకొనియాత్మన్॥ ౪౩౩॥

ఉ॥ కంజుఁడుముక్తికన్యకనుగాంక్షదలిర్పఁగనేర్పుమీఱఁగా।
మంజులసౌధమందునిచిమజ్జనభోజనవస్త్రభూషణా।
నంజనగంధమాల్యసుమాంచితతల్పమనల్పమున్సుఖం।
బుంజెలిపిండుఁగూర్చితనుఁబొందఁగఁగోరెనుదన్మృగాక్షియున్॥ ౪౩౪॥

చ॥ జనకునిఁబాసియుండుటనుసద్గుణుసెందమిదైత్యనందనుం।
దనకనురక్తిలేమినలఁతంగడుముక్తిసుఖంబుదగ్గిమా।
ననితలఁచెన్సుఖింపదొకయప్పుడునుంజెఱఁబడ్డదానియో।
జనెతగెదుఃఖితేమననిసర్వమసహ్యమనంగలక్ష్యమై॥ ౪౩౫॥

ఉ॥ రమ్మనిపిల్చెఁబల్మఱునురామికిఁగారణమొప్పఁజెప్పమం।
చిమ్ముగఁగోరెనుత్తరమునేమియుఁజెప్పమిదెప్పెబల్మిమైఁ।
గ్రమ్ముకొనంగడంగెనలరక్కసుఁడుక్కననప్పొలంతియ।
ప్డమ్మకచెల్లపూనలపనబ్బునెమేల్వలపుబ్బుప్రబ్బఁగన్॥ ౪౩౬॥

చ॥ కలదువ్రతంబునాకొకటిగారవమారఁగబిల్వనాథునిం।
గొలువవలెన్ననున్విడువుకూడనెనీవునురమ్మునెమ్మిమైఁ।
గొలుపుముపొందుపొందుననఁగూడదునీవరుగంగనీదువె।
న్కలలితమానెరాకయునునాకతఁడీశుఁడెయంచువాఁడొగిన్॥ ౪౩౭॥

కం॥ కాముకుఁడగుటనుదుదకా । కామినికాంక్షితముఁదీర్చికలయఁగఁగోరెన్।
గామారిసేవసేయం । గామొదలిడెఁగామసిద్ధిగలుగునెదానన్॥ ౪౩౮॥

ముక్తి మౌక్తిక సమాలోకనము.

చ॥ తెలతెలవాఱనారమణితేటగునీటనుదానమాడియుం।
పలరఁగమేలుజిల్గుధవళాంబరముర్ధరియించిమోమునం।
దెలమినిబూదిపూఁతలవహించివినీలకచంబునార్చుకొం।
చొలయుఁదమాలమాలతులనెప్పెడుచంపకమాలయోయనన్॥ ౪౩౯॥

ఉ॥ ఆవనితాశిరోమణిసుధాంశుశిరోమణిబిల్వనాథుస।
ద్భావమునంభజించుటనుధారసనిక్తునిఁజేయఁజూచుటన్।
దావెలయించునెంతయునుదారమహోత్పలమాలికాంచితుం।
గావిలసిల్లుమ్రోలఁదనకాయముచక్కెరబొమ్మయానన్॥ ౪౪౦॥

మ॥ సతిదానంజలినేయుసన్నఖరముల్జానెందనీరాజనాం।
చితదీపంబులుగాఁగగీతములుసూచింపంగఁబుష్పాంజలిన్।

గతిమత్తేభగతింబ్రదక్షిణమునంగల్పింపనాట్యంబునీ।
క్షితినిస్సోముఁడటంచుదెల్పననఁగాఁజేయున్నమస్కారముల్॥ ౪౪౧॥

శా॥ బింబవ్యాజముచేతనవ్వెలఁదినవ్విశ్వేశుఁడేలోఁగొనుం।
బింబోష్ఠింజగదేకసుందరినహావిశ్వంబునంగల్గువా।
రింబారంగనిరేనిమానఁగలరేదృగ్దర్పణంబందురా।
పంబుంబాయకయంటియుండమరుఁడొప్పంజేయుఁజిత్రంబుగా॥ ౪౪౨॥

సీ॥ చూడవలెనుదీనిసొగసునుజూచినననిమిషత్వంబబ్బునబ్బురముగ।
వినవలయునుదీనివిశ్రుతగానంబువిన్ననాదోపాస్తివేఱువలదు।
పలుకవలయుదీనిఁబలికింపఁబలికినఁజెలఁగుశబ్దబ్రహ్మసిద్ధిసుధగ।
మూర్కొనవలెదీనిమోముదామరకమ్మవలపుమూర్కొనఁగుంభకలనమొదవుఁ।
కౌఁగిలింపఁగవలెదీనికాయకల్ప। వల్లికౌఁగిలియిడఁగల్పభావమగున।
టంచుఁబంచేంద్రియంబులర్పించికాంచు।చుందురందఱునమ్ముక్తియుక్తిర ౪౪౩॥

చ॥ కనుఁగొనెముక్తదేవుఁడలకామినిఁగామునిశక్తియంచునె।
మ్మనముననెంచెమోహమునమ్రాన్పడెయోగసమాధినిష్ఠనాఁ।
గనెనెగిముద్రశాంభవినిఁగన్నులనన్నుమ్రింగునాఁగనా।
కొనరునెయిద్దియంచుఁదనయుల్లమునందుఁదలంచెఁబెల్లుగన్॥ ౪౪౪॥

ఉ॥ ఆయెలనాగగాంచెనపుడద్భుతసుందరమూర్తిమూర్తికిన్।
గాయజురాక్మిణేయురతికైవడినయ్యనిరుద్ధనయ్యుషా।
జ్జాయతనేత్రగాంచినటులబ్బెడునేయితఁడుబ్బుమీఱనా।
నాయకుఁడంచుఁగూర్పనుమనంబునఁగోరెనుబిల్వనాథునిన్॥ ౪౪౫॥

కం॥ దరనతసుధాంశుబింబం। బురుతారౌఘంబుగురుమహోత్పలముకుళం।
బురణన్మణిభూషాద్విజ। పరిష్టుతముగాఁగవనితపచరించెనతిన్॥ ౪౪౬॥

కం॥ ముక్తశ్రీయుఁగామూర్తిన్। ముక్తశ్రీగనయ్యెనెయనమునుదనచేనా।
సక్తిశివునికిడఁబడినది। ముక్తికొసఁగెఁబారిజాతపుష్పస్రజముల్॥ ౪౪౭॥

తే-గీ॥ అడిగెనెవ్వనికూఁతురవబ్జవదన। యంచునయ్యంచుబోఁడియునాదుమునిజ।
నంచుఁబల్కెడునంతలోనసురకెరలి। పొదమనియెఁబానకములోనిపుల్లయనఁగ॥

కం॥ రక్కసుఁడదృశ్యుఁడైయా। చక్కనితానుండిచూడఁజాలకసూర్యం।
డొక్కొయనవెలుఁగుమూర్తికి। నక్కడనిలనీకముక్తినటుగొనిచనియెన్॥ ౪౪౯॥

ఉ॥ కోరెనుముక్తదేవుఁడలకోమలిముక్తినిఁబెండ్లియాడఁగాఁ।
గోరెనుగంజరాక్షసుఁడుగొబ్బుననబ్బునఁబొందఁబొందుగా।
సారసురాసురుల్సుధకునైకడఁకన్గడలిన్మథించిన।
ట్లారయుచుండిరయ్యిరువురయ్యదిమోహినిగానెసంగుఁగా॥ ౪౫౦॥

ఆ-వె॥ కంజుఁడయ్యెముక్తికాంతనువలపింప। మౌక్తికాకృతిగనుమానినియును।
గీలెఱింగివాఁతఁబోలఁబెట్టెననంగ। యుక్తిపన్నితెలిపెయుక్తముగను॥ ౪౫౧॥

చ॥ పలికెఁబ్రతీపదర్శినియువ్యాళియుతంబగుకైలకంబన।
న్నలువుగనత్తిలోత్తమయనంగనువీరునినందికేశ్వరుం।
గెలువుమతండురక్కసులఁగీటడఁగించునుదేవమిత్రుఁడా।
టలలిననంగమేలనికడంకనుమీసముదీటెఁగంటాఁడున్॥ ౪౫౨॥

కం॥ ఓతరుణీనినువలచెనె । యాతండుఁడునావలెనెతదాప్తుండేమో।
నీతండ్రియనుచుమర్వా । రాతతరోషంబుతోడననిఁద్రుంతుననేన్॥ ౪౫౩॥

ఆ-వె॥ అప్పడప్పడంతియక్కటాయికర్కశ । రక్కసుండెవరినినుక్కడంచు।
నెక్కొవిసవుఁబోడినినెక్కొల్పనూదిన।యాటవెలఁదితల్లినయితెనయ్యొ॥ ౪౫౪॥

తరువోజ॥ అయ్యయ్యొనన్నుఁగన్న-యయ్యయేమగుసొ-యయ్యార్యపర్యని-కయ్యనేనెడరు।
సయ్యమివరుఁదండ్రిఁ-జంపించిపాప-జయ్యనైడయ్యనే-జముచేతఁజిక్కి।
యయ్యయోశైలాది-యాశైవరత్న-మయ్యభవహయుండ-హాయెటులవుసు।
కయ్యంబునంగెల్వ-గల్గునెవ్వనికొ-క్షయ్యంబుదనప్రాణ-సంచయంబంచు॥

తోటక॥ అనియెంతయుఁజింతల-నద్దనుఝుం । దనెనెంతనుగాంతుప్ర-హాయసం।
గొనిముల్లునుగొఱ్ఱును-గొట్టినయ । ట్లైననెన్వాఅభీరువ-హీనముగాన్॥ ౪౫౬॥

శా॥ వారింపైకొననాఁగమున్నవలెనెదుర్వానుండుచేగన్నిరా।
బారింబారికిఁబాలునేనెబలిమింబాపిష్ఠుఁడద్దైత్యుఁడే।
పారంగాలికకృత్యముల్నడపనీకమ్మానిబిందెన్గెనె।
న్గేరెందిట్టెనుగొట్టెఁబాఱఁదజీమెన్ధృష్టుండునేష్టాప్తికై॥ ౪౫౭॥

కంజాసుర సంహారము.

మ॥ అలదుర్వాసుఁడుక్రోధిగాకయునుహాహాకారముంజేయుచో।
హరబిల్వేశ్వరకంజరాక్షసునిసంహారంబుఁగావింపుమి।
బలియుండానుడివాలనంగెడిపనన్బంతింబునన్వచ్చెనా।
వెలయందేజమునందినందిదనుజున్వోగుమ్మెశూలమ్మునన్॥ ౪౫౮॥

శా॥ కంజుండుండనుఁగుమ్మితండిపయివ్యాఘ్రుంబోయనంబైఁబడెన్।
గంజాద్రిప్రలిమానుఁడైచఱచెక్రొన్నుక్కుంగ్రుద్దెగ్రొచ్చెంగడు।
స్సంజన్నంజుడుగ్రోలనల్లయునుశూన్యంబైననైరాశ్యమొ।
ప్పంజెన్నేదితోలంగకన్నిలిచెదుర్వాన్యపారమేపారఁగన్॥ ౪౫౯॥

స్రగ్ధర॥ తండుండుంగుమ్మిచిమ్మెం-దగుబలిమిమహశా-ద్ధత్యునిందైత్యుఁగంజుం।
దుండించెన్వజ్రిముస్బై-స్తనుకలుగమరుత్-స్తోమముంజేసినట్లే।
ఖండంబుల్వానివేవె-క్కడఁబడెఁదదభి-ఖ్యాకముల్గ్రామముల్గా।
యుండుంజూడంగనంది-స్ఫురుమహిముఁడతం-డొప్పఁగంజారినాఁగన్॥ ౪౬౦॥

మ॥ దివిఁగంజారియొకండుద్రిమ్మరెడువృద్ధిన్సంక్షయంబందుచున్।
భువిఁగంజారియొకండుగ్రుమ్మరెడునెప్డుంగానసోవీటసో।
తవఁగంజారియొకండుపాల్కడలినిద్రంబొందునీనందియో।
యవుఁగంజారియపశ్చిమాస్యుఁడయికంజాద్రింగనున్నిచ్చలున్॥ ౪౬౧॥

సీవానదీ సంభవము.

కం॥ ఒదవెమినభిషేకంబున । కుదకముదురపిల్లెనాతఁడోబిల్వేశా।
సదయాగంగాధరయా । యదనంజీవనముఁగూర్పుమనికోరుటయున్॥ ౪౬౨॥

ఉ॥ ఇమ్ముగఁబిల్చెధూర్జటిత్వమేహియటంచుజటాటవీప్రచా।
రమ్మొనరించుగంగనదిరంగదభంగతరంగయైతదా।
ఖ్యమ్మొనయంగఁదారకమహార్థముసాంఖ్యముచేస్ఫురింపఁగా।
నుమ్మలమేదఁజంద్రగిరినుండివెసంజనుదెంచెవింతగాన్॥ ౪౬౩।

ఉ॥ ఔటనుచంద్రశైలభవయద్దిసుధామయవారిపూరగా।
నూటలఁజాలఁద్రాలెమఱియుత్పలమాలికలోలిరాజిలన్।
బాటిలెఁబోవినీలయయిభాసిలునయ్యమునాకృతింగడున్।
వాటముమీఱఁగానదియెవాహినిసీవయవుంగనుంగొనన్॥ ౪౬౪॥

శా॥ ఆచంద్రాచలపాదదేశమునయందావిర్భవించెంజనెం।
బ్రాచిన్శ్రీదదిశన్స్వర్ణముఖరీప్రఖ్యాతినయ్యేఱిద।
ప్రాచిన్వచ్చెనుయామ్యదిఙ్ముఖియునైపాపాత్ములంబ్రోవఁగా।
నాచంద్రార్కముగాఁగసద్గతులిడన్హర్షాప్తిసీవగా॥ ౪౬౫॥

కం॥ ఆచంద్రాత్మజనర్మద । యేచెంబురుకుత్సుఁగూడియేరేవపురే।
యీచంద్రాత్మజసీవయు । నేచెంబిల్వేశుఁగూడనిలువశరధినే॥ ౪౬౬॥

కం॥ ఇనజయమునవిధుభవతో । నెనసిశివునివిశ్వనాథుహితమతిఁగనెన।
య్యినజయమునవిధుభవతో । నెననెంబిల్వేశ్వరుండ్వమేహినదియిదా॥ ౪౬౭॥

కం॥ భాగీరథిశంతనునెల । నాగవసుజననిమృతులకెనాకమొసఁగుసో।
మాగజత్వమేహియోసాం । ఖ్యాగమమునఁదారకమునహామనఁగనిడున్ ౪౬౮॥

కం॥ పర్వతరూపుఁడగేశుఁడు । పార్వతిరోధస్వినీస్వభావయుఁగానన్।
శర్వుఁడుబిల్వేశుఁడుకం । జోర్వీధరముదనుమధ్యయుమసీవయవున్॥ ౪౬౯॥

కం॥ పొందుగనార్షికులనెముద । మొందించునుదీచిసీవయుత్తరయదియా।
నందఱఁదనియించుటనిదె । వందితదాక్షిణ్యసీవవరయుత్తమయా॥ ౪౭౦॥

కం॥ శ్రీవనమునఁబ్రవహించుట । శ్రీవిలసత్స్వర్ణఫలపరిష్కృతయవుటన్।
సీవయుశ్రీపర్ణయనం । గావిలసిల్లెశ్రీఫలయనఁగనుశ్రితనుతయై॥ ౪౭౧॥

కం॥ శ్రీవనమునఁబ్రవహించుట । శ్రీవాహినియనఁబరఁగెఁబ్రసిద్ధముగాఁగన్।
ద్రావిడమునఁదిరువెళ్లము । నావినుతింగనియెసీవనదితటపురమున్॥ ౪౭౨॥

కం॥ ద్రావిడులుత్వమేహీయనం। గావిలసిలు నాఖ్యకర్థకల్పన నేయం।
గా వెడలిరినీవాయని। నీవయునివయనియునుండునిర్జరభాషన్॥ ౪౭౩॥

కం॥ వాణియెనీవయనంగా। రాణించెను బిల్వనాథుప్రబలపరమునన్।
స్థాణుండగునప్పశుపతి। క్షోణిన పాశయయిమించెగురుతరమహిమన్॥ ౪౭౪॥

కం॥ ఎంతటిమూఘునినేనియు। నంతర్వాణిగను జేయునంతర్వాణిన్।
సంతతమా కారణమున। నెంతురునీవయని దాని నెలమినభిజ్ఞుల్॥ ౪౭౫॥

కం॥ సర్వాఘంబులఁబాపుట। సర్వజనులఁబావనులనుజలుపుటమఱియున్।
శర్వతఁబొందించుటనది। శర్వాణియుఁబావనియనఁజనునీవాఖ్యన్॥ ౫౭౬॥

కం॥ తానీరవాహినియనం। గానెసఁగుటనీవయనఁగఖ్యాతింగాంచెన్।
వానీరప్రాచుర్యం। బైనెగడుటనీవనాఁగనదినదియొనరున్॥ ౪౭౭॥

కం॥ నీవారధాన్యమేనది। యేవడిని న్వాలయఁజేసి ఋషులనుబ్రోచున్।
నీవయనెడిసదభిఖ్యన్। దావహియించెనదియద్ధితాపసనుతయై॥ ౪౭౮॥

కం॥ ఎందునివాపాంజలులిడఁ। బొందెదరప్పుడపెతరులుపుణ్యగతులన।
చ్చంద్రధరజనివనీవయ। నందగెఁబిత్రుముక్తికారణమయితనర్చున్॥ ౪౭౯॥

కం॥ హోరయహోరాత్రభవం। బైరాజిలునట్టులెఱుఁగనగునరయంగన్।
సారమునీవసినీవా। లీరితమానూరుగఁగుహువెసఁగుఁగుఅఁగటన్॥ ౪౮౦॥

కం॥ నిర్ణయముగవాగ్వాదిని। వర్ణములాద్యంత్యములిటవ్యత్యయముల్గా।
వర్ణితమునీవయనిమం। త్రార్ణములనునివయనియురహస్యమదెయిదా॥ ౪౮౧॥

కం॥ నీసున్ననలువదైదవ। దౌసము చితముగనువాశివోఽహమనియవున్।
వాసిగముప్పదియాఱవ। దౌనీశివలతశివగతియగునీవగదా॥ ౪౮౨॥

కం॥ నీవనవార్థకగావున। నేవారెదియభిలషింరితుచ్ఛందానిన్।
వేవేగబ్రహ్మవిష్ణుశి। వావిష్కృతభావములనునభినందింపన్॥ ౪౮౩॥

కం॥ నీవాభననుచుఁబార్వతి। దేవిభవానియను పేరఁదేజరిలుందా।
శ్రీబిల్వనాథుసామయి। నీవాభయెమైనఁబూర్ణునిఁగలోఁగొనదే॥ ౪౮౪॥

కం॥ ఏవారినేరుగానీ। నీవానీవారమన్ననీవానదిదా।
జీవన్ముక్తులఁజేయున్। జీవలతయె వేదమాతశివలతయిదిగా॥ ౪౮౫॥

ఉం॥ వ్యాధిదారిద్ర్యనిర్వాపణచణయూయు రారోగ్యభాగ్యదయగునునీవ - హరిసతినా।
బుద్ధివికాసంబుఁబొసఁగించిసర్వార్థసిద్ధిదయగుసిద్ధసేవ్యనీవ - శివయవునా।
తనుమధ్యమాకారవినుతయైమధ్యమావాక్సిద్ధిసమకూర్చువఱలునీవ - వాణియెనా।
సచ్చిదానందులఁజలుపునుని జభక్తులనుముక్తులను జేఁతలలితనీవ - లలితయెనా।
దక్షిణామూర్తిరూపిణిదానగుటను - ధార్మికతన్।
దక్షిణాభిముఖియకాఁగఁదనరునీవ - దక్షిణగా।
తన్నెదురొగానిస్నానంబుఁదగనెనర్పఁ - దజ్జునికే।
నుత్తరోత్తరశుభవృద్ధినొసఁగునీవ - యుత్తమగా॥ ౪౮౬॥

బిల్వవృత్తము॥ బిల్వదళాపగ । బిల్వదళాంబిక । బిల్వకుజేశుఁడు । గోల్వాయినిల్వఁగ॥ ౪౮౭॥

శా॥ దుర్వాసుండుతదాపగన్మునిఁగిసంతుష్టిందదీయామృతం।
బుర్వీభృత్తనయాధినాథునికినిత్యోత్సాహమింపొందఁగా॥
నిర్వర్తించెమహాభిషేకమునుబూనిక్రింబిల్వపూజందదీ।
యోర్వంచత్ఫలసన్నివేదనముఁదానుల్లంబురంజిల్లఁగాన్॥ ౪౮౮॥

మౌక్తిక విరహము.

కం॥ ఆనీవాశైవలినిన్ । మానితసురసాలసాలమంజునికుంజో।
ద్యానంబునమౌక్తికముని । ధ్యానంబొనరించెముక్తిఁదద్దయురక్తిన్॥ ౪౮౯॥

కం॥ సూచీముఖుఁడనియెడునొక । ప్రాచీనసఖుండుచూడఁబనివడివచ్చెన్।
వీచులెడలుకడలివలెన్ । దోఁచునతనిమౌక్తికమునిదూర్జటిఁజూచెన్॥ ౪౯౦॥

ఉ॥ చూచిసఖుండమౌక్తికుఁడచూడఁగవచ్చితినిన్నునన్ననాఁ।
జూచుటనెల్లకల్లస్మరసుందరుఁడూరకయుండెనుండఁగా।
నాచతురుండునిష్ఠనొకొయానితఁడిట్లనియెంచికాంచలే।
వేచెలిముక్తినీశజుఁడవేటికినిట్లలయంగనావుడున్॥ ౪౯౧॥

తే-గీ॥ ముక్తిపదమంత్రమునమోహమూర్ఛఁదెలిసి । తేటివికసితనేత్రుఁడైతివిరిముక్తిఁ।
గాంచియరుదెంచితేయనుఁగాయటంచుఁ । బలికెమౌక్తికుఁడాతఁడబ్రింబుఁబొంది॥

తే-గీ॥ అచ్చరలజిల్వచెల్వలనలరఁడుకన । మనుజకన్యలఁదలఁచునేమౌక్తికముని।
యేటికిమునీంద్రకన్యకలోటుమేటి । నైనదుర్వాసుసుతముక్తియైననుండు॥ ౪౯౩॥

ఆ-వె॥ అనుచునిశ్చయించియాత్మలోమౌక్తికు । తోడనిట్టులంచుఁదోడఁగెనుడువ।
ముక్తిఁగాంచినిన్నుముదమొందఁజేయంగ । వచ్చినాఁడనన్ననెచ్చెలిఁగని॥ ౪౯౪॥

ఉ॥ రక్కసుచేతఁజిక్కకడురాయిడిఁబొందుచువందుసుందరిన్।
జక్కఁగఁగంటివెక్కరణిఁజామనినుంగనిమాటలాడెనె।
ట్లక్కజమయ్యెడున్మఱియునక్కమలాయతనేత్రనాపయిన్।
మక్కువగల్గియుండెడునెమాటిడకొప్పగఁజెప్పమంతయున్॥ ౪౯౫॥

కం॥ అనవినిసూచీముఖుఁడి । ట్లనియెనుమౌక్తికుఁడనాకునతిచిరకాలం।
బుననుండిశిష్యురాలా । వనితామణిగీతనృత్తవాదిత్రములన్॥ ౪౯౬

శా॥ కంజుండున్ననుగారవించుగురుతంగానంగనుంగొందునె।
ష్కంజంద్రాననదానినాతనయఁగాబుద్ధింగ్రహింతున్స్మరిం।
తుంజంద్రగ్రహణంబుగానసురచేదుఃఖంబునుంబొందుము।
క్తింజూడంగనినుందలంతునసురక్తింజంద్రచూడాత్మజున్॥ ౪౯౭।

కం॥ ఒసఁగెనునాకుంగంజుం । డెసకమెసఁగనొక్కహారమెలమినదియెదన్।
బొసఁగంగంటింగనియు । ల్లసితమిదియటంచుముక్తిలలనయ్యనెనన్॥ ౪౯౮॥

తే.గీ॥ కనుఁగొన వెయమ్మ యిమ్మౌక్తికస్రజమని । యెత్తిచేతికి నిచ్చితి నిష్టమేని।
దాల్పుమంటిని నాకది దాల్చనట్టి । యోగ్యతయు భాగ్యమెది యని యువిదయనియె॥

చ॥ అనఁగను మౌక్తికాధిపసుధాంశుసహోదరపుత్రి ముక్తనీ।
కొనరదె మౌక్తికస్రజము యోగ్యత కేమి కొఱంత భాగ్యము।
న్ననుదగునీకె నిక్కముగ నల్వ గదీనిఁ బరిగ్రహింపుమిం।
పెనయ ననటంచు నే నిడితి నింతి స్వతంత్రులు మీరలంచ నేన్॥ ౫౦౦॥

చ॥ అనవుడు మౌక్తికస్రజములబ్బెడు నుబ్బఁగ నీక నేకముల్।
గని యెదు నాదు పల్కునుచుఁ గల్కి నిపీడొకని వేడ్క మీఱఁగాఁ।
జనికని బిల్వ నాఘు సభఁ జక్కఁగ నొక్క శుభోదయోక్తి విం।
టిని శివకేశవోక్తులవడిన్ని నుఁగన్గొని తెల్పవచ్చితిన్॥ ౫౦౧॥

చ॥ అననది యేమి తెల్పుమని యక్క యమిక్కిలి వేఁడె మౌక్తికం।
డనెనతఁ డేమివింత యనియా డెద స్వాశ్రితవాంఛితంబె యాఁ।
గనభగవన్ని జేష్టమది గావలె ముక్తికి మౌక్తికర్షికిన్।
ఘనముగఁ బెండ్లి యన్న నుడి కారము గాకమ ఱేది లేదటన్॥ ౫౦౨॥

మ॥ అనుచుం దెల్పన నల్ప కౌతుకముతో నమ్మౌక్తికర్షీశ్వరుం।
డనువొందంగ నెఁబార వశ్యమును బ్రహ్మానందముం బొందె నాఁ।
గను సంఫుల్ల సరోజనేత్రుఁడగుచుం గ్రాలంగఁ బూర్ణేందుశో।
భను నెమ్మోము పుడుబ్బ నుబ్బన నొడల్వ లెక్క న్ర సంబొల్కఁగన్॥ ౫౦౩॥

ఉ॥ ముక్తకు మౌక్తికస్రజము ముందెయొసంగియొసంగఁ జేసితి।
మౌక్తికుఁడైన నాకు శుభమంజులవార్తను జెప్పి నిల్పితి।
వ్యక్తులు పెక్కు లేలని నునుల్లమునందుఁ దలంతు మౌక్తిక।
ప్రాక్తనభాగ్యరూపుఁ డనిభావమభిఖ్యకుఁ బొందియుండెదున్॥ ౫౦౪॥

ము వనితా వర్ణనము.

కం॥ పులిగడిగినముత్తెంబుచి । కిలినేసిన మరుకటారి కృతకఘనతటి।
త్తలలలన మునితనయయే । నెలనెలఁత యొప్రౌఢ్ద సతియొ నీరజుప్రియయో॥ ౫౦౫॥

చ॥ కనుఁగొననాఁ బ్రభాతసువికస్వరవారిజమాననంబు ఖం।
జనయుగళంబు దృగ్యుగము జక్కవదోయి కుచద్వయంబు తి।
న్ననినడయంచ మేల్నడ గనల్వగు కోయిలచిల్కపల్కులా।
ప్పనుదినలక్ష్మియో యనఁగ భాసిలు నా సుదతిం దలంచెదన్॥ ౫౦౬॥

ఉ॥ తానధరద్యుతిన్నెఱులతద్దయు మేల్జిగి నీలకంతులన్।
బూనికి నాడఁ జేయు శిఖిభూషితులన్నఖరాళి నైశమే।
మానుల సంధ్యవార్వఁగను మానుగ నూల్కొలుపున్ని జోరులన్।
గానఁగఁ జేయు శోభనము గాదొకొ యయ్యది సాంధ్యలక్ష్మి యున్॥ ౫౦౭॥

చ॥ కుఱులిరులారఁదారలుగఁగోరులుసోముఁడుగాఁగమోముబ।
ల్వఱపగుకన్ను లెన్నఁగలువల్గనుబల్కులుగాఁజకోరముల్।
గుఱుచలుగానిచేతులనుగొప్పగుచన్నులుదండచెండ్లుగాఁ।
దెఱవనిశేందిరాకృతిగఁదేజరిలుంగనఁజామశ్యాముగా॥ ౫౦౮॥

చ॥ సులలనచూపుగొంతుకయిసుందరమాదరమారమాకమా।
నెలఁతుకవేణియాఱునుడినీలహరిన్ లహరిన్ హరిన్నగున్।
వెలఁదుకనవ్వుమోమునడవెన్నెలయైనెలయైలయైకయై।
యలరెడురూపుమైపిఱుఁదునప్సరసన్సరసన్రసస్థైనున్॥ ౫౦౯॥

ఉ॥ ఖంబోకోకౌనుసుందరముఖంబుసుధాకరమండలంబుశం।
ఖంబుగళంబుకోకిలసఖంబుస్వరంబగుశంబరారిపుం।
ఖంబులమిఱుఁజూడ్కులునఖంబులమాడ్కినిరిక్కలొప్పనన్యాం।
ఖంబవురూపుము క్తికెనుఖంబుగదాయలదానిఁగూడినన్॥ ౫౧౦॥

ఆ-వె॥ కొండమీఁదనుండఁగొలలుజేజేకొమ్మ। నాఁగనాగకన్యనదిమునుంగ।
నానెసంగుగుడినిమానవియానిల్వ। భువనమోహినియనఁబొలఁతియెతగు॥ ౫౧౧॥

ఉ॥ ఆయదెయానురోభవమహామృతకుంభయుగాఢ్యవాక్సుధా।
గేయయపూర్వమోహినినుకీర్తితవర్తనయుక్తిముక్తిను।
శ్రీయుతసర్వరత్ననిధిశీలితలాలితసత్త్వదాత్త్విక।
ధ్యేయసురాసురార్చితనుతింపనుదానిఁదరంబెయేరికిన్॥ ౫౧౨॥

సీ॥ ముద్దియనెమ్మొద్దుమొగమునెంచుటగాదెతథ్యంబుగావిధుధ్యానమురర।
బిబ్బోకవతిగబ్బిగుబ్బలెంచుటగాదెబిల్వేశ్వరునినేవవిశ్రుతముగఁ।
బాలఁతుకనడకనుబాసఁగనెంచుటగాదెయంచరాతునుబ్రస్తుతించుటరయ।
సుందరీరత్నంబుసొగసునెంచుటగాదెశ్రీమహాశక్తిఁబూజించుటగనఁ।
దరుణిషోడశకళలనుధ్యానమొనరఁ। జేయుటేపరమాత్మకుఁజేయుషోడ।
శోపచారంబులగుఁగాననాపయోజ। పత్రనేత్రస్మరించెదభక్తిముక్తి॥ ౫౧౩॥

కం॥ వలచెదనుముక్తినేయది। యలవడినంజాలుసుఖసమగ్రుఁడనగుదున్।
జెలఁగుదునదెయమృతముగా। కలస్వర్గముసుఖముసుఖమెయమృతమమృతమే॥

కం॥ అదియొదవదేనినాకున్। వదలిమదీయంబుస్థూలవపువపుడుముదం।
బుదలిర్పసూక్ష్మతనువున। సుదతీమణిముక్తిఁబొందిసుఖియింతుననన్॥ ౫౧౫॥

చ॥ శివశివయేలయట్లనెదుసిద్ధముగానదినీకెదక్కనిం।
కవడిగఁబెండ్లియౌనిపుడుకార్యముపాయముఁజెప్పఁజేసెదన్।
దివురకతెల్పుమంచతఁడనెన్వనిమాక్తికుఁడైననుండుమం।
చువఅలభ్రాసిజాబొసఁగిసుందరికందఁగఁజేయుమెట్టులేన్॥ ౫౧౬॥

కం॥ అనినర్మసఖుననిచిపలు। కునుహాయనివెచ్చనూర్పుఁగోమలియరుదెం।
చెనటంచుఁగౌఁగిలించును। మొనసిబయలుచనెడుఁబడెడుమూర్ఛయటన్॥ ౫౧౭॥

ఉ॥ అత్తఱిమౌక్తికుండటనిశాంతముఁబాసినిశాంతమందొగిం।
దత్తటినింజరించునదిదల్పమనల్పమయంచునెంచుగ్లా।
యత్తమిలంగఁగ్రుంకుమలహాయనుఁదన్ముఖసామ్యమేనగ్యో।
చిత్తమురంజిలంగనఁగఁజేయనెకోతపమంచుఁజింతిలుౝ॥ గ౧౯॥

సీ॥ పుణ్యభూమియిదంచుఁబొలఁతిచరించినతత్ప్రదేశంబునఁదనరఁదిరుగు।
యంత్రమయంబంచునదిచెరలాడినయవనినినడుగులయందునిలుచు।
దానియాలాపమంత్రతతియంచుగ్రహించియటుశుకపికరవమాలకించు।
జపతపోధ్యానాప్తిసవరింపఁదత్పదస్మరణనువిరహార్తిసతిమదిఁగనుఁ।
జంపకామోదమునుగనిచానయరుగు । దెంచెనంచునుహర్షించుఁదెఱఁగుపడమి।
నున్సరనియార్చఁగొమ్మపైనెలయుకమ్మ । తెమ్మెరయటంచునెమ్మినిసమ్మతించు॥

ఉ॥ కన్నులఁగట్టినట్లతివగన్పడనెల్లెడనుల్లముల్లసి।
ల్లన్నిఖిలప్రపంచమువిలాసవతీమయమంచునెంచుఁద।
న్నెన్నఁకొనుంగృతార్థుఁడనియెయ్యెడఁదొయ్యలిఁగానకయ్యెనా।
విన్ననువేలనేనయితివీఱిఁడిసంచుఁదలంచువంతురుౝ॥ గ౨౦॥

కం॥ నిలుచుంగదలకనడచుౝ । బొలుపఱఁగూర్చుండుఁబండుఁబొరలుౝ లేచుౝ।
దిలకించుదానిపోయిన । వలనునుహాయనుచుఁబలుకుఁబలుమఱుఁబనువుౝ॥ గ౨౧॥

సింహావలోక పంచపాదోత్పలమాల.

హాయనునీలనీరదకచాయనుఁబూర్ణసుధాకరాస్యబిం।
బాయనుఁగామబాణనయనాయనుశోణవిభాధరోష్ఠబిం।
బాయనుఁగంబుసుందరగళాయనునుస్తననిర్జితేభకుం।
భాయనుసింహమధ్యకలితాయనునూరుతిరస్కృతోరురం।
భాయనుఁబద్మజిత్కరపదాయనుఁగాంచనవిగ్రహాయనుౝ॥ గ౨౨॥

ఉ॥ ముక్తియెమేలనన్మఱియుముక్తినెకోరెదనేననన్సదా।
సక్తుఁడముక్తిచేతననుసర్వమొసంగెదముక్తికైయనుౝ।
భక్తినిముక్తివల్లఁగనిభవ్యుఁడనైతిననున్విధేయుఁడౝ।
ముక్తికనున్మదీయమనుమోదమునిత్యముముక్తియందనుౝ॥ గ౨౩॥

ఆ-వె॥ ఉక్తిభక్తిభుక్తియుక్తిరక్తియుసక్తి । సూక్తిపక్తివ్యక్తివక్తియనెడు।
పదములందుమొదలఁబొదలమువర్ణము । ల్బాగటంచుఁబలుకుఁబ్రౌఢిమెఱసి॥ గ౨౪॥

కం॥ ముక్తియనిత్రాయునెల్లెడ । ముక్తిప్రతిమనులిఖించుముదముననఁగనెడుౝ।
ముక్తర్షియిట్టులుండఁగ । ముక్తియటన్మౌక్తికాశమొనయంగఁగడుౝ॥ గ౨౫॥

ముక్తావిరహము.

మ॥ తనతండ్రిందనుజుండునెంచుటయునాతండున్వెఱంబాఱవెం।
టనువాఁడేగుటనాలకించియయయోనాయందమేయింతకుౝ।

మొనసెం గాకతమైయటంచ దలనమ్ముక్తాంగనారత్నమో।
యనవీతెంచెను ప్రశ్రుతీరితము కంజాంతంబెయానయ్యెనాన్॥ ౫౨౬॥

కం॥ కనికడుముదము నుభయమును । బెనఁగొనఁ దనపితఁ దలంచి వెతనొందఁగయ।
తీణిపలికె ముక్తిజనకుఁడు । దనరఁగమనియుండెదునని ధ్వనియదివినుటన్॥ ౫౨౭॥

చ॥ కడుముద మొందియుందరుణి గాంచుటఁ గాంతవియోగ మెంతయున్।
వెడపిలుతుండు గాఱియను బెట్టఁగ బిట్టుగ నూర్చి మూర్ఛచేఁ।
బుడమిపయిం బడెం బడఁతి పొందెడలం బడునించు విల్లనం।
జడయళిపాళినారిగను జానఁగ నన్మరుఁ డేని వాలఁడే॥ ౫౨౮॥

మ॥ చనవొప్పం జెలియోర్తు సార్తియగుచున్ శైత్యోపచారంబులం।
బొనరించెం గనువిచ్చి కాంచుమునిజస్వ్యాధిం చెనోయమ్మనీ।
ఘనశత్రుండకోఁదండ్రి మేల్గనియె వేడ్కం జెందకిట్లేటికే।
పెనువంతం గని నావు కాంతవిరహాప్తిం గాంచితం చెంచెదన్॥ ౫౨౯॥

చ॥ అతఁడెతఁడో కొ కాంతమణి యక్కరొ నిక్కముఁ దెల్పు పొల్పుగం।
జతురతఁ దెత్తుని త్తటి నెజానుగ నేర్తును గూర్తు మిమ్ము స।
మ్మతముగ మౌక్తికావళియు మంజుల నాయకరత్న మొప్పన।
ట్లతివరొ నిన్ను నాతని నటంచనముక్తి వచించె సూక్తులన్॥ ౫౩౦॥

తే-గీ॥ గుణవతి విసూచియను పేరఁగొఱలు దాన । వమ్మరో రత్నములహారమిమ్ము గాను।
గూర్ప నేర్పననీకె కాయేర్పడియెడిఁ । గానవాకొందు నూఁకొనుమూని చెలిమి॥ ౫౩౧॥

మ॥ కనుఁగొంటిం జెలి బిల్వనాథవసతిం గాంతాకృతిం గాంతునెం।
క్కనిమున్నక్కడ దారుకావనమునం గామింపమున్యంగనల్।
వినుతాకారవిశేషుఁ డాశివుఁడనన్వల్గొందుఁ గందర్పుఁ గ్రి।
మ్మనసీఁడమ్మక చెల్లవాని కెనవాఁడానమ్ము యిమ్మాఁ గనన్॥ ౫౩౨॥

సీ॥ నలువారఁబున్నమ నాఁటి వెన్నెల తేనివడువున నడరెడువాని మోము।
జయలక్ష్మికల్యాణసముచిత వేదికభంగి నెసంగెడువాని ఱొమ్ము।
దిక్కరితొండమునిక్కు నుక్కడఁగించు బలునిడుపులు నగువాని చేతు।
లిభవైరియనఁదోఁచు శుభమధ్యమున నేచు వడిమించుఁ గడిమిని వాని నడక।
కరఁగిపోసిన బంగారు కరణివాని । వన్నె చెన్నెసలారెడువాని కన్ను।
లన్నఁ గన్నులవిల్తుని యబ్జశరము । లెన్నఁదరమా నెదరమా నెయన్నుమిన్న॥ ౫౩౩॥

చ॥ అరయఁగ నల్వగాని చతురాస్యుఁడు కృష్ణుఁడు గాని యట్టిశ్రీ।
ధరుఁడు నపంచవక్త్రుఁడగు ధర్మధరుండ సహస్రనేత్రుఁడా।
సురపతి రుద్రభీతిఁ బొడసూపని పూవిలుతుండు నిత్యపూ।
ర్ణరుచి వెలుంగు చందురుఁడు నాప్రియకాంతుఁడతండు చూడుమా॥ ౫౩౪॥

కం॥ అందరు శివనందనుఁడని । యందఱతని గుణగణముల నరసిన రత్నం।
బందుర్మమౌక్తికుఁడని పే । రందన రెడునతఁడనముని రత్నం బెయగున్॥ ౫౩౫॥

తే-గీ॥ పురుషరత్నంబతండు నా మ్రొక్కుఁగాంచి । పారిజాతసరంబొండు పరఁగ నాకుఁ।
చాళిగాని డెనే దానిఁ దాల్చినాను । దోడితేవమ్మ నా నాథుఁ దొడఁగి వడిగ॥ ౫౩౬॥

ఇంద్రవజ్ర॥ నీతండ్రి పేరేమని - నెమ్మి నాతోఁ । జేతోహరుండాతఁడు - చేరి పల్కెన్।
గాతర్యమాఱన్మని - కన్యనంటిన్ । భీతిల్లసోఁకైవిధి - వేఱు చేసెన్॥ ౫౩౭॥

తోదకవృత్తము॥ సదయుఁడు నా కొక - జాబును బంపెం । జదువుమిదంచది - చన్గవనుండం।
బదిలముగాని డెఁ - బత్రిక దానిన్ ।ముదమున దూతిక - పోలఁ బఠించెన్॥ ౫౩౮॥

తే-గీ॥ ముక్తినీవాదు ముక్తయు మౌక్తికమును । గాన స్త్రీరత్నమవుమవుగాన మౌక్తి।
కాఖ్యఁడను నేను రత్నంబన రసీనన్నుఁ । బురుషరత్నంబుగం జేసి పొగడుఁగన వె॥

కం॥ అని చదివి వీని కేమని । యనువుగ బ్రత్యుత్తరంబు ననిచితివన్నన్।
నినుఁబంపఁదలఁచినానని । యనెను ముక్తియ దూతియు క్తమౌ యెటులగు నాన్॥ ౫౪౦॥

మౌక్తికమాలా వృత్తము.

మౌక్తికమాల - న్మహితము దీనిన్ । మౌక్తికమాల - న్మతియొనరింపన్।
యుక్తము గానీ - యురుతర చాతు । ర్యోక్తి వితానం - బుఱునటు లౌటన్॥ ౫౪౧॥

చ॥ వినతినిఁ గొమ్మ కొమ్మ చన వేచన వేచన వేదినావాకో।
విన వాకొవానిఁ బూనికన వేకన వేకన వేలనావెనీ।
వినతను నేలు మేలుమన వేమన వేమన వేమినాఁగనా।
వినుతునిఁ దెమ్ము తెమ్ము పద వేపద వేపద వేగ మెచ్చగన్॥ ౫౪౨॥

సభాప్వృత్తము.

అనఁగానిమ్మని । యనఁగానిమ్మని । పనిచెన్నాయిక । పనిచెన్నాయిఁక॥ ౫౪౩॥

శా॥ నీవా శైవలినీప్రతీరమహివానీరోరుకుంజంబునం।
భావింపన్వలఁబడ్డనింగమన వార్యాహాంతరిందుండనన్।
భావప్రోద్భవ కారబద్ధుఁడనఁగా వర్తిల్లు ముక్తిష్ట సం।
భావింపంగని దూతియిట్లనియె దేవా ముక్తికే నెచ్చెలిన్॥ ౫౪౪॥

చ॥ అన విని మౌక్తికుండు గడుహర్షముతో నిటురమ్ము యమ్మునీ।
త్తనయ యనన్ సుందలంచు నెకొతండు నిచేతను గంజుఁడీల్గెఁగా।
తన జనకుండు మెందుగ ముదంబును బొందెఁగ దామదీయలే।
ఖను గని యుత్తరంబిడమి గాదెయయుక్తమనంగ దూతియున్॥ ౫౪౫॥

ఉ॥ మానసికంబు గందపము మానక చేయుచు నిన్నుఁ గూర్చినీ।
మానిత నామ మొందుటను మౌక్తికమాలిక నక్షమాలఁగాఁ।
బూనెడు నీదు కమ్మ నినుఁ బోలెను దాల్చను రోజనీమనీ।
జ్ఞానగుగీతమంత్రముల సమ్మదమిమ్ముగ సంజపించెడున్॥ ౫౪౬॥

ఉ॥ కానను బ్రాణయుక్తయయి కాంక్షవలిర్పఁగనున్న దయ్యన।
న్నాననబోజినీకడకునంపెస్వ మౌక్తికమాలనీకిడం।

గానిదెయంచునిచ్చికొనఁగారతిఁగిష్మ్మనసీనిదానిన।
మ్మానినిఁదెత్తుఁదెమ్మనినమా చెలియింటికివత్తెతెల్పుమా॥ ౫౪౭॥

శా॥ నాముక్తర్షియనైన్నఖీయుచితమా నామాటగాఁజెప్పమా।
రామారత్నముతోడబిల్వపతిదుర్వాసుల్వివాహంబునుం।
బ్రేమన్నాకొనరింపయత్నమును నేర్మింజేయుమంచన్న మే।
లౌ షేలంచునుదూతివీడ్కొనిమహాహర్షంబుతోఁజెప్పినన్॥ ౫౪౮॥

ముక్తిముక్తిజనక సందర్శనము.

చ॥ కొనకొనిసక్తిముక్తిజనకుండుదనుంగనరాఁగఁగాంచినా।
యనయనియంకపాళినిమహాత్మునిఁజేరిచియాతఁడల్లెచే।
యనెసకమొప్పనప్పగిదినప్పగతుండ తెనీవుతప్పిత।
ప్పనినుఁదలంచివందితినివచ్చితెభాగ్యమటంచుఁబల్కఁగన్॥ ౫౪౯॥

చ॥ అతఁడనెముద్దుబిడ్డవినుమయ్యెడనయ్యసురుండునన్ననా।
తతభయఁజేసిగాసియిడదైవతనాథునిబిల్వనాథునిన్।
గతివగునాకునీవనఁగఁగ్రన్ననఁదత్ప్రహితుండుతండుఁడు।
ద్ధతుఁడయివానిఁగూల్చెమఱితత్పరివారజనాళిలీలగాన్॥ ౫౫౦॥

చ॥ కనుఁగొనవమ్మనీవయనిఖ్యాతివహించినయొక్కవాఁకయ।
క్కనకమహీధ్రకార్ముకునికట్టెదుటంబ్రవహించుబిల్వకా।
ననరమకంతసూత్రమననల్వగుఁగోరితినీరువాహినిం।
జనవుననిచ్చెబిల్వపతిశంకరతుల్యవదాన్యుఁడన్యుఁడే॥ ౫౫౧॥

కం॥ నీనేమమెఱుఁగవచ్చితి । నానురరిపుఁడెట్లునిన్ననరసెనటన్నన్।
నేసత్యముగాఁబలికెద । నీసత్కృపఁగన్యకగనెనెగడితిఁదండ్రీ॥ ౫౫౨॥

కం॥ అనినుడువుడుఁగడుముదమునఁ । దనతనయంగౌఁగిలించితపసియిటులనెన్।
మనబిల్వపతియనుగ్రహ । మునమనితిమియింకమనలమొనయుశుభంబుల్॥ ౫౫౩॥

ముక్తికన్యా నిశ్చితార్థము.

మంజుభాషిణి॥ అనిపల్కుచుండఁగనె - యద్భుతంబుగాఁ।
జనుదెంచియవ్విధులు - చంద్రుభ్రాతతో।
ననిరార్యమాక్తిమని - కబ్జభృజ్జుఁడా।
మునికిందృతాత్మజను - ముక్తినీవెనాన్॥ ౫౫౪॥

ప్రహర్షిణి॥ మెండైసంతసమొగి-మేరమీఱిదుర్వా। సుండుంగూఁతునుగనె-జోటిమేటిహారం।
బొండుంజూపెనుగని-యుక్తమిత్తునంచా।తండుంబల్కెనువిధి-దానవారులెంచన్॥

మత్తకోకిల॥ వెన్నుఁడున్నలుమోమువేలుపు - వేడ్కమైనరుదెంచిము।
న్విన్నవించిరిపండటంచును - బిల్వనాథునికాదటన్।
దన్నిదేశముచేతనాతఱిఁ - దత్పురిందిరదద్దయుం।
బన్నుగాసమలంకృతింగని - భానిలెన్నవిలాసమై॥ ౫౫౬॥

మార్తిక వివాహ సన్నాహము.

చ॥ అతులసుధామయాంచితవరాఖిలకుడ్యముఖభిత్తిచిత్రితా।
మితగురుమార్తికాయనమమేయకదళ్యురుమాలికోల్లస।
ద్వితతనుతోరణంబుధ్వజవిశ్రుతముల్ ఘనతూర్యవర్యమై।
ప్రతిగృహమున్వివాహగృహభంగి నెసంగెమనోహరంబుగన్॥ ౫౫౭॥

శా॥ గౌరీతీర్థమునుండిపందిరులాగింగైలాసనాథేశ్వరా।
గారంబంటఁగవేసిరీశవినతుల్గంజాద్రికందుండియుం।
పారన్వేసిరిపందిళుల్పరఁగనయ్యత్ర్యుద్భవాజ్ఞప్తులున్।
దారింగాంచఁగరత్నకంబళమనంతైవారెనేకాకృతిన్॥ ౫౫౮॥

శా॥ సర్వాశాపరిపూరకాంచితసరస్సంబింబితానేకకం।
జోర్వీభృచ్ఛిఖరాయితాయతవిమానోదారసౌధావళీ।
సర్వస్వంబువివాహశోభనకృతస్వర్గాధికంబీడ్యమై।
దుర్వాసఃపురమొప్పెనప్పుడుగడుందుష్టిప్రదంబిష్టమై॥ ౫౫౯॥

కం॥ అమరమునినరులుగొలిచిరి । విమలాశ్రితరక్షకైకవీక్షానిమిషన్।
గమనీయానిమిషంధృగ । నిమిషంబరిపాలితసదనిమిషన్నిమిషన్॥ ౫౬౦॥

కం॥ ఉల్లమునఁగొలిచిరెల్లరు । పల్లవపాణులుద్రిమూర్తివారిజవల్లిన్।
సల్లలితోల్లసితదయా । వల్లినిశ్రీవల్లినేకవల్లిన్దల్లిన్॥ ౫౬౧॥

సీ॥ జడముడిసడలించిచక్కఁజిక్కెడలించితలయంటెసంపెఁగతైలమునను।
బూదిపూఁతలుమాయఁబాసఁగంగఁగడుఁజాయనలుఁగిడెవలపులనలుఁగుఁబిండి।
నఘమర్షణస్నానమదియేలయనితానమాడించెగోర్వెచ్చనైననీట।
నారచీరఁద్యజించినల్వఁజల్వగ్రహించితుడిచెనుదానిచేఁదడియునాఱ।
సైకతచంపకగంధినవోజ్జ్వలాబ్జ।క్రమకరకృష్ణవేణిసైకతకళత్ర।
మార్తికునిఁబులిగడిగినమార్తికముగ।సానఁబట్టినవజ్రంబుజాడఁజేయ॥ ౫౬౨॥

సీ॥ కట్టించెనళఁదియాపట్టుఁబుట్టంబునుగాంతిదీఱఁగనొక్కకమలపాణి।
పట్టించెఁగస్తూరిఁబచ్చకప్పురముననలరుగందమునొక్కహంసయాన।
పెట్టెసొమ్ములనెల్లఁబెట్టెదండలఁజుట్టెఁజెల్వొందఁగానొక్కసింహమధ్య।
బొట్టునెట్టనదిద్దిముందునిల్పెనునిల్వుటద్దమొక్కతెవేల్పుముద్దులాఁడి।
పసపుఁబూసిరాసయెసలారఁగాఁగుంకు । మాక్షతంబులిడిరియైతెముత్తెఁ।
గోరమార్తికుండవారసారూప్యంబుఁ । గాంచితంచుహాస్యకలనసతులు॥ ౫౬౩।

ఉ॥ శ్రీవిలసిల్లఁబెల్లుగఁగిరీటముఁబెట్టెనొకర్తెవాసర।
శ్రీవలెజాళువాజిలుగుఁజేలముమేల్వలెవాటువేసెనిం।
పైవెలుఁగొందనొక్కవికచాబ్జముఖీమణిమంజులంబులౌ।
పావలులీలమైఁదొడిగెఁబల్లవపాణియొకర్తయత్తఱిన్॥ ౫౬౪॥

కం॥ నీవాళియెత్తిరాదట । దేవస్త్రీలాత్మదృక్ప్రదీపితదీప।
శ్రీవిలసితమంగళగీ । తావళులన్మాక్తినవహర్షమెసంగన్॥ ౫౬౫॥

మ॥ మునుమున్వేల్పడిరోలిదిక్కులదరన్ బ్రోయించుచుంబల్మఱిన్।
ఘననిర్ఘోషములొప్పిరంగులను వెన్కంబల్లుపాకుల్దగం।
గనుయోద్ధ్రథముల్గజంబులుదురంగంబుల్భటుల్దార్యముల్।
వినుతానేకవరాప్సరోనికరముల్వేడ్కన్గడున్వేల్వడన్॥ ౫౬౬॥

మ॥ పవిశక్త్యుజ్జ్వలదండఖడ్గవిలసత్పాశధ్వజాంచద్గదా।
ఛవిమచ్ఛాలకరుల్సభార్యులగుచున్ శక్రాగ్నికాలాసుర।
ప్రవరాంభఃపతివాయుయక్షపవిదిక్స్వాముల్మహోభోరణా।
శ్వవిపత్పృన్నరమాకరైణహయగోపత్యంచితుల్వచ్చిరా॥ ౫౬౭॥

చ॥ అమలినవారియైనవిబుధాపగనాఁగవెలుంగబ్రహ్మసూ।
త్రముజపమాలకుండికయురాజిలనిర్మలపుష్కరోడుచం।
ద్రములనమిత్రుఁడోయనఁగబ్రహ్మయుబల్విడివెల్వడెన్ స్వవా।
గ్రమణియెకాఁగశారదమరాళముశారదనీరదంబుగాన్॥ ౫౬౮॥

శా॥ కావింపన్గుహవాజితాండవమువిఘ్నధ్వాంతవిధ్వంసిసం।
భావింపన్సురచాతకాళిపొగడన్భక్తేష్టవృష్టిప్రదం।
బైవీట్పక్షమరుత్ప్రచోదితమునైయజ్జోత్థగర్జార్భటిన్।
శ్రీవిద్యుల్లతయుల్లసిల్లఁగనెదంగృష్ణాబ్దమున్వేల్వడెన్॥ ౫౬౯॥

మ॥ మొగినెక్కుమ్మడినెక్కునెక్కినమలన్మక్కంటిపండుల్గడల్।
దిగ్రమింగంగను వెల్గపండ్లుదినసక్తిన్సర్వభక్ష్యంబులన్।
జగదాద్యుండుగజాస్యుఁడున్వెడలెవిఘ్నధ్వాంతముంజోపిభ।
క్తగణంబుబ్బఁగసర్వసిద్ధులిడఁగన్దానెక్కిపెన్గెక్కుపైన్॥ ౫౭౦॥

ఉ॥ ముప్పదిమూడుకోట్లుసురముఖ్యులునైనికులైభజింపఁగా।
నప్పుడువచ్చెషణ్ముఖుఁడహర్పతితేజుఁడుమాసబాహుఁడు।
య్యొప్పులకుప్పవల్లియుమహోత్పలలోచనదేవసేనయుం।
జొప్పడదక్షిణోత్తరరుచుల్పచరింపశిఖావళాశ్వుఁడై॥ ౫౭౧॥

కం॥ తనదుషడక్షరమంత్రం । బునుజనులకుఁదెలుపుననఁగఁబుత్రుండుమహా।
ఘనుఁడుషడాననుఁడైతన । ఘనతన్దెలుపుచునుప్రోలఁగ్రాలన్జాలన్॥ ౫౭౨॥

మ॥ వినుతామర్త్యనదీసమేధితమునైవిధ్వస్తతాపంబునై।
ఘనకంఠద్యుతిభృంగమైసఫలమిష్టాభీష్టదంబౌచుశ్రీ।
తనుమధ్యాంచితకల్పవల్లియలరన్నాబిల్వనాథామరా।
వనిజంబున్వెడలెన్సురభ్యధిపతిస్వర్గోపురానీతమై॥ ౫౭౩।

మ॥ తనకుంభంబులుదొండమున్నడకయుందన్వీస్తనోరుప్రచా।
రనుతింబెల్పననల్పకల్పనలసర్వస్తుత్యముక్తావళిం।

దనమస్తంబున దాఁచుటం గనుఁగొనం దద్భూత నాఁదోఁచుచ।
క్కనిమత్తేభము నెక్కి వెల్వడియె ముక్తర్షీంద్రుఁ డత్యున్నతిన్॥ ౫౭౪॥

సీ॥ వీఁడఁటే మౌక్తికవిశ్రుతరత్నంబు శంకరదోర్వంశసంభవుండు।
వీఁడఁటే జన్నంబు వెలయంగఁ గావించి నేనసృష్టించిన సృష్టికర్త।
వీఁడఁటే లోకైకవీరుఁడా నాజానుమండలుఁ జెండిన దండిదండి।
వీఁడఁటే మనముక్తిఁ బెండ్లియాడంబోవు విండ్లు రెండూనిన పెండ్లికొడుకు।
కులము శక్తియు శూరత చెలువమమరు। వీని కెనయొరుఁ డెందుండు వీనిఁ గాంచు।
భాగ్యమబ్బె నటంచు నుత్పలనయనలు। సూచి రానే చనకమని చోద్యముగను॥ ౫౭౫॥

చ॥ అనువుగ వచ్చిరచ్చటికి నత్త్యనసూయలు పౌత్రి పెండ్లికిన్।
మునివరుఁడైన గాధిజుఁడు ముఖ్యహితుండగు శిష్యు పెండ్లికిన్।
ఘనులు సులక్షణాదులు సుకాంతసుదం(ష్ట్రి)డిది పెండిలిం గనన్।
జననుతుఁడా సునీతియు నుస్వప్రభు పెండిలిఁ జూడ వేడుకన్॥ ౫౭౬॥

కం॥ తన దౌహిత్రిదిపరిణయ। మును గన నౌర్వుండు వచ్చె మోదముతోడన్।
ఘనులు వసిష్ఠాదిమునుల్। వనితలతో వచ్చి రధికవైభవ మెసఁగన్॥ ౫౭౭॥

కం॥ వచ్చినవారల నెల్లన్। మచ్చికదుర్వాసుఁడుదగు మాటలఁ బ్రేమం।
బెచ్చఁగ సమ్మానించెను। సచ్చరితుఁడితండనంగ సకలజనంబుల్॥ ౫౭౮॥

క॥ మున్నుగను బెండ్లి కూఁతుఁగఁ। జెన్నుగఁ గై నేసి రంతఁ జెలియలు ముక్తిన్।
మున్నీటికన్నె నచ్చర। యన్నులవలె గౌరి నిన్సురాంగనలవలెన్॥ ౫౭౯॥

సీ॥ తలవాకిటను నిల్చుఁ దనభర్తఁ బలుకంగనీయమి కనగట్టివాయి యొకతె।
యెదనెక్కొనియె నెక్కొయిందీవరదళాక్షి పతిహృదయంబాఁగుపగిది నొకతె।
సామేన నెలకొని సగము నేసి మగనినరికట్టు నా నొప్పు నతివ యొకతె।
పెనిమిటి నన్యాంగనను జూడనీదన వేఁగంటియని నాథుఁ బిలుచు నొకతె।
కాంతు నెవ్వరు నుం బాడఁ గాంచనట్లు। తనునిఁ గావించుకొనెనాఁ గఁదనరు నొకతె।
తరమె యీ ముక్తిసౌందర్యమరసి పొగడ। ననుచుఁ దగఁ బాడె నప్సరోవనిత యొకతె॥

మౌక్తికోద్వాహము.

కం॥ ఇనుఁడు మకరమున నుండఁగ। ననిమిషగురుఁ డుండ మీనమందా లగ్నం।
బున మాఘశుద్ధపంచమి। నొన రెం బరిణయముహూర్తము రుశుభకరమై॥ ౫౮౧॥

కం॥ కన్యాదానము నేసెన్। ధన్యుఁడు దుర్వాసుఁడపుడు స్థాణుభవునకున్।
మాన్యన సస్మత్కర్షిక। నన్యజ జయుఁడవు శివునికి నగపతి పగిదిన్॥ ౫౮౨॥

శా॥ కట్టెన్మంగళసూత్రమంచితుఁడు ముక్తర్షీశుఁడమ్ముక్తికిన్।
గట్టింపొందఁగ రశ్మిఁ బద్మినికిఁ జక్రస్వామి వోలెన్ మహి।
న్మట్టెదందలఁ బ్రాలపోఁతలకుఁ గానన్ స్వాతివర్షంబుగా।
మెట్టించెన్ సనెకంటి మౌక్తికుఁడు నెమ్మిన్మించు చేమబ్బునాన్॥ ౫౮౩॥

కం॥ అల్లునిక త్రిజుఁడొసఁగెం । బెల్లుగవస్త్రాభరణసువిశ్రుతధనగో।
పొల్లనితక్షేత్రంబుల । మొల్లంబుగబహుగవాశ్వములదాసతతిన్॥ ౫౮౪॥

కం॥ చదివించిరంతనందఱు । నదనిదియనివివిధభూషణాంబరములనిం।
పొదవవధూవరులకుస్వ । ర్ణదీనదీనులకువృష్టిప్రకరములనఁగన్॥ ౫౮౫॥

పంచచామర॥ అరుంధతీవసిష్ఠులన్న - హోముపంబునంబొరిం।
బరంగనల్లదంపతుల్శు - భంబుగానుగాంచిరం।
తరంగమందువారియట్లు - తాముగూడియుండఁగన్।
స్మరించెగాధిజుండుదాను - జానకీవివాహమున్॥ ౫౮౬॥

కం॥ కంజాప్తుఁడుగదరవిపగ।టం జేరఁగనీకరతికటందన్మిథునం।
బుంజూ కొఁగాలవశుఁడై । సంజయొసమకూర్పదూతిచందమునొందెన్॥ ౫౮౭॥

ఉ॥ యామినియొప్పెనప్పువదనాబ్జయునుత్పలమాలికాత్మీయున్।
గాముకచిత్తషట్పదనికాయనికాయసరోజకుట్మల।
శ్రీమదురోజముక్తివలెఁజెల్వయిమౌక్తికుఁజేసెవశ్యునిన్।
శ్యామయనంతమౌక్తికప్రశస్తయొనర్పదశ్రీకుమౌక్తికున్॥ ౫౮౮॥

కం॥ హరిణీగణకరకలిత । స్ఫురితానిలవైద్యుతరుచిసురుచిరదీపో।
త్కరదీప్తముసురభిత్త్యు । జ్జ్వలమైతేజోమయమగుశయనగృహమునన్॥ ౫౮౯॥

సీ॥ జీవదంతపుఁగోళ్లఁజెల్వయిశ్వేతవరాహదంష్ట్రోద్ధృతరసయనంగ।
శాతకుంభస్తంభసంభృతంబయిమేరుశృంగసంగతముజేజేనెలవన।
మౌక్తికస్రజ్మిళన్మల్లికామాలికాజాలమైచంద్రాంశుజాలమనఁగ।
గాలిపరపుదిండ్లుఁబూలపానుపుగల్గికడకులఁగ్రాలుపాల్కడలియనఁగ।
నొప్పమేల్మంచమునఁగూరుచుండిరెలమి। ముక్తియనుమౌక్తికుండునుయుక్తముగను।
విరులఁజల్లుచునలరువీవెనలవీచు । కీలుబొమ్మలునూడిగంబోలిఁజలుప॥ ౫౯౦॥

తే-గీ॥ అల్లమంచంబుదంపతీసల్లలితము । దర్పణాత్మకకుడ్యవితానమందు।
వెలయఁగంబ్రతిబింబించువిధముఁజూడ । దిక్పతులుదానిఁగొనిచనుతెఱఁగుదోఁచె॥

తే-గీ॥ సుషిరతతతాళమురజముల్ శోభనంపుఁ । బాటలాటలుపుత్రికాకోటినెరప।
నప్సరసలల్లనల్లనానైపమున । జుణిగిరటువృద్ధవేశ్యలవొప్పెలర్ప॥ ౫౯౨॥

కం॥ తలయెత్తవుతిలకింపవు । పలుకవుగదియవుకలయవుపంతమొతపమో।
వలపునిలుపవశమాయని । చెలువుఁడుమున్నున్నమించిచెలువంజెనకెన్॥ ౫౯౩॥

సీ॥ పాణిపల్లవమొకొపద్మంబొకోకందుననికరగ్రహణమునమరఁజేసె।
మీఁదఁబామనిపల్కిమెలఁతుకదలయెత్తజడయనిచెక్కులనిడియెముద్దు।
లివిశంఖచక్రములవునొక్కొయనిగళస్తనములనివిరెనుజక్కఁబుణికె।
నీవినావిగకొందునీవడినంచునునీవినిసడలించెనెలఁతపెనఁగ।
నాయకుఁడతండుమౌక్తికుఁడాయతివయొ । ముక్తిముక్తయెయగునైక్యముక్తముగద।
తన్మహానందమెన్నంగఁదరమెయొరుల । కనుభవైకవేద్యంబనియనఁగనెతగు॥ ౫౯౪॥

కం॥ అనుదితవాక్యయదత్త । ప్రణయాలింగనగణయునరచితరుచిరచుం।
బనవిరతియువిహితప్రా । సనాసనిసువృత్తమువలెసరియలరించెన్॥ ౧౯౫॥

కం॥ తమతపములకునుఫలముగ । రమణయురమణుండుగూడిరత్యానందం।
బమరఁగనఁదానిఁ గేలనఁ । బమిమాతికరీతిఁదేలఁగఁబరవెంబలఁగన్॥ ౧౯౬॥

ఆ-గీ॥ నిదురవారిఁజేరనేరకరాతిరి । తోడఁగూడవిడెగ్రిపబావలుఁ।
జిన్నెలగుచువారినేవించిమించెస । త్సంగతెంగదాయసమునసమాను॥ ౧౯౭॥

శోభన ముహూర్త వృత్తము.

చూడంగదేచంద్రు - సోఁకెంచుంబరిది - క్కాంచెఁ దొందొలు - శోభనమే।
వాడెంగదేకల్ప - వల్లిమతలియిది - నాసిల్లెమంజిరులు - వాగనమే।
వీడెంగదేరిక్క - పిండొప్పెనగ్గముల - బింబంబునంటాజులు - శీలనమే।
యాడంగలేదేల - యంచన్నశోభనము - హోత్రీయిదేననిరి - యాఘనమే॥ ౧౯౮॥

మత్తకోకిల॥ చిత్తజాయిరునిన్వసంతునిఁ - జేరియూవనదేవరా।
మత్తకాశినిరంజిలుంగప - మంజుకీరముబింబమున్।
జిత్తగించెనుగాంచుఁడంచని - చెల్వగిన్కఁగనుంగొనన్।
మత్తకోకిలవృత్తమిత్తటి - మాన్యమానసిరంగనన్॥ ౧౯౯॥

మంగళ ముహూర్త వృత్తము.

పొందఁగనువృష్టిఁగ్రరు - ధుక్కలుప్రహర్షమును - పొందఁగముహూర్తులువగంగన్।
జెంపఁగముదంబుఁగవి - రులుపండిరులుఁ - తెంపఁగనుభూసురులశీగిన్ శ్రీ।
మందిరులురాజులును - మాన్యులపుబంధువులు - మైత్రికలవారలునుబృత్యుల్।
పొందనిలనంపటుప్ర - ఘూప్యతవమూపరులు - పొందిరిలుమంగళముహూర్త॥ ౨౦౦॥

పౌరుష ప్రశంస.

మ॥ అనెమృత్యుంజయుఁడత్రిపుత్రకునికోనైరేంయక్రోధిగాఁ।
గనునీవొందితిగాదెలత్ఫలములింకంగోరుమాప్రోషమున్।
జనదెల్లప్పదుదానిఁబూనవిదువన్నైకంబయేనుంచవా।
ప్పనహోనున్నములేకలమ్ములమునొంపుంగెంపుఁబుట్టించునే॥ ౨౦౧॥

ఉ॥ నెట్టనఁగోపమున్విడువనెమ్మదిగల్గదదానినెప్పుడుం।
దొట్టమినెట్లసాధువులఁద్రుంచుటద్రుంపమిసాధురక్షణం।
బెట్టుగఁగోపమేదజనుఁడెంతయుహైన్యమునొందివ్యర్థుఁడౌ।
గుట్టినఁదేలుగుట్టమినిఁగుమ్మరపుర్వనరేనరుల్దరన్॥ ౨౦౨॥

చ॥ తనరుసహస్రధాముఁడునుతైక్ష్ణ్యమునొందిమరీచిసూచియై।
తనుఁగననీకయెవ్వరినిధన్యతలోకనమస్కృతుండుగాఁ।
గనుఁగొననెల్లవారలకుగాదిలిగానయిశీతరశ్మిదాఁ।
గనియెఁగళంకమున్ క్షయముఁగాంచెడుఁబల్మఱుపాముకాటులన్॥ ౨౦౩॥

ఉ॥ సత్తముఁడొందుఁదేజమును శౌర్యము మానెడు మానహీనుఁడే।
మెత్తనివానినెత్తెదరు మిక్కిలి దుర్జనులక్కటా బలో।
ద్వృత్తునిఁ జేరఁబోరు బహుభీతినిఁ గ్రుద్ధు సమిద్ధశౌర్యునిన్।
మెత్తనికుంచెలుందునిమి మెక్కుదు రక్కరివైరిఁ గందురే॥ ౬౦౪॥

ఆ-వె॥ ప్రాణమానములను రక్షించుకొనవేఁడు । వాఁడు తేజమూనవలయు వాని।
నెల్లనట్టి వెడఁగు పొల్లువోవిడిచెడు । నగును దేజఱిలినయగ్గి యట్లు॥ ౬౦౫॥

కం॥ ప్రావృడ్వారిదము వలె । న్నీవుందువు ముందిపుడ ననీరసశరద।
బ్దావళివలెఁ గనుపట్టెదు । శ్రీవిలసిల సరసుఁడవయి చెందుము ఘనతన్॥ ౬౦౬॥

కం॥ నావుడు దుర్వాసుఁడు నిజ । మీవిధమని సంస్మరించె నిటఁ గ్రోధంబా।
రావేయని యది సాంజలి । యై వెలయఁగఁ జేరె శిష్యుఁడాత్మగురునన్॥ ౬౦౭॥

కం॥ ఎలమినిఁ గ్రోధనుఁడమ్ముని । వెలనెను సక్రోధుఁడగుచు విబుధుఁడు సచ్ఛా।
త్రలసితుఁడగు నట్లాహుతి । విలసితశిఖియనఁగ మేషవిహితహరియనన్॥ ౬౦౮॥

కం॥ పరిహాసోక్తులలక్ష్య । స్ఫురితాహంకారవచనములు నగుచేష్టల్।
గరము ఱజనులందుంద । ద్వరముని దుర్వాసుఁడ డరఁదన తేజమునన్॥ ౬౦౯॥

కం॥ విరినేఁదమమింకె విష మొగిఁ । గరము ఱెఁబంకముది వాంధగణ మోలములం।
దిరవుకొనెన త్రిజాహ । స్ఫురుఁడు స్వతేజంబుతోడఁ జాలం గ్రాలన్॥ ౬౧౦॥

ఉ॥ వాసిగఁ గాంచి హర్షము వివాహము పూర్తిగఁ గాంచి శంకరుం।
డాసమయంబునం బలికె నత్రిజుతో వరమేదియేని యు।
ల్లాసముతోడ వేఁడుమది లభ్యము గాఁగ నొనర్తునన్నదు।
ర్వాసుఁడు నేశపించినఁదపంబఱకుండ వరంబొసంగు నాన్॥ ౬౧౧॥

చ॥ శివుఁడని యెన్ శపించినను జెన్నగురెట్టిగ సీతపంబటం।
చవితథవాక్యుఁడై మఱి ప్రహర్షణలక్ష్యము గాఁగ నింక వేఁ।
డు వరములిత్తునాఁగను గడుంగడు వేడుకనత్రి పుత్రుఁడిం।
పు వెలయ వేఁడె నోవరద భూవినుతా తనుమధ్యమాధవా॥ ౬౧౨॥

సీ॥ కంజశైలమునకుఁ గడఁగి నీవేఁటేఁట రావలయును నుత్తరాయణమున।
మాఖపంచమియందు మానితంబుగ ముక్తికల్యాణమిట జరుగంగవలయు।
శివరాత్రి వఱకీవు చెలఁగుటనిట నుదత్కాలంబునందిందుఁ గడఁకనిన్నుఁ।
బూజించువారెల్ల భుక్తిముక్తులఁ జెందవలయును మఱి వేఱువడిని నైన।
నిచ్చటికి వచ్చి నినుఁ గొల్వ నిర్జతత్వ । మెనయవలె నెవ్వరేని యు నీకథఁ జది।
విననువినినను సుజ్ఞానమును గనవలె । ననుచు వరమత్రిజుఁడు వేఁడె నభవుఁడిచ్చె॥

మ॥ క్షమఁ గంజాచలమందు ముక్తిజనకస్థానీయమే కాకృతిన్।
నిమిషాఖ్యాంతరయేకవల్లియె చటన్నిచ్చల్వసించుం దదా।
దిమ శైలూష పురంబు దాఁక నెగడం దీపించె నా పేర నే।
కౌమరారెందదు ధార బిల్వపురియక్షోభ్యంబు రక్షోఘ్నమై॥ ౬౧౪॥

కం॥ మునిదుర్వాసునిఁ గ్రోధం । బునఁ దపము ఖండమటియుఁ బొంపిరివోవన్ ।
ఘనునిఁగఁ జేసితిమమ్ముం । జెనయింపకుమయ్య క్రోధశిఖి బిల్వేశా ॥ ౬౧౫ ॥

కం॥ నలువుగ దుర్వాసఃపుర । చరిత్రదనుఁ జదువవినఁగ జనులకుఁ గూర్చున్ ।
బలువితములైన మేలులఁ । గలపములకు వలపులల్లఁ గదియించు క్రియన్ ॥ ౬౧౬ ॥

సుభగవృత్తము॥ అనిసూతుం-డనువాంద । న్వినిపింప-న్వినిమానుల్ ।
గనిరాత్మన్-ఘనుబిల్వే । శునిదుర్వా-సునిప్రోలన్ ॥ -౧౭ ॥

కం॥ కనదుర్వాసస్సంఖ్యగఁ । దనరఁ బ్రకృతి పురుషపద్యతతియిదిదగుఁ బే ।
ర్కొనదుర్వాసోబింబం । బని శ్రీబిల్వేశ్వరీయమందో శ్రీశా ॥ ౧౬౮ ॥

శార్దూలవిక్రీడిత వృత్తము. (గోమూత్రికా బంధము.)

పారావారశయాదయాశయమహాపాపాటవీపావకా ।
ధీరాకారజయాశ్రయాప్రియమహాదీపాభవిద్రావకా ।
ఘోరాకారసురారిభూధ్రభిదురద్గుర్వాయితాంచన్నఖా ।
తారాధారపరాస్వభూయభిసరత్సర్వామృతాశన్నఖా ॥ ౬౧౯ ॥

డిణ్డిమ వృత్తము.

బిలేశయశయానువిదిత - వీర్యసంశ్రయా ।
జ్వలజ్జ్వలనవీక్షణఘన - సజ్ఝగర్జనా ।
కులాచలనిభాఙ్గవిమత - ఘోరసఙ్గరా ।
పలాశముకుళాభనఖర - భక్తరక్షణా ॥ ౬౨౦ ॥

తుల్య వృత్తము.

మారాకృతికృత - మారానువిజిత - మారానువిధృత - మారాక్షసహర ।
ఘూరాగృహకృత - ఘూరాకృతసుర - ఘూరాధృతపర - ఘూరాజరుధిర ।
ధీరాశయనిత - ధీరాజనితను - ధీరాజమదను - ధీరత్నవినుత ।
నారాయణశ్రిత - నారాయణనర - నారాయణహరి - నారాయణహిత ॥ ౬౨౧ ॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య తిష్యాపజ్ఞాక్షర సాంఖ్యాచార్య పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొండ వేంకటరత్నశర్మవినిర్మితంబై కవిమణినామంబునంబరఁగు శ్రీబిల్వేశ్వరీయంబను పద్యకావ్యరత్నంబునం బంచమబింబము, దుర్వాసఃపురీబింబము, దూర్వాసబింబము.

ఉత్తరభాగము, పురుషభాగము.

శ్రీబిల్వేశ్వరాయనమః.

బిల్వేశ్వరీయము.

షష్ఠ బింబము.

రత్నాయనపురీబింబము, అభేదేశబింబము.

ప్రథమభాగము, బిల్వేశభాగము.

కం॥ శాండిల్యవనావాసా । శాండిల్యాయితఖరనఖసదభిమతఫలా।
శాండిల్యమునీశస్తుత । శాండిల్యేశఘటికాద్రిచరనరసింహా॥ ౧॥

౬

మ॥ యమిసంవేద్యముజీవదేవులయభేదార్థంబభేదేశభా।
వమునే తెల్పెడునెద్దియద్దియె మహావాక్యంబు వేదాంతగో।
ప్యము గుంగాత్రిపదాప్తి బిల్వమది సంభావ్యం డభేదేశుఁడీ।
క్షమ బిల్వేశుఁడనంబడుం గనుకఁ గాంక్షం గొల్తునా శ్రీశ్వరున్॥ ౨॥

ఉ॥ యత్నముతోనయత్నమున నర్థులు పెక్కురు గొల్చి యక్కడన్।
రత్నములన్ బ్రథంగను టరత్నము తాత్త్వికమందుఁ దోఁచుటన్।
రత్నము వర్గమూలమటు రాజిలఁ బొల్చుట బిల్వకంబదే।
రత్నపురంబనంబరఁగు రత్నపురీశు భజింతు నెంతయున్॥ ౩॥

కం॥ అనిరత్నపురియు రత్నా । యనపురియని బిల్వవనికి నాహ్వయముల వె।
ల్లొన రెండెలువు మననూతుఁడు । వినుఁడీరలటంచు నిట్లు పిని చెమునులకున్॥ ౪॥

గేయ శాండిల్యోపాఖ్యానము.

శా॥ శాండిల్యుండను మౌనివర్యుఁడు తపస్సామ్రాజ్యదంబుర్వినే।
దుండున్ క్షేత్రవరంబుఁ దెల్పుమనుచత్యుత్సాహుఁడై వేఁడస।
త్కాండస్తుత్యము క్షేత్రరత్నమది యొక్కండుండుఁ దన్మూలమౌ।
శాండిల్యావని జంబు బిల్వమని శశ్వద్భక్తిఁ దండుండనెన్॥ ౫॥

సీ॥ వినుతింపఁబడుఁ గర్మజనితకుష్ఠాదిరుగ్వ్రాతతిఁ బాపును గాన బిల్వమనఁగ।
స్తుతియింపఁబడు నతస్తోమంబు పాపంబు వెసఁ ద్రెంచుఁగావున బిల్వమనఁగ।
బొగడంబడు నుదుగ్ఖపుంజంబులం బారి భేదించుటం జేసి బిల్వమనఁగ।
గొండాడఁబడు ముక్తిగోపురద్వారంబు బీగము చేయౌట బిల్వమనఁగ।

నక్షరద్వయమేకాక్షరార్థబోధ । కంబభేదాక్షరాద్యంతకలితమునయి।
ద్వైతసాలంబుఁగూల్చియద్వైతసిద్ధి । వెలయఁజేయుటనెగడెడుబిల్వమనఁగ॥ ౬॥

సీ॥ ఎదిశ్రీతపంబుననుదయించెశ్రీఫలశ్రీనామములశ్రితశ్రీకరముగ।
దేనినాదలలందుదేవతలందఱుగోరితాల్చెదరుమాలూరమనఁగ।
దేనిపేరొందుటంద్రిజగన్నుతుండయ్యెమున్నుశాండిల్యుఁడన్మునియుఁబరఁగ।
దేనిశైలూషాఖ్యమానితంబుగఁజేయనాయెమహానటుండభవుఁడుదగ।
నేదియష్టోత్తరశతాఖ్యలెనసీతనదు । నామధేయంబుస్మరియించిననువినినను।
స్మర్తకును శ్రోతకును సర్వసౌఖ్యములిడు । వినుతమదియాపవనస్వతిబిల్వమనఁగ॥ ౭॥

సీ॥ తనమీఁదిగాలిసోఁకిననరులనునిరామయులఁబావనులఁగాఁమహిమఁజేయుఁ।
దననీడనిలిచినఁదపనతాపంబునుదాపత్రయంబునుదలఁగఁజేయుఁ।
దనయాకుఁగనఁద్రినేత్రునిపూజఁదనజగత్త్రియపూజ్యతనుమదిఁదలఁపఁజేయుఁ।
దనపండ్లఁగైకొనవనితోపభోగంబుతోఁద్యాగమునునెదఁదోఁపఁజేయుఁ।
దనదువిటపంబునేమఱిచెనకముండ్ల । చేతశిక్షించుగురునట్లుశిక్షఘటించు।
ఈనిపోలికనారాధ్యమైనముక్తి । వెలయనొసఁగుశివాకృతిబిల్వమనఁగ॥ ౮॥

సీ॥ దేనిచిగురుఁగోరిపూనెడునెలదారిసామేనిచానమైచందమునను।
దేనియాకులుగుళ్లెనేనియుమఱియెండెనేనియునిడఁదగునీశ్వరునకు।
దేనిముయ్యాకులంబూనినిత్యంబునుబూజింపముక్కంటిముక్తినిచ్చు।
దేనినిగనినను జేనంటినను బత్తినెరఁగిననానాఁటిదురితమణఁగు।
దేనిఁజూచినఁబుణ్యంబుదేనిఁబుడుకఁ । బాపనాశంబుదేనినిభక్తిమ్రొక్కఁ।
గోటిజన్మసుకృతతుల్యమాటనదియ । వెలయునెటుగాంచిననునారబిల్వమనఁగ॥ ౯॥

సీ॥ వేదండములవేనవేలనులక్షోపలక్షలగుఱ్ఱంబులనిడుఫలము।
గోవులఁగోటానకోట్లనుగోటికన్యకలదానముచేయునట్టిఫలము।
మూడుకోటులగ్రామములఁబదికోటులుచెఱువులఁగలిగించిచెందుఫలము।
మఱికోటిసాహస్రమఖములుసల్పుటనయ్యెడునురువైనయట్టిఫలము।
శివునికొకబిల్వదళమిడఁజెందవచ్చు । వినుతమోక్షప్రధానంబుబిల్వమండ్రు।
సరవినిచ్ఛాక్రియాజ్ఞానశక్తిత్రిదళ । విలసితంబందురార్యులుబిల్వమనఁగ॥ ౧౦॥

సీ॥ అంగనయాసర్వమంగళమాలూరసాలముంగావించెనాలినోలి।
జగదేకసుందరస్వశరీరమొల్లకశ్రీకేలనయ్యెనుశ్రీఫలముగ।
నార్యాంగసౌకుమార్యమునిచ్చగింపకమారేడుచిగురులఁగోరికొనెడుఁ।
గైలాసమునుబానిశైలూషవనముననలరుశాండిల్యేశుఁడగుచనయము।
బిల్వమనబిల్వవనమనబిల్వపత్రి । కయనబిల్వేశయనిననుగడఁగివారిఁ।
బ్రోచుబిల్వవనింబెంపఁబ్రోచుపెట్లొ । బిల్వనాథుండెయెఱిఁగెడుబిల్వమహిమ॥ ౧౧॥

బంగారము.

అనియుబిల్వవనంబునందుఁదపంబునుజలుపుమంచుననందిదెలుపనతఁడు - దెలిసికొనెన్।
తెలిసియాతండటనెలకొనినీవాతటంబునంబిల్వవనంబునిలిపె - నింబడరన్।
తద్దళంబులుగొన్నితనపూజకిడుకొనిపూజకులకునెల్లఁబొసఁగనొసఁగెఁ - బుణ్యుఁడుగా।
పృథివిబిల్వమయిగానెసఁగించెబిల్వేశ్వరాష్టమూర్త్యన్యతమాకృతియనఁ - బ్రాంచితుఁడా।
వేయు నేలశాండిల్యుండెబిల్వమనఁగ - వెలసెబిల్వ।
మానెశాండిల్యనామమామౌనియోగి - గానెసంగెఁ।
బోష్యపోషకభావంబుపొసఁగెడునన - బుధనుతమై।
గేయశాండిల్యమననిదికీర్తితమగుఁ - గృతివరంబు॥ ౧౨॥

ఆ-వె॥ మఱియుఁగాళభీమమత్తులన్వారలు । నింకశూరనందిశంకరులాగి।
స్వాహ్వయాద్యపాఖ్యనక్షరగేయబి । ల్వేశుఁగొలిచిరొందిరీప్సితముల॥ ౧౩॥

ఇది, గేయశాండిల్యోపాఖ్యానము.

కాళోపాఖ్యానము.

మ॥ అలబిల్వాటవిస్కందసౌధమనఁగాహర్షప్రదంబైయొకం।
డలరుంగొండయదానువల్లిమలనానందుండనెక్కండుభి।
ల్లలలాముండుకుటుంబికాళుఁడనఁగాలత్స్యైకచతుండుస్వో।
జ్జ్వలబాణాంశునిపీతసర్వమృగశశ్వజ్జీవనుండింపుగన్॥ ౧॥

కం॥ శివరాత్రినాఁడువడివా । తవెడలెవేఁటకయివాఁడుదగవిల్లమ్ముల్।
వివిధస్థలములవెదకెను । దవదొకమృగమునుబతంగతనెరవిగ్రుంకెన్॥ ౨॥

శా॥ గౌరీతీర్థముదండనుండెనపుడకాళుండుక్షుత్పీడితుం।
డైరావేయిటనీరుగ్రోలమెగముల్ వ్యాయామముంజేయుదుం।
దోరింపంగనటంచునున్నటశార్దూలంబొకండంబుపెం।
నారంభంబునవచ్చెఁగ్రచ్చఱమహోగ్రాత్మువ్యాలుంగంగడున్॥ ౩॥

చ॥ పొడఁగనిదానిచేరువనెపొందిమహాభయముందడంబడం।
గడఁకనుబిల్వవృక్షమునుగక్కననెక్కెనుబోయయామెడం।
గుడువకనీరువ్యాఘ్రమదిగొబ్బననుబ్బఱబొబ్బరించుచున్।
మడువకనంగలేయుచునుమండిడియుండెనువానిఁగాంచుచున్॥ ౪॥

ఉ॥ వాఁడపుడోర్చియాఁకటినిఁబైకొనుకూర్కుదొఱంగఁగోరిమా।
రేడుదళంబులంబెఱికిక్రిందనువేయఁగఁజొఁగెనక్కడన్।
వేడుకగాస్వయంభువవువిశ్రుతలింగమొసంగెసంగతిం।
జూడఁగబిల్వనాథపదసూచితమయ్యదియయ్యెనెయ్యనన్॥ ౫॥

ఉ॥ అంతటఁగొంతసేపటికినవ్వలివోయెనునవ్వదీఱెనాఁ।
గంతుహరుండుబిల్వదళకాయసమర్చితుఁడౌటనెట్టులే।
నంతకతుల్యుఁడాయెఱుకత్యక్తదరుండయిప్రాణుడిగ్గియా।
ప్రాంతమునన్ క్షుధార్తుఁడయియారయుచుండెమృగంబులంబొరిన్॥ ౬॥

తే-గీ॥ అత్తఱింజలపానార్థమరుగుదెంచె । హరిణియొక్కటిగర్భభరాలసయయి।
యాకుగదలినఁబులివెఱవ్యాధభీతి । బెళుకుఁజూడ్కులునిక్కువీనులునుదనర॥ ౭॥

ఆ-వె॥ వచ్చియాకిరాతుబాణపాణినిఁగాంచి । కాలవచ్చినావెకరుణనన్నుఁ।
గావుమన్నయంచుఁగట్టిరిదిగనర । భాషఁబల్కెలేఁడివాఁడుసూచి॥ ౮॥

కం॥ చిలుకలునుగోరువంకలుఁ । బలుకుమనుజభాషణములవలెవర్ణములం।
బలుకంగలేవులేఁడియి । దలరంభాషించుదీనినరసెదనంచున్॥ ౯॥

తే-గీ॥ వస్తుపడుటనుశివరాత్రిప్రథమయామ । పూజనెట్లేనిఁజేయుటభువనపతికిఁ।
దనకునాలవపాల్పాపమునశియింప । ధర్మబుద్ధియొకించుకదనరనలరి॥ ౧౦॥

కం॥ హరిణీనేఁజంపితిబలు! వెరవారన్వివిధజంతువితతులనెందున్।
నరభాషన్భాషించిన । వరమృగమునుగానఁగానవాంఛగలిగెడున్॥ ౧౧॥

కం॥ నీవెవ్వరవెందుఁగలిగి । నావేలామృగిగనయితినరభాషయును।
శ్రీవెలయఁగలిగెనీకిటు । లేవిందుందెలుపుమనఁగనిట్లనెనదియున్॥ ౧౨॥

సీ॥ తల్లితల్లియెతల్లిదగుమామమామయెతండ్రిగడలివెన్నదగినయన్న।
తల్లితల్లియెయక్కదగుమామమామయెబావపున్నెముగల్గువారుమగలు।
గొడుకంచనెఱరౌతుగోడలుచదువులనాతికూఁతురుమలకూఁతురల్లుఁ।
డావలిమలయల్లుఁడనుఁగుబిడ్డలుపెక్కరొడయలుజడదారులెడయనిపరు।
వమ్ముమాయనియందమ్మువమ్ముగాని । పొందునింపొందఁగందాళిబొట్టెడపక।
యలరునేరికివేల్పుప్రోలాటపట్టు । వారలచ్చరలనమెచ్చువడయువారు॥ ౧౩।

కం॥ వారలలోహరిణియనెడు । పేరనలరుదాననేనుబ్రియతమనైతిన్।
ధీరహిరణ్యాక్షుండను । వీరాసురునికినతండుప్రియతముఁడయ్యెన్॥ ౧౪॥

తే-గీ॥ క్షుత్పిపాసలునిద్దురసోఁకనట్టి । చోటుగదస్వర్గమందుండిసురతమునకుఁ।
బ్రొద్దుసాలకయొండొరుల్పద్దుఁబూని । పెనఁగుచుంటిమికాలంబెపెద్దగడచె॥ ౧౫॥

ఆ-వె॥ శివునినెట్టకేనిసేవింపఁగైలాస । మునకుఁబోతినొక్కదినమునందుఁ।
గాంచినన్ననతఁడుకామినితడవులఁ । బట్టిరావదేలపలుకుమన్న॥ ౧౬॥

కం॥ త్ర్యక్షహిరణ్యాక్షుండను । రక్షఃపతినాకుభర్తభ్రమఁదత్సేవా।
ప్రేక్షణనగుటందడసితి । రక్షింపవెకరుణనాదురమణునినన్నున్॥ ౧౭॥

కం॥ అన్నన్ననుఁగనిహరుఁడో । యన్నాదనుజవిటుమరిగియరయవిటంబా।
లున్నాకంటెంఘనుఁడే । యన్నిశిచరుఁడగుముహరిణివతఁడుహరిణమా॥ ౧౮॥

కం॥ అనిశపియించిననేహరి । ణినిగానక్ హరిణినగుట నెగడుహిరణ్యా।
క్షునిహరిణముగాఁ జేయుట । చను నేమైన జతఁగూర్పు సారంగధరా॥ ౧౯॥

కం॥ నీదాసుల మెన్నఁడునిను । మోదంబునఁ గొలుతుమిట్లుముందిఁక శాప।
బేదునిదియెట్లనక్ మృడుఁ । డాదటఁ బలికెనిటు సత్కృపావేశమునన్॥ ౨౦॥

కం॥ తొలఁగెడు నీశాపంబిఁక । నిలఁ బంద్రెండేఁడులగుడు నెక్కటివ్యాధుం।
డోలసినినుఁ జంపఁదలఁపడుఁ । బలికెద వున్నృభాష నాఁడు ప్రాగ్జన్మకథన్॥ ౨౧॥

కం॥ పదపడి బిల్వేశ్వరునిన్ । ముదమున సేవించి నీవు ముక్తిఁ బడసెదో।
ముదితా నీవలెనే నీ । హృదయేశుఁడు నిన్నుఁ గూడుఁ గృతకృత్యుండై॥ ౨౨॥

కం॥ అని శాపమోక్షముం జె । ప్పెను మును మిను వాఁక దాల్పు వింటింగంటిన్।
ఘనుఁడమ్మృగవ్యాధుఁ గని । న్గనియెద నెకొయింక బిల్వనాథును మేశున్॥ ౨౩॥

కం॥ నాఁటంగోలెను నేబి । ల్వాటవినిటనుండుఁ గనమి నా బిల్వేశున్।
జీటికిమాటికిఁ జిక్కితి । నేటికొ చూలైతిఁ బిల్లనీన నదనిదా॥ ౨౪॥

కం॥ ననుఁ జంపరాదు గదధ । ర్మనిధీ చూలాలఁ గానమఱి చంపిననీ।
కునయినఁ దిండికి నేఁజా । లనకట వ్రతమఱిన సుఖములవడవ్వలదే॥ ౨౫॥

ఆ-వె॥ వ్యర్థముగ నధర్మ మార్జింపఁగా నేల । బ్రదిమియన్న నెక్షణభంగురమగు।
నొడలు వీడుఁగాక గడియించుకొన్నది । పాపము నుభవింపవలదె పిదప॥ ౨౬॥

తే-గీ॥ విన వెమాయన్న మఱియొక్కపెంటి లేఁడి । వచ్చునిచ్చటికిపుడది పరువమునను।
బలుపునను మెచ్చఁదగియుండుఁ గొలువుఁదనివి। నీకుటుంబంబునకు నీకు నిక్కముగను॥

ఆ-వె॥ అంతె కాదు విన వెయంతటనెక జింక । పోతురాఁగలదది పోతరించి।
యుండుఁ జంద్రువలన నుండి వచ్చిన యిఱ్ఱి । యన స్ఫురించు నిన్ను నలరఁ జేయు॥ ౨౮॥

ఆ-వె॥ పిల్ల నీని నాదు ప్రియసఖులకు నెప్ప । గించి వత్తు నీదు గీమునకును।
వెల్లవారనమ్ము తెఱఁగొప్ప నామాట । నన్న వాఁడు విస్మయంబు నొంది॥ ౨౯॥

కం॥ ఔనది గానిమ్మ నిమది । నూని యనూనదయఁ బలికె నో సారంగీ।
పోనగు నాకున్నమ్మిక । గానెట్టిడియన్న నద్దిగడఁ గెన్నుడువన్॥ ౩౦॥

సీ॥ అనృతమాడినఁ గల్గునఘము నుభూతహింసను గల్గునట్టిదోషంబు మఱియుఁ।
జారదారికవృత్తిపరిలభ్యపంకంబు పరధనాపహరణప్రాప్యపాప।
మాప్తవిశ్వాసభంగావాప్తపాప్మ పరాపవాదాపాదనాత్తదుష్కృ।
తంబన్యరచితసత్కార్యాంతరాయలబ్ధాంహంబు సజ్జనహానిజైన।
మితరదూషణకిల్బిషమీర్ష్యజనుల । యెడలఁ జెందునసూయనొప్పజినముదలి।
దంద్రులను నాలుబిడ్డలఁ దనుపనికలు । షంబు నాకగు రాకున్నఁ జనిపదపడి॥ ౩౧॥

కం॥ అనియాఁడు లేఁడి యదినె । ప్పిన విని మేలంచు నెప్పి విడిచెను బొమ్మం।
చును దాని బోయ సత్యం । బున కెవ్వరులోను గారు బుధనుత మదిగా॥ ౩౨॥

ఆ-వె॥ నమ్మితోయమానియమ్మహాతీర్థంబు । నందుఁబోయెనల్లనక్కురంగి।
యారసుకృతమున్న నరిమిత్రమూఁగద । కాచుఁగాదె ముక్తికావలియయి॥ ౩౩।

కం॥ తరువాతవాఁడు లేఁడిని । నరయంగంగూర్కురామికల్లేమాలూ।
రరు చిరపత్రంబులఁబోరిఁ । బోరిదూసియు నేసియట నెప్రొద్దుఁగడపఁగన్॥ ౩౪॥

తే-గీ॥ దానిమానిన పుణ్యంబు చేనచటను । రెండుజాములుశివపూజ శ్రీదళములఁ।
జేయుటనిజాఘమర్థంబు చెల్లెనల్ల। మెఱుకువానికి సాశీల్యమెసఁగెనంత॥ ౩౫॥

కం॥ మున్నగమూర్కొనుచునిలం । దిన్నఁగనిడుచడుగులు వెఱదిక్కులదృక్కుల్।
పన్నగనెఱపుచుఁదనమగ । నిన్నెమకుచువచ్చెనొక్క నెఱజింకయటన్॥ ౩౬॥

తే-గీ॥ పచ్చియచ్చెరుపనెయున్న వ్యాధుఁగాంచి। కాంచివ్యాకులతనుమృతిఁగనియెనొక్కొ।
యక్కయిక్కళచేనేలయార్తియంచు । నెంచిదిటపూనివానితో నిట్టులనియె॥ ౩౭॥

కం॥ అన్నా వచ్చెనె యిచ్చటి । కిన్నా యక్కయదియుక్తికిం బ్రత్యుక్తిం।
జెన్నారంగనెసంగుమి । యన్నం ద్రుంచెదను నిన్ను హరునెంచుమనన్॥ ౩౮॥

తే-గీ॥ హరిణిబెగడొందిపగఁగుందియనియెవాని । తోడనాప్రశ్నమునకుఁబ్రత్యుత్తరంబె।
నీదుపలుకిదియోయన్న నిత్యదుఃఖ । నకటమనుకంటెనీల్గుటెయగును మేలు॥ ౩౯॥

కం॥ నానిత్యదుఃఖమూలం । బానేదనెదేనివినవెయతిపకుఁబతిచేఁ।
గానైనది సుఖమెఱుఁగను । జానేమికొఱంత నేనెచచ్చెదనైనన్॥ ౪౦॥

ఆ-వె॥ ఆత్మహత్యగూడదంచు నెంచితిమును । పిప్పడొప్పకొందుహితమునతిథి।
కెనయఁజేయనంచు ననుకొన్న నేబక్క । దానఁగానవ్యర్థమానుమృతియు॥ ౪౧॥

కం॥ ఆలము నేయకనాపలు । కాలింపనెవచ్చునిచటికధికామిషమై।
చాలంగ్రాలెడుజింకల । యేలికయొకఁడందువలన నెన నెదుముదమున్॥ ౪౨॥

ఆ-వె॥ నన్ను విడువుమిపుడు నాయప్పఁగని రేపు । వత్తునీదువసతికత్తెఱఁగున।
వత్తునంచునీకుఁబ్రత్యయమొదవంగఁ । బ్రతినఁజేయుదానఁబలుకబొంకు॥ ౪౩।

సీ॥ మగనికింపుగను మెలఁగని మెలఁతపొందు బెడదఁబొందుదునయ్య పెత్తనమఱఁ।
బ్రాణేశ్వరునికెదురాడుచేడియపసుగోడుఁగుడుతునయ్యపోఁడిమియఱఁ।
బతిమాఱుకొని మొత్తునతివగాంచెడుకడగండ్లఁబడుదునయ్యగౌరవమఱ।
నుపపతిఁబొందెడునువిదదోసము నేనుబడ నెదనయ్యసౌభాగ్యమునఱ।
భర్తఁబోరిగొన్నయన్నెందుపాట్లుపడుమ।నయ్యయన్యునిఁబెండ్లియాత్రొయ్యలిగను।
సడియిడుమఁగాంతునయ్యనీసదనమునకు।సరగరేపురానైతినేహరహరహర॥ ౪౪॥

చ॥ అనిపలుకంగఁబొమ్మనియెవ్యాధుఁడుపిమ్మటలేఁడియద్దివే।
డ్కనటనునీరువట్టెడలఁగాఁజనెనట్టులవాఁడుమూడుజా।
లనడపెఁబాపభాగములలావరియిజ్జియొకండుకృష్ణసా।
రనుతములీలమైశివకరప్రహితంబనవచ్చెవచ్చినన్॥ ౪౫॥

ఉ॥ చెచ్చెరవాఁడువాఁడియగు చిల్కనునల్కను నేయనెంచుచో।
నచ్చపలేక్షణంబు మృగమమ్మృగయుం గని జింకయింకనే।
మిచ్చెడుఁ గయ్యెడుం జముఁ డదిల్గెనెమున్న గపీని చేతనేఁ।
జచ్చెదనల్లెయా లెడలఁ జిచ్చుట మేల్గద నాకు నీకడన్॥ ౪౬॥

మ॥ అకటా మత్కృతదుష్కృతంబు ఫలమిట్లా నే ప్రియావిప్రయో।
గకరూపంబున భార్య చావు బహుదుఃఖంబెన్న నైదింటిలో।
నొకఁడయ్యెన్మొదటుం గణింపఁబడు వేయుక్తంబు జాయాంతర।
ప్రకటానందము నొందు నేనిఁ దదభావం బెన్నఁగుం దొందదే॥ ౪౭॥

శా॥ జాయాపేతునికింటనే నడవినే సౌఖ్యంబు సిద్ధించెడున్।
జాయాపేతుని కెందునున్న సుఖమే చందంబు నంగల్గెడున్।
గేయంబౌ గృహమాశ్రమాలమయినన్ స్త్రీప్రియుక్తుఁడౌ వానికిన్।
గేయంబైనది హర్మ్యమేన్యనమవున్ స్త్రీహీనుఁడౌ వానికిన్॥ ౪౮॥

సీ॥ ఆత్మకుఁ బ్రకృతి నా నగుటఁ బురుషునకు ననువొంద రెండవదౌ ద్వితీయ।
ధర్మార్థకామ సద్ధర్మాచరణమందుఁ దగుట నెప్డును సహధర్మిణిమణి।
పతిని నిభువి దివిఁ బాయకుండుటఁ జేసి భానిల్లు లోక సంభావ్యపత్ని।
పాణిగ్రహణమొంది భర్తలాగుకొనుట చేతనే పాణిగృహీతి ప్రీతి।
లలితముగఁ బెనిమిటికిఁ బెండ్లాము సామ । వంశభూషణమా మంజువాణి రాణి।
యెలమి బిడ్డలఁగని కులమేలు నాలు । అరయు గార్హస్థ్యధర్మ మిల్లాలు గ్రాలు॥ ౪౯॥

సీ॥ భర్త భుజించినఁ బదపడి భుజియించు వాని యుచ్ఛిష్టంబుఁ బరమభక్తి।
నతఁడు వేఱూరికి నరిగినఁ దామంచి తిండిదిన దుఃఖట్వఁ బండడు మఱి।
కైనేనికొనదెప్డుఁ గాంక్షించుఁ దత్క్షేమమును స్వాగతమతండు గనినను మృతి।
సహగమనము సేయుఁ జావకమనియున్న వైధవ్యదుఃఖంబుఁ బడనెడుఁ గడు।
నారయారయ సాధ్వి భార్యకు నెనయవు। బంధువాండె మిత్రుండొండె బడఁతి యొండె।
నున్నె తత్సమమౌ సుఖమున్నె యసమ। యగుట జయమందు నెంపు జయయయవు జాయ॥

తే-గీ॥ వివిధదుఃఖరుగార్తునికవును దార। వెజ్జురాలును మందును విశ్రుతముగ।
గృహిణిలేక సంసారంబు నెనయుకంటె। సన్యసించి కాఱడవికిఁ జనుట మెచ్చను॥ ౫౦॥

కం॥ ఇది మానవవిషయమునా। యదియన నొక్కర్తు ప్రాణమనఁదగు నాకున్।
ముదితమయొక్కత ప్రాణము। నొదవించునదంచు నజినయోని తలఁచుచున్॥ ౫౧॥

కం॥ ఔనది గానిమ్మని మది। నూనిదిటవుల బుద్ధితోడ నోయీ నిన్నున్।
నేనొక్కటి నడిగెదనా। కౌననినిమ్ముత్తరమ్ము నక్కటికమునన్॥ ౫౩॥

కం॥ ఈయర్థ్వ వచ్చె నే హరి। ణీయుగ్మము దానినీవు నీల్గించితివే।
యాయది నీదయఁ బోయెనె। బోయన యాదారిఁ దెలిపి పుణ్యముఁ గనవే ౫౪॥

కం॥ నావుడు నాలుబ్ధకుఁడుం। భావంబున నలరి దాని పలుకులకున్నం।
భావింపఁ దలంపొందెను। దేవత యిదియంచు నెంచి ధృతి నిట్లనియెన్॥ ౫౫॥

ఆ-వె॥ వచ్చెరెండులేఁడులిచ్చటికవినిన్ను । నాకుబలిగనిచ్చినచ్చికదగ।
మగుడవచ్చెదమనిమహితశపథములఁ । జేసిపోయెనట్లెచెందెదనిను॥ ౫౬॥

కం॥ అనవినివాతాయువువా । నినిగనియవియెట్లొనర్చెనెమ్మిఁబ్రతిజ్ఞల్।
చనవునఁజెవుమాయనివిని । చిననలరియదట్లకోరెఁజెంచుంగ్రించుక్॥ ౫౭॥

కం॥ వాఁడేమికారణంబున । వేఁడెదుపోవంగఁదెలుపవేయననదినా।
పోఁడిమిపెండ్లముబిడ్డలుమతి । కూడికనలరించిరేపెగొబ్బునవత్తుక్॥ ౫౮॥

కం॥ అనవుడుశబరుఁడుమెగమును । గనిన్యంకువబొంకెదవుదగందప్పిచనం।
గనుమటులవత్తెమిత్తిని । నైనయుబెటిఁగియెవరువత్తురెత్తఱినైనక్॥ ౫౯॥

కక॥ పలుకుమువినియెదనీప్రతి । నలననిననెకమ్మువలికెనమ్మికవుట్టక్।
లలిగనికరమునవినుమా । బలియుఁడధార్మికుఁడయంచుఁబ్రౌఢిమెఱయఁగక్॥ ౬౦॥

సీ॥ షట్కర్మములఁదగఁజల్పనిపాఱుండుఁరణమున్నఁబాఱెడురాచవాఁడు।
నింద్యవస్తువులమ్మినెగడుకోమటిద్విజశుశ్రూషలేనిబజ్జెయుస్వధర్మ।
పరుఁడుగానినరుండుపారమార్థికబుద్ధిలేనిమానవుఁడుస్వేచ్ఛానుగుండు।
దుర్వృత్తుఁడనుమహాదోషండుభార్యనుగర్భధారణయోగ్యకాలముననను।
గూడనట్టివాఁడుగుడుచుపాపఫలంబుఁ । బొందువాఁడనగుదుఁబోయిరేవు।
నీయిరవునకువెసనేరాకయున్నను । నిజమునాదుప్రతిననెమ్మినమ్ము॥ ౬౧॥

కం॥ అనిచెప్పనప్పుళిందుం । డెనసిముదములేఁడిగూఁకనిర్జీచనుమం।
చునుబంచిననాజింకయు । గొనకొనినీరానికానకుంబోయెపడిక్॥ ౬౨॥

కం॥ తరువాతనక్కిరాతుం । డరుణోదయమగుడుమునికికరుగఁదలఁపఁగా।
హరిణియొకటిశిశుయుతగా । నరుదెంచెన్వాఁడుగాంచియమ్మేయునెడక్॥ ౬౩॥

కం॥ అదివల్కెనుల్కిధార్మిక । వదలకుమీయమ్మధర్మపథమునరయవే।
కొదమనుగూడినలేఁడిని । వధియింపంగూడదేనువధ్యనగుదునే॥ ౬౪॥

కం॥ ధర్మస్పృహలేకననుక్ । మర్మస్పృగ్బాణహతినిమ్రందింతేదు।
షట్కర్మఫలమనుచుఁదలఁచెద । శర్మశిశువునింటవదలిచయ్యనవత్తుక్॥ ౬౫॥

సీ॥ పనిఁగొనితగినంతఫలమునుబనివానికిడనికృతఘ్నునికేదిగతియొ।
యేలఁబడియుఁదనయేలికమేలునకెనయనికూళకునేదిగతియొ।
పండితుండయ్యునుబడసినాస్తిక్యంబునేచునీచాత్మునికేదిగతియొ।
ధనమదంబునఁబూజ్యులనునవమానించుహీనమానవునికినేదిగతియొ।
దేవతాగురుభూసురదివ్యతీర్థ । వేదనిందకునకునెందునేదిగతియొ।
యదియనాకగునీయింటికరుగుదేర । నేనివెంటనెనాపల్కునెమ్మినమ్ము॥ ౬౬॥

కం॥ అనవినియాటవికుండును । గనివిస్మయమేగుమనెమృగస్త్రీశిశుకక్।
జనెనిజనివాసమునకది । ఘనుఁడామృగయుఁడునుధర్మగౌరవమసదే॥ ౬౭॥

కం॥ శివరాత్రినాఁడువాఁడటు । పవలున్రేదిండియునుదవమినలుజాముల్।
శివునకుబిల్వదళార్చన । ముపఱలఁజేయుటనుబూర్ణముగననఘుండై॥ ౬౮॥

చ॥ తలఁచిమృగంబులందుఁగలధర్మవిధిజ్ఞతకిచ్చమెచ్చిని।
చ్చలుమృగఘాతినై తిఁగులసంభరణార్థముస్వాంగపోషణం।
బలవడమానవుండనైనరాకృతినుంటమృగాధముండజ్ఞా।
నలవమునేనిగంటినిటనాకుగురుల్గదయీకురంగముల్॥ ౧౯॥

ఉ॥ ఎవ్వతెదల్లిదండ్రియెవఁడెవ్వరుసోదరులేదిభార్యవా।
రెవ్వరుచుట్టముల్ధనమునిచ్చినమెచ్చెదరీయకున్నచో।
నెవ్వనుబ్రువ్వదూఱెదరుహీనతవారలకై మొగంబులం।
గువ్వలఁగూల్చికిల్బిషముఁగూరఁగనేలత్యజింతుఁదద్వ్యథన్॥ ౨౦॥

కం॥ నాకడుపునకననింకం। గైకొనియెదఁగందమూలకాననఫలముల్।
నాకవిగావేఁబోని। మ్మీకాయముపాయుఁగాదెయెన్నఁటికైనన్॥ ౨౧॥

కం॥ తనతోనురాదుతనతను। వెనయఁగమృతిదానివారలేవత్తురయో।
మనుజుఁడువివేకియైనన్। దనతోడనవచ్చుధర్మధనమెకొనునిలన్॥ ౨౨॥

ఆ-వె॥ అంచునెంచిచేసియస్త్రిసన్యాసంబు। గాలిఁగదలనిదివెవోలెఁగడలు।
లేనికడలివలెనుబూనికనాఁకటి। కోర్చినిశ్చలుఁడయియుండెమునిగ॥ ౨౩।

సీ॥ అప్పుడప్పగిదినందావ్యాధుచేవిడువంబడినదియిజ్జీవసతికరిగి।
మొదలేఁడితోఁగూడికృకృత్యమైదానితోనడ్డెయీనినదానితోను।
బిల్లలదానితోఁబెల్కురనిట్లనెవ్యాధునిఁదత్కుటుంబంబుఁబ్రోవఁ।
బోయెదసత్యంబుపొసఁగనిందుండుఁడుపులియెలుకలబారిఁబొరయకుండఁ।
గడఁకమిమ్ముమీపిల్లలఁగాచుకొనుఁడు। సంతతినిస్వర్గమబ్బెడుసమకొనమిని।
నరకమగుఁగానఁగూనలనరయుఁడనఁగ। లేఁడులవిమూఁడుగోడునవాడెనిట్లు॥ ౨౪॥

ఉ॥ మేమునువత్తుమయ్యెడకుమేకొనినారముకామెవత్తుమం।
బామృగహంతమ్రోలశపథావళులన్మ్రొగిఁబల్కియుల్కునన్।
రామనసొప్పకున్ననిటరాదెయొకానెకనాఁటికేనిఁజా।
వీమృషఁజేసిసంయమనినేటికిఁజేటెనయంగమాకిఁకన్॥ ౨౫॥

కం॥ ఆసమయంబునమేమటఁ। జేసినసమయంబుఁదీర్పఁజేరెదమీల్గన్।
వాసిగస్వర్గముఁజెందుదు। మాసహగమనోత్సవంబునదిగదతగెడున్॥ ౨౬॥

తే-గీ॥ భర్తయుండిననుఖములఁబడయవచ్చు। భార్యకతఁడుమృతుండైనఁబరఁగుసాగు।
మానముప్వెత్తుగాఁగల్గుమరణబాధ। మనినవైధవ్యదుఃఖమానవరతము॥ ౨౭॥

తే-గీ॥ మగనికిల్లాలుచెల్లినమఱియొకరిత। యాలుగావచ్చుమగఁడీల్గనాలికిమఱి।
యొకఁడుమగఁడానెయయ్యెఁబోయువిదయద్ది।విధవయేయపువాఁడుగావిధవమగఁడు॥

సీ॥ పతియుండమృతిఁజెందుసతిసతియతఁడీల్గసహగమనముసేయుసాధ్విసాధ్వి।
వైధవ్యమునుబొందిబహుదుఃఖములడిందిబ్రదికెడియాలునిర్భాగ్యురాలు।
విధవయైవెండియుఁబెండ్లియాడినఁబునర్భువుధర్మపత్నియేబుధవినుతయె।
మిండగాండ్రనుగూడిమెలఁగెడునద్దియిల్లాలెఱడ్డిగఱంకుటాలెకాక।

ధర్మ మెడలంగ నేటికాధర్ము చేత । బాధలఁబడంగ నేమిటికీధరిత్రి।
నిందనొందంగ నేలనినిష్ఠఁబూని । యిందునందఁబతివ్రతయైన యముదము॥ ౪౯॥

కం॥ అనిపనివిపనివియామూ । డును లేఁడులుమృతికినిగుడుడుంబిల్లలతో।
డనుహరిణమనియెఁగాంతలు । మనుఁడీసంతతినిఁబ్రోవమనఁగనరఘమున్॥ ౫౦॥

కం॥ ఒనరును సంతానముఁబ్రో । చినసమితముసుకృత మొనరఁజేయమిదురితం।
బనికాదెదశరథాంగన । లునుగుంతియును త్తరయునలోలతమనిరో॥ ౫౧॥

కం॥ అనియెంతచెప్పిననువిన । కనుగమనమునందెనిశ్చయముగల్గి తనున్।
వెనుకొను లేఁడులతోడం । జనెనాయిట్టియును సత్యసంరక్షణకై॥ ౫౨॥

ఆ-వె॥ అఖిలధనము నేనిఁద్యజియింపఁగానగు । నాలి నేని నాత్మజాలి నేనిఁ।
దనశరీర మేనిఁదగదుత్యజింపఁగ । సత్యమదియ కాదె సర్వహితము॥ ౫౩॥

కం॥ ఆ స్తికులెల్లరుసత్యా । స్నాస్తిపరోధర్మయంచునాడెదరుగదా।
నిస్తులుఁడుబలిత్రిశంకుజుఁ । డాస్తిక్యఫలంబు సత్యమని చూపిరిగా॥ ౫౪॥

మ॥ సకుటుంబంబుగనిట్టియాసరసులోస్నానంబునుం జేసిపా।
యకబిల్వేశ్వరుభక్తిఁగొల్చివలగొంచందుండి వేవేగఁబో।
యికిరాతుంగని కాలనన్ను మొదలన్ హింసింపుమంతంజలిం।
పకయీ లేళ్లనుబిమ్మటన్ శిశువులన్ భక్షింపుమింపొందఁగన్॥ ౫౫॥

తే-గీ॥ వ్యాధులకుభక్ష్యములునున్ము వనమృగమ్ము । లందువలననువాంఛకునఘ మొదవదు।
సత్యపూతులమై మేముస్వర్గమునకుఁ । జనియెదముమముఁజంపుముజంపఁ అనన॥

శా॥ వ్యాధుండిట్లనెఁగృష్ణసారమజగద్వంద్యంబవీవుండుస।
ద్బోధం జేసెదుమాదృశాధములకున్ భూమిందివింగొందునీ।
బోధోత్కర్షముచేత జంతువధ నేఁబోనాడితింబొంకటం।
చేధర్మ క్తినిఁమ్రొక్కెనక్కజమటంచేతెంచె దివ్యధ్వనుల్॥ ౫౭॥

తే-గీ॥ దేవదుందుభులుఘుమ్మలతెఱఁగుఁజూపెఁ । బూలు రాలుటవానలపోలుపుఁజూపె।
విబుధవాహిను లేఖలపెంపుఁజూపె । వ్యోమయానముసత్సభపోల్కిఁజూపె॥ ౫౮॥

సీ॥ ఓమృగవ్యాధనీవామృగవ్యాధునిపగిదిఁబూజ్యుఁడవై త్రిజగములందు।
శివరాత్రినిద్రుంటిశివశివయనియంటి నాలుగుజాలు రే మేలుకొంటి।
బిల్వేశ్వరుని నీవు బిల్వపత్రార్చనఁబ్రీతునిఁజేసితి బెరసితిధృతి।
సత్యవంద్యంబులౌ సన్మృగంబులు రాఁగఁజంపకవిడిచితివింపెలర్పఁ।
గాన శివలోకమున కేగుగౌరవంబు । గలిగెనీకీవిమానంబునలర నెక్కు।
మనుచు సురదూతయొక్కండుహర్షమునను । బలికిమఱిపల్కె మృగముతోఁబరఁగనిట్లు॥

చ॥ మృగవర సత్యసంధ చను మీవు మృగీత్రితయంబుతోడనిం।
పుగశిశురాజితోడనునభోగతిసద్విజమందునుండఁగాఁ।
దగునదినీదు పేరిటను దారకమంచననంతవ్యాధుతో
మృగము విమానమెక్కి చనిమిక్కిలిమక్కువనెక్కొనెనిద్దివిన్॥ ౬౦॥

కం॥ ఈ కాళోపాఖ్యానము । జోకఁజదువవినఁగనగుఁబశుపతికరుణచే।
లోకులకునుశివరాత్రిన్ । శ్రీకాంతారేశుఁబూజసేసినఫలముల్॥ ౯౧॥

ఇది కాళోపాఖ్యానము.

భీమోపాఖ్యానము.

చ॥ గుడమువలెన్మనోహరముగున్విషయంబెదియద్దిచూడఁగాఁ।
గడుకొనిగౌడదేశమనఖ్యాతివహించెనుదానియందునిం।
పడరెడునెక్కప్రోల్మధురయన్నదిపన్నగరాజశాయికిన్।
విడిఁదియనంగఁబొల్చునటవిప్రకులంబమరౌఘవంద్యమై॥ ౧॥

కం॥ విశ్వామరేశ్వరుండన । విశ్వవినుతుఁడందునెక్కద్విజవరుఁడుండున్।
శశ్వన్మహదైశ్వర్యుఁడు । వైశ్వానరతేజుఁడాత్తవాణిజ్యుండున్॥ ౨॥

కం॥ భీమేశ్వరుగుఱిఁచితపం । బామహితుఁడుసేసెనాత్మజార్థముగలిగెన్।
శ్రీమంతుఁడుధీమంతుఁడు । భీముఁడనఁగనెక్కకొడుకుపేర్మినతనికిన్॥ ౩॥

చ॥ చదివెనువేదశాస్త్రములతొ్మవిబుధుల్సభలన్నుతింపఁగాఁ।
బొదలెఁగళాకలాపమునభూపతులెచ్చుగమెచ్చనిచ్చలున్।
విదితుఁడునయ్యెనెయ్యెడలవిద్యనుబోలెనువిత్తమందతం।
డొదవఁగనాలుబిడ్డలమహోత్సవమొందెఁబరాకువీఁకమైన్॥ ౪॥

ఉ॥ వానికినెయ్యుఁడుండుబుధవంద్యుఁడొకండుకుబేరమిత్రుఁడన్।
జ్ఞానియొకానొకప్డతఁడుగాంచఁగఁదాఁగనిభీముఁడోయియ।
న్నానినుఁబెక్కునాళ్లకుఁగనంగలిగెంగుశలంబెనీకునీ।
చానకునెందుఁబోతివనసంతసమెచ్చఁగనాతఁడిట్లనెన్॥ ౫॥

సీ॥ నేఁగంటినూటయెన్మిదిక్షేత్రములనిలశైవవైష్ణవశాక్తసన్నుతముల।
వైష్ణవాష్టస్వయంవ్యక్తస్థలములనుశైవస్వయంవ్యక్తషట్స్థలముల।
నేఁబదిపీఠములెలమినష్టాదశయోగినీపీఠములాగిమునుకొని।
మోక్షదాయకములౌముఖ్యపురములేడుయోగీంద్రవినుతముల్బాగుగాను।
నాకననిక్షేత్రమేలేదుప్రాకటముగ । నామునుంగనితీర్థమునహిమహిరహి।
నావిననిస్థలమహిమమునయనఁగఁదగు । నాపడనిపాటులున్నెయాశ్రీపతిగతి॥ ౬॥

కం॥ భగవదనుగ్రహమునసే । జగమునఁగలతీర్థములకుఁజనినిగమోక్తం।
బుగజరిపికార్యజాతము । మగుడనిటకువచ్చినాఁడమానినితోడన్॥ ౭॥

ఆ-వె॥ ఎన్నిపాట్లుపడ్డనున్నతీర్థములెల్లఁ । గొలిచిరాఁగఁగలిగెఁదెలియఁగలిగెఁ।
దత్త్వమందునందుఁదనరుపెద్దలవల్ల । నిందునందుసుఖములందఁగలిగె॥ ౮॥

కం॥ అనవినియెందెందేయే । ఘనులనుగంటివనియడుగఁగాభీమునికిన్।
జనవునఁగుబేరమిత్రుఁడు । వినిచెనువినవయ్యయార్యవృత్తంబనుచున్॥ ౯॥

కం॥ వృద్ధాచలమున నొకగుణ । వృద్ధుఁడు విద్యాసముద్రుఁ డిద్ధైశ్వర్యుం।
డుద్ధతుఁడు గాక యుండెడు । శుద్ధుఁడ తఁడు నాథశర్మ సుజనహితుండా॥ ౧౦॥

సీ॥ విద్యాకృతాఢ్యుఁడై ద్విజరాజపూజ్యుఁడై వెలసియు నుప్పొంగియలవుఁ గొలుపఁ।
డార్యావతంసుఁడై యఖిలకలాఢ్యుఁడై యలరియు శివపద మెలమి నెడలఁ।
దురుతరతేజుఁడై పరభయంకరుఁడయి పరఁగియు శాంతస్వభావసహితుఁ।
డత్యున్నతుండయి యమరాశ్రయుండయి యుండియు గుణివినమ్రుండగుఁగనఁ।
గాన నేవాని కెదశ్రీశుక్రమశయన । సదనము గదగు శిఖరుద్రపదనుతముగ।
బ్రహ్మశిరము గసంచరద్రత్నసాను । వుగనుదనువతఁడన్న నెప్పగు మణియన॥ ౧౧॥

మ॥ విబుధుల్విగ్రహరూపులై తదుదితప్రీతిన్నుతింగాంతురా।
విబుధుల్సత్కృతిరూపులై తదుదితప్రీతిన్నుతింగాంతురా।
విబుధుండాతఁడె కాఁడె భూవిబుధుఁడన్విఖ్యాతి యొండెక్కువా।
విబుధుండాతఁడె కాఁడె నాథపదమే పేరయ్యెఁదద్యోగమా॥ ౧౨॥

పృథ్వి॥ సరస్వతికరాబ్జశ - స్తమవుపుస్తమశ్వానన।
స్ఫురత్కరసుపుస్తకం - బుమజీదయీణామూర్తిస।
త్కరాస్తకృతిగ్రంథము - ల్గలవులోకమందెన్నియ।
న్నిరాజి లెదువానిస - న్నిధిని నెన్నఁజెన్నాఁగదా॥ ౧౩॥

ఆ-వె॥ వానితోడ మైత్రివర్ధిల్లెనా కొగి । వృద్ధిచంద్రికయన వింతగలిగెఁ।
బగలు రేయి నాకపరఁగెడు వాఁడన్నఁ । గందు లేక వెలుఁగుఁగడుఁబుడమిని॥ ౧౪॥

ఉ॥ నావుదు భీముఁడెంతయు మనంబున నచ్చెరువంది మెచ్చుచు।
న్నే విని నాఁడ మున్నెయతనిన్బహుభంగులఁజూడ వేఁడెదన్।
నీవు నువత్తువేనిఁగడు నెమ్మిని వెల్వడి తీర్థయాత్రకై।
యావరవృత్తుఁగాంతమనె నాతఁడు నొప్పఁగనప్వడొప్పగన్॥ ౧౫॥

మ॥ మనకున్నాఁగల పైకమంతయును నేమంబొప్ప రావయ్యెదా।
నిని సర్వంబును దెత్తు నిత్తజీన పూన్కింజాగు నేయంగ రా।
దని కైకొల్గొని శంఙ్రివల్లఁబయనంబై మిత్రుతోఁదీర్థయా।
త్రనెనర్చెం బితృలబ్ధలుబ్ధతనుడిందం దానముల్ధర్మముల్॥ ౧౬॥

మ॥ ధన మొందందగు నెందునందెచ నెడుం దాఁబోయి వాణిజ్యముం।
బొనరించున్మజితీర్థయాత్రకు ఫలంబుం గంటినం చెంచుభీ।
మన సూచీముఖహస్తుఁడర్థులకు నమ్మంజూపు నా నెచ్చెలిం।
గనుఁడీతండుకు పేరమిత్రుఁడనుచుం గాంతీంపవారాతనిన్॥ ౧౭॥

ఆ-వె॥ తీర్థయాత్రనిట్లు తెలిఁగొప్పఁగావించి । గ్రంథసంగ్రహాశ గలిగియరిగె।
భీముఁడనుఁగుతోడ వృద్ధాచలమునకుఁ । బన్తుపడ్డవులిగఁబారణకన॥ ౧౮

ఉత్సాహ॥ ఆకుబేరమిత్రుఁడనఘుఁ - డైననాథశర్మకున్
శ్రీకుఁడైనభీమునకును - జేసెఁజెల్మి నేర్మిచే
జోకమీఱ వెజ్జునకును - జొప్పడంగరోగికిం
బ్రాకటముగమైత్రిఁజెలువు - ప్రౌఢుఁడీతఁడ ననన్॥ ౧౯॥

ఉ॥ భీముఁడు నాథశర్మకనెఁ బెద్దన నీవని యెంతు నిన్ను నే
వేమఱు విన్నవాఁడఁగడు విశ్రుతనాముఁడ వీవు వాదసం
గ్రామమునందు సింహమని కంద్రరులందఱు నీదు సంగతి
న్నే మహిమంబుఁగాంచుటకె నిక్కము గానిట కేగుదెంచితిన్॥ ౨౦॥

మ॥ ననుఁగైకొమ్మని మ్రొక్కనక్కపటి నిన్నమ్మె న్మది న్నాథశ
ర్మ నెఱిన్ మ్రొక్కిడియ ల్లెయాతమని యెన్ మైత్రిం బొనర్చెంబొరిం
గని తద్గ్రంథధనంబు భీముఁడతికాంక్షం బొందియాపాథభూ
తిని బోలెం బచరించె బాహ్యమగు మైత్రిన్మించి నానాఁటికిన్॥ ౨౧॥

ఉ॥ అంతట నాథశర్ముఁడు చిదంబరయాత్రకు నేగ నెంచి తా
నెంతయు నమ్మికందన సుహృద్వరు చేతికి గ్రంథకోశముం
దంతికి వెల్లపండువ లెదాఁపఁగ నప్పనఁ జేసె వాఁడుని
శ్చింతగ గ్రంథరత్నములఁ జేకొనెఁ జేఁపలఁ గొంగభంగిగన్॥ ౨౨॥

ఆ-వె॥ నాథశర్మ యాత్ర నల్పాప్పఁగావించి । వచ్చి గ్రంథకోశవరము నడిగె
నప్పగించె భీముఁడా నాథశర్మయొ । యరయఁడయ్యె భీముఁడరయఁడయ్యె॥ ౨౩॥

మ॥ తన దేశంబున కేగె భీముఁడు గృహీతగ్రంథరత్నుండునై
తన రారంగను నాథశర్మ పిదపం దా గ్రంథకోశంబునం
గనఁగా సత్కృతులెన్నియో దొరకమిం గట్టల్కఁ దద్గ్రంథచో
రుని ద్రోహిన్ శపియించె మూకునిఁగ సత్క్రోధంబు సామాన్యమే॥ ౨౪॥

కం॥ కనవినఁగలిగిన గుఱిపొరిఁ । దనరఁగ విలుకాని ములికి దాఁకు నుదప్పన్
గనవిన నలవడకున్నను । జనుని మనఃక్షోభ మరుల సమయించు నహా॥ ౨౫॥

కం॥ భీముఁడు కృతిరత్నంబుల । బూమెను గైకొని జయంబుఁ బొందితి ననుకొం
చేమోపితతోఁ బలుకుచుఁ । డామూగగనయ్యె నద్భుతంబుగ నంతన్॥ ౨౬॥

ఆ-వె॥ తండ్రికొడుకుఁ జూచి తగఁబల్క వేమని । మాఱుపల్కలేమి మదినిఁగుంది
నాయనాయి దేమిరాయంచు విలపించెఁ । జేరిరప్పుడెల్లవారరిదిగ॥ ౨౭॥

ఆ-వె॥ వ్యాధిభేదమనుచు వైద్యుండు నెప్పెను । ముట్టెదయ్యమనుచు భూతవైద్యుఁ
డానుగాము దోసమనుచు జ్యోతిషికుండు । పాపఫలమటంచు బ్రాహ్మణుండు॥ ౨౮॥

మ॥ జనకుండందఱు నెప్పినట్లొనరిచెన్ శాంతిక్రియల్పాదివే
ల్చిన హోమంబులుగాఁ గనయ్యె నవియోలింగాంచి యూహించి బు
ద్ధినిఁ దన్మూకతమూలముక్ యది సుహృద్వ్యాపద్వైరికింఫల
మ్మని యాభీముఁగు బేరమిత్రుఁడవుడొయ్యం గొంచుఁ జోయెందగన్॥ ౨౯॥

మ॥ చని నెమ్మిం గని నాథశర్మను జగత్సంస్తుత్య చారిత్రునిన్।
జనవంద్యాకరుణింపుమంచును నమస్కారంబుఁ గావించి భీ।
ముని మ్రొక్కించిన నాతఁ డిట్లనె నఘమ్ముం జేయఁగా నేల క్రొ।
వ్వనఁ దద్దుష్ఫలమంద నేల వగనెవ్వన్నవ్వఁగా నందఱున్॥ ౩౦॥

తే-గీ॥ మేలు నేసిన మేలగుఁ జాలఁగీడు । నేయఁగీడగుఁ గీడేల నేయవలయు
మేలె చేయంగ రాదాకో పోలఁ జూడ । బుద్ధియే మేలుగీళ్లకు మూలమగును॥ ౩౧॥

కం॥ అని రోమశుఁ డని యెడు నెక । మునివరునకు మ్రొక్కి భీము మ్రొక్కించి తగం।
గను విన్నవించె మునియం । తనయుపదేశించెఁ బంచదశిభీమునికిన్॥ ౩౨॥

సీ॥ శ్రీకాళహస్తిలోఁ జెలఁగు జ్ఞానప్రసూనాంబంబరాశక్తి నాశ్రయించెఁ।
గాంచీపురంబునం గ్రాలు కామాక్షినిఁ బశ్యంతి నత్యంతభక్తిఁ గాంచెఁ।
పిమ్మట నిమ్మగం బిల్వవనంబునఁ దను మధ్యమన్సాంఖ్యదను భజించె।
నందె యక్షరమూర్తియాతను మధ్యను మీనాక్షి వైఖరిఁ బూనియెంచె।
భీముఁడు యథావిధిగఁ దపోవిలసితుఁడయి । తనరఁ గావించె జపహోమతర్పణములఁ।
బూనియొనరించె బ్రాహ్మణభోజనంబు। ధ్యానపూజలఁ దనుమధ్యఁ దనివిఁ గొలిచె॥ ౩౩॥

సీ॥ కెందమ్మిఁ బొందమ్ము లందమ్ము గంగ్లైన నఁదమ్మి గద్దియన డుగుల డర।
మంకెన పూఁదోఁటఁ బొంక మాత్రాలి సంజ ప్రొద్దునాఁ గెంజీరఁ బొనరఁ గనెడ।
లక్కారముల సరియరిది పాత్తము పల్కుఁ జెల్వనల్వాయనంగఁ జేతులఁదగ।
నిక్కడ నీకోర్కి యెసలారు నీకింక జంకు వల్దను నాఁగ నింకఁ గేలు।
గవయు నెసఁగఁ గరత నాలరవణములును। బొందిఁ బొందుటఁ జెలువొందఁ బోలమోముఁ।
గ్రొన్నెలని వాళియనసిగఁ జెన్ను మీఱ । నెట్టయెదుట నుగనుపట్టెఁ గట్టుపట్టి॥ ౩౪॥

ఉత్సాహము॥ కాంచి భీముఁ డంతఁ గనుల - కఱవు దీఱ నాజగ।
త్ప్రాంచితన్నిరస్తమూక - తన్నుతించె నెంతయున్।
సంచుగాఁ గనించు విలుతు - జక్కి తక్కరస్థమై।
మించు నదియనంగ జనులు - మేలు మేలనంగడున్॥ ౩౫॥

సుగంధి॥ బాలురల్ల నిల్లు చెల్ల - వైదుషుల్గనంగడున్।
బాలయంచుఁ బేరు గాంచి - భద్రమూర్తివై శివం।
చోలిఁ గొందఱింద్రుగాక - యల్లమందు నెంతు నో।
బాలతావకాఖ్యసత్య - భావదంబటంచు నే॥ ౩౬॥

జాగ్రద్వృత్తము॥ అరుణారుణకరుణామయి - హరిణాధిపమధ్యా।
శరణాగతభరణాశణి - శరణాతనుమధ్యా।
శరణమ్మని నెఱనమ్మితిఁ - జరణమ్ముననీదే।
కరుణింపుము కరుణింపుము - కరుణింపుమునన్నున్॥ ౩౭॥

జాగ్రజ్జాతి॥ పరఁగింపకుమాశంగ్రుధఁ - బాశాంకుశపాణీ।
వరమీయవె వెఱఁబావవె - వరదాభయహస్తా।
కరకమలాముక్తైక్షవ - కార్ముకసుమబాణా।
కరుణింపుమినిశ్చలమతి - ఘనధృతిఁదనుమధ్యా॥ ౩౮॥

సీ॥ అంబ గాయత్రివీపగుదు వేదవతివిహంసవాహనవమ్మ ప్రాహ్ణసంధ్య।
మాతసావిత్రివమ్మా ధర్మవతివినీవశ్వద్వృషభవుమధ్యాహ్నసంధ్య।
యమ సరస్వతివినీవాగిసత్యవతివమ్మ యహివైరియాన సాయాహ్నసంధ్య।
యోంకృతి బిల్వాంబ యోసిని శ్వేశి పరాశక్తివీవర్ధరాత్రసంధ్య।
యయ్యునెక్కుర్తుక వెశోణహరిణకృష్ణ । చిత్రవర్ణములనులలిఁ జెలఁగెదువిధి।
విధువిధుకరీటవినుతయో విశ్వజనని । ప్రకృతినతినీకుఁదనుమధ్యభక్తిసాధ్య॥ ౩౯

కం॥ భారతివివిద్యలిడ శ్రిత। వారములకుసిరులొసంగభార్గవి పరిసం।
హారము నేయంగాళివి । గౌరితనుమధ్యమమముఁగావవె మాతా॥ ౪౦॥

ఆ-వె॥ నీదుకప్పఁగొప్పనీవు కాళికవని । నీవువాణివనుచునీదువాణి।
శ్రీవినీ వెయంచు శ్రీమాతనీనామ । మౌర తెలుపుఁ బ్రోవవమ్మ మమ్ము॥ ౪౧॥

కం॥ తనుమధ్యా తనుమధ్య । న్నినుఁగనుఁగొన నేరకెందొనెమ కెదరుజనుల్।
గనఁబురుషార్థచతుష్టయ । మొనరుంగదనీదు పేరెయొగిస్మరియింపన్॥ ౪౨॥

కం॥ తనుపదము తత్సందోంథన । మనుఁ బ్రత్యాహారమున ననునమధ్యపదం।
బునటుశివో గౌరీడ్యో । యనినినుసాంఖ్యాంబనెంతునమతనుమధ్యా॥ ౪౩॥

తే-గీ॥ దేవిబహుపదవయ్యునునీవుద్విపద । వవుటఁదలఁచెదనిందందునందఁగలుగు।
ఫలములెల్లనుద్వత్పదద్వంద్వసేవఁ । బడయవచ్చునటంచునుభక్తిఁగొలుతు॥ ౪౪॥

క॥ అనిబహుభంగులవినుతిం। పనుదనుమధ్యాంబభీముఁబరమప్రీతిన్।
గనివత్సా వేఁడుమువర । మనసతఁడిటువిన్నవించెనతిహర్షమునన్॥ ౪౫॥

తే-గీ॥ ఆశ్వయుజపూర్ణిమన్నాకుహర్షమిడితి । కానసీతిథినీవాపగనుమునింగి।
నిన్నుఁగొలిచిననాకభవిన్నవారి । కిడవె తనుమధ్యవాగ్భూతినిష్టసిద్ధి॥ ౪౬॥

తోటక॥ అని వేఁడుడునట్లగు-నంచువరం। బునొసంగిశివార్చన-ముఖ్యముగా।
నొనరింపుము మేలని-యోమనశ్రీ । తనుమధ్యతటిత్తనఁ-దామటిఁగెన్॥ ౪౭॥

·ఓష్ఠ్య కందము.

భీమాభీమాభామా । భామాభూమావిభూవిభవభావభవా।
వామావామాభ్యామా । వామాంభోభవభవావిభావభవవిభా॥ ౪౮॥

నిరోష్ఠ్య కందము.

శ్రీకర శ్రీకరజాతా । శ్రీకంఠా శ్రీశ శేఖరీకృతచంద్రా।
లోకాలోకకృదీక్షణ । నీకిదె నతినన్ను నేలు నెనరొనరంగన్॥ ౪౯॥

ఓష్ఠ్య నిరోష్ఠ్య సంకర కందము.

విధివిధువునుమస్తమునీ । పదమునువీక్షింపఁడుమఱిపరవీక్ష్య మొకో।
బుధవంద్యమదిస్మరింపుడు । విధుమౌళిఫలములొసఁగవేబిల్వేశా॥ ౫౦॥

అచలజిహ్వ కందము.

వామావామాంగమహాం । గామాహావిభుహయామహామహిమాయో।
భీమాయమకామభయ । వ్యామోహాపహవిభావహాగేయాఖ్యా॥ ౫౧॥

అస్పర్శ కందము.

స్వాయశోంశుసారసార్యా । శ్రయయంహోహరహారావిషసహాశివశివా।
శయసురసింహాశైలా । శ్రయయరయవెస్వీయ వెసవృషహయాశ్రీశా॥ ౫౨॥

మాలిని॥ అనుచుననతఁడెంతో - యాస్థతో బిల్వనాథున్।
ఘనముగనుతియించె - న్మానుగంగొల్చెనట్లే।
వినుతముగవరంబుం - బిల్వనాథుండొసంగెం।
బొనరుఁగదశివార్చన్ - భుక్తియున్ముక్తినిచ్చున్॥ ౫౩॥

కం॥ భీమోపాఖ్యానంబిది । నేమంబునఁజదివినను వినినను జనులకున్।
గామితఫలసిద్ధియగున్ । శ్రీమద్బిల్వేశకరుణసిద్ధముగాఁగన్॥ ౫౪॥

ఇది, భీమోపాఖ్యానము.

మత్తోపాఖ్యానము.

ఉ॥ శ్రీవిభుసంభవోర్మికరశీలితకంకణకంకణాంచిత।
శ్రీవిభవాభిరామశశిశేఖరమౌళిసుధాకరాకృతిన్।
భూవనితాధృతాంచితమనోహరమౌక్తికహారమధ్యహీ।
రావళియోజనొక్కనదిరాజిలుఁగౌశికినాఁగబాగుగన్॥

శా॥ తత్తీరంబునఁబ్రోలొకండు పొలుచుంధర్మప్రజాభిఖ్యమం। ౧॥
దాత్తక్షత్త్ర్యతివీర్యవిత్తహలమానాస్యప్రవేష్టోరుపా।
చాత్తోత్పత్తిమహాజనౌఘమదిసత్యాచారనిత్యేడితం।
బుత్తంసాయితమెల్లవీడులకునంచూరీకృతంబైతగున్॥

మ॥ కలఁడింద్వంకమనంగఁదత్కులజుఁడొక్కండన్వయోపాత్తభూ। ౨॥
జ్వలుఁడుచ్ఛృంఖలశృంగుఁడిష్టమహిషీసంగుండునీలాద్రినాఁ।
గలితాకారగుణుండు దానపరభృంగత్యక్తుఁడాఢ్యుండస।
మ్మిళితార్యుండుయిమధ్వజాత్మజుఁడహామృత్యుంజయాఖ్యుండటన్॥

చ॥ అకటయతండురాజయిమహామునిరత్నము రైక్యునిన్నిజా। ౩॥
ప్రకటకులానువర్ణనమువానిగసత్కృతిఁజెప్పఁగోరియ।
ట్లకుటిలవృత్తినాతఁడుమహామహిమప్రచయింపనింపుమై।
సుకృతులుమెచ్చఁగైకొనియుసొంపుగఁదన్పఁదలంపఁడాతనిన్॥ ౪॥

కం॥ మఱిరైక్యమునియతనికి । త్తఱిఁదిండిం బెట్టుమంచుఁదలవాకిటఁబెం|
పఱనిల్వనరయ కాఁదార । కొఱగామిగఁగుడిచిపగటఁగూర్కెం గోర్కెన్॥ ౫॥

తే-గీ॥ ఆఁకటను డస్సియున్నని యాతఁడు గడు । వేఁడ నెవరును లోనికి వెఱచి రరుగ,
నంతఁ దెంపరి యొకఁడాప్తుఁడధిపు లేపి । భూపరైక్యుఁడు వచ్చెఁదన్నుపమనెఁదనర॥ ౬॥

ఆ-వె॥ మండిపడుచు నిదురమానుటనాఁకఁడు । దండనంబు నీకుఁదగదు నెవ్వఁ|
డెట్టులైన నేమి యేగుమంచని పంచెఁ । జెడుగునకు హితంబుఁ జెప్పనగునె॥ ౭॥

సీ॥ ప్రభులు కృతఘ్నులు పాపుల విశ్వాసులను చితజ్ఞులటంచు ననిరి కొంద|
ఱిభ్యులు ధనమత్తులెంతయు లుబ్ధులహంకారతనులంచు ననిరి కొంద|
ఱాఢ్యులు శుష్కప్రియాలాపులును శూన్యహస్తుల సుదురంచు ననిరి కొంద|
ఱధిపులు సంపన్మదాంధత్వబధిరత్వఘనవంచకులటంచు ననిరి కొంద|
ఱనిరి కొందఱు పరివృఢులాత్మకార్య । ధుర్యులర్థిమరీచికలార్యనింద్యు|
లంచు నొకకొందఱిటువంటి యఘుఁలఁదలఁప । నఘము గునటంచు హరహర యనిరి మఱియు॥

సీ॥ కడుపు నించుకొనఁగుక్కలు లేవెతమ పొట్టఁ దామునించుకొనంగ ధనులు ధనులె|
గూళ్లఁగట్టుకొన వెకోరియాగిజిగాఁడులిండ్లుగట్టుకొనంగ నినులు నినులె|
యెనుముల నెక్క వేయే త్రింత లెందును వాహనముల నెక్కఁ బ్రభులు ప్రభులె|
సొమ్ములఁ దాల్పరేయియ్యిమ్ముగాలం జెలుతొడవులఁ దొడుగంగ దొరలు దొరలె|
స్వాశ్రితులకన్న మిడఁగల్గునధిపులధిపు । లాప్తులకు మనుకులనిడు నాఢ్యులాఢ్యు|
లిష్టులకు వాహనములిడు నిభ్యులిభ్యు । లెలమిఁగవులకు ధనమిడు నృపులు నృపులు॥ ౯॥

సీ॥ కఱవునఁ బ్రజలను గాపాడఁడేనానె రాజు సూడఁగ నుదరాజె కాక|
పని పెట్టితగినట్టుఫలమిడండేనానె మానవపతి గొడ్డుమ్రానె కాక|
తుచ్ఛుఁడు దొరకీర్తిదొరయు నేకుక్కసింహంబొనెగ్రామసింహంబె కాక|
మోసమున న్యాసి మొననె నేనియు నరపతి నక్కయె శివాఖ్యఁబడయుఁగాక|
యడుగకున్న నెఱిఁగి యఖిలజనులకిష్ట । సిద్ధి నేయువాఁడె క్షితిపతి దన|
కిష్టసిద్ధి నేసి యెలమి నన్నము వేఁడు । మునిఁగనమిన్న పుండె పుండె కాక॥ ౧౦॥

సీ॥ అన్నార్థి వాకిటనున్న వానిని మానియాపోశనముఁ గొంటయగును మద్య|
పానంబు భోజనమాను గోమాంసభక్షణము నిద్రించుట చావుగాదె|
కాలవశంబున ఘనులర్థులై రాఁగ వారిఁ దన్పగవద్దభక్తియుక్తి|
నొప్పరికింప వేళోకయెడ కేగి వారొందరే సంతృప్తి యోగ్యతాప్తిఁ|
బూజ్యపూజ నొనర్పమిఁ బొసఁగు నయశ । మర్థహైన్యంబు నాధర్మహాని మఖి|
మవుల నరకంబు జన్మాంతరానుభావ్య । మానఘ ఫలంబనుచు జనులాడిరంత॥ ౧౧॥

కం॥ అప్పడు మునియప్పబువుం । జెప్పఁ డెదియు మత్తుఁడనుచుఁ జింతించిచనెన్|
గొప్పతనంబిట్టిదియని । చెప్ప జనులు విసముమ్రింగు శివుఁడితఁడనఁగన్॥ ౧౨॥

కం॥ చనిననుమిన్నకయమ్ముని । మనమున నణపంగఁ బడ్డ మన్యువు నృపు పా|
లను బడెఁ బిరంగి గుండన । ఘనులమనసు గందఁజెడరె కట్టడులెందున్॥ ౧౩॥

కం॥ ఎట్లది వెలికిబ్బెనెజను । లిట్లనిరీతఁడున్న వుండెయెన్న నరుండే।
యెట్లరమునినేచేమత్తుం । డట్లనమత్తాఖ్యయతనికయ్యెసతముగన్॥
కం॥ ఈనృపతిమృత్యుహరుఁడే । పూనెనుమృత్యుంజయాఖ్యముగుదతనముగా। ౧౪॥
తానెయమధ్వజజుండఁట । మానుగమహిషీపతియఁటమఱియనవలెనే॥
కం॥ అనిపలుపురుపలువితముల । ననలోకులాకాకులాయననగులోకోక్తిం। ౧౫॥
దనహానిలోకనిందయు । ననునానుడిఁదలఁచివగచెనతఁడంతంతన్॥
కం॥ దుర్వాసుఁడుశాపమిడను । పర్వేశునిరాజ్యలక్ష్మి వారిధిఁబడెరై। ౧౬॥
క్కౌర్వాంతంక్రోధానల । ముర్వీపతిరాజ్యవార్ధి నుడికించెనహా॥
తే-గీ॥ వానలేబరమయ్యెనుబలిసెనెండ । పొలముమడితోఁటబీళ్లయ్యెజలముద్రావ। ౧౭॥
సొదవదయ్యెనులేదయ్యెనోదనంబు । క్షామదేవతయే మొసాక్షాత్కరించె॥
మ॥ జనులెల్లంజెలరేఁగితన్నుఁదెగడన్ సైరింపలేకాత్మనా। ౧౮॥
యనయెంతేనియువంతతోనపయశోయద్యస్తికింమృత్యునా।
యనుసూక్తిన్ స్మరియించిదక్షిణముఖుండై పోయెసంత్యక్తస।
ద్వనితానందనబంధుమిత్రజనుఁడై భ్రష్టుండుగష్టుండునై॥
సీ॥ పంచకూటాచలప్రాభవంబునఁదోఁచుఁబ్రాసాదమంత్రంబుపయిపయిఁగనఁ। ౧౯॥
దల్లక్ష్మ్యపంచవక్త్రిస్వచ్ఛచక్షుశ్శివస్వదృగ్లింగాప్తిఁబ్రణవమొనరు।
నవదళంబైయఖండంబైనయొకబిల్వమునశివసాయుజ్యముక్తియొదవుఁ।
దుమ్మిపూవొకఁడిడద్రోణపుష్పంబుగానలరుననంతలింగార్చనముగ।
నెందుఁజూరనెట్టిఁడేనియునెనయుమోక్ష । మట్టిదక్షిణకైలాసమందుఁబొందు।
గానుశ్రీకాళహస్తీశుజ్ఞానశక్తిఁ । గొలిచియాతండుసర్వాఘకోటిఁగూల్చె॥
కం॥ తనపేరనెక్కతీర్థం । బునెక్కలింగంబునిలిపెభువనాంచితమున్। ౨౦॥
ఘనుఁడామృత్యుంజయరా । జనువాందఁగనందఱందునభినందింపన్॥
ఉ॥ అందునసంతండొకానొకనిశాంతమునందనమండపంబునం। ౨౧॥
గుందుచుఁగూర్కఁగోర్కెనెడఁగూర్పఁగనేర్పుననిందుమౌళియిం।
పొందమృకండుజుండనఁగనుండికలన్విలపించెదేలరై।
క్ష్యందిలకింపుబిల్వవనినుండునతండనిపల్కెఁబల్కినన్॥
మ॥ మఱునాఁడేపయనంబునేసియతఁడామార్గంబునన్మేలుచే। ౨౨॥
కుఱిగాయత్రియెశేషశైలమనుచుంగుస్తంబులేడాస్ఫటల్।
చిఱుకొండల్గవ్యాహృతుల్ప్రణవమేశ్రీవేంకటేశుండటం।
చెఱిఁగెండానెఱిఁగెన్మహాఘధగిలాభృత్తిద్దెయుంచెంచుచున్॥
మాలిని॥ కనుఁగొనెఘటికాద్రిన్ - గల్మషధ్వాంతకాద్రిన్। ౨౩॥
ఘనునటనరసింహున్ - జ్ఞానిరత్నైకరంహున్।
బ్రణవపదుననంతున్ - రాజయోగప్రశాంతున్।
మునిహనుమదుపాస్యున్ - భుక్తిముక్తిప్రదాస్యున్॥
౨౪॥

పృథ్వి॥ కనుంగొనెఁగుఱంగటంబిదపఁ - గంజశైలంబునా।
ఘనుండువలఁగొంచుదానినటఁ - గాంచెనీవానదిన్।
మునింగెఁదనుమధ్యమాంబకును - మ్రొక్కెఁ శ్రీకాంతునం।
తనెంచెఁదనుమధ్యఁదల్లినిని - దండ్రిబిల్వేశ్వరున్॥ ౨౫॥

శా॥ ఆతండక్కడనక్కడన్వెదకుచాహాచూచెనాచెంతగొ।
రీతీర్థోత్తమతీరధాత్రినొకచోశ్రీశాఖిక్రిందంజగ।
త్పూతంబౌనొకపర్ణశాలమునిశార్దూలున్మృగత్వక్స్థితున్।
భూతిప్రాంచితునగ్నికల్పునొకరుద్రాక్షమాలాధరున్॥ ౨౬॥

ఉ॥ చూచిభయంబుభక్తియునుజొప్పడనీతఁడెశైక్యుఁడంచెదం।
దోఁచుటస్వప్నదృష్టమునిధూర్జటివాక్యముదోడుసూపనా।
లోచనఁజేసినెమ్మనములోననిజమ్మనినిశ్చయించిన।
త్యాచరణంబొనర్చెనృపుఁడమ్మునికాతఁడొసంగెదీవెనల్॥ ౨౭॥

కం॥ మీరెవరనిమునియడుగుడు । ధీరతనృపుఁడిట్లుపలికెదివ్యమునీంద్రా।
ఘోరాఘదూషితుఁడమీ । కారుణ్యముచేతసుకృతిగాఁగలవాఁడన్॥ ౨౮॥

సీ॥ పండితంమన్యతబహుసాధువులమదిఁగుందించిసద్గతిఁజెందనయితిఁ।
బత్నినిఁగికురించిపరవనితలఁగూడిపాపమార్జించితిఁబలువితములఁ।
బ్రజసుఖదుఃఖముల్పరికింపకొప్పఱనొప్పించికైకొంటిఁగప్పములను।
జెప్పినమాటనుదప్పితినేఁగృతఘ్నుఁడనైతిఁగుడిచితిఁగొనకతిథిని।
దాఁపనేటికిఁగౌశికిదరినిధర్మ । ప్రజమునేలినయాయమధ్వజసుతుండ।
నన్ననంద్రుమృత్యుంజయుండనిమహాప । రాధినీశరణార్థినీబోధఁబ్రోవు॥ ౨౯॥

కం॥ నగురోరధికమ్మనుచు । న్నిగమమ్ములువలుకుకతననినుగురువుగనే।
నుగణించితిశరణంటి । న్దగుఁగదశరణార్థిరక్షణముడుపుమఘమున్॥ ౩౦॥

కం॥ అనిసాష్టాంగనమస్క్రియ । యొనరఁగలేవకయయున్నయుర్వీపలిన।
మ్మునిపతిన్నపలేలెమ్మని । చనవునఁగూర్చుండఁబెట్టిచననిట్టులనెన్॥ ౩౧॥

శా॥ నీప్రేరించుటఁగారచించితినిమున్నీవంశచారిత్రముం।
గాపాడంగలవాఁడవయ్యునసుదత్తామంబునంజూడవై।
తాపాపంబునఁగాటకంబునసునొయ్యంబాసినిన్బెంచెఁబెం।
వేపేదంగనులేవడింగుడిచితీవెంతేనకీర్తిన్నృపా॥ ౩౨॥

ఉ॥ నీవుననుంగనుంగొనమినేనుగడుంగడుమేలుఁజెందితిం।
దేవుఁడుగాళహస్తిపతినెమ్మిఘనమ్ముగనన్నుఁగ్రొన్నెల।
న్గావెలయించెనక్కఱవునన్గననాతఁడెరాజమౌళిగా।
యీవడిఁబ్రోచునిక్కడనుశ్రీశ్వరుఁడొక్కఁడెకాఁడెయెక్కడన్॥ ౩౩॥

కం॥ చచ్చువఱకున్నఁబెండ్లిం । జెచ్చెరఁజేసెదననుక్రియఁజేవదలితివి।
వెచ్చఁగఁబాడఁగనేనో । మెచ్చితిసరియన్నయట్లుమెలఁగితెఱుఁగవే॥ ౩౪॥

కం॥ కానైననిడకసత్కృతి । వానిగఁగైకొనెననినినుఁబలికెదరజ్ఞుల్।
మోసమెయాశాపాశము । నోసరిలఁగఁజేసెనిజ్ఞానమొసఁగితిసుఖమున్॥ ౩౫॥

కం॥ చేసితిశ్రీబిల్వేశ్వర । భాసురచరితంబుసర్వపాపహరంబున్।
దాసాభీష్టదమునదే । యీసురుచిరకృతిమణిగనుహితమనిడియనెన్॥ ౩౬॥

కం॥ శ్రీరామాయణమునకుం । గారణముగిరాతునెడనుగలిగినశాపం।
బారీతినీచరిత్రము । కారణమీబిల్వనాథఘనకృతికయ్యెన్॥ ౩౭॥

కం॥ ప్రేరకుఁడవుకారయితవు । నారయననుమోదకుఁడవునాత్మాన్వయస।
చ్చారిత్రమునకునెట్లు । ట్లోరాజాయీకృతికయియొప్పెదుసుకృతీ॥ ౩౮॥

కం॥ నాలేవడినీవెననితి । పోలఁగబిల్వేశుకృతినిఁబోసఁగెడుయశమున్।
శ్రీలెసఁగఁగొనకనాకే । చాలనెసఁగితెవ్వరీడుసాధుతనీకున్॥ ౩౯॥

కం॥ మృత్యువగునాశయదియెదు । రత్యయమద్దాని గెలువనలవఱిచితహా।
మృత్యుంజయత్వదాతవు । మృత్యుంజయరాజనఁగనుమెఱసెదవధిపా॥ ౪౦॥

కం॥ నీపాపంబుసమస్తము । నీపేదఱికమునఁదీఱెనెగడినసడిచే।
భూపర్యటనంబుననను । తాపంబునస్వేష్టదేవతాగురుభక్తిన్॥ ౪౧॥

మ॥ నరనాథామునునీదువంశచరితన్నాచేతఁజేయించితి।
విరవందంగనుబిల్వనాథకృతికయ్యెంబంటకెర్వట్లుత।
ద్వరపుణ్యంబునబిల్వనాథునినిగొల్వంజాలితీవుండునే।
దురితంబుల్దవ్వదభిఖ్యనెన్నఁదొలఁగుందోడ్తోడమృత్యుంజయా॥ ౪౨॥

తే-గీ॥ నీవుదోషరహితుఁడవుగావుననెమ । హార్హదక్షిణకైలాసమందుస్వాఖ్య।
నెగడఁదీర్ఘలింగంబులనెలకొలిపితి । వరుగుదెంచితిమునిరూపహరునియాజ్ఞ॥ ౪౩।

పంచచామరము॥ అపేతలజ్జతన్నిజాఘ - మంతదెల్పితందుచే।
నృపానశించెనద్దియెల్ల - నెమ్మినమ్మిమిమ్మగం
దపంబొనర్పుమిందిఁకన్ను - దంబుఁగందువెంతయుం।
గృపాళువైనబిల్వనాథుఁ - గీర్తనీయుఁగొల్వఁగన్॥ ౪౪॥

సుగంధి॥ చేయుస్నానముంద్వమేహి - సింధువందునేనిట।
న్గేయగౌరితీర్థమందు - నేనిబిల్వనాథునిన్।
ధ్యేయుశ్రీపతిన్భజింపు - మీవుబిల్వనాయికన్।
శ్రీయుతుండవౌదువిద్ధి - సిద్ధమంచునెంచుమా॥ ౪౫॥

ఉ॥ కాశికనేకవల్లినిఁదగంగభజింపుములక్ష్మలేగెడున్।
మాళినుధాంశరేఖఁదనుమధ్యనుగొల్వములక్ష్మలబ్బెడున్।
వైశముబిల్వనాథుశివుభక్తినుతింపుముముక్తిగల్గెడున్।
గాలగళున్స్తుతించినజగంబునదుర్లభమెద్దియయ్యెడున్॥ ౪౬॥

కం॥ రక్షకముబిల్వనాథా । ష్టాక్షరమంత్రంబుశ్రీదమగుతనుమధ్యా।
ష్టాక్షరిఁగొనుమనిరైక్వం । డాక్షణమునఁజెప్పెనతనికానాదముగాన్॥ ౪౭॥

ఇం-వ॥ ఆదిత్యవర్ణేయను-నట్టిమంత్రం । బాదివ్యమానీంద్రుఁడు-హర్షమొందం।
గాఁదేటతెల్లంబుగఁ-గాంచఁజెప్పెన్ । శ్రీదంబగున్నీకిది-సిద్ధమంచున్॥ ౪౮॥

ఉ-వ॥ అతండురైక్వోక్తము-నాచరించెం । గృతజ్ఞుఁడైకాంచెను-గృత్తికాప్తిన్।
నుతంబునారాకని-నున్నపుంగ। ల్పితాంగుబిల్వేశ్వర-లింగమందున్॥ ౪౯॥

సీ॥ కంటిమంటయొకింతయంటుటఁగరఁగెనాఁగడలివెన్నసగంబుగ్రాలఁజాల।
జడలనునెఱమంటలడరఁబొల్పొంగెనావేలుపుజక్కురజాలువార।
గడిమినిఁబజనెల్లఁగాపాడఁగల్గినగుబుతునావిసమెంతొయఱుతఁదనర।
సోబనంబులప్రోవునాఁబొల్చుగట్టురాపట్టియెడమతొడపయినిబరఁగ।
సత్తిదాపలికేల్దండహత్తఁదనదు । బత్తులనుజంకవలదనవలపలికయి।
జింకముమ్మొనవాల్పయిచేతులఁజన । గిత్తరౌతయిబిల్వేశుఁడత్తఱిఁదగె॥ ౫౦॥

కం॥ కనుఁగొనికరమరుదందుచుఁ । గనిపరమానందమొందఘనభయభక్తుల్।
మునుకొనిచాఁగిలఁబడిలే । చినిలిచిసాంజలిశిరుఁడయిచేసెన్వినుతిన్॥ ౫౧॥

కం॥ శివపంచాక్షరినీపే । రవునక్షరసంఖ్యలెనయనైదుఁబదొటన్।
దవనైదుపదిగనిన్నిం । తువెలయబిల్వేశప్రణవనుతిఁగనెదాదిన్॥ ౫౨॥

ప్రాసాదాస్య బిల్వేశ్వరస్తుతి.

ఇం-వ॥ ఓంకారరూపాయమ - హోదయాయ।
హ్రీంకారవంద్యాయమ - హేశ్వరాయ।
పంకాటవీదాహక - పావకాయ।
ప్రాంకేఽత్రబిల్వేశన - మోఽస్త్వనాయ॥ ౫౩॥

ఉ-వ॥ నమోఽస్తుతేఽజాయఘ - నాయకర్త్రే।
రమేశరూపాయవ - రాయభర్త్రే।
ఉమేశ్వరాయేశమ - హోగ్రహర్త్రే।
నమత్సుబిల్వేశ్వర - నామధర్త్రే॥ ౫౪॥

ఉ-వ॥ మహాత్మనేతేఽస్తున - మశ్శివాయ।
మహామతేతేఽస్తున - మశ్శివాయ।
మహీధ్రజేశాయన - మశ్శివాయ।
మహేశబిల్వేశన - మశ్శివాయ॥ ౫౫॥

ఉ-వ॥ శివాయదేవాయశ - శిప్రభాయ।
శివాంకమూర్తేశశి - శేఖరాయ।
శివంకరాయాశ్రిత - శేవధేఽస్త్వం।
శివేశబిల్వేశదృ - శేనమస్తే॥ ౫౬॥

ఇం-వ॥ వామార్ధజానేంగశి - వస్తులాయ।
వామీకృతాబ్జేక్షణ - వల్లభాయ।
ధీమాయబిల్వేశ్వర - విశ్రుతాయ।
స్వామిన్నమస్తేఽస్తుశి - వంకరాయ॥ ౫౭॥

ఉ-వ॥ యమాంతకాయత్రిపు - రాంతకాయ।
సుమాస్త్రహంత్రేఽంధక - సూదనాయ।
నమోఽస్తుబిల్వేశ్వర - నామధేయ।
నమోఽస్తుమృత్యుంజయ - నామగేయ॥ ౫౮॥

కం॥ అనిపొగడంబిల్వేశుఁడు । గనియింద్రోపేంద్రవజ్రకలత్రప్రాసా।
దనుతిగ్రహియించిమించుగ । ననుగ్రహించియిటులనియెనాభూపతికిన్ ౫౯॥

కం॥ నీనుతినీకుఁదగినది । యీనిరుపమవస్తువనుచునిచ్చెగురుతరం।
బైనెగడురత్నలింగముఁ । దాననతఁడురత్నసానుధరమనఁదనరెన్॥ ౬౦॥

కం॥ నాగాయుతబలుఁజేసెన్ । భోగివిభూషణుఁడువానిభోగిన్ యోగిన్।
గాఁగన్సార్థకనామునిఁ । గాగొనకొనిమఱియువరముఁగాంక్షింపుమనెన్॥ ౬౧॥

కం॥ అననతఁడీతిథినుత్సవ । మొనరుతఁగననీదువినుతియనుమత్కథయున్।
వినఁజదువనిష్టసిద్ధులు । జనులకుఁగలుగవలెనంచుసంప్రార్థించెన్॥ ౬౨॥

కం॥ పతియుఁదథాస్తనియంత । ర్హితుఁడందేకాఁగరాజుహితమతిరైక్యన్।
నుతియించితనిపిచనెగుణ । తతివెలయఁగస్వపవమేలెధన్యుండయ్యెన్॥ ౬౩॥

పృథ్వి॥ కృతఘ్నతయదోషము - లైడయుమత్తమృత్యుంజయ।
క్షితీశచరితంబునం - జెడియెడిన్ స్మయాజ్ఞానముల్।
కృతజ్ఞతయుసద్గురు - ప్రియముశ్రేయముంగల్గునీ।
కృతిన్వినఁబఠించినన్ - శ్రితులకబ్బునిష్టార్థముల్॥ ౬౪॥

అమృతవాహిని॥ ఈమత్తనృపచారిత్రం । బేమర్త్యుండేనెఱింగినన్।
శ్రీమత్ప్రాసాదమంత్రాప్త । శ్రీమంతుండౌనిజంబుగన్॥ ౬౫॥

ఇది, మత్తోపాఖ్యానము.

శూరోపాఖ్యానము.

ఉ॥ ఇందుకులంబునందుజనియించుటసోద్విజరాజయయ్యెఁబా।
నిక్రందగునీతఁడేయనుచునిర్జరులెన్నఁగఁదన్నుసన్నుతిం।
పందనరారుగాధిజుఁడుబ్రహ్మమునిత్వముఁగోరిబ్రహ్మమున్।
డెందమునందునిల్పిపొగడెంగడుఁజేసెఁదపంబువానిగన్॥ ౧॥

చ॥ తడవుగబమ్మయమ్మునికిదర్శనమిచ్చియనెన్మహోద్యమం।
బెడలకొనర్చితీవిదివహించుటదుర్లభమానునైననెు।

క్రొఁడుపము గల్గు విస్మయమును గాంచెఁ జతుర్థకులుం డొకండు నా।
కొడుకగు నట్టి భాగ్యమును గొబ్బున నారదుఁ డాతఁడౌఁజుమీ॥ ౨॥

శా॥ శ్రీపర్ణాఖ్యనదీతటంబునఁ దగున్ శ్రీపుర్యభిఖ్యంబు ప్రో।
లాపూర్వార్యమునందు నెప్పుడను మధ్యాదేవి శ్రీపర్ణ నా।
శ్రీపర్ణేశుఁడు బిల్వనాథుఁ డనఁగా శ్రీకంఠుఁడా ప్రాశికిం।
బాపంబుల్దొలఁగించి పుణ్యఫలముల్ ప్రాపింపఁ జేయుం దయన్॥ ౩॥

మ॥ కొలువన్వచ్చిరి గొందఱంచితులు యోగుల్ భిక్షులచ్చోటికిన్।
దొలుకన్భక్తిరసంబు వచ్చె నది చాతుర్మాస్యము ద్దోడనే।
చలుపన్సేవను వారికందు ననసత్సాంగత్యమే యింపుగం।
గలుగం గోరెడుఁ గాదె సజ్జనుఁడు వేడ్కం బ్రాణిప్రాణంబనన్॥ ౪॥

కం॥ దానేరుండొకరుండా । భూసురసన్యాసులను నపుడు సేవించెన్।
వానిగను దదుచ్ఛిష్టము । నాసక్తింగుడుచుచుండెనా వ్రతమగుడున్॥ ౫॥

కం॥ ఆ పారికాంక్షులు శివ । శ్రీపాదంబులకు మ్రొక్కి నెలవొందిధరి।
త్రీపర్యటనము సేయఁగ । వేపోవుచు వానిఁ జీరి ప్రియ మెనయంగన్॥ ౬॥

కం॥ తనుమధ్యాబిల్వేశుల । ననువొందఁగ నాశ్రయింపుమమలాత్ముఁడవై।
వినుతములౌ తన్నామము । లనయము స్మరియింపు మిష్టలాభములబ్బున్॥ ౭॥

కం॥ అనిచన వారలు వాఁడున్ । ఘనభక్తిభజించు శివులఁ గావించుఁ బ్రద।
క్షిణములను గోవెలకు మఱి। యొనరించు న్నతులు పెక్కులొక్కుమ్మడిగాన్॥ ౮॥

సీ॥ కాశికాతీర్థప్రకాండంబున మునుంగుఁ జేయుస్నానము నివాసింధువందు।
నవగాహనమొనర్చు నల్లగౌరీసరస్తల్లజంబున బూదిఁ జాలఁ దాల్చు।
బిల్వదళంబుల వివిధపుష్పంబులఁ దెచ్చి దేవళమునకిచ్చు మెచ్చ।
నగ్రహారికులకు నాశ్రితుఁడై యెట్టొ పొట్టపోసికొనెడుఁ బ్రోచుఁ దల్లిఁ।
దలఁచుఁ దనుమధ్యలని యెల్లతలిరుబోండ్ల । నెంచు బిల్వేశులని మది నెల్ల మగలఁ।
దత్పదాంకుల సేవించుఁ దత్పరుఁడయి । శివశివయటంచు వచియించు స్మృతి యెసంగ॥

సీ॥ చనునిత్యము ప్రదోషసమయమందు నా గుడికిఁ దాఁ గట్టి నకుసుమబిల్వ।
హారంబులను గొనియర్పించు బిల్వేశునత్తనుమధ్యను నధికభక్తి।
సేవించునందు దీపావళి దర్శించి లెక్కించి తత్త్వంబు లీలనెఱిఁగి।
చొక్కుఁ బ్రాసాదంబు స్ఫురియించిన నుదానుబంచాక్షరి నెపూని పల్కుఁ దనదు।
శూద్రజన్మంబునకు రోయుఁ జొప్పడంగఁ । గోరు బ్రాహ్మ్యంబు బిల్వేశుఁ గూడ వేఁడు।
వాఁడు శివకీర్తనంబులఁ బాడునాడు । సాత్త్వికాంకవిశిష్టుఁడై సన్నుతుఁడగు॥ ౧౦॥

కం॥ ఘనసంగీతజ్ఞుండనఁ । దనుమధ్యాబిల్వనాథతనయుండనవాఁ।
డొనరెం గానరసము నిడు । టను నారదుఁడనఁబడెను బుడమిఁ గడు ఘనతన్॥ ౧౧॥

కం॥ తనుమధ్యాబిల్వేశుల । వినుతిగలుగుకృతులు గాక వేఱొవియుఁ బా।
డను గడఁగడు వేవేలి । చ్చిన నుత్సవకాలమునకుఁ జేరెడు నటుకున్॥ ౧౨॥

కం॥ ఇచ్చినవారిగవిడిముడి । వచ్చినయాచకులకెల్లభాగ్యమటంచున్।
విచ్చలవిడిసత్రములకు । వెచ్చించున్స్వార్జితముగువిత్తమునెల్లన్॥ ౧౩॥

ఆ-వె॥ ఎప్పుడేదివచ్చునప్పుడేయదియీశ్వ । రార్పణంబునేయునాసఁగోనఁడు।
దాఁపస్వాపతేయమీపుట్టువేచాలు । నంచునతఁడుదెలివియతిశయిల్ల॥ ౧౪॥

ఆ-వె॥ దానశూరుఁడగుటఁదానుశూరుండను । పేరువడసెవాఁడు పెంపెసంగ।
శూరుఁడగుటనోటుజోటిందలంపఁడు । స్వప్నమందునేనభవుభజించు॥ ౧౫॥

ఆ-వె॥ ఆటవెలఁదిపద్యమైననువిననొల్లఁ । డాటవెలఁదినాతఁడాసఁగోనునె।
పెండ్లిచేసికొనుముప్రియమవుననునాకుఁ । బెండ్లిలేకయుంటప్రియమనియెడు॥ ౧౬॥

చ॥ జననిమృతింగనంగ్రియలఁజల్పియనల్పముగాఁగనీఁగినా।
ఘనుఁడితఁడేయటంచుజనకాండముమెండుగమెచ్చనచ్చటం।
దనువుదొఱంగిసత్యమునఁదార్కొనినన్నమదాత్మజుండుగ।
న్గననముసెందెవాఁడెచుమినారదుఁడయ్యెనువింటెగాధిజా॥ ౧౭॥

ఉ॥ నారదుఁడుంబురావతరణంబునహాసనఁజేసెశ్రీవనిం।
జేరిభజించెశ్రీశివులశ్రీనిజతత్త్వముఁగాంచిమించెన।
ట్లేరహిఁగాంచఁదాత్త్వికులకెల్లనుదారిగశ్రీఫలాపగన్।
నారదతీర్థముంచెనటస్నానముసేసిసనబ్బెడున్సిరుల్॥ ౧౮॥

కం॥ నారమననీరమగుమఱి । సారంబగుజ్ఞానమానుజ్ఞానామృతమున్।
వారకొసఁగునదియగుట । న్నారదతీర్థమగునద్దినాదప్రదమున్॥ ౧౯॥

శా॥ తత్క్షేత్రంబుమహత్త్వమింతయనుచుందర్కింపఁగాశక్యమే।
సత్క్షేమంకరమద్దియందుఁదపముంజల్పంగబ్రహ్మర్షితన్।
హృత్క్షేత్రంబునుబొందెదీవనిచనెన్సృష్టిప్రభుండంతభా।
స్వత్క్షాత్రుండటకేగికొల్చెశివువిశ్వామిత్రుఁడాత్మజ్ఞుఁడై॥ ౨౦॥

సీ॥ ఇంద్రతీర్థంబననెసఁగునీవానదినా । గ్నేయతీర్థమానట్టికనెము।
నంచఁబిందోచితయామ్యతీర్థంబునఁదగునదీప్వాయసంగతహ్రదమునఁ।
ఋణ్యజనసుతీర్థమునగుతాండవనాథతెప్పకేళాకూళినెప్పవరుణ।
తీర్థంబుకాళికాతీర్థంబునాఁడగుచెఱువునవాయవ్యసిద్ధతీర్థ।
మనఁజనెడివల్లిమలమీఁదిదొననుశ్రీద । తీర్థముగుహరిచెలమనుదివ్యకంజ।
శైలశంకరచంద్రాబసరసునందు । గౌరివాపినిమునుఁగునగ్గాధిజుండు॥ ౨౧॥

సీ॥ స్కాందతీర్థమునుండిచనెదుసనత్కుమారునితీర్థమునకొకరుఁడటనుండి।
తాండవనాథతీర్థమునకునందుండిహరితీర్థమునకునునచటనుండి।
తెల్పునల్పులునదుల్దెఱఁగొప్పఁగూడెడుసంగమతీర్థముసంగతికట।
నుండిగౌరీతీర్థకాండంబులందాడిబిల్వేశుఁబ్రణవాత్ముఁబేర్మిఁగొలిచి।
వ్యాహృతిద్యోతకములగునట్టిబిల్వ । వృక్షములకునొనర్చిప్రదక్షిణములు।
భక్తిఁదనుమధ్యగాయత్రిఁబ్రస్తుతించి । చేరుగుహాగిరికమ్మునిసింహమొగిని॥ ౨౨॥

సీ॥ స్కందునారాధించియందువల్ల నెఱింగియల్ల విశ్వామిత్రుఁడనుదినమును।
గాయత్రిజపియించుఁ గంజశైలంబున సావిత్రిభజియించు సరసిజాక్షు।
సరసున నెసఁగి సరస్వతిని సేవించునుదనుమధ్య సన్నిధిఁ దామనమున।
బిల్వనాథునిఁ గొల్చు విశ్వేశ్వరుని బ్రాహ్మణారాధ్యు బ్రాహ్మణ్యమంపఁగోరి।
పరఁగుఁ బ్రాసాదము త్రిపత్ర బైల్వమనుచుఁ। గంజశైలమకారంబుగాను విష్ణు।
పాదము నుకారముగను బిల్వపతి సన్ని। ధిని మకారంబుగా నెంచి మునిభజించు॥ ౨౩॥

ఉ॥ అందుఁ దపంబొనర్చె నుమహామహుఁడా మునిరాజు గాధిరా।
ణ్ణందనుఁ డంత బిల్వవననాథుఁడు శ్రీతనుమధ్యతోడ వే।
డ్కందగ వచ్చి బ్రాహ్మ్యమభికాంక్షితమిచ్చి మహర్షిసప్తకం।
బందు నెకండుగా నునిచె నాతని నాయకరత్నమానసన్॥ ౨౪॥

తే-గీ॥ ఇద్ది శూరునుపాఖ్యానమెలమిఁ దెలుపు। యత్నమే ఫలసాధనమారయంగ।
వినతులకుఁ గాదె ముంగిటి పెట్టుచెట్టు। బిల్వనాథుని భజనము విశ్వనుతము॥ ౨౫॥

ఇది, శూరోపాఖ్యానము.

నంద్యుపాఖ్యానము.

మ॥ ఉమపుత్రున్ స్మరజన్మనగ్నిభవు గంగోద్భూతుని న్దివ్యునిన్।
సమరుద్దేహశివాత్మజున్ విబుధరాట్సైన్యేశు షడ్వక్త్రునిన్।
గొమరుండంచు సనత్కుమారుఁడట ప్రొక్కన్ వేయ కేపోయె సం। ౧॥
యమియాతండొగి విస్మరించె సకలామ్నాయార్థముల్ వింతగన్॥

ఉ॥ ఇమ్ముగ బమ్మతో ననియె నేటికొ నేఁటికి నెల్ల విద్యలం।
గ్రమ్మనఁ గోలుపోయితిని గారణమే మల సోమకాసురుం।
డమ్మహి వెండియుం బొడమె నా యపరాధము నాది యేదియే। ౨॥
నమ్ముల కంబొనర్చెదు నెకోయన నాచతురాస్యుఁడిట్లనెన్॥

పంచచామరము॥ అమేయశక్తియుక్తు నిన్న - హోమహుంగుహుంగురుం।
గుమారునిం గుమారుఁడంచుఁ - గోరి ప్రొక్కకుక్కనన్।
సమాగతుండవై తివీవు - జ్ఞానము న్నెనీకున। ౩॥
య్యుమాత్మజుం భజింపుమన్న - యుక్తమంచునప్పుడే॥

సుగంధి॥ ఆసనత్కుమారుఁ డాస్థ - నల్ల బిల్వకంబునన్।
వాసిమీఱఁ గాంచెఁ దొల్త - భక్తియుక్తిసక్తిగా।
రీసరోవరంబు పొంత - శ్రీదు బిల్వనాథుగా। ౪॥
రీసతీమణిం భజించి - శ్రీఫలాంబనింబుగన్॥

మ॥ కనెనుల్లాసముతోడ వల్లిమలలో స్కందున్ మహేశాననం।
దనునిం బొందుగ వందనంబొనరిచెం దాసావనోల్లాసత।

ప్పను నాదెన్నకుప్రోవుమీవడినినీ పుణ్యంబు నాభాగ్యమా।
నననాస్వామి సనత్కుమారవినుకంజాద్రిన్నివుంగొల్వనాన్॥ ౫॥

శిఖరిణి॥ అహంకారంబోనానహివితతిచే - నాశ్రితమునై।
మహావ్యాళాభీలంబయిచదలుఁజిం - పన్నైఅయున।
మ్మహీభృత్తుంగంజాహ్వాయమునుగనె - న్మానియతఁడ।
నహమ్మన్నర్థంబేతెలుపుఁగదకం - జాఖ్యయెపుడున్॥ ౬॥

శా॥ అక్కాండంగవినెక్కొనెంగొలనిలోఁద్రవ్యావస్తులన్మగ్నైదున్।
స్రుక్కుండక్కడనున్నలింగచయమున్స్వంపొందఁబూజించునిం।
పెక్కుంబిల్వదళంబులంబలువిడింబెక్కేఁడులయ్యున్ఫలం।
బొక్కింతేనతఁడొందఁడయ్యెఫలమయ్యోదైవలభ్యంబెకా॥ ౭॥

మందాక్రాంత॥ పొందన్లేకెంపునుపగపునే - పొందుటంజేసిరోసెన్।
మందోత్సాహుండయియతఁడట - న్మానెఁజేయందపంబున్।
మందాక్రాంతంబనఁగఁదీనదా - మానసంబొప్పనష్టా।
నందంబొందన్నుభశకునము - ల్నల్వమీఱన్స్ఫురించెన్॥ ౮॥

తే-గీ॥ అంతనాబ్రహ్మపుత్రకుఁడాత్మఁదలఁప। నందికేశ్వరుఁడరుదెంచివందితుఁడయి।
యెఱిఁగిసర్వంబునతనికిహితమొనర్ప। నెంచిహేరంబప్రభువృత్తమిటుపఠించె॥ ౯॥

ప్రభువృత్తము.

మునువిధిగొలిచెను - బొసఁగన్సృజనం - బునెనర్పఁగన - ప్పరముల్గెలువం।
గనుహరుఁడునుహరి - గడలింగపిసం - ఘముగట్టఁగనా - క్రతుభుగ్గనుజుల్।
పనివడిజలనిధి - బలిమిందరువన్ - భజియించిరియ - ప్పరముంగణనా।
ఘునిఁగొలిచినసిరి - దొరయున్విడువం - దొడరుంబెడదల్ - ధ్రువమానరయన్॥ ౧౦॥

తే-గీ॥ గణమనన్హాల్ప్రితతిమఱిగాంచఁబతియ। సంగనచ్ఛ్రికరంబుగణపతియనఁగ।
నక్షరాత్మకమాబ్రహ్మమవుఁబ్రణవము। వాణిపతిలక్ష్మిపతియుమపతియునగును॥

కం॥ పరుఁడుగణపతియయనియెడు। నిరువదియొకరూపులతనివిభవక్త్రింబో।
వెరపునభద్రాస్యుండనుఁ। బరికింపఁగనతనిశుండప్రణవముఖుఁడనున్॥ ౧౨॥

కం॥ శ్రీగణముబిల్వకుటతతి। శ్రీగణపతిబిల్వపతియెసిద్ధంబైనన్।
శ్రీగణపతిఁగొలిచియెమఱి। శ్రీగణపతిజనకుశివునిసేవింపవలెన్॥ ౧౩॥

కం॥ సోముఁడుహంసుండగ్నియు। నామహితుగణపతిసుఱకయందిరిక్షయమున్।
మాహాత్మ్యహితమునిందన్। శ్రీమించిరిపిదపనతనిప్రీతినెటులనన్॥ ౧౪॥

చంద్ర శాప మోచనము.

సీ॥ అత్రిమునీశ్వరనేత్రంబువలననుద్భవించెబ్రహ్మాంశభవుఁడనంగ।
గురునిగురుంజేసెగానకానితాఁగళానిధియనువిఖ్యాతినెగడియెందు।

దక్షుఁడశ్విన్యాదితనయలఁదనకీయఁదారాపతిఖ్యాతిఁదనరఁదాల్చె।
రాజసూయమహాధ్వరంబొనర్చెను నాది రాజనఁబ్రఖ్యాతి రాజిలెలమి।
రాజవంశంబునకు మూలమైజగముల । నయ్యెద్విజరాజెవండు వాఁడమృతకరుఁడు।
గణపతినిఁగాంచినవ్వితత్కారణమున । మతిచెడఁగరోహిణీతరసతులనెడసె॥ ౧౫॥

సీ॥ అశ్వినిఁజేనంటఁడరయఁడుభరణినిఁగృత్తికఁదలఁపఁడుచిత్తమునను।
మృగశిరఁగవియఁడుప్రీతిఁజూడండార్ద్రవిడిచెఁబునర్వసువీడెఁబుష్య।
నాశ్లేషకేనియునాశ్లేషమొసఁగండుమఖసుఖింపింపఁడుమానెఁబుబ్బ।
నత్తఁడుత్తరహస్తఁజిత్తస్వాతివిశాఖరంజింపఁడయ్యనూరాధజ్యేష్ఠ।
మూలనేలఁడుఱఁడుపూర్వోత్తరాషాఢ । లనెడఁబానెశ్రవణమునుధనిష్ఠ।
శతభిషక్పూర్వాభాద్రజతనెన్నఁడారేవ । తినిఁదొఱంగెరోహిణినెనసిశశి॥ ౧౬॥

శా॥ అంతందక్షుఁడురోహిణీతరలచేనాలించిలాలించిము।
న్నెంతేనీతినుపన్యసించియునుమున్నెట్లట్లయుండన్నిశా।
కాంతున్వేండియుఁగోపగించియునుజక్కంగామిశాపంబిడెం।
బంతంబేయఱువుందెవుల్గలిగెడుంబద్మారినీకంచొగిన్॥ ౧౭॥

ఉ॥ అంతనిశాకరుండతనియంఘ్రియుగంబునవ్రాలినైఁవుశా।
పాంతమనుగ్రహింపుమనియక్కఱమిక్కిలివేఁడనీవునీ।
కాంతలనందఱన్సమముగందనియించినశాపముక్తియా।
వంతఁదొఱంగుమంచనిపెఁబన్నగనల్లునిమామప్రేముడిన్॥ ౧౮॥

చ॥ పదపడిశాపభీతిఁదనభామినులందఱఁదుల్యభావమిం।
పొదవఁగఁగూడఁజొఁగెశశియొక్కదినంబునకొక్కరిక్కఁగన్।
మదిమొకయించుకేనియునుమానదురోహిణియందువానికిన్।
వదలదురాజయక్ష్మయనువానినిడయ్యఁగఁజేయునెయ్యనన్॥ ౧౯॥

కం॥ నలుగుడువడివడిసడలఁగ । నెలయఱువుందెవులుచేతనెంజెలివడుచుం।
దలఁచెనుదనచెడుఁజెయువుఱఁ । దలఁచుఁగదాచెనఁటివనటఁదనదుండగముల్॥

ఆ-వె॥ అంతఁగొంతవడికినతఁడుస్మరించెము । న్నమరులకునుదనకునాహవంబు।
పొసఁగనసురగురునిపొందుఘటించిరె । ల్పొసఁగినట్టినల్వయొక్కపట్టి ౨౧॥

కం॥ వచ్చినసురమునిఁగనుఁగొని । చెచ్చెరనెదురేగిపూజసేసివినీతిం।
దెచ్చియుచితాసనంబిడి । యచ్చుగనాత్మార్తిఁదెలుపనతఁడిట్లనియెన్॥ ౨౨॥

కరిబృంహిత వృత్తము.

కామమురిగనుగ్రోధమదిస్పృణి - గాఁగఁగరములఁగ్రాలఁగా।
నాముగురియఁగఁజెక్కిళులనొక - హస్తమునబలుమచ్చరం।
బైమెఱయఁబెఱచేతఁగుడుముగ - నైతనరఁగనుమోహము।
ద్దామకృపణతకొమ్ముగనుజను - దైవతముగణనాథుఁడా॥ ౨౩॥

కం॥ ఏనుఁగుతలయునుగుఱుచగు । మానిసిమేన్పెద్దబొజ్జమరనొకపదముం।
గైనిడుకొనితొండంబునఁ । బూనెదునక్కొక్కరాతుఁబొడఁగనినగఁగన్॥ ౨౪॥

మ॥ కుపితుండైయతఁడిచ్చెశాపమునునీకుంబోయెనెక్కింతయ।
ట్లిపుడీరూపుననిన్నునేచునకటాఁయీవింతనేనాతనిన్।
గృపవుట్టంగనుగొల్వుబిల్వవనిలోఁగ్రీడించుచున్నాఁడువాఁ।
నిపితన్మాతభజింపుమంతటనుబూనిక్కన్మేలగున్నీకనన్॥ ౨౫॥

కం॥ వినివిధితనయునినారదు । వినయంబునమ్రొక్కివిధుఁడువీడ్కొల్పితపం।
బొనరించెబిల్వవిపినం । బునశ్రీగణనాధునగ్రపూజ్యుంబొగడెన్॥ ౨౬॥

గణనాధ వృత్తము.

దక్కితివిమూలా - ధారపరమాత్మా । నిక్కముగనీవే - నేతవరయంగాఁ।
జక్కఁగనునాకు - న్నంతసమునీవే । మ్రొక్కెదనునీకు - న్స్కందుగణనాథా॥ ౨౭॥

కం॥ పూనుటనాలుగుచేతుల । జానుగఁబాశాంకుశరదసన్మోదకముల్।
దానమొనర్పన్భక్తుల । కూనితివైదవకయియనియనునేనెంతున్॥ ౨౮॥

ఆ-వె॥ తప్పులెన్నకేలుదానుండనీవాఁడ । మొట్టికాయలొప్పమ్రొక్కువాఁడ।
దానమాన్యవరదదాసరిపత్వదం । డంబుతోడసరియనందగుఁగద॥ ౨౯॥

కం॥ అనివినుతించినగణపతి । దనకన్నుగనెంచెమౌళిధరియించెనుధాం।
శశినక్షయుఁగాఁగనుద । జ్జననియుజనకుండునుతనిజప్రియమెనయన్॥ ౩౦॥

సీ॥ ఆదులునలువురికలరంగముద్దిడుఁజతురాననుండనఁజతురతదగఁ।
జననుకారాదులకునుమాపురకునఖక్షతములనిడుఁద్రివిక్రముఁడనఁదమి।
మాదులౌముగ్గురికాలింగనమొసంగుబిల్వేశుఁడనఁగనుబింకమడర।
నింకహాలాదులనెల్లఁబెల్లలరించువ్యంజనంబులస్వరమదుకునట్లు।
తారకావళితారకావళిగనొప్ప । రాజురాజిల్లనాయకరత్నమగుచు।
వారుస్వాధీనభర్తృకలైరతండు । దక్షిణుండయ్యెనెసఁగెమేల్దంపతులకు॥ ౩౧॥

కం॥ ఆవిషధిజుఁడమృతమయుం । డైవెలసెనుసోముఁడనఁగనాప్తోదుండై।
శ్రీవనమునశ్రీగణపతి । సేవించిననిష్టసిద్ధిఁజెందుటయరుదే॥ ౩౨॥

చంద్రశ్రీవృత్తము.

క్షపాధీశుండయ్యెన్క్షయయుతుఁడు-గాఁగాంచినవ్వాన్।
ద్విపాస్యుందచ్ఛాపంబునఁదపము - బిల్వాటవింజే।
సిపుణ్యుండయ్యెంబెల్లుగనువిల - సిల్లెందగంద।
తత్కృపంజంద్రశ్రీయీకథయిడుస - తీభర్తృయుక్తిన్॥ ౩౩॥

సూర్యప్రతాపశమనము.

మ॥ ఉరుతాపంబునకోర్వలేకయినునాలాప్పంగనిర్మించియొ।
క్కరితన్ఛాయనుఛాయనాఁబరఁగుఁగ్రాల్గంటిందగంబల్కెనో।

గరితా నావలెనుండు నాపతికడంగా పాడు మీబిడ్డల।
న్మరలన్నేనరు దెంచు దాఁకనిదియుండన్మేలు గోప్యంబుగాన్॥ ౩౪॥

చ॥ అనుచును సంజ్ఞ భర్తకిను మంతయుఁ దెల్పక పుట్టినింటికిం।
బనివిని తండ్రినింగని యెభర్వ్యుఁడ తండనెఁ గూఁతుఁ జూచినా।
తనయ రొరమ్మ యమ్మ యటఁ ద్వత్పతికిన్సుఖమేశి శూత్కరం।
బున శునునీకు నేమమను పుణ్యయి శేటికి నెంటివచ్చితే॥ ౩౫॥

సీ॥ అనుకూలుఁడై యుండు నమ్మ నీనాయకుఁ డటుగాక దక్షిణుఁడా నెశరుఁడు।
ధృష్టుఁడై యుండునే తేజోఽధికుండాట నైఁప లేవాకొ యైన శాంతమూర్తి।
సరకు గొనక యుండె జ్ఞానఖండి తానాయికవయి తద్ఘనత్వమునకు।
భంగంబుగా రసభంగంబు నేసితే యాతఁడేని స్నొల్లఁ డయ్యె నెకొ।
యెక్కరణి నైన నతనికి నెఱుకపడక । యుండవచ్చితివని యెంతు గండఁడతఁడు।
తెలినె నేనిని స్నొంటిగఁ దెఱఁగఱఁగఁగ । నం పు నేవచ్చు టెఱిఁగిన హాని గాదె॥ ౩౬॥

మానిని॥ భర్తయె దైవము భార్యకు నారయ - వానియనుజ్ఞ నెవాము కెటన్।
వర్తిలుటొప్పను వాఁడెటులున్నను - వానిని వీడుట భద్రముగా।
డార్తియవుం జెడదాయిలు వానియ - హాయిలు వానిగయాళిగరా।
ధూర్తవటంచును దోఁచిని నుంబతి - ద్రోచునెయేచునె దూషితగాన్॥ ౩౭॥

ఆ-వె॥ పుట్టినింటఁ బానెమును గొంటకంటెమే । లత్తవారి యింటనంబ లిగొను।
టుత్తమాంగన లకున త్తింటనొత్తిడి । మేలు పుట్టినింటమించు కంటె॥ ౩౮॥

తే-గీ॥ ఎట్టిఁడైన సుభర్తతో నెనయుటొప్పఁ । దదితరులు మేలువారైనఁ గదియఁదగదు।
తండ్రి నేనన్న నేఁ దనతనయు నేని । సాధ్వివృత్తంబు గరము దుష్కరము సూవె॥ ౩౯॥

కం॥ అత్తింటివారు గోడలిఁ । జెత్తగనుదలంతురమ్మ చెనసిన సడిచే।
నత్తనికూఁతుందలఁచుచు । మొత్తుకొనెదరమ్మ పుత్త్రి పుట్టమి మేలో॥ ౪౦॥

తే-గీ॥ పిష్టపేషణ మేటికిఁ బ్రియునిఁ బాసి । రాకకుం గారణంబేమి రామ చెపుము।
యనఁగ నాయన యెఱుఁగ వెయూయి నుగుణ। గణము నెంత నివచియింతుఁ గాంతువంత॥

సీ॥ తేజిచూడఁగరాదు ధీరత నెక్కింలగనుఁ గొన్నఁ గన్నులు పనికి రావు।
ఎంత దవ్వననైనఁ గొంతేని నిల్వ శక్యము గాదు నిల్చినఁ గాలు మేను।
పంతంబు నను జేర భస్మంబు గావించు నెంత నుతించిన నెందు నోరె।
చాఁగిలఁబడ శ్రమజల మోడు నోడికల్గట్టివ ట్టెడుఁబల్కఁ డెట్టులైనఁ।
బట్టెనా వేయి చేతులఁ బట్టినలుపుఁ । బీల్చి పిప్పిగఁ జేనెడు బీరమారఁ।
దఱలకున్న సహస్రపాదములఁ దన్ను । నెట్టులోర్తును నీయల్లుఁ డిట్టులుండు॥ ౪౧॥

సీ॥ శతకోటి శతకోటి జాజ్వల్యమానుఁడా ఘోరసహస్రారకోటి మీటుఁ।
ద్ర్యక్షశూలాయుత లక్షల నిరసించు బ్రహ్మాస్త్రి ఖర్వగర్వమున డంచు।
మండు మెండు గఁగాండ చండ జ్వలజ్జ్వాల నోజ్జ్వల తైక్ష్ణ్యంబు నోకిలించు।
ఫాలాక్ష ఫాలాక్షి పావకజ్వాలలఁ గ్రక్కనీ జామాత ఖరకరుఁడఁట।

యెట్లుచూడవచ్చు నెట్లుచేరఁగవచ్చు । నెట్లుపొందవచ్చు నెట్లుమనఁగ।
వచ్చునాకుఁజాక బ్రదుకుటనరయంగ । వింతయింతకంటె వేఱుగలదె॥ ౪౩॥

తే-గీ॥ విశ్వకర్మాత్మభవనయి వెలయుటనొకొ । యల్లమార్తాండునకు భార్యనగుటనొక్కొ।
మరణవేదన నెల్లప్డుఁబొరయఁదగిన । దాననగుటనొ బ్రదికియున్నాననుచును॥ ౪౪॥

కం॥ కరుణంబుగఁగురరివలెం । గరమేడ్చెదుకూఁతుఁజూచికనికరమొదవం।
బారివిశ్వకర్మతనకే । వెరవునుమదిఁదోఁపకుండివినెవినుపలుకున్॥ ౪౫॥

చ॥ గణపతినేకదంతునినిఘస్మరుఁగాంచిహసించెఁబూషుఁడా।
ఘనదురితంబునన్రదనికాయమువోయెనుదక్షయజ్ఞనా।
శనమునవానికిన్భగునిచక్కనికన్నులుమిన్నులయ్యెన।
య్యినుతనువాతశాతమువహించుతనంతనుశాంతతేజమున్॥ ౪౬॥

సంజ్ఞా వృత్తము.

అనివినియతఁడతి - హర్షముతోఁగూఁ । తునుగనుఁగొనియిదె - తోడనెవత్తున్।
జనుమిరవునకనె - సంజ్ఞయుఛాయం । గనిమయిమఱువనఁ - గంగ్రహియించెన్॥

ఉ॥ తిన్నఁగవిశ్వకర్మయరుదెంచితగంబొడఁగాంచియర్కునిం।
బన్నగనిట్లుపల్కెభగవంతుఁడవీవుజగత్ప్రభుండవి।
ట్లున్ననుజన్నెదుస్సహముయోభవదీయముతేజమించుకే।
చెన్నగువీటిసున్నమనశ్రీకదయాకరలోకబాంధవా॥ ౪౭॥

ఉ॥ నావుడునేయుపాయముననాజిగివేఁడిమివీడిచల్లనా।
నావిధమొప్పఁజెప్పుమనియల్లుఁడువేఁడినమామయిట్లనెన్।
నీవవుదేనియున్మణిగనేర్పుననల్లనసానఁబెట్టెదన్।
నావినిమైకొనెన్రవిజనప్రియకృత్తనుచౌరసజ్జనుల్॥ ౪౮॥

శా॥ శాకద్వీపమునందుఁద్వష్టయొగిభాస్వద్రత్నముంబూనితా।
నాకాశంబనుశాలవత్సరమయంబౌశాణచక్రంబునన్।
జోకన్రాపిడిఁబెట్టెరాలెఁజిద్రుపల్ జ్యోతిర్మయంబుల్లస।
ల్లోకంబుల్పదునైదుషోడశకళాలోక్యుండినుండైతగన్॥ ౫౦॥

కం॥ ఆదిత్యుండునుదనపదు । నైదుకళలగమిసనఁబడునాఱవభాగం।
బూఁదిమిగిలెనిజరుచినిర । జాదివిసర్గముననిరసియవునొఱయనఁగన్॥ ౫౧॥

మ॥ శాణవిఘృష్టరత్నముగఁజక్కఁగజక్కవనెయ్యుఁడయ్యునా।
శాణవిఘృష్టరత్నములసత్ప్రభఁగాంచఁగనైతినంచుసం।
క్షీణధనుండుదాతయనఁజెందెనుగుందనుద్వష్టనిష్ఠనా।
స్థాణునిజ్యేష్ఠపుత్రునిభృశంబుగశ్రీవనిఁగొల్వపొమ్మనెన్॥ ౫౨॥

కం॥ అంతటనుదివాకరుఁడట । దంతివదనుబిల్వనాథతనయాగ్రణిన।
త్యంతసుభక్తిభజించెను । గాంతివిశేషంబుఁగనియెఁగడునుతియించెన్॥ ౫౩॥

సుకాంతి వృత్తము॥ గణేశనా । ప్రణామముం । గనంగదే । మణిస్తుతా॥ ౫౪॥

ప్రభాతవృత్తము.

అనివినుతించిన-నందిమోదమెంతే । ఘనుఁడిభవక్త్రుఁడు-గాంతిమంతుఁగాఁగా।
నినుమనరించిగ్ర-హించెదటీణాక్షిం । గనుశివులట్టులె-కాంచిరట్టిలోకుల్॥ ౫౫॥

భాస్కరవిలసిత వృత్తము.

కాంచెగణపతినలక్ష్యముగాఁగం - గావుననయనుఁడరదుఁడునయ్యెన్।
గాంచెనురవిదితకాయతవీత - ఖ్యాతరుచియునయికనితెలివిన్నే।
వించెనుగనియెనువిశ్రుతశోభ - న్విశ్వవినుతుఁడయివెలసెనుసంజ్ఞా।
పంచశరుఁడనఁగభాసిలెఁగానన్ - భాస్కరవిలసితమిదికథయొప్పన్॥ ౫౬॥

దోదక వృత్తము.

ఈకథవిన్నను - నెంతయుభక్తి । నైకులకెల్లను - నోరథసిద్ధుల్।
చేకుఱుశ్రీవని - సిద్ధిగణేశున్ । శ్రీకరుఁగొల్చిన - శ్రీలభియించున్॥ ౫౭॥

అగ్నిపావనత్వోపాదనము.

చ॥ మదినిఁదలంపకగ్నిగడుమాన్యునిఁగాఁగవినాయకుంజగ।
ద్విదితునివీరభద్రకరవిశ్రుతఖడ్గదితాత్మజిహ్వుఁడై।
పదమఱివెండియుంబడసిభావజబాణవిదీర్ణభావుఁడై।
కదిసెఁబురాణసంయములకాంతలఁగూడఁగవేఁడెవేడుకన్॥ ౫౯॥

సీ॥ చూచుసహస్రాక్షశోభనుగనుమనస్సంగంబుశతధృతిసరణిఁజేయు।
సంకల్పమునుజల్పసంకల్పజాభిఖ్యయస్వప్నతస్వభావమైయెసఁగను।
దనకృశానుపదంబుననెతనకార్శ్యంబుప్రకటంబుగానెందుఁబడయఁడురస।
మన్యులుగంద్రనియణఁగకకీలాకరావళినతివలనంటఁదివురుఁ।
గుమిలిచిటపొటలాడుచుఁగోమలులను । గలఁచెసన్నగిలెనుమఱిగనియెనంత।
మట్లుదశదశలనుబొందుటరయదశక । శ్లాఘ్యుఁడతఁడగుటనెయనియవుడుతోఁచె॥

కం॥ స్వాహాదేవితదాశయ । మూహించెన్నిశ్చయించెనుల్లమునందా।
మోహామువాయఁగనాయన । కీహనుమానుపఁదలంచియెంచెంబుద్ధిన్॥ ౬౦॥

ఆ-వె॥ ప్రోఁదిమీఱునయ్యరుంధతిదక్కంగఁ । జిక్కియున్నఋషులచెల్వలాఱు।
గురివలెంజెలంగఁగొని కామరూపముల్ । స్వాహయాటవెలఁదిచందమొంది॥ ౬౧॥

ఆ-వె॥ అగ్నిరుద్రుఁడనుచునామ్నాయమనుటనో । యంగిరుండునగ్నియగుటనెకొ।
యతనిభార్యశివగనగ్నిజాయయెయాయెఁ । దొలుతవచ్చెమెచ్చిచెలువుఁడలర॥

సీ॥ వీక్షించెవనమాలవేయునాలక్ష్మినానాత్మనాయకునినిహరిగనెంచి।
పలికెనుముత్తెములాలుకంగవాణినాఁబెనిమిటిఁజతురాననునిఁగఁదలఁచి।
కదిసెనుమయిమయిఁగలయనయ్యార్యనాభావించిపతిభూతిభాసితునిఁగ।
భర్తస్వరూపంబుపరఁగుటఁద్రేతగావేదికాకృతిగనువెలసెఁదెలిసి

కేలు మోడ్చి నమనమిట్లు లీలఁ గూడు । దమని సూచించు నాముని దయితనిన్ను।
వలచి వచ్చితి నలరింపు భావజరతి । ననుచుఁ గైదండ గళమునఁ దనరఁ గనిడె॥ ౬౩॥

కం॥ మేమూఱు పురమునీదా । కామము నెఱిఁగితిమి కామె కామినులమునిన్।
గామించితి మేలుముమము । సోమహితావత్తు మొక్కరొక్కరు గాఁగన్॥ ౬౪॥

కం॥ నేమును వచ్చితి నంగిరు । చామను శివయనెదు దానశంకరుఁడవుగ।
మ్మా మున్ను నీవె కోరితి । గాహూనమిదేల యలమె కామినిరానాన్॥ ౬౫॥

ఉ॥ కాముకుఁ డాటనాతఁ డెఱుఁగండు నిజాంగనయంచు మానిరా।
ద్రామలెయంచు నెంచుచవి రాముము గారమియించె రేపవల్।
కామిని గౌఁగిలించుకొనఁ గాంచు నె ధర్మము దర్మమంచు నే।
కామనుఁ డేని శూలి సతి కౌఁగిలిఁ జెందిద శాన్యునెలఁడే॥ ౬౬॥

కం॥ ఈలీల సుఖాంభోనిధి । సోలాడఁగఁ గాలకూటమో యనఁ గలిగెం।
గీలి నినరుంధతితర । లౌలల నలుగూడిరి మునియాండ్రను సడియన్॥ ౬౭॥

పంచచామరము॥ ఎఱింగి యంగిరుండు సర్వ - మెంతయేని సోర్వకిం।
పఱింగ సర్వభక్షకుండ - వయ్యెదంచు నగ్నికో।
ప్పఱింగ శాపమిచ్చెనంత - నాంద్రఁ బానిరాబుషుల్।
దొఱింగఁ డావసిష్ఠుఁ డాలి - దూఱు వొందమిందగన్॥ ౬౮॥

ఆ-వె॥ అగ్ని దేవుఁడఁటు మహర్షి భార్యలఁ గోరి । సర్వభక్షకుఁడుగ శాపమొందె।
నెవఁడులాఁతి నాఁతి నెనయన పేక్షించి । చెడకయుండు రెంటసిద్ధముగను॥ ౬౯॥

శా॥ ఆబింబాధరి యగ్నిభార్య విభుర త్యాపేక్షవాచంయమి।
స్త్రీబింబాకృతులన్వహించి పరిసంప్రీతాత్మునింజేసెఁగా।
కా బేలల్మునిపత్నులందిరి సడింబ్రాణేశ సంత్యక్తలై।
స్త్రీబుద్ధిః ప్రళయంకరీయనుట సిద్ధించెంగదా యీయెడన్॥ ౭౦॥

తే-గీ॥ ఆయరుంధతి సాధ్వీత్వమసమముగద । కామరూపి యయా స్వాహయా మెరూపుఁ।
గాంచ లేదయ్యె నట్లుండఁగా దెపెండ్లి । దంపతులు గాంతురయ్యరుంధతివసిష్ఠు॥ ౭౧॥

ఆ-వె॥ నిందఁ బొందిశాపమొంది వందికృశానుఁ । డంగిరసు నెశరణనంగనాతఁ।
డనియె నలవరించుకొనిన యఘములల । మనుభవింపవలయు వినుముమునుపు॥ ౭౨॥

ఆ-వె॥ తల్లి యోగవహ్ని దగ్ధమైన సుగాన । కెప్కవగను మెక్కు కొక్కరాతుఁ।
దిండపోతఁటంచుఁ బెగడితిపందుచే । సర్వభక్షకతయ సడియఁ గలిగె॥ ౭౩॥

ఆ-వె॥ బిల్వవనమునందు విఘ్నేశుఁడున్నాఁడు । వానిగొలువు హాని కొను హాని।
శుభమునకు నశుభము చొప్పడుఁ బొమ్మన్న । నంటరాని వేలుపచటికరిగి॥ ౭౪॥

కం॥ తనదిశఁ దన నామంబునఁ । దనరించె వసించె వహ్నిద తీర్థమునన్।
గనెఁ గచ్ఛపతను గచ్ఛం । బనఁ బడెన దెక నెముశివజునతఁడు భజించెన్॥ ౭౫॥

సుగంధి॥ సర్వభక్షకుండవయ్యు - సర్వపావనుండవై।
యుర్వినిందివిన్నెలింగె - దున్నతింజగన్నుతిన్।
బర్వదింకనిందయంచుఁ - బావకున్ స్వఫాలదృ।
క్పర్వధూర్వహుంబొనర్చె - వారణాస్యుఁడీశుఁడున్॥ ౭౬॥

తే-గీ॥ ఎట్లుగణపతిఁగొలువకయీశుఁగొల్చు । టట్లునిష్ఫలమానుజండార్చలేమి।
వానిమహిమను జెప్పుదుఁగొంతేనివినుము । గాంగజలకణమనఁగనఘంబునణఁచు॥

తే-గీ॥ సోమసూత్రాభిముఖముగసాబగుమీఱు। జహ్నుమునియనఁగనుశివార్చననిరతుఁడు।
శైవనిర్మాల్యభాజనుఁడైవఱలెడు । వాఁడెశివసేవఫలమిడఁబ్రభువుసూవె॥ ౭౮॥

కం॥ నావుడుసనత్కుమారుం । డావిఘ్నేశ్వరునిఁగొలిచియాభృంగీశున్।
శ్రీవిశ్వేశ్వరుఁజెండున్ । సేవించెనుశ్రీనిజ్ఞానసిద్ధింగాంచెన్॥ ౭౯॥

మత్తేభ వృత్తము.

శ్రీకారకాననప - రిష్కారమానసఁగ - శ్రీమించుబిల్వపతినిన్।
మాకీడ్యమైనతను - మధ్యంద్విపాననుఁగు - మారున్వృపాదులనిటన్।
శ్రీకాముఁడానరుఁడు - సేవించిసర్వసుఖ - సిద్ధింగనున్నిజముగా।
నాకైవడింజదువ - నాలింపనందిదియు - పాఖ్యానమిష్టదమిదా॥ ౮౦॥

ఇది నంద్యుపాఖ్యానము.

శంకరోపాఖ్యానము.

సీ॥ అఇఉణ్మనుక్షైయుఁడగుటఁదెల్పనెయనదివ్యమాకేరలదేశమందు!
వృషయానమాత్మీయవిభవంబుఁదెల్పనావిశ్వనుతంబగువృషధరమునఁ।
బూర్ణచంద్రనుశోభఁబొనరుటఁదెలుపునాభువనేడ్యఁబూర్ణాఖ్యపుణ్యనదినిఁ।
గాలకంఠతఁదెల్పఁగతిఁగాలటియనంగనలరారునొకయగ్రహారమందు।
శివగురుండనుభూసురుఁజేసెసార్థ । కాఖ్యనిఁగఁదానుబుట్టుటనతనికిఁదన।
శివతలోకంబులందుఁబ్రసిద్ధిఁజెంద । సందియంబేలయతఁడెకాశంకరుండు॥ ౧॥

చ॥ కలియననక్షరాధ్వమునఁగాంచఁగనొంకృతియాటవిక్రమా।
ర్కులసితమాశకాననటుగాఁగఁజతుర్దశవర్షమైనయీ।
శ్వరపదవత్సరంబునవిశాఖయురాకయుఁగూడుమాసమొ।
ప్పలరఁగశుద్ధపంచమినిజాఖ్యగశంకరుఁదుద్భవిల్లెఁగా॥ ౨॥

కం॥ పంచాస్యుఁడుదానగుటనొ । యంచితముగలగ్నమొప్పనత్యుచ్చగతిన్।
గాంచన్రవికుజగురుశను । లెంచఁగలిగెమహితుఁడతఁడుహితసాంఖ్యుఁడనన్॥ ౩॥

సీ॥ ద్విజరాజునాదాకృతిగమౌళిమఱుఁగిడిద్విజరాజమౌళినాఁదేజరిల్లె।
విష్ణుపదిన్వసూక్తివివరంబునందాఁచినారాయణస్మృతినల్వకొల్పె।
వ్యోమకేశతనేమొబోడియైనిజమగువ్యోమకేశపదార్థమొనరఁదెల్పె।
మూడవకన్నన్నమొగిజ్ఞానమేయనితనదుసర్వజ్ఞతఁదనరఁదెలిపె।
ముమ్మొనలవాలొకటియాటముదమునఁనొక । దండమానెనుభ్రమింగెనుద్వైతమతము।
నభయమద్వైతమమృతంబునలరనొసఁగె।శంకరాచార్యుఁడేకాఁడెశంకరుండు॥ ౪॥

క॥ ప్రథమానమహిముఁడాతఁడు । ప్రథమాబ్దముననెస్వభాషభాషించెఁదగం।
బ్రథితముగవ్రానెరెంటం । బుధులొప్పఁగబాసలెల్లమూఁడవయేఁటన్॥ ౫॥

క॥ వినని కననిగ్రంథములం । బనివడిచదువంగవ్రాయవలఁతిగనయ్యెన్।
జనులందఱునరుదందం । దనయీడగుబాలకులకుఁదాగురుఁడయ్యెన్॥ ౬॥

క॥ శివములనవర్ణములుద । చ్చివుఁడేశంకరుఁడగుచునుశివనుతిఁజేసెన్।
దవనక్షరమాలికచే । శివనుతియదిచదువఁగారెసిద్ధులుబాలుర్॥ ౭॥

క॥ శివగురుఁడుతృతీయాబ్దము । నవరమతింబుత్రకునకొనరఁజౌలంబుం।
దవఁజేసిభావిసన్యా । సవిధింగాంచెనొయనఁజనెస్వర్గంబునకున్॥ ౮॥

క॥ పంచమవత్సరమునవృష । మంచితముగనయ్యెనుపనయముశంముఖతన్।
గాంచుటనోయననతనికిఁ । గొంచకఖిలవిద్యలతనిఁగొలిచెనతులనన్॥ ౯॥

క॥ శంకరచరితముఁజదివిన । నంకిలిలేకెల్లవిద్యలబ్బువటులకున్।
బొంకముగాబొంకముగా । శంకరకృతులన్ననెన్నశంకరములుగా॥ ౧౦॥

తే-గీ॥ వటువుగానుండియతఁడొండుభవనమునకుఁ। జనియెభిక్షార్థియైయల్లమనికిగరిత।
పేదరాలనశక్తనుబికిరమిడఁగ । ననుచువగవఁగఁగనికరమడరనతఁడు॥ ౧౧॥

తే-గీ॥ ఉన్నదేదేనినిడుమన్ననువిదయొక్క । నెల్లికాయయొసంగెదానినగునమృత।
మనుచుఁగైకొనిశ్రీమాతనలరఁబొగడె । సంపదలనీయవమ్మయీసాధ్వికనుచు॥ ౧౨॥

శా॥ ప్రత్యక్షంబయిలక్ష్మిమ్రొక్కియనెనీవామాటమున్నెన్నఁడున్।
ధృత్యుత్సాహములొప్పఁగాంచనిదిదాతృత్వంబునెట్లిత్తునా।
ప్రత్యూరీకృతుఁడీవయస్థ్సఫలముంభక్తిన్సమర్పించెనా।
కత్యంతోత్సవమొందనాఁగదయనన్హర్షాతిరేకంబునన్॥ ౧౩॥

క॥ బంగారుసిరికకాయల । మంగళదేవతస్వదృష్టిమాత్రనకురియిం।
చెంగిమునిండబ్రాహ్మణి । పొంగఁగనవుడాకుచేలుప్రోయాలివలెన్॥ ౧౪॥

క॥ ఒకనెల్లికాయఁగైకొని । ప్రకటముగసువర్ణతిష్యఫలవర్షంబ।
త్యకుటిలమతిపాఱుతకిడె । సకలార్థములిడఁడెకొల్వశంకరుఁడుదయన్॥ ౧౫॥

క॥ తనతల్లిస్నానమునకుం । జనియేటికినెండదాఁకిసదనమునకురా।
ననువేదినేలవాలం । గనామెనిలునేర్చైనదినిఁగడుకొనిపొగడెన్॥ ౧౬॥

క॥ ఆవాఁకయింతియైరే । పేవచ్చెదనీవసతికినెంతయుఁజెంతన్।
సేవింతునిన్నుహాలపద । నావినిరవుడందునున్ననారులునరులున్॥ ౧౭॥

క॥ మఱునాఁటిరేపకడనం । దఱుగనియరుదందిరేఱుదాపునఁబాఱం।
గఱకంఠుఁడుశంకరుఁడని । యెఱిఁగిరిశరణార్థియనఁగనినుఁడుదయించెన్॥ ౧౮॥

క॥ అయ్యుజడాత్మికనీచగ । యయ్యాపగయతనికవితకలరిసరసనాఁ।
జయ్యనసేవించెసరసు । లయ్యార్యేశ్వరునికృతులనగుటరుదెనతుల్॥ ౧౯॥

కం॥ అసదృశకవిత్వశక్తియు । నసదృశపాండిత్యశక్తియసదృశమహా।
విసృమరప్రభావశక్తియు । నసముఁడయినశంకరునికెనయగుననఁగజనుల్॥ ౨౦॥

కం॥ విని కేరళేంద్రుఁడతనిని । గనుఁగొనఁగొనిరమ్మటంచుఁగడువడిఁబంచెన్।
దనమంత్రినతఁడు వేఁడెను । జనపతిఁగనరాననియెనుశంకరుఁడంతన్॥ ౨౧॥

కం॥ ఈవృత్తాంతమువినిరా । జేవచ్చినమస్కరించిస్వీయకృతుల్మా।
డావిడిఁజదివెనుదన్నుతిఁ । దావడనెనుశంకరకృపఁదనయులఁగాంచెన్॥ ౨౨॥

కం॥ తనరచియించినకృతుల । న్వినిపించిప్రజాభ్యుఁదయ్యేఁబృథ్వీపతిద।
ఘ్ఘనకృతులఁజదివికొల్చిన । జనులకుసంతానమేలసమకొనకుండున్॥ ౨౩॥

కం॥ ఎనిమిదవయేఁటనాయే । టనుస్నానముఁజేయుచతఁడెడమకాల్పట్టం।
గనుదనదిమొసలియమ్మా । ననుయతిఁగమ్మనుమువిడుపునాకగుననియెన్॥ ౨౪॥

కం॥ కానిమ్మనికమ్మూరితి । గానమ్మయుసమ్మతింపఁగర్మందిగనై।
మానసమునఁబోనెంచఁగ । శ్రీనాధుఁడుకృష్ణుఁడతనిఁజేరియిటులనెన్॥ ౨౫॥

కం॥ నీతల్లిమేలుకైకా । దేతెచ్చితి చెంతకేఱుతీరస్థమునా।
దాతిరుకోవెలతత్సం । పాతితమగునన్నుఁబ్రోవవానానతఁడున్॥ ౨౬॥

కం॥ మునుబమ్మనువెన్నునిమూఁ । పునవెత్తినబల్లిదుఁడనముదమునవలీ।
లనుగృష్ణమూర్తిఁదానె । త్తెనువేఱడనెలకొలిపెనుదివ్యులుమెచ్చన్॥ ౨౭॥

కం॥ కంసారభీతిరహితుఁగఁ । గంసారినెయుద్ధరించెత్మోధరునతఁడీ।
సంసారభయులభక్తులఁ । గంసాసులఁజేయలేఁడెగతదరులనుగాన్॥ ౨౮॥

కం॥ ప్రణవాంకద్యోతకమై । యొనరిననవమాబ్దమందునొంకృతినేపూ।
ననుదలఁచియాతఁడుత్తర । మునకరిగెనుగురువరింపమోదముతోడన్॥ ౨౯॥

కం॥ రేవానదిదరినొకదరి । గోవిందయతీంద్రువలనఁగొనెసన్యాసం।
బావారాణసినొకనతు । భూవిబుధసనందనునిఁగఁబొనరిచెయతిగన్॥ ౩౦॥

కం॥ కలియుగమునసన్యాసము । నెలకొలిపెనుశంకరుండునిజముగఁబిదపం।
గలిగినయతిగావలదే । యలరఁగృతజ్ఞుండుతదనుయాయిగనెందున్॥ ౩౧॥

కం॥ గోవిందయతీంద్రునతఁడు । సేవింపందన్నుసరకుసేయండనియో।
గోవిందాగ్రజుఁడింద్రుం । డావడిఁగురియించెవాననైదుదివసముల్॥ ౩౨॥

కం॥ జడిపెట్టునసోమోద్భవ । గడుఁబొంగెనుదత్ప్రవాహకాండరయహతిన్।
బడెబ్రమాఁకులిండ్లుమనుజుల । పడుపాట్లెన్నంగఁదరమెబ్రహ్మకునైనన్॥ ౩౩॥

కం॥ అపుడాగోవిందుఁడుయో । గపరుఁడయిసమాధినిద్రఁగనఁగనగస్త్యుం।
డిపుడీతఁడనఁగశంకరుఁ । డపరూపముఁజేసెవఱదనంతయుఁగరకన్॥ ౩౪॥

కం॥ నర్మదవెల్లువనెల్లం । గర్మందియతండడంచెఁగడిమిఁగరకచేన్।
దుర్మదవిమతోక్తిఝరీ । నిర్మథనమొనర్పలేఁడెనిజభక్తులచేన్॥ ౩౫॥

కం॥ వసియించెవిశ్వనాథుని । వసతింగాశీపురిన్నివాసముగాఁగన్।
లసితోత్సవమూర్తియనన్ । రసికులలరశంకరయతిరాట్లోకనాఁటన్॥ ౩౬॥

కం॥ అందాశంకరయతిపతి । మందాకినిఁదీర్థమాడమధ్యాహ్నమునం।
దుందనశిష్యులతోఁబో । వందారిందారసిల్లెశ్వచతుష్టయుఁడై॥ ౩౭॥

కం॥ పంచముఁడొకరుఁడుశంకరుఁ । గాంచెఁదొలఁగిపొమ్మనియెనుగర్మందీంద్రుం।
డించుకయునుగొంచకవాఁ । డెంచఁగనద్వైతివాదువేయీవనినన్॥ ౩౮॥

కం॥ మనమునసర్వముబ్రహ్మం । బనితలఁచెదభేదభావమందనిజముగం।
గనియెదద్విజునెడఁజండా । లునియెడసమబుద్ధిజ్ఞానులుగురులునాకున్॥ ౩౯॥

కం॥ అనిసాంజలియయిశంకర । మునియాపంచమునిఁబంచమునిఁగాఁగనెనా।
త్మనుజంద్రమౌళిశివుఁగాఁ । గనునాలుగుజాగిలములఁగనియెశ్రుతులఁగాన్॥ ౪౦॥

కం॥ కనుఁగొనిభయమునుభక్తియు । వినయంబునుముప్పిరిఁగొనవినుతించిమఱి।
ట్లనెఁదనువుననీదాసుఁడఁ । గననీయంశమనుజీవకలనేనీవే॥ ౪౧॥

కం॥ అనవుడునుమహాదేవుం । డనెనీవేనేనుసత్యముగనైననునీ।
మనమరసితివేదవ్యా । సునివలెభాసిలుముచేయుసూత్రవివృతినిన్॥ ౪౨॥

కం॥ అనిశివుఁడంతర్హితుఁడ । య్యెనువ్యాసునిసూత్రమునకునిమ్ముగభాష్య।
మ్మొనరింపశంకరుఁడుశ । క్తినిఁగనెనద్వైతసిద్ధికినదెకుదురుగా॥ ౪౩॥

కం॥ పదపడిబహుశిష్యులతో । బదరీవనమునకునరిగెఁబండ్రెండవయేఁ।
టఁదగంజేసెనుభాష్యము । మొదటనటంబ్రహ్మసూత్రమునకతఁడంతన్॥ ౪౪॥

కం॥ క్రమతదశోపనిషద్భా । ష్యముగీతాభాష్యమునుబొసంగంగావిం।
చెమఱిసనజ్జాతీయము । నమరించెసభాష్యముగన్నృహరితాపనమున్॥ ౪౫॥

కం॥ ఉపదేశసహస్రముమొద । లపరిమితగ్రంథములనుహరంబెసఁగం।
గృపఁజేసిచేసెశంకర । కృపలేనిజనాళికవ్విప్రియములెటులవున్॥ ౪౬॥

కం॥ చదివించెన్ఛాత్రులచే । ముదమునసుస్వభాష్యములనుముమ్మాఱతఁడోం।
పదమాత్రాత్రయసూచన । మొదవసనందనుఁడుసద్గుణోత్తముఁడయ్యెన్॥ ౪౭॥

కం॥ అతనిసహాధ్యాయులతని । యతిశయతకునోర్వలేకయలఁదురగురుఁడొ।
క్కతఱిసనందనురమ్మనె । ధృతిమంతుంగంగకవులఁదిరుగుచునుండన్॥ ౪౮॥

కం॥ భవజలధితారకంబఁట । శివగురుచరణాశ్రయణముసింధుతరణమెం।
తవెడలెదననిసురాపగ । నవనిన్వలెనతఁడునడచెనానీటిపయిన్॥ ౪౯॥

కం॥ అడుగునఁబొడముటసోయది । యడుగడుగునకిడియెఁజేతులనఁదామరలా।
తఁడుదానఁబద్మపదుఁడనఁ । బడమిఁగడుఁబ్రసిద్ధుఁడయ్యెఁబుణ్యమలఁతియే॥ ౫౦॥

కం॥ హరిపద్మాత్ముండయ్యెను । హరిసతిపద్మకరయయ్యెహరసేవనుశం।
కరకృపనయ్యెసనందనుఁ । డరుదుగఁబద,ః డీతఁడధికుఁడుగాఁడే॥ ౫౧॥

కం॥ విష్ణుపదినడచెఁబదముల । విష్ణువునంశంబనంగ వెలసెగురుకృపన్।
నిష్ణాతుఁడబ్జపాదుఁడు । జిష్ణులగుటయరుదెయతనిశ్రితులన్నింటన్॥ ౫౨॥

కం॥ పశుపతిదానయ్యెనతఁడు । పశుపతిమతధర్మముందవన్ ఖండించెన్।
బశువిసరమునుసృజించియుఁ । బశువిశసనమొనరుచుటయెపనిదనదని రోయా॥ ౫౩॥

కం॥ భాగీరథీతటంబున । శ్రీగురుఁడుపదేశమునొగిఁ జేయుచునుండం।
బాగుగనుసూత్రభాష్యము । రాఁగనభోమధ్యమునకురవియపుడందున్॥ ౫౪॥

కం॥ ముగియించినాఁటిపాఠము । రుగఁదలఁపఁగనందఱొక్కరుఁడుముదిపాఱుం।
డగపడినీవెవ్వఁడవే । మిగఱపెదవనియనెసంయమిప్రవరునితోన్॥ ౫౫॥

కం॥ అంతేవాసులనిరిభగ । వంతుండాబ్రహ్మసూత్రభాష్యముగునటం।
చింతనతఁడువాదించెం । బంతమునదినాష్టకంబువరయతితోడన్॥ ౫౬॥

కం॥ శంకరుఁడేశంకరుఁడగు । నింకనితఁడెవ్యాసుఁడుహరియీయిరువురదా।
శంకరనారాయణవా । దాంకమెవరుదీర్తురనుచునబ్జపదుఁడనెన్॥ ౫౭॥

కం॥ మునిశంకరుఁడత్తఱివ్వ । ధ్వనిఁజూడఁగమాయమాయెఁదోడ్తోవ్యాసున్।
దనదుపరాపరగురునిని । దనరనిజాకారుఁగాఁగఁదాఁగనిమ్రొక్కెన్॥ ౫౮॥

కం॥ తనబ్రహ్మసూత్రభాష్యము । ఘనభక్తినొసంగెనతఁడుగైకొనిసర్వం।
బునరసిమేల్మేలనిమె । చ్చెనువరమిచ్చెనుదపోఽబ్దజీవిగమఱియున్॥ ౫౯॥

కం॥ చేయుముభాష్యప్రవచన । మీయెడనని పెరుగనాయువిడెనతనికిద్వై।
పాయనుఁడాభాష్యములిల । నాయుర్వృద్ధికరములునతాశికిఁగావే॥ ౬౦॥

కం॥ అందుముశంకరవిజయము । నెందున్మేలంచువ్యాసుఁడిచ్చెవరముమే।
మందుముశంకరవిజయం । బెందున్మేలిడెడునంచునెంచెదముగడున్॥ ౬౧॥

కం॥ వెలువడివిజిగీషవతఁడు । తిలకించెఁబ్రయాగమునను ద్రిదివపతితుఁడై।
చెలువఱిననహుషుఁడోయన । నలికితుషాగ్నిశయుఁడైనయలభట్టుపదున్॥ ౬౨॥

కం॥ కనిసత్కృతుఁడయియిదియే । మనినఁగుమారిలుఁడువలికెనఘశాంతికినే।
నొనరించుచున్నవాఁడను । ఘనప్రాయశ్చిత్తమన్నఁగనికరమొనరన్॥ ౬౩॥

కం॥ వేదవిరోధులబౌద్ధుల । సాధించితికర్మయోగసక్తుఁడవైతే।
లాదారయుగురుద్రోహం । బాదటనీశావమానమఘముకుమారా॥ ౬౪॥

కం॥ ప్రాయశ్చిత్తముఁగైకొం । టీయెడనీవింతెచాలునిఁకగతతాపుం।
జేయుదునినుసుఖముగమను । మీయస్మద్భాష్యమునకువృత్తిఁదెలుపునాన్॥ ౬౫॥

కం॥ మండనమిశ్రుండనువాఁ । డుండెడుమచ్ఛిష్యుఁడొక్కఁడుద్ధతుఁడుబుధా।
ఖండలుఁడువానివాదపు । ఖండనమునగెలుమువృత్తివాఁడొనరించున్॥ ౬౬॥

కం॥ నాయననీకక్కటికము । నాయెడఁగలదేనిఁజేయునాకుపదేశం।
బీయదననునినువేఁడెద । ధ్యేయయనందారకోపదేశమునేనెన్॥ ౬౭॥

కం॥ ఔరాశంకరుకరుణకు । మారిలునిఁదుషాగ్నిదహ్యమానుసుఖినిఁగా।
వారకొనరించెభక్తుల । నేరదెచేయంబ్రమోదనిత్యులుగాఁగన్॥ ౬౮॥

కం॥ సోమోద్భవాపగాంచిత । మామాహిష్మతికిఁబరమహంసుఁడరిగియం।
దామండనమిశ్రునిస । ద్ధామములోఁగింటిమింటిదారిందిగియెన్॥ ౬౯॥

కం॥ కనెనటఁగృష్ణద్వైపా । యనుజైమినిఁబాద్యమునసమర్చించెడువా।
నినిశ్రాద్ధకర్తనలమం । డనమిశ్రునతనికియతికినలివాదయ్యెన్॥ ౭౦॥

కం॥ అగువిష్ణుండభ్యాగతుఁ । డగుణుండనితలఁపకుమితఁడగుజ్ఞానగుణుం।
డుగదాయతియనివ్యాసుఁడు । తగునీకీతనికిఁబూజఁదనరింపుమనన్॥ ౭౧॥

కం॥ వల్లెయనివిశ్వరూపుఁడు । నల్లనశంకరునిభిక్షకరుదేరుమనెన్।
బల్లిదుఁడయ్యతితల్లజుఁ । డొల్లనిడినవాదభిక్షనొసఁగఁగొనెదననెన్॥ ౭౨॥

కం॥ వాదమురేపగుఁగాకిపు । డాదరమునభిక్షఁగొనవెయంచునతండా।
బాదరిజైమినులనుమా । వాదంబునజయముఁదెలుపవలయుననంగన్॥ ౭౩॥

కం॥ వారలుమాధ్యస్థ్యమునకు । నీరమణిసరస్వతితగునిశ్చయమనినన్।
ధీరుఁడుమండనమిశ్రుఁడు । వారలనుద్రిమూర్తులనసభజియించెఁదగన్॥ ౭౪॥

కం॥ గురుశిష్యులరిగిరగపడ । కరుదందుచుశంకరయతియరిగెనురేవా।
సరిదంతికదేవాలయ । మిరవుగమఱునాఁడుమిశ్రునింటికివచ్చెన్॥ ౭౫॥

కం॥ ఆవిశ్వరూపుఁడునుదన । దేవిజయాపజయములనుదెలుపంబనిచెన్।
దావచ్చియామెయతిపతి । గ్రీవలదండలిడివాడగెలుపొదవదనెన్॥ ౭౬॥

కం॥ కావింపంగృహ ము । లావరవర్ణినిచనఁగమహాజనులువినన్।
ధీవినుతుఁడుశంకరయతి । భావంబుననిశ్చయించిపలికెఁబ్రతిజ్ఞన్॥ ౭౭॥

శా॥ ఏకంబౌఁగనబ్రహ్మమద్ధిసకలంబింపొందుసచ్చిత్సుఖం।
బేకార్థంబదిశుక్తివెండిభ్రమగానెచ్చానవిద్యావృతిన్।
లోకంబందువెలుంగునయ్యదియఖుఙ్ లోజ్ఞానదృష్టింగనన్।
వీఁకంజీవతమాయుబ్రహ్మమెయవున్ వేదాంతమేమానమౌ॥ ౭౮॥

ఉత్సాహము॥ అనుచువాదమేసెనర్తు - నైననాకునోటనా।
ఘనతయఱఁగవదలివైతుఁ - గావిశాటులంధరిం।
తునుసితాంబరంబులంబు - ధుల్గనంగనీకునే।
నెనరనగుదుశిష్యుఁడనని - యుద్ధతిన్వచించినన్॥ ౭౯॥

మ॥ అరయంగాదుప్రమాణమాశ్రుతిశిరంబాబ్రహ్మమానిర్గుణం।
బురహింధ్యానమునేయనేదియగునెప్డుంగర్మమేచేయనౌ।
దొరయున్స్వాఖ్యములెల్లఁగానశ్రుతియేస్తుత్యప్రమాణంబుమ।
ద్గురువాదంబఖిలంబుకర్మపరమందుంగాదనన్శక్యమే॥ ౮౦॥

ఉత్సాహము॥ అనుచుఁజేయువాఁడవాద - మైనచోఁబరాజయం।
బనఁగవలెనెప్రతిననాది - యాదునీకుశిష్యుఁడన్।
గొనెదసన్యసనమటంచుఁ - గ్రుద్ధుఁడాడెమండనుం।
డొనరెవిబుధసభలురెండ - మోభువిందివిందవన్॥ ౮౧॥

ఆ-వె॥ శంకరుండుపలికె శార్దూలవిక్రీడి । తంబుగంబ్రతిజ్ఞ దగుఁదగుమఱి।
మండనుండుపలికె మత్తేభవిక్రీడి । తంబటంచురసికతతులు పొగడ॥ ౮౨॥

శా॥ వాగ్వాదం బెసఁగెం గ్రమంబుగను శశ్వచ్చంద్రికావైఖరిన్।
ఋగ్వేదాదికవిద్యలందు నుదితాద్రిద్యోతసంకాశమై।
భృగ్వారణ్యకదావపావకవిహారీతిందగన్వారికిన్।
స్రగ్వుల్శంకరమండనుల్హారిజతంజానెందిరంతంతకున్॥ ౮౩॥

కం॥ మత్తద్విరదములవలెన్ । మత్తవ్యాఘ్రములవలెను మత్తములై యు।
ద్వృత్తములవుహరులవలెగ । రుత్తులుగలకొండలవలెఁ గ్రుద్ధోద్ధతులై॥ ౮౪॥

శా॥ వాగ్యుద్ధంబొనరించిరయ్యిరువురావాదంబునం బెంపుగ।
న్నాభోగ్యోపాత్తములై శ్రుతిస్మృతిపురాణస్థోక్తులేయైతగన్।
యోగ్యాజిహ్వగముల్శరాసనములై యొప్పంగవక్త్రింబులీ।
దృగ్యోద్ధలర లేరనందమకు సాదృశ్యంబదృశ్యంబుగన్॥ ౮౫॥

కం॥ ఇటులైదాఱుదినంబులు । పటుశక్తిన్వాదుల్గాడఁబంతంబునవా।
క్కుటిలాలకయతిభిక్షుకు । నిటరండనుఁబతినిభుక్తికిటురండనెడున్॥ ౮౬॥

తే-గీ॥ విశ్వరూపుఁడు బ్రహ్మయావిశ్వనాథుఁ । డానుశంకరుఁడాడెదరూనివాదు।
కర్మమేజ్ఞానమేముక్తికారణమని । తీర్పనేర్పరులేరుగీర్దేవిగాక॥ ౮౭॥

కం॥ అనిజనులనఁగడపటిదిన । మున నావాణిగనిమాల్యమునుదనపతిదా।
నినితాంతతాంతమునుబిలి । చెనుభిక్షుకులెండటంచుఁ జెలువునినియతిన్॥ ౮౮॥

కం॥ అనిమఱియుశంకరమునీ । శునితోభారతియనెయతిశూరాదుర్వా।
సునిశాపముతీఱెనునీ । ఘనజయమున నాకనిచనఁగడఁగందివికిన్॥ ౮౯॥

కం॥ వనదుర్గామంత్రముచే । తనుబంధించెనలబ్రాహ్మిఁదనరంగెలువం।
గనుశంకరయతిపతినే । ననుపఁజనెదుగాకపోకుమనినిలిపెనహా॥ ౯౦॥

కం॥ పరమేష్ఠ్యంశజుమండనుఁ । బరిభవపఱిచెనఁటువాదప్రౌఢిమచేతన్।
ధరనిలిపెమంత్రశక్తిన్ । సరస్వతినిశంకరునకుసములుంద్రెందున్॥ ౯౧॥

కం॥ ప్రశమితగర్వుండయ్యుస । విశయుండయిమండనుండువిద్వద్వంద్యా।
ప్రశమియగుజైమినియునే । లశతాధికసూత్రవితతులంజేసెననన్॥ ౯౨॥

కం॥ జ్ఞానమునకుఁగర్మముమే । లైనదిసాధనముగాననదిముఖ్యమటం।
చేనిర్మించెన్సూత్రముఁ । గానియెడంబ్రహ్మసూత్రకర్తఁగొలుచునే॥ ౯౩॥

కం॥ అనిశంకరుండు నెప్పిన । నెనయకసంతృప్తినతఁడుహృదిఁదలఁచెనుజై।
మినినమ్మునిమండనమి । శ్రునితోశంకరగదితముసుమహితమనియెన్॥ ౯౪॥

కం॥ పలికెనుజైమినిమఱియుఁగ । పిలుఁడగుఁగృతముననుద్రేతవినుతుఁడుదత్తుం।
డలవ్యాసుఁడుద్వాపరమునఁ । గలినీయతిశంకరుండుగదశివుఁడనుచున్॥ ౯౫॥

కం॥ శరణార్థివగుమయీశం । కరపారాశరికినీవుగనియెదుమేలం।
చురిదిగబోధించిపరా । శరజాంతేవాసివోవసప్రత్యయుఁడై॥ ౯౬॥

కం॥ ఆవిశ్వరూపుఁడాయతి । దేవునికిన్ మ్రొక్కి భక్తిధృతినుతియించెన్।
గావించితిజితుఁగానను । నీవిద్యాబలముననిఁక నెమ్మినరయవే॥ ౯౭॥

కం॥ నావుడుశంకరుతోవా । గ్దేవియిటులఁబలికెఁబతిని గెలిచితిననుచు।
న్నీవనుకొనకుతదర్ధము । గావలె నెదనేనునన్నుఁగద గెలువవలెన్॥ ౯౮॥

కం॥ నానాశంకరయతిహాని । తానసుఁడయి మేలు మేలహాయబలలతో।
జ్ఞానులువాదింతురొకో । మానఁగఁదగునన్న వాణిమఱియిట్లనియెన్॥ ౯౯॥

కం॥ ఈనెపమునఁదొలఁగింపం । గానెన్నె దెనన్ను మున్ను గార్గిన్సులభన్।
జ్ఞాననిధియాజ్ఞవల్క్యుఁడు । ధీనిధిజనకుండుగొన రెధృతివాదింపన్॥ ౧౦౦॥

కం॥ అనవుడునాఁగాకనియా । ఘనుఁడుదొడఁగెవాదమునకుఁగడఁగెనుభాషా।
వనితయువిద్యలయందె । ల్లనువీరోజ్జ్వలరసములులలిఁబోరుననన్॥ ౧౦౧॥

కం॥ పదునేడునాళ్లుచెల్లం । జదువులవెలఁదుకకునల్లసర్వజ్ఞునకున్।
సదనునవాదముయతికే । యొదవెజయముపౌరుషబలమున్నె విదుషికేన్॥ ౧౦౨॥

కం॥ పదపడియాప్రౌఢవెలఁది । మదనాగమవాదమూనెమస్కరిహరుతో।
మదవతులుచదివిరేనియు । మదమునఁబురుషులనుగెలువమదిఁదలఁతురుగా॥ ౧౦౩॥

కం॥ అమ్మానెలగడువునునా । కిమ్మాయనియడిగెనామెయిచ్చితిననుడున్।
గ్రమ్మనశిష్యులతోఁజని । యిమ్ముగఁగంజాద్రికాతఁడిట్లనెనెనరన్॥ ౧౦౪॥

కం॥ వినుఁడోఛాత్రులునేనా । తనువిందీకందరమునఁదనరనిడెదనీ।
రనవహితులగుచునరయుఁడు । కనివత్తుంగామవిద్యఁగామినిఁగెలుతున్॥ ౧౦౫॥

కం॥ అనిలింగశరీరముతోఁ । జనియొకదేశంబునందుస్వర్గమునకుఁబో।
యినయమరకుఁడనుజనపతి । కుణపంబునఁజొచ్చెమనియెఁగుతలపతియనన్॥

కం॥ తరువాతందద్రాజ్యము । వెరవారఁగనేలెవానిప్రియురాండ్రనెగిన్।
వరనీతినురతమునశం । కరుఁడీతఁడనంగగడువుగడసనునంతన్॥ ౧౦౭॥

తే-గీ॥ పద్మపాదాదులాపరివ్రాజకమణి । రాకతడయుటనమరకరాజధాని।
కరిగిగాయకులయి పాడిరతఁడువినఁగఁ । దత్త్వమసితత్త్వమసియనితచ్చరితము॥

ఆ-వె॥ సొమ్మసిల్లినట్లుక్షోణిపైఁబడెదంభ । కుంభినీశుఁడుయతికుంభినీశుఁ।
డయ్యెశంకరుఁడుగస్వాశ్రితులకశంక । రుఁడుగనమరకునితరుణులకయ్యె॥ ౧౦౯॥

కం॥ మతిమంతులుమంత్రులుకే । నితెఱఁగునూహించికుణపనిచయమునెందున్।
వెతకివెతకికాల్పించుచు । నతివేగమునసుదనతనువడరిదహింపన్॥ ౧౧౦॥

కం॥ కనితనయొడలంజొరఁబడి । ఘనుడాతఁడుసంస్తుతిదనుఁగాఱించుటగా।
మనముననెంచెనుబ్రాచిత । మనుకొనెమనుజహరినెంచెమంటలుమానన్॥ ౧౧౧॥

తే-గీ॥ అపుడులక్ష్మీనృసింహాకరావలంబ । మిమ్మునాకనిశ్లోకాళినిమ్ముగాను।
జేసితులసీస్రజంబనఁగాసమర్ప । ణంబునొనరించెవినుతించెనయమెలర్ప॥ ౧౧౨॥

కం॥ అని వినుతింపఁగ నరహరి । ఘనదాహభయంబుమాన్చి కరమున నివిరెన్ ।
దను వెల్లఁ దొంటికంటెను । దనరమనకు భేదమున్నె తనియమనిచనెన్ ॥ ౧౧౩ ॥

కం॥ పిమ్మట నిజశిష్యులతో । నమ్ముని చనుదెంచి మండనాలయమునకున్ ।
రమ్మనె శారదరోవా । దమ్మునకన నామె మ్రొక్కి తా జితయనియెన్ ॥ ౧౧౪ ॥

కం॥ ఈశానుండవు విద్యల । కీశుండవు భూతములకు నెల్లను బ్రహ్మా ।
ధీశుఁడవు బ్రహ్మమవుదు స । దాశివుఁడవు శంకరయని తగ వినుతించెన్ ॥ ౧౧౫ ॥

కం॥ నేనుండలేను భర్తృవి । హీన నయి మహీస్థలమున నేఁగఁగనిమ్మా ।
నా నెలవునకన శంకరుఁ । డా నారీరత్నముఁ గనియె నెనోయమ్మా ॥ ౧౧౬ ॥

కం॥ పరవీ వేపశ్యంతివి । మరి మధ్యమవై ఖరియన మాన్యవవుదువో ।
పరమేశ్వరి వాగ్దేవీ । శరణమ్మువు కమ్మ ధాతృసతి తనుమధ్యా ॥ ౧౧౭ ॥

కం॥ కోడలవు కూఁతురవు నా । తోడం బుట్టువవు తల్లి స్తుత్యవు నిన్నున్ ।
వేఁడెద నామఠములలో । వేడుక నీకళ నునునుప వేయన నటులే ॥ ౧౧౮ ॥

కం॥ పోఁగా కని వీడ్కొని చనె । వాగంభోజాక్షి రణితవర భూషణయై ।
తాఁ గగన వీథిఁ దన పురి । కా గురువిజయధ్వజమున నందఱు గనఁగన్ ॥ ౧౧౯ ॥

కం॥ తరువాత మండనుఁడు శం । కరుఁడు నలరి రామె వోవఁగా సంసృతిపా ।
శరహిత తదనరెన నిశ్రుతి । శిరోంచితాత్మీయమతము చెలఁగెననిదివిన్ ॥ ౧౨౦ ॥

కం॥ పూజింత్రు సరస్వతినిన్ । జేజేలును నట్టివాణిఁ జేనె జితఁబరి ।
వ్రాజకుఁడు శంకరుఁడ తనిఁ । బూజింపఁగఁ దగును గాదె బుధులకు నెందున్ ॥ ౧౨౧ ॥

కం॥ ఆవిశ్వరూపుఁ డాత్మధ । నావళులను యాగమునను ద్యాగము సేసెన్ ।
భావించి శంకరోక్తము । గా వెలసెను రేశ్వరుఁడనఁ గర్మందిగనై ॥ ౧౨౨ ॥

కం॥ కొలువఁదనుఁ బద్మపాదుని । వలె నల్ల సురేశ్వరుఁడును బయల వెడలెన ।
బ్బలియుండు శంకరుండొగి । గెలువఁగను యమాశయముని గెలుచుటమును నాన్ ॥

కం॥ తొలుత మహారాష్ట్రింబున । వెలయించి జయంబు నాంధ్రవిషయంబునఁ బెం ।
పలరఁగ శ్రీశైలంబున । నెలవుకొని యెబుద్ధిదలను నెలకొనెడి క్రియన్ ॥ ౧౨౪ ॥

కం॥ కనమల్లిక బ్రహ్మమహ । మ్మనసర్జునమగుట మల్లికార్జునసత్యా ।
త్మనిఁ బ్రణవాత్మకు భ్రమరాం । బను గాయత్రిని షడంఘ్రిభక్తి భజించెన్ ॥ ౧౨౫ ॥

కం॥ చేయించె వాదమన్యమ । తాయనులు పరాజితులయియరుగమ్ము గేంద్ర ।
ప్రాయుల చే శిష్యుల చే । నీయతి దమ్ధ్వరారియే యనఁగ జనుల్ ॥ ౧౨౬ ॥

కం॥ భైరవమతస్థుఁ డొక్కఁడు । మారీచుఁ డనంగ వచ్చి మస్కరి హరినిన్ ।
గారవమునఁ గని నీతల । భైరవునకుఁ గావలెనని భక్తి న్వేఁడెన్ ॥ ౧౨౭ ॥

కం॥ కానిమ్మని యమ్మహితుఁడు । ప్రాణాయామమ్మొనర్చి పరవశుఁడుగ వాఁ ।
డూని త్రిశూలాసులరాఁ । గా నెఱిఁగి పయోజపదుఁడు గ్రక్కునఁ గినుకన్ ॥ ౧౨౮ ॥

కం॥ స్మరియించెఁగనకకశిపు । దరధరవజ్రాయితఖరతరనఖరునిశ్రీ।
హరినినృసింహునిభీకరు । నరిసంహారంబు సేయనతఁడతఁడయ్యెన్॥ ౧౨౯॥

కం॥ ఐతోడ నెయ్యాగురువర । ఘాతకుఁగాపాలికుఁదననఖరనఖరములన్।
వేతెఱఁగులఁజీల్చితనదు । కాతాళవుఁగాళికిఁగడుఁగడిమిబలినిడెన్॥ ౧౩౦॥

కం॥ కావించెనట్టహాసము । వేవేల్ ష్వేడలూక పెట్టఁబిడుగులకోటుల్।
తావలముగఁబడినట్టుల । భూవలయంబ్రదువవ్రయ్యభూధ్రములెల్లన్॥ ౧౩౧॥

కం॥ ఎడలఁగసమాధిశంకరుఁ । డడరెడునరసింహుఁగాంచియతిభయభక్తుల్।
దొడరఁబ్రణుతించెఁజొఁగిలఁ । బడిశాంతునిఁజేసెనృహరిఁబ్రహ్లాదుఁడనన్॥ ౧౩౨॥

కం॥ శంకరశిష్యుండయ్యెం । బంకజపాదుండునృహరిభావుండరినా।
మంకుంగ్రుంకించెంద । త్కింకరులకమిత్రులుంద్రెకెడయకవుడమిన్॥ ౧౩౩॥

కం॥ అరియభ్యర్థించినచో । నరుదుగఁదనతలనొసంగెనఁటశంకరుఁడా।
వరదాతగొలువనిడఁడే । వెరవారఁగభుక్తిముక్తిస్వీయనతులకున్॥ ౧౩౪॥

కం॥ గోకర్ణంబునకరిగెం । బ్రాకటముగశంకరుఁడటఁబ్రణుతించెన్శ్రీ।
గోకర్ణేశుంబ్రణవా । ఖ్యాకునిభద్రాభిధానగాయత్రీడ్యున్॥ ౧౩౫॥

కం॥ అందుండిమూడునాఁడులు । పొందుగనందుండివెడలిపోయెహరిహరా।
ఖ్యందగుక్షేత్రమునకుగో । విందున్నివవిష్ణ్వభేదవిగ్రహుఁబొగడెన్॥ ౧౩౬॥

కం॥ కులిశాద్రిన్మూకాంబం । గొలువనరిగియందజీవుఁగొడుకుఁగనికదున్।
బలపించుదంపతులద్విజ । కులులందిలకించివందెగురువర్యుండున్॥ ౧౩౭॥

కం॥ పలికెనశరీరవాణియు । నిలుఁగుదొలఁగఁజేయలేకచెందుకనికరం।
బులలినగుఁగుందునకెకత । మెలమిగలుగమనుపవలఁతులెవరికొమరున్॥ ౧౩౮॥

కం॥ అనవినిశంకరుఁడనెఁదా । ననెడిపదార్థంబుమనుపనగునననవుడే।
చనిపోయినయాకొండిక । కనులఁదెఱచిలేచెమేలుకనినతెఱఁగునన్॥ ౧౩౯॥

కం॥ అందఱుగనుఁగొనికరమరు । దందిమునుమృకండభవునినరనెనివుడుక।
ర్మందిగనయియీకందువుఁ । బొందుగబ్రదికించెనితఁడెపోశంకరుఁడా॥ ౧౪౦॥

కం॥ మృత్యుత్రస్తులుమర్త్యులు । మృత్యుంజయుఁగాదెకొలువమేలగునతఁడే।
సత్యముగశంకరుండని । నిత్యముసేవింపకున్ననిత్యులగుదురే॥ ౧౪౧॥

కం॥ ఆకర్మందిభజించెన్ । మూకాంబంబ్రణవమాతమొగిశ్రీబలినా।
లోకించెనగ్రహారము । నాకడవిద్వత్ప్రభాకరాత్మజుమూకున్॥ ౧౪౨॥

కం॥ తజ్జనకుఁడుగడువేఁడం । బుజ్జగమునమూఁగతలనుబొసఁగనిడికరం।
బిజ్జగమునజడమవెయి । య్యజ్ఞునఁబలుకుమనఁబలికెనతఁడతిప్రౌఢిన్॥ ౧౪౩॥

కం॥ హస్తామలకంబుగశ్రుతి । మస్తార్థముదెలియఁబద్యమాలికఁబలుకన్।
హస్తామలకుఁడననతఁడు । శస్తుండయియతిగనతనిఛాత్రుండయ్యెన్॥ ౧౪౪॥

కం॥ మూకుఁడు శ్రీశంకరయతి । ప్రాకటమహిమనపుడయ్యెవాక్పటిమసుధీ।
లోకాభివంద్యుఁడాగురుఁ । డేకొనిభజియింపఁగా నాశ్రితులిలవిబుధుల్॥ ౧౪౫॥

కం॥ అలరనెడమకుడిచేతుల । వలెవెన్నుఁడునల్వపద్మపాదసురేశా।
ఖ్యులుగననిలుండుహస్తా । మలకుడుగాశంకరుండమరె శృంగగిరిన్॥ ౧౪౬॥

కం॥ అందుండుంగాపగతట । మందున్ శారదనునిలిపెనతఁడొకమఠముం।
బొందుపఱిచెనటభాష్యము । లందనవానినలవఱిచెలలిశిష్యులకున్॥ ౧౪౭॥

కం॥ గురువరుఁడుభాష్యపాఠము । జరుపుచునొక్కింతతడనెజలజపదుఁడు శ్రీ।
కరజాగేలయనంగం । గిరిరాఁడయ్యెఁగదభాష్యకృతికృతియనియెన్॥ ౧౪౮॥

కం॥ గిరిగిరియెజ్ఞానశూన్యత । నిరక్షరాస్యుండుభాష్యనిపుణుఁడెవానిం।
గురుఁడుగడుఁబొగడుఁబెద్దగఁ । బరిచర్యాధిక్యమునకుఁబ్రతిఫలముగనో॥ ౧౪౯॥

కం॥ అనిపద్మపదుఁడుదనమన । మునఁదలఁచెనుశంకరుఁడును మొగిఁబదునాల్గా।
ఘనవిద్యలగ్గిరికిఁగలు । గనతండానందగిరిగఖ్యాతింగనియెన్॥ ౧౫౦॥

కం॥ అయ్యానందగిరియునది । నెయ్యనగురువర్యువలువలుదికితలపయిన్।
జయ్యననిడుకొనిబోధం । బయ్యెడఁదోఁపఁగనుదనకునర్హకవనమున్॥ ౧౫౧॥

కం॥ తోటకవృత్తంబులస । య్యాటముగరచించిపాడుచాడుచువచ్చెన్।
నూటిగవేదాంతార్థము । తేటపడఁగఁదోటకాఖ్యతెఱఁగుపడంగన్॥ ౧౫౨॥

కం॥ ఆతఁడుపద్మపదాదుల । జ్ఞాతియనఁగనెగడెనందిచందముదోఁపన్।
ఖ్యాతిఁగనెనర్థమాత్రము । భాలిన్ శాంకరులుమేలువడయుటరిదియే॥ ౧౫౩॥

కం॥ అరయనకారముగసురే । శ్వరుఁడునుకారముగనబ్జపదుఁడాహస్తా।
మలకుఁడుమకారముగము । ద్గిరినాదముగాఁగబిందుధృతిశంకరుఁడా॥ ౧౫౪॥

కం॥ వివిధములవువేదాంత । ప్రవరగ్రంధములశిష్యవర్యులచేతన్।
దవఁజేయించెనుశంకరుఁ । డవితథతీర్థాటనమునకనిచెనశపదున్॥ ౧౫౫॥

కం॥ తనతల్లియంత్యకాలం । బునఁదనుఁదలఁచుటనతండుబోధమునఁనెఱిం।
గెనుగగనగతినిఁజనిమ్రొ । క్కెనునిర్గుణశైవములనొగింబోధించెన్॥ ౧౫౬॥

కం॥ అమెదనకుఁదెలియదనన్ । ధీమతిగాఁగనుబదపడివిష్ణుధ్యానం।
బామెకునుపదేశించెను । శ్రీమద్వైష్ణవపదంబుఁజెందించెఁదుదిన్॥ ౧౫౭॥

కం॥ తరువాతందచ్ఛవముం । బరఁగదహింపంగఁగోరబంధులునిందా।
పరులగుచురాకయున్నం । గురుఁడద్దిదహించెనింటికుఱఁగటనంతన్॥ ౧౫౮॥

కం॥ శపియించెఁగేరళీయుల । విపులామరులనువ్యపేతవేదులఁగాయ।
త్యపగతులఁగాఁగగృహముల । యుపకంఠమునఁనెశ్మశానమొనరఁగనందున్॥ ౧౫౯॥

కం॥ పంకులతనిఁదెగడిరిని । శ్శంకంబుగశత్రులైరిసాగరులనఁగన్।
శంకరదూషకులెందున్ । సంకటములఁబొందకుంద్రెసౌఖ్యముఁగంద్రే॥ ౧౬౦॥

కం॥ చేయంగందిగ్విజయము । నాయతిపతివార్చియుండెనబ్జపదునిరా।
కాయెడమహానురేశా । ఖ్యాయుతునచ్యుతుభజించెనాతఁడుగూడన్॥ ౧౬౧॥

కం॥ సరసిజచరణుండునుశం । కరునకునిటువిన్నవించెఁగన్నీరొలుకన్।
స్వరచితముభాష్యటీకన్ । బొరివోవన్మాతులుండుపొరిఁగాల్చెననన్॥ ౧౬౨॥

కం॥ వినికరుణానిధిగురువరుఁ । డనెవందరనేలవ్రాయుమయ్యవచింతున్।
మునునీవురచించినదే । యనిచెప్పెలిఖించెనాతఁడానాననుచున్॥ ౧౬౩॥

కం॥ ఆలించియీయుదంతము । నాలించనుదెంచికేరళోర్వీపతిన।
న్నేలవెమున్నీవిన్నది । కాలెఁబ్రమాదముననాటకత్రయియన్నన్॥ ౧౬౪॥

కం॥ ఉర్వీశనేనుజదివెద । సర్వమునులిఖింపుమీవునైరణననుచుం।
బర్వఁగనదిపూర్తిగఁదన । సర్వజ్ఞత్వంబుఁదెలిపెజగతికినెల్లన్॥ ౧౬౫॥

కం॥ అంతననంతాకాంతుం । డెంతయుసంతసముఁబొందియేమొనరింతుం।
గంతుహరనాఁగగురుఁడుస । హింతులఁగాలటిద్విజులనమర్పుమటులనెన్॥ ౧౬౬॥

కం॥ వినినవిననిగ్రంధములన్ । జనవునశంకరుఁడుచెప్పిసంతోషింపిం।
చెనురాజశేఖరునినా । వనజాక్షుసెనర్పలేఁడెభక్తులనేల్లే॥ ౧౬౭॥

సీ॥ మెలఁగఁబద్మాంఘ్రిసౌమిత్రినానానందగిరిమిత్రజుండనఁబరఁగమఱియు।
నంగదప్రాయుఁడైహస్తామలకుఁడొప్పఁదనరసుధన్వుఁడధ్వరణిపతియు।
హనుమంతుఁడనఁగల్వనత్యంతభక్తుఁడైపలువురుశిష్యులువాహినీశు।
లనసూరెలభజింపఁదనుమిక్కిలిగనిక్కద్వైతాదిమతములనద్దశముఖాదు।
లనుజయించియద్వైతమన్జనకజాత । నుద్ధరింపనుదండెత్తెనోయనఁజనె।
సేతుయాత్రకువిమతులుంజేరిమ్రొక్క । శంకరాచార్యుఁడనెడుదాశరథియపుడు॥

సీ॥ మాయయహమ్మనుతేయనిప్రణవంబుఁబ్రాసాదమంత్రంబుఁబరఁగఁదెలుపు।
మధ్యార్జునంబనుమహితమాక్షేత్రంబునందుశంకరుఁడుమధ్యార్జునేశు।
నద్వితీయసుభక్తినర్చించియొద్దియద్వైతమన్గెడ్డలిచేతద్వైత।
మతమనియెడిపెనుమ్రాఁకునుఖండించెద్వైతులోడియునెల్లకేతడఁబడ।
నల్లమధ్యార్జునేశుచేనందఱకును । దెలియఁబలికించెముమ్మాఱుధృతిదలిర్ప।
సత్యమద్వైతమౌననిశంకరుండు । వారినద్వైతులనుజేసిపడనెజయము॥ ౧౬౮॥

సీ॥ రాముఁడాత్మయెయీశుఁడౌమహాదేవుఁడుశివుఁడనునర్థంబుఁజెప్పనట్టి।
రామేశ్వరమునందురామశక్తియెతదుపేతుఁడీశ్వరుఁడురామేశ్వరుఁడను।
గౌరీందిరాశారదోరుపరాశక్తిమతనిష్ఠులంగెల్చిమనిచివారి।
నాత్మశిష్యులుగాఁగనారామనాథునిజాహ్నవీజలములస్నాతుబిల్వ।
దళసమర్చితుఫలభుజునలరఁజేసి । యుండిరెండునెలల్శైవపండితులజ।
యించివారలనట్లుగావించెమాన్చి । శైవచిహ్నవిశేషముల్శంకరుండు॥ ౧౭౦॥

సీ॥ సేతువుప్రణవంబుసిద్ధమైననుయుక్తిస్వరమెయాటనెబిందుసంజ్ఞఁదెలుపు।
నట్టియనంతశయనమునకరిగిశంకరుఁడొకనెలయందుఁగడపెఁబ్రొద్దు।
నగునసంతంబననాకాశమదివిష్ణుపదముగదాబిందువదియమేయ।
మందొండెమజీదహరాకాశమందొండెశయనించునాత్మయేచక్రపాణి।
యనుచునుదలంచెఁబద్మనాభునినుతించె । వైష్ణవులనాజుతెగలగువారినోర్చి।
వైదికేతరచిహ్నములవదలఁజేసి । చేసెనద్వైతులుగయతిసింహుఁడతఁడు॥ ౧౭౧॥

సీ॥ అరిగెసుబ్రహ్మణ్యమనుక్షేత్రమునకందుమునిఁగికుమారధారనుగుమారు।
సర్పరూపునుతించిసరసిజాసనశిభాస్కరమతములవదలఁజేసి।
భూతలామరులనద్వైతులఁగావించిత్రిసహస్రశిష్యతతిదనుఁగొల్వ।
గణవరమనుపురిగణపతియాశ్రమమందుఁగౌముదీనదియందుస్నాన।
మాచరించిగజాస్యునినభినుతించి । మాసమందువసించిషణ్మార్గులైన।
గాణపత్యులనుజయించికటిపిపంచ । పూజకులనొనరించెనుబొగడుఁగాంచె॥

సీ॥ కాంచికినరుదెంచికర్మందిశంకరుఁడందుఁగామాక్షిగుహావిలీన।
నేకామ్రమూలగునేకాంబరేశ్వరుఁగరిగిరిసదనునివరదరాజుఁ।
గనిదేవతాత్రయికనువొందఁగోవెలల్గట్టించిచేసిచక్రప్రతిష్ఠ।
తాంత్రికపూజలఁదలఁగించివైదికపూజలనెలకొల్పెభూసురులను।
నెలకొలిపెఁబౌరులుగనటవలనునిలిపె । నష్టసాహస్రసంఖ్యాకులైరివారు।
సాశ్రయాశులైవచ్చినయాంధ్రవిప్రు । లాజువేలవారిననటులాదరించె॥ ౧౭౩॥

మానినీ వృత్తము॥ కాంచియనన్మొలనూలుగదాయది - గ్రాలుఁటగందనుమధ్యకెయా।
ప్రాంచితయేదెటనుండెడునంచును - భావమునందుఁదలంచిరహిం।
గాంచెనుబిల్వవనంబునశ్రీపతి - కాంతయటంచునుశంకరుఁడీ।
క్షించెఁద్వమేహినదిన్మనిఁగన్స్మృతిఁ - జెందెశివోఽహమటంచునటన్॥

నలినీ॥ వినుతించెనుమున్మనుదే - విఁగాశికన।
త్తనుమధ్యమనాదిమభ - క్తసుఖావహయో।
గ్యనుయోగముసిద్ధిపాసం - గనుయోగినిశ్రీ।
వనపాలనశీలనుస - ర్వనుతందనరన్॥ ౧౭౫॥

మాలినీ॥ శరణమవుమటంచు - న్సన్నుతించెన్సుభక్తిన్।
వరదునివరయోగ - ప్రాభవున్భక్తరక్షున్।
దరశయునరిహస్తుం - ద్రాసరాహిత్యముద్రు।
న్నురుకరకలితోరున్ - యోగనారాయణాఖ్యున్॥ ౧౭౬॥

మణిభూషణ॥ శంకరుంబొగడెయోగము - చాలఁగఁగల్గరా।
జాంకమాశివుబిల్వవ - నాధిపుశంభువున్।
జింకగేలఁజెలఁగంగను - జెల్వవువానిషా।
లాంకునిన్డమరుహస్తును - మాంచితవిగ్రహున్॥ ౧౭౭॥

వనమయూర॥ నందిరథశూలధర - నాగమణిభూషా।
కుందశరదిందురుచి - కోశశితికంఠా।
వందనమునీశసుర - వందితపదాబ్జా।
యిందుధరబిల్వపతి - యేలుననుశ్రీశా॥ ౧౭౮॥

కవిరాజవిరాజిత॥ శరణుమహేశ్వరసామికృతాద్రిజ - చంద్రుఁడునీదుకపర్దమునన్।
సురసరిదుజ్జ్వలచారుసరోభవ - శోభనుశోభిలుఁగానియెడన్।
బరఁగునెయబ్జపదుండయినీనయ - నత్రయినీయదిశూలమునిన్।
వరదుఁడుబిల్వవనేశుఁడటంచును - భక్తులకెల్లనుదెల్పశివా॥ ౧౭౯॥

కం॥ అనివృత్తషట్కనామా । దినిఁదల్పద్యాదివర్ణదివ్యాంకములన్।
మొనయఁగఁబ్రాసాదమునటి । తనుమధ్యనుతెంచెఁబ్రణుతతత్పదభిఖ్యన్॥ ౧౮౦॥

మత్తమయూర వృత్తములు.

౧. ఆదిత్యాంతామక్షరమూర్త్యావిలసంతీం । భూతేభూతేభూతకదంబప్రసవిత్రీమ్।
శబ్దబ్రహ్మానందమయీంతాంతనుమధ్యాం । గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

౨. ప్రత్యాహారధ్యానసమాధిస్థితిభాజాం । నిత్యంచిత్తేనిర్వృతికాష్ఠాంకలయంతీమ్।
సత్యజ్ఞానానందమయీంతాంతనుమధ్యాం । గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

3. మూలాధారాదుత్థితవీథ్యావిధిరంధ్రం। సౌరంచాంద్రంవ్యాప్యవిహాయోజ్జ్వలితాంగీ।
యేయంసూక్ష్మాత్సూక్ష్మతనుంతాంతనుమధ్యాం। గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

కం॥ అనిమత్తమయూరములన్ । మొనయముభార్ణములఁబ్రణవముగమటియత్లే।
తనరించెఫలశ్రుతితో । నెనిమిదివృత్తములవృత్తహితఁదనుమధ్యన్॥ ౧౮౧॥

తనుమధ్యావృత్తము.

మాంపాతునివాయా । స్త్రీరేనివసంతీ । బిల్వేశ్వరకాంతా । దేవీతనుమధ్యా॥

కం॥ అనితనుమధ్యావృత్తము । లనువొందఁదదాఖ్యసంఖ్యనపుడొనరిచెన్శ్రీ।
తనుమధ్యకింపుగనుస । జ్జనహితముగశంకరయతిచంద్రుఁడుభక్తిన్॥ ౧౮౨॥

తే-గీ॥ కాంచఁగాంచిప్రత్యాహారకలనఁదెలుపు । మున్నుకామాక్షిదనయందునున్నకతన।
నీసమాఖ్యనిజాఖ్యచేనెరపుమటియు । నెంచఁదనుమధ్యకామాక్షివీవెకావె॥ ౧౮3॥

,, అల్లకామాక్షియనునామమగుటఁజేసి । యరయనిర్బంధువందుచేనందితివాకొ।
వెలయఁదనుమధ్యయనెడిసబిందుకాఖ్య । నక్షరాత్మకమదిసాంఖ్యమవుఁద్వదాఖ్య॥

,, కామరిపునకుఁగామాక్షిగాదనుచుమె । మధ్యముఁడుశివుఁడవుటఁదన్మధ్యతనువు।
గావుననెనీవుతనుమధ్యనావటిలెదు । సార్థకాఖ్యనుగాంచితౌనంబికశివ॥ ౧౮౫॥

తే-గీ॥ శ్రీశివయెయానుశివుఁడయాశ్రీపతియని । భక్తజనులకభేదభావముఘటిల్లఁ।
గాంచిపురినుండకిచటశ్రీకాననమున । నీవుతనుమధ్యయుందువంచేఁదలంతు॥ ౧౮౬॥

తే-గీ॥ నీవుసత్యవుదనుమధ్యనీదుపేరఁ । దాదియాంతార్ణములురౌద్రివనునృసింహ।
మంత్రరాజోక్తతనుతారమహితవవుచుఁ। గ్రాలెదునృసింహశక్తివెకావెబిల్వ॥ ౧౮౭॥

తే-గీ॥ నాల్గుకొలములవారును నాలుగాశ్ర । మములవారుచతుర్దశల్మహింబుధర్థ।
భాజనులుగాఁగఁదనుమధ్యనాఁ జెలఁగెదు । వేదమాతృకనినుఁగొల్తువిశ్వమాత॥౧౮౮॥

కం॥ అనునిత్యాద్యర్థవితతి । యనువాఁడెదునందుశంకరాచార్యకృతిన్।
వినుతప్రజ్ఞతతిఁడా । లనఁగానయ్యెందునందునమృతముపోలెన్॥ ౧౮౯॥

కం॥ వినితనుమధ్యయలరియ । మ్మునికిం బ్రత్యక్షమయి ప్రమోదంబుననీ।
వొనరించిననానుతిఁజది । వినవినసిష్టార్థసిద్ధివెలయునతులన్॥ ౧౯౦॥

కం॥ శంకరవిజయమునీకో । శంకరవిజయంబునీవిజయముశ్రితులన్।
శంకరవిజయంబగునీ । శంకరవిజయముస్వవర్ణసరణిజయమెయా॥ ౧౯౧॥

కం॥ నావుడునతఁడనెనంబకి । వావైశాఖమునశుద్ధపంచమినాకు।
న్నీవగపడితీదినమున । నేవించినజనులకిష్టసిద్ధినిడుముమా॥ ౧౯౨॥

కం॥ అననానతనితనుమధ్యయ । ననుఁదనుమధ్యగనుగొలిచినాఁడవుగానన్।
దనువెడలకయేశంకర । చనుమాకైలాసముకనిచనవరమొసఁగెన్॥ ౧౯౩॥

తే-గీ॥ శంకరుఁడుబిల్వనాథుఁడైస్థాణులింగ । మగుటఁగడలందుభిక్షుకుండయ్యెనీతఁ।
డరుగునెందనితనకయియభిముఖుఁడుగ । నయ్యెననఁదోఁచునందినయ్యతినుతించె॥

తే-గీ॥ చనియెనంతటవేంకటాచలమునకతఁ । డాయువేలశిష్యులుదనుననుసరింప।
స్వామిపుష్కరిణీతీరసవిధభూమి । శ్రీనివాసునినేవించెఁజెందెముదము॥ ౧౯౫॥

కం॥ దక్షిణకైలాసంబున । నక్షీణసువర్ణముఖరినవగాహించెన్।
వీక్షించెన్జ్ఞానాంబను । ద్ర్యక్షునిశ్రీకాళహస్త్యుపాఖ్యునినీశున్॥ ౧౯౬॥

చ॥ చనియెవిదర్భదేశమునుజల్పుచుఁగన్నడసీమమున్నుగాఁ।
గనుబలునాళ్లస్వీయములఁగాంచెనెరుంగ్రకచాఖ్యభైరవా।
యనునిరసించితజ్జనులసాయుధులన్దహియించెహుంకృతిన్।
మునికపిలుండనందనకుమ్రొక్కెనవారలనేలెశూలినాన్॥ ౧౯౭॥

సీ॥ చార్వాకమతముపుస్తకభారముసుమోసెఁగడఁగిమోచెనుబాదుకలనుసౌగ।
తమతముక్షపణకకుమతముకాలప్రతీక్షణంబొనరించెఁదివిరిజైన।
మతముధాన్యాధికృతితఁగనెబౌద్ధసిద్ధాంతంబుభట్టురాజయ్యెనల్ల।
మల్లారిమతముబ్రాహ్మణధర్మమూనెవిష్వక్సేనమతముద్వార్థస్త్వమెనసె।
నంతమన్మథరాద్ధాంతమంతమొందె । శంకరుఁడుప్రత్యక్షుఁడెదురుండఁజొలుదురెవ।
రతఁడువాదోన్ముఖుండయియడరగిరులు । భిదురపాణికినెదురున్నెప్రిదులకున్నె॥

సీ॥ పాకశాసనుఁడయ్యెఁబాకశాసనుఁడుగాఁగ్రతుభుగ్గ్రణినాఁగఖ్యాతిఁగనుట।
దండధరుండయ్యెదండధరుండుగాధర్మరాజాభిఖ్యఁదానెనయుట।
నప్పతియయ్యెనయ్యప్పతిగాఁబ్రచేతోఽభినుతింగనియప్పులిడుట।
ధనపతియయ్యెనుధనపతిగాశంకరసుహృత్సమాఖ్యచేఁబ్రథితుఁడగుటఁ।
దమమతంబులునామమాత్రమునధాత్రి । నిలువదిక్పాలకులెయోడికొలువవలఁతు।
లలఁతులవువారువాదించినిఱుతురెట్లు । నరులువాదులుగాఁగవానరులుగారె॥ ౧౯౯॥

సీ॥ వాయుమతస్థుండువ్యజన సేవను జేసెశూన్యవాదిగ నాయెశూన్యవాది।
వారాహరాద్ధాంతివంచుకొనెనుదలసత్యసిద్ధాంతియసత్యుఁడయ్యె।
గుణవాదియయ్యెనగుణవాదిసాంఖ్యుండుదనదుప్రధానవాదమునఁదగ్గ।
యోగినియోగిగానెనరెఁదానసువాదియణువాదియేయాయెనంతఁగర్మ।
వాదులుపరాఙ్ముఖులయిరివచ్చియస్త। మితుఁడుగానయ్యెఁజాంద్రుండుక్షితిజముఖగ్ర।
హార్చకులుశాంకరోక్త్యాతపావృతులయి।యగపడకయుండిరిహరికిహస్తుఁడెదురె॥
సీ॥ పైతృకమతమనఁబారాశరీతరగృహముల దాఁగెభుక్తియెఫలముగ।
శేషమతంబుక్తిశేషంబుగానయియడుగంటెనిట్టూర్పులడరగరము।
గారుడమతమయ్యెగారడమనగాలిపటమసూత్రంబనంబాఱెమింట।
సిద్ధమతంబప్రసిద్ధంబుగానయియడవులఁగొండలనండఁగొనియె।
వెలయనేరకపదునాల్గువిద్యలందు। వెలవెలందులగాంధర్వవిమతమెననె।
భౌతికమతంబుశివునాజ్ఞఁబఱచెనిలిచె। సత్యముగుటనుశాంకరసన్మతంబు॥ ౨౦౧॥
సీ॥ హరదత్తగురుఁడగునానీలకంఠుతోగోకర్ణమతిభక్తిఁగొలిచెద్వార।
వతిప్రముఖ్కుఁజెల్లించెఁబాంచరాత్రులతోడసన్నుతిఁజేసెనుజ్జయినిభట్ట।
భాస్కరుతోడనవంతిజనపదముల్బాణదండిమయూరప్రముఖకవుల।
తోవిధేయతఁజూపెఁదొడరిబాహ్లికదేశమర్హాతవితతితోనడఁకువఁగనె।
నైమిశారణ్యమద్వైతనవ్యభాష్య। సురతరువులకుదోహదస్ఫూర్తినొసఁగెఁ।
బెక్కునాడులానీడలకెక్కలయ్యె। శంకరాచార్యవిజయముక్ష్మనుతించె॥ ౨౦౨॥
సీ॥ భట్టపాదునకునుభట్టభాస్కరునకునాప్రభాకరునకునాయుదయున।
కోర్వనసాధ్యుఁడైయుద్ధురుండైనఖండనకారుశ్రీహర్షునినిబలుమఱు।
వాదాజులజయించెవలనొప్పభీమయుక్తినడంచెమాగధుఁగృష్ణుఁడనఁగఁ।
గామరూపవిషయఖ్యాతునినభినవగుప్తునిహరుఁడువృకునిహరికన।
నబ్జపాదునికిడెనుమురారిమిశ్రు। నుదయనునిధర్మగుప్తునినొగినిభాస్క।
రప్రముఖులనువేర్వేరప్రౌఢిగెలిచె। శంకరుఁడుసర్వలోకవశంకరుండు॥ ౨౦౩॥
తే-గీ॥ వీరువారననేటికేపృథ్వినాఁటి। వున్నసర్వమతస్థులనోర్చెనతఁడు।
గోఱిలనొకపెట్టనుత్తరగోగ్రహణము। నందునర్జునుఁడనసుయశోర్జునుండు॥ ౨౦౪॥
తే-గీ॥ శంకరాచార్యసిద్ధాంతసరణికడ్డ। పడినవాఁడెట్టిఁడైననపయశుఁడగును।
భానుబింబంబునకునడ్డపడ్డచంద్ర। ముఁడుగతద్యుతిమానహీనుఁడగునట్లు॥ ౨౦౫॥
కం॥ ఎంతెంతదూరమగునో। యంతంతవెలుంగుబుధునికబుధుఁడరయఁగా।
నెంతెంతచెంతఁజేరునొ। యంతంతయడంగునిందుఁడర్కునకువలెఁ॥ ౨౦౬॥
కం॥ కనెగౌడపాదుఁబరమగు। రునిఁదత్ఫలమనఁగశంకరుఁడుకాశ్మీరం।
బునసర్వజ్ఞనుపీఠము। ననుమధ్యాహ్నార్కునివలెనలువొందెలలిఁ॥ ౨౦౭॥
సీ॥ ప్రాగ్దిశనెలకొల్పెఁబద్మపాదునిజగన్నాథంబునన్మఠనాథుఁగాఁగ।
దక్షిణముననిల్పెఁదగశృంగగిరిమఠంబందుసురేశ్వరుంబొందొనరఁగఁ।

బశ్చిమదిక్కునఁబరఁగించెహస్తామలకునిద్వారకమరలక్ష్మీదనర।
నుత్తరమునసుంచెసుగిఁదోటకాచార్యబదరికాశ్రమమతపరివృఢునిఁగ।
నూర్థ్వమునసుండఁదనమతముల్లమునఁద। లంచిరయోాశంకరుండుకైలాసమునకుఁ।
జనియెఁబంచాస్యధర్మంబుదనకెతగున। ఓంచువిబుధులునబుధులునభినుతింప॥

కం॥ తనుమధ్యపలనఁగలిగెం। దనుమధ్యవరమునసతనుతనుబరమందెం।
దనుమధ్యాద్యక్షరసం। ఖ్యనయినయేండ్లుండెశంకరాచార్యుఁడిలన్॥ ౨౯

తే-గీ॥ శంకరాచార్యశిష్యులుసర్వజనులు। మునుఁగవలదెశివోఽహమంచునుద్వమేహిఁ।
దత్సదోంకృతిఁదనుమధ్యఁదత్పురుషుని। నాత్మబిల్వేశుభజియించియలరవలదె॥

పృథ్వి॥ కకారమొకఁడాటచేఁ - గనసకారమాబ్రహ్మగా।
లకారమగురేఫమే - లలినభేదతన్మాడుఁగా।
నుకారమగువిష్ణువే - యొగిశమాప్తిఁబంచాస్యుఁడీ।
త్రికైక్యమునఁదెల్పునోం - కృతినిశంకరుండాఖ్యచేన్॥ ౨౧౧॥

కం॥ శివపర్యాయపదముగద। యపుశంకరుఁడనఁగశంకరాంకాప్తినహ।
మ్మపుఁబ్రణవార్థముఁదెలుపున్। శివోఽహమనిశంకరుండుస్వీయాభిఖ్యన్॥ ౨౧౨॥

సీ॥ బదరినానగుటచేఁబ్రణవమాబదరికాశ్రమమందుఁగొన్నాళ్లుసనవసించి।
నారాయణునిమనోంభోరాశిశాయినిభజియించియాతఁడుపరమభక్తి।
నందుండివెడలిఫాలాక్షుఁగేదారేశుమార్గదాయినిఁదనుమధ్యమమతి।
సంస్మరించితపోఽగ్నిసంతప్తకుండంబుసవరించివిధిమ్రొక్కసత్యమెనని।
జంగమంబైనకైలాసశైలమనఁగఁ। దనుఁగొలువనాగతుండైనతండుమీఁద।
నెక్కియాత్మాకృతినెతనయిక్కఁజేరెశంకరుండోంకృతియపువిజయముజయము॥

తాండవజవవృత్తము॥ అనిశంకరవిజయమువిధి - యాత్మఁజూఁడిదిసత్యం।
బనునర్థమువిశదపఱుప - హాయిగమునుసాపా।
యనిపాడునుహరిమురజము - నందికొనియునోంమో।
మనధింధిమనుచుఁబలికెడుఁ। ద్ర్యంబకుఁడిపుడాడున్॥ ౨౧౪॥

కం॥ శంకరునియుపాఖ్యానము। శంకరమగునిందునందుఁజదువవినఁజనున్।
బంకములుసంకటములుని। రంకుశముగనబ్బువిజయమాగురుకరుణన్॥ ౨౧౫॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య శిష్యోపజ్ఞాక్షరసాంఖ్యాచార్య పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ వినిర్మితంబై
కవిమణినామంబునంబరఁగు
శ్రీబిల్వేశ్వరీయంబను పద్యకావ్యరత్నంబునందు
షష్ఠంబగు నభోదేశబింబంబునం బ్రథమభాగము బిల్వేశభాగము.

శ్రీబిల్వేశ్వరాయనమః.

బిల్వేశ్వరీయము.

షష్ఠబింబము, అభేదేశబింబము.

ద్వితీయభాగము, రత్నేశభాగము.

ప్రియంవదావృత్తము॥ అవధరింపుమణి-హారవక్షమా। ధవనృసింహమణి-దామశోభితా।
శివదరత్నతను-శీలశ్రీకరా। తవినరత్నచరి-తంబునింబుగన్॥ ౧॥

శ్రీవృత్తము॥ శ్రీ బి ల్వే శా॥ ౨॥

కం॥ అనిబిల్వేశాభిఖ్యం। గనుభాగముఁ జెప్పియొప్పఁగాశాద్యాఖ్యా।
దినిఁబ్రాసాదముగేయము। మొనసినబిల్వేశనామముదగెడుననుచున్॥ ౩॥

శా॥ బాలుండొక్కఁడురత్నమక్కడఁగనెంబ్రాసాదముందారకం।
బోలిందానుఁడుగుప్తుఁడైమఱియునోహోవర్మయైశర్మయై।
క్రాలంజాలఁదపంబుసల్పికనియెన్ రత్నాయనాభిఖ్యనా।
రారత్నేశ్వరుఁడయ్యెబిల్వపతినారత్నేశుభావించెదన్॥ ౪॥

శ్రీవృత్తము॥ శ్రీ ర త్నే శా॥ ౫॥

సలిలవృత్తము॥ అనిసూతుఁడు। మునురెట్లది। యనివేఁడఁగ। ననెనిట్లని॥ ౬॥

రత్నదాససర్గము.

చ॥ శ్రుతమెటనయ్యెరామునకుక్షోణిజరావణుఁడెత్తుకొంచును।
ధృతిఁజనెనన్నవార్తమతితస్కరురాజసమూర్తినింద్రియ।
ప్రతతిసుఖాశుఁబంక్తిముఖురాముఁడయాత్మఁడెగెల్వుమంచదే।
శ్రుతగిరినాఁగఁబేర్వడనిశోభిలునాదమహోదయంబనన్॥ ౭॥

కం॥ తదుపత్యకఁదదభిఖ్యా। విదితమువీడుండునెందువిద్వద్వంద్యం।
బదిభాస్కరవిప్రకులా। స్పదమయికోదండరామపరిలసితమగున్॥ ౮॥

మ॥ మునుపారామునిముద్రసీతకునుదద్భాపుత్రిచూడామణిన్।
మనుజాధీశ్వరుఁడైనరామునికిడన్మాన్యుండుదానాటచే।
తనుచేర్చన్వడిజాబులాశ్రితులకంతంబొందుఁబత్రార్చఁబా।
వనియప్పాలసరాలఁదాల్చనటఁడప్పాలాంజనేయుండనన్॥ ౯॥

ఉ॥ ఉండెఁదదీయమధ్యమతనూదితమామతమందునందుఁగో।
ర్కొండనృసింహుఁడుండుక్రియక్షోణిసురుండొకరుండుతద్భవా।
ఖ్యుండుతదీయభక్తుఁడుబుగుత్తమవేదుఁడుగాధిపుత్రగో।
త్రుండుసునైష్ఠికుండుమహితుండువరిష్ఠుఁడుసద్గుణంబులన్॥ ౧౦।

సీ॥ నరసుతుఁడన నేలసురనుతుఁడునునగుధర్మైకనిరతతదానపరత।
రమ్యుండువిద్యచేసౌమ్యతమితహితసత్యభాషణములశాంతవృత్తి।
సింహసంహననుండుస్థిరతశౌర్యముచేతనంతరరులగెల్చెనరులెవరికఁక।
గణనీయుఁడతఁడెలోకత్రయజయమునఁగామరోషాశలఁగననికతన।
రాజపూజ్యుండుస్వాశ్రితరక్షకుండు।యమనియమముఖయోగాంగుఁడాత్మబోధుఁ।
డుచిత్రవేషుండుభూసురుండుత్తరుండు। శ్రీముఖాభిఖ్యుఁడితఁడెనాఁజెలఁగునతఁడు॥

చ॥ అరణియుసీతరేవతియునాటస్వభర్తృపదైక్యలాదృతిం।
బొరయకరామరామయనుభూవిదితాఖ్యనురామనామమే।
దురితనివారకంబెనసిస్తుత్యగనయ్యెఁగనేరమాఖ్యశ్రీ।
తరుణియనంగఁదద్గృహిణిధన్యయమాన్యయునైయెసంగెడున్॥ ౧౩॥

సీ॥ పతియెప్పుడనుఁబిల్వమతినెంచునోయప్పుడండనుండెడుసంవిధానకలన।
భర్తయెప్పనిఁజెప్పభావించునోదానిఁగావించితినటంచుఁగడఁకఁదెలుపు।
ధవుఁడుభుజించుచోఁదాఁజూడకుండియువలయునంతయభీష్టవస్తువిడెడుఁ।
బ్రాణనాథుండుత్తరాచమనంబొనరింపఁగానేవిడెమింపుగనిడు।
నతఁడుకార్యాంతరాసక్తుఁడయిచనమఱి। కొనెడుఁదానియతాహారమునుదదీయ।
భుక్తశేషంబుగృహకృత్యములనుదీర్చుఁ। బ్రొద్దుఁగడపెడుదయితోక్తిఁబుణ్యకథల॥

కం॥ అతిథులనభ్యాగతులం। బ్రతిదినమధికాదరమునబంధువులనుదా।
నతితృప్తులఁజేయునుసం। తతముస్వకృత్యములమఁగఁడుతద్దయుఁదనియన్॥ ౧౪॥

తే-గీ॥ ఇరుగుపొరుగులయిండ్లకునేగదుపతి। యనుమతినిఁజెందకాత్మీయజననితోడ।
నేనిమంతనమాడఁగాఁబూనదువ్రత। తతినెనర్పంగడంగదుతనకుఁదాన॥ ౧౫॥

మ॥ కనియుంగాననియట్లయుండునెవరేన్గావించినందోసముల్।
దనరందెల్పెడురెంటమూటమఱిసందర్భింపఁగార్యాంతరం।
బునవారిన్నెలకొల్పునిల్పుమదినిన్భూషింపఁగావారలున్।
మొనయంజేయదువెచ్చమెచ్చుగనుసొమ్ముంగూడఁబెట్టుందగన్॥ ౧౬॥

చ॥ పలుకదుపల్కువమ్ముగనుబల్కినసూటికినొక్కమాటగాఁ।
బలికెడుఁగల్గనక్కఱవంబదిదిన్నఁగనుండునెన్నఁడు।
న్నిలువదువాకిటన్మగలునిల్వఁగనిల్వదువారిఁగాంచినం।
దొలఁగిచనుంగనుంగొనదుతోఁచునుదల్లిగనెల్లవారికిన్॥ ౧౭॥

చ॥ పెనిమిటికింపుగందొడుగుఁబేర్మినిఁగల్గినసొమ్ములిమ్ముగం।
జనవుననేనివేఁడదెదినైరణఁగూరుటచేసదాముదా।
ప్తినలరియయ్యరుంధతిగఁదేజరిలుంబతినిన్వసిష్ఠుఁగం।
బొనరిచెనారపూరుషుఁడుపుణ్యభరంబునఁగానుభార్యుఁడా॥ ౧౮॥

తే-గీ॥ వేయునేలబహిశ్ప్రాణమాయనకల। లలనయామెకతండ్లెయలరుఁజెప్ప।
పాటునెప్పాటునోర్తురబ్రంబటుంచు। నెంచెదరువారిఁగాంచినయెల్లవారు॥ ౧౯॥

ఆ-వె॥ గుణములెన్నియున్నఁ గుదురునేసిరియది । భాగ్యలభ్యమెయగువచ్చుఁబోవుఁ।
గానఁగలిమిగొఱఁత గాఁజెప్పనగునైనఁ । గొఱఁతలేదు తనివిగొఱలుకతన॥ ౨౦॥

మ॥ అనపత్యత్వవిదూనమానసులునై యార్యోక్తమార్గంబులన్।
జననానావ్రతతీర్థసేవనములన్సత్కార్యముల్సేసిరం।
దునజన్మించెఫలస్వరూపుఁడనఁబుత్రుండుందదీయాన్వయ।
మ్మునకున్దీపమువోలెవారికిమహామోదాంకురంబౌననన్॥ ౨౧॥

కం॥ ఇతఁబిత్ర్యాణవిముక్తుఁడ । నాతతభగవద్దయననియానందాబ్ధిన్।
ప్రీతిన్మునుంగుతెఱఁగున । నాతఁడునీళ్లాడెనింటియాల్నీళ్లాడన్॥ ౨౨॥

మ॥ ప్లవవర్షంబునఫాల్గునాదిఁదదియంబద్మాగ్రజుండశ్విని।
న్గవయన్భానుఁడుగూడధర్మముననుండంగంగురుండైనిసుం।
భవసత్సౌమ్యుఁడుమీనశుక్రరవులొప్పన్నైనంహాకేయాప్తవై।
ష్ణవగేహంబునరత్నమాననఁగజన్మంబొందెనొక్కండటన్॥ ౨౩॥

ఆ-వె॥ అట్లుపుట్టినట్టియాశిశువంతట । రత్నదాసుఁడనధరంబరంగె।
విష్ణుభక్తిచేతవెలయువీఁడయ్యెడుఁ । బుండరీకుఁడనుచుఁబొగడబుధులు॥ ౨౪॥

కం॥ పరనైఱుఁగుటచేజన్మాం । తరవృత్తముదోఁపనుతుధనానినువేడ్చన్।
బోరిఁజేఁపుచనులదైవ్వత । స్ఫురణనునదైవ్వతదుగ్ధమునుగనినగెడున్॥ ౨౫॥

కం॥ తనబింబంబిలనెల్లెడఁ । బొనరుంబొరిననఁగఁబొరలబోరగిలఁగదోఁ।
గనునేర్చెనుబశ్యంతిం । గనునాదదశకమునఁగఁగనుదశదిశలన్॥ ౨౬॥

కం॥ అఱచేతులుమోకాళులు । నఱకాళ్లలకొనలునేలనానఁగనాఱున్।
నెఱయఁగదోఁగాడెడువాఁ । డఱిముఱిఁబ్రాసాదనుమషడంఘ్రియనంగన్॥ ౨౭॥

కం॥ కుడియెడమచేతిప్రేళులఁ । గడుకొనిచీఁకెడునువాఁడుఘనసాంఖ్యసుధన్।
గుడుచుననవైఖరికిము । న్నడరినమధ్యమయెసంఖ్యయగుటదగుఁగదా॥ ౨౮॥

ఉ॥ మాటలచేతనేబ్రదుకమన్పఁగస్వాశ్రితులజ్జగంబునన్।
మేటిగనాటకోయకటమిక్కిలిచక్కఁగఁబల్కురొక్కపు।
న్మాటలుగాఁగమాటలనుముద్దులుగుల్కఁగఁదేనెలొల్కఁగాఁ।
బాటిగవాఁడురత్నమనబాల్యమునంబ్రజలిచ్చమెచ్చఁగన్॥ ౨౯॥

కం॥ వెన్నునకుయోగమాయవ । లెన్నల్వుగవానికినిజెలియలుగలిగెన।
చ్చిన్నదిపితామహిదివే । ర్గన్నదిమనియున్ననల్లికనకున్నెప్రథన్॥ ౩౦॥

ఆ-వె॥ అంచుఁగాంచువారలెంచఁదల్లియుఁదండ్రి । పెంచుచుండిరిదమబిడ్డలఁదమి।
నుబ్బుచబ్బకబ్బకబ్బినలిబ్బుల । నాఁగఁబ్రోచుచుండిరేగరెడలి॥ ౩౧॥

ఆ-వె॥ వచ్చుబడికిమించివెచ్చంబుగలుగుటఁ । గాసొకందుగానికలుగదచట।
నప్పుసప్పులొప్పునెప్పులైనను । ధీరుఁడాతఁడెట్లొతీర్చుచుండు॥ ౩౨॥

తే-గీ॥ అత్తెఱంగునగృహకృత్యమమరుచుండఁ । గొడుకుదొడవులఁగోరంగఁదొడఁగెనపుడు।
మొదటికేమోసమఁటులాభమునకుఁగ్రుద్ధు। లాటయనుమాటవాటమైపాటిలెనట॥ ౩౩॥

శా॥ స్వామిత్వంబు పొసంగెఁబుత్రునకు దాస్యంబొందునింకెట్లునే।
నీమేనల్లుఁడనాదివిక్కెఁబోయెందంద్రితద్రామయో।
రామాభక్తృవియోగదుఃఖమున ఘోరంబైన దైన్యంబుతో।
నేమాడ్కిం బ్రదుకంగఁగల్గెశ్వశురక్షేమాన్నసంబో లెడుణ్॥ 3౪॥

ఉ॥ ఆపదమీఁదనాపదయెయన్నలుకంతటఁగొన్నినాళ్లకే।
చేపట్టెనయ్యయోయదియుఁజెప్పకతప్ప నెయామెతల్లిదణ్।
బాపలఁగొంచుగుంటిపురివావిరిఁజేర్చఁగనందుఁగుందఁగాఁ।
బాపవుమిత్తియాఁడుఁబసిపాపనుఁ బ్రమింగెను వేఁగిలాగునణ్॥ 3౫॥

చ॥ పెనిమిటిపోవ నేడ్చునలివేణికిఁగూఁతురు సావవంతయెం।
తనఁజనుగోరిచుట్టుపయినబ్బినరోఁకటిపోటునందగుం।
దనయునిఁదొట్టెనాగ్రహణిదల్లిమ పెూదధి నోటియోడయై।
మనెదనుపీనితో నెయనిమానసమందుఁదలంచియుండఁగణ్॥ 3౬॥

ఇం-వ॥ రక్షంతి పుణ్యానిపు - రాకృతాని । నాక్షోణిభాసిల్లెడు - నానుడిన్వాఁ।
ఉ-వ॥ వైక్షేమియోగంబును - నందెనొలిణ్ । వీక్షింపఁజంద్రుండన - వృద్ధిఁబొందెణ్॥
అనందగుంజంద్రుఁడ - టంచువానిణ్ । జనించెఁగావాఁడును - జంద్రవారం।
బునందువృద్ధిందుని - పోల్కెఁగాఁడే । దినంబదేశుద్ధ - తృతీయయాఁగా॥ 3౭॥

ఆ-వె॥ రత్నదాసుఁబ్రోచె రాజాంబసుతునిఁగా । శ్రీనివాసశర్మచిన్నభార్య।
చిన్నయమ్మయామె చేపట్టవానికి । వడుగునయ్యెనై దవదగునేఁటు॥ 3౯॥

తే-గీ॥ అతని పెదయాలుభీమమ్మయామెకన్న । కొడుకులకతండుతిరుమలగుండులకును।
జదువుఁగఱపింపవినికనిజాణతనముఁ । గాంచిమించెనువాఁడుశుకమునియనఁగ॥ ౪౦॥

కం॥ వామనచరిత్రఁజదివెడు । వామనుఁడనరూపమున నువఱ లెడువీఁడా।
వామనుఁడుఁ త్రివిక్రముఁడే । యామాడ్కి న్వెలయుననుచునవని సురులణ్॥ ౪౧॥

సీ॥ శ్రీనివాసుఁడునల్లెచిత్తంబునఁదలంచియారత్నదాసునినరయుచుండఁ।
దద్భవులాత్మఖ్యదగఁగతినాత్మలై కోయిలంగాకులుగూడియేచు।
కైవడినాబాలుఁగడుఁగడునొగిలింత్రునిష్కారణారులై నెఱియసూయఁ।
జేసితల్లిఖితముల్ చించివైతురుదైన్యదాయకవిధిలిఖితములననఁగ।
నంతెకాకవానిదౌయోగ్యతనుబాప । నొపరైరితూఁడులూనరనీరు।
గాకయెవ్వరేనిఁగలరెపాపఁగనంచ । పాలునీరు వేఱుపఱుచుశక్తి॥ ౪౨॥

తే-గీ॥ సవితృమండలవాసుఁడై నెవడుటనొకొ । శ్రీనివాసుండుపడమటినీమకేగె।
వేంకటాచలపతిఁగాంచివిష్ణుభక్తి । రత్నదాసుండుధ్రువుఁడనరాజిలెఁగడు॥ ౪3॥

తే-గీ॥ చదువుఁగర్ణామృతముఁగృతిసరసులెన్న । గీతగోవిందమునుదరంగిణిఁబురంద।
రాదికృతకృతులనుఁబాడునాడువాఁడు । చూడఁబ్రహ్లాదుఁడనఁదోఁచుసుజనులకిల॥

కం॥ మంగళగిరినరహరినెపా । సంగంగొలిచెంద్రయోదశంబగునేఁటణ్।
మంగళముప్రణవమాటనొ । సంగతినరులదిదొఱంగిచనెఁదపమునకుణ్॥ ౪౫॥

మ॥ కనెనంతంగములాంచితాంఘ్రినిఁ దటిద్గౌరింగనచ్ఛారదేం।
దునిభాస్య౯ సృణిపాశభాసితకరన్మాలాంకురాంబంభజిం।
చెనుముగ్రన్ముక్ష్మిణియీశివంగొలిచియే శ్రీకృష్ణునింబొందెనం।
చునులోకుల్దగవాకొనన్వినివలత్సుజ్ఞానలక్ష్మీహల౯॥ ౪౬॥

కం॥ ఆనందమాఘపంచమి । జానొందఁగ మేనమామస్వసుతనొసఁగిక।
ల్యాణమును జేసెవానికి । జానకిజనకుండు రామచంద్రునికివలె౯॥ ౪౭॥

ఆ-వె॥ అంధ్రుగానిపరిణయంబు విద్యాచంద్రి । కకును దర్శమంచుఁ గాదు బ్రాహ్మ।
పరిణయంబనార్తవవరవధూయుక్తి । నగుట బ్రాహ్మపరిణయంబె మేలు॥ ౪౮॥

కం॥ లౌకికసాంగత్యంబే । ప్రాకటముగఁ గలుగుకతన వాఁడొనరించె౯।
లౌకికవిద్యాభ్యాసమె । రూకయయిన నొదవదయ్యె రూఢిగ దాన౯॥ ౪౯॥

కం॥ అబ్బినది వ్యర్థమయ్యెను । అబ్బనియది సార్థకంబయైనను నేమా।
నబ్బదుగదయిటులుండం । బ్రబ్బెం బోయర్కవృక్షవర్షమన నెగుల్॥ ౫౦॥

కం॥ దైవవశంబుగ నంతట। జీవిక దొంటిదటడిందె జీవనము మఱొం।
డావడి నొదవమి వాఁడెటు । త్రైవిక్రమవృత్తిఁ గనెడుఁ దగె వామనత౯॥ ౫౧॥

ఆ-వె॥ పొట్టివానికుండుఁ బొట్టెడుబుద్ధుల । టంచుఁ గాంచువారలనఁగనగఁగ।
విన్నకన్నకృతులవిధమున గ్రంథాంత । రములఁ జేయఁ గోరు రాదు విద్య॥ ౫౨॥

ఆ-వె॥ డబ్బులేకయున్న నబ్బబ్బ వాఁడేమొ । ధనికులవిమనోరథముల నొందు।
నందరానిపండ్లనాసించు గుజ్జనఁ । గొదవసిరికిఁ గోర్కి కొదవు నెకొద॥ ౫౩॥

శా॥ ముద్రాశాలఁ బ్రతిష్ఠ నేయఁ దివురున్ముఖ్యస్వకగ్రంథము।
ల్ముద్రింపంగను దంతపత్రిక ను సమ్మోదమ్ము మైనందుధీ।
మద్రవ్యంబుగఁ గోరుఁ బ్రాభవయశోమాన్యత్వమర్థంబె లే।
దద్రవ్యేచ్ఛలభిత్తిచిత్రములుగా యంచెంచుచుండెన్మది౯॥ ౫౪॥

తే-గీ॥ పృథ్విరిక్తుని మనసుకోరికలు పెద్ద । పెదవిఁ గదలింపన గెదరు పెద్ద లేని।
యనినిరుత్సాహుఁడై యుండ నంబవాని । తోడనిట్లనె నమృతంబు దొలుకనీతి॥ ౫౫॥

కం॥ తలఁచిన దాజన్మముననె । యలవడు నొడఁగూడదేని యవున న్యజని౯।
దలఁపెటు లేనియు సఫలమ । తలఁపేయొనఁ గూడకున్నఁ దత్ఫలమెటులౌ॥ ౫౬॥

ఆ-వె॥ తలఁపుగలుగఁ గాదె తాను విశ్వామిత్రుఁ । డయ్యె బ్రాహ్మణుఁడు మహర్షి యేల।
యిచ్ఛచేతఁ గాదె యీవిశ్వమంతయుఁ । గలిగె బ్రహ్మవలనఁ దలఁపుదగును॥ ౫౭॥

ఆ-వె॥ మోక్షమందు నిచ్ఛ మొనసినఁ గదయవుఁ । దాముముక్షువనఁగ ధరణి నరుఁడు।
పొసఁగుఁ గోరనెల్ల పురుషార్థములుస్వాశ । లేనివాఁడు పుడమి లేనివాఁడు॥ ౫౮॥

ఆ-వె॥ తలఁపు విత్తనంబు దానను బూనికి । యానుబొలముదున్నుటగును గడఁక।
వానదైవికంబు ఫలసిద్ధి భాగ్యాను । సారమనుచు బుద్ధిశాలి దలఁచు॥ ౫౯॥

కం॥ చిరజీవులఁ దలఁపుము మఱి । వరముని నిమృకండుతనయు వాసవముఖులౌ।
సురలను మఱి విధివిధువిధు । ధరులఁ బ్రయత్నమునఁ బూనిక్కఁ దగఁగను సిద్ధి౯॥ ౬౦॥

కం॥ సర్వముసాధ్యమసాధ్యం। బుర్విం గన నెదియు లేదు ప్రోత్సాహుఁడవై।
నిర్వాహకుఁడవు గమ్మా। సర్వైశ్వర్యములఁ బడయఁ జాలుదువీవే॥ ౬౧॥

మంజుభాషిణీ వృత్తము.

అనియంబ వల్కవిని - యాతఁ డెంతయున్। గని సంతసంబుఁ దన - కాంక్షఁ దెల్పనీ।
కొనఁగూడుఁ గోర్కులని-యుల్లసిల్లఁగా। న నెమాతృకో క్తియె వు-డైన మాఱునే॥ ౬౨॥

ఆ-వె॥ రత్నదాసుఁ డంతరత్నాకరంబుతీ। రంబునందు రత్నరాశియనఁగఁ।
దగిన యొక్క రాజధాని మౌక్తిక పురిఁ। గనెఁ బ్రవాళ వీథిఘన హరిమణి॥ ౬౩॥

సీ॥ కాలు గేల్గడుగక మైలగుడ్డలతో నెచలు పంగుఁ గుడుపులు జన్ని గట్టు।
లిట్టి పాటులకంటె నేము గామే మేలటంచు నాలవ వారు మించమాల।
మాదిగలామీఁద నైదవ వారమే మెక్కువయనినిక్క యెక్క బండ్లఁ।
బంచమాంగనలయి మించనోవిధవలైదువలు గాఁ గేరఁ జతుర్థ సతుల।
స్త్రీ పురుష జాతులుండెడు రెండె ప్రకృతి। పూరుషాకృతులని తెల్పు పోల్కి నరగి।
యంత మోహినియయ్యెఁ గాలాంతకుఁడు గ। పోలియయ్యెను రుల్వాల్క వారెకలిని॥

కం॥ ధన విద్యలఁ బ్రబలలగుచు। వనితలు పురుషులను గెలిచి వఱలెడు తత్ప।
త్తనమును గని వెఱగందుచు। మనుగడ దన కెటులిటనని మది వగగదురన్॥ ౬౪॥

కం॥ క్రమశిక్ష విద్య లేమిన్। గ్రమాగతంబైన లేమిఁ గాను నెదవమిన్।
భ్రమదొట్టువాఁడు దిరిగెన్। సమీరహతిఁ దూలు తృణము చాడ్పున నచటన్॥ ౬౬॥

ఆ-వె॥ ఐనఁ దల్లి శిక్షనలవడె గుణములు। చదువ వ్రాయనే మొళక్తి గలిగెఁ।
గానమానహాని కార్యంబులం జూర। కెట్లొ లేఖకత నెయెనసిమనుచు॥ ౬౭॥

శా॥ తద్ధీరోభవ యన్న సూక్తిఁ గృపణత్వంబొంది విత్తాప్తికై।
యుద్ధీనుండయి యాఢ్యులం గొలువ కెవ్వన్ ధీరతార్థాప్తిహృ।
త్సద్ధామంబున శ్రీనివాసున తనిన్ దాఁ జూడఁగా వేఁడి సం।
సిద్ధార్థ ప్రదు శ్రీనివాసునిఁ గనెన్ శ్రీబిల్వనాథున్ శివున్॥ ౬౮॥

సీ॥ అందుండి వెలువడి యారత్నదాసుండు కాంచిఁ గామాక్షినిఁ గాంచి రేయి।
నగ్గుడిలోఁ బండెనం దేఁడొ ముదిపాఱుఁడయ్యనీవిఁకఁ బెంపు నందెదప్పు।
నన్ను నావారినిఁ బన్నుగా నారయుమఱవవల్ద నిచని మఱు దినమునఁ।
బెరుగూర గాయలో గిరముఁ జల్దినిఁ బెట్టెఁ బేరునీకేదన బిల్వనాథుఁ।
డనియె నెందుండువనఁగ బిల్వాటవిననె। గ్రామము న్నెయనంగఁ దిర్వలమనియెను।
వృత్తియేమనభక్తసంపత్తియనియెఁ। దెరువి దేయని చూపి యదృశ్యుఁడయ్యె॥ ౬౯॥

సీ॥ అంత నెంతయు వింతనందినందియనంగ రత్నదాసుండు దిర్వలముఁ జూచెఁ।
దొలుదొల్తఁ దద్ర్వాంతమిల యెల్లఁ దాఁ దొల్లి చరియించిన స్థలంబు చాడ్పునఁ గనుఁ।
బదపడి మలలను బలుమఱు దావలగొని యెక్కిన వి గాఁగఁ గనుఁ గొనియెడుఁ।
దరువాత నదిఁ జిరపరిచయమున్నట్లు నీవాయటంచును నీవఁ గాంచు।

నేటిపడమటిగట్టున నుత్తరముగ । నూరుగనుపట్టఁగందక మొప్పఁగోట।
యిద్దియెన్నఁడో మున్నుదానెఱిఁగినట్టు । నున్నయట్టునుదలఁచుచునూహసేసె॥ ౭౦॥

సీ॥ లేదలంగముకోట మేదినినగపడదేఱు భ్రమింగెనెయంచు నెంచి నెమకు।
బురుజులొకటిరెండుపాడవడంగకయుండఁదక్కిన వెందనిచక్కవెదకు।
గవఁకు లేవేనియుఁగనఁబడవేమయ్యెబమ్మ మైదవమోముపహానిఁగనెనె।
సిరికిరవనఁగను జెలువొందునగరెందువన్నెలఁ జెన్నొందువాడలేవ।
నిండ్లుదొడ్లయ్యెదొడ్లయ్యెనిండ్లుగాను । బండిబాటలుమాఱినట్లుండెడునని।
కాళయుక్త్యబ్దమాఖశుక్లద్వితీయ । రత్నదానుండు దానుదిర్వ్వలముఁజేరె॥ ౭౧॥

సీ॥ చేరియాతండువిచారించె బిల్వనాథుండనుముది పాఱుఁడుండునెచట।
నని లేఁడనియెఱింగెన పుడు వల్లీశుఁడక్షైవద్విజుఁడొకండు చనవునననె।
బిల్వనాథుండను వేలుపిచ్చటనుండు నతఁడెనీకచ్చటనబ్లైతోఁచి।
యొందునుదసుమధ్యయుండెడునిట దేవిమునితపంబొనరించె ముక్తిజనకుఁ।
డబ్బయిటశివదర్శనమబ్బు ముక్తి । యనుచుఁజూపెనుగోవెలనతనితోడఁ।
దండ్రిగాబిల్వనాథునిఁదల్లిగఁదను । మధ్యనారత్నదానుండుమానుగఁగనె॥ ౭౨॥

సీ॥ గుడిదనయిల్లనుకొనుచు నే వేళను మెలఁగు నచ్చట నెమెయ్యెయివలగొను।
నెఱఁగుఁబల్మఱుమఱియిరవొందఁగాఁ బారిజాతసుమంబులసరులుగూర్చి।
యిచ్చుబిల్వేశునికిచ్చ మెచ్చఁగముత్తెములుపగడములునుగలయుదండ।
లనఁగనుశివశక్తిఘనయోగసూచకమనవాగ్రమూర్థితననఁగఁగంజ।
పర్వతాభిముఖుండయిపరఁగుతండు । సోమసూత్రాభిముఖుఁడగుసుముఖుఁజెందు।
శ్రీశ్వరాభిముఖుండగుభృంగినిఁబలుమాఱుదర్శించుప్రేమెక్కనప్పుడిక్కఁగానె॥ ౭౩॥

సీ॥ తనజన్మనక్షత్రమున బిల్వపతికందు బ్రహ్మోత్సవంబు ప్రారంభమగుట।
మఖఁదీర్థవారియుమానగుటను నాఁడు పున్నమయగుటనుబోల్చిచూచి।
తనకునుదత్క్షేత్రమునకుఁ బ్రాక్సంబంధముండున దెట్టిదోయొగిఁదెలియఁగ।
వలయునంచెంచుచావాసరంబున రాత్రిసోమపరాగంబుశుద్ధమోక్ష।
మునుగనుంగొనితనుముంచుకొనినమాయ । యిట్లువీడుస్వరూపంబెయెటుఁగఁబడెడు।
జ్ఞానముననదికాలానుగంబయనుచు । మదిగ్రహించెసుభక్తినమస్కరించె॥ ౭౪॥

చ॥ కలఁగనెదేవళంబున నెకానొక తెంగన కాంగినీలవే।
ణిలలితశారదేందుముఖినీరజలోచనఁగంజకుట్మలో।
జ్జ్వలకుచవల్కలాంశుకనుభస్మసితంబరివాదినీసుగీ।
తలసితబోధితైక్యశివధన్యనుమాన్యనుమానికన్యకన్॥ ౭౫॥

కం॥ స్ఫటికాక్షసరంబెదఁబ్రా । కటముగధరియించిమించెఁగన్యకయద్రిప్ర।
స్ఫుటమానిమానసావళి । నటమటమునఁగొనియెనెయననంతనెపొంతన్॥ ౭౬॥

ఉ॥ బంగరుచాయవాని నెలప్రాయమువానిజటాకిరీటుబా।
దింగడు సొప్పి పుప్పొడినిఁదీండ్రిలుతమ్మియనంగనెమ్మొగ।

మ్ముంగలవాని రేకులనుబోలినకన్నులవానిమూర్తికా।
శింగడునెప్పవానిశివలీలునిసెక్కముని౦గనుంగొనెన్॥ ౭౭॥

కం॥ కనియంతఁదనమనంబున । ననుకొనియెనురత్నదాసుఁడాదాశీరల్।
మునిదంపతులెవరోయని । చనిచిత్పరికింగనెనటఁజంద్రాపీడున్॥ ౭౮॥

కం॥ కనియతఁడుంగాదంబరి । ఘనకావ్యముచదువుమిందుఁగనెదురహస్యం।
బనియిచ్చిదిచ్చుమొగము । య్యెనుదానన్రత్నదాసుఁడెంచెనిటుమదిన్॥ ౭౯॥

తే-గీ॥ అదెమహాశ్వేతయాతండెయానుబుండ । రీకుఁడాచైత్రరథమిదే శ్రీవనమని।
తెలియనచ్ఛోదమిదెగౌరితీర్థమిశుఁ । డతఁడెబిల్వేశుఁడనియాత్మనరసియరసి॥ ౮౦॥

తే-గీ॥ బుద్ధియద్దిమహాశ్వేతపుండరీకుఁ । డేనెరమపుత్రకుఁడనుబిల్వేశుకరుణ।
నామహాశ్వేతనేపొందియాదుబుద్ధి । మంతుఁడనుశివభక్తిసన్మాన్యుఁడనని॥ ౮౧॥

కం॥ తనమనమునధ్యానించున్ । జనకునిఁగాబిల్వనాథుస్వప్నములందున్।
గనఁబడియతఁడోగిఁదెలుపం । గనేర్చివిద్యలనునతనిఁగనెజాగ్రత్తన్॥ ౮౨॥

పథ్యాకం॥ బహుముఖములవినుతించెన్ । మహేశుబిల్వేశ్వరుఁడనుమధ్యాంబన్।
మహితకృతులొప్పఁజెప్పెన్ । వహించెఁదాఁబుండరీకవరకీర్తిన్॥ ౮౩॥

కం॥ మునుశూద్రకవైశంపా । యనులయెదురమొరయఁదొడవులారమమింటం।
జనినట్లుమాతదివికిం । జనియెనుబంజరమువానెసతిసమకొనియెన్॥ ౮౪॥

తేఁటిబోటి॥ అత్తకంటెఁగోడలుత్తమురాలని - యందఱెంచ।
నయ్యరుంధతియొకొయనసూయయోయని - యనజనులా।
రత్నదాసుజాయరామరామయొయనఁ - బ్రస్తుతయై।
సుగణఖనియనంగసుమతియనందగె - సుముఖిపేర॥ ౮౫॥

తేఁటి॥ రత్నదాసునకాదిభార్యగనగుటకు - రహివహించి।
తప్పఁగోరికయొకచాన చెప్పరాని - మెప్పమూనెఁ।
జుప్పనాతియనంగనుసుముఖికయ్యె - సూడుగాఁగ।
సుముఖికింగానియదిగదాకుముఖియద్ది - కుముఖిపేర॥ ౮౬॥

తేఁటిబోటి॥ రత్నదాసుఁడొక్కరాత్రిగలను - బ్రాంశువుడు।
ర్వాసుఁగాంచిమ్రొక్కభయముభక్తి - ప్రబ్బఁగడున్।
వినుతిసేసెనతఁడుప్రీతుఁడగుచు - వెలయుమయా।
భుక్తిముక్తిఁగనుటమూర్తివలె - శక్తిననెన్॥ ౮౭॥

కం॥ మునిదుర్వాసునిదేశ । మ్మునసమ్మణిదాసుడంతఁబోయియదృచ్ఛన్।
గనకాంబావ్యాఘ్రేశ్వరు । లనువ్యాఘ్రపురంబునఁగనిలలినుతియించెన్॥ ౮౮॥

సీ॥ విద్యత్సమయముల వేచియుండుటమానెవిద్యద్వినుతుఁడైనవిబుధుఁడయ్యె।
వృత్తాంతమొరులచేవినుటయుఁదామానెవార్తాశిపత్రికాస్వామియయ్యె।
ముద్రాక్షరములనుమొగిఁగూర్చుటయుమానెముద్రాక్షరాధ్యక్షముఖ్యుఁడయ్యెఁ।
బ్రభులపజ్జనునిల్చిపనిచూచుటయుమానెఁబనివాండ్రుదనుఁగొల్వఁబ్రభువయ్యెఁ।

దానమునుగోరుకోర్కులుపెనరసఫల । ములుగమహాత్మువరంబెంచెముదముఁగాంచె।
ధాన్యమటఁగవణిగ్వృత్తిధర్మముఁగనె । రత్నదానుఁడుశివశంకరప్రసక్తి॥ ౮౯॥

సీ॥ శ్రీకాళహస్తిలోఁ జెలఁగెడుజ్ఞానాంబ స్వప్నసందృష్టయైపాడఁదాను।
గీతములనుగోరెఁ బ్రీతినాతఁడొనర్చియర్పించెశ్రీకాళహస్తిపతికి।
రత్నదానునివత్సరమొకండుదనదండగుహుఁబోలెఁదగనుంచుకొనిప్రియమున।
బిల్వనాథక్షేత్రవిభవంబుఁదెల్పెనునెలకొల్పెరాజధానినివినుతుఁగ।
మహితనుజీవనమ్మునెమ్మదియుఁగుదుర । విహితవిబుధావళులతోడ వెడలివాఁడు।
వెండియునుబిల్వవనికేగెఁ బ్రీతిచేతఁ । దల్లిదండ్రులఁగొలువంగధర్మబుద్ధి॥ ౯౦॥

ఆ-వె॥ అరిగినీవయందునవగాహమొనరించి । దేవళమునుగాంచితెల్విఁగాంచి।
తిరిగిపుట్టమికయితిరిగిపుట్టినయట్లు । ఎలగొనియెనుమ్రొక్కెనిలనుజాఁగి॥ ౯౧॥

మాలిని॥ కనుఁగొనెఁదనుమధ్యన్ - గౌరినిన్ లోకమాతన్।
గనెజగదధినాథున్ - గాంతుశ్రీబిల్వనాథున్।
దనదురితమునెల్లన్ - దగ్ధముం జేయుమంచుం।
గనుమనుచునుసాష్టాం - గప్రణామంబునేనెన్॥ ౯౨॥

కం॥ పాపుఁడనుబాపకర్ముఁడఁ । బాపాత్ముఁడఁబాపభవుఁడఁబాపిష్ఠుఁడనా।
పాపములనెల్లఁబాపుము । కాపాడుముశివశివయనికావించెనతిన్॥ ౯౩॥

ఉ॥ శంకరనాకునీవటకుస్వప్నములందునుజిక్కుపల్కులన్।
బొంకముగాఁగనేర్పితివిపొందితిసాహితిగద్యపద్యముల్।
వంకరపాటలాటలునుబాటలెఁగానినుబుద్ధిగాననే।
వంకనుబోదుభేదమునఁబ్రబ్బునెభక్తినెముక్తియోశివా॥ ౯౪॥

ఏకావళి.

శ్రౌతస్మార్తాగమికములగుబలు - సత్కృత్యములనుదగఁజలుపన్।
శాస్త్రనిషిద్ధాచారంబులఁగడుఁ - జెలువుదునేమనఁగలనింకన్।
తదుభయదోషప్రాయశ్చిత్తము - దగునీసంస్మృతియనుచెటులేన్।
శివశివయనుచేస్మరింతుననునెటు - చేసెదొశివశంకరశ్రీశా।
ననునేనెఱుఁగనునినునెటునెఱుఁగుదు - ననుకొందునునజ్ఞుఁడనేమో।
అందఱింద్రునినుసర్వజ్ఞుండని - యాత్మజుఁడనునీవాత్మవుగా।
జ్ఞానమునాకిడుమిడవేనీకే - కలిగెదుసడిగదుఁగాంతువయా।
పొగడినఁదెగడినఁబోరయనుఖేదము - ముదమనెదేననుఁబ్రోవుదయన్।
ధ్యానింతునునినుస్మరియింతునునీ - యాఖ్యన్బాజింతునునిన్నున్।
తెలిసితిసగుణోపాసనగాదనఁ - దెలుపునిర్గుణార్చనముశివా॥ ౯౫॥

ఏకావళి॥ ప్రాసరహితముగఁబరఁగినరత్నా - వళియేకావళియానెటులేన్॥

జ్ఞానవృత్తము.

అజ్ఞానముఁదొలఁగింపుము - సమ్మతిఁబరమేశా।
సుజ్ఞానముఁగలిగింపుము - చొప్పడఁగనుమేశా।
ప్రజ్ఞానముగదబ్రహ్మము - భక్తునికిడుమీశా।
విజ్ఞానముశివమీవని - వేఁడెదశివప్రీశా॥ ౯౬॥

రథోద్ధతావృత్తము.

ఆసదాసులగు - నట్టివారలే । దాసులెల్లరకుఁ - దారెయాదుర।
ద్దాసవృత్తిననుఁ - దార్కొనంగనీ । కోసదాశివవి - భూవరంబిదా॥ ౯౭॥

తోటకవృత్తము.

అనివేఁడఁగశంకరుఁ - డట్లగునం । చనెరత్నమనీదుమ - హాచరితం।
బునెఱింగినదాస్యము - వోయెదునం । చనెఁగోర్కినిమించుమ - హార్థమిదా॥ ౯౮

రత్నావళి.

దాంపత్యంబునుధర్మముసంతతి - ధర్మముశర్మముదైవికమై।
సొంపఱఁగల్గెడులేవడిసాఫులఁ - జొప్పడునెప్పమిదిట్టతనం।
బింపగునీతినుబోధముమానుష - మీశ్వరభక్తిజగద్గతివీ।
క్షింపఁగనానిటరత్నదాసకృతి - శ్రీకరమీయదిచెలఁగునిలన్॥ ౯౯॥

అమృతవాహిని॥ ఈరత్నదాససర్గంబు । నేరేనిచదువన్వినన్।
గోరంగలరభీష్టంబు । ల్వారలెల్లనుబెల్లుగన్॥ ౧౦౦॥

ఇది రత్నదాస సర్గము.

రత్నావళి॥ విలసిలురత్నావళియనుపద్యము - విద్వద్వంద్యంబయిప్రాసో।
జ్జ్వలమయిపాడఁగనెల్లరువినము - ప్పదిదినములనెలవలెనెలనా।
నిలలలివర్ధిలనూతనముగఁగవు - లెక్కువనుక్కువఁగనఁగొనఁగాఁ।
జెలువుగముప్పదిమాత్రలఁబాదము - చెల్లవిరతిపదునేడింటన్॥

రత్నగుప్తసర్గము.

శా॥ సారాచారగురుండు యోగకలనాచార్యుండు శైవాగమో।
దారుండాంగిరసప్రభూతుఁడు భరద్వాజుండు ప్రాసాదమం।
త్రారాధ్యుఁడు మానిగణ్యుఁడు సుబ్రహ్మణ్యుండు పుణ్యుండటన్।
శ్రీరత్నేశ్వరు బిల్వనాథు శివుని న్సేవించి సంప్రీతుఁడై॥ ౧॥

కం॥ గీతామృతవర్షదుస । త్ఖ్యాతునతున్రత్నదాసుఁదాఁగనియనియెన్।
ప్రీతుఁడయి రత్నగుప్తుని । రీతిఁదన రెదీవు శివసమృద్ధినటంచున్॥ ౨॥

చ॥ అనుటయు రత్నదాసుఁడు మహాత్మ యెవండల రత్నగుప్తుఁడా।
ఘనుని చరిత్రముం జెపుము గారవమార ననంగ నాతఁడు।
న్వినుమని చెప్పఁగంగడఁగె బిల్వపతి న్వినుతించి రత్నగు।
ప్తుని చరితంబుఁ జిత్రముగ భూరివచో౽మృతవృష్టిఁ దుష్టిగన్॥ ౩॥

ఉ॥ సారతరంగిణీసుకృతసమ్మిళితాంచితగోమతీసరి।
త్తీరవిరాజమానము సుధీనుత మొక్కపురంబు కుంభినీ।
హారగనాయకంబనఁగ హర్మ్యగవాక్షమృగేక్షణాస్యనీ।
హారకరాశయాగతఖగాప్తము భామతినాఁగ భాసిలున్॥ ౪॥

మ॥ వినుతాత్మీయకులోచితార్జితమహావిత్తౌఘసంయుక్తుఁడై।
ధనదుం డేయితఁడంచు నెంచఁగ జనుల్ధాత్రీశమిత్రుండునై।
ధనగుప్తుండను వైశ్యుఁ డీశ్వరదయాధన్యుండు మాన్యుండొకం।
డెన లేకుం డెడు నందు నిందిరకుఁ దా నిల్లై సముల్లాసుఁడై॥ ౫॥

సీ॥ కనుఁగాక మేల్కని కరితురగంబుల నెక్కుండు వాకిట నెన్నియున్న।
వినుఁగాక మంగళవినుతుల రానీఁడు తనతోడ నొకని నేననుచరుని।
జనుఁగాక తాఁబాదచారియై స్యందనాందోళికారోహణతోష మెనయఁ।
డనుఁగాక భక్తిమై హరినామ మల్లనఁబలుకం డెవరిఁగన్నఁ దొలఁగుఁ దానె।
యిట్లు గోమతి కనుదిన మేగి యందు । స్నానసంధ్యాదికార్యముల్సలిపి పరిమి।
తంపు దక్షిణల నుక్షితిదైవతతతిఁ । దనిపి చను నెంచు నింటికా ధార్మికుండు॥ ౬॥

శా॥ ఇక్కన్నెక్కొనియుండు నెల్లపుడు నూహించు న్సమార్జింపఁగా।
రొక్కం బెవ్వరిఁగన్న నవ్వుమొగమై మ్రొక్కున్నియుక్తస్థముల్।
లెక్కల్దాఁ బరికించు వెండియు నుదల్లేఖౌఘముల్దాఁచుఁగా।
సొక్కుండు న్విడువండు వడ్డి నధమర్ణోపాయముల్వాయఁగాన్॥ ౭॥

ఆ-వె॥ అందఱుందుర తనికన్నియుఁగలవంచు । నైన లేవుగొన్ని యరయ నరయ।
స్వాంతమందు నెందుఁ బరసతీరతి వంచ । నమున సత్యభాషణము నిజముగ॥ ౮॥

చ॥ జలధికిగంగభంగినిశచందమునన్నెఱచందమామకుం।
గలదలనెట్టికింగృహిణిగాంచనచంపకమాలికాకృతి।
న్నలవియెమెన్నఁగాసురభియంచునభిఖ్యవహించెసాధ్వియా।
చిలుకలకొల్కియార్యయఁటచిత్రమెసర్వగుణాఢ్యయాటయున్॥ ౯॥

సీ॥ అధిపాజ్ఞకసధీనమైమెలంగెడునెట్లొతత్ప్రార్థితయునగుఁదగననయము।
తళ్కుబెళ్కులఁజూడఁదానెఱుంగకయుండునెట్టులోనాథునినింద్రుఁజేయుఁ।
బలుకప్పదొలఁగనవ్వకయుండునెటులొతాఁదనుపుఁగాంతచకోరమునుమునుకొని।
యంటినఁగందెడునంగవల్లికతోడవల్లభులోఁగొనుబలిమియెట్లొ।
యెఱుఁగుఁగాకాకెయెటొయేరికెఱుఁగవచ్చు। నచ్చెలువచెల్వుదెల్వియునమితసంప।
దయనుదయితానురక్తియుఁదలఁపవాణి। యారయనవిధినిర్మించినట్లుతోఁచు॥ ౧౦॥

కం॥ కాంచనలతారకోటులఁ। గాంచినవాఁడయ్యునంతకంటెనధికగాఁ।
బంచలకారన్భార్యం। గాంచునతండామెమగనిఘననిధిఁగఁగనున్॥ ౧౧॥

కం॥ కలిగెనుగొమరుండొకరుం। డలనలకూబరుఁడనన్జయంతుఁడనంగా।
నలినరిపుఁడనమరుండనఁ। దలిదండ్రులప్రేమచెప్పఁదరమేదరమే॥ ౧౨॥

ఉ॥ పేరిడెరత్నగుప్తుఁడనిబిడ్డనికిన్నకలోచితక్రియా।
వారమొనర్చెఁజేసెమఱిద్వాదశవత్సరమందువడ్గుఁబెం।
పారఁగనెల్లవిద్యలమహాఘునుఁజేసెనుసూరులెన్నఁగా।
నారయువానిఁదానెతనకబ్బకయబ్బినలిబ్బికైవడిన్॥ ౧౩।

చ॥ తనకులవిద్యముఖ్యముగఁదద్దయునెద్దికనేర్పనేర్పత్రి।
ప్పెనుదనవీటమాటికినిబేర్మినిలాఁతిపురంబులన్విలాఁ।
తినిఁదనయుంజిత్రశ్రమునిఁదిన్నగఁబన్నుగఁజేసెవానిమీ।
ఆనుధనసంచయార్జనముఱంగనొనర్చెనునేర్చెనాతఁడున్॥ ౧౪॥

కం॥ అంతటధనగుప్తుఁడుదన। కెంతోసంతోషమొదవనిల్లాలికినెం।
తెంతోతదగ్రజాత్మజఁ। జింతామణిఁగోడలినిఁగఁజేసికొనెఁదగన్॥ ౧౫॥

తే-గీ॥ పనులయెడబానిసగఁగర్జమునకుఁగడఁగు। నెడనుబ్రెగడగరూపునఁగడలికూఁతు।
రుగనునైరణఁబుడమిగనెగడుకూర్మిఁ। దల్లిగనునెజ్జలంజెగఁదగునదియొగి॥ ౧౬॥

కం॥ అత్తదనమగనికేతగఁ। జిత్తమురంజిలఁగమెలఁగుఁజిన్నదికోడల్।
పొత్తుగమగనికిమామకు। నత్తకునటులగుటఁగోడలత్తనుమించెన్॥ ౧౭॥

ఆ-వె॥ అత్తలేనికోడలుత్తమురాలను। టల్లకోడలియెడనమరదయ్యెఁ।
గోడలుండనత్తగుణవంతురాలను। టల్లయత్తయందుఁజెల్లదయ్యె॥ ౧౮॥

కం॥ తలిదండ్రులాలుమేలుగ। నలరఁగనారోగ్యభాగ్యహర్షంబులున।
ట్లలవడనుమతియుశాస్త్రము। గులవిద్యయుఁగూడరత్నగుప్తుఁడుకృతియై॥ ౧౯॥

సీ॥ జననీజనకగురుజనులనుగననిల్చునిల్చిపల్కెడుబత్తినివ్వటిలఁగ।
శ్రద్ధాళువైకర్మజాతంబునొనరించునొనరించికలలఁజింతనమొనర్చుఁ।

బెట్టినదే దేని బిఱబిఱ భుజియించు భుజియించి పిత్రాజ్ఞఁ బుచ్చుఁ బ్రొద్దు।
నలయక లెక్కలనన్నింటిఁ బరికించుఁ బరికించి చేవ్రాలు పరఁగఁ జేయుఁ।
గినుకయెట్టిదో యెఱుఁగండు క్రీడనేని । బొంకఁ డందఱుఁ బనవ లెబుద్ధిఁ దలఁచు।
దాననిరతుఁడు దారుండు గానరత్న । గుప్తుఁ డత్తండ్రి నిన్మించె గురుతఁ గాంచె॥ ౨౦॥

చ॥ కసరక యర్థమర్థులకు గారవమారఁగ నిచ్చు నిచ్చలున్।
వినువక సన్మృదూక్తులను బ్రీతులఁ జేయును వారి నేరినే।
నసదు గనెంచి మించఁడు మహాబలవంతుఁడునయ్యు నన్నిటన్!
ససియనిమానకూనుఁ బోరి నైరణ సత్కృతి గాఁడె చూడఁగన్॥ ౨౧॥

చ॥ వినయసమంచితంబయిన విద్య యగర్వయుతంబు గాని శ్రీ।
యనుబర సుందరీవిముఖతోర్జితయావనము న్నకృత్రిమం।
బనఁదగు నంచము న్రదికరత్నైక్యకృతాంచిత కార్యముం జగ।
జ్జనవినుతాత్మవర్తనముఁ జక్కఁగ నెక్కొనియుండు నక్కడన్॥ ౨౨॥

చ॥ అలరుచునుండెఁ దండ్రియు నిజాత్మను నాత్మజు సత్ప్రవర్తనం।
బలవడఁ జూచు చెంతయుఁ గృతార్థతఁ జెందితినంచు నెంచుకొం।
చెలిమినిఁ గొంత కాలమున కెన్నెను సన్నుతుఁ డేని దుష్టసం।
గలసితుఁడైన భ్రష్టుఁడగుఁ గావలుఁడై చెడునంచు నంతటన్॥ ౨౩॥

చ॥ హరికథ గీత నృత్తములనంచిత వాద్యములన్మహామనో।
హరముగ విస్తరింతుమని యాపటుఁ బల్వురు చేరఁ జొఁగిర।
త్తరుణుఁడు వారినెల్లరముదంబునఁ బెల్లుగఁ దన్పుచుండె స।
త్కరణములొప్పఁ జేయుచును గాంచె నుతిన్రనికప్రభుండనన్॥ ౨౪॥

ఉ॥ నాటకసత్ప్రదర్శకులనల్వుగఁ బల్వురు చేరి కూరిమిన్।
గాటముగాఁగ మూఁగిరనిక ప్రవరుంబొనరించి రాటలన్।
మాటికి నాకిరాటు నటమాన్యుఁడ తండయి నాకిరాటనన్।
బోటిగనిచ్చుచుండె మణిభూషణవిత్తవరాంబరంబులన్॥ ౨౫॥

కం॥ ఆరత్నగుప్తుఁ డంతన । నారత సంగీతరక్తి నల్వుగఁ బాడ।
న్నేరిచెనే చెవిపంచి । న్స్వరకొసఁగు గాయకనటవైణికతతికిన్॥ ౨౬॥

కం॥ అంగనల సంగతిం గో । మ్ముంగలము నిధపము వపలిమున్నన్నట్లా।
బంగారువంటి కోమటి । సంగీతము చేత బేరసారములుడిగెన్॥ ౨౭॥

మ॥ ధనగుప్తుండు నిజాత్మసంభవు నివృత్తంబంతయుం జూచి చూ।
డనియట్లుండియుఁ గొన్నినాళ్లు సతితోడం జెప్పెనప్పాత్తిమే।
ల్దనరంగాఁదన మేనకోడలికి నత్తన్వీశిరోరత్నమా।
తనికిందోఁపఁగ గేళికాగృహమునం దాఁ జూపి చిత్రాకృతుల్॥ ౨౮॥

ఉ॥ కంటివె ప్రాణనాథ మృగకాండము వ్యాధుని వేణునాదమున్।
వింటకు వచ్చి చిక్కువలబిత్తరమందుచుఁ జూచుఁ ద్రాఁచ యో।

కంటకుబుజ్జి పాటవినిగ్రక్కునఁబుట్టదొఱంగియాడెడుం
బంటవలంతి గానమగువాగురమర్త్యులకంచు నెంచెదన్॥ ౨౯॥

కం॥ నావిని నాయకుఁడెంతయు । భావజ్ఞుండగుటఁదనదుప్రాజ్ఞత మెఱయన్।
దేవీసంగీతాజ్ఞులు । భావింపమృగాహులంతభవ్యులెయనియెన్॥ ౩౦।

చ॥ పదపడితల్లియక్కొడుకుఁబజ్జనుబుజ్జగ మొప్పఁజేర్చియా।
యదనున నేర్చినాఁడవాకొయక్కఱపూలిన గాన మేలరా।
వదలిన మేలునీకున నెవాఁడుఱకమ్మరొ పాలుగ్రోలినన్।
విదితములౌఁజవుల్వేలయు వేద్యములేయవివానినానమిన్॥ ౩౧॥

ఉ॥ నావుడుఁదండ్రియిట్లనియె నాయన నాయెడనీకు గౌరవ।
శ్రీవిలసిల్లు నేనివిడు చెచ్చెరమచ్చిక గానమందిదాఁ।
బూవెయనర్థకంబాగిని జొప్పడుదుర్వ్యయమంతనంతయుం।
బోవుధనంబునీవు చెడిపోదువటంచుఁదలంచెదన్మదిన్॥ ౩౨॥

కం॥ సంగీతమునరు నాదిభు । జంగోత్సంగునిఁగఁదుదిభుజంగుఁగఁజేయున్।
ముంగలఁబొంగించుందుదఁ । గ్రుంగించుఁబయోముఖవిషకుంభంబుగదా॥ ౩౩॥

ఆ-వె॥ అనుచుఁ జెప్పఁదండ్రికల్లనఁగొడుకిట్టు । లనెభుజంగతాప్తిపొనరదేని।
గానమానఘముగాయనజనకుండు । పుట్టఁజేయి పెట్టునట్టులనియె॥ ౩౪॥

తే-గీ॥ నారదాదులుగానవిశారదులయి । బాజుఁగులై రోటుమాటలు పొదలెనాను।
గూనఁబెంచినగండాయెఁగూటికుండ । కయ్యెఁజేటంచుఁగొమరుఁడయ్యయ్యయనఁగ॥

తే-గీ॥ తండ్రికొడుకులతగవును దానుదీర్చె । సురభిమాధ్యస్థ మొనరించిశూలజోలి।
లేకనేరంగ గానంబుజోకమీఱ । వానినేమియుననకుండవలనెఱింగి॥ ౩౬॥

ఉ॥ అంతటరత్నగుప్తుఁడునిరంతరగానకలావినోదమం।
దెంతయు వేడ్కఁగాంచుటరహిన్వినితిన్నఁగఁజేరవచ్చిర।
త్యంతవిలాస పేశలనయప్రణయోక్తిజితార్యకోటుల।
శ్రాంతనటీవిటీసురతసంఘటనాటులు చేటులేపునన్॥ ౩౭॥

చ॥ అనెనొకరుండుధర్మఫలమారయఁగంబురుపార్థమర్థమే।
ఘనమనితత్ఫలంబగుటఁగామ పుమర్థ మెముఖ్యమంచొకం।
డనియెమఱొక్కఁడెంచెఁగన నాత్మసుఖంబెపరార్థమంచితం।
బనిమఱియొక్కరుండనియెనంతయుభాగ్యవశంబటంచొగిన్॥ ౩౮॥

సీ॥ దేనలీనాత్మఁడై తెలియఁడహమ్మనియానందమదియెబ్రహ్మమనెనొకఁడు।
గానంబుననుగాకకలుగదువేఱొండు పాయంబుననటంచుఁబలికెనొకఁడు।
పరికింపఁగానెల్లవారికబ్బునెయది చెలువలసొమ్మని చెప్పెనొకఁడు।
వారలందఱకునువలనొప్పఁగల్గునేయంగన కెపతెకోయనియెనొకఁడు।
బాలమేలనెఁబాడఁగాఁబోలనొకఁడు । తరుణిగాత్రంబునకున నెఁదవిలియొకఁడు।
ప్రౌఢజంత్రమునకున నెఁబ్రౌఢినొకఁడు । వనితయదిదంటయన్నింటననియెనొకఁడు॥

కం॥ అనవుడు నరత్నగుప్తుం । డనుమోదముమీఱ నడిగె నదియెవ లెయటుం।
చనె నొకఁడు పులుఁగు వలఁదగి । లినదని మదిఁదలఁచి నెచ్చెలీ వినుమనుచున్॥ ౪౦॥

ఉ॥ రామనురూపసంపదభిరామని కామకలాకలాపస
ద్ధామను గీతలాస్యగుణతర్పితభీమవిపంచికాంచితో
ద్దామ సదాదృతోక్తితతి దామను మాన్తుని లేమయేమొనా।
హేమయనంగఁ బణ్యసతి యిప్పురి నొర్తు వసించు గణ్యయై॥ ౪౧॥

కం॥ అనవిని మఱియొకఁడాహా । ఘనురాలది గణికయొ సురకాంతారత్నం।
బనఁ జనుఁ దద్దర్శనమున । ననిమిషులైర కురులనుచు నాల్కఁ దలఁచెదన్॥ ౪౨॥

చ॥ అదియవు నిత్యయౌవనశుభాంగి బినుంగదియంగి వృద్ధనేన్।
త్రిదశు నెనర్చుఁ గాంచ నొనరించు సురేంద్రమునిఁ గాఁగఁ బల్కఁ బా।
పదారగఁ జేయు నాటమఱి పాటను వీణియమీటు నేనిధా।
తదయితయౌను గన్నసిరి తాఁ బరువంబున నార్య చూడుమా॥ ౪౩॥

చ॥ అనన నొక్కఁడుక్కనన హాయహహాయదియోపయోధిమం।
థనజనితామృతాహరణదర్పితదైత్యవిమోహనార్థసం।
జనితసుధాప్రదానకృతసర్వసుపర్వసుపర్వపార్వతీ।
ప్రణుతయయౌను గావున నెభావభవారినిఁ జేయు శ్రీయుతున్॥ ౪౪॥

కం॥ నారత్నగుప్తుఁ డాదట । ధీరతమీఱంగఁ బలికె దిగులొందఁగవా।
రీరీతి న్వారాంగన । మీ రెంచుటఁ గాంచ నాకు మీపొందగునే॥ ౪౫॥

సీ॥ వసుతృణాశను నెల్లవారితోఁ గ్రీడించుఁ బశువుగాదే చూడఁ బణ్యసుదతి।
వావిదప్పి రమించు వలనొప్ప వలపించు బలుపిశాచము గాదె వారనారి।
మంత్రతంత్రంబుల మతిఁబాపు రుజఁజూపు క్రూరరాక్షసి కాదెరో వెలంది।
యిల్లంద్ర పెుగిలించు నేమఱఁ ద్రుంగించుఁ బెనుమిత్తియే కాదె వెలవెలఁదుక।
జాతిగౌరవాశ సర్వమంగళముమ । ర్యాదలేదు శూన్యమాకృతజ్ఞ।
తయనదయయొసున్న దగునె ధార్మికునకు । నాటవెలఁదిఁ గలఁపన ఘుమగుహార॥ ౪౬॥

కం॥ అనుడు నుగుంభెన కాఁడొకఁ । డనియెను గదుకొని దిటవున నతిచతురతతో।
గొనమరయకదోసంబే । ముసుకొని పలుకంగఁ దగునె బుద్ధిఁదలఁపుమా॥ ౪౭॥

సీ॥ సతుల పాతివ్రత్యసంరక్షణార్థమై కల్పింపఁబడినారు గారె వారు।
శ్రీకృష్ణకాంతలన్ శ్రేష్ఠతఁ గన్నారు గారె యందఱకుపకారిణులుగ।
దేవాలయములలో దేవదాసులు లేరె బోటుఁగులకే న్దైవభజనఁ గఱప।
దేవలోకమునందు దివ్యాంగనలు లేరె రంభాదులుం బణ్యసంచరణలు।
చూడ నిత్యసుమంగళుల్సుఖదలఖిల । కలలఁ గుశలలు భోగార్హ లెలమి నెల్ల।
వారికగుదురు భోగినుల్వారుగానఁ । బణ్యసతులన్న నవుదురు పణ్యసతులె॥ ౪౮॥

ఉ॥ నావుడు రత్నగుప్తుఁడు మనంబున నెట్లు ఘటిల్లునక్కటా।
యీవఱకే సతీవ్రతుఁడనింకిటువారసతీరతుండనై।

యే విధిదుర్యశంబునువహింతునుమానుదునన్నగానవి।
ద్యావిభవంబుగల్గదుగదాయనియెంచెవిలోలదోలనాఁ॥ ౪౮॥

తే-గీ॥ హేమకుందగురత్నంబు హేమరత్న । మునకుఁదద్యోగమేగుణమునను హార।
మగునుమదనునికనెనెుకండంతనెుకఁడి । తండుహేమాశ్రయుండనేఁదగఁజతురత॥

మ॥ అది రారాదిటకేగ రాదటకు నేనయ్యింతి మేల్బంతి నె।
ట్టొకవుం గాంచుటనాకు నేకరణినానెుక్కండుచక్కంగనం।
గఁదవుంగోవెల కేగబాగి వుదు వేడ్కంజూడ్కికిన్వొందుగం।
బొద మేయామనిపండుగుంగనన నెంబొల్పొందియానెట్టియుఁ॥ ౫౦॥

ఉ॥ పంపెశివార్చనార్థముగభక్తినినిష్కసహస్రమాగుడిం।
బెంపెసలారనుత్సవము పేర్మినినాఁటికెధర్మకర్తకుఁ।
సొంపుగగోమతిస్మనిఁగినూత్నదుకూలములన్ధరించిక।
ట్టింపుగబొట్టుఁబెట్టుకొనియీశ్వరులన్భజియించిపిమ్మటఁ॥ ౫౧॥

కం॥ తనయనుఁగులతోడంగుడి । చెనుగుడిదిప్రసాదమిద్దిశివ సేవఫలం।
బెన నెనుబగటికినిటులిం । కనుమేల్రేయానని చెలికాంద్రాడంగఁ॥ ౫౨॥

ఉ॥ ప్రీతిగమెక్కిగ్రక్కునను వెల్లని మేల్సరిగంచువల్వలఁ।
బ్రాఁతిగఁదాల్చిగంద మొనరంగనుబూసియుఁబూనిసొమ్ములఁ।
జేతమురంజిలంగు సుమశేఖరుఁడై తిలకంబుదిద్దియుం।
జేతవిడెంబుఁగై కొనియుఁజిత్తజుఁడీతఁడనంగవెల్వడెఁ॥ ౫౩॥

చ॥ కనుఁగొనెరత్నగుప్తుఁడటఁగాంతలతాంతనితాంతవాసనా।
వనవనమందునుత్పలినిపజ్జనుజంద్రికఁజంద్రకాంతశో।
భను జెలువొందుసౌధమునభానిలుశ్రీశివులన్భజించెస।
ద్ఘనతవహించెఁదత్క్షణమకాంచెను హేమఁదటిత్ప్రభఁ శుభఁ॥ ౫౪॥

కం॥ అది హేమరత్నగుప్తుని । మది నెఱుఁగుటానతనికిఁదన మణిమయభూషల్।
విదితములగుటకొమనమిఁకఁ । గదియుదమిటులని తెలుపనెుకని కేల్మోడ్చెఁ॥ ౫౫॥

చ॥ గవి నెనఁదీసితంత్రులఁదగంగనుమీటిబిగించి మేళగిం।
చివితతతానరాగములఁ జెల్వువుపల్లవులంబదంబులం।
బ్రవిమలరీతి దేశ్యగతిరంజిలసాహితులుఁ స్వరావళుల్।
వివిధవిచిత్రవైఖరులవీణనుబాడెనభేదసిద్ధిగాఁ॥ ౫౬॥

శివ వృత్తము॥ వన్నెఁగన్నవాఁడ । వున్నహాఁడవీడ । నిన్ను నెన్నుచున్న । నన్ను నేలుశ్రీశ॥

శంకర వృత్తము॥ శంకరశివశంకరశివ - శంకరయనరే।
శంకరిశివశంకరిశివ - శంకరియనరే।
పంకములఋఁబుణ్యములుశి - వంకరములుగాఁ।
బొంకములగుమీకెపుడును - బొంకముకనఁగా॥ ౫౮॥

శివశంకర వృత్తము॥ శివశంకరశివశంకర - శివశంకరయనరే।
శివశంకరిశివశంకరి - శివశంకరియనరే।
శివుఁడాత్మగశివబుద్ధిగఁ - జెలువొందఁగఁగనరే।
శివుభక్తినిభజియింపుఁడు - స్థిరసౌఖ్యముఁగనరే॥ ౬౦॥

దేవవృత్తము॥ కావలెమాకావలెమా - కావలివీవీశా।
కావవలెఁబ్రోవవలెఁ - గామముఁగామేశా।
నీవలెఁదానీవెవఁడా - నీవిడుశ్రీశ్రీశా।
దేవమహాదేవమహా - దేవమహాదేవా॥ ౬౧॥

దేవజాతి॥ కావవెనీవెందటిసెనో - గరళగళాశంభూ।
భావింతురు సేవింతురు - భక్తులకిడుశుభముల్।
నీవుసదాశివుఁడవుగద - నీనతులుసశివులే।
కావలయునుగదశంకర - కరుణింపుమునన్నున్॥ ౬౨॥

మనోహరవృత్తము॥ దేవదేవశర్వసర్వ - దేవసేవితా।
సేవసేయుచుందునిందు - శిష్టభావితా।
కావవయ్యనన్నుమున్ను - కాలకంధరా।
సేవకుల్భజింతురింత - శ్రీదశంకరా॥ ౬౩॥

మనోహరజాతి॥ సర్వమంగళాన్వితాంగ - చంద్రశేఖరా।
సర్వమంగళంబులొసఁగు - సదయశంకరా।
నేర్వఁగొలువనెరులఁగోర - నిన్నెకొల్తురా।
శర్వనన్నుఁబ్రోవనీవ - చాలెదీశ్వరా॥ ౬౪॥

సీ॥ ముందుగోపురతత్త్వమునుబొరిఁబరికించిప్రాకారతత్త్వంబుఁబదపడికని।
ముఖమండపముతత్త్వమునుగాంచియంతరాళాఖ్యమండపతత్త్వమవధరించి।
గర్భాలయమువిరెక్కలతల్పులెడలించికుంచెకోలనులోనిగుప్తలింగ।
మరసిగంగావారినభిషేకమొనరింపనానందమబ్బుబ్రహ్మంబదెయవు।
నానుగాయభిషేకప్రియశ్శివయను । టతఁడుసద్యఃఫలదుఁడననడరుఁగాదె।
చేయుఁడీరలులింగాభిషేకమెప్పు । సచ్చిదానందమయులుగాఁజాలుదురిల॥ ౬౫॥

చ॥ పరఁగెడుబ్రహ్మపీఠముగఁబైనలవిష్ణువుపానవట్టమా।
శిరసుగలింగమూర్తిగనుశ్రీగళుఁడొప్పశివుండెయుండుఁడీ।
యరయఁద్రిమూర్తిరూపముగనంచితమాశివలింగమెద్దియో।
పరమరహస్యతత్త్వమిదిభావమునంబరికింపుఁడింపుగన్॥ ౬౬॥

మ॥ హరిలోఁజొచ్చిస్వయంభువాదటఁగనున్ స్వచ్ఛాంగునిన్ రుద్రునా।
హరియాశంగనునీలలోహితునతండారుద్రుఁడొక్కండగున్।
బరుఁడీశానుఁడుబ్రహ్మపంచకముతత్త్వంబౌనుబంచాత్మకం।
బరయుండీరుసదాశివాత్మకతబ్రహ్మానందమేబ్రహ్మమా॥ ౬౭॥

మందాక్రాంత॥ ఎంచుండయ్యల్ హితమతులరై - యీర్కులానాదబిందుల్।
పంచబ్రహ్మాసననుగనుఁడీ - పంచభూమంచభూతుల్।
గాంచంగాంచన్ లలితయదియాఁ - గాపరాశక్తియుక్తిన్।
గాంచుండానందమునుశివతన్ - గందుకామేశులీరల్॥ ౬౮॥

* మంజరి॥ శివయేయరయఁగ-స్త్రీరత్నముగన్ । బావడన్ శివుఁడే-పుంరత్నముగన్।
శివయోగముగన్-స్త్రీపుంయుక్తిన్ । శివమదియాతన్-శివసంసక్తిన్॥ ౬౯॥

† మణిమంజరి॥ అంగజవిజయుని-కంజలియిడరే । మంగళకృతిమణి-మంజరిఁగొనరే।
అంగనలారా-హర్షదమనరే । పుంగవులారా-పొలుపునుగనరే॥ ౭౦॥

ఆ-వె॥ అనుచుఁబాటకత్తెయట్లుపాటముగింప । వినుచునున్నయట్టిజనులలరిరి।
ముడిచిమల్లెదండవిడిచినన్వలపును । విడువకుండెడితలవెంౡదుకలన॥ ౭౧॥

కం॥ గానమునఁగొయ్యలిగురిడు । సూనఫలములీనురాలుసొరిదిద్రవించున్।
నానిజముఁగంటిమిటనీ । మానినివాయింపవీణమననుగరఁగుటన్॥ ౭౨॥

కం॥ పరివాదినియీసతితో । సరియగుదునటంచుమ్రోసిస్వరములనేవ।
ర్ణరుచిఁగనలేకమునుఁగును । బరివాదముఁగనియెఁగానఁబరివాదినియా॥ ౭౩॥

కం॥ ఘనగానామృతవృష్టిన్ । మనియుండనెశివులఁగాఁగమనలంజేసెన్।
వనితయిదియధరసుధనే । ఘనునిఁబరబ్రహ్మముగనుగావించునొకో॥ ౭౪॥

కం॥ దీనికిఁబ్రతిఫలముగమన । మీనేర్తుమెయీఁగిదీనినెంచుటెయంచున్।
వేనోళ్ళంబొగడుచుహే । మానాయకరత్నయుతగమనుమనఁగజనుల్॥ ౭౫॥

తరళ॥ తరళలోచనహేమగానసుధారసోజ్జ్వలహారమున్।
దరళయుక్తముగానిజాఖ్యనుతంబుఁజేసియొసంగుటన్।
దరళమానసుఁడైయతండుముదంబుమాలినిమీఱఁగాఁ।
దరళయుక్స్రజమీయనెంచెనుదానికుద్దియెయెద్దియేన్॥ ౭౬॥

తే-గీ॥ రత్నగుప్తుఁడుదననవరత్నహార । మిఱుతఁదవిలించెహేమకునదియుఁదనదు।
పుష్పహారముమెడనేసెఁబొసఁగనతని । కట్టులయ్యిరుపురమరుఁడంటఁగట్టె॥ ౭౭॥

ఉత్సాహ॥ అంతనెంతయుందమింద - దాప్తమిథునమప్పుడే।
కాంతమానిశాంతముననను - గలసిమెలసెనర్మిలిన్।
గొంతలోనిశాంతమనుచుఁ - గోడిగూసెనయ్యయో।
వంతయంతకంతకెసఁగ - వారలరిగిరిండ్లకున్॥ ౭౮॥

కం॥ తరువాతరత్నగుప్తుఁడు । వెరవారఁగఁబలుమఱిరిగివేశ్యవసతికిన్।
బొరిఁదననవయసునువసువును । శరధికివృష్టివలెనొసఁగిజొనఱుచుండెన్॥ ౭౯॥

---

* మంజరి॥ ప్రాసముతుదలం-బాదద్వయినే । భాసిలుమంజరి-బ్రహ్మవిరతినే।
† మణిమంజరి॥ ప్రాసముతుదనలు-పాదములందున్ । భ్మాసురమణిమం-జరికళలాందున్।

ఉ॥ ఆమణిగుప్తుఁడొక్కతటినాత్మగృహంబునఁబండియుండెడు।
ష్టామయుఁడైనయట్లయ పుడాతని నాతిపొసంగఁబల్కెఁజిం।
తామణి నేనుగల్గనిటు తామ్యత నొందఁగనేల నీకిటు।
న్నీమది కేదియింపదియనే నొనరించెదనన్న నాతఁడున్॥ ౭౦॥

సీ॥ ఆలివినవరత్నహారముల్ధరియించిలం జెరంజిలఁగనలంకరించె।
నిల్లాలివంకీలనల్లన గ్రహియించిరోయాలిఁగై నేనిప్రోదిఁగాంచెఁ।
బెండ్లాముకడియముల్ ప్రియమునఁగికురించి వెలవెలఁదుకకిచ్చి వేడ్కనించె।
రాణివాకర్ణశిరగ్ఘపరిష్క్రియలెత్తికొనిపోయియాటకత్తెనలరించె।
నింటిదానివిమేల్వల్వలెల్లఁదస్క। రించిబోగముదానికర్పించిమించె।
సతికిసొమ్మెలయనియొకొసంగ్రహించి। నగరమండనమేననేనగలనుంచె॥ ౭౧॥

చ॥ సురభియుఁబుత్రునందుఁగలసొంపున నాత్మవిభూషణంబులం।
బొదిఁబొరినిచ్చనచ్చెదుగుపోకడఁబెట్టెను బెట్టిదంబుగం।
దురితమునాకవీఁకనలతొయ్యలికొయ్యననంతకంతకా।
దరభరుఁడైబొజుంగునిజధర్మమునెన్న నెమీఁదెఱుంగునే॥ ౭౨॥

మ॥ ధనగుప్తుండదియంతయుందెలిసిసంతాపంబునుంబొందితా।
ననియెంబెండ్లముతోడనోసిసురభీయాత్మాఖ్యసందర్గబు।
ద్ధినిగన్నావటుగాననూనునినియుక్తింగాయకునైవ్వశికుం।
జనవెచ్చంగనొనర్చికూర్చితివినిన్ శ్లాఘింపఁగాశక్యమే॥ ౭౩॥

సీ॥ కోడలినగలెల్లఁగొల్లవోవుటఁజూడనుల్లంబెరియకున్నె పల్లవోష్ఠి।
సొమ్ములునీవన్ని చూఱవోవుటెఱుంగమదిపగంగనకున్నె మందయాన।
దీనారకోటులెన్నొనావిదొద్దవోవుట నెన్నఁగలఁగదెబుద్ధిబోటి।
దుష్టవార్ధుషికులకిష్టమైనట్లు లేఖ్యములిచ్చుటెంచ దుఃఖముగదచెలి।
పోయినదియెల్లఁబోనిమ్ము పుత్రుఁడైన। సముచితధనార్జనమున నేశక్తిఁగన్నఁ।
జాలుననుకొందమన్నను సత్యహీనుఁ। డయ్యెఁగాముకతనుగానహానినెకను॥ ౭౪॥

కం॥ కామమున సత్యమడుఁగున్। గోమఱిసత్యంబుగురుతకుందుపడియెడున్।
భూమింగౌరవమఱినరుఁ। డేమాడ్కింగాఁడుధనికుఁడిదినిజమువిదా॥ ౭౫॥

కం॥ ధనమున్న సర్వసౌఖ్యము। లెనయఁగలుగునదియలేమినెల్లనిలుగుబో।
ధనవంతుఁడఖిలనుతుఁడగు। ధనహీనుఁడుమృతసముఁడనితలపంబడెడున్॥ ౭౬॥

కం॥ ధనమగును బహిఃప్రాణము। మనుజునకదిలేనివాఁడుమనువాఁడానే।
ధనమంతఃప్రాణాధిక। మనఁజనుఁగావలిగదనరుఁడాధనమునకున్॥ ౭౭॥

కం॥ మోక్షమునకుజ్ఞానమువలె। నిక్షితికిధనంబుమూలమింతయెక్రత్వ।
ధ్యక్షతకునుగనుకనుధన। మాక్షేమంకరమిహపరహర్షదమరయన్॥ ౭౮॥

ఆ-వె॥ దుర్లభంబుధనముదొడఁగిసంపాదింప। వలయునార్జితమును వెలయఁజేయ।
వలయునట్లుగాకవ్యర్థవ్యయమొనర్చి। బీదయైననరుఁడు వెడఁగుగాఁడె॥ ౭౯॥

తే-గీ॥ బుద్ధిహీనుండువ్యర్థుండుపుట్టుకంటెఁ । బుట్టకుండుటమేలగుఁబుట్టెనేని।
గిట్టుటయుఁగొంతమేలగుగిట్టకుంట । యహహాసర్వంసహకుదుస్సహంబగుఁగద॥ ౯౦॥

తే-గీ॥ తల్లిదండ్రులకిల్లాలికెల్లబందు । కులకులోకంబునకుఁదనగుణగణమున।
హితముసేయనివాఁడుగీడెంచువాఁడు । నుండెనేమిభూమండలిమండెనేమి॥ ౯౧॥

కం॥ అనిపతితనతనయుఁడువిన । ననయమునెగులొగినెగడఁగనాడుటయును ద।
ద్వనితౌమణినాథునితో । వినయముభయమునువినీతివెలయనిటులనెన్॥ ౯౨॥

కం॥ అన్నియునెఱిఁగినమగలకు । నన్నలుదెలుపఁగవలఁతులెయ్యైననుమీకున్।
విన్నపమొకింతఁజేసెదఁ । బన్నగనాలింపవలయుభవ్యముగాఁగన్॥ ౯౩॥

కం॥ విడిముడిముఖ్యమయైన । న్విడిముడికంటెనునధికముపెండ్లామెయగుం।
గొడుకంతకన్నమిన్నవు । నడరంగానీషణత్రయంబుననఘా॥ ౯౪॥

కం॥ నూతులునూఱిటికంటెను । ఖ్యాతిగనొకబావిమేలుగదతచ్ఛతక।
వ్రాతంబుకంటెఁగ్రతువొకఁ । డాతత్క్రతుశతముకంటెనాత్మజుఁడుసుఁడీ॥ ౯౫॥

కం॥ ధనమెల్లవ్యాపృతులకున్ । ఘనఫలముగుధనఫలముగుఁగాంతాయోగం।
బెనయంగఁదత్ఫలముగద । తనయుఁడహాపీడనాడఁదగునేకొడుకున్॥ ౯౬॥

కం॥ ధనమున్నలేకయున్నం । బనివడియార్జింపవచ్చుబహుభంగులభా।
ర్యనుబలుమఱొందఁగావ । చ్చునుగాకెటులైనయివచ్చునుతునటులకటా॥ ౯౭॥

కం॥ పుత్రఃపున్నామ్నోనర । కాత్త్రాయతయితియటంచుఘనులంద్రుగదా।
పుత్రునిసంగజునాత్మజు । నీత్రైలోక్యంబునందునెవఁడుత్యజించున్॥ ౯౮॥

కం॥ శాస్త్రముపుత్రస్యగతి । ర్నాస్తీయనెనభార్యనధనునబ్లైన్నెనెయో।
యాస్తికమణికనసంస్కృతి । కుస్తుభమునకౌనునావకొడుకెనిజముగన్॥ ౯౯॥

కం॥ కొమరుఁడుపరజన్మంబని । కొమరారంగోవిదులనుకొందురుప్రజయా।
హిమనుష్యగిపూర్ణోయని । సుమహితముగశ్రుతివలికెడుఁజూడుదయాసుతున్॥

కం॥ మీకుంబిడ్డలుగలరా । మీకెందఱుబిడ్డలనుచుమేలడుగుజనుల్।
వాకొందురుగాకెందఱు । మీకాండ్రెంతధనమనుచుమేలడిగెదరే॥ ౧౦౧॥

కం॥ కందువులులేమిమనమా । కందువనెన్నోవ్రతములఁగావింపమెకాం।
చందత్ఫలముగదాయీ । కందుఁడుకందఁగశపింపఁగనుదగునెయయో॥ ౧౦౨॥

కం॥ వాగాయత్తంబౌఁగద । బాగోగంచెంచకుఱకపగతుంబోలెన్।
లోఁగకతనయుశపించెద । వాగడమూఁగాదెవీనినవుఁదవఁబ్రోవన్॥ ౧౦౩॥

కం॥ శరణనసరగనుబ్రోతురు । పరునైనభవాదృశులగుభవ్యులుపుత్రున్।
గరుణనుమన్నింపరెమఱి । యరయరెనీపట్టినట్టులలరింపుమిటన్॥ ౧౦౪॥

ఆ-వె॥ చేయఁడింకనిట్టిచెట్టపనులటంచు । నొప్పఁజెప్పిమగనికొగినిసురభి।
కొడుకుచేతఁదండ్రియడుగులకిడియించె । జోతనాతఁడాత్మజునలరించె॥ ౧౦౫॥

కం॥ పిమ్మటను రత్నగుప్తుఁడు । పిమ్మిటని విముక్తుఁడయ్యెఁ బేర్మి నతనికిన్।
గమ్ములఁ గుంటెన కాండ్రఁగ । మమ్ముగఁ బనిచెఁదుద హేమమణి తావచ్చెన్॥ ౧౦౬॥

ఉ॥ చందురు నెద్దనున్న కవిచందమునన్నలరత్నగుప్తునె।
ద్దందన రారుచున్న ఘనుఁదద్ధనగుప్తునిఁ గాంచి మ్రొక్కవే।
డ్కందన ప్రాణనాథునికి గ్రద్దఱియా ధనగుప్తుఁడుం భ్రమం।
బొందివచించెనీ వెవతెవోయిట నేటికి వచ్చితోయనన్॥ ౧౦౭॥

చ॥ పలికెను నేను హేమయనుపణ్యసతి న్వరరత్నసంగ్రహా।
జ్జ్వలమతి వచ్చితిన్ననుభృశంబుగ ధన్యను జేయుఁడంచుఁగా।
శలమలరంగఁ బల్కఁగను సంతసమందుచుఁ బెద్దసెట్టినీ।
వలసిన వానిఁ జేకొనుము బాగగు నానది మేలు మేలనెన్॥ ౧౦౮॥

సీ॥ పద్మరాగములివె వలయువానిని గొను నాయకమణియొండె నాకుఁజాలు।
నాణిముత్తెములివె యోరసికొన వెముక్తాహారనైతి నాకదియ చాలుఁ।
బగడాలదండలు వలయునే కైకొమ్ము పగడాలు నాకేల పొగడఁజాలుఁ।
బచ్చలివే కాంచి వలసెప్పఁ జేకొను సౌమ్యతేజమిదొండె చాలుఁజాలుఁ।
గనకపుష్యరాగములివె కంటిఁజాలుఁ । జూడుమ గరాలఁగవిమణిఁ జూడఁజాలు।
నింద్రనీలములివె కొను మెనయఁజాలు । నన్నియివి మేలురతనము లెన్నఁజాలు॥ ౧౦౯॥

కం॥ అనివారలుదగ బేరం । బును జరుపఁగఁ దండ్రిదండఁ బుత్రుండుండెన్।
గనుఁగొనఁ బిల్లిగనుల్లముఁ । గనియదిమణి నెపమునన నెఁగరము చతురతన్॥ ౧౧౦॥

ఆ-వె॥ ఎన్నిరత్నములను యిట్టివి గొంటిని । ఏల నాకునింక నింతె చాలు।
రత్నమెట్టిదైన రాయిగదా జీవ । రత్నమొకటిఁ గొనఁగరహి వహింతు॥ ౧౧౧॥

కం॥ ఆజీవరత్నమేనా । కొఁజుమ్మదిగుప్తరత్నమబ్బిననిత్తున్।
రాజసమా సర్వస్వము । రాజసమా నాకలఘునరత్నమె వలయున్॥ ౧౧౨॥

చ॥ అనవిని సెట్టియిట్టులనె నక్కఱ నెక్కువ చింతువింతిరో।
మనమునఁ బుంమణిందలఁచి మాటికి నల్లకృతార్థుఁ డెవ్వఁడో।
వినిచిన విందునాఁగన లవేశ్యయు జీవుఁడె దేవుఁడన్నత।
ఘ్నన మతమూని యాడితిముదంబున వైశ్యశిఖామణీయనెన్॥ ౧౧౩॥

చ॥ పదపడియాతఁడుద్ధవడిఁ బద్ధగనీవిటఁ గొన్నవానికిన్।
ముదితరొజట్టిఁ బెట్టికొనుమున్న గనే విడనన్న నవ్వుచా।
సుదతి చమత్కృతింబలికె సొంపుగనే వెలయాలఁగానెమీ।
కదివెలయేల మీధనమునైతిఁగ దాధనగుప్త నావుడున్॥ ౧౧౪॥

కం॥ వెలయే మాకున్వలయును । వెలయాలేలయని సెట్టిబిగువుగ నాడెన్।
బలికెనెఱజాణ యదినా । చెలువుఁడు లేఁడింట రాఁగఁ జెల్లింతు వెలన్॥ ౧౧౫॥

కం॥ రేపటికి వచ్చునో మఱి । మాపటికే వచ్చునో నృమణియతఁడిపుడే।
నాపజ్జకు వచ్చునెనా । తూపోవనియు నికిమాన్పఁడాయనిడాయన్॥ ౧౧౬॥

ఆ-వె॥ నన్ను మీరునమ్మకున్నను నేమియ్యు । నమ్ము దానఁగాన నాదురత్న।
హారమిత్తుమీకునందుకొనుండిదె । సంచకరవటంచుఁజాన వూని॥ ౧౧౭॥

ఆ-వె॥ తనదుమణిసరంబుఁదగరత్నగుప్తుని । చేతికిచ్చెగంధసింధురమున।
కొనరవశయొసంగుఘనశృంఖలంబనఁ । గామపాశమనఁగఘనతయెసఁగ॥ ౧౧౮॥

కం॥ తరువాతంధనగుప్తుఁడు । తరుణీమణివారముఖ్యతగునీకార్యం।
బరయ్యకసామాన్యయయని । వెరవఱిపల్కి—తిఁగొనిచనువిలిచినమణులన్॥ ౧౧౯॥

కం॥ అనికోరినరత్నమునిడె । ధనగుప్తుఁడుతత్తనయుఁడు దానికిస్వమనూ।
ధనమప్పఁదీర్పనననిడెఁ । గొని హేమనిజాలయమునకుంజనెనంతన్॥ ౧౨౦॥

తే-గీ॥ రత్నగుప్తుఁడు హేమహారంబుఁదండ్రి । కిచ్చెనతఁడిదినాకేలయీవెతొల్ప।
మనుచుఁగొడుకునకిచ్చెనయ్యభికుఁడొయ్య। నయ్యెఁదద్ధరణమున హేమాశ్రయుండు॥

కం॥ మఱునాఁడుదండ్రిగొడుకుం । దెఱఁగొప్పఁగఁబిలిచివిలువఁదేరాయారో।
తెఱవవలననని పనిచెన్ । గఱుదునఁదనయుండుజనకుఁగనుఁగొనియనియెన్॥ ౧౨౨॥

కం॥ ననుననుపకుగణికాలయ । మున కేటికిఁజనఁగనాకు మొన నెడిసడిసా।
లనునడునుఁద్రొక్కనేలా । కనుకనిఁగాల్గడుగనేలకావునఁబోవన్॥ ౧౨౩॥

మ॥ అనుచుందిన్నఁగవిన్నవింపనుతుతోనాతండనుంబుత్రకా।
వినుకార్యార్థిగనెందునేఁదగునుబోవేశ్యాగృహంబైననే।
మొనరంగన్వనులాభమేమనకుసర్వోత్కృష్టమానాఁబ్రహా।
ర్షణమొప్పంజనెరత్నగుప్తుఁడుప్రియాసంయోగసౌఖ్యాశతోన్॥ ౧౨౪॥

కం॥ వచ్చిననాయకమణిఁగని । చెచ్చెరఁబాలేచి హేమచేనెంబ్రణతిన్।
నెచ్చెలిమిరత్నగుప్తుం । డచ్చెలువంగౌఁగిలించెనదియునతనినిన్॥ ౧౨౫॥

ఆ-వె॥ చిలుకపంజరమునఁజిక్కియుండెడునట్లు । తండ్రియాజ్ఞనింటఁదలరుచుంటె।
యాలివలవువలనువీలఱితవిలితె । మఱచినావొనన్నుమమతవదలి॥ ౧౨౬॥

కం॥ అనివేశ్యామణివలుకన్ । వినివైశ్యశిఖామణియనెఁబిత్రాజ్ఞయయా।
ననురానీయమికింగత । మెనయవు హేత్వంతరంబులెఱుఁగవెయనుచున్॥ ౧౨౭॥

కం॥ తాఁబరమాదరమునసహ । హాబాజుఁగిడెదానియఱుతహారమునుదనున్।
రాఁబట్టుకొనంబాశము । నాఁబడువుంబడఁతియిడెధనంబునుమణినిన్॥ ౧౨౮॥

పంచపాది.

ఉ॥ ఇచ్చియిదేమినానినురహింగనవచ్చితినింతెకాకనీ।
విచ్చినవెన్నిమానికములిట్టివిలేవిటనాకెఱుంగవే।
వచ్చినద్రవ్యమీవలయుఁబన్నుగనయ్యదిచేతలేదటం।
చిచ్చనుమానకిద్దగుఱుతెన్నకునన్నుకరోవెలందిగన్।
వచ్చినఁజాలునీధనమవల్లభయుల్లముఁజల్లఁజేయుమీ॥ ౧౨౯॥

కం॥ చనవేచన వేజనకున । కనుఁగొందఁగ ధనమును గొనియనఁగ నతండా।
వనితద వుమన నుతోవను । వును ధాన్యముతోడఁగ సవుపోల్కిఁ గొనిచనెన్॥ ౧౩౦॥

చ॥ చనికనితండ్రికంతధన సంచయమప్పనఁ జేసియాసరో।
జనయనతో రహస్యమున సంగతిఁ జల్పుచునుండె డబ్బులే।
కనతఁడు కూర్మి పేర్మి నదిగావ లెనాదదియాదటం ధనం।
బునుగొనవచ్చు సర్వమని పూనికఁ గనుం గొను సస్యముం బలెన్॥ ౧౩౧॥

తే-గీ॥ అరయనర్థాతురులకు నుగురువు బంధు । వుండఁడనునభియుక్తోక్తియు నుమఱియును।
గొడుకువలన నుధనికులకు భయమనుట । యటను లక్ష్య సమన్వితమయ్యెనకట॥ ౧౩౨॥

ఆ-వె॥ తండ్రిలుబ్ధుఁడగుటఁ దనరమి సుఖమింట । రొక్కములవడమిని నెక్కడేని।
గోరెరత్నగుప్తుఁ డారపిత్రంతము । లోభియఘమునకును లోను గాఁడె॥ ౧౩౩॥

ఆ-వె॥ తల్లికడుపునందుఁ దానుండునప్పటి । నుండి తన్నుఁ బ్రోచి మెండుగ ధన।
విద్యలిడినయట్టి పితచావు వేఁడెవాఁ । డహహ లోభమవగుణాద్యముగద॥ ౧౩౪॥

కం॥ కోరిక యెట్టిదొ వానిది । వారక చేకూఱె నారవైశము గాఁగన్।
జేరెను స్వర్గముసహగమ । నోరీకృతయగుచుఁ దల్లి యనుగాలగతిన్॥ ౧౩౫॥

కం॥ అంతటను రత్నగుప్తుం । డెంతయు సంతాపమందె నెట్టికఠినులున్।
గంతుగొనం దలిదండ్రులు । స్వాంతంబునఁ దలఁచి రేని వగవ రెమిగులన్॥ ౧౩౬॥

కం॥ మనియుండఁ దల్లిదండ్రులఁ । దనయులలక్ష్యముగనెంచి తనియింపరువా।
రెననినమృతి దుఃఖింతురు । చనిపోయిన వారిఁ జూడ సమకూడెడినే॥ ౧౩౭॥

కం॥ సిరియఱిననుమరలనుబలు । వెరవుల నార్జింపవచ్చుఁ బెండ్లాలంబె।
క్కరనేకరింపఁ జనుస్త్రీ । కరులనుదలిదండ్రుల నెటుగనన గుమఱియున్॥ ౧౩౮॥

చ॥ అనిబహుభంగులం బొగిలి యాత్మధనంబఖిలంబు హేమకి।
చ్చెనదియు నాలినాతనిని జిత్తమెలర్పఁగఁ బ్రోచుచుండెనె।
య్యనువునఁ దానె భార్యయనన య్యెడవారొకనాఁడు వేడుకం।
జనిరి శివాలయంబునకుఁ జక్కఁగ నక్కడ నందఱుండగఁన్॥ ౧౩౯॥

కం॥ ఉత్తమము స్వార్జితంబా । విత్తము మధ్యమము ధనముపిత్రార్జితమా।
నత్తోఁబుట్టుల దధమము । రిత్తంబధమాధమంబు స్త్రీద్రవ్యము గున్॥ ౧౪౦॥

కం॥ ద్రౌపద్యుపార్జితంబని । యాపాండవులొల్లకవనినరిగిరడవికిన్।
జేపట్టిరరిజయంబున । నాపట్టున రాజ్యలక్ష్మి నంతన నుచటన్॥ ౧౪౧॥

ఆ-వె॥ పంజరముననున్న ప్రసన్నని యొకచిల్క । పల్కెఁ దేనెలొల్కఁ బద్దెమొకటి।
వెంటగొరువంక వినిపించె మఱియొక । పద్యమార్యపర్యహృద్యముగను॥ ౧౪౨॥

చ॥ మనసున గాడిపాఱఁగను మార్గణ తుల్యములైతదుక్తులా।
ఘనుఁడు మనోవికారమును గాఢము గూఢముగాఁగ గ్రుక్కినై।
ననుగరకంతుఁడీతఁడనినల్వుగ హేమవచించె స్తన్యమున్।
మునుకొని క్రోలి కాదె జన పుంజము వర్ధిలు మాననానెనాన్॥ ౧౪౩॥

కం॥ చింతామణియిట్లనెభూ । కాంతధనముగాదె భుక్తిఁ గాంచరె మనుజుల్ ।
కాంతలుగను బ్రజమోహిని । పంతంబున నమృతమిడ సుపర్వులుగనరే॥ ౧౪౪॥

చ॥ అనములుదీసికొట్టడచినట్లుగఁ దోఁపఁగఁ దాప మోపకా ।
యనతనయాలిలేనితనయాలినినవ్వెలయాలిఱవ్వగాఁ ।
జనవఱఁ బాసిపోయెవనసంచరణుండయియుండెనాత్మని ।
ట్లనుకొనె రత్నగుప్తుఁడ హహా గతి నాదిటులౌనె యంచటన్॥ ౧౪౫॥

కం॥ ఆధిగడు నెగడ నడవిగ । వ్యాధులు మెగములుగఁ బెరిగె నాధివ్యాధుల్ ।
బాధించుఁగాదె మర్త్యుల । వ్యాధియె మందులనువదలు నాధియెటులఱున్॥ ౧౪౬॥

చ॥ అనికడుఁ గుందుచుండు నవుడంగిరుఁడన్మునిముఖ్యుఁ డంబుజా ।
సనతనయుండు తత్సుకృతజాతనిశాముఖపార్వణేందుఁడో ।
యనఁగనుపట్టె మింట మఱియాయన మేనిది బూది గాలిచే ।
తనుదనువందు వెన్నెలగఁ దాఁకెను దాఁకిన రత్నగుప్తుఁడున్॥ ౧౪౭॥

కం॥ గళితాధివ్యాధిభవా । ఖిలసంతాపుఁడయి మఱి సుఖిగనయి కాంచెన్ ।
గలితసుభక్తిన్ మ్రొక్కెన్ । సలలితదయరావెయనుచు సంప్రార్థించెన్॥ ౧౪౮॥

ఉ॥ అంతటనమ్మహాత్ముఁడు మహోదయఁ జెచ్చెర వచ్చివానివృ ।
త్తాంతము సాంతముం దెలిసియందితిభూతివిభూతినింకనీ ।
వెంతయుఁ గాంతు బిల్వవని కేగుదుమంచును దోడి తెచ్చి శ్రీ ।
కాంతుని బిల్వనాథునిటఁ గాంచఁగఁ జేసి భజించి వేసనెన్॥ ౧౪౯॥

కం॥ చననతఁడు రత్నగుప్తుఁడ । తనుదాహకుఁ గొల్చి చతను తాపము రేఁపన్ ।
వెనుబడియెఁ బూర్వవాసన । మునుకొని వెలయాలినాలి మొగినిటు దలఁచెన్॥ ౧౫౦॥

ఉ॥ హా జగదేకసుందరి మహాగుణబృందస హేమ హేమరో ।
యీ జగమందు నెందెవుడు నే వెలయాండ్రయి నన్విటాళిచే ।
రాజిలడబ్బుఁ జూఱగొను రామలె కాక బొజుంగుఁదత్సతిన్ ।
బూజితవృత్తిఁ బ్రోచెద రె ప్రోచితి దేవివి గాక వేశ్యవే॥ ౧౫౧॥

కం॥ పణ్యసతికెల్లనిచ్చిత । గణ్యాభరణములఁ బతికిఁ గావసువఱనా ।
పణ్యసతీ శ్రితవైతివి । పుణ్యసతీ నీవలెనొక పాలఁతుకయు నన్నే॥ ౧౫౨॥

ఆ-వె॥ అంచు నెంచుచుండ నచ్చటికిన్వచ్చె । నల్లరత్నగుప్తు ననుఁగుమఱఁది ।
భామతీపురంబువలననుండిక్షితిప్ర । దక్షిణంబు నేయుచాక్షణమున॥ ౧౫౩॥

ఉత్సాహ॥ వచ్చిరత్నగుప్తుఁ గాంచి - పరమహర్షయుక్తుఁడై ।
సచ్చరిత్రబావపారి - జాతుఁడంగదాయటం ।
చిచ్చమెచ్చ మ్రొక్కవాని - నెత్తిరత్నగుప్తుఁడుం ।
గ్రుచ్చికౌఁగిలించికూర్మిఁ - గోరెవారిక్షేమమున్॥ ౧౫౪॥

సీ॥ పారిజాతుండిట్లుపలికెనీవున్నట్టె వెల్వడి రాఁగనా వెలవెలంది।
హేమ నాయనుజఁజింతామణిఁబొమ్మ నెఁగట్టుబట్టను దాళిబొట్టుఁగొనక।
యంత నాయమమానికాంతమునందెచ్చియుంచుకొంటిమి యా మెయుమ్మలించు।
చున్నది రావయ్యయుండ నేటికినిందుమాయిల్లుమీయిల్ల మరలుమన్న।
రత్నగుప్తుఁడు చింతించి ద్రఢిమఁగాంచి । నేనుదీక్షవహించితి రానచటికి।
నంచువానినిబంచెను మంచిగానె । తనమనంబుననిట్లనితలఁచెనంత॥ ౧౫౫॥

సీ॥ ఇమ్ముగా నా సొమ్ము నెల్లఁగైకొనెఁగాన నా లేవడిన్నన్ను నాగృహిణిని।
మనుచు సమ్మానమ్మునననినేనమ్మిరా హేమ యేమనియొ చింతామణినిని।
నామీఁది ప్రేమను నాఁడోలెనా లేమ పుట్నిల్లునే రెఁడాఁబొంద సుఖము।
స్వప్రయోజనపరుల్సర్వజనంబులు బాగెల్లరనుగూర్చు నొగుదొలఁచు।
మగఁడునీల్గ నాలుమనుఁజనదతనితో । వారనారిమాటవలెనెతలఁపఁ।
బురుషులజ్ఞులయినఁబోలఁతులవలతురు । దెలివిగలుగమగలువలయువదల॥ ౧౫౬॥

కం॥ అనితలఁచిదృఢతరవిర । క్తినిఁగని సంసారవాంఛఁదెగడి భవవిము।
క్తినిఁగోరియిందెవనియిం । చెను శ్రీబిల్వేశు గుడిఁచిచే నెఁ బ్రపత్తిఁ॥ ౧౫౭॥

చ॥ పదపడిరత్నగుప్తుఁడునివానదిమున్గి విభూతిఁదాల్చియొ।
ప్పిదముగనక్షమాలికల వేడ్కధరించి గురుఁ స్మరించి శ్రీ।
ప్రదునిని బిల్వనాథునిటభక్తిభజించెను బాడెనిట్లుము।
న్నెదవినగానవిద్యగడునొప్పగసత్ఫలమైయెలర్పఁగఁ॥ ౧౫౮॥

సన్నుతవృత్తము॥ ఓన్నమశ్శివాయయనుట - యొప్పగువినరే।
ఓన్నమశ్శివాయయనుచు - నొప్పగననరే।
ఓన్నమశ్శివాయయనుచు - నోరిమిఁగనరే।
ఓన్నమశ్శివాయయనిస - మున్నతిఁగొనరే॥ ౧౫౯॥

గాయకవృత్తము॥ హేహరనమోభవతే - హృదయేశా - యీశ్వరవిశ్వవిభో - మృడశ్రీశా।
బ్రూహిభవమామవభో - పురుషేశా - భోగివిభూషణశం - భపదేశా।
దేహిహితమేవచమే - ద్రిపతీశా - దివ్యచరిత్రనుతా - ద్రిసుతేశా।
పాహిశివశంకరమాం - పరమేశా - పావనబిల్వపతే - ప్రణతేశా॥ ౧౬౦॥

మంజరీషట్కము.

౧. శివుఁగొలువుండీ-శివుఁగొలువుండీ । శివుఁగొలువుండీ-శివరతులారా।
శివుఁడవుబ్రహ్మము-సిద్ధమునుండీ । శివమవు సర్వము-క్షితిజనులారా॥ ౧౬౧॥

౨. కామునిరూపును-గాంచుటఁగాల్చెఁ । సామేననుదన-చానను దాల్చెఁ।
భూమినిదివినేఁ-బోలునెవండీ । స్వామినిశివునీ-శ్వరుఁగొలువుండీ॥ ౧౬౨॥

౩. విసమితఁడానఁ-వేలుపులెల్లఁ । బసఁగాంచిరిసుధ-పారణకొల్లఁ।
రసికులుభక్తిగ-రళగళుఁగండీ । యసమెసఁగఁగజగ-దాప్తులుగండీ॥ ౧౬౩॥

౪. మృత్యువునంతకు-మెయ్మొయిగెలిచెఁ । మృత్యుంజయుఁడన-మేలుగఁబొలిచెఁ।
సత్యాత్మకునీ-శ్వరుఁగొలువుండీ । మృత్యుంజయులుగ-మీరలుగండీ॥ ౧౬౪॥

గీ. శ్రీకరుఁడనసీ-శ్రీకరజుండా । శ్రీకుజరూపుఁడు-శివుఁడెగురుండా।
శ్రీకాములకీ-క్షితివరదుండాఁ । బ్రాకటముగబి-ల్వపతివరుండా॥ ౧౬౫॥

౬. భువిఁదత్త్వత్రయ-బోధకమవుచున్ । దవుబిల్వముత-త్పదమిది పొలుచున్।
శివులిటబిల్వము-లవుటఁదలఁచుచున్ । శివయోగము నే-చెందుఁడుగనుచున్॥ ౧౬౬॥

కం॥ అనివాఁడువివిధగీతము । లనువొందఁగఁబాడు నాడు నానందమునన్।
మనుజులనెంతయనిమిషు । లనువినికనివిగ్రహంబులుగనైరహహా॥ ౧౬౭॥

తే-గీ॥ క్షితిని సద్యఃఫలంబు సంగీతవిద్య । యనుటనిజమయ్యెవానిగానామృతాబ్ధి।
లోకమునుగలకండగాలోఁగొనియెను । శివశివుఁడునొక్కటిగనైరిశివమెసఁగదె॥

కం॥ దైవప్రావృట్కాలము । దావచ్చినఁబలుకులెల్లధనవర్షంబున్।
వేవర్షింపఁగనాతఁడు । శ్రీవిలసిల్లె శ్రీవనినిటసిద్ధేంద్రుఁడనన్॥ ౧౬౮॥

చ॥ శిరమునసిష్టదేవగురుశిష్టవినమ్రతసత్త్రిపుండ్రభా।
సురతవిశాలఫాలమునశ్రోత్రములందుశ్రుతంబురంబునం।
బోరిరుదురాక పేరులనుబొల్పుగఁజేతజపాక్షమాలయుం।
బరమపవిత్రమంగుళినిభాసిలు లేమినిఁగల్మివానికిన్॥ ౧౭౦॥

సీ॥ కంజాద్ర్యధిత్యకఁగల్పించెనొకపురిసత్యలోకమునకు సవతుగాఁగ।
బిల్వవనంబునం బెంపొందవైకుంఠమునకుసాటిగనొక్కప్రోలుగట్టె।
శరజన్మగిరిదండసవరించెనలకకుఁదులగాఁగనొకవీడుసులలితముగఁ।
గంజాచలోపత్యకంబంచకోణంబులందుమండపములఁబొందుపఱిచె।
బిల్వకముశ్రీపురంబుగా వెలయఁజేసెఁ । దనదు పేరనుదనరించెధన్యుఁడతఁడు।
గురుతఁదనుమధ్యమూడవకోడుకనంగ । రత్నగుప్తుఁడుసద్భక్తరత్నముగద॥ ౧౭౧॥

తే-గీ॥ జ్ఞానభక్తివైరాగ్యముల్గల్గిబిల్వ । పతినిగానంబునభజించువాఁడవోట।
రత్నగుప్తునివలెనీవు రాజిలెదని । పలికితినభేదభావంబుఁదెలియుమనిన॥ ౧౭౨॥

కం॥ ఆరత్నదానుఁడపుడీ । చారిత్రమువినుటఁజేసిస్వప్నముగఁగనెన్।
దారత్నగుప్తుఁడేయని । వైరాగ్యజ్ఞానభక్తివంద్యుండయ్యెన్॥ ౧౭౩।

ర త్నా వ ళి.

కలిగెడుసంగీతంబునదుస్సం - గతిదానన్వెలవెలఁదులపొం।
దలవడుధనమఱుదారిద్ర్యంబున - నాథులువ్యాధులునొందునొగిం।
జెలఁగదుసంతతిపుణ్యముగీర్తియుఁ - జెడునయిననస్సత్సంగతిచేఁ।
జెలువగుననియెడురత్నగుప్తకృతి - శ్రీకరమారయశ్రీకరమా॥ ౧౭౪॥

అమృతవాహిని॥ ఈ రత్నగుప్తసర్గంబు । నేరేనిఁజదువన్వినన్।
గూరంగలరభీష్టంబు । ల్వారువారకకూరిమిన్॥ ౧౭౫॥

ఇది, రత్నగుప్త సర్గము.

రత్నవర్మసర్గము.

కం॥ ఆరత్నగుప్తుఁడలమా । లూరవనమునందుశివుఁగొలుచుచుండెమహో।
దారుఁడు రాజనఁగనుజను । లూరీకృతసచ్చరిత్రమొప్పుచునుండన్॥ ౧॥

తే-గీ॥ హరియెహరుఁడగు లేదుభేదావకాశ । మనుచులోకులకెఱిఁగింపననఁగరాచ।
తపనీయున్నేలవేలుపుఁదపనీయునయి । పరఁగుకౌశికమునిహరివచ్చెనటకు॥ ౨॥

ఉత్సాహ॥ వచ్చిబిల్వపతినిబిల్వ - పత్రికన్భజించిమే।
ల్మెచ్చికలరరత్నగుప్త - మండితుండునైయనన్।
సచ్చరిత్రరత్నవర్మ - చందమొందియుందువం।
చిచ్చగింపఁదచ్చరిత్ర - మిట్టులాడవేడుకన్॥ ౩॥

చ॥ వెలయుదశార్ణదేశమునవిశ్రుతనాముఁడువజ్రబాహుఁడ।
న్నరపతిసార్థకాఖ్యుఁడుఘనంబుగరాజ్యమునేలుచుండెఁద।
త్నరపతివజ్రబాహువిటుదోఁచుననంగుణరత్నవర్మయై।
ధరఁదగెరత్నవర్మయనఁదార్కొనుఁగాదెయభిఖ్యవృత్తిచేన్॥ ౪॥

ఆ-వె॥ అతని పెద్దపెండ్లమన్వర్థకాఖ్యయై । యమరునమరవినుతసుమతియనఁగ।
సుమతిభాగ్యమునసుజాలాలుగానయ్యె । సవితృగర్భపూర్వసంధ్యయనఁగ॥ ౫॥

కం॥ అటులామెయవుటకోర్వక । కుటిలకుమతిసవతియామెకుంగరళాన్నం।
బటమటమునఁబెట్టించెను । జటువౌర్వానలముజలధిసమకొల్పుక్రియన్॥ ౬॥

కం॥ చావకబ్రదికెనుగాకా । దేవిగరముగరముచేతఁదెగులుగలుగఁగాఁ।
దావగఁబోగులుచునుండెన్ । దేవుఁడెతద్వ్యాధినాథిఁదెలిసికొనఁదగున్॥ ౭॥

ఆ-వె॥ సగరుఁడనఁగనొకఁడుసగరుఁడుపొడమెనా । సతికిరోగిరాహుజాతపీడ।
తోడఁగూడఁబొడముతోయజారాతినా । శ్యామికాన్వితమగుస్వర్ణమనఁగ॥ ౮॥

కం॥ ఆలాగున జనియించిన । బాలుఁడురోదనమునేయఁబాలుడిగికడున్।
లీలారుద్రుఁడనన్మే । ల్బాలానాంరోదనంబలమ్మనుటొనరన్॥ ౯॥

ఆ-వె॥ తనదుతాపముననెతల్లడిల్లెడితల్లి । యేడ్వఁగొడుకువ్యాధికేమినేయు।
నేడ్చు నేడ్చుమఱియు నేడ్చుఁదాఁగొడుకుతోఁ।దోడుపాడుననఁగఁదొడఁగియెపుడు॥

కం॥ ఎడపకతనయింటఁగడుం । గడుఁబెండ్లామునుగొడుకునుగావింపరొదన్।
జడమతియయ్యెకిమీఁడ । ప్పడువేసరివినికికుమతిబోధనచేతన్॥ ౧౧॥

కం॥ వీరాలుబిడ్డలేలరు । జారుచిరులుఘోరతరమహోఘులుశోకా।
కారులిచటనుండఁగఁదగ । రారయనడవికనుపంగనర్హులటంచున్॥ ౧౨॥

కం॥ సారథినిఁబిలిచిపిలిన్ । దేరునఁగొనిచనియరణ్యదేశమునందున్।
దూరముగవదలిరమ్మనె । సారథియటుచేసితెలిపెజనపతికలరన్॥ ౧౩॥

తే-గీ॥ సుమతి చింతిల్లెఁ దన మనస్సున నుదనదు । భాగ్యవిభ్రంశమునకును వ్యాధికిమఱి।
భర్తృనిర్ఘృణతకు నిజోద్వహునిఁ బ్రోవ । మనియెఁగాకాకెగాకున్న మను నెవగను।

సీ॥ గొడ్డురాలుగనైనఁ గుమరుఁ గానుండక చూలింత రాలుగా నేలనైతి।
నైతిఁ బోకుమతిఁ బల్పాతకమనకిడ్డ విసపుటోగిర మేల మెసఁగితినట।
మెసవితి నేమాయె నును రెడలక తీఱ నట్టి తెగుల్వొందియుండలవలెనె।
చూలైనఁ జెడ కేల సుతుఁ డుదయించెను వీఁడును నాపలె వెలయవలెనె।
యల్ల శ్రీరాముకరణి నా వల్లభుండు । నన్నుఁ బుత్రిణి నీ యరణ్యంబునకును।
బలిగ నొప్పింపవలయు నే పాపఫలము । ననుభవింపక తప్పనే యనుచు వగచి॥ ౧౫॥

కం॥ అంతట సుమతి గనుంగొనెఁ । గాంతారత్నంబు ఘోరకాంతారంబున్।
సంతతకంటకదృషదా । క్రాంతంబుం బుండరీకకరిహరియుతమున్॥ ౧౬॥

సీ॥ పందులవలెనే దుపందులు పందులు నెలుగులవలె నలయెలుగులన్నఁ।
గాఱుదున్నలు వోలెఁ గాఱుదున్నలు నేనుఁగులవలె నేయేనుఁగులు మలలనఁ।
బిల్లులు చిఱుతలవితమునఁ జిఱుతలు పులుల పోలిక సింగములవలెఁ బులు।
లల్ల సింహంబులు నా శరభములట్లు శరభములు భ్రకేసరులనంగ।
భీకరారావములఁ జేయు చాకడఁ దన । కగపడఁగ ముండ్లపొదలలో నడఁగుచు వడి।
నడచుచును నడవఁగ లేక యెడనెడ నొగి । నిలుచుచును మఱిచనుచుండె నెలఁత సుత॥

కం॥ ఆఁకటికిఁ దాళలేకా । స్త్రీ కనఁబడు నాకు నలముఁ జేకొని నములున్।
జోఁకఁబడి యవాఁకలనీ । రే కరణి నొత్రాగు నేగు నెందో పండున్॥ ౧౮॥

కం॥ దారి యొకటి కనఁబడెనా । చేరెద నొక యూరి కట వసించెద నెట్లో।
నో రామా యని నెమకుచుఁ । జేరువ నొక బాటఁ జూచి చిత్తమునందున్॥ ౧౯॥

ఆ-వె॥ దక్షిణాభిముఖము దగదెవ్వరికిఁ గాన । నుత్తరాభిముఖిగ నొగి నరిగెద।
నంచు నెంచి పోయె నాత్మజు నెత్తుకొం । చౌర్వ్వ మాతరీతి నల్ల చెల్వ॥ ౨౦॥

కం॥ బేరము సారము ప్రబలము । గా రాజిలు నొక్క పేటఁ గాంచెన్ రాజ।
స్త్రీరత్నము సుతరత్నము । తో రంజిల్లుచును జొచ్చి త్రోవ నొబ్బవన్॥ ౨౧॥

మ॥ కనెఁ బద్మాకరుఁ డన్వణిక్ప్రభుఁడటం గారుణ్యవారాశి రా।
చ నెలంతం దనయాన్వితన్సుమతి నెయ్యంబొప్పఁ రప్పించి యో।
జననీ నీ వెవ రెందునుండి యెటకున్సమ్మోద మేదన్వగన్।
జనెదమ్మా యని యా మెవల్ల విని యాశ్చర్యానుకంపామతిన్॥ ౨౨॥

శా॥ తల్లీ యెంతటివారికైన ననువిధిం దప్పింపఁగానౌనె నీ।
యుల్లం బందునఁ గుందుఁ బొందకు శివుం డుద్యద్దయుం డేలు నీ।
వుల్లాసంబున నిందునుండు మిది నీ కూహింప పుట్టిల్లు గాఁ।
బెల్లాడం బని యేమియంచు స్వసతిం బిల్పించి యొప్పించినన్॥ ౨౩॥

ఉ॥ ఆవణిగంగనామణి మహామతి పద్మిని యా నృపాంగనన్।
దావర పుత్రిగం దలఁచి దద్దయు నొద్దిక నాత్మగేహమం।

దేవసీయింపఁ జేసిపలుదీరులబిడ్డను నామెసోమెనా।
నావిధవైద్యకృత్యకలనం జరిపించెనతండు తండ్రిగా॥ ౨౪॥

కం॥ చేసినచికిత్సయంతయ । యోసంద్రమునందువానయోజన్వమ్మై।
వానియెఱఁగఁగొన్నాళ్లకుఁ । బానెనుసురునిసువువ్యాధిబాహుళ్యమునన్॥ ౨౫॥

కం॥ ముద్రితనేత్రుండగుచు । న్నిద్రించుసెనాఁగదీర్ఘనిద్రాంచితుఁడై।
చిద్రహితుఁడైనకొడుకుం । దద్రాజకళత్రముగనితాపము రేఁపన్॥ ౨౬॥

కం॥ ఆయ్యోయయ్యోకొడుకా । యయ్యయ్యోయనుచురమ్మునాస్యముశిరము।
త్రొయ్యలిలలిమొత్తుకొనుచుఁ । జయ్యననణుకఁబడినరఁటిసాలమనఁబడెన్॥ ౨౭॥

ఆ-వె॥ కూలిసొమ్మసిల్లికొంతసేపటికిని । జెలువలూదిపట్టిసేదఁదేర్పఁ।
గన్నువిచ్చినన్నుఁగన్నతండ్రీలెమ్ము । రమ్మటంచుఁజీరుఁగొమ్మనెమ్మి॥ ౨౮॥

తే-గీ॥ కనులుదెఱవమిఁబలుకమిఁగాంచిపాలుఁ । గ్రోలరావేలయనిపీనుఁగునకుముద్దు।
లిడుచునెత్తుకొనుంగనుచింతులెల్ల । నయ్యయోయనియేడ్వంగనామెయేడ్పు॥ ౨౯॥

కం॥ హారాజకులాంకూరమ । హారాజకుమారసుగుణహాసుకుమారా।
హారమణీకేయూరా । హారమణీయాయటంచునాక్రందించెన్॥ 3౦॥

తే-గీ॥ నాయనావ్యాధిబాధలనీయనువునఁ । దొఱఁగికంటివెసుఖనిద్రమఱచితెనసుఁ।
దల్లినిటుమానిపోనీకుధర్మమానె । నేనునీతోనువచ్చెదనిజముగాను॥ 3౧॥

కం॥ తలిదండ్రులెడలిరంతం । జెలువుఁడెడలెఁబిదపఁగొడుకచెల్లితివిఁకనే।
నిలమననేలయనాథను । నిలువభువికిభారముగదనెలఁతయగతిగాన్॥ 3౨॥

కం॥ అనికరరివోలెనేడ్చుచుఁ । దనయశవముఁగౌఁగిలించితనకదెగతియం।
చునువీడకపడియుండెం । గనుఁగొనిపద్మాకరుండుగడునూఱార్చెన్॥ 33॥

ఆ-వె॥ ఎవ్వరెంతచెప్పనెన్నినివితముల । సుతునిఁబాయకేడ్చుసతినిఁగనుచు।
నెల్లవారునూఱకేడ్చుచునుండిరి । సంజెఁబులుఁగులులియుజాడదోఁప॥ 3౪॥

కం॥ మానవయత్నమ్మునన । మ్మానినినూఱార్పలేకమ్రాన్పడియుండన్।
గానందఱందునద్భుత । మానసఁగందైవయత్నమదియొకఁడొదవెన్॥ 3౫॥

ఉ॥ పాదుకలక్షమాలికయుభస్మసమంచితకక్షపాలయున్।
మోదముమీఱఁగాలజయముం దెలుపంగలయోగదండమున్।
బ్రాదివరార్చనీయమణిరాజితలింగమెసంగశంకర।
శ్రీదనరారవచ్చెఋషిసింహుఁడుదాఋషభుండువచ్చినన్॥ 3౬॥

కం॥ కనుఁగొనిపద్మాకరుఁడా । ఘనశివయోగీంద్రుభక్తిగడలుకొనంగన్।
మునుకొనిపూజించెనుసుమ । తినెగులుమానంగమానిధృతిబోధించెన్॥ 3౭॥

చ॥ మునిఋషభుండునాశిశువుమోమునశాంభవమంత్రితంబుస।
ద్వినుతముభూతిఁబూసిమనువేగముగాననిద్రలేచులా।
గునమృతబాలుఁడప్పుమనెక్కొణిమహాద్భుతమందియందఱుం।
భనివడిచూడవేడుకగఁబాలకుఁబాలకుఁడేడ్చెనేడ్చినన్॥ 3౮॥

కం॥ అచ్చెరువడితల్లికొడుక । వచ్చితెమనిమనిచితిననువరమునికృపనం।
చెచ్చిననమచ్చికతోఁబా । లిచ్చెఁజనులు నేఁపఁగజనులిచ్చన్మెచ్చన్॥ ౩౯॥

తే-గీ॥ అంతనయ్యింతి మెల్బంతియానినువును। ఋషభయోగీంద్రుపదములం దెలమినునిచి।
వీఁడు నీవాఁడు నేనునువీనియట్లె । యంచుఁజొఁగిలఁబడిలేచియట్లెనిల్వ॥ ౪౦॥

ఉ॥ ఆఋషభుండుతత్సుమతికాపనిపావనికిన్సుమంత్రితం।
బైరుచిమించుభూతినిడియంగములందునలందఁజేసెనా।
నారియునర్భకుండవుడనంగరళామయబాధ లేదఁగా।
శ్రీరుచిరాంగులై సుఖసమృద్ధినిఁజెందిరిదేవభావులై॥ ౪౧॥

కం॥ జనులందఱునరుదందఁగ । మునీంద్రుపదపద్మములకు మ్రొక్కినిలిచెనా।
వనితామణిరత్నాకర । తనయయనఁగశారదయనఁదగవినుతించెన్॥ ౪౨॥

తే-గీ॥ పలికెనయ్యింతిఁగనుఁగొనిపరమకరుణ।ఋషభయోగీంద్రుఁడో పుత్రిప్రియమెలర్ప।
నవుదువమ్మ చిరంజీవినివిగనిత్య । భూరిసౌభాగ్యసామ్రాజ్యపూజ్యవనుచు॥ ౪౩॥

కం॥ ఎందాఁకనుందువీయిల । నందాఁకనుముదిమిదెవులునంటదునిన్నున్।
బొందెదునీపతినింబొ । ల్పొందనచిరకాలమున నెపొసఁగుశుభంబుల్॥ ౪౪॥

కం॥ భద్రాశ్వకరుణచేతన్ । భద్రాన్వితుఁడగునువీఁడుబాలకుఁడనుచున్।
భద్రాయువనఁగవానికి । భద్రాభిఖ్యనిడియిట్లుపలికెఁబడఁతితోన్॥ ౪౫॥

కం॥ ఇందేయుండుముదగనీ । నందనుఁడీశానునికరుణన్వరవిద్యా।
సందోహవందితుండగు । నందనుకనుననుచుమఱియునావిట్ప్రభుతోన్॥ ౪౬॥

కం॥ పద్మాకరనీయింటం । బద్మినికర్దమునితోడవసియించునుద।
త్పద్మినినుమతియయవునీ । సద్మంబుననుండుఁబ్రోవుసనుతహితముగన్॥ ౪౭॥

తే-గీ॥ ఆర్తులనుబ్రోచుసద్ధర్మమబ్బెనీకు । నీమహాభాగ్యమున నీవునిత్యభోగ।
భాగ్యసంతానసత్కీర్తివంద్యుఁడవయి । యిందునందును నెగడెదవిద్ధమహిమ॥ ౪౮॥

కం॥ వారకపరోపకారం । బేరీతింగాని చేఁతహితముదనకదా।
నీరిడిపైరును బెంచుట । చేరమ్యఫలంబుదన కెసిద్ధించుఁగదా॥ ౪౯॥

కం॥ ఎక్కడిరాజకళత్రం । బెక్కడిరాజసుతుఁడారయిక్కడనీకుం।
జిక్కిరిశరణార్థులుగాఁ । జక్కఁగఁబోషింపుమయ్యసంతోషముతోన్॥ ౫౦॥

కం॥ ఈబాలున్భద్రాయువు । నీబాలుండైనసునయునింగూర్చితగం।
గాఁబెనువుమువిద్యాఢ్యులఁ । గాబలుపొందెదరువీరుఘనసంపదలన్॥ ౫౧॥

ఆ-వె॥ కన్నవారికన్నఁగరుణనుబెనిచిన । వారెఘనులుగౌరవంబుఁగంద్రు।
సృష్టిఁజేయుస్రష్టచెందఁడుపూజను । బ్రోచుశ్రీపతిగదపొందుఁబూజ॥ ౫౨॥

మ॥ అనియయ్యోగివరుండువల్కవిని వైశ్యశ్రేష్ఠుఁడిట్లాడెనో।
జనవంద్యామృతుఁడైనరాజసుతునిన్సంజీవితుంజేసితి।
జ్జననిన్మన్నిచితిరిరువీరిఁగరుణన్సౌఖ్యాఢ్యులంజేసినా। ౫౩॥
రెనయెవ్వారలుమీకుమాకుగురులీరేమెంతుమోశంకరా॥

కం॥ వీరినిమిత్తముచేమీ । కారుణ్యంబొదవ మేముగంటిమిఘనతన్।
నారయమనుగుసుమదామము । చేరమ్యంబయిశిరంబుఁ జెందెడుపగిదిన్॥ ౫౪॥

కం॥ భవదాజ్ఞచేతవీరిన్ । దవఁగాపాడెదనిదెంతదయనెల్లప్పున్।
శివరూపమమ్మనందఱు । శివయుతులుగఁబ్రోవవలయుస్వీయులమిరే॥ ౫౫॥

కం॥ అనఁగానిమ్మనియందఱుఁ । జనవునవీడ్కొనియతండుసనియెయథేచ్ఛన్।
దనయయుతనుమతియచటనె । ఘనముగవసియించెనుసుఖముగఁదలకొనంగన్॥ ౫౬॥

కం॥ తనతనయుఁడునృపతనయుం । డనుభేదములేకయూరుజాధిపుఁడతఁడిం।
పొనరఁగఁబ్రోచుచునుండెను । ఘనవిద్యాన్వితులఁగాఁగఁగావించెనొగిన్॥ ౫౭॥

ఆ-వె॥ అంతఁగొంతకాలమైనపిమ్మటనమ్ము । నీశ్వరుండుఋషభుఁడేగుదెంచి।
యెల్లవారిచేతనెలమిఁబూజితుఁడయి । యాదరించివారినలరఁజేసె॥ ౫౮॥

కం॥ కనుఁగొనిభద్రాయువునో । యినసున్నీవెఱుఁగుదెమదినెంతయుభక్తిన్।
జననిన్సేవింతువెశివు । మునుకొనిభజియింతెసుఖివెపొందితెవిద్యల్॥ ౫౯॥

కం॥ నినునీతల్లింబ్రేమం । బునఁబడినాకొండ్లెడపకపోషించినయా।
ఘనుఁబద్మాకరుఁదండ్రిగ । మనమ్మునందలఁచిమెలఁగిమాన్యుఁడవైతే॥ ౬౦॥

మ॥ అనుచుందన్నడుగంగరాజసుతుఁడిట్లాడెంత్వదీయానుకం।
పనుభద్రాయువనైతిఁబుట్టిమఱియాపద్మాకరుండేలుటన్।
జననీయుక్తుఁడనైసుఖంబుగనెయున్నాఁడన్యదాశక్తివి।
ద్యనుగన్నాఁడనుమీరెతండ్రులరయందాఁదండ్రివేఱుండునే॥ ౬౧॥

కం॥ అనఁగనులనీరుగ్రమ్మఁగ । జననిసుమతిభక్తిమ్రొక్కెసంయమివర్యా।
తేనరింపుఁడుమతిమంతుఁగఁ । దనయుననుచువిన్నవించెదయదయివారన్॥ ౬౨॥

కం॥ అంతఋషభయోగీంద్రుం । డెంతయుసదయుండగుచునుహితమేనుపదే।
శింతున్భద్రాయువనీ । వంతయువినుమటులమెలఁగుమనియిటులనియెన్॥ ౬౩॥

బం-గా॥ ఓముమాస్వాచారమామొదటిదిధర్మమదిపురుషార్థాప్యమరయనరయ-నగునుగదా।
ఆమార్గమునసర్థమార్జింపవలయును రెండవపురుషార్థమొందుగనది-యుండుఁగదా।
తదనుసారముగాఁగధర్మపత్నియుక్తిఁగామపుమర్థంబుఁగాంచవలయుఁ గ్రాలుఁగదా।
పదపడిమోక్షంబుపడయంగఁదగుశివభక్తిఁదారకమనుభవమునఁగని-పరఁగుఁగదా।
శ్రద్ధయత్నంబుమఱిసిస్పృక్షయుముముక్ష-సన్నుతముల్।
మొనయనానాల్గిటికిమూలములగుకతన-ముఖ్యములౌ।
కానశ్రద్ధామలనుబుధుల్గాంచెదరవి-గనుమునీవు।
వానిఁబొందికృతార్థతవఱలెదవాగి-వర్ధిలుమా॥ ౬౪॥

వెండి॥ నటవిటగాయకకుటిలదురోదరమద్యామిషార్థులమచ్చికదగ।
దెపుడునుమ్రుచ్చులనెలమిఁజేర్చుకొనంగఁజనదిచ్చకములాడుజనులఁగూడ।
రాదుగూర్చుకొనంగరాదువంచకులఁబంచనునుంచుకొనరాదుజనులనీచు।
లనుదురాచారులనైనయంగఁగూడదుకొండెగాండ్రనుగూడియుండరాదు।

నాగవాసము నాఁగను నాగవాస - మాఁగానను।
భోగినులను భుజంగులఁ బొందవిసము - పాసఁగుంగద।
పారదారికవృత్తినో ప్రబ్బుమిత్తి - పాతకమా।
దుష్టసాంగత్యమే యెల్ల దోసఁగులనిడుఁ - దొడరకయ్య॥ ౬౫॥

బంగారము॥ మహనీయులైనట్టి మహీసురులను శాస్త్రవేదపురాణాగమాదివిదుల-వైదికులన్।
గ్వార్చుకొనుమునీతికోవిదులగువారి శ్రీకులనుత్తమశ్లోకులగురు-లౌకికులన్।
సహధర్మిణిం దత్సంతతిబంధుల సంతరింపుము గూర్మిశర్మమొదవు-సద్యశంబు।
శివవిష్ణ్వభేదంబు జీవదేవైక్యంబుఁ గాంచి యోగంబునఁ గనుము తార-కంబొనరన్।
క్రమత ధర్మార్థకామమోక్షములకౌను-గనుఁగొనఁగన్।
సాధనముల విసర్వార్థసాధనమన-శ్లాఘ్యమగున్।
సాధుసాంగత్యమొకఁడ దే సారతరము-సన్నుతంబు।
గనుక సత్సంగతింగల్గి మను మెసంగఁ-గను శివమున్॥ ౬౬॥

కం॥ అని మునియిన తనయునకును । దినమున శివకవచమున్ ధృతిం దగనొసఁగెన్।
మను పూతమైన భూతిం । దను వెల్లం బూసి మఱియు దయ దళుకొత్తన్॥ ౬౭॥

కం॥ ద్వాదశసహస్రహస్తిబ । లోదారుఁడవగు మనివర మొసఁగెనొకటి స।
మ్మోదమ్మున శంఖమ్మనఁ । గాఁ బగశంఖమ్ము శ్రీసఖమ్మనఁగ నసిన్॥ ౬౮॥

శా॥ ఈశంఖంబు నృసింహగర్జనలఁ దానీనుం ద్విషన్నాగముల్।
నాశంబుం బొరయన్వినంగనుఁగొనన్ ఖడ్గంబిదో వజ్రసం।
కాశంబా నరిపర్వతంబులకు జోకన్వీనిఁ గైకొమ్మికన్।
స్నీ శత్రుప్రతతిం జయించికొను మీనీపైతృకైశ్వర్యమున్। ౬౯॥

ఆ-వె॥ అని యనుగ్రహించి యా యోగివరుఁడేగె । హైమరథుఁడనంగ నడరునట్టి।
మాగధేశుఁడేగె మత్తుఁబ్రమత్తునా । వజ్రబాహు గెలిచి వసుధఁ గొనఁగ॥ ౭౦॥

మ॥ మగధాధీశుఁడు నద్దశార్ణవిభుఁడున్మత్తేభసంకాశులై।
జగడంబుం బొనరించి రుద్ధతినిఁ జంచత్పంచవక్త్రాభులై।
జగముల్ఘూర్ణిలవృత్రవాసవులతో సామ్యంబునుం గాంచిరం।
తఁగడున్ హైమరథుండు పట్టియిడెఁ జెంతన్వజ్రబాహుం జెఱన్॥ ౭౧॥

తే-గీ॥ వజ్రబాహుఁడు చెఱవడ్డ వార్తయెఱిఁగి । సౌమలేయుఁడు సునయు వైశ్యజుని సూతుఁ।
జేసికొని రథియై గురుఁజేయబంధ । ముక్తుని సబంధు నర్జున స్ఫూర్తి వెడలె॥ ౭౨॥

సీ॥ చంద్రహాసాభమా చంద్రహాసము రుచితోడ నేయాఁగె శత్రువ్రజంబుఁ।
బాంచజన్యంబనం బరఁగఁ జిందము గేలఁ దద్ధ్వనితోడ నేతాఱనిల్లె।
విల్లింద్రధనువుగా వెలయంగనమ్ములజడి నెగడించె నుగడఁక విడక।
సర్వాస్త్రములు వజ్రసారంబులై వైరిసేనలఁ జేయవిచ్ఛిన్నములుగఁ।
దొమ్మిదక్షౌహిణులఁ గూల్చి తుదకు హైమ । రథునిఁ బెడకెక్కలుగఁ గట్టి ప్రథనమునను।
నెచ్చెఁ జెఱఁబెట్టె విడిపించె ధీరుఁ డంద్రి । వజ్రబాహూద్వాఖ్యుండనవఖిలె నతఁడు॥

కం॥ నరుఁడో పరశుధరుండో । హరుఁడో ధృతశంఖచంద్రహాసుఁడెతండో।
గురుతేజోఽధికుఁడితఁడగు । నెరుఁడున వాక్షౌహిణులను నోర్వంగలఁడే॥ ౭౪॥

కం॥ అనికొనియాడఁగఁదనుజను । లెనయఁగనవ్వజ్రబాహునృపునకు మ్రొక్కెన్।
ఘనధృతిభద్రాయువుజన । కునిఁదన సుచరిత్రఁదనుపుకొడుకే కొడుకా॥ ౭౫॥

చ॥ కొడుకును గౌఁగిలించిజనకుండితఁడాత్మజుఁడంచెఱుంగకిం।
పడరఁగఁబచ్చకప్పురముపన్నడమేలగుచందనంబుమై।
నడరినయట్లుచల్లదనమందెడునీవెవఁడన్నఁదండ్రితో।
నుడివెనుతుండిఁకందెలియునూల్కొనధర్మమురాజ్యమేలుమా॥ ౭౬॥

మ॥ అనఁగానప్పుడువజ్రబాహుఁడనురాజ్యంబేలయాంద్రేలనీ।
వానరంబ్రోచితిబందముక్తులుగమమ్ముద్దండశౌర్యుండయా।
ఘనరాష్ట్రంబునకీవెపాలకుఁడవై కావంగదేమమ్మన।
న్వనిభద్రాయువుపల్కెనిప్పటికిఁబృథ్వీభర్తవై యుండుమా॥ ౭౭॥

కం॥ అనిమఱియునెఱిఁగిజనకున । కనువుగభద్రాయువాప్తహర్షోక్తియునై।
జననిఁగనిమ్రొక్కెనంతయు । నెనరుపడందెలిపెనునయుఁడుల్లాసమున ౭౮॥

మ॥ కనిపద్మాకరుఁడాత్మజున్నృపతిజున్గాఁగింటనుంజేర్చె మె।
చ్చెనుసోత్సాహతనుత్సవంబొనరిచెన్ శ్రీమించభూపాంబరా।
శినెసంగెంగడుఁగూర్మిఁబెండ్లికొడుకుల్వేవేగఁగండంచనెన్।
జననుత్మేలనఁగాజనంబులుమరుజ్జాలంబుమేత్మేలనన్। ౭౯॥

మ॥ ఋషభుండాత్మనెఱింగియోగమహిమన్బ్రీతింజనెన్స్వర్గమే।
నిషధాధీశ్వరుప్రోలికామహిపతిన్నెర్ల్పెప్పఁజంద్రాంగదుం।
దుషితుందెల్పెనుగీర్తిమాలినినిఁదత్పుత్రీమణింబెండ్లనే।
యషడాస్యాభుఁదునాకుమారునికిభద్రాయుస్సుకింపొందఁగన్॥ ౮౦॥

కం॥ అనిపించుకొనితథాస్తని । మునివృషభుఁడుఋషభుఁడన్వైముదముననుగడున్।
జనపతిసుతుభద్రాయువుఁ । గనుఁగొనియేకాంతముననుగడఁకన్నుడివెన్॥ ౮౧॥

వెండి॥ తొలిపుట్టువుననీవుతొలిపుట్టువయియజామిళుఁడనుపేరనుమించిమించి।
నిజదాసితోఁగూడినెమ్మినిమ్మగునాలివిడనాడికొలమునువిడిచిచెడితి।
వంతటమఱియుభవాంతరముననీవుమందరుఁడనఁగనుమహీసురుఁడుగ।
జన్మించితాదాసిజనియించెఁబింగళనావేశ్యయైదానినేవరించి।
తప్పడొకనాఁడుమీయింటికతిథినగుచు - నరుగుదేర।
నాకునాతిథ్యమునుజేసినారుమీరు - నారియదే।
యిప్డుచంద్రాంగదుండనునృపుతనయగ - నెగడుదానిఁ।
గీర్తిమాలినిఁబెండ్లాడికీర్తిఁగనుసు - కృతఫలమున్॥ ౮౨॥

ఉ॥ ఈకరణిన్వచించియతఁడేఁగఁగవేగమెయేనియానతిన్।
మైకొనియేగుదెంచిరియమాత్యులుదన్మనిశిష్యభద్రుఁబ।
ద్మాకరుతోడఁదోడుకొనితద్దయుహర్షముమీఱఁజేర్చిరా।
శ్రీకరుఁగీర్తిమాలినివరించెనుబెండిలియయ్యెఁజయ్యనన్॥ ౮౩॥

కం॥ వావిరిసర్వనృపుల్సం। భావితులైయుండఁబెండ్లిమక్కువనడిగెన్।
నీవర్ధవరుండెవండని। య్మెవరుఁడుదశార్ణపతినిషధపతిపలికెన్॥ ౮౪॥

సీ॥ వజ్రబాహువనీవువజ్రహృదయుఁడవైరుగ్ణలదారపుత్రులనువనమ్ము।
గాళికిబలిగాఁగనడవిపాల్సేసితాసుమతియుశిశువుతోసారిదిఁజేరెఁ।
బద్మనాఁగనువైశ్యపద్మాకరగృహంబునతఁడామెసనుతనుస్వాత్మజగను।
బాలించెఋషభుండుబ్రదికించియాకంథభద్రాయువుంజేసివరమొసంగె।
ద్వాదశసహస్రహస్తులబలముదివ్య। ఖడ్గశంఖంబులనుశివకవచమిచ్చె।
నచ్చిరంజీవిభద్రాయువరులగెలిచి। నినునబంధుసబంధురాజునుసెనర్చె॥ ౮౫॥

ఉ॥ వాకొననానెనీకొడుకుప్రాజ్ఞుఁడుతన్మనియాజ్ఞచేతనే।
నాకిపుడల్లుఁడయ్యెఁగనునాఁగనుభద్రముఖాఖ్యుఁడింపుగన్।
బ్రాకటభక్తిఁదంఘ్రిపదపద్మములంబడెవజ్రబాహుఁడుం।
జేకొనికౌఁగిలించుకొనెఁజేసెనుదీవెనవానిపేరెకాన్॥ ౮౬॥

కం॥ సీమంతినిచంద్రాంగద। సీమంతినిసుమతిసుమతిఁజేకొనుమనుచున్।
బ్రేమమునవజ్రబాహుని। కామోదంబెసఁగఁజెప్పియపుడొప్పించెన్॥ ౮౭॥

తే-గీ॥ కీర్తిమాలినిచేతమ్రొక్కించెనత్త। మామలకుమీకుఁగోడలీమానినియని।
సార్థకాభిఖ్యవగుమనియనిరివార। లంతఁజంద్రాంగదాదులుహర్షమొంద॥ ౮౮॥

శా॥ సుప్రీతుండయివజ్రవాహుఁడువణిక్స్త్రాముఁబద్మాకరున్।
సుప్రాగల్భ్యముతోడనాడెఁగనియోసుశ్లోకపోషించితో।
నాప్రేయస్వినియైనయీసుమతినిన్నాపుత్రుభద్రాయువున్।
నీప్రాగ్ర్యంబుఁబరోపకారమునువర్ణింపందరంబేయనన్॥ ౮౯॥

ఉ॥ వావిరియాతఁడిట్లనియెవ్యర్థునినన్బొగడంగనేలయో।
భూవరయోగిచంద్రుఋషభుంభజియింపుముభక్తినాతఁడే।
నీవరపుత్రుమన్నెమహనీయుఁడుగేయుఁడనంగనందఱున్।
భావమునందలంచిరిక్కృపావిభవుండతఁడేలరాఁడొకో॥ ౯౦॥

ఆ-వె॥ ఆదశార్ణనాథుఁడత్యంతభక్తితో। ఋషభయోగిఁబొగడిప్రీతియెసఁగ।
వైశ్యవర్యుఁజూచిపలికెవాల్మీకిగాఁ। బరఁగెదీవటంచుఁబ్రౌఢిమెఱసి॥ ౯౧॥

కం॥ నీకేమికావలయుఁబ। ద్మాకరయడుగుమదియిత్తునననీసుమతిం।
జేకొనుమీభద్రాయువు। నీకోడలిఁగీర్తిమాలినిననెనతండున్॥ ౯౨॥

ఆ-వె॥ అంతనెల్లవారినావజ్రబాహుండు । వీడుకొనికుటుంబవిలసితుండయి।
నైన్యయుక్తుండగుచుఁజనెస్వదేశమునకుఁ । బూర్ణుఁడబ్జుఁడభ్రమునకునన నఁగ॥ ౯౩॥

మ॥ పిదపన్వేడ్క-నువజ్రబాహుఁడునుతున్వీక్షించిభద్రాయువున్।
బొదలింపన్యువరాజుఁజేసెమొదటన్యోభాధింపఁజేసన్నీతినిం।
పొదవంబట్టముఁగట్టెనంతటన్వదేశోర్వీన్మహారాజుగాఁ।
గుదిరించెన్నిజసింహపీఠమునఁగోర్కుల్వొందసాఫల్యముక్॥ ౯౪॥

పంచచామరము॥ దశార్ణదేశనాథుఁడంతఁ - దానువజ్రబాహుఁడున్।
దశార్ణమంత్రనాథురుద్రుఁ - దద్దయుంభజింపఁగన్।
దశార్థకార్ణయాటబిల్వ - తద్వనంబిదంచిటన్।
దశాంగుళార్థమొప్పఁగాంచెఁ - దత్త్వమున్నవార్థమున్॥ ౯౫॥

కం॥ ఆవజ్రబాహుఁడీకడ । శ్రీవనిబిల్వేశ్వరునికిశ్రితనుమధ్యా।
దేవికినిరత్నవర్మము । భావింపనొసంగెరత్నవర్మయనఁదగన్॥ ౯౬॥

కం॥ ఆరత్నవర్మమేనీ । కారయఁగొనింకనొగినివ్యక్తంబగునో।
యీరత్నగుప్తకావున । నారుచినినురత్నవర్మయట్టిఁడవంటిన్॥ ౯౭॥

మంజుభాషిణీ వృత్తము.

అనిరత్నవర్మవయి-తంచుగాథిజుం । డనరత్నవర్మయని-ఖ్యాతిఁగాంచిమిం।
చెనురత్నగుప్తుఁడుప్ర-సిద్ధులార్యులెం । చినరాయివేల్పనిప్ర-సిద్ధిఁజెందుఁగా॥ ౯౮॥

రత్నావళి.

ఆలుబిడ్డలనువిడుచుటయగడగు - నన్యులనేనియుమాన్యులఁగా।
నేలుటబీదలసాదలసుకృతం - బెంతయుసజ్జనపూజగడు।
న్మేలుసునీతిపితృప్రియకార్యము - నిత్యశుభప్రదమంచెలుఁగం।
బోలునుదీనన్‌రత్నవర్మకృతి - బుద్ధినివర్థిలఁజేయుఁబోరిన్॥ ౯౯॥

అమృతవాహిని॥ ఈరత్నవర్మసర్గంబు । నేరేనింజదువన్విన।
గూరంగలరభీష్టంబు । ల్వారలన్నిటమిన్నగన్॥ ౧౦౦॥

ఇది, రత్నవర్మసర్గము.

రత్నశర్మ సర్గము.

ఉ॥ అంతటరత్నవర్మయురమాంచితుఁగృష్ణునిఁగొల్చుచుండెఁదా।
నెంతయుభక్తియుక్తినుమతీడితభార్యదనున్న జింపన।
థ్యంతికసీమఁగైరవిణియన్నొకప్రోలనుగృష్ణుఁడేకలన్।
మంత్రముఁదెల్పెవానికిక్షమావిబుధాకృతిశ్రీహయాస్యమున్॥ ౧॥

తే-గీ॥ తజ్జపధ్యానపరుఁడయితనరురత్న । వర్మకగపడెనత్రియన్‌ప్రథితుఁడుఋషి।
పూజితుండయియనెద్విజరాజవగుచు । రత్నశర్మవలెన్నీవురాజిలెదని॥ ౨॥

చ॥ అనవినిరత్నవర్మయుమహాత్మయెవండలరత్నశర్మయా।
యనచరితంబుఁదెల్పుఁడనియక్కఱమిక్కిలివేఁడమౌనియున్।
వినుమనియాడెవేడుకనువింతగనెంతయునాత్మగోత్రజా।
తనతులయందుఁబ్రీతిగదతాపసనాథులకేనినేతఱిన్॥ ౩॥

చ॥ కలదిలశ్రీఫలాహ్వయముజ్ఞానదమొండొకక్షేత్రరాజమం।
దలరుశివద్విజుండొకఁడుహర్పతితేజుఁడురత్నశర్మనాఁ।
గలితసమస్తవిద్యుఁడునికామపవిత్రచరిత్రుఁడీడ్యుఁడు।
జ్వలమతిబిల్వనాథపదసారసపూజకుఁడంచితార్యుఁడున్॥ ౪॥

సీ॥ ప్రతిసంధ్యయందునీవాస్రవంతినిఁగౌరితీర్థంబుననుస్నానమర్థిఁజేసి।
మహితపంచబ్రహ్మమంత్రంబులంబురభస్మంబనందగుభసితమలఁది।
రుద్రదయాపాంగముద్రితుఁడనఁగనురుద్రాక్షభూషలరూఢిఁదాల్చి।
మఱిపరాప్రాసాదమంత్రంబులజపించితగఁదారకానుసంధానమొనసి।
వచ్చుబిల్వేశుగుడిపూజకచ్చుపడఁగఁ । దదనుకంపాతిశయమునఁదనుసమేతుఁ।
డైనమనసిజుఁడోదారుకాటవిన్వి । హారమొనరించునాస్మరహరుఁడోయనఁగ॥ ౫॥

కం॥ శైవద్విజరత్నమతం । డావైశంపాయనుఁడనసౌరతఱరే।
భావశిరుద్రాక్షస్ర । గ్భావంబునుబంజరముగఁబరఁగుటనరయన్॥ ౬॥

ఆ-వె॥ రత్నశర్మభార్యరాజిల్లురత్నాంగి । భువనమోహినియనఁబొగడువడనె।
రాముఁగాఁగఁజేసెరమణునిమఱివని । ష్ఠునిఁగవామదేవుఁగనుసునిష్ఠ॥ ౭॥

తే-గీ॥ ఏకపత్నీవ్రతుండాటనెంచఁడతఁడు । వెఱతెఱవలనుగృతభుక్తివేఱుదిండి।
వేఁడనట్లల్లద్విజునినివెలఁదులెల్లఁ । గోరుదురభాగ్యులర్థముంగోరునట్లు॥

ఆ-వె॥ అటులఁగోరువారియందొక్కరితముక్త । యనెడియాటవెలఁదియచటిగుడిది।
రత్నశర్మఁజూచిరతిచొక్కఁగనుచుండెఁ । గరఁగుచున్నవెన్నకరణిసరణి॥ ౯॥

కం॥ కనిదానికామవికృతిన్ । జనవునరత్నాంగిపిలిచిసకియరొనీకో।
ర్కినినిక్కముగావ్రా । చ్చినఁదీర్చెదననినదియుఁజెప్పెన్నిజమున్॥ ౧౦॥

కం॥ తరువాతనొక్కనాఁడ । త్తరుణియురత్నాంగిశయ్యధవుఁడుండఁగఁదా।
వెరవునఁబలికెనుముక్తా । వరవర్ణినివలచెనిన్నుఁబనిఁగొనుదానిన్॥ ౧౧॥

మ॥ అనితిన్నంగనెవిన్నవింపనుదబింద్వ్యాప్తింబొరిన్మండుకాఁ।
గిననూనెంబురుడించుచాతఁడుగనుల్గెంపొందజ్వాలాకృతిన్।
గనుబొమ్మల్ముడుటంగడున్ముడివడంగాధూమరేఖాకృతిన్।
ఘననిర్ఘోషముగానుబల్కెసతితోఁగట్టల్కమైనుల్కఁగన్॥ ౧౨॥

కం॥ ఏమీకుంబెనకత్తెవె । యాముక్తకునద్దినీకునానేనీయ।
ట్లామాటనాడకిటనీ । వేమనుకొంటివొకొస్త్రీకువృత్తిఁదెలిపితొ॥ ౧౩॥

సీ॥ అన్యాంగనావేణియౌనెచూడామణిభావ్యముకృష్ణసర్పముగుఁగాక।
యితరవధూఫాలమతిరమ్యమౌనెచతుర్థీందురేఖగాఁదోఁచుఁగాక।

పరభార్యకుచములు భర్మకుంభంబులా పొగలపిరంగిగుండ్లగును గాక।
పెఱతెఱవవిత్రోడల్పైడఁగగుననఁటులాకల్లేదినట్టిసంగళ్లుగాక।
యొరునియాలిచూపులాదవించువెఱపును । బూవుదండలనఁగఁబోలుఁగాక।
లాఁతినాతిపలుకులా తేనెలొలికెడు । వెలయనెందు విసముఁజిలుకుఁగాక॥ ౧౪॥

సీ॥ పరకీయగాదుగాపరికింపసామాన్యయననదిసరమయేన్సరమయయగుఁ।
బరకీయయొకనిసొత్తరయంగభోగముదన్నసుమ్మడిసొమ్ముహానిగావె।
వెలయాలుగదయనగదయొశూలాఖ్యయారోగాలపుట్టనారూఢియెకద।
నగరమండనయఁటసగరమండనయనఁదనరెడునదియెభోగినియగుఁగద।
యొరుఁడుకట్టివిడువనొదవినపుట్టంబు । కుడువమిగిలినట్టికూడునీరు।
ముడిచివిడిచినట్టిపూదండయెట్లట్ల । యాటనిజమునూవెయాటవెలఁది॥ ౧౫॥

సీ॥ హరిమోహినిగనయియసురులవంచించిసురలకుసుధనిడుచరితవినమె।
రంభనారాయణుఁబ్రచురతపంబునుజెఱుపఁబూనినకతఁజెప్పవినమె।
యూర్వశిదనకుఁదానుపొంగువఱపఁఅనర్జునుశపియించినదియువినమె।
మేనకయాగాధిసూనినిబనిపూనిభంగపఱుచుటనెవ్వగనువినమె।
యయ్యజాముఖిదుర్వాసునత్తిలోత్త । మయలసుందోపసుందులమాన్యతార।
యబ్జుసారంగధరునిఁజిత్రాంగివలవ । వినమెమగలకునగుఁబెఱవెలఁదిమిత్తి॥ ౧౬॥

శా॥ ఔనౌనేసతినాదువేప్రమదరత్నాంగీననుందెల్పెదే।
స్త్రీనన్యన్వరియింపుమంచునిటునీచేష్టాప్తియిష్టాప్తిగా।
దానిన్నెనుగ్రహింతుభార్యగనినుంద్యాగంబుగావించెదన్।
నానాగేహినినాయకాంక్షియుగళిన్వాలెంబతద్రంభనాన్॥ ౧౭॥

ఆ-వె॥ అంతఁగొంతవడికినామెచెల్వనిఁబొంది । పావిఁద్రవ్యభూతమేవెలువడె।
ననెడినానుడియిటనయ్యెనాపాపంబుఁ । బాపుశాపమనియెభర్తనార్తి॥ ౧౮॥

తే-గీ॥ అతఁడనియెనవ్వుచుంజేసియంతనేడ్చు । చనుభవింత్రఘమునుఫలమనఁగవినవె।
పలికితహితంబుఁగల్గెశాపంబుమాన్ప । నాతరముగాదుమేలగుఁగాతనీకు॥ ౧౯॥

కం॥ అననీయాలదిగదయిఁక । ననునీపుట్టువుననెట్టునాథగ్రహింతీ।
వనుడునతఁడనియెఁగూరిమి । ననునేకసతీవ్రతునిఁగనారియెఱుఁగవే॥ ౨౦॥

తే-గీ॥ ఆమగువముక్తనాకుజన్మాంతరమున । భార్యయగుఁబద్మనానిప్డుపాయనిన్ను।
దానిఁగూడనునేనన్నదయితయనియె । మంటినిప్పుడునీకృపఁగంటిననుచు॥ ౨౧॥

చ॥ ఇనుమునుగూర్చియగ్గికఁటయేర్పడుసమ్మెటపెట్లనంగనెం।
ప్పినయలసామెతంగనితివేశ్యకునింపొనరింపఁబూనినే।
ఘనమగుహానిఁగాంచితినిగార్యముమించుననంచునామెము।
క్తనుగనికమ్మమున్శుకికిఁగావుసపత్నిగనాకునడ్డనెన్॥ ౨౨॥

మ॥ అనఁగాముక్తగడుంగడుంగనలిరత్నాంగీస్వకీయాఖ్యభో।
గినినేనంచునెఱుంగఁజేసితిభళీకీడేలవాకొంటివీ।

వనినట్లజ్జనినిష్టభంగమయినన్ బ్రాణేశు జన్మాంతరం।
బునఁబెండ్లాడెదఁబద్మనాముసుపెసువ్వుంజొందిపోకాలునాన్॥ ౨౩॥

శా॥ ఏమేమీయనెదేపొకాలుమనినన్నేఁబోదునాకంటెము।
న్నోముక్తాశుకివీవుగమ్ముమృతవైయుర్వీస్థలింబద్మనాఁ।
గామాస్థన్మణిశర్మకాలగుముభోగస్త్రీయననింద్యవా।
దౌషానంబఱమన్కియేటికనమేలంచద్దియుంబిద్దినన్॥ ౨౪॥

సీ॥ నీకతంబునఁగాదెనాకుబిల్వేశ్వరభక్తిశ్రీతనుమధ్యభక్తిగుదిరె।
నీవుముక్తగనాటనేనురత్నమనైతిగ్రంథముల్గామనకతలఁదెలుపు।
నీవుపాడఁగఁగదాకావింపఁబడెగీతకృతులుముక్తాంకముల్గృతినుతములు।
నీపేరనేకదనిగిడెదుర్వాసుఁడేముక్తిజనకుఁడనుముఖ్యకథయు।
నీవుశ్రీవనిశ్రీవనినెమ్మిఁదలఁతు। వికృతిఘటషోడశదినాప్తివిడిచిపోతె।
మాక్తికాలయమిదెరత్నమండపమిదె। ముక్తిమండపమిదెనీకుముదమొసఁగదె॥ ౨౫॥

కం॥ అనిరత్నశర్మముక్తం। బనవిపనవిమనమునోఁగడుబడలుపడంగన్।
సునయుఁడుసుముఖుండనునెక। ఘనమిత్రుండింగితమునుగనియిటువలికెన్॥ ౨౬॥

తే-గీ॥ ముక్తయేచుమిశుకియనబోడమినిన్నుఁ। బొందనేరకశుకపురిఁబుట్టిపద్మ,
యనఁగనీచెట్టఁబట్టెనింపెనయుమయ్య। పూర్వవృత్తంబెఱింగింతుఁబొనరవినుము॥

శా॥ శ్రీరామామణికోడలింగనిమహాశ్వేతన్వచోదేవతన్।
సారానేతలవాకిటన్నిలిచెదేచాలుంబురేనీసతీ।
చారిత్రంబనిపల్కెనల్కమెయిభాషాయోషయోయత్తనే।
నేరన్నిన్ననశ్వేతకేతువెఱుఁగున్నీనాచరిత్రంబనన్॥ ౨౭॥

తే-గీ॥ అత్తకోడలినిశపించెనగుములంజె। వంచరుగుదెంచిత్రుమియింపుమనుచుఁబుండ।
రీకుఁడొనరింపఁబ్రార్థనశ్రీకొడుకున। కిచ్చెశాపంబుమూఢుండవీవవుదని॥ ౨౮॥

కం॥ తరళికయత్తటినెనెనో। నిరియపరాధంబులేనిచెలువనుజెలువున్।
దురితమునకశపియించితి। కరిపూజితవపుటఁగంటెగజధర్మమనన్॥ ౩౦॥

మ॥ కినుకన్భార్గవివల్కెనుల్కనహాహాకీర్తింపఁగానొప్పనీ।
ఘనచాతుర్యముభార్యగాఁదరళికాకమ్మింకనీపుండరీ।
కునికిన్మర్త్యభవంబులన్నవతినీకున్నీమహాశ్వేతయాఁ।
గనెదన్మీనెనరంతనెంతయునువేడ్కంగాంచుఁడీయంచనన్॥ ౩౧॥

సీ॥ శ్రీపుత్రయోపుండరీకనీవయితయ్యరత్నదాసుండనరత్నగుప్తుఁ।
డనరత్నవర్మనాఁగనురత్నశర్మయనంగఁదెల్పెదనునీవింగవినుము।
సుముఖిచింతామణిసుమతిరత్నాంగిగాఁదరళికభార్యనీకయ్యెనయ్య।
కుముఖిగాహేమగాఁగుమతిగాముక్తగానయ్యెమహాశ్వేతయాత్మదయిత।
యనినరత్నశర్మహాకపింజలమిత్ర। రత్నమాయటంచుఁబ్రతిభదనర।
సుముఖుఁగౌగిలించిముముశోకవారాశి। గట్టుఁజేర్పనీవుపుట్టితివనె॥ ౩౨॥

కం॥ సుముఖుఁడుమీకిటుదెలుపుట । సుముఖుండనుపేరునాకుసొబగొందెనుశా।
పముమీకుఁదీఱెఁబద్మా । క్షిముదంబిడునానుజ్ఞానవృద్ధియనిచనెన్ ॥ ౩౩॥

శా॥ ఆదిందోఁచినయర్థమేనిజముగానాత్మన్స్ఫురింపంగని।
ఖేదండైయలరత్నశర్మసతినింగీర్తించురత్నాంగినిన్।
మోదంబారఁగబద్మఁగూడియలరున్స్వర్గందుచూడుండనం।
గాధర్మజ్ఞుఁడుసాంఖ్యశాస్త్రిగురుఁడైక్రాలెన్శివాద్వైతియై॥ ౩౪॥

కం॥ నీవునుదాదృశుఁడవెయని । భావించితిగుణములన్స్వభావముచేతన్।
గావునసురత్నవర్మా । యావితమునరత్నశర్మవగుమునెమ్మినినాన్॥ ౩౫॥

ఆ-వె॥ సంతసించిరత్నశర్మయత్రికిమ్రొక్కి । స్వామిమీదయనిటుశర్మనైతి।
సాంఖ్యమేమోక్షప్రసాదింపనర్హులీ । రనియెనతఁడుగౌతమునడుగుమనె॥ ౩౬॥

కం॥ నేనెటగౌతముఁడెటనో । మానీంద్రాకూడికయెటుమాకౌనగూడున్।
నానీకుఁబుత్రజననం । బౌనంతటవానివలననదియుఘటిల్లున్॥ ౩౭॥

ప్రభాతవృత్తము॥ అనుచునువీడ్కొని - యత్రియేగెఁజంద్రుం।
డునుజనెఁదండ్రికి - డుంబ్రణామమోనాఁ।
గనుజరమాద్రికిఁ - గల్యమయ్యెనంచున్।
వనజహితుండును - వచ్చెవిచ్చెఁదమ్ముల్॥ ౩౮॥

సీ॥ చింతామణియనివచింతురేలనమంత్రమునెడుఁగర్ణామృతాద్యమనియెడును।
సుమతీయనెదరేమిసుమతిశతకమురత్నాంగిసారంగధరాంబికగద।
తలఁపమీరేటికిఁదరళికయనియనమించుమాడ్కిసుషుమ్నమించునసును।
ముక్తావళినినేలసక్తిఁదలంతురుముక్తావళిభజింపయుక్తముగద।
శుకియనఁగనేలశుకమాతశుకియకాదె । పద్మయంద్రెద్దిలక్ష్మిసంపత్ప్రదయదె।
హామహాశ్వేతయంద్రేమియాకథవిను । మనుచుసుముఖినిరత్నశర్మయలరించు॥ ౩౯॥

మ॥ కవిరత్నంబనఁగన్రచించికృతులంగాంచెన్యశోవిత్తముల్।
శివులంగూర్చియొనర్చెగ్రంథములనొలింగాలెఁదత్పుత్రుఁడే।
యవునంచెంచఁగలోకులెల్లెడలరాజాస్థానవిద్యాగురు।
త్వవిశిష్టుండుగరత్నశర్మవెలసెన్భాస్వత్ప్రభాభిఖ్యుఁడై॥ ౪౦॥

రత్నావళి॥ మగనికివెగటుగనాడఁగఁగూడదు - మగువయధర్మమువల్కినచో।
వగఁగుడిచెడిబహుభవములఁగావున - భర్తకుభార్యయడంగియెయుం।
డఁగఁదగుఁబెద్దలమాటకునడ్డప - డంగూడదనెడుసచ్చరితన్।
బాగడఁగఁదగుఁగదరత్నశర్మకృతి - పుణ్యులకెల్లఁబ్రమోదదమా॥ ౪౧॥

అమృతవాహిని॥ ఈరత్నశర్మసర్గంబు । నేరేనిచదువన్వినన్।
గూరంగలరభీష్టంబు । ల్వారలవ్వారిగారహిన్॥ ౪౨॥

ఇది, రత్నశర్మసర్గము.

రత్నాయన సర్గము.

సీ॥ ఆరత్నశర్మశ్రీకైరవిణీపురిద్విజరాజనంగను దేజరిల్లఁ।
జూడామణియనెడిశూద్రకన్యకయెన్మిదేండ్లదియొక్కతెయెలమినతని।
నడిగెనకారాదులకురాలేటికినిన్నియాక్రమమునసున్నవనుచుఁ।
దోడనే తెలుపఁబ్రత్యుత్తరముందనకుందోఁపమినిమదిఁగందికుంది।
బాహ్యపాండిత్యమేలకాల్పనెయనియతఁ। డాంతరప్రాజ్ఞతయెముఖ్యమనియనికొని।
ధ్యానముం జేసెఁదనుమధ్యఁగానుపుఁగనఁ। గాంతువనియాంతరజ్ఞానకాంక్షనుండె॥

చ॥ అనువుగలేఖనోపకరణౌఘమునారదుఁడిచ్చినట్లుదాఁ।
గనికలమేలుకాంచఁబోడకట్టెనునెట్టననాదయంత్రమో।
యనశ్రుతిరత్నశర్మకునుదంతలతాకృతినాదమాదినం।
తనుదమదంతసూచకనితాంతరవంబనఖండసంఖ్యలన్॥ ౨॥

కం॥ తనుమధ్యాతత్త్వనిధిన్ । ఘనకృతిసురభాషనతఁడుగావించిపఠిం।
చెనువినిసుబ్రహ్మణ్యుఁడ । వనిసురుఁడుగనతనికొసఁగెవరవాగ్విద్యన్॥ ౩॥

ఉ॥ అంతటరత్నశర్మఁడుదదాజ్ఞనువిక్రమమాఖపంచమిన్ ।
సంతసమారఁదిర్వలమునందనుమధ్యశుభక్తిమొక్కియ।
కాంతమహోపదేశమునఁగాంచెనుభార్గవకల్పవల్లిఁదా।
నెంతయునిష్ఠతోడజపియించెఁదపంబొనరించెఁబిమ్మటన్॥ ౪॥

మ॥ కలలోనెక్కశివద్విజుండుదనకుంగాన్పించిప్రేమంబునన్।
లలితాకారములైనశ్రీనృహరిసాలగ్రామముల్రెండిడం।
బాలుపొందంగనితెల్పెమిత్రులకునాళ్వారుపుత్రద్వయం।
బలరున్నీకునృసింహయుగ్మమనిరాహాయట్లెయయ్యెంగదా॥ ౫॥

సీ॥ ఆరత్నశర్మకులాంగనారత్నంబుసుముఖిచూల్దాలిచిసొబగుమీఱె।
సవితృగర్భగనెప్పశక్రాశకైవడిజరిగెసీమంతపుంసవనములును।
బదపడికాంచెసుబ్రహ్మణ్యుఁడారత్నశర్మనుశంకరాచార్యశిష్య।
నరసింహభారతీగురురాజకోటీరయుక్తఁగానయ్యెఁబుత్రోదయంబు।
నగ్రజుండుపుట్టినప్పుడుద్వైతిగా । మనినతండ్రిమతముమాఱుననియొ।
తనియనుల్లములనుద్వైతులద్వైతులు । నుత్సవద్వయంబునొనరఁజేసె॥ ౬॥

మ॥ అదుకన్యోమునబాదిఁబూసికొనినట్లద్దంబునంగాంచిన।
ట్లిదిధర్మంబగుఁబూనుమంచుఁదనునేరేరోమహాత్ముల్పదిం।
బదిఁదెల్పంగనుదానుమైకొనితదభ్యాసంబునుంజేసిన।
ట్లైదఁదోఁపంగలలందుఁబల్కుఱునతండెంచెంగదున్వింతగన్॥ ౭॥

కం॥ ఒనరినప్రస్థానత్రయ । మునకుంభాష్యములుపెక్కుపుట్టెనిజమెదో।
కనుఁగొనసాధనమెదియో । యనియాతఁడురత్నశర్మయనిశమువగచున్॥ ౮॥

ఉ॥ వేదములర్థవాదములు విస్తృతముల్ విధోక్తియుక్తముల్।
భేదమభేదముం దెలుపుఁ బెద్దగ నాగమముల్ పురాణముల్।
రాదిదినిక్కమంచు ననఁ బ్రబ్బు విరోధము లేల బ్రహ్మసూ।
త్రాదులు వైఖరీమహిమ నానుగ దావివిధార్థముల్గటా॥ ౯॥

కం॥ ఎదిమూలమొ వైఖరికె। య్యది సార్వజనీనముగ సమార్థప్రదమో।
యది నిజము వుఁద సుమధ్యమ। సదయహృదయ దాని నాకు సమకూర్పవలెన్॥ ౧౦॥

ఆ-వె॥ కన్నతల్లి గాదె కన్నతండ్రిని దెల్పఁ। దగిన దౌట బ్రహ్మతత్త్వము నిజ।
ముగను దెలుపవలఁతి జగదంబయని తను। మధ్యఁదలఁచె నతఁడు మఱిభజించె॥ ౧౧॥

కం॥ ఆరేయిగలను గాంచెన్। ధీరుండయి రత్నశర్మ తిరువలమునున।
య్యారసమును దాఁగననిది। యారొద్రిని నేకవల్లి నంతంబగటన్॥ ౧౨॥

ఆ-వె॥ వైద్యనాథుఁడనెడు బ్రాహ్మణుండొక్కఁడు। జ్జయిని నుండి వచ్చి శర్మకప్పు।
డచ్చెరియముగా మహాకాళికుంకుమం। బిచ్చె నగ్నిశిఖగ నెడలఁదమము॥ ౧౩॥

చ॥ తలఁచెను రత్నశర్మ మును దానెపుడుం గననట్టి దేటికో।
కలఁగననయ్యె నయ్యదనఁ గాళిగఁ దోఁచును గాంతుఁ బోయియ।
ట్లలవడె నేని నుజ్జయిని యందనువొందెడు కాళియద్దియా।
విలసితకుంకుమంబు నను బేర్మిని బూజయొనర్చెదందగన్॥ ౧౪॥

కం॥ అనితలఁచి తిరువలమునకుఁ। బనివిని యటనటు లెయేకవల్లిం గాళిం।
గనుఁగొని తత్కుంకుమముం। గొని పూజించెను భజించె గురుతరభక్తిన్॥ ౧౫॥

ఆ-వె॥ అంతఁదోఁప నాత్మ వింతగనే మేమొ। యతఁడు కైరవిణికి నరుగుదెంచి।
యత్రివాక్యమెప్పుడలర ఫలించునో। యంచు నెంచుచుండ నద్భుతముగ॥ ౧౬॥

హేమంతర్తువర్ణనము.

మ॥ చను దెంచెం ధనురంచితుండు మకరస్థాయిత్వ తాకుండు మ।
ర్త్యను దద్దుర్మిహికేషు నిర్దళిత పాంథాంగుండు హేమంతికా।
ఘననీరాజన రాజితుండు మఱియొక్కండొక్కమారుండనన్।
వణఁకం గుంభిని పంచమర్తువడరెం బంచాస్త్రసామంతుఁడై॥ ౧౭॥

సీ॥ పుట్టినిల్లైడలఁడు బొమ్మ తామర చూలి వెన్నుఁడెన్నఁడు సాలు విడువకుండుఁ।
దోలుదాలుపు పులితోలు నేనుఁగుతోలు వదలఁడు చిచ్చుఁగన్నొదవిన మఱి।
వేఁడి వెల్గుల ఱేఁడు పేరెంబు వాఱెడు సాంబరుండయి పగలఱఁగ సరగ।
వేఁడి వేలుపు నిప్పు వెలయు నిగుఱు వల్వఁ గప్పికొంచడఁగాఱు నొప్పనెడఁగ।
వైద్యుతాగ్ని వార్తాశేషమైద్యుతియ కెఱ। బాడబాగ్ని యొయడుగంటె వార్ధినంట।
కతగనయ్యెను మనుజులగతియిటులని। చెప్పఁదరమానె చలిబాద యప్పుడహహ॥ ౧౮॥

సీ॥ మగువలు మగలు దమకుఁగల చెలువంబుఁ జీరలసొమ్ములఁ జేరియొరులు।
చూడనట్లొరులవి సూడంగఁ దాము సుగైనేసికొని తమ్ముఁ గాంచిమరుఁడు।

మరువము దవనము న్మఱికురువేరును జేమంతులును గూర్చి చేసెఁ బూజ।
హితమతి ననఁదగి యిండ్లు వెల్వడి మఱుతండ్రితిర్నాళ్ల సుతగు నెపమునఁ।
జెలులతో గుడికేగిరి స్త్రీపురుషులు । చాయ యద్దాలుగా నాత్మ లేయదరిరి।
బత్తి యెట్టిదొ వెన్నుఁ డెప్పగిదిఁ గనునొ । పగలు పత్తును రాపత్తు పరఁగె నిట్లు॥ ౧౯॥

ఉ॥ వేకువ స్త్రీలు పూరుషులు వేడుక నాడి మడుంగు గుడ్డలన్।
జోకను దాల్చి బొట్టులిడి చొప్పడ వేల్పులఁ బూజసేసి స।
త్ప్రకటభక్తిఁ బొంగళుల బాగుగ మెక్కి సుగంధమాల్యముల్।
వీఁకను దాల్చి పొల్చిరిల వీరలు వీరలు గెల్చి నారనన్॥ ౨౦॥

చ॥ పలపలఁ దెల్లవారఁ దలవాకిళులం గయిసేసి ముగ్గులిం।
పలరఁగఁ బెట్టి గొబ్బిలిడి యాపయి గుమ్మడి పూలఁ గ్రుచ్చి చె।
ల్వలుగ నవృద్ధు లెంత్రుగుహావర్ధితలింగములంచుఁ గాముకుల్।
దలఁతురు మన్మథగ్రహవిలాసవిలాలసలంచు మించుగన్॥ ౨౧॥

శా॥ ఈ గొబ్బుల్పయి గుమ్మడుల్పొదలఁగా నేపొందు నాపోల్కి నే।
రాఁగాఁ జేసెద నెండ చేఁ బిడకలో ర్వంగా లెదుం గాక వే।
వేగం బొంకలి కంచుఁ దెల్పు ననఁగా వే వెల్గువానింగనున్।
రాగాన్యుండయి మిత్రనాముకులు క్రూరస్వాంతు లిట్లుండ్రుగా॥ ౨౨॥

సీ॥ అవుడు స్వభాన్వబ్దమందు ధనుర్మాసదర్శమునన్ భృగుతనయవాస।
రమున రేదొలిజామున మృగలాంఛనుఁ డల్ల మూలోడువును గూడ ముద మెలర్ప।
బహుముఖియైనట్టి వైఖరిచే నొక్కవలన నిల్కడలేని భావమునఁగ।
రత్నశర్మయు నొక్క రమ్యగృహంబున నుయ్యాలయం దూఁగుచుండె నుండఁ।
దొడలపై నున్న మూడేండ్ల కొడుకు నొడివె। నాయనా గౌతముఁడు ముని నన్నుఁ జూచు।
చ నెడు నానందరహుయని యనుచు లేచె। లేవె మ్రొక్కను మ్రొక్కించె లీలజనకు॥

చ॥ అచటికి వచ్చెఁ జెచ్చెర మహాతపుఁ డాతపతేజుఁ డైందవ।
ప్రచురవిభాత్ముఁ డాత్మభృతభస్ముఁడు నస్మరుఁ డీశ్వరార్చనా।
రచితతదీయభక్తజనరంజనుఁ డక్షపదుండు గౌతముం।
డుచలితశక్రుఁడున్ విదితుఁడున్ విదితావనిదేవశార్యుఁడున్॥ ౨౪॥

ఉ॥ వచ్చి యతండు మ్రోల నిలువంబడి వెంబడి రత్నశర్మ చే।
నెచ్చుగఁ బూజలం బడసి యెంతయు సంతసమొంది పొందుగా।
నిచ్చగ నిచ్చి దీవెనల నెమ్మియె నీకు నభీష్ట మెద్దియే।
నిచ్చెద వేఁడుమన్న నతఁ డెన్నెను సాంఖ్యము మాని యిట్లనెన్॥ ౨౫॥

మ॥ కలదొక్కండు దశత్రయైకదళవిఖ్యాతాఖిలామ్నాయభా।
వలసద్బోధకసద్బుధాంచితమహావాక్యప్రబోధోదయో।
జ్జ్వలమా బిల్వవనంబు తారకరసస్థాయిత్వమేప్యాపగా।
కలితం బింబగు తాళిబొట్టనఁగ మోక్షశ్రీకి నీక్షోణికిన్॥ ౨౬॥

ఉ॥ ఆయది బిల్వకంబరయు నాకడఁ గాశికయేకవల్లియే।
నాయికయా కెఁగొల్వక జనప్రచయంబట నెట్టి సత్క్రియ।
ల్వేయిటఁ జేసె నేనియు ఫలింపవు నాకయు లేకయబ్ధిపై।
నేయనువొంది దాఁటనగు నెట్టుల చక్రరథప్రయాణముల్॥ ౨౭॥

ఆ-వె॥ తనకునభిముఖముగఁ దనరించు శివునెది । యదిశివాశ్వముదనునరయువాని।
కభిముఖముగనుండు నానందిభావమా । శివుఁడు గాకొరుండు చెప్పఁగలఁడె॥ ౨౮॥

ఆ-వె॥ అందువల్ల నందనఖిలసిద్ధులుగల్గు । జపముఁ దపము యోగసరణిఁగూరు।
వారికౌటనీవు భార్గవకల్పవ । ల్లినిభ జింపుమయ్యకనెదుసిద్ధి॥ ౨౯॥

చ॥ అనవిని రత్నశర్మ జగదంబితు గౌతముఁ గాంచి నేనటన్।
మునుకొని చల్పితిం దపము ముఖ్యముగాఁగ జపించినాఁడఁద।
న్మనువును బూన్కిఁ దత్ఫలము నాకు లభింపక యుండు నూషరం।
బనఁదగె క్షేత్రమద్దియన నమ్మునియిట్లను నాడఁగూడునే॥ ౩౦॥

కం॥ నీపూర్వభవాఘంబున । నాపట్టున నింత పట్టునందవు ఫలమి।
ప్డా పాపము దొలఁగెనగుటఁ । బ్రాపించెదు వేగఁ బూర్వభవకథ వినుమా॥ ౩౧॥

సీ॥ బిల్వేశదక్షప్రవేష్టోద్భవుండయి మార్తికుఁడను మునిమణియొకండు।
రత్నర్షి యనఁదాను ప్రథితుఁడవుటఁ జేసె బిల్వేశురత్నేశవిశ్రుతునిఁగ।
బొందియా దూర్వాసముని పుత్రి ముక్తనమ్ముక్తిముక్తియెయనిమోహమొంది।
ముక్తర్షియే యనముక్తర్షియై మఱి ముక్తదేవుండయి ముక్తదేహుఁ।
డయ్యె రత్నాయనుండన నవనిఁ బుట్టెఁ । గొల్చె బిల్వేశురత్నేశుఁ బొల్చె సాంఖ్య।
విజ్ఞుఁడై యోగియై యుండె బిల్వవనము । నందతఁడె నీవు సందియమందవలదు॥ ౩౨॥

తే-గీ॥ ఏకవల్లిఁగు లేశ్వరి నెలమిఁ గొలువ । మిని భవాంతరమున రత్నమును మఱచితి।
వైన రత్నేశ్వరుండగు నల్లబిల్వ । పతినిఁ గొల్చుట చేరత్నపదుఁడవైతి॥ ౩౩॥

ఆ-వె॥ రత్నదాసుఁడనఁగ రత్నగుప్తుఁడనంగ । రత్నవర్మయనఁగ రత్నశర్మ।
యనఁగనలు తివయ్యయల్ల దుర్వాసుఁడు । మార్తికువలెనిన్నుమనుమనెఁగద॥ ౩౪॥

సీ॥ రత్నము శైవమంత్రము గుప్తమెఱిఁగి పురత్నాయనుఁడవౌ మరత్నశర్మ।
రత్నము బిల్వేశ్వరచరిత్రము పు గోప్యతరమని దాఁచితి తనరనీక।
రత్నము సాంఖ్యశాస్త్రము గోప్యతమమని చెప్పవైతెటువంటిశిష్యులకును।
గావునఁ బుట్టితి వీవిలనిఁక నేనిఁ బ్రకటింపుమీనీజనికి ఫలములు।
ప్రకటనము నేసిన స్నీకుఁ బ్రత్యవాయ । మొదవదుత్తమ సుకృతమౌ నెనరు ముక్తి।
పరఁగు రత్నాయనుఁడు సాంఖ్యగురుఁడనఁగను। వెలయు రత్నేశుఁడన జగద్వినుతుఁడవయి॥

ఉ॥ ఏమఱితయ్య యిజ్జనినెయెంచుని నున్నను మధ్యమాశ్రితుం।
డౌమహనీయుఁడీతఁడని యాడఁడెయోఁడె నృసింహభారతీ।
స్వామిఫలద్వయం బెలమి సత్సుతయుగ్మముగల్గు నీకటం।
చామెయిఁ గాంచ వేకలనహా శివదత్త నృసింహమూర్తులన్॥ ౩౬॥

సీ॥ అనిమఱిగౌతమమునిరత్నశర్మతోన నెఁజోఁఘసకును ధాన్యముఁగొలుచుటఁ।
గొత్తళందానని యత్తఱిన అవవారనిరిబిల్వేశ్వరునయ్యభిఖ్యఁ।
బరఁగుశివద్విజవరుఁడొకరుఁడుదీక్షితుండయిశివయోగధూర్జటియన।
వేన వేల్శిష్యులతో నెందుఁగడు గౌరవంబుఁగాంచెనుబిల్వపతిసమర్చఁ।
గంజశిఖరిసమాధిస్థకలనఁబొందెఁ । గొమ్మకొండన్నృసింహాఖ్యఁగొఱలెయతిగఁ।
బుత్త్రుఁడయ్యెనునీకునన్యొబ్బిచికనియె । సద్గురువరోపలబ్ధినశావుఁడితఁడు॥ ౩౭॥

కం॥ నీసతిసుముఖిసుతార్థము । గానేవించెన్నభక్తిజ్ఞానాంబనుద।
ధ్యానురఫలమీజ్యేష్ఠుఁడు । నీసూనుఁడుజ్ఞానియగుచు నెగడెడుఁబుడమిన్॥ ౩౮॥

కం॥ నీవత్తనుమధ్యనుశ్రీ । దేవిన్సేవించినావుధృతిబహుకాలం।
బావరదఫలమిడెడునీ । కావిర్భూతుఁడుకనిష్ఠుఁడాత్మజుఁడినుఁడా॥ ౩౯॥

సీ॥ ఆదిభరద్వాజునంతనంగిరునివిశ్వామిత్రునత్రినిఁజరణనయను।
ననుఁగనుంగొంటిరత్నాయనుండగుచున్నవాఁడవునీకిఁకవలయుబ్రహ్మ।
యతఁడెజగద్గురుఁడాబిల్వనాథుండుపంచాననుఁడుగఁగాన్పించెనింక।
షణ్ముఖుండుగఁదోఁచుషష్ఠముఖమునీవుగాంచెదుప్రజ్ఞానఘనుఁడవౌదు।
వరయఁబ్రజ్ఞానమామంత్రమగునురత్న । మదియెప్రాసాదమందుపైనమరఁదోఁచుఁ।
దానెతారకకలశంబు దానిఁగాంచి । తనరురత్నేశుఁడుగననిచనియెనుముని॥ ౪౦॥

సీ॥ ఆరాత్రియేస్వప్నమందతనికినొకశైవద్విజుండుసంజ్ఞానముఖము।
నగుచుఁగల్యాణాంతమగువేదమంత్రంబుఁబలుకుచునీవాశిపక్షైరంబు।
నిచ్చెఁగప్రవుదివ్వోయెత్తరంబుగనందు వెలుఁగజ్యోతిర్లింగఖిలనితముగ।
గన్నెరువూదండసన్నుతప్రాసాదమంత్రజపాక్షదామముగనుదగఁ।
బరఁగుముక్కంటిపంటిచిప్పలునిగూఢ । తత్త్వమునువ్యక్తమునుజేయఁదనరుబాది।
ప్రోవుభగవద్గణౌఘంబుఁశీవిఁదెలుప । నిష్కమొక్కటిసాంఖ్యసన్నిధినిఁజూప॥ ౪౧॥

మ॥ మునివాక్యంబుఁదలంచియాతఁడతనిన్ భూతేశుఁడాబిల్వనా।
థునిఁగానెంచినమస్కరించికనెఁజేతోవీథిఁగప్రంవుది।
వ్వెనునందుండెడునిష్కమందుఁదగఁగాన్పింపంగనామార్గదా।
యునిసంఖ్యాత్మికగాఁగమొక్కమఱియయ్యెన్సాంఖ్యవిద్యార్థిగాన్॥ ౪౨॥

చ॥ తొలుతనువానికిన్మదినిఁదోఁచెనువింతగబిల్వనాథసాం।
ధ్యలసితదీపికార్చనమయందునశైవషడర్ణమంత్రము।
జ్జ్వలముగసర్వమూలమయిసంఖ్యలవర్ణములందుఁదారకం।
బలరనెగిన్సమస్తమతజాంచితమూలమును త్రైఱంగులన్॥ ౪౩॥

సీ॥ గాయత్రిద్వాదశఖండాత్మకముపరహంసపరమహంసులలరఁబొలిచె।
మఱిజీవదేవైక్యమఱిముఱిదెల్పెనువేదమాతృకగఁబ్రాసాదయుక్తి।
వ్యాహృతుల్దెల్పెనుబ్రాసాదమంత్రమున్ స్వీయాక్షరములచేసిద్ధముగను।
బ్రణవంబెఱింగించెఁబ్రాసాదమునుదారకముస్వార్థమదియెసత్యమని మొనయ

నిట్లుతత్తునుసత్తునోంకృతియు నాత్మ । తత్త్వములఁదెల్పనాతండుతా త్త్వికుఁడయి।
సత్యమద్వైతమాఁదత్సుసాధనంబు । సాంఖ్యమని పూనిపరికించె సముచితముగ॥౪౪॥

సీ॥ వేదముశివమనివిశ్రుతిఁగనుటచేననుశివోఽహమ్మనియాగమమును।
గానశివాద్వైతమానుప్రాథమికంబుఋఙ్మఖ్యవేదాఖ్యలెననితెలియ।
ననునోంనమశ్శివాయయనికావుననంతశివవిశిష్టాద్వైతమవుద్వితీయ।
మామ్నాయములునాలుగాఖ్యాహ్రీమనశాక్తమతమేచెవైష్ణవమతముహరిగ।
నవలవేదాదియోంకృతిసోఽహమనెడు । ఋఙ్ముఖంబులుజీవదేవైక్యబోధ।
కంబువేదంబనుచునుయోగంబుప్రబలె । స్వానుభవమునఁగర్మమద్వైతముదుద॥౪౫॥

సీ॥ జ్ఞానప్రధానమైకలిగెనద్వైతంబుప్రజ్ఞానమేబ్రహ్మపదమనుచును।
సోఽహమనంగదాసోఽహమంచునువిశిష్టాద్వైతమబ్బెభక్త్యతిశయముగ।
వెలయఁగవేదముభేదార్థమేయనిద్వైతమువ్యవహారరీతిమెఱనె।
సాంఖ్యమూలముగాకస్వాభిమతంబుగఁబ్రబలెనద్వైతేతరమతశతము।
పరమహంసులనుటపరఁగునద్వైతిస । న్యాసులనుయథార్థమలరుటనట।
ద్వైతిమస్కరులనుబరమహంసులనుట । గాంచనేతిబీరకాయయయగు॥ ౪౬॥

కం॥ భూతలమునందుమాయా । మాత్రమిదంద్వైతమనుటముఱియారయన।
ద్వైతంపరమార్థతయను । టీతఱిగుఱిపడెనటంచునెంచెనతఁడెదన్॥ ౪౭॥

సీ॥ జీవదేవాభేదసిద్ధాంతమొనరించెశివవిష్ణుభేదంబుఁజెప్పెనెప్ప।
శంకరుండైద్రమొక్కసాధువుల్వినఁగనునారాయణయటంచునలరఁబలికి।
శంకరనారాయణాంకుఁడొక్కండనెమఱిశివోఽహమ్మనిమహిమఁదెలిచె।
నద్వైతమతముసత్యమనిబోధింపించెమధ్యార్జునేశుచేమహిజనులకు।
నతఁడెసాంఖ్యవిజ్ఞుఁడగునుసర్వజ్ఞుండు । శంకరుండతండెశంకరుండు।
నాజగద్గురుండునతనిదేభాష్యంబు । సాంఖ్యసమ్మతమ్ముసత్యమరయ॥ ౪౮॥

కం॥ అనినిశ్చయించితన్మత । మునఁజేరఁగఁగోరెతీరమునఁజెక్కెరనాఁ।
గనురత్నాకరమునకు । క్తినిఁబొందెదుస్వాతిచినుకుతెఱఁగొనరంగన్॥ ౪౯॥

కం॥ శాంకరమతతత్త్వంబుం । బొంకముగానరసియాద్యముగనలరునురే।
శాంకితశృంగేరీపీ । ఠాంకజగద్గురునిమతమునభ్యర్థించెన్॥ ౫౦॥

సీ॥ అందుశ్రీసచ్చిదానందశివాభినవనృసింహభారతీస్వామిస్వగురు।
ప్రీతిపాత్రుండనిప్రియముమైద్వైతపంజరబద్ధముక్తునిఁజలుపనతనిఁ।
దారణాషాఢాసితవరపక్షంబునంబంచమినిన్భానువాసరమున।
నద్వైతిఁగావించెనాతఁడైద్విజరత్నమంబికాకరరత్నమయ్యెసాంఖ్య।
ఖనినినద్వైతమనురత్నమునుగనుటను । ఘనతనద్వైతిరత్నమియనయనఁదగె।
నంతనారత్నశర్మరత్నాయనుఁడను । ఋషిగనాయెనుమార్గదాయినినిజేనె॥ ౫౧॥

శా॥ ఆరత్నాయనమానికత్తఱిద్వితీయాత్మోద్భవుండొక్కఁడిం।
పారంగల్గినృసింహారుద్రులయభేదాప్తిన్నిజాఖ్యాద్వయిన్।

శ్రీరంజిల్లఁగఁదెల్పెబిల్వపతికిన్శిష్యుండెయాంతంద్రివా।
లారన్శంకరశిష్యుఁడయ్యెఁదదభేదావాప్తియ్రబంబోకో॥ ౫౨॥

లఘురత్నావళి॥ తాసమకూడినయక్షరసాంఖ్యను - ధారసముందానొకఁడే।
గ్రాసముగాఁగొనకెల్లరకిడుటవ - రంబనిసంస్కృతభాషన్।
జేసెనతండలమార్గదాయినిని - జెప్పెఁదెనుంగునసారం।
బాసువర్ణమణిమాలికఁజెప్పెద - నారయుఁడీరుదగంగన్॥ ౫౩॥

అక్షర సాంఖ్య శాస్త్ర సంగ్రహము.

సువర్ణ పద్య రత్నమాలిక.

౧॥ ఆదిమధ్యాంత్యశూన్యముపూర్ణమోంకృతియగునుశబ్దబ్రహ్మముదెశివోహ-మనఁగవాక్కు।
వాగ్భేదములునాల్గుపరయుఁబశ్యంతిమధ్యమవైఖరియనంగనవియెసంగు-నరయంగన్।
బరజ్ఞానమాత్రయౌఁబశ్యంతినాదాత్మికయవుమధ్యమసంఖ్యగాఁగనఁబడుఁ-గాంచవ
వర్ణస్వరూపయౌవైఖరివివిధభాషాకారగానసత్యంబుదానె-యగునెటులన్। [లన్।
సంఖ్యసర్వత్రసమమాటసత్యమగును - సంఖ్యలచేఁ।
గలుగుటనుసత్యమగునుసాంఖ్యంబుదానఁ - గలిగినవే।
వర్ణపదవాక్యములుసత్యభావదములు - వంద్యములౌఁ।
గనుకనక్షరసాంఖ్యముంగనవలయు - జ్ఞానముకై॥ ౫౪॥

౨॥ జ్ఞానంబుబిందువుగానొప్పనాదంబునవఖండమయిమఱినవమువుచు-నవుసోమని।
బిందువుసున్నయైపృథునాదఖండముల్సంఖ్యలుతొమ్మిదైసర్వగతఁబ్ర-శస్తములై।
యూపదియంకముల్హస్తాంగుళులనెన్నఁబడెడునుగుడినుండియెడమకొగిని-గడఁగికనన్।
దగునుగేల్మొడ్పయౌఁదాదశాంగుళమనఁజనుదశార్థంబుప్రాసాదమనువుఁ-సాధువుగా।
మదిశివాయయన్నఁబదియవుఁగూడంగఁ - బదిగూడంగ।
నోంనమోయనియగునొగిఁగనుమిదె - యొప్పఁగదా।
లోకయాత్రకిద్దిప్రాకటమార్గమా - శ్రీకరంబ।
కానఁగంద్రులేచికరయుగంబుఁ-గడుహితంబ॥ ౫౫॥

౩॥ ఆదినోంకారంబునందవర్గముపుట్టెనైదుతొమ్మిదిమొత్తమైనలిపుల-నంతనాను।
నవనవార్ణములనుద్భవమందెఁగటవర్గములుఙనల్మదబిందువులుగనొగిని-విలసిలుఁగా।
పంచాక్షరములలోఁబరఁగుపవర్గంబుమాక్షరంబునఁగగ్గెనటశివాయ-యనుటవల్లన్।
గలిగెనష్టాక్షరకలితంబయియవర్గమావర్ణములునల్వదైదవున్శి-వోఽహమనన్।

లఘురత్నావళి॥ అలరత్నావళియేగురువెడలుట - నంతమునసులఘురత్నా।
వళియనిపలుకంబడుఁబదునేడిట - వళియొప్పెడునప్పగిదిన్।
దొలుతనుమాత్రలుపదునాఱగుమఱి - దొడరెడుద్వాదశమాత్రల్।
గలయఁగనిరువదియెనిమిదిమాత్రలు - గాదెహరిహరైక్యంబే॥

ఋౡలురలతుల్యములుగ గ్రహింపఁబడెడు - నెన్ననిఁకన్।
మాననుస్వారమువిసర్గమానుహాను - లీనములే।
యవిస్వరానుగములుగాననంకములను - నందవిటన్।
వేఱుగానున్న నేలెక్కఁబెరయుస్వరము - విదితముగా॥ ౫౬॥

౪॥ ఒకటితొమ్మిదభేదయుక్తిలావలెమూడుగానాశకారంబుగణనయందుఁ-గనుఁగొనంగ।
ఞక్షరమొండురెండాఱేడుదొమ్మిదిపదిపదకొండునాఁబరిగణనను-బరికింపఁగ।
సామాన్యముగనానుసంయుక్తమగునక్షరంబునందుదదివర్ణంబులెక్కఁ-బంబునింక।
నాద్యమావర్ణంబునగు గ్రాహ్యమువిశేషముగనెక్కడనులెక్కమొనయవర్ణ-ములునన్ని
నక్షరాభేదములను బ్రత్యాహృతులును - నంకెలకా। [యు।
నంకపథమాద్యమాశైవమక్షరాధ్వ - యాద్వితీయ।
మదియెవైష్ణవముభయాధ్వమానుశాక్త - మంకములన్।
గదురవ్యత్యాసమను గ్రమగ్రహణముదగు - గనఁగసిద్ధి॥ ౫౭॥

౫॥ సంఖ్యలైదుదెగలఁజను గ్రహింపఁగనవివరింతుఁ గ్రమముగాఁ బ్రవిమలమతి-నవధరింపఁ।
జెలఁగునేకాదులుసిద్ధములై ప్రసిద్ధములవుస్థానసంఖ్యమహితములు - నమరునిఁకన్।
శతసహస్రాదులువితతార్థములు సుప్రసిద్ధముల్వర్ణపదేద్ధములవు - నుద్ధరింప।
సాధ్యముల్నివయనఁజనునలువదియైదుపదకొండురెండివిపరువడినిటు - పరఁగుచుండుఁ।
గన్నసంఖ్యావళులుపృథక్క్రమసమములు - గనుమఱియున్।
విషమములునువిశేషముల్వేలయునైదు - విధములుగాఁ।
బ్రకృతులౌఁబదియంకముల్పదియవదయి - పరఁగునున్న।
వికృతులోయష్టవిధములై వెలయువాని - విస్తరింతు॥ ౫౮॥

౬॥ ఆదిసంకలనమువ్యవకలనముగుణకారంబుమఱిభాగహారమునెగి - నారయఁగా।
వర్గంబుమఱియునువర్గమూలంబుఘనముఘనమూలంబనంగఁదగుఁగ - నంగనున్న।
వలయుచో గ్రహియింపవచ్చువిచ్ఛేదంబుదానిచేఁగలుగుఁదథ్యంబుగాను - దక్కవయే।
నెక్కటిఁగూర్చుకొనెప్పవుసిద్ధిసిద్ధించునందాఁకదల్సిద్ధియన్న - దేవజీవ।
భేదరాహిత్యమద్వైతమాఁదగంగ - వేదములీ।
యర్థముందెల్పసోఽహమోమంచునాది - నాగమముల్।
దారకమునుశివోఽహమంచౌరభేద - దారకముల్।
సారమక్షరసాంఖ్యశాస్త్రమిదిటులను - జ్ఞానదమా॥ ౫౯॥

౭॥ సంఖ్యలక్షరములక్షరములుసంఖ్యలుగామాఱిసత్యంబుఁగడఁకఁదెలుపుఁ-గడునరయన్।
బదములుసంఖ్యలైపదములైసంఖ్యలుసత్యమానర్థంబుసరవిఁదెలుపు-సాంఖ్యమునన్।
సత్యంబెఱుంగనాసాంఖ్యంబెసత్యమాఁగావుననేసర్వకర్మములఁద-గనుసంఖ్యలఁ।
గల్పించిరటుమంత్రకాండంబుసంకేతపదములక్షేత్రదైవతములమదిఁ-బాఁదుకొనన్।
మునుమునులుసూత్రకర్తలుముదమునబహు-ముఖములచేఁ।
దనరుచుండుశాఖావిభేదములుపెక్కు-దానెకఁడే।

మూలమగుటనుబరమార్థమునను భేద-ముగలుగంగన్।
జాలదరయంగవలదెవిజ్ఞాన మొదవ-జ్ఞానులాగిన్॥ ౬౦॥

౮॥ మానసవిషయమాధ్యానంబువాగ్విషయంబౌనుమంత్రంబిఁకంగవిషయ-మాసనాది।
త్రికరణైక్యాప్తిగాఋషికల్పితముధర్మ మెఱిఁగియట్లొనరింప నెసఁగుసిద్ధి-హితమిదెకా।
యరయకయొనరించుటంధత్వమని వేఱు గాఁబల్కవలయు నేకనుటకిదియె-కన్నగదా।
సాంఖ్యషీయదెతెల్పు సత్యమిందున నెసంఖ్యావంతులై సాంఖ్యులగుదురుఋషు - లారయఁ
గార్యకారణసంబంధకలనగురువు-గదయిదగున్। [గన్।
బండితంమన్యతాధ్వాంతచండభాను-మండలంబు।
సత్యజిజ్ఞాసుసద్ద్విజచంద్రమూర్తి-జ్ఞానసుధన్।
సాంఖ్యచాతకజలదంబుసత్యమిదియె-సాంఖ్యమగున్॥ ౬౧॥

౯॥ పలుకుఁజత్వారివాక్పరిమితాయనిఋక్కుపరికించికనఁగదాబ్రాహ్మణతయుఁ - బ్రాజ్ఞత
గలుగునుదత్పరాదులమాటఁగనఁగోరబిల్వాంబఁదనుమధ్యబిల్వనాథు-విశ్వనాథు।[యుఁ।
సేవింపవలయునుసిద్ధించుఁదత్కృపఁదత్త్రియమునుజగత్త్రియమనఁగను-దద్దయనే।
ప్రాసాదతారకభాసురమూలమానసక్షరసాంఖ్యమీయదియుపజ్ఞ-మయిస్ఫురింపఁ।
బ్రబలిరత్నశర్మరత్నాయనుండన - బ్రహ్మర్షిగ।
మహినిసాంఖ్యరత్నమాలికనిటు - మానవాళి।
కొప్పగించెఁగొన్నను త్తముల్శివసిద్ధి - నొందుచుంద్రు।
శివరహితులుజనులుచెందరెందు - శివమిదియా॥ ౬౨॥

తే-గీ॥ రత్నమీసాంఖ్యముగ్రహించుయత్నమెఱిఁగి।యోంధ్రపెట్టెను గాడిదలోనరెనుశుభ।
శకునముగనంత వెలనెఁజిలుకలపలుకు । లనుచుఁదనుమధ్యబిల్వేశ్వరునిఁగనియనె॥

తే-గీ॥ చిల్కలవియాటఁగనుహంససింహములుగ । గండభేరుండములుగవిజ్ఞానులుఋషు।
లుగనుశివులుగననిసాంఖ్యముఁగడుఁబొగడె । బిల్వనాథుండుతనుమధ్యవినుతి నేయ॥

కం॥ ఆకాపిలసాంఖ్యంబనఁ । బ్రాకటముగశంకరోక్తిబాహ్యమిదన్నన్।
శ్రీకరమక్షరసాంఖ్యము । లోకనుతముశంకరోక్త్యలుప్తాత్మంబౌ॥ ౬౩॥

రత్నావళి, షట్పది.

భాసిలునాదబ్రహ్మంబనియెడి - బ్రహ్మాండమున న్సాంఖ్యరవి।
శ్రీసన్నిధిశబ్దబ్రహ్మంబను - శ్రుతిగోళమువెలిఁగెడునందున్।
హాసిగబహుభాషామతములుగహ - నంబులుసంస్కృతమతవనిలోఁ।
బ్రాసాదంబాషైఁదారకమది - పరమార్థముప్రాప్యముశివహా।
నీసాంఖ్యమునరథాంగములలరెడు - నింపఱకన్నెదివాంధంబుల్।
మీసరముగఁగించిజ్జులువిజ్ఞులు - మింత్రెయసంఖ్యావంతులిలన్॥ ౬౪॥

రత్నావళి, షట్పది॥ రత్నావళిషట్పదియొప్పెడునెక - ప్రాసంబునఁగాల్లాఱోనరన్।

సీ॥ అడుగుమెట్టగుభక్తియది మొట్టమొదటిదియాపైదిసోపానమానుగర్మ।
వాదిమతంబందుమీఁదిదిజ్ఞానంబుశిరమువంటిదికర్మశిథిలబుద్ధి।
దంబ్రబుద్ధులకుంబైదిమహితంబుయోగంబునైష్కర్మ్యముండుఁబైన।
నానందమందుపైనలరెడుబ్రహ్మంబుసాయుజ్యదముశివచంద్రశాల।
యదరిపెరుగునహంకారమడవిఁదడవి। కొట్టిజిజ్ఞాసయనుగంద్రగొడ్డలిగొని।
సాంఖ్యవిజ్ఞానసరణినిఁజక్కఁబెట్టి।కొనిచనన్ శివసౌధంబుఁగనఁజొరనగు॥ ౬౭॥

సీ॥ పాశాంకుశములెయొప్పఁగశంఖచక్రములుగవరాభయదములగుకరములు।
తలగడఁగాల్కడఁదగుదిండ్లుగాఁబైఁటకొంగుపడగదారిగొడుగుపడక।
చెన్నుగాఁగుచయుగశ్రీవత్సకౌస్తుభగతిగఁజామరలిడుకమలవాణి।
సిరిపుడమిగఁబాదసేవసేయఁగనిల్చియున్నయత్తనుమధ్యపన్నగేంద్ర।
శయనుఁడైనయనంతుఁడెయయికనఁబడుఁగందుఁడేబమ్మయోయనికనియతండు।
మేలుకనెమేలుకనెదత్త్వమోలిఁగనియె। నునుయెవిష్ణుండటంచువేదమునసుగని॥ ౬౮॥

రత్నావళి, ద్వ్యావళి.

అంతంగ్రమముగసాంఖ్యజ్ఞానం - బభివర్థిల్లందనుమధ్యా।
కాంతునిబిల్వేశ్వరునెల్లప్పుడు - స్వాంతమునందుస్మరించుటచే।
నించించుకగనుదక్షేత్రంబుమ - హిమముహిమర్తువుతుదనొగిఁగా।
న్పించువసంతముకైవడిఁదోఁపఁగ - వివిధకుసుమఫలములవలెనే।
యెంతయువింతగనామ్నాయపురా - ణేతిహాసయామళగతముల్।
చింతామణులనఁగథలుంబ్రకృతో - చితములుపెక్కులవేయొదవన్।
వినఁబడునాదంబునకుందోఁడుగ - బిందువువిధుబింబంబువలెన్।
గనఁబడఁదనంతనెందేనంతటఁ - గలనేనిమదిందోఁచినదే।
యరయఁగనిజమగుచుండుటనపుడిటు - స్వానుభవంబెప్రమాణముగాఁ।
బరమకథాకుడ్యంబున్రంభా - వలీసుపద్యస్తంభంబున్।
నవఖండద్వారాన్వితముంధ్వని - నవ్యాచ్ఛాదనకలితంబున్।
శివమన్వక్షరకక్ష్యాష్టకము - శివరూపసువర్ణేష్టకమున్।
భాసురపదవేదీయుక్తంబున్ - వాక్యసుసోపానాంచితమున్।
శ్రీసముదారాలంకారరస - స్ఫీతముఁజిత్రవిచిత్రంబున్।
పుణ్యవితానమునక్షరసాంఖ్యసు - పుష్టవిశిష్టసువిష్టరమున్।
గణ్యాగణ్యగుణాత్మకతోరణ - కమనీయమురసికేడ్యంబున్।
దారకకలశముదారధ్వజమును - ధర్మాద్యర్థపదార్థమహో।
దారముబిల్వారణ్యచరిత్రా - కారముఁబ్రాసాదవరంబున్।

రత్నావళి, ద్వ్యావళి॥ రత్నావళియర్థమువేర్వేఱయి - రంజిలఁగంద్వ్యావళియననా॥

యత్నముతోడన్నిర్మించెహరిహ - రాద్వైతముదెల్లముగాఁగన్।
రత్నాయనుఁడర్పించెనుభక్తిం - బ్రహ్మంబునకున్నృసింహునకున్॥ ౬౯॥

రత్నావళి.

కులదైవమునెడఁగూడదుపేక్షయుఁ - గొల్వకయుండుటగీడగువై।
ఖరినేసత్యముఁగాంచనశక్యము - గావుననక్షరసాంఖ్యంబున్।
బాలుపుగ్రశీతనుమధ్యమదయచేఁ - బొందుటమేలనిబోధించున్।
విలసిలురత్నాయనచరితంబిది - పెంచునుబుద్ధులకుద్ధవమున్॥ ౭౦॥

అమృతవాహిని॥ ఈరత్నాయనసర్గంబు। నేరేనిచదువన్వినన్।
గూరంగలరభీష్టంబు। ల్వారుమింతురుసాంఖ్యులై॥ ౭౧॥

ఇది, రత్నాయనసర్గము.

రత్నేశ సర్గము.

శా॥ ఓంకారంబఖిలంబుబ్రహ్మమనుచాయోగీట్టురత్నాయనుం।
డోంకారార్థమెయాశివోఽహమనుచున్సోత్సాహుఁడైకాంచితా।
నోంకారంబుఁదదర్థమున్మదిమహోద్యోగంబునన్నిల్పికొం।
చోంకారంబుగనయ్యెరత్నమదిగాయొప్పొందెరత్నేశుఁడై॥ ౧॥

మ॥ నవసంఖ్యల్ప్రణవాంశముల్ప్రణవమోనల్వొందువ్యుత్పత్తిమై।
నవసంఖ్యావళిచేఁబ్రకృష్టమగుటన్రత్నంబవేరత్నముల్।
శివముల్సంఖ్యలుగాడఁదొమ్మిదియునోలిన్నల్వదైదాటచే।
శివమోంకారమదేశివోఽహమనియెంచెంగాంచెసంఖ్యార్థమున్॥ ౨॥

మ॥ మనువర్ణంబులునల్వదేనుశివముల్మానంగబుక్కున్ క్షుశల్।
గననాద్యాంతిమవర్ణముల్గలయఁగాఁగాదేయహమ్మంచుఁగా।
వునసాసత్యమువర్ణతత్త్వముపొరింబొల్చున్ శివోఽహమ్మటం।
చునురత్నాయనుఁడాత్మనారసికడున్ శోభిల్లెరత్నేశుఁడై॥ ౩॥

మ॥ శివమావేదముతాశివోఽహమనివీక్షింపించుస్వీయాఖ్యగ।
తవచించున్నగుణంబువేదమనినిస్త్రైగుణ్యతంగాంచుమం।
చువచించుంగదబ్రహ్మసూత్రముశివస్ఫూర్తింపదోంకారమున్।
శివభక్తుండుశివోఽహమంచతఁడుకాంచెన్మించెరత్నేశుఁడై॥ ౪॥

ఉ॥ వాఁగులువంకలుంగలసివాఁకలుగానయివార్ధిఁగూడునా।
లాగుననన్నిధర్మములిలన్ శివధర్మముఁదెల్పియాశివున్।
బాగుగఁజేరుఁజేర్పుఁదముఁబట్టినవారినినిశ్చయంబుగా।
నాగమమోంశివోఽహమనునంచతఁడెంచెఁగ్రహించెఁదత్త్వమున్॥ ౫॥

చ॥ యమనియమంబులేటికిషడంగమెయోగముగన్షడర్ణమం।
త్రముస్ఫురియించుమూలమయిదానఁబ్రధానమవున్శివాభిధా।
నమదిశివోఽహమంచనఁగనంగనుగావునయోగమన్ననిం।
పమరుశివోఽహమంచువెలయంగ్రహియించెనతండుతత్త్వమున్॥ ౬॥

పృథ్వి॥ శివోఽహమనఁగానగున్ - శివతరంబుసత్యంబుగా।
నవుంగలయనున్నయ - ట్లవిపదంబులు రెండుగం।
బ్రవర్తిలఁగఁగూడఁగా - వఱలుదారకంబంచుఁద।
చ్ఛివప్రవణుఁడెప్పుడున్ - శివశివోఽహమంచుండెడున్॥ ౭॥

పృథ్వి॥ శివాయనమ ఓమనన్ - శివమెయౌనుబ్రాసాదమం।
చువాఁడుదలఁచుంజపిం - చునుభజించురత్నేశ్వరున్।
దవన్శివతరాయచోం - నమయనన్శివోఽహమ్మటం।
చువానిగ్రహించియెం - చునుస్మరించురత్నేశుఁడై॥ ౮॥

కం॥ శివపదమేయరయంగన్ । శివోఽహమనియర్థమిచ్చుశివునింజేయున్।
శివశివశివపదమునకెన । శివపదమేయవునవునెకొశివుఁడతఁడొకఁడే॥ ౯॥

కం॥ రత్నమునవార్థకముతో । ద్రత్నముమూలంబగుంద్రిదళమగుటనిటన్।
రత్నముబిల్వంబోంకృతి । రత్నముబిల్వేశ్వరుండెరత్నేశ్వరుఁడా॥ ౧౦॥

గురు రత్నావళి॥ రత్నమనంగనరుండొకరుండిటు - రత్నదాసుఁడనఁబరఁగెన్।
బదపడి - రత్నగుప్తుఁడనఁదనరెన్।
రత్నవర్మయననైయటుపిమ్మట - రత్నశర్మయనఁగఁదగెన్।
సాంఖ్య - ప్రజ్ఞానంబునుగనుటన్।
రత్నమనంగనుబ్రాసాదముదా - రకమనియర్థమెఱింగెన్।
గనిత - ద్రత్నాయనములఁజనియెన్।
రత్నాయనుఁడనిపేరందెనుమఱి - రత్నేశ్వరుఁడేయయ్యెన్।
వింతయె - రత్నమురత్నమెయయ్యెన్॥ ౧౧॥

మహా గురు రత్నావళి॥ రత్నేశుఁడుబిల్వేశుఁడెయౌటను - రత్నములౌదురుతద్భక్తుల్।
నర - రత్నములౌదురుశ్రీయుక్తుల్।
రత్నాయనకృతమగుటనుసాంఖ్యము - రత్నాయనమదిగనుటనరుల్।
నవ - రత్నాయననవరత్నేశుల్।

గురు రత్నావళి॥ తల్లఘురత్నావళిపదముపయిం - దనరిననాలుగుమాత్రల్।
యతితోఁ - దార్కొనద్వాదశమాత్రల్।
చెల్లెడుగురురత్నావళిపద్యము - చెల్లెడుద్వ్యేకావళులున్।
వలసినఁ - జేయఁగనానెటులేనిన్॥

మహా గురు రత్నావళి॥ రత్నావళిపాదముపైనిరుమా - త్రలుయతిముఖముగమనుమాత్రల్।
దన - రనుగ్రమముగఁజెప్పిననెప్పున్।
యత్నమునమహాగురురత్నావళి - యనుపద్యముద్వ్యావళిగానే।
నే - కావళిగానేనియుఁదగెడున్॥

రత్నముప్రాసాదముదారకమౌ - రత్నములంగనిరంజిలుఁడీ।
నర - రత్నములుగమీరలుగండీ।
రత్నమనంబ్రణవంబునుబ్రహ్మము - రత్నమనన్నరుఁడాటఁగనన్।
నర - రత్నముబ్రహ్మంబౌనుగదా॥ ౧౨॥

రత్నావళి॥ ప్రాసాదముసర్వాధారంబుం - బ్రాప్యముసర్వఫలప్రదముం।
ఛాసన్మంత్రస్రజమునకొలికిగ - నవుఁదారకమంచదిగాంచన్।
వాసిగబిల్వేశ్వరుఁగొలువన్వలెఁ - బ్రబ్బెడుజీవన్ముక్తియునం।
చీసముచితరత్నేశ్వరకృతివచి - యించుందత్త్వముశివమంచున్॥ ౧౩॥

అమృత వాహిని॥ ఈరత్నేశ్వరసర్గంబు। నేరేనింజదువన్విన్నన్।
గూరంగలరభీష్టంబు। ల్గారేరత్నేశులారయన్॥ ౧౪॥

ఇది, రత్నేశ్వర సర్గము.

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య శిష్యోపజ్ఞాక్షరసాంఖ్యాచార్య
పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ
వినిర్మితంబై,
కవిమణినామంబునం బరఁగు
శ్రీబిల్వేశ్వరీయంబను పద్యకావ్యరత్నంబునందు
షష్ఠంబగు నభేదేశబింబమునం ద్వితీయభాగము రత్నేశభాగము.

శ్రీబిల్వేశ్వరాయనమః.

బిల్వేశ్వరీయము.

షష్ఠ బింబము, అభేదేశ బింబము.

తృతీయభాగము, నవాధ్వభాగము.

కల్యాణ రసజ్ఞ పర్వము.

శ్రీవృత్తము ॥ కల్యాణేశా॥ ౧॥

కం॥ అనిసూతుఁడుమునులకుని । ట్లనెఁగల్యాణంబుప్రణవమండలిప్రభువుల్।
వినుతులుకల్యాణేశులు । వనజభవసరోజనాభభవులవుదురనన్॥ ౨॥

కం॥ వారలకల్యాణకథ । ల్గారిమితోఁదెలుపుమనుచుఁగోరిననాతం।
డీరీతిఁజెప్పెనెప్పగ । సారసరిత్తుంగభంగసంగలహరినాన్॥ 3॥

శతరూపా శతానంద కల్యాణము.

వెండి॥ అజుఁడాదినొకశక్తినాత్మజగంగనెనదిముత్తెఱంగులనలరెనొగిని - ఆదిశక్తి।
గాయత్రియనఁగనుగనుపట్టెఁదొల్దొల్త సావిత్రియననంతసారుమీఱె - సన్నుతాంగి।
మఱిసరస్వతినాఁగమహితయయ్యెఁదదాత్మభవయాటఁబుత్రినాఁబ్రథనుగనియె-వాణిగదా।
ఆవేదమూర్తియర్ధాంగమాటసువర్ణరాశిగై వేయకప్రభనుదనరె - రత్నభూష।
అంతటహిరణ్యగర్భుఁడకాంతఁగాంచెఁ । గామవికృతిఁబ్రవయిణక్రమముఁజెలువు।
దానినలుమొగములఁజూచితానునల్వ । యయ్యెనదిమింటికేగఁబంచాస్యుఁడయ్యె॥ ౪॥

చ॥ పలుకువెలందిఁజూచివిధిపల్కెనుజిల్కలకొల్కికల్కిరో।
పలుకువెలందిపొందుగఁబ్రపంచమునేసృజియింతుఁదండ్రినై।
వలనలరంగడుంగురుతభానిలుతల్లిగనెల్లవారికిం।
గలిమిగురుత్వముంగలుగఁగాదనకొందుటగాదెనీతినాన్॥ ౫॥

ఉ॥ కూఁతురునీకువాణియిటుగూడదటంచువసిష్ఠముఖ్యులున్।
బ్రాఁతిగవిన్నవింపఁగమరాళతురంగుఁడుపొందుపొందుమీ।
రీతఱిసృష్టికార్యమునకీకడనుండకుఁడంచుఁబంచితాఁ।
గూఁతురుపెండ్లికూఁతురనికూడఁగవేఁడఁగనామెవేమఱున్॥ ౬॥

మ॥ శతరూపంబులఁదాల్చిచిక్కకజుచేసత్యాదిలోకంబులన్।
జతురత్వంబునసంచరించుటమహాశ్చర్యంబునంబ్రహ్మయో।
శతరూపాయనిశారదంబిలిచెనాశ్యామాశిరోరత్నము।
క్కతనన్ దాశతరూపనాఁబరఁగెనిక్కంబెక్కుడందాఁగునే॥ ౭॥

మ॥ పలురూపుల్ సృజియించుస్రష్టయటులేభానిల్లనన్గాంచెడుం।
బలురూపుల్గను తేలయభ్రతను నేవాదింతునంచెంచియో।
పలుకన్వాక్కులు పెక్కువైఖరులఁదావాగ్వాదినీఖ్యాతమై।
యలరెన్వాక్సతియప్పుడున్నలువనెయ్యంబొప్ప వెన్నంటఁగన్॥ ౮॥

తే-గీ॥ అమ్మహాకాళికింబుత్రియయ్యెనుగ్రు । ననుజగానుస్వరార్ణభాషాఖ్యయయ్యె।
బాలగానయ్యెబిల్వేశుమ్రోలనీవ । నాఁగవాగ్వాదినియెగుప్తనామగఁదగె॥ ౯॥

కం॥ నీవాయనెఁదెసుఁగునవిధి । నీవాయనెనఅవముననునివయనెఁబ్రకృతిన్।
నీవాశైవలినింగని । శైవాజ్ఞన్నిలిచెఁగంజశైలమునందున్॥ ౧౦॥

పంచచామరము॥ శివాజ్ఞలేకయెవ్వఁడేని - చేరఁడాఁకశక్తుఁడే।
నివానదిన్మనుంగదాని - నీరుద్రావనేవడిన్।
నవార్థకావ్యయుండునల్వ - నల్వఅన్నిజాఖ్యమా।
నవిన్వసించెనీవనంట - కంచుఁబర్వతుండనెన్॥ ౧౧॥

,, స్వపుత్రియంచునెంచకాష్ఠ - శారదన్వరించెఁగా।
యపారమోహమొందిబ్రహ్మ - యంతవాఁడునయ్యయో।
త్రపాన్వితుండునానెకామి - దర్పకారియోర్చునే।
కృపంగ్రహించునేమొయంచుఁ - గేరినారదుండనెన్॥ ౧౨॥

చ॥ అనఁగఁబితామహుండుగడునాగ్రహముగ్రముగాఁగవారిఁగ।
గ్గెనియధికప్రసంగమునుగొబ్బననిల్పుఁడుగ్రుడ్డువచ్చిపి।
ల్లినువెసవెక్కిరించునటులంగనుపట్టెడుమీరలొక్కగోఁ।
తినివరియించిరెస్సుక్కెదరుధీయఁటగ్రోఁతిగఁగొండముచ్చుగన్॥ ౧౩॥

కం॥ వైరాగ్యముజ్ఞానముసమ । కూరెడుమీకంతభక్తిగుదిరెడుఁగానన్।
వారకశివభక్తులరై । చేరెదరుశివాంఘ్రినునుచుఁజేసెవిధివిధిన్॥ ౧౪॥

ఉ॥ అంతవిరించిపంచెఁదనయంచనుదచ్చుతరూపపంచకున్।
జింతిలియామెయెంతయునుశ్రీపతిబిల్వపతిన్నభజింపుమం।
చంతటఁగంతువైరిహరిహంసగడుంగడువేఁడెవేఁడగా।
నంతకఘాతియచ్యుతుఁడునక్కటికమ్మునఁదెమ్ముపొమ్మనెన్॥ ౧౫॥

కం॥ అంతనుహంసంబెంతయు । సంతసమునమెచ్చితెచ్చిసమకూర్చెనువా।
క్కాంతాకాంతుఁజతుర్ముఖుఁ । బంతంబుననేకపంచవదనులనడుమన్॥ ౧౬॥

కం॥ ఏకచతుఃపంచాస్యులు । ప్రాకటముగమొగములనెశివాయయనుచోగెన్।
లోకులకుఁదెలిపిరార్యా । నీకంబోంనమయనుచుఁగనెందద్యుక్తిన్॥ ౧౭॥

కం॥ పంచాస్యునిపంచాస్యము । లెంచన్విషమాంకములవియేన్నమసంఖ్యా।
ల్గాంచఁగనాల్గజుమొగములు । కాంచనచేలాననంబొకఁడెబిందువగున్॥ ౧౮॥

కం॥ నవసంఖ్యలుప్రణవాంశము । లవినవముప్రణవమదిమహాబిందువుతోఁ।
దవునోంకృతిబుక్కెడలఁగ । నవమాంకుఁడజుండెయాననంబొగడోందెన్॥ ౧౯॥

కం॥ శతమనస్థానికసంఖ్య । హితమగుటన్మాడుమూర్తులెనయుటమొదటన్।
శతధృతియుశతానందుఁడు । శతరూపనుబరనుగూడఁజాలెన్లీలన్॥ ౨౦॥

కవిరాజవిరాజిత వృత్తము.

హరిహరులాశతరూపకుబ్రహ్మకు - నాదటఁబెండ్లినిఁజేయఁగడం।
గిరిసరిదుత్తమకుంజలరాశికిఁ - గేరుచుసంగమమంబుదముల్।
బరువడిఁజేసెడుభంగినెసంగఁగ - బ్రహ్మయుఁదచ్ఛతరూపపర।
స్వరమువరించిరినిర్భయులైబుధ - వర్గముపూనినదేహితమా॥ ౨౧॥

ప్రమితాక్షరా వృత్తము.

శతపత్రనామకము - సారసము । న్నుతబిల్వమున్నవుట - నోయటనే।
శతరూపకుంజలజ - జాతునకున్ । హితమొప్పఁబెండిలిమ - హింజరిగెన్॥ ౨౨॥

భుజంగప్రయాత వృత్తము.

వసిష్ఠాదులుందద్వి - వాహంబునేయం । గనుత్రామముఖ్యుల్ద - గంగూడిరాడెన్।
రసస్ఫూర్తిగానస్థు - రంభాదిసార । ప్రసిద్ధాంగనాఘుంబు - ప్రహ్లాదమయ్యెన్ ॥ ౨౩॥

ద్రుతవిలంబిత వృత్తము.

ద్రుహిణుఁడున్శత - రూపనుదోడనే । సహనమేదివె - సంగవియంగన।
మ్మహిళసిగ్గున - ముగ్గినఁదమ్మిమొ । గ్గహహవారికి - నాలయమయ్యెఁగా॥ ౨౪॥

కం॥ శతరూపతోడశతధృతి । శతాబ్దములుగూడియుండెస్వాయంభువుఁడున్।
వితతయశుఁడాదిమనువుజ । నితుఁడయ్యెన్వారికఖిలనేతగనయ్యెన్॥ ౨౫॥

బంగారము.

శతధృతిపురుషుండుశతరూపప్రకృతితద్భవమనువుఁజతుర్దశభువనము-తనువగుఁగా।
శతధృతియాత్మశతరూపమాయత్రిగుణరూపమనువనఁగొ అలుజీవ-కోటిమేటి।
శతధృతిబిందువుశతరూపనాదంబుమనువుచతుర్దశాజ్వినుతమూర్తి-తనరుఁగదా।
శతధృతిప్రణవంబుశతరూపవర్ణాళిమనువుపంచాక్షరమంత్రమాది-మనువవుఁగా।
అలస్వయంభువంశాధ్వచేనవుఁబ్రణవము+స్వాభిఖ్యచేన్।
అక్షరాధ్వస్వాయంభువుఁడవుఁబ్రణవమె+యాత్మజుఁడా।
స్వాఖ్యచేమఱిప్రణవంబునక్షరాళి+నలరించును।
అల్లస్వాయంభువుండెమన్వాద్యతఁదగుఁ+బ్రాంచితుఁడా॥ ౨౬॥

మంగళమణి. జాతి.

శతరూపకుశతధృతికిని - జతగుదిరెనుగా।
స్తుతియించినవినుతించిన - శుభములానరుఁగా।
కృతులారసుకృతులారసు - కృతిసుకృతదమా।
నతులంబిదిమంగళకృతి - యరయుఁడిశివమా॥ ౨౭॥

ఇది, శతరూపా శతానంద కల్యాణము.

శ్రీమతీ దామోదర కల్యాణము.

శా॥ ఉత్సాహాఢ్యుఁడుసాహసాధికుఁడుధైర్యోదగ్రుఁడుంబుద్ధిసం|
పత్సర్వస్వుఁడుశక్తియుక్తుఁడుప్రతాపస్ఫీతుఁడాచక్రినా|
సత్సంస్తుత్యుఁడుషడ్గుణుండుషడృతుస్ఫారాబ్దసూర్యాభుఁడై|
తత్సద్వంశజుఁడంబరీషుఁడనఁగన్ధాత్రీశుఁడొకండుండుఁగా॥ ౧॥

కం॥ ఆయంబరీషపృథివీ | నాయకునకుఁగూఁతురొకతెనలువగుఁగనఁగన్|
దోయధికిశ్రీవలెన్నగు | ణాయనసౌందర్యనిలయయయ్యుశ్రీమతినాన్॥ ౨॥

తే-గీ॥ పర్వతుఁడునారదుండనుపరమమునులు | కోరిరాజునుజేరుచకోరములన|
వచ్చిరారాజుఁజూడంగమచ్చికలర | నైరిసత్కృతులతిహర్షమందిరంత॥ ౩॥

ఆ-వె॥ దివ్యోకంబమందుదివియచందంబున | మొగిలునందుమెఱపుపగిదిదేవ|
బృందమందునమృతమిడెడుసుందరియనఁ | దండ్రియొద్దమెలఁగుదానిఁగాంచి॥ ౪॥

కం॥ నారదుఁడరుదందుచుద్య | త్కారణనెనరించునిద్దివనితయెవతెనీ|
సారతరరాజ్యలక్ష్మియె | యోరాజేంద్రాయనెవినియుర్వీశుండున్॥ ౫॥

కం॥ ఇదినాగాదిలికూఁతురు | పొదలెడుఁగన్నియగఁదగువిభుండెవఁడెందుం|
గుదిరెడునోయెఱిఁగింపం | గఁదగుదిరీరేయనెందగన్వినిమునియున్॥ ౬॥

తే-గీ॥ రాజరాజనేఁడెల్పెదరమ్మనుచవు | డంబరీషునిఁగొనుచునేకాంతమైన|
చోటికింజనినీకన్నెసుందరాంగి | నాకునిమ్మనెనెమ్మినినారదుండు॥ ౭॥

ఆ-వె॥ అట్లెపర్వతుండునడిగెనుదనకిమ్ము | టంచుమించియాకెయందమెంతో|
మునులెవారమర్త్యమునులుమోహితులైరి | యల్పసారులునరులనఁగనెంత॥ ౮॥

కం॥ ఓలమునసుంచకువిదల | నోలగమునసలరఁజేఁతయొప్పనెచూపే|
యాలీలమహావస్థల | మూలముగదయనిన్నపుండుమునులకిటులనేన్॥ ౯॥

తే-గీ॥ ఇర్వురొక్కర్తువరియింపనెటులనువవు | మీయిరువురందునెవనినిమెలఁతవలచు|
నాతఁడినాఁతికయ్యెడునాథుఁడనుచు | వినయమునఁబల్కమైకొనిమునులిరువురు॥

ఆ-వె॥ రేపువత్తుమనుచునృపునివీడ్కొనిచని | రంతనారదుఁడురహస్యముగను|
వాసుదేవుఁగాంచివైకుంఠమందును | మ్రొక్కివిన్నవించెముదమెలర్ప॥ ౧౧॥

కం॥ వినవలవరదుండవనుచును | వినిచెదనీమనుమడఁగదవెలయింపుమునా|
మనవినివినువానరముఖు | నినిబర్వతుఁజేయుమయ్యనిపుణతమెఱయన్॥ ౧౨॥

కం॥ నారాజీవాక్షుండుం | గారణమేమనియడుగుడుఁగలహాశనుఁడో|
శ్రీరమణాయాశ్రీమతి | సారమతిన్నన్నెవలవఁజనుఁగతమదెనాన్॥ ౧౩॥

మంగళ మణి॥ మంగళమణిజాతియవును - మాత్రలిరువదే|
నంగుగఁబదుమూడవదే - యతియవుఁదుదగా|
మంగళమణివృత్తమవుస - మగణముగమహా|
మంగళమణిరుద్రద్వయ - మాత్రలనహా॥

కం॥ వనమాలినవ్వియటులో । ననిపంచెనునారదమునినటుపిమ్మటన।
మ్మునిపర్వతుండుహరినిం । గనుంగొనియెఅంగిభక్తకాంతీతవరదా॥ ౧౪॥

కం॥ గోలాంగూలాస్యుంగాఁ । గ్రాలఁగనారదునిఁజేయుకరుణను నాకై।
యాలలనవలచునన్నన । నాలీలాలోలుఁడల్లెయానని పనిచెన్॥ ౧౫॥

తే-గీ॥ పర్వతుంగెల్చితినటంచుఁబ్రబ్బనుబ్బ । నారదుఁడయోధ్యకరిగెనునలిమురియుచు।
నారదుంగెల్చితినటంచుఁగూరిహాళిఁ । బర్వతుఁడుగుల్కుచటికేఁబనివిసేవడి॥ ౧౬॥

ఉ॥ వారలురాఁగభూవిభుఁడువందనముఖ్యములైనసత్క్రియల్।
వారకచేసివారిముఖవైభవముంగనిభ్రాంతచిత్తుఁడై।
నేరకపల్కనేమియనునెమ్మినినమ్మదిరాత్మజశ్రీమతిన్।
బేరిమిఁదెచ్చినిల్పియటబిడ్డరొపేరినిఁగాంచుమీరిలోన్॥ ౧౭॥

చ॥ ఎవనివరింతువానిమెడనీపువుదండనువేయుమమ్మయం।
చువిహితరీతిఁజెప్పనలజ్జోటియుబోటులతోడఁగూడికన్।
ర్మ్మపునసుగొండముచ్చుమొగముంగ్గలనారదుఁగ్రోఁతిమూతితోఁ।
దవునలపర్వతుంగనివెతంబడెడోంకెవడంకెఁగొంకునన్॥ ౧౮॥

ఆ-వె॥ పులులఁగన్నలేఁడివలెనయ్యెమొదటను । బిదపఁజంద్రరుచినివెలయుకుముది।
నిగనెసంగెనపుడునిష్ఠాఆశ్రీమతి । అప్పవాల్పకట్టెయొప్పచుండె॥ ౧౯॥

ఆ-వె॥ తండ్రికూఁతుఁజూచితగునమ్మనామాట । పాటిగాఁగగొనమిభావమేమి।
వేయుమెవనిమెడనెవిరిసరియీమును । లందునెకరికనఁగనతివవెఱచి॥ ౨౦॥

కం॥ నాయనయేమనిచెప్పదు । నేయఁగడఁగమాల్యమటుతనీమునులిరుపుర్।
నాయత్నులకగపడరీ । గేయులనడుమనునెవండోకేరుఁగొనసరిన్॥ ౨౧॥

కం॥ అనవుడునేమేమియెటు । లనుకొంటెదువాఁడువానియాకృతిమాకున్।
వినిపింపుమనఁగజనకుని । కనెనందఱువిస్మయంబునందనదియహా॥ ౨౨॥

సీ॥ మొగిలుజిగిన్మించినిగనిగమనుమేనునెఱచందురునిఁబోలునెమ్మొగమ్ము।
విండ్లఁగేరెడుబొమల్విరిదమ్మిరేఁకులవితమునదరెడువెడఁదకనులు।
వీణియబిరడనావెలయఁజక్కనిముక్కుదొండపండనఁగనుదోఁచుఁబెదవి।
యిప్పమొగ్గలజగ్గనెసకొల్పుబుగ్గలుగనముత్తెపుఁబండననగడ్డముదగుఁ।
జెవులుశ్రీకారములనఁగఁజెలఁగుచుండు । నూఁగుమీసలునవయావనాగమంబుఁ।
జూపుమెడవలముటియనసొబగుమీఱు । వానికేమనివర్ణింపవచ్చునాకు॥ ౨౩॥

చ॥ కలితగిరీంద్రశృంగములకైవడిఁగ్రాలెడుఁజాలమూఁపులున్।
విలసితహస్తిహస్తములవిభ్రమమున్వెలయించుబాహువుల్।
సులలితమేరుసానువనఁజూడఁగనొప్పవిశాలవక్షమొ।
ప్పలరువళిత్రయోదరముదంచితమాహరిమధ్యమారయన్॥ ౨౪॥

ఉ॥ ఊరువులన్నఁజెన్నలరుచున్నవిగన్ననసంటికంబము।
ల్గారుచిరంబులౌఁగములక్రమములౌఁగరముల్సరద్రుమో।

దారసుపల్లవంబులుపదంబులురిక్కలుగోళ్లుమన్మథా।
కారమనంగరాదుకనఁగామునితండ్రియనందగుంజుమీ॥ ౨౫॥

మ॥ ఉదితాదిత్యసమానసన్మకుటుఁడంగోపాంగసాంగత్యసం।
పదుదీర్ణాఖిలరత్నభూషణుఁడుశంపాసామ్యకౌశేయుఁడై।
పదునాఱేఁడులయీడువాఁడుగనుగన్పట్టున్ననున్రమ్మటం।
చద్మటారంగుడికేలుసాచుఁజిఱునవ్వొప్పంగనొక్కండిటన్॥ ౨౬

కం॥ అనుచుభయసంభ్రమంబులు। పెనఁగొనఁగానఁటిచెట్టువితమునవడఁకం।
గనుగాంచికూతుఁదండ్రియుఁ। కనుజేయంగలవెదియనఁగనునారదుఁడున్॥ ౨౭॥

ఆ-వె॥ సంశయించికన్యచక్కఁగాఁజూడుము। వానికెన్నిచేతులౌనుదెలుపు।
నిక్కముగననంగనక్కల్కిరెండుచే। తులనెనంతపర్వతుండుదలరి॥ ౨౮॥

ఆ-వె॥ అతివవానియక్కనందేమియుండెడుఁ। జేతులందునేమిచెలఁగుఁజెపుమ।
యనఁగనింతిపల్కెనక్కనఁబువుదండ। చేతులందువిల్లుఁజిలుకననుచు॥ ౨౯॥

ఉ॥ నావుడునమ్మునుల్దమమనమ్మునఁజింతిలియెంతయేనయో।
యీవడిమాకునడ్డపడెనెవ్వనిమాయయొయంచునెంచిమా।
యావియెఁదస్కరుండుహరియానటులౌటనెమమ్మునెమ్మినే।
యీవితమొప్పఁజేసెఁగరమేవగఁగ్రోఁతిగఁగొండముచ్చుగన్॥ 30॥

కం॥ అటువంటిమాయలాఁడఁట। యటమటముననెట్టిరూపునందఁడుమఱిదా।
నెటువంటిపనికిఁగడఁగడు। కటకటకపటులనునమ్మఁగనుదగవగునే॥ 3౧॥

కం॥ అనితలపోయమునీంద్రులఁ। గనిరాజేంద్రుండుమ్రొక్కిఘనులారామీ।
రొనరింతురేలయీరీ। తినిమతివిభ్రాంతిఁబ్రకృతిఁదేజరిలుఁడనెన్॥ 3౨॥

కం॥ వారలులికిపలికిరియో। భూరమణామేముమాయఁబొనరింపమునీ।
వీరీతిమాయవన్నితి। వారయనెకొమమ్ముఁగామినతిశీఘ్రముగాన్॥ 33॥

కం॥ మాయిరువురలోనొకనిని। దోయజదళనేత్రవలచుదాసఁగఅనఁగా।
నాయెడనేమమ్మాయని। నాయనయనెశ్రీమతియుఘనంబగుభక్తిన్॥ 3౪॥

శ్రీమతీకృతేష్టదేవతాస్తుతి.

కం॥ శ్రీమాతాశ్రీమతినీ। నామమిడిరినాజనకులునాకున్జోకన్।
నీమహితకృపనుగలుగుట। నోముకొనుమునీదుపేరయోపోకుండన్॥ 3౫॥

కం॥ తపసులుదనుఁగాఱించుట। నుపమెఱుఁగకనన్నువీరికొప్పించెనుభూ।
మిపతిజనకుండుగొఱియం। గృపయెడలివృకంబులకిడురీతింగూఁతున్॥ 3౬॥

కం॥ నుతులుగదాయెటులున్న। స్మతిమంతులుసురమునులనినైకొందునసం।
జతురుండుధనుర్బాణా। న్వితుఁడితఁడెతఁడోహరిణిగవేఁడుననుఁగొనన్ 3౭॥

కం॥ మతికెటునేయనుదోఁపదు। గతియేదోమాతనీవెకాన్పింపుముమా।
మతివీవందురభిజ్ఞులు। గతివీవేకాకయొరులుగలరేయరయన్॥ 3౮॥

కం॥ ధ్యేయవు జగముల కెల్లం । గేయవు సృష్టిస్థితిలయకృత్యంబులు నీ।
వేయవు జగదంబవు నీ । వేయవు దువు సాక్షి నీదు విభుఁ డభవుండా॥ ౩౯॥

కం॥ జయవిజయ సర్వమంగళ । జయవిజయ శుభంబు లిడెదు జనులకు నంచున్।
ప్రియమున నిను బొగడెద రా । శ్రయభూత వటంచు నిన్ను సంసేవింతున్॥ ౪౦॥

కం॥ యత్నింతు నేను గౌస్తుభ । రత్నాకుం బెండ్లియాడ రభసమున నునా।
యత్నము దప్పె నుదైవము । యత్నం బెట్లుండు నోయ దగు నీ యదియే॥ ౪౧॥

కం॥ అనియిట్లు సప్తపద్యా । దినిష్టదేవతఁ దలంచి ధృతిఁ గాంచెను గాం।
చెను దత్సరమునిమధ్యము । నను నాకులనడుమఁ బూవనం దగువానిన్॥ ౪౨॥

సీ॥ అతసీకుసుమదేహు నాజానుఘనబాహు శరదిందువదను సజ్జలజనయను।
సముపాత్తవర వేషు సకలసన్మణిభూషు జగదేకరత్ను విశాలవక్షు।
శయసక్తశరచాపు సరసిజాస్త్రసరూపు సౌదామనీవాసుఁ జారుహాసు।
శృంగారరసమూర్తి కృతమోహవిస్ఫూర్తి సౌందర్యమణిగని సద్గుణజని।
ధీరలలితుని సర్వసుధీమహితుని । నల్లపురుషోత్తముని రమావల్లభుఁ బొడ।
గాంచి హర్షించి శ్రీమతి గానమొయల । బాలిక యమాలిక నువనమాలికి నిడె॥ ౪౩॥

కవిరాజవిరాజిత వృత్తము.

జయజయ యంచును దేవత లెంతయు - సంతసమందుచుఁ బూలజడిన్।
నయముగఁ జేసిరి వాద్యము లెల్లవి - నంబడెఁ బెల్లుగ దేవగతిన్।
ప్రియమలరారఁగ గంధవహుండుధ - రిత్రిని వీచెను గంధవహుం।
డయి యల శ్రీమతి విష్ణు వరింపఁగ - నయ్యమయయ్యెన దృశ్యయటన్॥ ౪౪॥

మందాక్రాంతా వృత్తము.

హాహాకారంబులు గలిగెన - య్యజ్ఞునం గూఁతు రానీ।
వాహా యెందేగితె వెయనియ - య్యంబరీషుండు నేడ్చెన్।
దేహం బైనం గనఁబడదిదే - దేవ లామాయయోయం।
చూహింపం గం దెలియక జనుల్ - వ్యూహముల్గాడి రంతన్॥ ౪౫॥

సీ॥ భూపతిసుత దొద్దవోయెనం దటుఁ జూడనన్యులు గలిగి యెంతయ నెదువారు।
కనఁబడ్డఁ గద దొంగఁగొని వానికిని శిక్షనడరింపఁ జనుననియ నెదువారు।
వేయంచు లదివాలు వెలయుఁ గాయదియేల యడఁగి యుండెమననియ నెదువారు।
చక్రేతరులనైనఁ జక్రంబు చెందాదు నా చక్రిఁ జేయు నేమ నెదువారు।
శాపసులు శాపములనిడఁ దగరెయనెదు । వారు వశపడ్డకన్నె వోవలనఱఁగను।
మానుసై నారు వీ రేమి పూనికిగల । వార నెడువారునై రెల్లప్రజలదలున॥ ౪౬॥

సీ॥ జగదేకసుందరి సద్గుణమణిఖని నాదిగర్భేశ్వరి నాత్మజాత।
శ్రీమతి నీయక శ్రీపతికిని గ్రోఁతి కొండముచ్చుల మోములుండు మునుల।
కెట్లీయ మనసొగ్గె నీ వ్రపునకటంచుఁ గొందఱాడిరి మఱికొంద ఱేమి।
నేయంగ వచ్చును శ్రీపతి దా వచ్చి యడుగు నే మఱియెవ్వఁ డర్హుఁ డుండు।

నీమునీశులుదమయంతఁదామువచ్చి । యడుగనిచ్చెదననెదోసమగునెన్నృపతి।
కనిరిగొండఱుగాఁగలదయ్యెఁగాదె । యనిరిశ్రీహరిపనియనియందఱనిరి॥ ౪౭॥

కం॥ తనభక్తుఁడంబరీషుఁడ । తనిధనమగుకన్యనుహరితనధనమనుచున్।
గొనెనుచితంబెకదాయని । జనులనుకొనిరెల్లఁబెల్లుసమ్మదమొదవన్॥ ౪౮॥

కం॥ తనుఁగోరిమున్నపన్నగ । ఘనతపముంజేసివానిఁగాంచినయక్కాం।
చనగాత్రిశ్రీమతిన్హరి । తననెలవుననిల్పెఁగొల్పెఁదన్విందన్విన్॥ ౪౯॥

ఉ॥ ఆఋషులిర్వురార్తులయియక్కటచేతికిఁజిక్కినట్టిబం।
గారముజీవగఱ్ఱవితగాఁబఱివోయెనుప్రాప్తిలేకమా।
కారతనంబుపోవుటదియట్లులెమేపఁగఁబైఁగనీతిర।
స్కారమునవ్వబాటొదవెఁగాయనిపోయిరివెన్నవీటికిన్॥ ౫౦॥

కం॥ అపుడటవైకుంఠంబున । విపులానందంబునొందువిష్ణుఁడుగనిత।
త్తపనులరాకనుశ్రీమతి । నిపుణతఁగనుమఱుఁగుగాఁగనెగడువడినన్॥ ౫౧॥

ఉత్సాహ॥ అనఁగనగవునిగుడనపుడె - యమరలీనయయ్యెనా।
వనితనాథునాత్మయందుఁ - బాలయందునీరనం।
గనఁగనెవరితరముకపట - కలనగల్గువారినం।
చునటుమోసపోయిమునులు - శోకమెచ్చివచ్చిరా॥ ౫౨॥

ఆ-వె॥ వారిలోనముందునారదుఁడెరఁగిశ్రీ । హరికినిట్టులనియెనహహనాకుఁ।
బర్వతునకుమేలుఁబచరించితివిచాలఁ । గన్యనీవుగొన్నకారణమున॥ ౫౩।

తే-గీ॥ ఏనిఁగరుణింపనెంతునువానిధనముఁ । గొందుననుటయెకదనీకుఁగొఱలుఁబ్రతిన।
యద్దిమాయెడఁజూపితివద్దిరయ్య । తగునెయనికినుకనుమదిఁదాఁకనాడ॥ ౫౪॥

తే-గీ॥ శ్రీమతినిదాఁచెఁగావునశ్రీలఁగూడ । దాచునోయనశ్రీపతిదానుజెవుల।
మూసికొనుచునుబాపురేమునులఁటయిటు । పలుకుదురెయేరొకామర్త్యులుగాక॥

కం॥ నానారదుఁడిటులనెనో । శ్రీనాథానీవెకావచేసితివిటునా।
కాననముగొండముచ్చది । యానారింగోరికాకయనహరియహహా॥ ౫౬॥

కం॥ కోరిననీకుంబోలె । న్నేరచియించితిఁబ్రియమ్మునెమ్మినతనికిన్।
ధీరునికిఁబర్వతునికి । న్నేరంబెపరోపకారనిపుణతనాకున్॥ ౫౭॥

తే-గీ॥ కోరవేమునుననునీవెనారదుండ । పర్వతునివానరాననుఁబరఁగఁజేయఁ।
బర్వతుఁడుగోరెనినుఁజేయఁబదపడివడిఁ । గొండముచ్చుమొగంబుగాఁగొఱలుఁడీరు॥

తే-గీ॥ అనఁగనారదుండునాపర్వతుండును । మొగములెత్తకుండఁబొగులుచుండ।
మునివరేణ్యులారననునేమిదూఱంగఁ । గలదుపలుకుఁడనినఁగలహభుజుఁడు॥ ౫౯॥

కం॥ మాయిద్దఱనడుమనపుడు । మాయావిధనుర్ధరుండుమఱియెవఁడుండెన్।
ధోయజముఖియగపడదుగ । దాయదియేమాయెనెందుఁదానుండుననన్॥ ౬౦॥

తే-గీ॥ మంత్రతంత్రక్రియాసిద్ధిమహితులైన । వారలెంచఁగ నెయ్యుందురు వారిలోన।
వాఁడెవండొకో వానిసేవల చెనేమొ । యద్దిస్త్రీ చిత్తమెఱుఁగంగనవునె వరికి॥ ౬౧॥

ఉ॥ నేనెపుడుం జతుర్భుజుఁడ నిత్యముగాఁగను జక్రపాణినై।
జ్ఞానగు వాఁడ శ్రీయొయని శమ్మును బాయక యుండు నా యెద।
న్నే నెటు శ్రీమతిం గోనఁగ నేర్తును వాఁడనఁగా ద్విబాహుఁడం।
ద్రానత చాపహస్తుఁడఁట యాలినిఁ గోరిన వాఁడెవండొకో॥ ౬౨॥

ఆ-వె॥ పుట్టమీఁదఁ జీమ గుట్టినం బాముపై । నింద మోపు చందమొందె నందు!
నెవఁడొ దానిఁ గోనఁగ నీవు హరించితం । చెంచినన్ను దూఱు టిదియు చితమె॥ ౬౩॥

మాలినీ॥ అనియన హరిసందే - హంబుడిందంగ వారల్।
మనమలరఁగ భక్తి - న్మన్ననం గోరి సీయం।
దెనయ దెదియు దోసం - బెన్న నాకేని యందే।
కనఁబడున నిషిద్ధో - ల్లాంచి రే తెంచి రంతన్॥ ౬౪॥

కం॥ నారదపర్వతులిరువురు । నార్థాయుంజూచి మమ్ము నరు దెండనిక।
న్యారత్నము నెరున కుమా । యారతి నెసఁగి తివి గానసందు ముఖలముల్॥ ౬౫॥

ఆ-వె॥ కాలకూటము వలెఁ గలుగు నెక్కతమంబు । ముంచుకొను నునిన్ను మునిఁగి దాన।
నాత్మవేదితయు అనఘలు ముకర్మాను । గుణము ఫలము పోనె కసంపు వకసంధ॥ ౬౬॥

కం॥ అనిమునులు శాపమిచ్చిరి । మునికోపానలవిభూను మోహన దమనుం।
జనియించె హరిరుడగ్నిం । జనియుం చెంజ్వాలయనఁగఁ జక్రము నపుడే॥ ౬౭॥

సీ॥ తాపింఛవన రాజిధర్మమూనెఁ బమంబు దావాగ్నియయ్యె సుదర్శనంబు।
ఘనఘనాఘనయూధ గరిమఁ గాంచెఁ దమస్సు హరిచక్రమయ్యె నయ్యారియ దెకద।
కొండలపిండన నిండెఁ దమో రాశి చక్రము దంభోళి సంఘమయ్యె।
దుర్దినాభ్రోద్ధతిఁ దోతెంచె నుదమస్సు చండమారుతమయ్యెఁ జక్రమపుడు।
కడిమి గాంఢాంధకారంబు గాఁ దమంబ । హోసహస్రారమయ్యె సహస్రధాము।
బింబమిఁక వేయునేటి కాపృథుతమంబు । తమము గా వేయి మొనల వాల్గఱుమఁజోఁగె॥

కం॥ అత్తమమా సాత్త్వికజన । సత్తముఁడగు నంబరీష జనపతి నిందా।
హత్తక చంద్రాదిత్యుల । మొత్తను ఱుకు రాహువు వలె మునుల నుగవి నెన్॥ ౬౯॥

శా॥ చక్రంబంతట శాంతిఁ బొందక మహాశార్దూలవిక్రీడిత।
ప్రక్రాంతంబయి తత్తమోమునుల నెవ్వం జేసి క్రమింగం గడున్।
విక్రాంతి న్వెను వెంటనంటె మునుఁ గన్భీతిన్మహాంభోధిలో।
నక్రప్రక్రియఁ జూపెమింటఁ జనశ్యేనత్వాప్తిఁ బోల్చెం బోరిన్॥ ౭౦॥

మ॥ మునులయ్యో యయయో యయో యయొయయో మొత్తోయటంచంతట।
న్మనదిక్పాలపురాళిఁ దూఱియును నిర్మర్యాదమై యాసుద।
ర్శన మత్యుద్ధతి తీక్ష్ణతీక్ష్ణరుచి దుర్దర్శంబయై వెన్కనం।
గను జక్రార్దితులై తపించుచు మహాకంపంబునం బాఱుచున్॥ ౭౧॥

మాలిని॥ శరణుశరణు దేవా-సర్వసద్భక్తరక్షా । గురుతరకరుణాబ్ధీ-ఘోరతాపాపహారా।
హరిహరిమమునీవే-యారయంగావలెన్ శ్రీ। వరయరికృతభీతిన్-బాపవే చక్రపాణీ॥

ఆ-వె॥ అనుచనన్యశరణులయి ప్రాణభీతితోఁ । దాపమోర్వలేక తన్నె నమ్మి।
వచ్చియేడ్చిపడ్డ వగ్గఁదపసులను । గనిముకుందుఁడధికకరుణనిగుడ॥ ౭౩॥

కం॥ ఆఁగక ఱోలుచు రోఁజుచుఁ । జాఁగిలఁబడి లేవలేక సంస్మృతియెడలం।
గాఁగఁ శవములుగఁదగిన । జోగులఁగయి నిమిరి లేపెఁ జొని పెంబ్రకృతిన్॥ ౭౪॥

కం॥ వారిం జెంజక్రంబున్ । ఘోరంబుఁదమంబునంత గోవిందుఁడు నా।
వారలు వీరలు భక్తులు । నారదుఁడు నుబర్వతుండు నాభాగజుఁడున్॥ ౭౫॥

కం॥ కావున వీరలకిపుడేఁ । గావించెద మేలటంచుఁ గనుఁగొని తమమున్।
నీవెవరిం బాధింపకు । నీవశమైయుండు వాఁడ నేమానవతన్॥ ౭౬॥

కం॥ శ్రీమతికిస్వయంవరమున । నేమాడ్కిం గనఁబడితిన దేరూపున నే।
భూమిం జనింతు దశరథ । రాముఁడనఁగ నంబరీష రాజకులమునన్॥ ౭౭॥

ప్రభాతవృత్తము.

అనఁగఁదమంబది-యస్తమించెఁ జక్రం । బెననెఁ బ్రశాంతిని-నిందిరేశుఁడంతన్।
మునివరులార ప్ర-మోదమొందుఁడీనా । ననిరిటు నారదుఁ-డల్లపర్వతుండున్॥ ౭౮॥

చ॥ మునులెట రాచకూఁతురెట మోహముఁ జెందుటయేడ దానికై।
చనవెడలంగ వంచనను జల్పుటయేడ వలీముఖత్వముం।
గనుటన నెట్టిదింతియెడ గల్గిన నీపయి నిందమోపుచే।
మిన్నృపతికేల శాపమిడ మించితమమ్మదిమమ్మె క్రమ్మఁగన్॥ ౭౯॥

తే-గీ॥ వ్రతముచెడ్డను సుఖములవడియె నేని । గొంత మేలనఁ జనునది గొఱలదయ్యె।
మీఁదిమిక్కిలి చక్రంబు బాదయొదవె । యిందునీదయ బ్రదికితి మిదియె పెండ్లి॥ ౮౦॥

ఆ-వె॥ బుద్ధివచ్చె మాకుఁ బోమిఁక నీదారిఁ । బెండ్లి మాకు వలదు వేఁడ మెపుడుఁ।
ద్వత్పదాబ్జభక్తిదయ నేయుమీమాకు । నిత్యముగను దాన నెగడుదుమిఁక॥ ౮౧॥

కం॥ తమమాత్మీయులమమునా । క్షమాధిపుం బొందనీక క్షమనీవే పాం।
దిమనైదవఁట శ్రీరామా । సముఁడెవఁడవు నీకుభక్తసమవనశక్తిన్॥ ౮౨॥

కం॥ లోకారిఁ గాలకూటము । పేఁకం ద్రావి శివఁటమును విషకంతునితో।
నీకాలమున నుదమముం । బోకార్చుటయెంత నీకు బుధనుతచరితా॥ ౮౩॥

తే-గీ॥ కామజనకుఁడవయ్యును గామరిపుఁడ । వీవయైతివి మాయెడ నెన్నఁటికిఁకఁ।
గామముం గల్గనీయకు కల్గె నేని । నీపదధ్యానమున నిల్పు నిగుడ నడఁపు॥ ౮౪॥

ఆ-వె॥ లోకగురువవగుట మాకీ తెఱంగున నం । గలుగఁ జేసితీవు జ్ఞానమమరెఁ।
బోయి వత్తుమీశ పొసఁగంగ సెలవిమ్ము । మమ్ము నేలుకొమ్ము మంగళమగు॥ ౮౫॥

తోటకము॥ అని మ్రొక్కుచు వీడ్కొని-యార్యులువా । రనువొందఁగఁ బోయిరి-యంతటనా।
వనజాక్షుని శ్రీమతి-వల్లభనీ । ఘనమాయదురత్యయ-కాయనియెన్॥ ౮౬॥

కం॥ శ్రీమతి నీవే మాయవు । నీమరులునఁ గాదె యైతి నే మాయిఁగనో।
రామా మాయామనుజుఁడు । రాముఁడనఁగ నగుదు ననిపరఁగ హరి యనియెన్॥ ౮౭॥

ఉ॥ శ్రీమతి పల్కె శ్రీపతి వరించితి నేనిను నీవు నన్ను నిం
పౌ మహనీయ భోగముల నందెద మింపటఁ దల్లిదండ్రి నే
నేమిగ నైతి నోయని మహింగడు నుల్లము దల్లడిల్లఁగా।
నేమయి రోకనుం గొనఁగ నిప్పుడె నన్గని పొమ్మి నెమ్మినాన్॥ ౮౮॥

మ॥ కరిరాజున్మను గాచినట్టి ఘనుఁ డక్కల్యాణి సంప్రార్థనన్।
నరరాజున్మనుపన్బ యల్వెడలె నైనన్ శ్రీమతీయుక్తుఁడై।
వరపంచాయుధుఁడై విహంగహయుఁడై భాసిల్లె సోల్లాసుఁడై।
హరిపంచాస్త్రి గురుండితం డని జనుల్ హర్షఁబునం గాంచఁగన్॥ ౮౯॥

ఉత్సాహ॥ వచ్చె బ్రోలనిల్వఁ గాంచి - పచ్చవిలుతు తండ్రిని।
న్మచ్చికలర వెన్నుకురువు - నం జెలంగు శ్రీమతిన్।
సచ్చరిత్రుఁ డంబరీష - జనవిభుండు సంతసం
బచ్చెరియము హెచ్చ మెచ్చి - యధికభక్తియుక్తుఁడై॥ ౯౦॥

అమృతవాహిని॥ ఓన్నమశ్శ్రీమతీశాయ । యన్న మంత్రంబుతో నినున్।
సన్నుతింతు ముమాప్రాణ । మున్న శ్రీమతిఁ జూపుటన్॥ ౯౧॥

కం॥ తనయయిది నాకు నీకు । స్వనితగనగు కరయఁగ వహంతవహు నాహుతిగా।
మనమున నెంతు హరీవే । డ్కను గావలె శ్రీమతికిటఁ గల్యాణమనెన్॥ ౯౨॥

కం॥ కానిమ్మంచు శ్రీపతి । మానిని శ్రీమతినిఁ బంచె మాతాపితలన్।
గానంగనిఁక నుమనకున్ । జానగుఁ బెండ్లియన నగుచు సతిపతియాజ్ఞన్॥ ౯౩।

ఉ॥ మ్రొక్కెను దల్లిదండ్రులకు మోదము మీఱఁగ వారు గూరిమిం।
గ్రక్కునఁ గౌఁగిలించుకొని గాదిలిబిడ్డ రావచ్చితమ్మ మా।
యిక్కకు నీవె శ్రీవగుట నేర్పడె శ్రీమతియన్న పేరు నీ।
కిక్కడి కేగుదెంచితి వెయింతికిఁ బుట్టిన యింటఁ బ్రేమగా॥ ౯౪॥

కం॥ నీసౌందర్యంబునకున్ । నీసద్గుణములకుఁ దగఁగ నీకొద వెమగం।
డో సుతమహిళోత్తమవీ । వో సర్వోత్తముఁడల పురుషోత్తముఁడు గదా॥ ౯౫॥

ఆ-వె॥ మీకుఁ బెండ్లి సేయ మేము వేఁడుదు మన । ముదిత చిఱునగవున మోము వాంచె।
నంబరీషుఁ డంత యవ్వసిష్ఠునితోడ । మంతనంబు నేసి మహిమదనర॥ ౯౬॥

ఆ-వె॥ పురమలంకరించి నరసురముసులను । గూర్చుకొంచు హరినిఁ గోరె రాజు।
శ్రీమతికిని దగిన చెలువున వరుఁడవు । గమ్మటంచు నెమ్మి గడలుకొనఁగ॥ ౯౭॥

కం॥ మొదట నెటువంటి రూపున । ముదితకు శ్రీమతికగపడెఁ బురుషోత్తముఁడిం।
పొదవ నటువంటి రూపునఁ । బొదలెన పుడు పెండ్లికొడుకు పోలికి కనువై॥ ౯౮॥

కం॥ కన్యను శ్రీమతి నొసఁగెన్ । మాన్యుం డయ్యంబరీష మహిపతి హరికిన్।
ధన్యుఁడితఁడు బలికంబెన్ । ధన్యుఁ డితం డబ్ధికంబెఁ దగు ననవిబుధుల్॥ ౯౯॥

మంగళమహాశ్రీ వృత్తము.

పాడిరటఁదుంబురుఁడు - పావనియుశ్యామలయు - వాణియునురాణదనరంగా।
నాడిరొగినుర్వశియు - నాదటనురంభశివుఁ - డంతటనుభృంగియునెసంగన్।
గూడిరమరుల్మునులు - గుంపులుగమానవుల - కోటులననెంతపువువానల్।
పోఁడిగనుబెండ్లియది - భూదివులుమెచ్చఁగను - బొల్పెసఁగెమంగళమహాశ్రీ॥౧౦౦॥

ఉత్సాహజాతి॥ ఏమెపేరుదనకుఁగల్గె - నేపెదనమ్ప్రార్థనన్।
గామజనకుఁదనకుమగనిఁ - గాఁగఁగూర్చెఁగూర్మిచే।
నామెనామెనాథుఁగొల్చె - నంతశ్రీమతిపతితో।
శ్రీమతిఁదనుమధ్యనుశివ - శివునిబిల్వనాథునిన్॥ ౧౦౧॥

ప్రకృతి జాతి॥ శ్రీమతియే - సీతయనం । గామహిజా - ఖ్యాతిఁగనెన్।
రామునికిని - రాణియునై । శ్రీమించెను - శ్రీయెయనన్॥ ౧౦౨॥

పురుష జాతి॥ నారాయణుఁడే - నల్వొందన్ । శ్రీరాముఁడనన్ - క్షితిపతియై।
వీరతసీతం - బెండ్లాడెన్ । గౌరవమెంతో - కనిమనియెన్॥ ౧౦౩॥

అశ్వగతి వృత్తము. [రుమా।

అంతటఁబర్వతనారదు-లంతయునారసిశ్రీ । కాంతుఁడుమాయలవాఁడని-కాంచుటఁగాంచి
కాంతునిబిల్వవనేశ్వరుఁ-గంజగిరీంద్రముపై । నెంతయుభక్తిభజించిరి-యేచిరిశైవులుగాన్॥

ప్రకృతి వృత్తము॥ ప్రణుతింతున్ - బ్రకృతిశ్రీ । తనుమధ్యా - తలినిన్నున్।
జనయిత్రీ - జగదంబా । కనికావం - గదెనన్నున్॥ ౧౦౪॥

పురుష వృత్తము॥ ఆదిమపురుషా - యాత్మేశా । శ్రీద్రుమమహితా - శ్రీ
ఆదుముతనుమా - ధ్యాధీశా । వేదముఖనుతా - బిల్వేశా॥ ౧౦౫॥

శ్రీ వృత్తము.

రామమహారామాయణమూలంబిది - ప్రాకటంబయాటన్।
క్షేమమున్ యోగంబునుగూర్చుందనుఁ - జేరువారికెప్డున్।
దామహిన్ స్వర్గంబునుమోక్షంబును - దద్దయిచ్చుఁగానన్।
శ్రీమతీదామోదరకల్యాణము - శ్రీకరంబుగానా॥ ౧౦౬॥

మహా మంగళమణి జాతి.

శ్రీమతియనశ్రీమతియవు - శ్రీమతికినిఁకంద।
ద్దామోదరుఁడవుదామో - దరునకుఁదత్పతికిన్।
వేమఱనరెమంగళమని - విశ్రుతగురుభక్తిన్।
గామితములుసమకొనుఁద - త్కల్యాణమునెన్నన్॥ ౧౦౭॥

ఇది, శ్రీమతీదామోదర కల్యాణము.

బిల్వేశ్వర కల్యాణము.

ఉ॥ మందరపర్వతంబున నుమామహిళామణి నీలకంఠుఁడిం
పొందవిహారముం జలుపుచుండి రమున్న పుడీశుకన్నులన్
సుందరి వెన్కనుండి తమిచొప్పడ నొప్పగ మూసె నవ్విపె
ల్గాందమిఁ జీఁకటుల్గదిరె నొక్కటమిక్కుటమై జగంబులన్॥ ౧॥

ఉ॥ ఆయిరు లెల్లఁగూడుకొని యయ్యెమహాసురుఁ డంధకుం డనన్
జేయుచునుండె నయ్యదన జిత్వరుఁ డాకనకాక్షరాక్షసుం
డోయనఁ గందపంబుఁ దన కొప్పగ సంతతి చొప్పడంగవా
జ్ఞాయకుఁ డిచ్చె వానికిని నందనుఁగా నలయంధకుం దగన్॥

చ॥ పదపడి యంధకుండు గడువాఁడిగఁ జేసి తపస్సు తత్ఫలం
బొదవఁగ బ్రహ్మవిష్ణుపురుహూతముఖాఖిల లేఖులన్మహా
మదమునఁ జేసె దేవతలమానుల మానులఁగా నొనర్చె నా
యదయుని కన్నమైరి నరులాగు డిగ్రమింగఁగ లింగముండునే॥ ౩॥

శా॥ అంహస్సంహతివోలె గొంతునవిసంబాలక్షితంబంటహా
సింహాక్ష్యుండఁట కాలకాలుఁడఁట గానిల్లం జగంబుల్మహా
సంహారంబొనరించు నంతుతుద నేనైరింతు నేయాహరున్
రంహస్స్ఫూర్తిని సంహరింతు ననియా రాత్రించరుం డుద్ధతిన్॥ ౪॥

చ॥ చనిచని కాంచె శంకరులఁ జంద్రకచందనఫుల్లమల్లికా
ర్జునవరటామరాశముల చొవ్వన నొప్పెడు వాఁటిభోగులో
యనఁగను గోవృషంబులన నశ్వములో కరులో యనంగసా
రనదిసుధాబ్ధియో యనఁగ గ్రాలెడువారిని శేందురోచులన్॥ ౫॥

ఉ॥ కాంచియు మంగ్రహించుటకు గ్రక్కన రక్కసుఁ డుక్కుమీఱి తాఁ
బొంచెను మించెఁ బట్టుకొనఁబోఁగనె భోగివిభూషణుండు సా
లాంచితుఁడై తమోనిరసనాచ్యుతుఁడో యనవచ్చి చొచ్చియ
చ్చంచలచిత్తునిం బొడిచి చయ్యన దయ్యఁగఁ జేసె నీసునన్॥ ౬॥

ఉ॥ అంతఁ బదంధకాసురుని యంగమునుండి స్రవించినట్టి నె
త్తంతయు బొట్టుబొట్టునకు నంధకుఁ డొక్కరుఁ డొక్కరుండుగా
నంతటఁ బర్వె నంధకమయంబుగ నుర్వియె సంగెవాంద్రనుం
గంతుకొనంగఁ జేయ మఱి కల్గిరి యంధకులట్టె నెట్టనన్॥ ౭॥

ఉ॥ అంతకతుల్యులయ్యసురులందఱు నంధకులట్టిముట్టినం
బంతము మీఱ వారలను బల్విడి బల్మి నిద్రుంచి కాంచియా
వింతని దింతఁదీఱదని పేరిమి నేరిమి వన్నె మిన్నగా
నంతకవైరి తద్రుధిరమానసృజించెను మాతృకౌఘమున్॥ ౮॥

శైవ మాతృకా సీసమాలిక.

బ్రాహ్మిమాహేశ్వరివైష్ణవికౌమారివారాహిచాముండవాసవియును।
వైనాయకియుమఱివాయవ్యవారుణిసౌపర్ణిసౌరియుసౌమ్యయామ్య।
శివదూతియునుజలచ్ఛిఖపిచ్ఛిలయుబలయతిబలజయవిజయయుజయంతి।
యపరాజితయువజ్రహస్తయుఁగాళిమహాకాళియుఁగరాళియదితియుదితి।
నారసింహియుశతానందభగానందమాలినియునుభగమాలినియును।
సుభగదుర్భగరక్తసురభియుసుఖమండికకపాలిరాక్షసికర్ణమోటి।
నందినియునుమాతృనందసునందయుశకునిబిడాలిపిశాచికుదిని।
శంకరిరేవతిచంద్రలాంగలిమారిమృత్యువులూకిదంష్ట్రిణిత్రిజటయు।
ఘోటఘటోదరికుక్కుటకరభభుసుండియుధూమ్రయుసురభిరక్త।
వైతాళియున్మనబడబగర్దభికేకరియులేలిహానయుఁబ్రేతయాన।
లంబలంబోదరిలంబస్తనియులంబకర్ణలంబాక్షివికర్ణవిముఖి।
లంబనాసికయునులంబోష్ఠిలంబమేఖలలంబసటవిశిఖయువిలంబ।
స్వాహాయుస్వధయువషట్కారిధృతిజ్యేష్ఠవినతయుసరమయుదనువుసిద్ధి।
మోహినియునుబాలమోహినియునుజంద్రసేనమనోరమమేనకయును।
రంభజ్యోత్స్నముఖిరమణిసులోచనవరవాణిరోచనవరకుమారి।
శ్యామసుందరియునుగామరూపయుఁజిత్రరూపయునువిచిత్రరూపయునుమ।
మాతంగియునుహరత్పాతకయునుగపర్దినియుమంగళ్యయువినతశుభయు।
సామాన్యయునుసమాసవసంగమయునుత్కటయుష్కలంతియునురక్తయువిరక్త।
యబలవంచనయుమాయయునదర్శనయునుధృష్టశాలినిమత్తదీర్ఘకేశి।
యంబికసహానికుటుంబికబహుపుత్రిరుచిరయునరుచిరసుచిరయచిర।
కరకర్ణియేకాక్షిఘననాదముక్తికరక్తకంపనమహారభసరభస।
క్రౌంచియుఁగాలయుఁగాలజిహ్వయుఁగుంభకర్ణయుల్కాముఖికద్రుముఖియు।
మాంసమదోద్ధతమత్తమహాసురిబాహుశాలినిమహావదనకునఖి।
పింగళాక్షియుమహాభీతివకంపినిపరికంపినియునునిర్భయయభయద।
ప్రాణదలాంగలిభైరవియునుమహాభైరవిక్రోధనిఘోరరూప।
తామసిభీమమహాముఖియునుమహానాసమహానాదనందినియును।
రుద్రేశిహుంకారిరుద్రసటయుమహాదేవిమహాజిహ్వదీర్ఘజిహ్వ।
జ్వాలాముఖియుఁజలజ్జ్వాలవిద్యుజ్జిహ్వాపిండజిహ్వయుమహాభీమరౌద్రి।
యనఁగనింకిట్టివేల్పుచేనడరునట్టి । మాతృకావర్గములుపెక్కుమహిజనించె।
శివమయంబుజగంబనిచెప్పనేల । శక్తిమయమెజగంబనఁజనియెనప్డు॥ ౯॥

చ॥ అవిహరునాజ్ఞనొందియపుడంధకరక్తమునంతయున్న హో।
త్సవముగఁద్రావిత్రావికడుఁదన్వినిఁబొందుటఁదుందిలంబులై।
వివశతలేవలేకిలకువ్రేఁగుగఁబండెనువెండియంధక।
ప్రవితతియేచితన్బుదువవారిధిదీవినిఁబోలెనీశుఁడుక॥ ౧౦॥

సీ॥ ఏవానికేఁకలాశావారణంబులగుండెలఁబగలించిగండెసంగు।
నెవ్వానికనులువహ్నిజ్వాలలుమియుచుదనుజౌఘతమమునుసెగినిమెసంగు।
నెవ్వానికోఱలహీంద్రుదంష్ట్రిలువోలెబ్రహ్మాండములకెల్లభయముఁగొలుపు।
నెవనిగోళులుదితిజేంద్రకుధ్రమునకుదంభోళులైమహోద్ధతినిఁదెలుపుఁ।
దీవ్రరోషదవానలోద్దీపనోగ్ర। కేసరసటావిచాలనభాసురుండు।
భండనజయేందిరాఢ్యుండుభక్తనిధియ। తండునరహరిమదరులఁజెండుఁగాత॥ ౧౧॥

కం॥ అనుచుంధ్యానించెంద। త్క్షణముననేన్నృహరియొక్కఘనశక్తిసృజిం।
చెనదియపుశుష్కరేవతి। పనివడియంధకులనల్లబాగుగఁద్రాగెన్॥ ౧౨॥

తే-గీ॥ వింతగదయదినెత్తురెంతెంతద్రావు। నంతకంతకుఁజిక్కెడునాఁకటఁగడు।
గావునసుశుష్కరేవతీఖ్యాతిదాని। కొప్పెనన్వర్థకాఖ్యగాయొప్పసంగు॥ ౧౩॥

ఉ॥ అప్పుడుశూలియంధకులనందఱుఁద్రుంచెమదేభమేపునన్।
దొప్పఱఁదూఱిపెంజెఱకుతోఁటలగీటడఁగించుపోలికం।
జెప్పఁగనేలచుట్టుగలచెట్టులనెల్లన్గూలనెట్టియం।
దొప్పెడుమూలసాలమున హూపడఁగొట్టెడునట్టులేర్పడన్॥ ౧౪॥

చ॥ శివుఁడఁటయంతకాంతకుఁడుచెప్పెడిదేమిఁకనప్పలాశిచే।
నువితతబాధనొందెదివిసూర్యుఁడురాహువుచేతఁబోలెనా।
హవముననెట్టకేనిహరుఁడంధకుశూలముచేతఁగ్రుచ్చియె।
త్తెవెలయుకంపనెత్తుక్రియధీరునికేదియసాధ్యమారయన్॥ ౧౫॥

ఆ-వె॥ అప్పుడంధకుండుహరునినుతించెను। వీరభద్రుఁడనఁగవెలయుదీవె।
నీదుసేవసేసినెగడువాఁడనటన్న। మెచ్చిగాణపత్యమిచ్చెనుదగ॥ ౧౬॥

తే-గీ॥ ఎదిరియెదురుగఁబోరంగమదమడంచె। భక్తిసేసినదయగాణపత్యమిచ్చె।
నంధకారాతియంధకహర్షదుండు। భీముఁడనశంభుఁడననొప్పఁబేళ్లతనికె॥ ౧౭॥

ఉ॥ ఆఁకొనిమాతృకాగణములంతఁబురాంతకుఁజేరిపేరిమిన్।
శ్రీకరశంకరాముముసృజించితివంధకరక్తమానమే।
మోకృతకృత్యతంబొరసిమ్రొక్కెదమక్కఱనీకునీకడన్।
లోకములంగ్రసింతుముత్రిలోచనమాకిపుడానతీవెనాన్॥ ౧౮॥

చ॥ శివుఁడనెసంభ్రమంబుననుజేయకుఁడప్పనినెప్పుడేనిమీ।
రవుటనుమాతృకల్ప్రజలనాదటమోదమెలర్పఁబ్రోవఁగాఁ।
దవుదురుదల్లులెందయినదారకులన్వధియింతురేమపెఱా।
త్సవులుగవారినారయుటెధర్మముగాయననవ్వియవ్వడిన్॥ ౧౯॥

కం॥ అబలలువిద్యాధనముల। సబలలయినఁబురుషులనిలసరకుగొనకస్వే।
చ్ఛఁబరంగుదురిటులననా। సబలలుమాతృకలుచనిరిశర్వునుఆకహా॥ ౨౦॥

సీ॥ వృక్షములెవ్వకలించిభక్షించెనందుండుపక్షులమాటేలపలుకవలయుఁ।
గొండలపిండునుబిండిపిండిగఁదినెమృగపశువ్రజములనెన్నవలెనె।

పట్టణంబులఁబట్టియట్టట్టెమ్రింగెనుమనుజాసురాసురుల్మనుదురెయట।
నాపోవఁద్రావెమహాబ్ధులనదనదీవాపులజలచరవ్రాతమున్నె।
యిట్టులామాతృకావర్గమేచివిశ్వ। ముననెస్వాహాయటంచటుగనుటవిశ్వ।
పతియుహాహాయనెన్విశ్వపదమెమిగిలె। స్త్రీలుపురుషులమీఁఱంగఁజెడదెకొంప॥౨౧॥

పంచపాది చంపకమాల.

సమధికమాతృకోద్ధతిని నైఁపఁగనోపకయాపురారిశ్రీ।
రమణునిసంస్మరించెనుశరారుశరాధికఘోరసన్నఖున్।
స్వమహితశూలదంష్ట్రిజ్వలనాయితజిహ్వఘనాఘనస్వనున్।
భ్రమితతటిత్సటాచ్ఛటునిరస్తతమున్స్మృతిమాత్రసత్క్రియున్।
ద్యుమణిసుధాకరాగ్నినయనున్నరసింహుమహోగ్రరంహునిన్॥ ౨౨॥

పంచచామరవృత్తము॥ స్మరించినంత నేస్మరారి - సమ్ముఖమ్మునన్మహా।
దరమ్మునంగరమ్ములందు - ధారముల్ధరారులుం।
బరంగసూర్యకోటికాంతి - భాసిలంగిరీటము।
న్నరత్నమేరువాచుదోఁచె - నారసింహుఁడయ్యెడన్॥ ౨౩॥

శా॥ జ్వాలామాలికలేసలాకలుగనొప్పంబంగరుంబంజరం।
బాలక్షింపఁదగెన్నృసింహుఁడుమహాహర్యక్షమోనాఁగనం।
దాలోకించినృపంచవక్త్రినతనిన్హర్షించిపంచాననుం।
డీలీలన్నుతియించెసాంజలియునైయెంతేనిసద్భక్తితోన్॥ ౨౪॥

అమృత వాహిని॥ ఓన్నమశ్శ్రీనృసింహాయ। యన్నమంత్రంబుతోనినున్।
సన్నుతించుచునున్నాను। నన్నునేలవెశ్రీశ్వరా॥ ౨౫॥

ద్వాత్రింశత్సహస్రకోటి గ్రంథస్తుతి.

సహస్రశీర్షవినుత సహస్రచరణాంచిత।
సహస్రాక్షసహస్రాభ సహస్రకరభీకర॥ ౨౬॥
సహస్రకరసాహస్ర సహస్రాభవిభాకర।
సహస్రచంద్రప్రతిమ సహస్రగ్రహావిక్రమ॥ ౨౭॥
సహస్రవాయువేగోగ్ర సహస్రాగ్నిసమప్రభ।
సహస్రరుద్రతేజస్క సహస్రబ్రహ్మసంస్తుత॥ ౨౮॥
సహస్రపత్రపత్రాక్ష సహస్రాత్మస్వరూపక।
సహస్రలోకసంరక్ష సహస్రాశ్రితరక్షక॥ ౨౯॥
సహస్రపరమక్రోధ సహస్రారశయాంచిత।
సహస్రారసహస్రార సహస్రనఖరోజ్జ్వల॥ ౩౦॥
సహస్రాశనిసంకాశ సహస్రగురుదంష్ట్రిక।
సహస్రాంశుసహస్రాంశు సహస్రవరకేసర॥ ౩౧॥

సహస్రశ్వేదరచిత సహస్రహరివిక్రమ।
సహస్రాస్త్రమహాగ్రాస సహస్రాయుధభక్షక॥ ౩౨॥
సహస్రమృత్యుమథన సహస్రాఖ్యాకృతీడిత।
సహస్రార్థనృసింహాహ్వ సహస్రాత్మన్నమోస్తుతే॥ ౩౩॥

తే-గీ॥ అనుచుశూలిద్వాత్రింశత్సహస్రకోటి। గ్రంథమున్నృసింహసంస్తుతి గానొనర్చె।
నోన్నమశ్శ్రీనృసింహాయయన్నమంత్ర। మొనరసర్వార్థదంబాప్తజనులకెయగు॥

కం॥ అనిసన్నుతింపఁబనియే। మునియడిగెనునృహరియిట్టులనెమ్మృడుఁడేనా।
ఘనుఁడైనయంధకాసురుఁ। దునుమసృజించితిని జెప్పదునెమాతృకలన్॥ ౩౫॥

కం॥ ఆమాతృకలెంతేని। న్నామాటన్నరకుఁగొనకనలిరేఁగిమహా।
భీమంబుగఁదినెదరుప్రజ। నేమనితిన్విన్నవింపనీకృపచేతన్॥ ౩౬॥

తే-గీ॥ విసవుఁజెట్టైననెట్లొతాఁబెంచినజుక। నసుచితంబనిలోకోక్తియనికిఁజేసి।
వారినేనేమియును జేయవలఁతిఁగాను। నానృహరిమాతృకాసృష్టికానెమఱియు॥

తే-గీ॥ ప్రణవవాచకమునుమఱిప్రణవవాచ్య। మునగుశ్రీమన్నృసింహుఁడాప్రణవమాత్ర।
లననసృజియించెమాతృకలనునలువురఁ।బరయుఁబశ్యంతిమధ్యమవైఖరియన॥ ౩౮॥

కం॥ వాగీశ్వరిభువనేశ్వరి। బాగుగభగమాలినియనఁబరఁగఁగనుమహా।
భాగయగుశుష్కరేవతి। నాఁగనుమాతృకలువారునలువురయిరొగిన్॥ ౩౯॥

బంగారము.

వాగీశ్వరియెజిహ్వావలననుగలిగెనువాక్ప్రపంచంబెల్లవశ్యముగను - బ్రాహ్మిగదా।
మాయయేహృదియందుమఱిపుట్టెస్వవశమైవిశ్వమెల్లనుదనవిభవముగను - విశ్వేశ్వరి।
భగమాలినియెగుహ్యభాగంబువలననుబ్రభవించెశక్తివైభవమువెలయఁ - బ్రబలగదా।
శుష్కరేవతిగడుశోభిల్లఁబాడమెనస్థులవల్లనసృగబ్ధికలయగన్తి - వలెబలిమిన్।
వీరలష్టాపదలనంగవిలసిలనెకొ+పెంపలరన్
సర్వమాతృకిరీటాప్తిఁబర్వనెకొ+శ్లాఘ్యులుగాఁ।
దనరనెగిఁజెఱియెనమంద్రఁదదనుచరుల - వినుతముగా।
మాతృకారత్నములహరిమఱిసృజించె - మైపలనన్॥ ౪౦॥

వైష్ణవ మాతృకా స్వర్ణమాలిక.

తనరెఘంటాకర్ణితైలోక్యమోహినిసతిసర్వసత్వవశంకరియును - శ్లాఘ్యులుగా।
చక్రహృదయకామచారిణిశంఖినియనులేఖినియులోకవినుతలుమఱి - ఘనలుగదా।
కాలసంకర్షణిఖ్యాతయీయెనమంద్రువాగీశికనుచరల్వంద్యలెందు - వరచరితల్।
సంకర్షణియునుస్వస్థయుబీజకర్ణియునుపచారితయునుమహోత్సవదలు-ఊరీకృతల్।
కల్యాణిమధుదంష్ట్రికమలహస్తయుమఱియుత్పలహస్తమహోద్ధవదలు-ఉరరీకృతల్।
వీరెనిమిదిగురువినుతలుమాయానుగలుమహామహులుసకలఫలదలు - కాంక్షితలే।
అజితసూక్ష్మహృదయయువలన్వృద్ధావేశయశ్మదంశనయుమహామహిమలు-హర్షదలే।

క్రమతన్నృసింహభైరవబిల్వాయునుగరుత్మద్ధృదయజయయు దారమతులు-తనుమధ్యయే।
భగమాలినికిననువర్తినులైనమండ్రువీరలులోకైకవిదితయశలు - విశ్రుతలే।
క్రమముగాఁగాంచనాకర్షణిసంభటయుత్తరమాలికయుత్తమలుగ - నెప్పెదరా।
జ్వాలాముఖియనుభీషణికయుభయదలుగామధేనుపుబాలికయుసుఖదలు+గణనీయలు।
పద్మకరయుననువారలీయెనమండ్రురేవతికనుగతద్దేవనుతలు+భావితలే।
పుట్టిరీమ్ముప్పదిరువురుభువననుతలు - పొనరెదరా।
మంత్రరాజాక్షరములనమహితతమలు - మాన్యలుగా।
సందియంబేలనరసింహజాతలెకద - సంస్తుతలే।
విత్తొకటియైనఁజెల్లెలవేఱుమొలచు - వేడుకగా॥ ౪౧॥

తే-గీ॥ మంత్రరాజస్వరూపుఁడౌమనుజసింహు । నంగమందుజనించినయట్టివీరు।
ముప్పదార్వురుమాతృకల్భువనసృష్టి । రక్షణక్షయదక్షులరహివెలసిరి॥ ౪౨॥

కం॥ ప్రళయజ్వలనజ్వాలల । వలెఁబ్రళయాదిత్యులవలెవైష్ణవమాతల్।
వెలుఁగొందిరికననిలువఁగ । వలనుపడమిశైవమాతృవర్గముపాఱెన్॥ ౪౩॥

మ॥ మహిమన్వైష్ణవమాతృకల్దఱిమిరామారాంతకృన్మాతలన్।
మహిఁగొల్లల్పసులంబలెంభటులనింబ్రత్యర్థులంబోలెనిం।
కహరుల్హస్తులనాఁగమింటననడేగల్పావురాలన్వలెన్।
బృహదబ్దంబులఁజండవాతములనన్జీఁకట్లనాభానువుల్॥ ౪౪॥

ఆ-వె॥ అట్లుపఱచిపఱచియాశైవమాతృకా । వర్గములనిన్నృహరిపదమెశరణ।
మంచుఁజేరెనారయారామభద్రుని । శరణుసొచ్చువాయసంబనంగ॥ ౪౫॥

కం॥ రక్షింపుమురక్షింపుము । పేక్షింపకుమమ్ముదేవనృహరీత్వన్నా।
శ్రీక్షితలమగుటఁదప్తల । మక్షయముగమనుపుమనిరియలశివమాతల్॥ ౪౬॥

కం॥ అనవుడునృసింహుఁడనియెను । వినుఁడీమాతృకలుప్రజలఁబెంతురెటుసురల్।
మనుజులటుమీరలింకం । జనులనుగాపాడవలయుఁజనవుననెపుడున్॥ ౪౭॥

కం॥ మనుజులతోదివిజులతోఁ । బనుపడియొద్దికగశివునిభజియింపుఁడుశూ।
లినతులజోలికిఁబోకుఁడు । ననునెంచినవారినేరినలఁపకుఁడీరల్॥ ౪౮॥

కం॥ మిముఁగొలుచువారికారో । గ్యముఁబుష్టినిఁదుష్టిసర్వకామితములనిం।
డమరఁగనొప్పరికింపక । తముఁగొల్చెడువారిఁబ్రోవధర్మమ్ముగదా॥ ౪౯॥

కం॥ మదుదీరితమగునెదియది । గదిరిననుచ్చాటనాదికముతజ్జనులన్।
గదుమకపదరకయణఁకువ । గుదురఁగనందుండునట్లగుఁడునాయాజ్ఞన్॥ ౫౦॥

కం॥ రుద్రుఁడుమఱియొకమూర్తిన్ । రౌద్రిన్సృజియించిమీకొనరఁగనొసంగున్।
భద్రదయగునదిమఱినిరు । పద్రవమీకెలికగనుభావింపుఁడిఁకన్॥ ౫౧॥

కం॥ మిముఁదఱిమిననామాతృగ । ణమిదివిశాలాక్షముండునాతోడనెమీ।
రమరన్నాతోఁబూజలఁ । బ్రమదంబునఁగొనుఁడునరులవలనఘనముగన్॥ ౫౨॥

కం॥ ఏరైనఁగొలిచిరేని । స్వైరగమిమువారికిడుఁడభీష్టములెల్లన్।
నేరంజిల్లుదనిజచర । ణారాధననతఫలదమనంగురుభంగిన్॥ ౫౩॥

కం॥ ఏవారుశుష్కరేవతి । సేవింతురువారుసుతులఁజెందెదరవనిన్।
శ్రీవిభవముఁగందురుమఱి । భావించిననేదిసైనఁబడయుదురువడిన్॥ ౫౪॥

మంజుభాషిణి॥ అనిపల్కెశ్రీనృహరి - యంతమాతృకా।
గణసంయుతుండునయి - కాంచెమానసం।
బననెప్పనాత్మగృహమద్ధిక్షేత్రమే।
జనవంద్యమయ్యెఁగృతశౌచమన్ప్రథన్॥ ౫౫॥

కం॥ శివసూత్రమునంబ్రణవం । బవుటన్సప్తమముదానికవుసమముయుతిన్।
దవఁగక్షకారంబదెకద । సువినుతమున్నృసింహబీజసువిదితమరయన్॥ ౫౬॥

కం॥ హరుఁడంతనాత్మమూర్తి । న్బరువడిఁగల్పించెనర్ధనారీశ్వరరూ।
పరుచిరముగనెసఁగెనుద । త్పరిపాలకుఁడుగనుమాతృవర్గంబునకున్॥ ౫౭॥

కం॥ మాతృకలేడుగురేడ్గురు । ఖ్యాతలుగుణనమునవాదిహాంతార్ణములే।
మాతృకలక్కరములెకద । ఖ్యాతిగఁబ్రత్యాహృతినినహమ్మనశివుఁడా॥ ౫౮॥

తే-గీ॥ ఏడుగురుమాతృకలగుటనెసఁగసోయ । నఁగనహమ్మనిశివుఁడటనెగడుటనిట।
సోఽహమనితోఁచుఁగదయుక్తియర్థముగను।బ్రణవమైననృసింహుఁడుపరఁగుకుఔట॥

ఆ-వె॥ తండ్రియొజ్జచేతఁదనబిడ్డలకువిద్దెఁ । గఱపురీతిమాతృకలకునృహరి।
చేతహితముఁదెలియఁజేసెఁజేసెనుశ్రీనృ । సింహుఁగాఁగనానృసింహుశివుఁడు॥ ౬౦॥

విశ్వేశ్వర కల్యాణము. ద్వితీయాంశము.

చ॥ గరళగళుండుశుభ్రరుచిగార్శ్యముఁగాంచెనుబిమ్మటన్సితే।
తరమగుపక్షమందుఁదగుతామరసారితెఱంగునంగడుం।
గిరిజమనంబునన్వగచెనీలగళుండిటులేలచిక్కెనం।
చరసియెఱుంగనేరకనిజాప్తసఖింజయఁగాంచియిట్లనెన్॥ ౬౧॥

ఉ॥ అక్కరోశంభుఁడుండునెటులారనితేయననామెయమ్మరో।
దక్కఁగఁగొంటివర్ధమునుదత్తనువీవెఱుంగవంటనే।
నెక్కడిదానఁద్వద్విభునియింగితముంగ్రహియింపఁగాంచఁగం।
జిక్కుచునున్నవాఁడతనిచిత్తమతండెఱుంగునావుడున్॥ ౬౨॥

చ॥ విజయియనంగనెక్కసఖివేడుకఁబల్కెఁజెలీసగంబనీ।
కుజయమునాథుమైసగముఁగొంటఁగపర్దమెకొంటగంగకున్।
విజయముఁగాంచఁబూర్ణముగవేఁడెడుచేడియయెందుఁగల్గెనో।
గజిబిజిలేకయారయఁగఁగానఁగనానదెకారణంబనన్॥ ౬౩॥

ఉ॥ ఆయొకయూహఁగల్గని పుడద్రిజనిన్నెమొన్ననోకదా।
గేయుఁడువిశ్వకర్మ విలిఖించినవైష్ణవమాతృకాళినీ।
నాయకుఁడీక్షణక్షణమనంగనుచుండెఁగు బేరుతోడనే।
మోయతిగూఢభాషయనువొందఁగనైలబిలాయనెంజెలీ॥ ౬౪॥

చ॥ అతఁడొకబిల్వమాలికమహాముదమందఁగఁదెచ్చియిచ్చినన్।
బతియిదిదాల్పనంతటిదిభాగ్యము నాకెటులబ్బునంచనన్।
వెతఁబడకిద్దిసాజమనివేఱుగఁజూడకుబిల్వమాల్యమే।
హితవుగఁదాల్పుమంచునిడియెంగళమందతడిందుమాళికిన్॥ ౬౫॥

మ॥ కనుఁగొంటేనరసింహునంచడిగెవేడ్కంగిబ్బరాతాతఁడేఁ।
గనశక్తుండనెకానఁగుందెదననెన్నగ్గెందునెట్లెంచుఁగుం।
దనన్ శూలియొశైలరాజతనయాయేమందునీతోననన్।
వినవమ్మాయిటులయ్యెనంచుజయనావృత్తాంతమూహించుచున్॥ ౬౬॥

మ॥ పలికెందద్విజయాభిధానశివహృద్భావంబుదెల్లంబుగాఁ।
దెలిసెంబిల్వయనంగ శ్రీనృహరిపుత్రీబృందమందోర్తుచు।
క్కలపిండందుసుధాంశుబింబమువలెంగ్రాలుందదాసక్తిచే।
నెలదాల్పిట్లుకృశించునంచుఁదలఁతున్నీవింకనూహింపుమీ॥ ౬౭॥

మ॥ అనఁగానింతదురంతచింతఁగననేలాయీశుఁడేనేగిత।
జ్జనకున్ శ్రీనరసింహునేయడిగియచ్చంద్రాననంబిల్వఁదె।
త్తును నాకాంతునికిత్తుఁబెండ్లియొనరింతుంభర్తకుంబ్రీతిఁజే।
యనిదానేసతిసాధ్వి చేయుటనెకాయైరీడ్యలిల్లాంద్రోగిన్॥ ౬౮॥

పాతివ్రత్య పంచరత్నములు.

సీ॥ ఒకయింతిమేల్బంతియొగిఋషిపత్నిసరూపయైపతిఁబొందిప్రోచెబ్రదుక।
నొకయన్నుమిన్నయమోపభోగంబునకమరెభర్త్రాజ్ఞచేననణఁచికినుక।
నొకనాఁతితలకట్టునిఁకమిండజంగమాపంచాస్యుపాలయ్యెఁబతిహితముగ।
నొకచానగన్నాకువెకలియామగనినివహించుకొనివేశ్యవసతికిఁజనె।
బొలఁతితలమానికంబొకపూవుబోఁడి। చిచ్చుఁజొచ్చెను బెనిమిటిమెచ్చనేక।
సుతువధించెనుధవుతోడనతిథిబలికి। బోటిబొట్టోర్తువీరలుపుణ్యతములు॥ ౬౯॥

తే-గీ॥ ఎక్కడెక్కడివోకతలేలపలుక। నెల్లెడనుసాగుమానంబుహితమగుటను।
ప్రాణనాయకుఁడనఁగనుభర్తయెతగు। సత్పతివ్రతయగునట్టిజాయకెందు॥ ౭౦॥

సీ॥ ముమ్మూర్తులనుదనముద్దుబిడ్డలఁజేసికొనియెఁగాయొకతల్లికోర్కిదీఱ।
ముప్పదిమూడుకోట్లొప్పఁగానెగడినవేల్పులనొకయమ్మవినఁగనెఁగద।
మహితుసాక్షాద్విష్ణుమునీంద్రుఁగపిలునినొకయంబప్రసవించియొనరదెనుతి।
రామకృష్ణాదులరహిఁగన్నజననులాజనువునభర్త్రైకశరణలెకద।

వలయు నేకొల్వ నన్యదేవతలను సతి । భర్తయే దేవదేవుఁడౌ భార్యకెందు।
సాధులకు నేడుగడ పతి సత్యముగను । బుణ్యసతుల చరిత్రంబు పొసఁగు నిట్లు॥ ౭౧॥

సీ॥ స్వీయధనంబెల్ల విభుని దేయగు నని భావించు నదె పతివ్రతనిజముగ।
ధవు బంధుమిత్రులఁ దన బంధుహితులని తలఁచు నదె సతితథ్యముగను।
స్వశరీరమును నాథవశమని మనమున సతత మెంచు నదె సాధ్విసత్యముగను।
ప్రాణము నొగతుల్ స్వకములు పతివను నెనరుదె గరితయౌనిక్కముగను;
వేయు నేల బహిర్దృష్టి వేఱుగాక । సూక్ష్మదృష్టిని నైక్యంబె చొప్పడుటను।
సర్వవిధముల భర్తను సరణమొప్పఁ । జంద్రచంద్రికవలె నుండు సతి సతియగు॥ ౭౨॥

కం॥ తన పతికిఁ బ్రియము హితముఁ । దనరించు నెదదియె త్రికరణములను బెండ్లా।
మన నాలననిల్లాలనఁ । గను జను సహధర్మిణియనఁ గను సుఖకీర్తుల్॥ ౭౩॥

కం॥ అనియుమ సమయాచితిఁ జే । రను బాతివ్రత్యపంచరత్నములను దె।
ల్పెనుగొనిన వీనిఁ జానలు । మనెద్ధరుము హైదువలు గముఱిగరితలు గాన్॥ ౭౪॥

మ॥ చని యెంబర్వతరాజపుత్రి పతి యాజ్ఞం బొంది సింహాశ్వగాఁ।
గన్నృహార్యుత్తునిఁ గన్యబిల్వనదుగంగార్యంబు సిద్ధింపఁజ।
య్యన నాఁదద్విజయంజయంగొని త్రిశక్త్యైక్యంబ నంబానికన్।
దను లోకుల్శివదూతియే యనమహోత్సాహంబు రెట్టింపఁగన్॥ ౭౫॥

చ॥ చనికని విష్ణుమందిరముఁ జయ్యన నయ్యుమ డిగ్గి సింగముం।
గనుఁగొనె నాయనాయనుచుఁ గ్రౌర్యము మాని నృసింహుఁ డెంతయుం।
గనికర మొప్ప శాంతుఁడయి కాంచె నుభక్తి నమస్కరించినం।
త నెశివ లేవమ్మ యనె నందనిఁ గన్నఁ బ్రశాంతి గల్గఁగా॥ ౭౬॥

ఉ॥ శ్రీసతి సర్వమంగళకుఁ జేసెఁ బ్రణామము లేచి వచ్చియా।
ర్యా సతియట్లె శ్రీసతికి నమ్రము నొందినృసింహుఁ డేమిదా।
నా సరసీరుహాక్షమును నాకగు దీవన నగ్రజుండవి।
ష్ణో సదయుందు తండ్రివవు దొప్ప దె శ్రీకిట నేను మ్రొక్కఁగన్॥ ౭౭॥

ఉ॥ నావుడు సారసింహుఁడు ఘనంబగు ప్రేమమున న్నగాత్మజా।
యేవిధమైన నేమఁటమదీడ్యవు నీవవుదమ్మ నీకు నీ।
దేవున కుంగుమార్షలకు దేవి సుఖంబె కదా తలంతురే।
యేవడినైన నమ్మనఁ గనిమ్ము గనమ్మల పట్టియిట్లనెన్॥ ౭౮॥

శా॥ మీ కారుణ్యము సర్వమంగళ గనన్మించంగఁ గావించె నా।
శ్రీకంఠుం బురవైరి శంకరునిఁ గాఁ జేసెం గజాస్యున్సుభ।
ద్రాకారుం బొనరించె శ్రీముఖునిఁ గా నాగ్నేయు స్కందున్సురా।
నీకిన్యంచితుఁ గా నొనర్చె జగము న్నిర్మించె మీదానిఁ గాన్॥ ౭౯॥

కం॥ సిరిమఱపదరిద్రులునర । హరినిసుమఱవంగనాత్మహానిగలుగువా।
రరయకయుందు రెమీరలు । శరణముమీ రెకదసర్వజగములకెందున్॥ ౮౦॥

సీ॥ అభివందనంబుగ్రయభివాదనముపీరయోమహావిష్ణాప్రణామమయ్య।
జ్వలదాత్మకానమస్కారంబుసర్వతోముఖవందనమునృసింహుఁడజోహారు।
శరణుభీషణనమస్కారణంబుభద్రుండమృత్యుమృత్యూనమస్కృతియిదెకొను।
మహితనామాకృతిమణిమణీడ్యానీకుజోహారుదండంబుజోతనతివి। [లను।
నతియుఁబ్రణతిగేల్మోడ్పుసునతియుమ్రొక్కు। మ్రొక్కితినిమ్రొక్కుచున్నానుమ్రొక్కఁగ
ఓన్నమశ్శ్రీనృసింహాయయన్నమనువె । చాలుఁగదభుక్తిముక్తులఁజాలనిడఁగ॥ ౮౧॥

వెండి॥ ఓమనియాన్పత్వమొప్పఁగఁబరికింపనగపడుసింహాతసో౽హామనఁగ।
నరశబ్దమవునాత్మపరముగావుననుదద్వాచకమవుప్రణవమునెతెలుపు।
మదిఁగననరసింహపదమునకునునృసింహపదంబునకుభేదమగపడదిఁక।
సిద్ధంబెకదవృత్తిసింహాదిపదములుశ్రేష్ఠార్థకములంటచెలఁగుటయిట।
వాసిగనునరసింహుఁడావరపురుషుఁడె - వన్ద్యముగా।
సత్యముగనిల్చుయోగంబుసరణినతఁడె - శ్లాఘ్యముగా।
యత్నమునఁజూడనిజమువ్యక్తమగును - హర్షదమా।
సాంఖ్యమునఁగాదెతెల్లమాసత్యమరయ - సన్నుతమా॥ ౮౨॥

బంగారము.

ఓంకారమేప్రణవాంకమాటనుదొమ్మిదిటనాద్యనజునునిఁదెలిపెదీవు - తేజరిల్లన్।
నరసింహనీవొందినవరూపములయోగమునక్షరక్రమమునసువిష్ణుఁ - గనఁబఱుతు।
మఱియుఁదద్వ్యాప్తిమానకపరికింపనంశక్రమతశివునగపఱుతువు - హర్షముగా।
శివుఁడువిష్ణుఁడుబ్రహ్మసిద్ధంబుగానాత్మయోమహామస్మియంచుండువాకఁడ - వొప్పగదా।
వానుదేవుఁడనఁగవాఁడుదేవుఁడనంగ - బ్రహ్మయనన్।
నుమపదైకభేదమమురునంతనెవస్తు - పుమఱివేఱె।
యత్నముననుజూడనైక్యంబెపొసఁగుఁగా - యైననిటన్।
వ్యావహారికత్వమందుటనేనిన్ను - నభినుతింతు॥ ౮౩॥

పంచచామరము॥ నృసింహనిన్నునెన్ననేగు - నెల్లపాపముల్వడిన్।
నృసింహనిన్నునెన్నఁగల్గు - నెల్లపుణ్యముల్వడిన్।
నృసింహనిన్నునెన్నలక్ష్మి - యేయెసంగఁబొందెదున్।
నృసింహనిన్నునెన్నముక్తి - యేకరస్థయయ్యెడున్॥ ౮౪॥

చక్రబంధము.

శా॥ పర్వాబిమ్బితకన్థిభూనఖచయాప్రత్నస్వరూరీతిశా।
సర్వాల్వేద్యానువిశ్రుతాముఖహరీసత్కృత్యగేయప్రథా।
సర్వైశ్వర్యధురన్ధరామఖభుగీశాతిప్రియాముద్వశా।
శార్వశ్రీపరమాసమానుసదయాశాన్తారథాఇచ్ఛద్ధశా॥ ౮౫॥

రత్నావళి॥ కొమ్మున నీడ్వఁగవలదోడను దఱి - గొండను మోవఁగవలదు ధరన్।
గొమ్మున నెత్తఁగవలవదు వాఁడివి - గోళ్లను జెండఁగవలద సురున్।
గ్రమ్మఁగవల్దు జగత్త్రియమద్దుల - క్షత్రాసుర సూతవధలువ।
ల్దిమ్మెయి వేదవినిందలు మ్లేచ్ఛుల - హానన మ్మేలుము నమ్ముహరీ॥ ౭౬॥

మాలిని॥ అనియుమ వినుతింపన్ - హర్షముం గాంచి శ్రీశుం।డనెనిది నుతిభక్తేష్టార్థ మేదైన నిచ్చున్।
వెనుకడుగిడ కేదే - న్వేఁడుమీ వన్న నెన్నం। జనవున శివ వేఁడెం జంద్రచూడార్థమూర్తిన్॥

శా॥ గంగామౌళినటన్న పెన్నెపమునం గావింపఁడున్ స్నానము।
చ్ఛాంగుండన్భసితంబ దేలయనురుద్రాక్షస్రజంబుల్ధరిం।
పంగన్భారమటంచుఁ దాల్పఁడు మహావ్యాఘ్రాజినంబొల్లఁడే।
ప్పుంగూర్చుండుఁ బరుండు లేచు నడచున్భూతేశుఁడెన్నున్నినున్॥ ౭౭॥

చ॥ పనివడి మంత్రరాజము సుభక్తిని నెల్లప్పుడుం జపించునం।
దొనరెడు నట్టి మాతృకల నొప్పగ ముప్పది రెంటిఁ జొప్పడం।
గనుఁగొను ముఖ్యమాతృకలఁ గాంచును నాల్గిటి నెంచు సప్తసం।
ఖ్యను గనినుం ద్వదీయ శితికంఠుని జేయవె బిల్వనాథుఁగన్॥ ౭౮॥

చ॥ దయఁగను విస్మనామన విదాఁపఁగ నేటికిఁ జల్లనమ్మఁబో।
యియటను ముంత దాఁపఁగను నేమి ప్రయోజనమీశ్వరుండు బి।
ల్వయనెడి మాతృకామణికి వశ్యుఁడెయయ్యెను సంగు బిల్వనా।
దయితుని కొను నాకను జదానికి నేను విధేయ నాదునాన్॥ ౮౦॥

కం॥ బిల్వప్రియుఁడీశుఁడగుట । బిల్వను గోరుటదగు మఱి బిల్వయనీశున్।
నల్వవు గుణసంధియనె । న్నల్వజనకుఁడలరఁగ రమనై పుణ్యమునన్॥ ౮౧॥

కం॥ కానిమ్మనెన రహరిసిరి । దానిమ్మనె నిమ్మనె శివదద్దయు నెమ్మిం।
బూనెం బిల్వాంబ ఫలం । బేనాఁటికొ యనికొనెమది శ్రీశుఁడిపుడనెన్॥ ౮౨॥

కం॥ భగమున బిల్వం బగుటం । భగమాలిని బిల్వమాలఁ బరఁగున దగుటన్।
దగు ననియెను రేవతియో । తగుఁ దగున నెసోమరక్తి దారకుఁ దగుఁ గా॥ ౮౩।

కం॥ మాతృకలందఱు సరియని । రాతత సంతోషమున నుహరిముఖులు సురల్।
ప్రీతి నెననిబాగని రజుఁ । డాతఱి మేలనియె హర్షమత్యంతము గాన్॥ ౮౪॥

కం॥ జయయా నువిజయయానత్తఱి । నయభయము లెసంగ భాజనములిడిరి హరి।
ద్రయఁ గుంకుమమును సుమఫల । చయమును వస్త్రాభరణని చయమును నిండన్॥ ౮౫॥

ఆ-వె॥ మఱియు నెన్నిగలవు మంగళద్రవ్యము । లన్నినిండియుండె నందువాని।
సర్వమంగళాంబ జనకకై కొనుమని । శ్రీనృసింహ దేవు చెంత నునిచి॥ ౮౬॥

తే-గీ॥ మ్రొక్కియుమని ల్చె నరసింహు మ్రోల రాము । నెదుర శబరియ నంగను మదిన రయఁగ।
రాముఁడే నరసింహుఁడు మామహిళయె । శబరియని తోఁపకున్నె నిస్సంశయముగ॥ ౮౭॥

కం॥ అందుండి నృహరియొకపం । డందుకొనియె నిందిర పుపునప్పుడు జయదా।
నెందుండుఁ బెండ్లికూఁతుర । నందండ్రియు మాతృకలు దనరఁ దోడ్తేరన్॥ ౯౮॥

సీ॥ కనఁగోరువారలు గన్నులు మిఱుమిట్లుగొననిది మెఱపుల కుప్పయొయనఁ।
గాంచ నెంచినవారు కాంచనరాశియో యుద్యదాదిత్య సముజ్జ్వలయనఁ।
జూడ వేఁడినవారు సుందర శరదిందు బృందమో సౌందర్యకందమొయనఁ।
దిలకింపఁ దలఁచువారలు రతనాల ప్రోవో పూవువామియో యొప్పెడునన।
జాళువా వెలివల్వయు జానుమీఱ । మానికపు సొమ్ములెనివాళులై నెగడఁగఁ।
గ్రొత్తనును సిగ్గమును గుగాఁగొఱలఁ బెండ్లిఁ । బిల్వ వచ్చెనొ యనఁగను బిల్వ వచ్చె॥

తే-గీ॥ వచ్చి నిలుచుండ నృహరి బిల్వాయెరంగు । మమ్మ యీ సర్వమంగళ యక్క నీకు।
నన్నఁ దిన్నఁగ నరుదెంచి యార్య కెరఁగె । లీల శంకరియును గౌఁగిలించుకొనియె॥౧౦౦॥

ఆ-వె॥ ఆర్య యీ నపర్ణ యవు బిల్వ యొసపర్ణ । యోగమైన నెనిప్పడొప్పఁ జూడఁ।
జిగురు పెట్టినట్టి శ్రీఫలంబనఁ దోఁచు । నంచు బల్కె నుజయ యంచితముగ॥ ౧౦౧॥

ఆ-వె॥ ఆకు రాలుతఱిగనగు నుమ శిశిరధ । రాత్మజాతయెకదయీను బిల్వ।
చిగురు తఱిగఁ గనకచేలుని సుత గదా । యనుచు విజయ వలికె నవునవునన॥ ౧౦౨॥

ఉ॥ అంతట శ్రీనృసింహుఁడు నగాధిప పుత్రికి నెంతయేనియున్।
సంతస మొప్పఁ జేసి బహుసత్కృతులన్ జగదేకమాతవీ।
వింతిని బిల్వఁ బ్రోచుపని యింగను నీదెయనం గౌరి శ్రీ।
కాంతుఁడ మమ్ము నందఱను గాచుట నీపని యంచు నెందగన్॥ ౧౦3॥

శా॥ ఎన్నండా నెకొ పెండ్లియెక్కడ నెకో యీ వానతీ వేయనన్।
వెన్నుండయ్యుమఁ గాంచి యిప్పుడె యిట న్వే సేయనా నావుడున్।
జెన్నాఁ గాదె శుభస్య శీఘ్రమనఁ గాఁ జేయందగుం గార్యమే।
నన్నా తెచ్చెదనిష్టు పెండ్లికొడుకున్ హర్షంబుతో శ్రీపతీ॥ ౧౦౪॥

స్వాగత॥ అంచుఁ బార్వతిర - మాచ్యుతులస్వీ । డ్కొంచు నెక్కహరి - గొబ్బున నాత్మ।
ప్రాంచితాలయము - వాకిట డిగ్గం । గాంచె బిల్వపతి - కన్గొనుమంచున్॥౧౦౫॥

కం॥ శివుఁడంతయు నెఱిఁగియు నో । శివా యటం గార్యసిద్ధి చేకూరెనె నా।
భువన శుభవాని యంతయు । సవిస్తరముగాఁగఁ జెప్పెఁ జనవున నంతన్॥ ౧౦౬॥

కం॥ శివదూతివై శివవుటన్ । శివదూతియనంగఁ బేరు నెలఁగెదు నీకో।
శివరాయో శివరానన్ । శివు శివుఁ జేసి శివని శివ శివుఁడెదఁ జేర్చెన్॥ ౧౦౭॥

కం॥ శివదూతీయని శివుఁడన । శివుఁడు శివుఁడు దూతి దూతి శివదూతిన నేన్।
శివతత్త్వ పురుష సదాదృతి । శివుఁడు ప్రకృతికం బె వికృతి నెలఁగులలియనేన్॥ ౧౦౮॥

కం॥ ప్రకృతిన్నన్నని బిల్వన్ । వికృతియని గ్రహించితి వాకొ బిల్వేశయనన్।
ప్రకృతియన సంస్కృతంబని । వికృతియనఁగ నాంధ్రమయని వినవెయుమయనేన్॥

ఆ-వె॥ ఇట్టులుల్లసిల్లనీశ్వరీశ్వరులట । కల్లనల్లనజయయరుగుదెంచెఁ।
గాంచివిజయయేగుదెంచిశివయెబిల్వ । శివుఁడెబిల్వనాథుఁడవుసుకోయనె॥ ౧౧౦॥

అశ్వగతి॥ అప్పుడె తెప్పున గౌరిప్ర - యాణము నేయుదమా।
యిప్పుడనంగమహేశ్వరుఁ - డేటికిజాగనియెన్।
జెప్పఁగనందఱుఁగ్రందుగఁ - జేరిరి పెండ్లికనన్।
మెప్పుగవాహినులంబుధి - మేలుగనందుక్రియన్॥ ౧౧౧॥

బిల్వేశ్వర కల్యాణము. తృతీయాంశము.

కం॥ మంగళమంకగతిన్లిపి । సంగతిఁగల్యాణముగనుసమకోనుఁబ్రణవం।
బంగుగననితెలువునన్ । మంగళగణపతిప్రయాణమహితుఁడు వెడలెన్॥ ౧౧౨॥

శా॥ నాదబ్రహ్మనిదానసుస్వరమునన్మాన్యంబునాకేకినా।
హ్లాదంబొప్పఁగనెక్కినిక్కఁగను కాలబ్రహ్మవిజ్ఞానస।
మ్మోదాంచచ్చరణాయుధంబుధ్వజమైపొల్పొందమాసర్తుసా।
మ్యోదంచత్కరవక్త్రుఁడై గుహుఁడు సూర్యుండాననన్వెల్వడెన్॥ ౧౧౩॥

సీ॥ ఆద్యమోంకృతియొండెయందునాదముబిందువుందునాఁదలఁగొమ్ములుండ రెండు।
ప్రణవమాత్రలావేదభాగంబులోనాల్గుపదములుగొరిజెలుప్రకృతిఁదెలుపఁ।
బంచాంగమేప్రణవంబౌటమటియొక కాలాకోయనఁదోఁకగ్రాలుచుండ।
సానువృత్తిస్వరమానితంబగుఅంకెదేవానుగతియయాజీవునికన।
దేవుఁడాద్యుఁడాద్వితీయుండుజీవుండు । పశువుజీవుఁడౌనుబశుపతియవు।
దేవుఁడతఁడెశివుఁడుతెలియుఁడీయనిమెడ।గంటతోడఁజాటుఘనవృషభము॥ ౧౧౪॥

కం॥ ఆనందినెక్కిశివుఁడుమ । హానందముతోడవెడలెనైవరుఁడువధూ।
మాణిక్యంబుంబిల్వ । స్థానుగఁబెండ్లాడన్నృహరిమందిరమునకున్॥ ౧౧౫॥

వెండి.

కట్టినపులితోలుపట్టుపుట్టంబుగానేనుఁగుతోలటైకానిపింప - జానగుఁగా।
రతనాలపడగలరంగారుచిల్వలుమానికమ్ములసొమ్ములైనెగడఁగ - మానగుఁగా।
మిన్నేటవాటమాపెన్నెఱిజడముడిమగరాలబొమిడికముగనెసంగ - సొగసగుఁగా।
గ్రొన్నెలయందుపైఁజెన్నగుకలికితురాయిగావెలుఁగుచుఁగ్రాలఁజాల - రాజిలుఁగా।
బూదిపూఁతలుగంధపుఁబూఁతలుగను । బుఱియపేరులువెలిదమ్మిపూసరులుగఁ।
జేతిపుఱెచెండుసెసలికన్ చెందిరముగఁ । బెండ్లికొడుకయ్యెనప్పుడాభేసికంటి॥ ౧౧౬॥

బంగారము.

తనయపర్ణాఖ్యనేతన్విసమస్తస్వరాదిమాతృరమాతననుచుఁదెలుపు - నభినుతింతు।
తనదుకాశీనామముననెయేకాంతహల్మార్తిదాననితెల్పుముదమునఁదగఁ - బొరిభజింతు।
తనయుమాభిఖ్యనేతరుణిప్రణవరూపతానయాటనుజాటుమానితముగఁ - బూనియెంతు।
తనుమధ్యమాహ్వాయమునఁద్రిశక్త్యాత్మికతానంచుఁబ్రకటించుఁదల్లియెవతె - తగగ్రహింతు।

సర్వమంగళములభక్తసమితికినిడఁ - జాలుదునాన్।
సర్వమంగళజగదేకజననిగౌరి - శంకరియా।
హంసగజగతి గెల్చుటననహరిపయి - నహాహాయన।
నెక్కి వెల్వడెఁబార్వతిదక్క నృహరి - మ్రొక్కెదను॥ ౧౧౭॥

కం॥ శివసేవాఫలమిదుమని । శివసేవకులెల్ల నెవని సేవింతురొయా।
శివభక్తాగ్రణిసవినయుఁ । డవుగృహపతిభంగి వెనుకనడఁకువనడచెన్॥ ౧౧౮॥

కం॥ ప్రాసాదానుగమాశ్రుతి । రాశియనుచుఁదెలుపననధరాదేవులుచం।
డీశానుగులై చాఁగిరి । శ్రీశుఁడువిష్ణుండొ శివుఁడొ యెఱుఁగనగునన్॥ ౧౧౯॥

ఆ-వె॥ ఆదినగజకొడుకునటుపిమ్మటన్మహా । సేనుఁడా వెనుకనుశివుఁడునుదరు।
వాతవాముశివయుఁబదపడియమిచండుఁ । డెంచనుండుఁడరయుఁడంచునాడె॥ ౧౨౦॥

ఆ-వె॥ గణములనుసరించెగణపతినెట్లట్లె । దేవసేనపతినిదేవసేన।
లూప్వఁగాదెకరులుయోధపతులవెంట । న్నంటుచుంటయనుచునాడెనాడె॥ ౧౨౧॥

ఆ-వె॥ అరుగుచుందురెందునాయూయిదేవతా । భక్తులందునందభవునివాము।
దేవుఁజేసినమరుదేవేరులనిమమ్ము । రసికులరనెదరనిపొసఁగఁబాడె॥ ౧౨౨॥

తే-గీ॥ రంభయూర్వశిహేమయురంజిలంగఁ । బాడఁగానాడఁగావారిప్రౌఢిఁగాంచి।
బిల్వపెండ్లికిఁజనునిట్టివేళకుఁదగు । ననెఁదిలోత్తమభృంగియాననుచునాడె॥ ౧౨౩॥

ఆ-వె॥ వృషభవాహనుండువిహగవాహనుఁడును । గూడిరచటసురలుఁగోట్లకొలఁది।
నొకటివెండికొండయొక్కటిబంగారు । కొండగూడెఁబ్రజలుగూడరెయట॥ ౧౨౪॥

శా॥ గంగాహూళిన్నృసింహుపాదములకుంగావించెజోహారుసా।
ష్టాంగంబై చెలువొందయోగవిభుఁడై యష్టాంగుఁడైయుంటనా।
గంగాదేవినిఁగన్యబిల్వఁదనకుంగాంక్షింపుమంచంచునాఁ।
గంగల్యాణమునీకుఁగావుతమనెంగల్యాణచేలుండనన్॥ ౧౨౫॥

ఉ॥ మాతృకలందఅందముగమాన్యనుగన్యనుబిల్వఁజెల్వసం।
భూతినిసర్వభూషణవిభూషితఁజేసివెసంబొసంగసం।
ప్రీతినిఁగొల్పినిల్పిరటశ్రీసహితుండయిశ్రీనృసింహుఁడ।
క్ష్మాఁతునిజాత్మనానొసఁగగొబ్బుననుబ్బునఁజంద్రమౌళికిన్॥ ౧౨౬॥

కం॥ కట్టెన్మంగళసూత్రముఁ । బట్టొనరన్మ్యాడుముళ్లుపడబిల్వకునీ।
కిట్టులగుమెతగుననిశివుఁ । డట్టెసకలవాద్యఘోషమడరెనొకటిగాన్। ౧౨౭॥

మ॥ తలఁబ్రాల్వోసెనుబిల్వశంకరుపయిందారాస్తకోటీరనీ।
కలరుంగాయనునట్లుబిల్వపయినీకౌవృష్టిగాయిష్టమం।
చెలమిన్భావమునొందెనోయనభవుండిట్లొటయేమబ్బురం।
బలరుల్సేసలువానగాఁగురిసిరయ్యాదిత్యులున్వారిపైన్॥ ౧౨౮॥

కం॥ బిల్వనటు పెండ్లియాడుట । బిల్వేశుండీశుఁడయ్యె బిల్వయె శ్రీనా।
నల్వవుటం బిల్వేశుఁడు । చెల్వుగ శ్రీశుండనంగ శోభిలెఁ బేర్వాడ నెన్॥ ౧౨౯॥

ఉత్సాహము॥ గడియలో నెయిప్పసిద్ధి - గలుగుటనిటన తులకీ।
పుడమి దాలు పెండ్లఁ బొగడుఁ - బొందెడు ఘటికాద్రినా।
విడకయుండెయుండు భక్త - వితతిఁ బ్రోవ శ్రీహరీ।
యడుగకున్న నిచ్చువాఁడ - వడుగ వరము లీయవే॥ ౧౩౦॥

మంజుభాషిణి॥ అని గౌరి పల్క-హరి-యట్లయౌనని । న్వ్విని లక్ష్మి యోగిరిజ-నీవరంబు మే।
లనెఁ బుట్టినింట సతి-కాశయుండదే । యనె బిల్వశంకరుఁడు-సౌననెంజనన్॥

కం॥ తనువు ఘటికాచలంబం । దొనరెడు జీవుండు దేవుఁడొక్కఁడగుటయే।
ఘనయోగంబదె యోంకృతి । గనఁబడు చున్నృసింహుఁడుండు ఘనయోగిగనై॥

కం॥ ఘనబిల్వేశ్వర కల్యా । ణనుతాఖ్యము మంగళవదనంబను చునెగిం।
గని భాగత్రయపద్యము । లనుఁదమ్ము మధ్యారవమిది యని బుధుఁడుదగన్॥ ౧౩౩॥

మంగళమణి వృత్తము॥ భృంగకచకు బిల్వకుసుమ - హేశ్వర సతికిన్।
భృంగసరుచికంపునికల - బిల్వకపతికిన్।
మంగళమని మంగళమని - మంగళమనరే।
మంగళమగు నెల్లరకును - మాన్యతఁగనరే॥ ౧౩౪॥

మహామంగళమణివృత్తము॥ అవుఁగల్యాణంబో మని - యంతన మోయనఁగన్।
శివమంత్రం బాపిమ్మటఁ - జెల్లు శివాయయనన్
జవిఁ గొల్పున్భాగాస్థిర - సజ్జితనస్లైకనన్।
దవుఁ గల్యాణాభిఖ్యము - పంబిడు పర్వమిదా॥ ౧౩౫॥

ఇది, కల్యాణ రసజ్ఞ పర్వము.

మహిమ నిధిజ్ఞ పర్వము.

కం॥ అలరత్న శర్మ గౌతము । నెలమిం గని బిల్వవని మహిమ మెట్టిదటం।
చొలసీయడుగన తఁడిట్లనెఁ । గలదొకయితిహాస మద్ధిఘన మెటులన్నన్॥ ౧॥

స్కాందాగస్త్య సంవాదము.

సీ॥ అజకలశంబున నవతరించె నెవండు బ్రహ్మశిరోంచిత ప్రాభవుఁడవు।
వాతాపిని మెసంగె వార్ధిఁ ద్రావె నెవండు దైత్యారి రామచంద్ర స్తుతుఁడవుఁ।
గోరిదైదర్భినిఁ గూడితా నెవ్వండు భూభృత్సతేశ్వర భూషితుఁడగు।
స్వాజ్ఞాదమిత మహాహార్యుఁడై యెవ్వండు వజ్రిముఖ్యాదిత్య వందితుఁడగు।
నెవఁడు హుంకృతిచే నహంకృతియుతు హరి । పదుని హరిపదుఁ జేసె నెదుష్పృథుని నహుషు।
వాఁడగస్త్యుండు వచ్చె వైవస్వతుని న । దంపనాఁగ స్వశక్తితో దంగడంగి॥ ౨॥

శా॥ కాంచెందన్ముని సింహుఁ డెట్టయెదుటం గల్యాణశైలోన్నతి।
న్గాంచన్నేరక స్పర్ధవర్ధిలిన వింధ్యంబిద్ది వేఁడాండొకో।
యంచాలెంచఁగఁ గంజశైలము నుభూజాకారకింజల్కముం।
బ్రాంచత్తీర్థమరందము న్విబుధభృంగాఢ్యంబు రాయంచనాన్॥ ౩॥

ఉ॥ కాంచితదద్రినైత్తమునఁ గ్రాలెడు మేలగు చిత్ప్రకాశనా।
మాంచితతీర్థరాజమున నబ్జసరోవరమందుఁ గ్రుంకి శ్రీ।
మించఁగ దాని చెంగట నెమింటిని గెంపెడు వహ్నిశృంగముం।
దెంచన శక్యమై వెలయు నీడితలింగము లన్భజించుచున్॥ ౪॥

చ॥ కనెఁ దనభంగి దక్షిణముఖంబుగ మున్నగ వచ్చి గంగర।
మ్మనితనుఁ బిల్చినాఁ డనరు నట్టిత్వమేహానదీమతల్లినీ।
వనుమతిక్షీరవాహినిని బన్నగఁ దద్యుగయోగమొప్పటం।
జనునిదివారణాసిగనె సంగుఁ బ్రయోగమటంచు శ్రీవనిన్॥ ౫॥

చ॥ గొనకొని కాంచి బిల్వవని గొబ్బన నుబ్బనఁ జేరియేకవ।
ల్లినిఁ గొలిచెం ద్వమేహనదిలీలమునిం గను గౌరితీర్థముం।
దనుభజియించె యోగనిరతున్ హరిఁ దుష్టిగణేశు బిల్వనా।
థునిఁ దనుమధ్యఁ గానకట ధూర్జటినందను స్కందుఁ బొందుగన్॥ ౬॥

మ॥ చని కాంచెం ఘటసంభవుం డెదుట శశ్వద్బిల్వకాటవ్యట।
త్తనుమధ్యారథ బిల్వనాథ విలసద్దర్పోగ్రపంచాస్యభీ।
తనమన్నిశ్చలదిగ్గజావళియనన్ దైవారుచున్నట్టియో।
క్కన గాఢిష్ణన షణ్ముఖాదృతము శ్రీశుష్మ జంబువల్ల్యాఖ్యమున్॥

ఉ॥ కాంచియతండు హర్షమును గాంచుచు స్వాంగనతో మునింగి భా।
వించి కుమారతీర్థముల విశ్రుతభక్తినిఁ గ్రిందమీఁదఁ ద।
త్ప్రాంచితతీర్థయుగ్మమున నారసి యుత్పలముల్మహోత్పలా।
ర్గాంచు గుహావిలీను గుహుఁ గోరికలీరికలెత్తన త్తటిన్॥ ౭॥

మాలిని॥ కనుఁగొని వృవుదండ - ల్గానక్కగా నుంచి ప్రమొక్కెన్।
మునికలశజుఁ డాస్థ - న్మోద్భుకేలాప్తమాళి।
ద్దనరఁగ వినుతించె - న్బద్మినీపార్శ్వశోభున్।
ఘనుద్విదళజపాభున్ - జ్ఞానసారుం గుమారున్॥ ౮॥

బిల్వారణ్య క్షేత్ర ప్రశంస.

తే-గీ॥ గుహుఁడు నీకేమి కావలెఁ గోరుమనుడుఁ । గుంభసంభవుఁ డడిగెను గొమరుసామి।
మహితబిల్వాటవీక్షేత్రమహిమ మనుచు । దేవసేనావిభుం డిట్లు తెలియఁబలికె॥ ౧౦॥

శా॥ ఓ నేయెన్నఁగ నాకు శక్యమది బిల్వారణ్యమాహాత్మ్యమీ।
శానుండొక్కతఱిన్మదంబకుఁ గడున్సంతుష్టుఁడై చెప్పఁగా।

నేనెక్కింతయువింటినర్థునికెవిన్కిం జేయనానర్థికిన్।
దానంబుంబొనరించినట్లటులఁగాదాభోగికింబాలెయా॥ ౧౧॥

మ॥ అలచింతామణియొక్కమానికమెమేర్వద్రీంద్రముంగొండయే।
యలమందారమునెక్కమ్రానెకననాహావైనతేయుండునుం।
బులుఁగేయావాకొకామధేనువునురాముండొక్కఁడేఁడేశివుం।
డలబిల్వేశుఁడునెక్కవేల్పెయిదిబిల్వారణ్యమున్ క్షేత్రమే॥ ౧౨॥

శా॥ క్షేత్రంబుల్పరసోఽహమంచుమఱియోంకృత్యాఖ్యహ్రీంకారమున్।
సూత్రించున్విబుధాళికిద్దియనసంసూచించుఁబ్రాసాదమున్।
ధాత్రిందారకమున్ద్రిపత్రములక్షేత్రస్వామిశ్రీవృక్షమా।
క్షేత్రాణాంపతయేనమోయనుటిటన్సిద్ధించుశ్రీక్షేత్రమా॥ ౧౩॥

సీ॥ పురుహూతదిశఁగంజధరమకారంబుగంబరఁగుబ్రహ్మపదమైప్రథితముగను।
బుణ్యజనాశనెప్పనుమగౌరీసరస్సానుకారముగనారాయణుఁడుగఁ।
బావనదిక్కునభానిల్లుశరభవగుహమకారముశివగోప్యముగద।
యేతత్త్రిధామసమేతమాబిల్వవనంబోంకృతియవుబ్రహ్మంబుగాదె।
యలరుఁగదబిల్వనాథాలయంబువల్లి । మలయుఁగంజాద్రితన్ముఖ్యమాతృకలను।
బిల్వకముబిల్వమననిద్ధివిశ్వనుతము । క్షేత్రరత్నంబుసర్వార్థసిద్ధిదంబు॥ ౧౪॥

సీ॥ నదిమధ్యముగనీవనమయంచుఁదెలిపెడుఁజాఁగిమొక్కటఁజూపుచందమొందఁ।
బ్రవహించుటనుశరభవగుహగిరిశివమూలబిల్వేశ్వరముఖ్యమవుశి।
వబలభేదంబౌటవైష్ణవస్థలమవ్యక్తమాబిల్వేశపదమువాగఁ।
గంజాద్రియయవునీక్రమమొప్పచుంటచేనానోంనమశ్శివాయయనుటయిట।
నింతెకాకశివోఽహమంచెదస్ఫురించు । బిల్వవృక్షంబులనుగన్నబిల్వపతికి।
బ్రహ్మవిష్ణ్వాదిదివిజులుభక్తులైరి । యేరికిశ్రీవనముగాఁడభీష్టమరయ॥ ౧౫॥

శా॥ ఈక్షోణిన్మనుబిల్వమైగిరిజశ్రీయేయాటనీశుండుశ్రీ।
వృక్షంబైనిరికేలలింగముగనైశ్రీశుండుగాఁగానమో।
వృక్షేభ్యోయనెనాదివేదమిటనేవీక్షింపనాలక్ష్యమా।
వృక్షాణాంపతయేనమోయనుటయున్ బిల్వేశలక్ష్యంబెయా॥ ౧౬॥

కంజాద్రి ప్రశంస.

సీ॥ విష్ణుపదాభిఖ్యవెలసినస్పర్థనాఁగడలికడళ్లనాకసముఁదాఁకఁ।
దనశబ్దగుణకతాఘనతనుదెలుపునాఁజదలుసముద్రఘోషమునుమ్రింగ।
సర్వభూతంబులుసలిలమయములెనాభువనముల్ గ్రసియింపభువనములను।
మిట్టపల్లంబనిమిన్నుమన్ననియెన్నరాకగాఢాంధకారమ్ముగ్రమ్మ।
నట్టిప్రళయావసరముననద్భుతముగ । నుద్భవించెనుజ్యోతిర్మయోజ్జ్వలంబు।
కోటిసూర్యప్రకాశమొక్కొటియెలింగ । మమ్మహాబ్ధినెసంగెఁగంజాద్రియనఁగ॥

సీ॥ తద్దక్షిణాంగజాతతచేతబ్రహ్మకంజప్రభవుండనసన్నుతిఁగనెఁ।
దద్వామపార్శ్వభూతతచేతవిష్ణుకంజాక్షుఁడనఁగఁబ్రఖ్యాతిఁగాంచె।
మధ్యమత్వముచేతమహితమాలింగంబుతనుమధ్యమేశాఖ్యఁదానుబొందె।
బ్రహ్మవిష్ణువులనుపత్రముల్గెలఁకుల వెలయఁబిల్వేశ్వరాభిఖ్యఁబడనెఁ।
గంజలింగమదేయగుఁగంజధరము । కంజలోచనకంజజుల్గారెసాక్షు।
లెడమకుడిప్రక్కలంగ్రాలున్నహరికంజ।భవులుఘటికాద్రికాంచికాభవను లెవ్వుడు॥

సీ॥ కంజంబనశిరంబుకంజుండనంబ్రహ్మగావునసత్యమౌఁగంజనగము।
కంజముమూర్ధన్యఘననాదమౌదానిఁగాన్పించునదిగానఁగంజనగము।
కంజనాసరసిజకమలశ్రీదానినిగలిగించునదియౌటఁగంజనగము।
కంజమ్మమృతజమ్ముగడబిల్వమాశ్రీలుగలుగుటశ్రీగిరిగంజనగము।
దేనివలననుసుఖమబ్బుదానిఁగంజ । మనఁజనునుబూనిశంభుపదానువృత్తి।
సందియంబేలయదెకాదెశంభుమూర్తి । గానభూధరవరమగుఁగంజనగము॥ ౧౯॥

సీ॥ కంజుండయినబ్రహ్మగనుటశారదనటఁగంజాద్రియనఁగనుఖ్యాతిఁగాంచుఁ।
గంజాక్షుఁడగుహరిగనుటనందిందిరఁగంజాచలమనంగఘనతఁగాంచుఁ।
గంజధరుఁడుశూలిగనుటశ్రీతనుమధ్యఁగంజశైలమనంగఁగనెడునాఖ్యఁ।
గంజంబుబ్రహ్మంబుగనునహంకృతియౌటఁగంజభూభృత్తనఁగనునభిఖ్య।
నగ్నిసోముఁడుగంజాహ్వయమునుగనుట । విశ్వముతదాత్మకంబయి వెలయుటనది।
కంజమగుటవిశ్వాఖ్యలఁగాంచునౌర । కంజపనకంధరంబదికంజధరము॥ ౨౦॥

సీ॥ కలశసింధువునందుఁగలిగినయమృతంబుహరిమోహినిగనయియడరియిడఁగఁ।
ద్రావితవ్వలమునదైత్యులఁబోరిగొనిజయలక్ష్మిఁబొందిస్వశక్తివిజయ।
మందితిమనుచునుబృందారకులునిక్కబ్రహ్మంబుయక్షరూపంబునొంది।
తృణమాత్రముననగ్నిఁబ్రుషదశ్వునోడించియింద్రునికగపడకేగెనంత।
బుద్ధియైయుమతనుమధ్యబోధనేయ । నాపురందరుఁడాదిగనమరులెల్ల।
నల్లకంజాద్రిలింగాశినాశ్రయించి । రౌరకేనోపనిషదర్థమలవడునట॥ ౨౧॥

సీ॥ పర్వతనారదుల్వరమేష్టికొడుకు సనత్కుమారుండందుముత్కరముగఁ।
దపముసల్పెదరందుఁదాపసుల్గుహలందువేనవేలుందురువిదితుఁడైన।
దుర్వాసుఁడందునద్భుతముగఁదనయోగశక్తిచేనుకప్రోలుసంఘటించెఁ।
గోటిముల్బొరుజులైపాటిల్లెడునుజిత్ర్వకాశకాసారంబుగ్రాలునడుమ।
దుర్గమదికంజదైత్యుఁడనర్గళముగఁ । గొనియెనందిశివాజ్ఞనద్దనుజుఁదునిమె।
ముక్తికల్యాణమటనయ్యెముదమొసంగు । స్వనతులకభీష్టములఁగంజశైలమౌశి॥ ౨౨॥

సీ॥ స్వాభిఖ్యసంకలనాప్తినష్టమవిషమాంకయుక్తింగ్రమంబమరఁదెలుపు।
యాజుషంబైనమహావాక్యమునునహంబ్రహ్మాస్మియనికంజపర్వతంబు।
మరితస్యయజుశ్శేవశిరయనునర్థంబుఁబ్రకటింపనేశిరోఽర్థకముఁగంజ।
పదమౌనెననిబుధుల్భావింపబిల్వకంబునకుశిరస్స్థానముగనెసంగి।

పేరఁబడు నేనిమిదిమహావిద్యలనత । తతికిఁదోఁపఁగఁజేయుచుఁదనరుచుండు।
నారకంజాద్రిగురునిఁగానాత్మఁదలఁప । వలదెతత్త్వైకజిజ్ఞాసువులకెపుడును॥ ౨౩॥

సీ॥ జపముఁగంజగిరి నేచలుపందగున భేదసిద్ధి చొప్పడుటద్వైసిద్ధముగుటఁ।
దపముఁగంజశిఖరిఁదనరింపఁదగుఁబతితద్రూపమునభక్తతతిఁదనుపుట।
ధ్యానంబుఁగంజభూధ్రమునందె కావింపఁదగుయుక్తి చేముఖ్యధర్మమవుట।
శివపూజఁగంజాద్రిఁజేయందగు శివోఽహమను తారకముయోగమున నొనరుటఁ।
గాంక్షఁజేసిన జయలక్ష్మిఁగంజశైల । మాశ్రయింపవలయుఁగంజమనఁగజయము।
గానగును బిల్వనాథుండెకంజనాథుఁ । డాత్మఁబరమహంసోదయమాచరించు॥ ౨౪॥

సీ॥ పశ్చిమాభిముఖమైపరఁగు స్వయంవ్యక్తలింగముసద్యోభవాంగముగద।
కంజాద్రిగాన సంఖ్యావంతులం జేయునతులను హితముగనతులమహిమ।
వలఁగొన్నసంభోజభవుఁడు సృష్టీశుఁడారోహింపద్విజధవారోహణుండు।
శ్రీనాథుఁడాపయిఁజిత్ప్రకాశంబున స్నానంబు నేసియాసవిధమున స్వ।
యంభులింగౌఘమునకుమహార్హపూజ । నేసినన్సర్వమంగళోల్లాసుఁడైన।
బిల్వనాథుండెయానరుండిల్వలారి । యట్టికంజాద్రికెనయెయేయద్రియైన॥ ౨౫॥

బిల్వవన ప్రశంస.

సీ॥ కంజంబగుటఁజేని కాంచెలింగముకంజమనియమృతోద్భవంబనియుఁ బేళ్ల।
నక్కంజమేయద్రియగుటఁగంజాద్రియనమృతోద్భవాద్రిలింగాద్రియనగు।
వెలసియుండుటనందుబిల్వవృక్షములుగంజంబులనమృతోద్భవంబులయ్యె।
బిల్వమయంబయి పెంపెనయుటఁగంజగిరిబిల్వగిరియనఁబరఁగెనవ్వ।
నంబుబిల్వవనంబయ్యెనదియుబిల్వ । పత్రికాఖ్యనెసంగెనుబార్వతియుమ।
విశ్వనాథుఁడుశివుఁడయ్యెబిల్వనాథుఁ । డల్లక్షేత్రముబిల్వకంబనఁగనెగడె॥ ౨౬॥

సీ॥ క్రమతస్థూలంబు సూక్ష్మంబు కారణమనఁదనువుము త్రైఱఁగులఁదనరుచుండుఁ।
గాన మే నేబిల్వమాను సోమాదిత్యవహ్నిత్రయంబు బిల్వంబెయవును।
జీవాత్మపరమాత్మసిద్ధాంతరాత్మయు నానాత్మబిల్వంబుగా నెసంగు।
వాచ్యవాచకయోగభావంబుబిల్వంబుకరణత్రయముబిల్వమరయఁబ్రణవ।
ముగునుబిల్వంబుమాత్రాత్రమైక్యకలన । సర్వమునుబిల్వమఁగాన సర్వభావ।
ములనుబిల్వంబులనుగొనిపూజనేయ । వలయుబిల్వేశ్వరుండగుబ్రహ్మమునకు॥ ౨౭॥

సీ॥ శివులెయాదిగదయీభువనంబులకునెల్లఁదల్లిదండ్రులువారెతనరనిచట।
మారేడుచెట్లుగామహిస్వయంవ్యక్తులైప్రభవించిరదియెకారణముగాఁగ।
బిల్వవృక్షంబాదివెలనెనిందగుటనేబిల్వకక్షేత్రంబువిశ్రుతమిది।
పదపడియెల్లెడఁబొదలెలక్ష్మివృక్షములుదద్దళములనాదలధరింతు।
రెల్లవేల్పులుగావున నెలమిఁదెలియ । బిల్వనాథాంశములెయెల్లవేల్పులుగద।
బిల్వకాటవియంశముల్విశ్వమునను । గావెక్షేత్రంబులెల్లనుఘనమిదెయగు॥ ౨౮॥

సీ॥ సత్యలోకముసరస్వతిమందిరమబ్జాలయంబదికంజాలయంబిదియగు।
వైకుంఠమిందిరాలోకమదౌవిష్ణుపదమిదిశ్రీఫలావాసమగును।
కైలాసమద్రిజాగారమునందికేశారక్షితమదితదవితమిదవు।
వాసవాదిదిగీశవాసముల్ శ్రీకముల్ శ్రీపదమిదెయవుశ్రీపతిహిత।
మఖిలదేవతలతిభక్తినమితతపముఁ । జేసిరిటఁ జేయుచున్నారుచేయఁగలరు।
బిల్వవృక్షాకృతులఁగానబిల్వవనము । బిల్వకంబిదియుత్తమమిల్వలారి॥ ౨౯॥

సీ॥ బిల్వంబుద్రిదళమైవెలయుటఁదెలుపునైతినిద్రిసంధ్యంబునుద్దేతద్రయియు।
ననిత్రిపాద్గాయత్రివ్యాహృతిత్రయముమాత్రాత్రయోంకృతినయితనరుదాన।
ననిమహావాక్యత్రయంబుద్రిపదయుక్తమగుటఁదద్గురుతచేనర్థమనని।
యిన్నాఱుప్రజ్ఞానమన్ననాఁదత్సంఖ్యద్రిపదయోగంబునదివ్యమంత్ర।
వరమదోంనమశ్శివాయయనంబ్రహ్మ । మగునటంచుబిల్వకాటవియిటు।
నాద్యమైనబుజ్మహావాక్యమునకర్థ । మొనరదెలుపుఁద్రిదళవినుతమగుచు॥ ౩౦॥

సీ॥ వఱలుబిల్వేశ్వరప్రాకారవాయవ్యదిశనుమహాబలధృతిదలిర్ప।
బిల్వాద్రియనునొకపెనుగుట్టకనుపట్టుబిల్వాటవీమూలవిలసితమదె।
బిల్వవృక్షములందువెలనెనిన్నూఱాదినూటయేఁబదియాఱునూటనల్వ।
దైదునూటిర్వదియాఱైనబదయుకండంతటనలువదియైదుపదియుఁ।
తొమ్మిదాఱైదుమూఁడయితోఁచుఁదుదకు । నొకటియైయంతఁబెరిగెడునొగినయిదుగ।
నేఁబదిగనూటనల్వదైదౌఁబదపడి । యొనబదొక్కటినల్వదియేకశివముగ॥ ౩౧॥

సీ॥ వ్యంజనస్వరయోగవర్ణత్రయాత్మకమవుటచేసర్వమంత్రవితతిజపి।
యించినఫలముసిద్ధించునుబిందుసమాసమాంకత్రయప్రాంచితమయి।
యెసఁగుటనుచితసంఖ్యేడితసర్వకార్యాచరణనుగల్గునఖిలసత్ఫ।
లంబులజ్బేడునగ్గలంబుగబిల్వాద్రిబిల్వవనంబునబిల్వహోమ।
బిల్వనాథునిపజ్జనుబేర్మిఁజేయ । సత్క్రియలుముమ్మడిగనగుశతగుణముగ।
సిద్ధులెల్లనుసిద్ధించుసిద్ధమిదియ । శ్రీవనంబవునన్యంబుశ్రీవనంబె॥ ౩౨॥

నీవానదీ ప్రశంస.

సీ॥ చంద్రగిరింబుట్టిజానొందుటనొకంజభూభృత్సమాదృతిఁబొందదయ్యె।
శ్రీవనంబునఁబాఱుశ్రీపర్ణనాఁగానశంకరనారాయణాంకమొందె।
శ్రీఫలోదయయగుటశ్రీవాహినియయనిపేరందెమఱితిరువెళ్లమనఁగ।
బిల్వనాథేశ్వరప్రియగావుననెబిల్వపత్రికాఖ్యనుగాంచెఁబార్వతియన।
ధాత్రిశ్రీవనిమంగళసూత్రమనఁగఁ । గ్రాలుఁబాలేటిఁబ్రాబోటిఁగానొనర్చుఁ।
దనదుయోగంబునంజేసితత్త్వమైక్య । మెఱుకపఱుచునయారెయీవేఱగస్త్య॥ ౩౩॥

సీ॥ ఆదిఁద్వమేహినానాబిల్వపతిచేతనాహూతయనితదర్థాప్తియొదవ।
నఱవలునీవాయటంచుఁబేర్కొనెదరీనీవాఖ్యమాతృభాషావిదితము।
పరఁగువాగ్వాదినీపదబాదిమాంతిమవ్యత్యస్తవర్ణాహ్వయయవునీవ।
మంత్రస్థతత్సమమాతృకలట్లుగానివయవువాగ్వాదినీస్వరూప।

కావున నవాధ్వము నువర్ణకలనఁ దెలుపు । వాక్షరము సంఖ్య నీవ శివాహ్వయంబు।
శివపదంబె శివోఽహమంచపుఁ ద్వమేహి । యన శివోహమని యెకాఁదె యరయఁగఁదగు॥

సీ॥ తటినిత్వమేహిపదంబునఁ దెల్పెఁ దత్త్వమసి యనంగను దనరు సూక్తి।
వెరవారఁగా సామవేదమహావాక్యమును దత్తు గాయత్రి యనఁగఁ దాను।
పాశవిమోచనప్రాప్తికై యా సరస్వతి గాదె యా సరస్వతిగ నయ్యెఁ।
బశుపాశమోచని పరఁగెదు నియ్యది పశుపతులను జేయఁ బశువులనిల।
బ్రదికియుండంగ నే స్నానవరఫలమునఁ । చనదు పేళ్ల శివోఽహమన్తారకంబు।
బోధ నేయు నీ నీవను బొగడఁదరమె । శ్రీశులను జేయఁ గోరిన నెల్లవారి॥ ౩౫॥

సీ॥ గంగభంగి నిశ్రితులింగంబుఁ జేయదు గాని శివోఽహమజ్ఞానిఁ జేయు।
విష్ణుపది పగిది స్వీయుఁ జక్రినిఁ జేయదైన శ్రీపతిఁ గాఁగ నలరఁ జేయు।
బ్రహ్మకమండలుభవ గాదు గాని తా వాణియై నిజభక్తు బ్రహ్మఁ జేయు।
మాయానుయోగంబు మరుగదు గాని జీవన్ముక్తుఁ గాఁగను స్వనతుఁ జేయు।
నెగడఁగ ద్వమేహి శ్రీవాహిని యిది సేవ । యగును శంకరనారాయణైక్యయోగ
దేశికనవాఖ్య దీనికిదీ పెమూట । నెక్కు పాలవు నాగంగ నిక్కముగను॥ ౩౬॥

ఏకవల్లీప్రశంస.

సీ॥ ఉమమున్న కంజాద్రిఁ దెమలించెఁ దనతమఃకోశంబ పయ్యెను గౌశికియనఁ।
గాళికాకృతినుండఁ గాళికయనఁబడెఁ గంజుఁడా బ్రహ్మ చే గౌరవముగ।
నీ బిల్వకాటవి కేలికస్థాని గాని లుపంబడియెనది నిఖిలవినుత।
యేకవల్లి యనంగ నెసఁగెడు హరినేత్రనిర్గతనిమిషాంబ నృహరికీక।
సోద్భవ శివాంబ వాణ్యంబయుగ్రమూర్తి । శివులబిల్వంబులను జేసెఁ జేసె వాణి।
నీవఁగా బిల్వవనినుండు నిరుపమబల । కొలువవలయును పచ్ఛక్తిఁ దొలుదొలుతను॥ ౩౭॥

సీ॥ క్షయకాలగాంఢాంధకారస్వరూపిణి యెన్నంగ నీదదియేకవల్లి।
నిఖిలలోచనముద్రనిద్రాస్వరూపిణి వీక్షింప నీదద్దియేకవల్లి।
దర్పయుగ్దుర్జనదౌర్భాగ్యదాయిని యెలమిఁ జేరఁగ నీయదేకవల్లి।
చాంచల్యవత్సంపదంచితమోహినిహితమతి నిల్వనీదేకవల్లి।
యెవరినింబిల్వవననిధి నిద్ధమహిమఁ । గావలిగనుండునది బిల్వకంబనఁబడు।
బిల్వకాననమునఁ గాళిబిల్వకాన । నాకృతిగ బిల్వకయనంగ నేకవల్లి॥ ౩౮॥

సీ॥ ఏకవల్లి యనంగ నేక బిల్వగ బిల్వికగను బిల్వాంబిక గాఁగ ననగు।
నేకావళి యనంగ నేవపోఁ గాళినా నెఱుఁగందగుం బిల్వకేశ్వరి యని।
యనఁగ నా కాళికయాగికాఖ్యాంచితమై బిల్వకంబున నలరుచుండు।
నమయాటనమయందునగుటఁ గృష్ణయుఁ గృష్ణపక్షము నందదాఖ్యాక్షరాంక।
తిథులఁ బూజింపఁబడఁదగుఁ దివుట నెప్ప । డేని క్షేత్రాధిదేవత దానగుటను।
దొల్దొలుత బూజఁ గొని యెడుఁ దొడఁగి మున్న । తన్నుఁ బూజింపకున్నఁ దత్ఫలముఁ గొనెడు॥

సీ॥ తానలక్ష్మియెయాటఁదనుఁగొల్వకున్నసుదాలఁగనీయదలక్ష్మి వెలయఁజేయుఁ
దనుఁగొల్వఁగానలక్ష్మినిఁబాపుశ్రీతనుమధ్యనుశ్రీనాథుమహితభక్తిఁ
గొలువంగఁబనుచుసత్ఫలములనెన్నేనిఁబడయంగఁజేసెడుఁబరమకరుణఁ
దనత్రిమూర్త్యంబికాత్వముఁదనుమధ్యమాద్యంతాక్షరవిపర్యయమునఁదెలుపు
నేకవల్లాఖ్యఁబంచదశీకలనము । దోఁపనొనరించునమయాటఁజూపుఁగుహువుఁ
గంజముగనుసినీవాలిగానునీవఁ । గానన కాళియవుబిల్వకాననాద్య॥ ౪౦॥

సీ॥ తనుమనఁబ్రణవమాటనొతనుఁగొల్చినవారికివాణియైవైదుషినిడు
నగుటనధీలక్ష్మిదగఁగస్వాధీనులశ్రీసమగ్రులఁజేయుశ్రీయయిమఱి
యమనానలక్ష్మిదానగుటజ్యేష్ఠనుగూర్చుఁగొల్వనివారికిగోరమారఁ
దనుమధ్యమయటంచుమును వెనుకలఁగనమాతగానగుసాంఖ్యమాతగాఁగఁ
దనపదముఁబట్టిమార్గదాయినిగనగును । బిల్వకాభిఖ్యఁబూనుటఁబేర్మినేర్మి
బిల్వకంబురహస్యంబు వెలయఁదెలుపు । హితతతికిఁగల్పవల్లియాయేకవల్లి॥ ౪౧॥

సీ॥ కోలపురస్థయైకొఱలుమహాలక్ష్మికంజభూభృత్ప్రీతగరిమనిల్వఁ
గాశ్మీరమునఁజాలఁగ్రాలుమహాసరస్వతినీవయైతనుసుతగఁగొల్వ
బ్రహ్మవిష్ణీశులుపరఁగబిల్వంబయితనుఁబూజసేయుటకొనరఁజెల్వ
ముగఁదానుబిల్వాంబకగఁదనరుటనుజ్జయినిఁబానిదయిశాననగబిల్వ
కాననమ్మునమ్మహాకాళియాది । శక్తియేయేకవల్లినాసన్నుతిఁగను
చున్నదెన్నఁబరాశక్తియుల్లమలరఁ । గొలువలేములఱుంగల్మలలవడుఁగడు॥ ౪౨॥

సీ॥ పరుఁడవుబిల్వేశుపార్శ్వంబుననుగాళితనుమధ్యమయనంగనైనయానేది
పరునిబిల్వేశుఁదద్వనియోగతనుమధ్యపురుషునిఁజూపెడుపాలఁతియేది
పరుశక్తియోగాప్తిఁబరువడిఁగాన్పించిసాంఖ్యాంబయవుపరాశక్తియేది
కుహువుఁబురంబుగామహిసినీవాలిననదినొనర్చినజగన్మాతయేది
యదిమహాశక్తియేకవల్లిదగునచట । బిల్వకేశ్వరినయ్యంబఁగొల్వవలయుఁ
గొల్చిననెసిద్ధులలవడుఁగొల్వకున్న । నిలుగులగునిరునెడలినఁజెడదెబండి॥ ౪౩॥

గౌరీతీర్థ ప్రశంస.

సీ॥ గౌరిమిమాయయన్ఘనమైనయామ్నాయసూక్తికిలక్ష్యంబుచొప్పడంగ
గౌరితీర్థంబొండుగావించెనదియెగౌరీతీర్థమనఁబొల్చుశ్రీవనమున
నందెస్నానమునేసియాఫలంబునగౌరిశివయోగసిద్ధినిఁజెందెనందు
గౌరితీర్థాకృతిగానుంటనద్దిగౌరీతీర్థమనఁగనుఖ్యాతినిఁగను
దానిగట్టునబిల్వంబయైనెగడెను । గౌరియాక్రిందశివుఁడులింగముగఁగలిగి
బిల్వనాథుఁడనంబడువిశ్రుతముగ । గౌరితీర్థంబునకునెనగలదెయెందు॥ ౪౪॥

సీ॥ గౌరిసలిలములఁగలిగించెనవియెనారములందునజ్ఞాతుఁడమరెఁగాన
నారాయణుఁడనంగనామంబువహియించెనన్వర్థముగనాతఁడల్లగౌరి
నారాయణియనంగనల్వొందెగౌరియేతీర్థాకృతియటంచుఁదెలిసెఁగాదె
యతీర్థముననాతఁడవగాహనమునేసితత్ఫలంబునయోగతత్పరుఁడయి

యోగనారాయణుండనఁ జెప్ప యోగ । సిద్ధిఁ బొందుట శివయోగసిద్ధుఁడగుట।
నయ్యెనొగి శివనారాయణాఖ్యుఁడలరఁ । గౌరితీర్థంబు సముపుణ్యఁగాదె మహిమ॥౪౫॥

సీ॥ కంజాద్రిఁగల చిత్ప్రకాశ కాసారంబు శ్రీతీర్థమాఁగం బ్రియమగుఁగద।
నీవాపగయదివాణీతీర్థమా సేవపరికింపఁగాను వాగ్వాదినిగప।
యిద్ది గౌరీతీర్థ మెసఁగెడు గౌరినారాయణుఁడె సుతీర్థంబు బ్రోఁగెద।
గౌయన వాణియు నీయన లక్ష్మియు గౌరియుఁ దానౌటఘనతిమగద।
యగుటశక్తిత్రయాత్మకమగును బిల్వ । తీర్థమియ్యది తీర్థత్రయార్థకంబు।
గౌరితీర్థంబుగుప్తంబుగను నెసమతి । మున్మెగమ్ముంబుఁజూచు నమ్ముద్ధగంగ॥ ౪౬॥

యోగ నారాయణ ప్రశంస.

సీ॥ వైకుంఠమున నుశ్రీవల్లభుఁడల్లదుర్వ్వాసుచే రసెం సంగఁబడిన బిల్వ।
మాలిక బిల్వేశమస్తకన్యస్తంబు సేరియుంపకయ ప్రల్లదొరపయినిడె।
నలిగియమ్ముని శాపమొలయింపఁ బ్యపగలేందిరుఁడే యిగోవిందఁడేరుగుదెంచి।
బిల్వనాథేశ్వరుఁ బ్రియమందఁ బూజించె లక్ష్మిసహితుఁ కరలక్షీరమగు।
బిల్వవృక్షంబు పత్రాళి బిల్వనాథు । కరుణ లక్ష్మీశుఁడై వ్యెనుగెకనతఁడు।
యోగనారాయణుండనఁ జెప్పనైక్య । సుడెఁగనే శివనారాయణుండ నంగ॥ ౪౭॥

సీ॥ ప్రాసాదమంత్రవర్ణములసంఖ్యలఁ గూడ నిరువదివర్ష్షుఁడు నరుఁడు నార
మూసంఘమయన మైవానిమీ తెలుపవాఁడు నారాయణుండు తన్మంత్రగురువు।
ఖండత్రితయమయి క్రాలుటనమ్మ సువాను బిల్వము దానన బిల్వ।
నాథునిఁ బూజించినల్వ్యాప్పఁబడి నాల్గులోకంబులకు దారిద్ర్యనైక నెసెంగి।
విశ్వనారాయణుండన విశ్వగురుత। యోగనారాయణుండన యోగగురుత।
వెండియును శివనారాయణుండనుటశి। వోఽహమని తెల్పు నారాయణోఽహమనఁగ॥

సీ॥ సత్యంబెఱుఁగఁ గోర సత్యనారాయణునాశ్రయింపవలయు నార్తిగాఁగ।
యోగంబెఱుఁగఁ గోర యోగనారాయణుఁ బరుఁడని యెన్నంగఁబలయు మున్న।
శివతత్త్వమెఱుఁగంగఁ జింతగల్గిన శివనారాయణుభజించియుండవలయు।
నత్తారకము శివోఽహమ్మని శ్రీతత్త్వమెఱుఁగఁగోరినఁ బ్రకృతిశుఁ దైన।
శ్రీశనారాయణునిఁ గొల్వ సిద్ధులబ్బు । నగుట శంకరనారాయణాంకునతని।
గొలుతురెల్లసురల్మునుల్గొలువ కణఁది । రజ్జుంట దానఁ దిరువలమ కైన జీమూతి॥

సీ॥ బిల్వంబు లింగంబు బిల్వేశుఁడా మూర్తి బిల్వహస్త యొకద బిల్వలక్ష్మి।
యాలక్ష్మిపతి విష్ణువవును బిల్వేశుండు బిల్వపురంబె యావిష్ణుపురము।
ఆవిష్ణుగుడియిప్పుడయ్యెను శివుగుడిపురి శ్రీపతి దిరుద్రభూమిగఁదగె।
నాథుఁడు లేనిద నాథయగుటవింతె శివవిష్ణుభేదంబు సిద్ధమైన।
క్షేత్రపాలకుఁడతఁడని శ్రీపతినల । యోగనారాయణుని బిల్వనాఁగఁదనరు।
శ్రీని నెలకొల్పనింకఁబురీముఖముగ । శ్రీపురియనంగ వర్ధిల్లు శ్రీవనపురి॥ ౫౦॥

సీ॥ అంధకుఁడనియెడు నసురునిఁ బాశుపతంబునం బశుపతి దళితుఁ జేసి।
తద్రుధిరంబున దానవుల్పెక్కండ్రు రంధకుల్వొడమిన నలయ సృక్కఁ।
బానంబొనర్పంగ బ్రాహ్మ్యాదిమాతృకాగణమును సృజియించి కడఁగి వారు।
కృతకృత్యలై మఱి కేరి ప్రజాభక్షణోద్వృత్తలైనఁ దా నూర్వ లేక।
తను స్మరించిన నరసింహ తనువుఁ దాల్చి । యోగనారాయణుఁడు శివయోగమహిమ।
శుష్కరేవతిఁ బుట్టించి చొక్కఁ జేసె । నల్ల నల్లన యదె యేకవల్లి యయ్యె॥ ౫౧॥

సీ॥ మఱి శైవశక్తుల మఱియణంపఁగ బిల్వ మొదలైన వైష్ణవముఖ్యశక్తు।
లను ముప్పదేవురఁ దన తనువున జనియింపించి యొనరించె నిష్టసిద్ధి।
ఘటికలోన టులౌట ఘటికాద్రి నాఁగ నాస్థానంబు త్రైలోక్యమాననీయ।
మై యెసంగెడు యోగనారాయణుండందు నృహరితఁ గృత్యంబు నెలమిఁ జేఁత।
యోగనరసింహరూపుఁడై యొప్పనిప్పు । డల్ల వైష్ణవశక్తులయందు నెల్ల।
నగుట వరబిల్వ తనుమధ్య యనఁగ నెగడె । నామరూపంబులను భేదమేమి నిజము॥ ౫౨॥

సీ॥ బిల్వయే పిమ్మట బిల్వపత్రిక యన బిల్వదళాంబ నాఁ బేరువడసెఁ।
దత్పురుషుం డౌటఁ దత్పురుషుం డన బిల్వేశుఁడనఁగను వెలసె శివుఁడు।
తద్దర్శనార్థులై తగ బిల్వవనమున కేఁ తేఁటవచ్చుఁ బార్వేఁట నెపము।
చేత నా నరసింహుఁ డీతండు బిల్వేశుఁడా ఘటికాద్రికి నరుగునట్లు।
కంజుఁడల వింజమన నాఁగఁ గంజిమల వి । కనుమలఁ గాని యిపుడు నక్కంజగిరికి।
బిల్వనాథపురంబగ్నివిదిశ నీవ । చెంత నరసింగపురమును జెలఁగుచుండు॥ ౫౩॥

సీ॥ పంచాననత్వంబు పరఁగు గాయిరువుర కెంచంగ భేదమదెట్టుగలుగు।
నుగ్రాభిధానంబు నొప్పఁ గాయిర్వుర కెంచంగ భేదమదెట్టులగును।
మృత్యుమృత్యు సమాఖ్య మించుఁ గాయిద్దఱ కెంచంగ భేదమదెట్లుగనగుఁ।
త్ర్యక్షత్వముపినాకహస్తమానిద్దఱి కెంచంగ భేదమదెటులననగు।
నర్జునరుచియు రజనీముఖార్చనీయ । తయును శ్రీశతయును బొరిఁ దగు నిరువురి।
కరయ శ్రీబిల్వనాథ నృహరిపదులకు । భేదమెటు గల్గు హరిహరాభేదమయగు॥ ౫౪॥

తుష్టి గణేశ ప్రశంస.

సీ॥ తుష్టి నాఁ బ్రణవంబుఁ దొండంబున నొస్సె హామనుటఁ గుంభద్వయంబునను దెలుపుఁ।
దుష్టి నా వ్యాహృతుల్దుష్టి గాయత్రియాదోశ్చతుష్టయము చేఁదోఁపఁ జూపుఁ।
దుష్టి నానాద్యక్షరేష్టంబు శైవషడ్వర్ణమంత్రంబది స్పష్టమెకద।
తుష్టి నాష్ట్యక్షర స్తుతిఁగను బిల్వంబు బిల్వాంబికయు మఱి బిల్వపతియుఁ।
దుష్టినిడు భక్తులకు నెల్ల నిష్టసిద్ధి । నగుట గణపతియందొప్ప నాద్యుఁడగుచుఁ।
దుష్టిగణపతి యనఁగ నా స్తుత్యు నిత్యుఁ । దుష్టిగణపతిఁ గొలుతు ముత్తొలుదొలుత ను॥ ౫౫॥

సీ॥ ఉత్తమాంగాభరణోత్తమరత్నంబుగు వలయానందంబుఁ గుదురు పఱుప।
వివిధరత్నాకల్పవిలసితాంగప్రభ తాండవకుతుకంబు తండ్రికిడఁగ।
భగ్నదంతంబైన పార్శ్వంబు దన కొక్కతనయ లేదని కుందు తల్లిఁ దనుప।
వామాంకభాగంబు వామాంకభాగంబె యానని కృతమతులరసి కొనఁగ।

భద్రపీఠంబున వసించి భక్తులకును । సర్వసిద్ధుల నొసంగుచు జానుమిఱు।
తుష్టిగణనాథు విఘ్నేశుఁ దుష్టికోఁజకుఁ । గొలుతు మే మెల్ల కార్యముల్ఫలితములుగ॥

తనుమధ్యా ప్రశంస.

సీ॥ తనుమధ్యయాననస్న వనడుమున్న దియన్నె యనియెన్న సామాన్యుల సదుగవిని।
తనుమధ్యయనలలితయవునంచనియెంచి కాంచి కాంచిని శాక్తులెంచమించి।
తనుమధ్యయనఁగనుదగునిది గాయత్రియనిమనమునద్విజులలరఁ దెలిసి।
తనుమధ్యయనినసోంతత్సత్తనియు బ్రహ్మమును మాయయని సాంఖ్యులెనయముదము।
నల్లతనుమధ్యమాస్థానమందునుదనుఁ । గనుఁగొనుచు యోగులానందఘనతనంద।
భక్తతనుమధ్యకలితచిచ్ఛక్తియగుచు । దేవితనుమధ్యమాతల్లి దేజరిల్లు॥ ౫౭॥

సీ॥ అన్నపూర్ణయెయగునైనఁ బేరాఁకటసంయమిసలయించిశాపమీదు।
ప్రాణశక్తియెయైన స్వాధీనముగఁ జేసియ న్యాశలనుహంసనరుగనీదు।
మానసాత్మికయవుమలయుఁగామ్యార్థియైకాని కామాత్మీపొగ్గాఁగనీదు।
జ్ఞానప్రసూనాంబగానలరుంగానిమూకాంబనాఁబేరుమొనయనీదు।
నెగడునానందవల్లి నానిత్యసత్య । యనఁగఁదానయిపంచకోశాకృతియును।
బంచకోశాంతరస్థితపంచవదన । మహిళయాఁదనుమధ్యమమాతమహిత॥ ౫౮॥

సీ॥ శ్రీసూక్తమునషష్ఠిబుక్కునఁదపసానుదంతుమాయాయనియెంతురుగద।
తత్పదముఖవర్ణతతినొగిఁగూర్చినఁదనుమాయయనియవుఁదన్మయాక్ష।
రంబులాద్యంతంబులంబొల్చుమధ్యశబ్దముగానమయలమధ్యంబునందు।
నమరింపఁగనుధకారముతనుమధ్యనారూపంబుసిద్ధించురూఢిగాను।
గావుననెతనుమధ్యయాఘనమనువున । కమ్యోదేవతగాను పాస్యయవుభాగ్య।
శాలులకలక్ష్మలనుమాన్చుసరగలక్ష్మ । లెల్లనిచ్చఁదనుమధ్యమాతల్లి బిల్వ॥ ౫౯॥

సీ॥ సాధ్యమిక్లేటికిసౌభాగ్యలక్ష్మ్యుపనిషదుక్తగుంఠలినిదనుమధ్య।
బాలార్కకోటిప్రభయనిసిద్ధముగదాయిడపింగళలురెంటినడుమనుంటఁ।
దత్సుషుమ్నయెయవుఁదనుమధ్యజాజ్వల్యమానజ్వలనమూర్తిమహితచంద్ర।
సూర్యమధ్యగతటిజ్జ్యోతిర్మయాత్మికగౌరియీయర్థంబుకడఁకఁదెలుపు।
క్షీరనీరాపగలమధ్యసీమనుందు । గౌరితీర్థంబుతత్త్రియిగాంచుబిల్వ।
శోభఁగంజగౌరీసరస్సులనడుమను । నీవపరమహంసోదయనిష్ఠనెరపు॥ ౬౦॥

సీ॥ తపమొనరింపుముదగనుతియింపుముమననంబొనర్పుముమహితముగను।
ధ్యానింపుమనుచుభక్తాగ్రగణ్యునికినిజాహ్వయవర్ణాళినలరఁదెలుపుఁ।
దనుమధ్యదనకుఁబూజను జేయబిల్వపత్రంబులవేఱు దేరకయయుండ।
బిల్వకంబుననిందుబిల్వపత్రికయయ్యెశ్రీయయిశ్రీపతిఁజేసెనీశు।
నారతనుమధ్యతనపేరనాద్యవర్ణ । మునను ద్విజుఁజేయు రెండిట మొనసియోగి।
మాటబ్రహ్మచ్యుతేశవిన్ముఖ్యునిఁగను । నాల్గిటనునాత్మవిదునిఁగనతుహితముగ॥ ౬౧॥

సీ॥ తనుమధ్య చతురర్ణ ధర్మార్థకామమోక్షములనిచ్చెదననుఁ గాంక్ష నేయ।
మఱి చతుర్భుజయయి మహనీయయవుఁ జతుర్భుజుఁడు గానగపడుఁ బురుషశక్తి।
యైహికాముష్మిక ప్రాప్యాఖిల సుఖంబులమరింతు ననువరదాభయకర।
యగుచందుచే స్వాహ్వాయంబును స్వాహ్వాయంబునను సాంఖ్యరహస్యమును దెలిపెడుఁ।
గామమును గ్రోధమును భక్తగణము నేప। కుండఁ బాశాంకుశములఁ దా నూనియుండు।
నిలిచియుండెడుఁ గా పాడ నిఖిలలోక। మాతపరదైవతం బేదిమాతకంటె॥ ౬౨॥

సీ॥ తనుమధ్య ప్రాసాదమును దెల్పు గాయత్రిఁ బంచదశి న్వాని నెంచ నేల।
తనుమధ్య వేదమాతయయ ఫు నూరక వేదంబులనువల్లె వేయ నేల।
తనుమధ్యయనఁ గనుపనిషత్తు తనుమధ్యఁ దలఁప మేలుపనిషత్పారమేల।
తనుమధ్య చతురర్ణ దామ మహావాక్యపరయవు మహావాక్యచయము దేల।
తెలుపుఁ దనుమధ్య సోఽహమన్పలుకుఁ బరయ। కానన జపాజపంబింకఁ బూన నేల।
యోంకృతిని హ్రీంకృతిం దెల్పు నెప్పఁ బేర। వెన్న దొరకంగ నేతిని వెదక నేల॥ ౬౩॥

సీ॥ తనువనఁ బ్రణవమాఁ దనుమధ్య తచ్ఛక్తి ప్రకృతి హ్రీంకృతియనఁ బ్రస్తుతిఁ గనుఁ।
దనువనఁ గాఁ జతుర్దశ జగత్పఙ్క్తి చయమాఁ దనుమధ్య మాయనాఁ బ్రణుతిఁ బడయుఁ।
దనువ శేషార్థజాతంబు దద్వాచకతతి తనుమధ్య తన్మాతగనుదగుఁ।
దనువు బిల్వకమవుఁ దనుమధ్య చిచ్ఛక్తి బిల్వపత్రిక యన వినుతిఁ గాంచుఁ।
త్రిగుణరూప త్రిశక్త్యాకృతియనగుటను। త్రిదళయై బిల్వనాఁ గను దేజరిల్లు।
బిల్వక క్షేత్ర సారంబు విశ్వసార। మారతనుమధ్య మామాతయఖిలమాత॥ ౬౪॥

సీ॥ అజ్ఞుండు విజ్ఞుఁ డానధనుండు సధనుఁ డానబలుండు ప్రబలుఁ డానని నుఁడి నుఁడు।
క్షీణుండు పూర్ణుండ కృతి సుకృతియున గుణియు సుగుణుండగు నీచుఁ డుచ్చుఁ।
డఘదూషితుండు మహాపుణ్యభూషితుఁడగు రోగి భోగియనర్హుఁ డర్హుఁ।
డనపత్యుఁ డయ్యెడుఁ బ్రాంఛిత సంతానుఁ డప్రసిద్ధుండగు సుప్రసిద్ధుఁ।
డన్నిటను వ్యర్థుఁ డగువాఁడు సార్థకుండు। నంత్యుఁ డగువాఁడు దానగు నాద్యుఁ డార।
యెవఁడు తనుమధ్య సద్భక్తి నెలమిఁ గొలుచు। వాఁడు శ్రీశుండెయగు నింకఁ బలుక నేల॥

బిల్వేశ్వర ప్రశంస.

సీ॥ కొండ నెక్కఁగ లేని కొండికలకుముదుసళ్లకుఁ దెవుళులసళ్లవార।
లకు నునబలలకు సుకరంబు గా నేవ సిద్ధింపనన గంజశిఖరినుండి।
వచ్చి పుణ్యజనాశ స్వపదోపపద సరోవర తీరమున బిల్వధరణిజమయి।
పత్రిరాలఁ గఁ బూజఁ బచరించుటను బిల్వపత్రికయను పేరఁ బరఁగు గౌరి।
కగపడెం దార్తలింగమైయభవుఁ డల్ల। బిల్వపత్రికఁ దనుమధ్య వెలయఁ జేసి।
కూడియుండెడుఁ దత్కథ గొఱలఁ గనిల। బిల్వనాథుండనునభిఖ్యఁ బెంపువడసె॥ ౬౬

సీ॥ శ్రీకేలఁ బ్రభవించె శ్రీలింగమూర్తి నా బిల్వంబె శ్రీయాట బిల్వనాథుఁ।
డయ్యె నుశ్రీనాథుఁ డనఁ గను బాగడొందె శివవిష్ణు భేదంబుఁ దవఁ దెలిపెడు।
విష్ణుండు బ్రహ్మయభేదంబుగా నైక్యమొందుట దన యందుఁ బొందుపడఁగ।
మూర్తిత్రయైక్యంబు మొనయుట నెఱిఁ గించుఁ ద్రిదళ బిల్వాకృతిఁ దేజరిల్లి।

బిల్వనాథుఁడనంబడు బిల్వవనిని । వెలయుటం బిల్వవనపతి బిల్వపతియు।
నృహరినుత బిల్వకేశుఁడై యెసఁగుటనిట । నయ్యె బిల్వేశ్వరుండన నభవుఁడవుర॥ ౬౭॥

సీ॥ సనకాదులకతండు సాక్షాత్కరించెను దాండవ మొనరించెదయ దలిర్పఁ।
బదునాల్గుమాఱులు వాయించె ఢక్కను శివసూత్రములు గాఁగఁ జెలఁగ ధ్వనులు।
శివములు వర్ణము లిద్ధంబగుట నోం నమశ్శివాయ యనఁ దన్మంత్రమాదిఁ।
దగు నక్షరావళికగుసు దత్సారంబు శివమె శివోఽహమంచవును గాదె।
యవ్వి నల్వది మూఁడంమ నలరుకతన । నక్షరములయ్యె బిల్వంబుల విమలశ్రిత।
నక్షరేశుండు బిల్వేశుఁడయ్యెను శివ । తత్త్వమతని నెకొలిచి చెందఁగవలయును॥ ౬౮॥

సీ॥ ప్రళయకాలము దీఱ బ్రహ్మ జగత్సృష్టికిని సాధనము వేఁడుకొననితండు।
ప్రాసాదమంత్రవరంబుపదేశించె దాన సృజించె నాతండు జగముఁ।
దన్మంత్రము త్రిఖండధర్మంబగుటఁ జేసి బిల్వంబనంబడె బిల్వనాథుఁ।
డను ప్రసిద్ధిని గాంచె నభవుఁడీశ్వరుఁడిట మంత్రదేవైక్యంబు మది నెఱుంగఁ।
దారకంబును గాంచఁగఁ దనరు సిద్ధి । బ్రహ్మగురుఁడైన యా పరబ్రహ్మ మెగురు।
వెల్లరకునగున గుటచే శ్రీశు బిల్వ । నాథు సేవింపవలయు ఘనమగుభక్తి॥ ౬౯॥

సీ॥ మాత్రాత్రయోంకృతి గాత్రుఁడౌట శివుండు బిల్వనాథుండని వినుతుఁడైనఁ।
బ్రణవతృతీయమాత్రాజ్ఞేయుఁడగుటచే మధ్యమేశుఁడనంగ మహితుఁడగును।
వాగ్రమాంచితయయి వఱలుట గౌరియా మధ్యమ తనుమధ్యమయనఁగఁ దగుఁ।
దనుమధ్య తత్పరార్థకయగు గాయత్రి తత్పూరుషుం డౌటఁ దత్పురుషుఁడు।
కాననే యాతఁడీ బిల్వకాననమునఁ । బ్రాహ్మ్యముఖుండు గనుండెడు బ్రహ్మగురుఁడు।
యాజుషంబు మహావాక్యమనుభవమున । నగునిటులె యాననఁగ శివోఽహమ్మనుచును॥

సీ॥ జ్ఞానంబు జ్ఞేయంబు జ్ఞాతయు నైక్యము గాన గున నను నర్థకలన మెఱుక।
పఱుచు బిల్వంబు త్రిపత్రకలితమునై తద్విశేషార్థప్రదాత బిల్వ।
నాథుఁడు ముక్తిని నతులకునిడు వేఁడ నాయురారోగ్యభోగాతిశయము।
సంతానమును బహు సంపదలను స్వర్గసుఖము లెన్నేని యుఁజూఱయిడెడు।
శ్రీకరంబునఁ బుట్టుట శ్రీకరుఁడన । నతఁడె తగియెడు శ్రీబిల్వమాటఁ జేసి।
బిల్వనాథుండె శ్రీనాథుఁడిల్వలారి । కొల్వవలయుఁ దదీశ్వరుఁ గోర్కులలర॥ ౭౦॥

సీ॥ సంచరత్కైలాసశైలమనందగు నందిపై నిండుప్రభఁ దనరుచు।
మాతల్లి జగదేకమాత నుదనుమధ్య నంకపీఠంబునం బొంకపఱిచి।
వలగొని యామెను వరదహస్తం బొప్ప దక్షిణమభయహస్తము దలిర్ప।
మృగడమరుగములు మీఁది చేతులఁ దగఁ జంద్రాంకమన గొంతు చాయ జగము।
నరయఁగల్గిన బిరుదాంకమనఁగ మెఱయఁ । బుష్పవద్వహ్నులక్షులై పొలుపెసంగ।
గంగజడముడిఁ బూదండగా శశిమణి । యుండ మాతండ్రి బిల్వేశుఁడుండు నచట॥ ౭౧॥

సీ॥ కంజాచలమె బిల్వకంబున మూలలింగంబనఁ దదభిముఖంబుగఁ దగుఁ।
దనతండు నామంబె తత్త్వార్థకంబు గా యోగగుణంబుల నోమహామని।
తెలుపుఁ గంజున హంకృతి నిరాక్షసునిఁ ద్రుంచె జీవుని శివుఁ జేయు చెల్వు దోఁపఁ।
దనుఁ గనువానికిఁ దానభిముఖుఁడుగఁ దనరి శివోఽహమ్మతత్త్వమిడెడు।

నంది ప్రాఙ్ముఖుఁడై యుండు నయ మెలర్ప । గోముఖవ్యాఘ్రము నరి పుల్గోముఖుఁడయి।
మోద్పు కేలాప్పు బిల్వేశు ముదితుఁ జేయు । సుమసుదను మధ్యఁ జేసిన యోగిభృంగి॥

సీ॥ దక్షిణదిశ నుండు దక్షిణామూర్తి శాంతరసాకృతిగ గురుత్వంబు వెలయఁ।
బ్రాచేతసాశను బరఁగు శృంగారరసాధీశ్వరుఁడు విష్ణుఁ డచ్యుతుండు।
ధనదాశ మహిషమర్దని యుండు నుభయానకరసాధిదేవతకరణిధరణి।
సోమసూత్రాభిముఖ్యా మోదుఁడై యుండు జహ్నుండ ననఁ శైవజనుఁడు చండుఁ।
డంత భైరవవీరభద్రాదు లుంద్రు । నుందరాదిమహాభక్తబృంద ముండుఁ।
గముల జేంద్రాది దేవతాగణము లుండు । మునిమనుజసంఘములు నుండు ముజ్జగములు॥

సీ॥ కంజశైలమునీవగన బిల్వనాథుండు తనుమధ్యయున నుపదములను మఱి।
నారాయణుండను నాహ్వయంబు సువ్రాసి తత్తదక్షరసంఖ్యఁ దనరఁ గూడి।
యంకాక్షరక్రమముల వడ వేర్వేఱ సంకలితము నేయ సరగఁ దోఁచు।
సోంన మోయని మఱి యొగి నిశివాయ యంచౌర బిల్వకరహస్యం బిదియట।
బిల్వనాథసాంఖ్యవిహితనీ రాజన । దీపతత్త్వమునను దెల్లమగును।
దన్మయంబ యనుచుఁ దనుమధ్య దన పేరఁ । దెలుపు దీపతత్త్వ మెలమి వినుము॥ ౭౫॥

సీ॥ ఒక్కటి మూడైదు నెుగి యిరువదియేడు నూటయెన్మిదియొండు నూటిఁ గూడ।
నూట నల్వదియైదు పాటిల్లు నా సంఖ్య నగు శివాయ యనంగ నంతనైదు।
పూర్ణకుంభము పంచముఖము దీపము లిట్లు మెుఁనయ నోంనమయని యెునరుఁ గాదె।
పరికింప నూటయేఁబదియాఱు దివియలంచును దెల్పుఁ దనుమధ్య తనదు పేరఁ।
దనరు వర్ణాంకములయమ ల్తనలు పదిగ । మున్ను దెల్పు శివాయ నా నోన్నమయని।
యంతథా నోమ నిశివో౽హమని తవర్థ । మునటగు స్వార్థమిది సాంఖ్యమునను దెలియు॥

సీ॥ అంకముల్ బిందుసమాసములు మూడు దెగలౌ టనవియయ్యెఁ ద్రిదళములగు।
బిల్వంబులందు చేవిలసిల్లు సంఖ్యలు బిల్వంబులనఁగ ను విదితములుగ।
బిల్వపదంబున వెలయు హల్లులు గూడఁ బదియవియంకముల్ప దిశివాయ।
యనఁ బదిపదిగూడ నగు నోంన మోయని కాన ప్రాసాదం బెయానుబిల్వ।
మంతె కాక తారకము శివో౽హమనుట । త్ర్యక్షరంబౌట బిల్వమానదియుఁ గూడ।
నట్టి బిల్వంబులకు నాథుఁడౌట శివుఁడు । బిల్వనాథుండనియుటు నువిశ్రుతుఁడగు॥ ౭౭॥

బిల్వేశ్వర రహస్య ప్రశంస.

సీ॥ కంజాద్రియును బిల్వకాననమును బహిర్విలసితంబులగు స్తవిధము నువిను।
మగును శబ్దబ్రహ్మము దేవాక్కు చతురాత్మకమెది వా చతురర్థకమెకదకన।
వైఖరి బాహ్యామా వర్ణాత్మకము పరపశ్యంతి మధ్యమ పరఁగు గుహానె।
బిల్వాకృతిని గూఢవృత్తిఁ దదీశుండు బిల్వేశుఁ డిందుండుఁ బ్రియమున గుహ।
నట్టి బిల్వను బిల్వేశు నరసి కన్న । బ్రాహ్మణులు నుమనీషులువారె యంచుఁ।
బలుకుఁ జత్వారి వాక్కని పరఁగు బుుక్కు । చూడుమునిచ్ఛా పెగుడుఁ డగస్త్యునికి గుహను॥

సీ॥ తాదియాంతాభిఖ్యయాఁటచేఁదనుమధ్యగుహాయదె హ్రీంకృతిగొఱలుఁబ్రకృతి।
యందాత్రిపదిశక్తియవుబిల్వబిల్వేశుఁడందుండుజీవదేవైక్యభావ।
మహితుఁడుగనయమాత్మాబ్రహ్మయనునథర్వణమహావాక్యలక్షణములక్ష్య।
మిదియనిబిల్వనాథేశ్వరలింగముంగుహఁగలశజునికెగుహుఁడుసూపె।
బిల్వకక్షేత్రమునగోప్యవిషయమిదని । యెఱిఁగిగురుగుహువినుతించెనెలమిఁగలశ।
భవుఁడుబ్రహ్మవిద్బ్రహ్మైవభవతియనుట। పరఁగసర్వజ్ఞుఁగనుటసర్వజ్ఞుఁడయ్యె॥ ౭౯॥

సీ॥ కంజాచలమువంటిశైలమ్మధరమునుబిల్వవనమునుబోలినవనమునుమఱి।
సరవిగౌరీతీర్థసమమగుతీర్థంబునీవానదీతుల్యనిమ్నగయును।
లీలమైనేకవల్లీసదృక్షక్తియుయోగనారాయణునుద్ధియోగి।
నందికేశ్వరుదీటుగందగుప్రమథుండుతనుమధ్యకెనయైనతల్లిబిల్వ।
పతికిజతతండ్రిదిఁతుష్టిసవతగువేల్పు । సోఽహమనుస్కందుక్రియగురుఁడల్లవల్లి।
మలకుఁడులయైనసిద్ధాశ్రమంబుగుప్త । లింగసదృశంబులింగమనంగనున్న॥ ౮౦॥

సీ॥ స్వరసప్తకార్థకసన్నాదకంజాద్రిదారకాలింగమకారమయవు।
వల్లిమలంగలపాతాళగుహగుహాహాటకేశ్వరలింగహూహాకార।
మాబిల్వవనమందునత్తనుమధ్యమేశ్వరలింగమోంకృతిగురుతఁగాంచు।
బిల్వకక్షేత్రోక్తవిశ్రుతలింగత్రయంబుదర్శించిననబ్బుముక్తి।
యంచునెంచియగస్త్యుఁడయ్యభవుమూల । బిల్వనాథునిసేవించివెండిబిల్వ
వనికరుగుదెంచికంజాద్రికినిజనిశివుఁ । జేరిశ్రీతనుమధ్యేశుశ్రీలఁజెందె॥ ౮౧॥

సీ॥ అఖిలసుక్షేత్రౌఘమందుఁజల్పినపుణ్యమాబిల్వకంబుననగుఁద్రిగుణము।
లాఁతితీర్థావళిలభియించుసత్కర్మమానీవనాల్గంతలవుఁబరఁగను।
బరదేవతాళిసేవాసత్ఫలంబవుఁదనుమధ్యమాక్షరజనితసంఖ్యఁ।
బూర్వోక్తసుకృతసంభూతసౌఖ్యంబవుబిల్వేశసంస్మృతిబిల్వనాథు।
సేవసేయఁగసర్వార్థసిద్ధులబ్బు । టబ్బురమెకానఁదాత్త్వికులరసియల్ల।
బిల్వకంబునధర్మాభివృద్ధియవుట । ధర్మములనాచరింతురుధన్యతములు॥ ౮౨॥

సీ॥ వాచంయముండొకఁడాచోనిరగముగనాకులఁదినుటఁబర్ణాదుఁడయ్యె।
మునియొకండటశిలలనునిరద్రిగఁదినియమరించెనతఁడెశిలాదుఁడయ్యె।
ఋషియొకండాకడద్వీషదంతమునుగోరియవసంబుఁదినుటదూర్వాసుఁడయ్యెఁ।
దాపసుండొకఁడటఁదనరించిశాండిల్యవనమునుశాండిల్యుఁడనఁగనయ్యె।
నందివుడునరనారాయణాత్మములయి । యున్నపెనురావిచెట్లపండ్లన్నిదినుట।
నమలమతియత్తపసిపిప్పలాదుఁడయ్యె । శ్రీఫలాసక్తులేకదయీతిజనములు॥ ౮౩॥

సీ॥ తనుమధ్యలెందఱోతనరుచుండెదరెందుబిల్వేశులెందఱోవెలయుచుంద్రు।
వాక్పతులెందఱోవఱలుచుండెదరెందుశ్రీపతులెందఱోచెలఁగుచుంద్రు।
వాసవులెందఱోభాసిల్లుచుందురుధనపతులెందఱోపొనరుచుంద్రు।
సర్వజ్ఞులెందఱోసంయములెందఱోసజ్జనులెందఱోజగతినుంద్రు।

తన్మహాక్షేత్రసేవసంతానమాయు । వధికసంపదభోగంబునర్థసంచ।
యంబుజ్ఞానంబుయోగంబునమలచరిత । మలరుననుటకువేఱుసాక్షులువలయునె॥

సీ॥ పండ్లిగిలించుచుఁబకపకనవ్వెడువారరయరుపూషపండ్లకతను।
నాలికపొడుగుగాఁగేలిఁద్రేలెడువారలెఱుఁగరగ్నివినాల్కలెనసినగతి।
నెడలాడఁగాఁగుల్కుచడరెడువారలుదలఁపరాశశిదిన్నతన్నులపాడఁ।
దలఁద్రిప్పుచసదుగాఁదలఁచెడువారలుదెలియరాతలచెడునలువక్రందు।
నల్లక్షేత్రంబునందుండునట్టివిబుధ । తండమునుదన్నతవితతిఁదత్కృతకృతి।
తతినిదూఱెడువారిదుర్గతులకుఁగరి । లేవడియుఁదెవులెగ్గవుఁజూవుతమము॥ ౮౫॥

సీ॥ దోషిచెడుటెకాకదోషికాపుతులుమఱితన్నివాసముఁజెడునెన్నదవిను।
శ్రీబిల్వపురియందెశివదూషకుండంఘ్రిజుండొకభూపతిగండుమీఱి।
యొకమ్లేచ్ఛనృపకన్యఁదెకతేరఁగాఁబట్టిరమియించెరంభనురావణుఁడన।
నదిగాకతనయింటఁబదిలంబుగానుంచుకొనియెనంతటదానిజనకుఁడేచి।
యిడియఁగొట్టించికోటనుగుడినిఁగూల్చి । పుర్రమునెల్లనుగాల్చియద్దురితమతిని।
సపరివారుఁగఁజేల్చితాసమునెఁదోన । నడవినేర్చినకార్చిచ్చువడువునఁట॥ ౮౬॥

సీ॥ అగ్నిమూర్తియెకాననాగ్నేయమభిషేకమొనరించెక్షేత్రేశుఁడొప్పఁగాదె।
వారిమూర్తియెకానవారుణస్నానంబునేసెనీవాపగఁజెలఁగుఁగాదె।
యసమంజసజనాళిమసనముపైగంగపొఱుటఁదెల్పనీవఁదగుఁగాదె।
స్వీయభక్తులకిడశ్రీఫలంబులశ్రీఫలాకృతినలరెడునమరుఁగాదె।
పురుషుఁడచలుఁడుదానంటభువికిఁదెలుపఁ । గంజభూధరరూపుఁడైకానిపించు।
బ్రకృతిఁదనుమధ్యఁగాన్పించువాహినిగను । బరఁగుబిల్వేశుఁడేస్వయంవ్యక్తమూర్తి॥

సీ॥ శ్రీమందుపేర్మివర్షించినబంగారుగుండ్లనన్మారేడుపండ్లుచెట్ల।
నుండునాపండ్లనేయలవడ్డపాన్నెంతొపాతాళగుహలలోఁబదిలపఱుపఁ।
బడెనంద్రుపొన్ననాఁబడునూరుగుహలూరుదిరువలమునఁగనూళ్లిరవవునట।
శ్రీవాహినియనంగఁజెన్నొందునదినీవకాంచనాచలమంద్రుకంజమలను।
వల్లిమలవెళ్లిమలయందురెల్లవారు । గావుననెతిర్వలంబునఁగావలిగను।
దనరునయ్యేకవల్లిశాసనములుండు । శ్రీవనంబననదెయొప్పశ్రీనిధిగను॥ ౮౮॥

సీ॥ తాండవరాయమువలియగోపాలరావునుసుబ్బరామయ్యయునెంగిసుబ్బ।
రావునుజెంగల్వరాయనెట్టియునుగంగాధరరావునుగ్రమముగశర।
వణముదలియుఁబొల్లివసుధాధరాచార్యుఁడల్లభాస్కరరాయఁడంతనీవు।
సేవించిసర్వార్థసిద్ధులఁజెందితిరల్లబిల్వకమునసల్లెధన్య।
తములుకీర్తితనువులమరసములవుచు । వెలయుచుందురెపుడునలఁతియైనఁ।
దత్కృతంబుధర్మముత్కృష్టఫలదమా । శుక్తిస్వాతివృష్టిచొప్పెలర్ప॥ ౮౯॥

సీ॥ ఇహపరసుఖములనెలమిఁగోరునతండువినవలయునుదీనివిమలభక్తి।
విన్నపిమ్మటగుణమున్నదియనిమెంచిబిల్వాటవికివెసవెడలవలయు।

వెడలి తత్క్రియ మెల్ల విశదంబుగ నెఱింగి సేవింపవలయుఁ దత్క్షేత్రరత్న।
మును సదా దాని నెమ్మనమున ధ్యానింపవలెఁ దనుమధ్య బిల్వపతి నతఁడు।
వాంఛితార్థంబులం బొందు భక్తిచేతఁ । గర్మమును గర్మమునను బ్రజ్ఞానమందు।
నలరుఁ బ్రాసాదతారకములటు గాన । దాని చేత జీవన్ముక్తుఁ డౌ నిజముగ॥ ౯౦॥

ఇది, మహిమ నిధిజ్ఞ పర్వము.

యాత్రాభిజ్ఞ పర్వము.

కం॥ గౌతమముని బిల్వార । ఖ్యాతత మహిమంబుఁ దెలుపనతి చిత్రముగా।
నాతండు రత్నశర్మయ । నాతిం దోడ్కొనుచు బిల్వనాథుఁ గనఁ జనెన్॥ ౧॥

స్రగ్ధర॥ ఎక్కంగం జాద్రిమీఁదన్ - హితమతి నతఁడ - య్యింతితో నిట్లు పల్కెం।
జిక్కన్నా మానసంబీ - శిఖరిసరసినీ - చిత్ప్రకాశంబు నందున్।
దక్కెన్ స్వాభావికంబౌ - ధనము విబుధవం - ద్యంబు లింగౌఘమిందే।
నిక్కం డంబాయఁ జాలన్ - హృదయమలరునా - కిందెయుండంగ నంచున్॥ ౨॥

మహాస్రగ్ధర॥ చెలువొప్పంగన్మునింగెం - జెలువయు నలరం - జిత్ప్రకాశాహ్వయంబౌ।
కొలనం బూజించె నచ్చోఁ - గొఱ లెదు నమనం - కోటిలింగంబులంగో।
రుకలు సాఫల్యంబుఁ జెందం - గుహల నరనెమ్రొ - క్కుల న్వానర్చెన్మునీశా।
వళికిం దారాన్వితుండై - పరఁగెన చటఁబ్రో - ద్భాని తేందుండనంగన్॥ ౩॥

శా॥ కంటే బిల్వకమిద్ది తద్దయును వేడ్కం జూడ్కికిం జేయుఁ గ్రా।
ల్గంటే భాసిలెడుం ద్రికోణముగ నిక్కం జాద్రి ప్రాగ్దిక్కునం।
దుంటం బుణ్యజనాశ బిల్వవనమందుంటన్మరుత్కాష్ఠ మే।
ల్గంటన్వల్లి నగంబు నీవనడుమం గ్రాలుం గడుం గాంచుమీ॥ ౪॥

మ॥ శివనారాయణ పాదసేవఁ గడు వానింగాంచు నీనీవదా।
నవలంబించి ప్రతీచి విస్తృతముగా నై బిల్వనాథాలయ।
ప్రవరంబుం దటిఁ బెట్టియారయుట నీవానింఘవోహంసియా।
శివక్షేత్రంబగు శుద్ధబిల్వకమె వీక్షింపంగ రాఁ జాఁ జుమీ॥ ౫॥

మ॥ కనవే యీ నదినీవ నానలరు శ్రీకాంతారమార్గంబునం।
జనెడుం దానభిసారికాకృతి నినిచ్చల్గాఢనాత్మేశుఁ గం।
థినిఁ బాలేఁ అది దోఁడు సూపనను చన్నీ వానదిం దాటిపీ।
టను జొచ్చెంగనె నేకవల్లిని శ్రితేష్టం బిల్వకాధీశ్వరిన్॥ ౬॥

ఏకవల్లీ స్తుతి.

శా॥ కేదారంబున మార్గదాయిని యనం గ్రీడించుటం దెల్పనే।
కేదారంబున మార్గదాయిని వెయ్యైక్రీడింతు బిల్వాటవిన్।
గేదారంబుల లాటమందు మతివై క్రీడింతు సాంఖ్యార్థదా।
కేదారాంబిక యేకవల్లిని సుభక్తిం గొల్తు నెల్లప్పుడున్॥ ౭॥

ఉ॥ లాలితభక్తినిన్ను పెలర్పఁగఁగొల్వమి నెన్నియేనయో।
చాలుగసంకటంబులను జన్మములందితిఁ జాలుఁ జాలునీ।
వేలవెయింకనైన జను లెత్తకయుండఁగ సాంఖ్యబోధచేఁ।
గాలగళాంబ వాగ్జనని గాదిలితల్లి నుతుంద్యజించునే॥ ౮॥

కం॥ శివవాక్కు పుశివుఁడర్థము । శివులకు జననివఁటనిన్ను సేవింపఁగదా।
శివసిద్ధిపరాశక్తీ । శివాంబనిను నెంతు నాత్మ శివసిద్ధులకున్॥ ౯॥

మేఘవిలసిత॥ కాశీ మ్రొక్కెదఁ - గమలజవినుతా । నాళీకేక్షణ - నయనవిగళితా।
వ్యాళేశాంచిత - పరశివమహితా । పాలింపంగదె - భగవతి సుహితా॥ ౧౦॥

ఉపేంద్రవజ్ర॥ లయంబునుం బొందన - లక్ష్మ లెల్లన్ । రయంబుగం జేయవె - రాజమౌళీ।
దయన్నముం బ్రోవవె - తల్లిమాతా । యియంబనీబిడ్డల - మేకవల్లీ॥ ౧౧॥

అపరాజిత॥ మునుకొనియిటనీకు-మ్రొక్కెదమక్కఱన్।వినుతవుగదవమ్మ-బిల్వకనాయికా।
వినుమనవినిమాది-బిల్వకయాత్రమా।కొనరఁగవరమీవె-యోయపరాజితా॥

ప్రభాత॥ అనివినుతించుచు - నందితత్ప్రసాదం । బునుకుని నాఁడుశి - వుండె మేలుకొల్పన్ ।
బనివడి పూనిని - వానదిన్ము నింగెం । గనియెనుజానుగ - జ్ఞానమంత నెంతే॥ ౧౩॥

మ॥ అలరంబిమ్మటఁ జేసె స్నానమును మధ్యాహ్నంబునం బుణ్యవా।
రిలసద్వారిజ సూత్పలంబయిన గౌరీతీర్థ రాజంబునం।
బలువుంబొందుట నాఁగఁ బస్తుపడె సంభావించె శ్రాద్ధంబునిం।
బలరంగంభజియించె మారుతిని వీరాగ్రేసరున్ శ్రీకరున్॥ ౧౪॥

హనుమన్నుతి.

సీ॥ వాయుఝుండవటంచు వాదింత్రుద్వైతులతండష్టమూర్త్యన్యతముఁడుగాఁడె।
హనుమదాహ్వాయమున నగుఁ బ్రణవముతదర్థము మహాగుణనాప్తిఁదారకమును।
భీమమధ్వాఖ్యలవిష్ణుశివైక్యమత్తారకంబానుగుప్తంబుదాన।
నద్వైతమనధికారానర్హమనియొక్కొద్వైతమతముఁదెల్పితాతతముగ।
నెడమకయిమాయగావంచియడఁచియెత్తి । తత్సదోమనిశుడి కేలుదగఁదెలిపెడు।
ద్వైతగృహభిత్తిరంధ్రకృద్ద్వారదేశ । యరయుమమ్మద్వితీయబిల్వాంజనేయ॥ ౧౫॥

ద్రుతవిలంబిత॥ అనినుతించెను - హర్షముమీఱఁగాఁ । జనిపదంపడి - శాంకరయోగినిన్ ।
వనజనాభునిఁ - బద్మదళాక్షునిన్ । ఘనసుభక్తినిఁ - గాంచెను శ్రీపతిన్॥ ౧౬॥

యోగ నారాయణ స్తుతి.

పద్మనాభ వృత్తము.

మానాయకా పద్మనాభా నతుల్గొమ్ము - మమ్మేలు మాయోగనారాయణుండా।
మీనంబవై యోడనీడ్వంగవల్దయ్య - మీఁదన్మలం దాల్పవల్దయ్య తామే।
లైనేలనెత్తంగవల్దయ్య పెన్బంది - వైదైత్యునిం ద్రుంపవల్దయ్య మోసం।
బూనంగ గుజ్జైత్రిరామాకృతుల్బూన - నోవల్దు సన్నిందలున్ మ్లేచ్ఛహత్యల్॥ ౧౭॥

లక్ష్మీ వృత్తము.

లిపచకుచశ్రీయుతవక్షఃప్రక - లితవిగదభిమతరక్షా।
ప్రకటితయోగీశ్వరపక్షాసుర - పరతతినుతనలినాక్షా।
సుకృతజలక్ష్మీపనదక్షాశ్రిత - సులభసకలరిపుశిక్షా।
యకుటిలభక్తావనదీక్షామము - నరయవెకరుణసువీక్షా॥ ౧౮॥

శతపత్ర వృత్తము.

కామరిపుసామునగను - గ్రాలెఁదనుమధ్యయనఁ - గాంచితతపర్థతనువున్।
నేమమునఁబూరుషత - నేముతనుమధ్యమును - నెమ్మిఁగనుఁగొంటిమిపుడో
స్వామిపురుషోత్తముని - వారిభవనాభునిను - బాగుగనుగంటిమహహా।
మామహితనీవెతను - మధ్యవుగఁదోఁచెమన - మస్కృతులునీకవుహరీ॥ ౧౯॥

కం॥ అనివనమాలికిమాలిక । గనర్పణమునేసివినుతిఁగానికగాఁగన్।
ప్రణతులొనరించియాతఁడు । గనియెంభద్రేభముఖునిగణపతినిరతిన్॥ ౨౦॥

తుష్టి•గణపతి స్తుతి.

మంగళ మహాశ్రీ వృత్తము.

మంగళమునీకగును - మాతనయజోతలివె - మానుపవెవిఘ్నములనెల్లన్।
మంగళముమాకొసఁగు - మాసకలసిద్ధులను - మాన్యతమసిద్ధిగదనీకీ।
యంగనత్వదంకగత - యైయలరుసాంధ్యరుచి - యందునెలవంకపవెమాయా।
సంగతముబ్రహ్మమన - జానపుదునిన్బొగడఁ - జాలుదుమెతుష్టిగణనాథా॥ ౨౧॥

కం॥ అనుచువినుతించియాతఁడు । తనుమధ్యంబిల్వనాకఁతనుమధ్యంగాం।
చెనుబిల్వదళాంబకమా । తనుబిల్వదళాంబికన్నుతంప్రణవాంబన్॥ ౨౨॥

తనుమధ్యా స్తుతి.

తనుమధ్యా వృత్తము.

శ్రీమాతనతల్లీ । శ్యామావివరాంగీ । ప్రేమంబునదేవీ । శ్రీమత్తనుమధ్యా॥ ౨౩॥

భూనుత వృత్తము.

తత్పదార్థవయిభానిలు-దానవుగాయు । ష్మత్పదైకవచనార్థవు-మాయనియంచున్।
సత్పథంబుననుబల్కెద-సత్కృపనన్నుం । జిత్పరుంబలుకవేయటు-శ్రీతనుమధ్యా॥

కుసుమవిచిత్ర వృత్తము.

నుతిసలుపంగ - స్థలుఁడనేవా । కృతియనుతింపం - జతురయుఁగాదే।
నతిశయమూఢుం - డనఁబడుచున్నీ । స్తుతినొనరింతున్ - శ్రుతిఁదనుమధ్యా॥

తనుమధ్యమా వృత్తము.

మహాకాళివీవాద - మామానవతియాది - మాతామసీ।
మహాలక్ష్మివీవాదు - మాబిందుమతిమాది - మారాజసీ।

మహావాణివీవాడు - మాజ్ఞానదయవాది - మాసాత్వి
మహాశక్తివీవాడు - మప్మేలుతనుమధ్య - మా ౨౬॥

శస్వ వృత్తము.

ధ్యేయవు గాయత్రివిపరవుమవా - ద్దవివి నాలుగు తెఱఁగులనుంట।
న్నీయభిధానంబిద్రుతిసమవ - ర్ణడితమైతెలుపునుదనుమధ్యా।
గేయవుపడ్బీజవవుటనుభవ - త్క్రీతనామముముఖమెఱఁగించుఁ!
శ్రీయనబిల్వాఖ్యఁదన రెదునత - శ్రీకరిశంకరిశివతనుమధ్యా॥ ౨౭॥

కం॥ జగదంబికతనుమధ్యా । యగపఱుచుఁద్వదాఖ్యప్రణవమాద్యముచేతఁ।
దగనమయనిమధ్యనుమా । ల్యగమునసుశివాయయనుచునెగిధ్యాంత్యముచేఁ॥ ౨౮॥

కం॥ యత్నముధనముత్వదాఖ్యా । రత్నముతారకముఁదెలుపురహినిగుణితముఁ।
ప్రత్నముత్వన్మాంతావ్యాయ । రత్నముసత్యముగ శ్రీకరముతనుమధ్యా॥ ౨౯॥

కం॥ శ్రీతనుమధ్యేజయయను । రీతింబద్యములుమఖ్యవృత్తిందెలుపం।
బ్రీతినుతించిప్రసాదముఁ । జేతోముదముగగ్రహించిశ్రీశివుఁగాంచెఁ॥ ౩౦॥

బిల్వనాథ స్తుతి.

మణిమాలా వృత్తము.

శ్రీశాతనుమధ్యా - ధీశాజగదీశా । శ్రీశార్చితపాదా - శ్రీష్టార్థదసత్యా।
ధీశాంచితవాణీ - దివ్యస్తుతిపాత్రా । యాశాంశుకదుర్వా - సోఽభిష్టుతతుష్టా॥ ౩౧॥

నవనందినీ వృత్తము.

నినుఁగొల్చుటంగమల-నిక్కముగ శ్రీనాఁ । గనెసంగెవెన్నుఁడును-గాంచెరమ శ్రీశుం।
డననెప్పవాణినుతి-నందెవిధివాగీ । శనుతుంచునయ్యనతుఁ-జల్పుదెటొ శ్రీశా॥ ౩౨॥

మణిదీప్తి వృత్తము.

శ్రీమద్బిల్వవనేశ్వరశంభూ - శ్రీకరశ్రీకరసంభూతా।
నీమాహాత్మ్యముశక్తులెయెన్న - న్నీరజనాభసరోభూజుల్।
గామింగాదెనుపీఠమునీకై - కాంచిరిగౌరవమొక్కింతే।
నేమేమారసిస్తోత్రమునేయ - న్నేర్తుముశ్రీతనుమధ్యేశా॥ ౩౩॥

శిఖరిణీ వృత్తము.

అభివ్యక్తింబంచాస్యుఁడవయిరహ - స్యంబునుగనఁ।
శుభాంగాపద్వక్త్రుండవయితగుటం - జూపనెశివా।
విభూమాలాధారాభిముఖతదగం - బిల్వపతినాఁ।
గభూజాకారంబుంబడసితనుచుం - గాంచెదశివా॥ ౩౪॥

వామదేవ వృత్తము.

వామదేవుఁడేయగుఁగన - వామదేవుఁడంచునీ।
భూమిఁదెల్పెడున్ శసలకుఁ - బోలెమూకభేదమున్।
సోమమౌళియజ్యుగళము - చూపుఁగాకభేదమున్।
శ్రీమదీశయోంకృతియయి - చెప్పదేయభేదమున్॥ ౩౫॥

యశస్వి వృత్తము.

ప్రాసాదాక్షర - పరిమితముగఁగ్రమ - పద్ధతినంకములాయుండన్।
భాసిల్లంగనఁ - బదుఁబరుఁడునువరు - వాతనుమూటనుబిల్వేశుం।
దాసత్యంబుగ - నతఁడవుఁగదయెన - యందనుమధ్యయయోగంబున్।
వాసింగన్వడుఁ - బదపడితుదఁగను - పట్టెడుఁదారకమోశ్రీశా॥ ౩౬॥

మ॥ అనిపద్యాహ్వయముఖ్యవర్ణములబిల్వాధీశుభూషించికాం।
చెను నారాయణశంకరాత్మకునిఁగా శ్రీబిల్వనాథున్మహా।
త్మునిఁజండీశ్వరునందికేశ్వరునిసంతోషంబుతోనంతను।
య్యనవావల్లిమలంగుపుంగవానుగుప్తాత్ముంగనన్ శ్రీశ్వరున్॥ ౩౭॥

తే-గీ॥ పరయఁబశ్యంతిమధ్యమపరఁగుగుహను । బిల్వమిత్రయిదీనికివిభుఁడవపుట।
నీవుబిల్వేశుఁడనగుహనెగడెదేను । నిన్నుఁగనిబ్రాహ్మణుఁడనుమనీషిఁగానె ౩౮॥

మ॥ అనుచుస్వీడ్గ్రౌనిరత్నశర్ముఁడొగిబిల్వాధీశుగౌరీసర।
స్సునసేవించిభజించికంజగిరినింజూచ్చెన్ రహిన్వెండియున్।
ఘనమౌబిల్వవనంబుఁగూడెనయుపత్సుస్యందనంబౌననన్।
గనెఁబ్రాసాదముఁదారకంబుశివయోగంబుందపస్సిద్ధుఁడై॥ ౩౯॥

బంగారము.

మున్నేకవల్లియేముదమునవగపడితానుమహాకాళిదాసుఁజేసెఁ - దల్లిగదా।
బిల్వేశుఁడేయటుపిమ్మటదివ్యపట్టైరమిడిజ్ఞానంబుతెరువుఁజూపె - గురుఁడుగదా।
స్వీయనీరాజనస్ఫీతదీపనుసంఖ్యబోధించెఁబ్రాసాదమునుమునుకొని - ముఖ్యముగా।
తారకంబుస్ఫురింపఁదాఁజేసెనద్వైతినారత్నశర్మరత్నాయనునిగఁ - నద్భుతంబు।
పుత్రఫలమిచ్చెఁదనుమధ్యపుణ్యలభ్య - పూర్ణైలక్ష్మి।
సాంఖ్యగురుఁడయ్యెబిల్వేశచరితఁజెప్పె - సన్నుతుఁడా।
నెలమిరత్నాయనసుందరత్నేశుఁడయ్యె - శ్రీశకృతిన్।
శ్రీఫలారణ్యయాత్రయేశ్రీలనిడదు - శ్రీకరమౌ॥ ౪౦॥

ఇది యాత్రాభిజ్ఞ పర్వము.

రహస్యరత్న పర్వము.

సీ॥ బదరీవనమునందుబాదరాయణుఁడనఁబూర్ణవిదుండనుభూసురముని।
పరఁగునోంకృతియందువ్యాహృతిసందోహముదిలీనమైయుండునట్లతనికి।

భద్రదంతియనంగభాసిల్లునంగనయయ్యోంకృతికిని గాయత్రికరణి।
సానందుఁడను యోగియాదంపతులకు జనించెసోఽహమ్మన నెగడెనతఁడు।
వ్యాహృతిత్రాతసప్తరత్నాకరభవ । మైనరత్నంబుప్రాసాదమనియునుబర।
సారమేయవుఁబరమహంసంబనియును । బ్రణవఖనిరత్నమువును దారకమనిక నె॥ ౧॥

సీ॥ శివజటాజూటనిస్సృతసుమనోనదిహంసనాస్నానంబు నాచరించి।
కృత్తివాసుఁడు దాల్చునుత్తమాంబరములో యనవల్కలంబులనవధరించి।
కామారిగాత్రనిర్గళితభూత్యుద్ధూళనంబగ్గినిగుఱునసంగ్రహించి।
భద్రరుద్రకటాక్షభాసితుఁడనభూరిరుద్రాక్షభూషణరుచిభజించి।
సూర్యువెనుకొని వెలుఁగునంశుపులనంగ । వెంటనంటినమునులన వెలయజడలు।
శివపదామృతవర్షమేఘవరమనఁగ । వచ్చె సానందయోగితపస్విసభకు॥ ౨॥

సీ॥ వచ్చినసానందువరమునులందఱుగనుఁగొనిశివుఁడెట్లుగనఁబడెనని।
సంభ్రమంబున లేచి సముచితకృత్యముల్బాగుగానొనరించిస్వాగతంబు।
నడిగి మేమేమి సేయందగునదియనధర్మప్రసంగుఁడప్తపనీనతఁడు।
కనిభవదభిధానమునకనుగుణమైనవృత్తి మెఱింగింపువినెదననియె।
నంతధర్మప్రసంగుండుహర్షమంది । లోకవృత్తంబెఱింగింతుఁబ్రాకటముగఁ।
బుణ్యపాపక్రియలవానఁబొనరుఫలము । లనుగడున్సంగ్రహంబుగాననియెనిట్టు॥ ౩

సీ॥ ఆనందమేబ్రహ్మమౌను దానినిబ్రాణులకు సమకొల్పుట సుకృతమౌను।
దుఃఖమేకలి దానిఁదొడరించుటన దేహులకు దుష్కృతంబిదిప్రకటముగను।
గాయవాఙ్మనములఁ గావించు నెదురులకు మేలొకీడో దాని పాలునరుఁడు।
గావలనెడుననైకనునిందునందునుదత్ఫలంబులననివిదప్పవెందు।
మఱియుశాస్త్రోక్తకృత్యముల్మరగిచేఁత । లగ్గుచేయమియెటులేనియొగ్గశాస్త్రి।
నిందితాచారదుష్కృత్యనిరసనంబు । బాగునింద్యాచరణముగునోగరయఁగ॥ ౪॥

సీ॥ ఆయురారోగ్యవిద్యాధనస్త్రీసుతసౌఖ్యముల్సత్పుణ్యసత్ఫలములు।
స్వల్పాయురాధిదుర్వ్యాధిదారిద్ర్యాదిదుఃఖముల్దుర్దోషదుష్ఫలములు।
కీర్తిమూలంబులౌ గీర్వాణలోకముల్గుప్తసత్క్రియలైనఁగూర్చువాని।
నపకీర్తిమూలంబులవునరకంబులుగుప్తదుష్క్రియలైనఁగూర్చువాని।
నంతనైనఁగర్మలంతంబుఁజెందక । స్వానుగుణముగాఁగనందఁజేయు।
జన్మములనుమఱియుజనులకునిదిధర్మ । శాస్త్రసరణియంచుసంయమియనె॥ ౫॥

సీ॥ అనవిని సానందుఁడనియెనమ్మునులతోనిదియేమిసిద్ధాంతమింపెమీకు।
శంకరుంపఁటజగజ్జనకుండుసుతులవుజనులలోఁగొందఱిస్వర్గపదముఁ।
గొందఱి నిరయంబు నొందించుటన నెట్టిన్యాయమౌధర్మమేయగునుగర్త।
యన్న దారుకవనినున్నమునులకథవినమెతద్ధర్మమేవిధమునననెఱి।
దక్షధర్మంబదెట్లయ్యెధర్మరాజు । మృత్యుపతిమున్నుగాఁడెతామృతుఁడతఁడును।
బాపములఁబాపిప్రజలఁగాపాడలేఁడె।హాయఁడుమృడుఁడంచు సానందుఁడనెడునపుడు॥

వచ్చెనొక్క విమానవరము శివాజ్ఞ చే సానందుఁడదిగని హర్షమంది।
ధర్మప్రసంగాదితాపసులనుదనతోడరండని వేగఁదోడుకొనుచు।
దానిపై నెక్కి యాధర్మ పురికిఁబోయి తత్పూజితుండయి ధర్మరాజ।
మఱచితే నీవు సమస్తము శివమయమని మహి శివతనువనియు నందు।
జనులు శివజులనియుఁ జర్చింప కేటికి । నారకుల నొనర్చి నావనఁగను।
జముడు వల్కెనులిక్కి శైవాగ్రణీ శివ । విముఖుల నైతమస్సు వెసమెసఁగెడు॥ ౭॥

సీ॥ అనివిన్నవించిన నాతనిఁ దోడ్కొని సానందుఁడా నిరయగులఁ జూడఁ।
జనియె స్వల్ప చికిత్సకుని చేతఁ దీఱని రోగంబులంగల రోగులనుమ।
హావైద్యుఁడరయఁగ నరిగెడు వడుపునఁ బోయి కన్గొనె వారి భూరి ఘోర।
దుఃఖభాగుల స్వీయదోషంబులంగడు నుగ్గడించుచు బాధలగ్గలముగ।
ననుభవించు చేడ్చున మితసంఖ్యాకులఁ । గాంచి కనికరంబు గడలుకొనఁగఁ।
దారకము స్మరించి తత్త్వంబు నూహించి । పలికె నొంనమశ్శివాయయనుచు॥ ౮॥

సీ॥ సంతగధర్మప్రసంగాదిమునులును దారస్వరంబుగఁ దన్మనువును।
ఘోషింప మేఘనిర్ఘోషంబుగను దదారవము వీనుల సోఁకునవసరమున।
వలనుండి విడివడ్డ పులుఁగుల పోలిక నారకులెల్లరు నాకమునకు।
నొక్కట నెగసిరి గ్రక్కున నిప్పంటనాకాశబాణంబులన్ని యొకట।
మింటినంటి వెలుఁగు మెలపున శివరూపు । లైరి వ్యోమయాన యానులైరి।
వారి నెల్ల నతఁడు వైళంబుగను శివుఁ । జేర్చి సార్థకముగఁ జెందె స్వాఖ్య॥ ౯॥

సీ॥ అఖిలాఘతూలౌఘశిఖి మహాదుఃఖదావాగ్ని సద్వృష్టిత మోఽభిధాన।
కాలాభ్రవిధ్వంసక ప్రచండ ప్రభంజనము ప్రపంచైక సస్యభూమి।
సకలవిద్యాజగత్సంచారఖతలంబు సర్వసన్మంత్రోడు చంద్రబింబ।
మాశ్రితాజ్ఞాతోదితాదిత్యమండలంబజ్ఞానతిమిర మహాప్రదీప।
మైహికాముష్మికఫలప్రదామరద్రు । మంబు భవరోగపరమౌషధంబు నభవ।
భవమభవరూపమభవరూపదమురత్న । ము పునుప్రాసాదమంత్రంబ పందు నతఁడు॥ ౧౦॥

శా॥ ఆరత్నాయనుఁ డైతపోఽన్వితుఁడు సాంఖ్యాచార్యవర్యుండు బి।
ల్వారణ్యంబు మహత్త్వమాత్మఁ దనకున్ స్వాపర్ణమందుం బలెన్।
సారాంశంబు స్ఫురింపఁ జెప్పెఁ గృతిఁ బ్రాసాదాక్షరోద్భూతమున్।
శ్రీరత్నాయనమౌని రత్నమనఁ గీర్తిం గాంచె రత్నేశతన్॥ ౧౧॥

చ॥ కులమును వంశమాశ్రమము గుంభిని యున్నత మెట్టిదైననే।
నరుఁడు గడున్ శివస్మృతిన నారతముం జెలువుం జెపించుఁడ।
ద్వరమనువున్ శివోఽహమని భావన సేయు శివుండతండెయా।
స్థిరమనియుం జనన్వలెనె చెప్పఁగ రత్నము రత్నమే కదా॥ ౧౨॥

తే-గీ॥ రత్నమున వార్థకంబౌట రత్నమనఁగఁ । బ్రణవమౌఁగ దప్రాసాదవర్ణ సంఖ్య।
లెనయనిరువదియో సంఖ్యఁ దనరు రత్న । మగుటఁ బ్రాసాదమును రత్నమగును గాదె॥

కం॥ అప్పుఁగద ప్రణవము రత్నం । బప్పుడు బ్రణవార్థము శివోఽహమనుటయు రత్నం।
బవధానమునఁ బృథక్పద । భవసంఖ్యల యోగమున నవక తారకమున్॥ ౧౪॥

కం॥ సోఽహమనుట కర్థము పశి । వోఽహమ్మని శసల భేదమందుటచేతన్।
మోహంబేల వలోపం । బూహింపఁగ నగు నిలోపమోంకృతి కతనన్॥ ౧౫॥

కం॥ కావునను సోఽహమనుటయు । భావింపఁగ రత్నమగును బ్రహ్మోహమనన్।
భావితమగుఁ బ్రణవముర । త్నావేద్యము బ్రహ్మము శివమపు రత్నంబే॥ ౧౬॥

సీ॥ రత్నంబనాప్తమై యత్నంబు భక్తి నెతనికయ్యెడును రత్నదాసుఁడతఁడు।
రత్నంబు గుప్తమై రాజిల్లనెతనికి రత్నగుప్తుఁడనంగఁ బ్రథితుఁడతఁడు।
రత్నంబు వర్మమై రాజిల్లు నెతనికి రత్నవర్మయనంగ రమ్యుఁడతఁడు।
రత్నంబు శర్మమై ప్రచురమౌ నెతనికి రత్నశర్మయనంగఁ బ్రబలునతఁడు।
రత్నమయనంబెతనికగు బ్రహ్మముగనఁ । జాలు రత్నాయనుఁడనంగఁ గ్రాలునతఁడు।
రత్నమౌ బ్రహ్మమీశ్వరు రహిఁగను నెతఁ । డెలమి నిల బ్రహ్మమౌను రత్నేశుఁడతఁడు॥ ౧౭॥

ఆ-వె॥ వరుస దాస గుప్త వర్మ శర్మాదివ । ర్ణాంక యోగమున సదంచితముగ।
నవు నిరువది నరుఁడు దపు రత్నమనఁ గర । త్నంబు నాత్మఁ గనని నరుఁడు నరుఁడె॥ ౧౮॥

ఆ-వె॥ వరుసఁ జూడ గుప్త వర్మ శర్మాయన । దాస ముఖ్య వర్ణ ధర్మ కలనఁ।
బొలుచుఁ గాదె సాంఖ్యమునను బిల్వేశోఽహ । మనుచ భేదభావ మొనరు నిటనె॥ ౧౯॥

కం॥ బిల్వేశుఁడు రత్నేశుం । గొల్వని నరులకెటు ముక్తి గొనకొనఁ గలుగున్।
దెల్వి గలుగువారలు త । ద్బిల్వేశ్వరు రత్నపతి నుతింపన వలయున్॥ ౨౦॥

ఇది, రహస్య రత్న పర్వము.

నవాధ్వ రత్న పర్వము.

సీ॥ ప్రజ్ఞానమనఁగను బ్రాసాదమగుఁ గూడ ద్విశతిషడక్షరి దేజరిల్లు।
నహమస్మి యనఁగ నారాయణాష్టాక్షర మంత్రమౌ నహమన మాన్యముగద।
తత్త్వమసి యనంగఁ దగు సామ తత్త్వంబు తచ్ఛివ విష్ణ్వైక్య ధర్మమునిడు।
మహి నెన్నఁగ నయమాత్మా యన జీవ దేవాభేదమోంకృతియౌను బ్రహ్మ।
మేమియరిదియభేదేశమే యదియది । యవు మహావాక్యమదె శివోఽహమ్మనియవు।
వేదమే శివమఁటయద్ది పేరఁ దెలుపుఁ । గద శివోఽమ్మనిఁకఁ బలుకంగనేల॥ ౧॥

కం॥ జీవుండు తపోఽన్వితుఁడై । దేవుండగునట్లగుటయె తెలియనభేదం।
బేవాఁడు దెలియఁ దెలుపుం । జూవె యభేదేశుఁడతఁడు చూపట్టు నిటన్॥ ౨॥

కం॥ కనుఁగొన శంకర నారా । యణాజ కల్యాణమాదిన గును నవాధ్వం।
బను భాగమిదియొ సంగెడు । స్వనతులకుం బంచ పర్వ పరిచయ ఫలమున్॥ 3॥

తే-గీ॥ అనియనంగ థఁబట్టి రత్నాయన పురి । బింబమైన సుబ్రణవార్థ విధమునఁ బోరిఁ।
బరఁగుచుంటన భేదేశ పద్య సంఖ్య । నిదియ భేదేశ బింబమైయెసఁగెడుఁగడు॥ ౪

కం॥ బిల్వారణ్యచరిత్రము । బిల్వేశ్వరపద్యసంఖ్యనిలనిల్చుటచే।
బిల్వేశ్వరీయమననిది । చెల్వుఁగావ్యమణిశ్రీకసేవ్యంబవుతన్॥ ౫॥

సీ॥ బిల్వేశ్వరుఁడనంగవిశ్వంబుప్రణవంబుబిల్వేశ్వరీయంబువెలయునట్లు।
యైనసబిందుకంబైపదునాల్గొటనారెంటకూడికనైదుగల్గు।
నగుశివాయయటంచునామూటకూడికఁబదిపదిసంఖ్యలుపొసఁగనేఁబ।
దైదోంనమయనంగనానుప్రాసాదంబుపవ్వర్ణకంబదిసమకొనునిది।
భాగషట్కంబుబిల్వేశభాగమైదు । నూర్ల డెబ్బదిమూడింటనూలుకొనెడు।
మొగినిప్రాసాదమంత్రంబుమూడునెకటె । గలయబిల్వేశ్వరుండుసాక్షాత్కరించు॥ ౬॥

కం॥ మహిమంప్రాసాదాక్షర । విహితమగుటషడ్గ్రహప్రతిబింబంబగుటన్।
మహితకృతియిద్దిసప్తమ । గ్రహబాధంబొందనీదుగలిగించుసిరుల్॥ ౭॥

ఉ॥ ఐనగ్రహార్థ్యమిద్దియటువౌటనెబోధనసేయుఁదారకముం।
బూనికదారకంబునను పుణ్యులకెల్లనుగొల్లగానుర।
త్నాననసంప్రభూతముమహాకృతిరత్నమగున్నవాత్మక।
శ్రీనరసింహుఁగూడెడునుజేయునుస్వీయులశ్రీనృసింహులన్॥ ౮॥

భుజంగప్రయాత వృత్తము.

నవార్థ్యంబనంబిల్వ-నాథీయమంచు । నవార్థ్యంబనన్రత్న-నాథీయమంచున్।
నవాంశంబులంగల్గి-నల్వొందదీనిన్। శివోఽహమ్మటంచున్నృ-సింహుండుగాంచున్॥

శా॥ ఆదింబొల్చునృసింహబీజమదిక్ష్రౌమంచక్షరంబందుచే।
నాదిక్షాంతములైనవక్షరములాయ్యంబుట్టెసంఖ్యాళిము।
న్నాదేవుండునవాత్మకుండనుచుసాక్ష్యంబిచ్చునోంకారమై।
తాఁదెల్పుంగనఁదారకంబునిజభక్తశ్రేణికింబ్రీతుఁడై॥ ౧౦॥

చ॥ అతనినవాకృతుల్దెలియనానవరత్నములంచునందుచే।
నతఁడునృసింహుఁడేయవుమహానవరత్నమనూత్నరత్నమున్।
గృతినవరత్నమిద్దినవకీర్తితభాగమురత్నసంభవం।
బతిరసమాతఁడేరసికుఁడందెడుఁబొందుగఁదక్షుఁడక్షయా॥ ౧౧॥

సీ॥ ఆయురర్థులకరోగాయువునొసఁగుసంతానార్థులకునుసత్సంతతినిడు।
ధర్మార్థులకునిచ్చుధర్మాభివృద్ధినినర్థార్థులకుఁజేర్చునర్థవృద్ధిఁ।
గామార్థులకుఁదార్చుఁగామసమృద్ధినిమోక్షార్థులకుఁగూర్చుమోక్షలక్ష్మి।
విజయార్థులంజేయువిజయులఁగాగనుసర్వార్థులనొసర్చుసర్వసిద్ధు।
లనిదిబిల్వేశ్వరీయాఖ్యలలితసుకృతి । శ్రీకరత్నాయనర్షినిర్మితవిధిహిత।
దానుబిల్వేశతనుమధ్యగానశ్రీనృ । సింహతనుమధ్యగావునశ్రితతతులను॥ ౧౨॥

ఇంద్రవజ్ర॥ బిల్వేశ్వరీయమ్మన-వేధయుబ్బున్ । బిల్వేశ్వరీయమ్మన-విష్ణువుబ్బున్।
బిల్వేశ్వరీయమ్మన-భీముడుబ్బున్ । బిల్వేశ్వరీయమ్మన-విశ్వముబ్బున్॥ ౧౩॥

పుష్పితాగ్రా వృత్తము.

అనుచితులాగి సూతుఁ-డల్లరత్నా । యన పురిసచ్చరితంబు-హర్ష మొప్పం।
గనుమునులకుఁ జెప్పెఁ-గాంచి రాస । ద్వినుతులు సూతునితోడ-బిల్వనాథున్॥ ౧౪॥

శంభునటన వృత్తము.

నృసింహాసురసింహాకృతి - నీయదిదిదీనిఁ గొను - నీవనుచు శంభునటనం।
బెసంగెఁ గవిరత్ననిధి - నీయది జనించెఁ గన - నిందిరగ దాయిదనుచున్।
బొసంగఁ దనుమధ్యతను - పున్మఱియు మత్తనువుఁ - బొల్చుఁ గద శ్రీగననుచు।
న్నెసంగు కవిరత్నమున - కొప్పఁ గనభీష్టముల - నొలిశ్రితపాళికనుచున్॥ ౧౫॥

కం॥ ఓంకృతి బిల్వేశ్వరుఁడగు । నోంకృతి బిల్వేశ్వరీయ మొగిఁ బ్రాసాదం।
బోంకృతి తత్సంహితయిది । యోంకృతిఁ గొనుమయ్య దీని నోంకృతి సదయా॥ ౧౬॥

ప్రియకాంతా వృత్తము.

కవిమణి బిల్వేశ్వరకృతిఁ - గాంచంగదె దీనిన్।
బ్రవిమలనీకౌఁ బ్రియతమ - పద్మా ప్రియకాంతా।
యవయనుభక్తుం జయయను - హర్షంబవు మాకున్।
శివమనుకంపాదృతనర - సింహా నరసింహా॥ ౧౭॥

పుష్పమాలికా బంధ స్రగ్ధరా వృత్తము.

శ్రీనాదీనావనాప్తా - కృతనతవితతి - శ్రీశతాశక్తిశక్తా।
మీనానూనాఘనాత్మా - మృగమృగపగతి - స్మేరఘోరప్రరక్షో।
పానాహీనాఘనాంచ - త్పద్దయదవదహ - ప్రాయగేయప్రయత్నా।
శ్రీనిత్యానిత్యనిష్ఠా - శ్రితనుతవితత - శ్రీకరాక్రమకల్పా॥ ౧౮॥

తారక వృత్తము.

తరణీందుహుతవహాంబక - తారకబిలసింహా।
శరణాగతభరణాశ్రిత - శంకర సురసింహా।
హరిణాలఘుకరణాఘటి - కాచల నరసింహా।
కరుణాకర కృతిరత్నముఁ - గైకొనుము నృసింహా॥ ౧౯॥

బిల్వబంధము.

శ్లోకము॥ ఓం నమశ్శ్రీనృసింహాయ - హరీకృత్యాఽనయేదృశి।
యద్రత్నభరణేదేవా । హార్యస్తత్త్వం విభో జయ॥ ౨౦॥

గద్యము.

ఇది, శ్రీతనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య ఆర్యపజ్ఞాక్షరసాంఖ్యాచార్య
పర్యవితకవిత్వ తత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ
వినిర్మితంబై,
కవిమణినామంబునం బరఁగు
శ్రీబిల్వేశ్వరీయంబను పద్యకావ్యరత్నంబు,
షష్ఠంబగు రత్నాయనపురీబింబ నామకాంభేదేశబింబమునం
తృతీయంబగు నవాధ్వభాగమునందలి నవాధ్వరత్నపర్వముతోడం గూడ
సర్వంబును సమాప్తము.

శ్రీనృసింహాయ నమః.

బిల్వేశ్వరీయానుబంధము.

సంస్కృతము.

శ్రీనృసింహ గీత రత్నమాలికా.

శ్లో॥ మణిగీతైః పద్యయుతై । ర్బిల్వాహ్వాయతోఽత్రకిం త్రిభిశ్లోకైః।
బిల్వేశ్వరీయ మనుస్య । త్యాస్తేఽభేదేశమేవ తనుమధ్యా॥

శ్లో॥ అభేదేశశబ్దో మహావాక్యమేవ । ప్రకారాంతరాద్యత్పరా ప్తం తదత్ర।
సపద్యాని గీతాని రత్నోదితాని । ప్రభో సంశృణు శ్రీపతే నారసింహ॥

శ్లో॥ ఈశ శ్రీశే తీదం । గీతం ఘటికాద్రినాథ శృణు నృహరే।
శ్రీమత్ బిహాగురాగే । ణాన్విత మపి చాదితాళేన॥

ప్రథమా కృతిః - బిహాగు రాగః - ఆది తాళః.

ఈశా శ్రీశా। ఈడే త్వాం జగ - దీశా శ్రీశా॥ ఈడే త్వాం జగదీశా॥ శ్రీ॥
భో శృణు ఘటికా - ద్రీశ నృసింహ మ । మేశా శ్రీశా॥ ఈడే॥

౧. భక్తింమే-త్వయిపరమే।భుక్తింముక్తిం-భోదేహిహ మ।హేశా శ్రీశా॥
౨. నవమూర్తే ప్ర-ణవమూర్తే। నవరసరసిక-నవమరసప్రణ। తేశా శ్రీశా॥
౩. కవిమణినా-గదితమిదం।నవగీతమణి - హ్యవధారయపర। మేశా శ్రీశా॥

శ్లో॥ నరరూపో హరిరూపో । నరహర్యైక్యాకృతి ర్భవానేవ।
గీతమిదం శృణు నృహరే । కల్యాణీరాగ చాపుతాళయుతం॥

ద్వితీయా కృతిః - కల్యాణీ రాగః - చాపు తాళః.

నరరూప హరిరూప - నరహర్యైక్యసురూప॥ నర॥
శరణం భవ మమ ఘటికా - శైలేశ సర్వేశ॥ నర॥

౧. హంసాబ్జానలరుచి స - హస్రారాబ్జ సుకాయ।
హంసాబ్జానలరూప - త్ర్యంబక త్ర్యంబకగేయ॥ నర॥

౨. పాపారణ్యైకదావ - పావననామసుభావ।
దీపితనరమునిదేవ - దేహి హితం మమ దేవ॥ నర॥

౩. కవిరత్నోదితగీత - నవరత్నాంచితహార।
నవరూపాహ్వాయ శ్రీమత్ - నరసింహ సముదార॥నర॥

శ్లో॥ ఓంకృతినుతేతి గీతం । సంశృణు ఘటికాద్రి నరసింహ।
కాంభోజీరాగేణచ । గీయతయే వాదితాళేన॥

తృతీయా కృతిః - కాంభోజీ రాగః - ఆది తాళః.

ఓంకృతినుత నతిరిహ భవతే॥ శ్రీనృహరే పర॥ మోంకృతినుత॥
శంకరు శంకర శంకరసన్నుత-శంఖచక్రధర సంకటహార పర॥ మోం॥

౧. అజముఖసురవరమకుటమణికషణ - హరిసురుచిరపదనఖవితతే।
అజరపరిపువపురగవిదళనలస - దశనిఖరకరజనఖరనికర విజ॥ మోం॥

౨. ఉదయతిథిస్తేయోగాత్ర్వాసా-దోదయ ముద్బోధయతి విభో। [త్రోం॥
సదయాఖ్యాతేప్రాసాదసమా-జయతి నృసింహ గురో హనుమన్మహి॥

3. మంజులకవిమణినామకృతీశ్వర - మాధవ సాధుమనోవసతే।
కంజనయన కవిమణి మనిశం స-ద్రంజక రంజయ కుంజరవర వర॥దోం॥

శ్లో॥ శ్రీనారసింహ జయజయ । జయజయ ఘటికాద్రినారసింహేతి।
గీతం గీయతయిహ శృణు । కానడరాగేణ చాపుతాళేన॥

చతుర్థీ కృతిః - కానడా రాగః - ఛాపు తాళః.

జయజయ శ్రీనారంసిహ। దేవ। జయజయ ఘటికా-చలనారసింహ॥జ॥
౧. మీనాదికల్క్యంత - నానావతార । జ్ఞానశ్రీసముదార-దీనమందార॥జ॥
౨. సత్యజ్ఞానానంద-సముచితాకార। ప్రీత్యైవ మామవ-విశ్వైకసార॥జ॥
3. కవిమణినామక - కావ్యాధినాథ।కవిమణిశోభిత - కవిమణినాథ॥జయ॥

శ్లో॥ నరసింహ మేహృది శ్రీ। శేతిచ గీతం ప్రగీయతేఽత్ర శృణు।
శరణాగతభరణవిభో । బేగడరాగేణ చాదితాళేన॥

పంచమీ కృతిః - బేగడ రాగః - ఆది తాళః.

నరసింహ మే-హృది - శ్రీశా । స్థిరమాస్వదేవ - ఘటికాద్రివాస॥నర॥
శరణాగత - భరణావ మాం । కరుణామయ - వరుణాలయేశ॥ నర॥
౧. దనుజేశదేహ - ధరదారణేన । జనితాతిఖేదో - యదసీశతేన॥ నర॥
౨. ఘనయోగవహన - కలనేనతేన । ననుఖిన్నతా - మనువిందసీన॥ నర॥
3. ప్రణతార్థదాన-బహుగర్జనేన । జనితశ్రమోఽసి-జయరత్నకేన॥ నర॥

శ్లో॥ నృసింహ భగవన్ దేవ । శృణు గీత మిదం తవ।
కమాసురాగసంయుక్త । మాదితాళాంచితం హితం॥

షష్ఠీ కృతిః - కమాసు రాగః - ఆది తాళః.

నరసింహ భగవన్-నరసఖ శౌరే।నారాయణమా-మవద్దైత్యారే॥నర॥
హరేఽవనృహరే-హర్షితసూరే॥ (అయిప్రహ్లాదవి-భోఽపహృతారే)॥

౧. నిస్తులదయయా-తవభక్తం మాం । నిశ్చలచిత్తం-కురు సువిభో।
ప్రస్తుతభక్తిం-త్వయి దిశ మే త్వం। ప్రజ్ఞానం బ్ర-హ్మాసి విభో॥ నర॥

౨. సర్వజ్ఞస్త్వం-త్వద్దాసోఽహం । జానే నకిమపి-యుక్తం కిం।
సర్వేశ్వర మే-కోవా దోషో । జనక స్మర తే-నిందేహ న కిం॥ నర॥

3. కవిమణినా త్వం-కాంక్షిత ఈశా ।,క్షవిమణినామకృ-తీశ్వర భో।
కవిమణి మవ శ్రీ-కర పాలక మపి । కరుణాకర హే-విశ్వవిభో॥

శ్లో॥ శౌరే నరహరే స్వామీ । త్వేతద్గీతం శృణు ప్రభో।
శహనా రాగ సంయుక్తం। తాళరూపకసంయుతమ్॥

సప్తమీ కృతిః - శహనా రాగః - రూపక తాళః.

నరహరే శౌరే-స్వామి మురారే ॥ శ్రీ ॥ హే ॥ త్వా ॥ నరహరే॥
పరమేశ్వర కృపయా తవ-భక్తం మా మవ సదయా॥ నరహరే॥

౧. సురవైరివిదళన - శోభితనఖముఖరానన।
వరకేసరనికరభర - వాతోద్ధూతాభ్రచర।
అరిదరకరవరబాహ - గిరిశాచలసమదేహ।
పరివీక్షణభూతహరే - ప్రహ్లాదేడిత నృహరే॥ నరహరే॥

౨. జయరవముఖరితభువనా - శాంతస్వాంతోల్లసనా।
భయవారణనామధరా - పద్మాలింగనచతురా।
అయిచరణనతామరచయ - హర్షదసత్ప్రచయాశయ।
ప్రియ మిహ కురు మమ శరణ - శ్రీఘటికాచలశరణ॥ నరహరే॥

3. ధ్రువముఖవిరచితసేవా - ధ్రువపదదానసుభావా।
దివి భువి సుతలే వాసు - దేవస్త్వం భాస్యాసు।
భవ వరదో భవ సుహృదే - భక్తవ్రాతోరుముదే।
కవిమణినామకృతిధవ - కవిమణినామాన మవ॥ నరహరే॥

శ్లో॥ శ్రీహరే జయ విభో నృసింహ స । ద్గీత మేతదిహ సంశృణు ప్రభో।
శంకరాభరణరాగసంయుతం । స్వేక తాళకలితం రసాన్వితం॥

అష్టమీ కృతిః - శంకరాభరణ రాగః - ఏక తాళః.

శ్రీహరే విభో-జయ శ్రీనృసింహ భో। పాహి భక్తబృంద మనిశ-మేహి సత్ప్రభో॥

౧. మంగళాకృతే-మంగళాని తే । అంగ సంతు మంగళఘటి-కాద్రి దేవ తే॥

౨. యేపఠంతి తే-ఽభీష్టసత్కృతిం । తేఽపిసర్వమంగళానిప్రాప్నుయుస్తుసతిం॥

3. కవిమణిశ్రియం-కలయసీడ్యసే। కవిమణించకృతిమణింస-మవవిరాజసే॥ శ్రీ॥

శ్లో॥ మంగళం భవతు మంగళాకృతే । తే హరే సపది కౌస్తుభో యథా।
గీతమేవ సురటాఖ్యరాగయు । క్తాదితాళలలితం శృణు ప్రభో॥

నవమీ కృతిః - మంగళకృతిః - సురట రాగః - ఆది తాళః.

మంగళం భవతు తే - మహిత మంగళాకృతే॥ మంగళం॥
అంగ యోగనారసింహ - హర్షద ఘటికాద్రిప తే॥ మంగళం॥
౧. అఖిలలోకనాథ ప్ర - హ్లాదహిత నతావృతే।
నిఖిలపూరుషార్థదాన - నిరత హే రమాపతే॥ మంగళం॥
౨. ఉగ్ర శక్తి శమన కల్పి - తోగ్ర శక్తి సంతతే।
నిగ్రహానుగ్రహైక - నిపుణ బిల్వేశధృతే॥ మంగళం॥
౩. మాధవ ధవ కవిమణినా - సుకృతినుత నవాకృతే।
మాధవ మాధవ భవ భవ - మానిత పరమోంకృతే॥ మంగళం॥

శ్లో॥ జయత్వయం రమాపతి ర్నృసింహ ఈడిత శ్శ్రితైః।
జయత్వియం సదా నృసింహ గీతరత్నమాలికా।
జయత్విదంచ బిల్వనాథసచ్చరిత్ర మంచితం।
జయత్వసౌ ప్రసాంఖ్యవి త్సుకావ్యకృ త్కవిర్మణిః॥

ఇతి శ్రీనృసింహ గీత రత్నమాలికా.

ఇది, బిల్వేశ్వరీయానుబంధము-శ్రీనృసింహ గీత రత్నమాలిక, సమాప్తము.

సంస్కరణము.

పుటసంఖ్య.	పద్యసంఖ్య.	తప్పు.	ఒప్పు.
౪	౩౨	నేవునూవు	నేవునూవు
౬	౪౭	సద్యస్సంభవత్వబు	సద్యస్సంభవత్వంబు
౧౨	౧౧౦	సమత్కంఠులైరి	సముత్కంఠులైరి
౧౫	౧౪౬	బిల్వనాథ	బిల్వనాథ
౧౬	౧౫౭	కలి	కవి
౨౨	౨౩౪	అగు	అగుఁ
౨౯	౨౯౯	బాణుండువలఁతియే	బాణుఁడున్వలఁతియే
౩౧	౩౨౫	అల్లలణ్యాస్త్ర	అల్లహల్యాస్త్ర
౫౬	౨౧౬	లాఱఁటనిట	లాఱటులిట
౬౩	౨౯౩	బిల్వంబనంగ	బింబంబనంగ
౬౬	౩౧౯	ఆమహాకాళి	అమమహాకాళి
	౩౨౪	యదరాంగ	యధరాంగ
౧౧౫	౫౮	ముల్నలెవ్వా	ములన్నలెవ్వా
౧౧౮	౯౫	బుద్దబిడ్డ	ముద్దుబిడ్డ
౧౨౪	౮౭	కాయావరోపెహూహణ	కాయావరోహణ
౧౨౫	౧౩౦	నిశ్చయముగ	నిశ్చయముగ
౧౨౬	౧౪౭	జలదాదమమున్	జలదాగమమున్
		వదాన్యుఁడె	వదాన్యుఁడె
౧౩౩	౨౧౧	ఫలంబు వెడలునె	ఫలంబు లెడలునె
౧౪౩	౬౮	మెఱువు	మెఱపు
౧౫౧	౧౪౧	వ్యపేత	వ్యపేత
౧౫౬	౧౯౯	మండుచుండ	మండుచుండు
౧౫౯	౨౩౬	శశ్వజ్జోత్స్న	శశ్వజ్జ్యోత్స్న
౧౬౫	౩౦౧	గ్లానితుఁ	గ్లానిగుఁ
౧౭౧	౩౬౨	ముఱిలె	మురలె
౧౭౨	౩౭౪	నాకారరాహిత్యఁగా	నాప్తాంగరాహిత్యఁగా
౧౭౩	౩౮౨	శ్రీమంతుండ	శ్రీమంతుఁడ
౧౭౪	౩౯౧	దేజరిల్లె	తేజరిల్లె
	౩౯౪	రంజలఁజేసె	రంజిలఁజేసె
౧౭౫	౪౦౨	మాక్తికర్షితో	మాక్తికర్షితో
	౪౦౪	దారకార్థదుఁడు	దారకార్థదుఁడు
౧౭౬	౪౧౮	పునివర్యుని	మునివర్యుని
,,	౪౨౦	డెంతయు	డెంతయున్
౧౭౮	౪౩౫	దుఃగ్గిమా	దుఃఖమా
౧౭౯	౪౫౦	న్మథించిన	న్మథించిన
౧౮౨	౪౮౩	యభిలషించిరితుచ్చుం	యభిలషింతురిచ్చుం

౧౮౩	౪౯౫	చేతఁజిక్క	చేతఁజిక్కి
౧౮౪	౫౦౦	ఆనఁగను	అనఁగను
౭౯౩	౫౯౨	జుణిగి	జుణిఁగి
౧౯౫	౬౧౩	నిచ్చటికి	నిచ్చలిటు
		నిర్జతత్వ	నిర్జరత్వ
౧౯౮	౭	తుందయ్యో	తుండయ్యో
౨౦౦	౭	బెళుకు	బెళుకు
౨౦౧	౨౯	డెల్లవార	డెల్లవాఱ
౨౦౮	౧౨	౧ప్రీతిన్నుతిం	ప్రీతిన్నతిం
౨౦౯	౨౬	మూాగగ	మూఁగగ
౨౧౧	౩౯	విధుకరీట	విధుకిరీట
౨౧౫	౩౨	నను	ననుఁ
౨౧౯	౯	నగ్రగహారికులకు	నాగ్రహారికులకు
౨౨౨	౮	{వగవునే {మందాక్రాతం	{వగవునే {మందాక్రాంతం
	౧౩	సేవింవవలెఁ	సేవింపవలెఁ
౨౨౩	౨౩	హస్తమునబలు	హస్తమునఁబలు
౨౩౧	౨౩	రచియంచిన	రచియించిన
౨౩౨	౪౬	హారంబెసఁగం	హర్షంబెసఁగం
౨౭౪	౩౫	యుండఁగా	యుండంగా
౨౮౩	౨౪	యననింద్యవా	యనన్నింద్యవా
౨౯౨	౫౮	విస్తరింతు	విస్తరింతుఁ
౩౦౮	౮౯	హర్షఁబునం	హర్షంబునం
౩౧౫	౪౩	జ్వాలనజాలల	జ్వాలనజ్వాలల
౩౧౬	౬౩	విజయియనంగ	విజయయనంగ
౩౧౭	౭౧	సాధులకు	సాధ్వులకు
౩౧౯	౮౧	నమస్కారణంబు	నమస్కరణంబు
౩౨౩	౧౨౮	యేమబ్బురం	యేమబ్బురం
౩౨౭	౨౨	ల్గుహులందు	ల్గృహాలందు
౩౪౮	౯	బిల్వనాథీయమంచు	బిల్వనాథీయమంచుఁ
	౧౩	భీముడు	భీముఁడు

అనుబంధమునందు - చతుర్థీకృతిలో,

తప్పు.	ఒప్పు.
శ్రీనారంసిహ	శ్రీనారసింహ